# మనసులో మాట

KANCHARLA

నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక








ప్రచురణ : విశాఖపట్నం - పబ్లిషర్ : కంచర్ల ఉపేంద్ర - సంపుటి : 1 - సంచిక : 270 - ఆదివారం - 31 మే 2026 - ఎడిటర్ : కంచర్ల అచ్యుతరావు - పేజీలు : 8+16 - వెల రూ. 7/-

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, కడప, హైదరాబాద్


## ఆందోళనకరంగా నకిలీ నోట్ల చలామణి



దేశంలో నకిలీ నోట్ల అంతకంతకూ పెరిగిపోతున్నాయి. దర్యాప్తు అధికారుల సోదాల్లో పెద్ద మొత్తంలో నకిలీ కరెన్సీ పట్టుబడుతుండటమే ఇందుకు నిదర్శనం.

4

## ఉగ్ర కుట్ర భగ్నం

- ఢిల్లీ, ముంబై, పంజాబ్‌లలో భారీ దాడులకు కుట్ర
- ఐఎస్ఐ, దావూద్ లింకులతో 9 మంది అరెస్ట్
- ఉన్నత విద్యావంతులే సూత్రధారులు!



4

## ఆపరేషన్ సిందూర్ 2.0కు సర్వంసిద్ధం



పాక్‌కు ఆర్మీ చీఫ్ హెచ్చరిక

4



వివరాలు 2వ పేజీలో

### గొడ్డలి రాజకీయాలతో ప్రజాస్వామ్యం

# నడవదు

### వివేకా హత్య కేసులో సునీత పోరాటానికి మద్దతు

ఆయుధాలు పట్టిన నక్సలైట్లే నెగ్గలేకపోయారు వీళ్లు గొడ్డళ్లతో నెగ్గుకురాగలరా?

ఎన్‌టీఆర్ భవన్‌లో సీఎం చంద్రబాబు ఇష్టాగోష్టి

రాజ్యసభ సీట్లపై ముమ్మర చర్చలు.. ఆశావహులకు చంద్రబాబు హామీ

తెలంగాణపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బక్కని నర్సింహులుకు క్లాస్!

ఆయుధాలు పట్టిన నక్సలైట్లు కూడా గన్ ద్వారా రాజ్యాధికారాన్ని సాధించలేకపోయారని, అలాంటిది గొడ్డళ్లతో రాజకీయాలు చేస్తూ ఎవరూ విజయవంతం కాలేరని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన ఆయన, హత్య రాజకీయాలు చేసిన వారు రాష్ట్రాన్ని పాలించవచ్చని, కానీ బాధితులు మాత్రం రాజకీయాల్లోకి రావొద్దనే విచిత్రమైన సిద్ధాంతాన్ని కొందరు నమ్ముతున్నారని విమర్శించారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఆయన కుమార్తె సునీత చేస్తున్న పోరాటంలో న్యాయం ఉందని చంద్రబాబు అన్నారు. తన తండ్రిని ఎవరు హత్య చేశారో తెలుసుకునే హక్కు ఆమెకు ఉందని పేర్కొన్నారు. సునీత ఒంటరిగా సాగిస్తున్న న్యాయపోరాటం వల్లే ఆ కేసు ఇప్పటికీ సజీవంగా ఉందన్నారు. బాధితులకు అండగా నిలవడం, నేరాలకు పాల్పడిన వారిని ప్రజాక్షేత్రంలో నిలదీయడం సమాజ బాధ్యత అని అభిప్రాయపడ్డారు.

- అమరావతి, మే 30 (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి)

### హైబ్రిడ్ విధానంలో మహానాడు విజయవంతం

కృషి చేసిన నేతలను అభినందించిన చంద్రబాబు

2





## మద్యం కేసులో కీలక మలుపు

- జగన్ మాజీ పీఏపై ఫోకస్
- కె. నాగేశ్వరరెడ్డి ఆస్తులపై సిట్ దృష్టి
- సోదాల్లో లభించిన వివరాలపై కొనసాగుతున్న విచారణ
- మద్యం పాలసీ వ్యవహారంలో కొత్త కోణాల పరిశీలన
- మాజీ ముఖ్యమంత్రి పాత్రపై రాజకీయ వర్గాల్లో చర్చ
- ఆరోపణలను ఖండిస్తున్న వైసీపీ శ్రేణులు




2

ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయంగా సంచలనం సృష్టిస్తున్న మద్యం పాలసీ వ్యవహారంలో దర్యాప్తు కీలక దశకు చేరుకుంది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యక్తిగత సహాయకుడిగా పనిచేసిన నాగేశ్వరరెడ్డి ఆర్థిక వ్యవహారాలపై సిట్ దృష్టి కేంద్రీకరించింది. ఇటీవల నిర్వహించిన సోదాల్లో లభించిన పలు పత్రాలు, ఆస్తులకు సంబంధించిన వివరాల ఆధారంగా అధికారులు విచారణను వేగవంతం చేశారు.

2

## తెలుగు రాష్ట్రాల్లో భానుడి భగభగ

2

తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత రోజురోజుకూ మిన్నంటుతోంది. పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న 'సూపర్ ఎల్‌నినో' ప్రభావం వల్ల ఈ ఏడాది నైరుతి రుతుపవనాల రాక ఆలస్యం కానుందని, జూన్ నుంచి అక్టోబర్ వరకు సాగే ఈ వానాకాలం సీజన్‌లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవచ్చని వాతావరణ కేంద్రం వెల్లడించింది.

- 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు.. ప్రజలు ఉక్కిరిబిక్కిరి
- ఎల్‌నినో ప్రభావంతో ఆలస్యంగా రుతుపవనాలు.. వర్షాలపై అనిశ్చితి
- ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో లోటు వర్షపాతం ఉండే అవకాశం: వాతావరణ శాఖ అంచనా
- నీటిని పొదుపుగా వాడుకుంటూ, పంటల ప్రణాళికలు మార్చుకోవాలని నిపుణుల సూచన





## నదిలో యువకులు గల్లంతు

- ఈతకు వెళ్లి ప్రమాదంలో చిక్కుకున్న ఐదుగురు
- ఒకరి మృతి.. మరొకరిని కాపాడిన స్థానికులు
- ముగ్గురి కోసం కొనసాగుతున్న గాలింపు
- మంత్రాలయం సమీప నదిలో ఘటన

2

## ఏపీపై కాంగ్రెస్ ఫోకస్

షర్మిలకు రాజ్యసభ ఛాన్స్? .. ఆంధ్రప్రదేశ్‌పై అధిష్ఠానం ప్రత్యేక దృష్టి

కర్ణాటక కోటాలో అవకాశం కల్పించే యోచన





2

## భలే మాట!



సూర్యుడు: ఈడేవడో తేడాగా ఉన్నాడే..?



# మద్యం కేసులో కీలక మలుపు

**జగన్ మాజీ పీఏపై ఫోకస్.. కేఎన్ఆర్ ఆస్తులపై సిట్ దృష్టి**

**సోదాల్లో లభించిన వివరాలపై కొనసాగుతున్న విచారణ**

**మాజీ ముఖ్యమంత్రి పాత్రపై రాజకీయ వర్గాల్లో చర్చ**

**ఆరోపణలను ఖండిస్తున్న వైసీపీ శ్రేణులు**

**అమరావతి, మే 30:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సంచలనం రేపుతున్న మద్యం కుంభకోణం దర్యాప్తు కీలక దశకు చేరుకుంది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడిగా పనిచేసిన కే. నాగేశ్వరరెడ్డి (కేఎన్ఆర్) చుట్టూ దర్యాప్తు ముమ్మరమవుతోంది. ఇటీవల నిర్వహించిన సోదాల్లో లభించిన పలు ఆర్థిక లావాదేవీల వివరాలు, ఆస్తులకు సంబంధించిన పత్రాలు దర్యాప్తు సంస్థల దృష్టిని ఆకర్షించాయి. దర్యాప్తు వర్గాల సమాచారం ప్రకారం, కేఎన్ఆర్‌కు సంబంధించిన ఆస్తుల మూలాలు, వాటి కొనుగోళ్ల వెనుక ఉన్న ఆర్థిక లావాదేవీలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) లోతుగా విచారణ చేపట్టింది. తిరుపతి, విజయవాడ, హైదరాబాద్ నగరాల్లో గుర్తించిన ఆస్తులు, పెట్టుబడుల వివరాలను అధికారులు పరిశీలిస్తున్నారు. మద్యం పాలసీ అమలు సమయంలో జరిగిన లావాదేవీలు, వాటి ద్వారా సమకూరిన నిధులు ఆస్తుల రూపంలోకి మారాయా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో బ్యాంకు ఖాతాలు, భూ కొనుగోలు ఒప్పందాలు, ఇతర ఆర్థిక పత్రాలను అధికారులు విశ్లేషిస్తున్నారు. కేఎన్ఆర్ మాజీ ముఖ్యమంత్రి కార్యాలయంలో కీలక బాధ్యతలు నిర్వహించినందున ఈ వ్యవహారం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. దర్యాప్తు పురోగతిపై రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది. అయితే మాజీ ముఖ్యమంత్రి ప్రత్యక్ష ప్రమేయంపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి నిర్ధారణ వెలువడలేదు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు కేంద్ర దర్యాప్తు సంస్థలకు కూడా చేరే అవకాశాలపై చర్చ జరుగుతోంది. ముఖ్యంగా మనీలాండరింగ్ కోణంలో అమలు సంచాలక సంస్థ (ఈడీ) దృష్టి సారించే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు, ఈ వ్యవహారంలో వస్తున్న ఆరోపణలను వైసీపీ నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. రాజకీయ కక్షసాధింపులో భాగంగానే తమ పార్టీ నాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారని వారు ఆరోపిస్తున్నారు. పూర్తి విచారణ అనంతరం వాస్తవాలు వెలుగులోకి వస్తాయని చెబుతున్నారు. ప్రస్తుతం కేఎన్ఆర్‌కు సంబంధించిన ఆర్థిక వ్యవహారాలు, ఆస్తుల మూలాలు, వాటి వెనుక ఉన్న వ్యక్తుల పాత్రపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసు పురోగతి రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో మరింత చర్చకు దారితీసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# నదిలో యువకులు గల్లంతు

- **ఈతకు వెళ్లి ప్రమాదంలో చిక్కుకున్న ఐదుగురు**
- **ఒకరి మృతి.. మరొకరిని కాపాడిన స్థానికులు**



**కర్నూలు, మే 30:** కర్నూలు జిల్లా మంత్రాలయం సమీపంలోని నదిలో శనివారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఈత కొట్టేందుకు నదిలోకి దిగిన ఐదుగురు యువకులు ప్రమాదవశాత్తు గల్లంతయ్యారు. హైదరాబాద్‌కు చెందిన యువన్ చంద్ర, సతీశ్, మంత్రాలయానికి చెందిన రాఘవేంద్ర, ధను, ఉరవకొండకు చెందిన సంధ్య నది వద్దకు వెళ్లి ఈతకు దిగారు. ఈ సమయంలో అకస్మాత్తుగా నీటి ప్రవాహంలో చిక్కుకుని గల్లంతైనట్లు సమాచారం. విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. మృతుడు హైదరాబాద్‌కు చెందిన యువకుల్లో ఒకరిగా గుర్తించినట్లు సమాచారం. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మిగిలిన యువకుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనతో బాధిత కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

# తెలుగు రాష్ట్రాల్లో భానుడి భగభగ

- **45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు.. ప్రజలు ఉక్కిరిబిక్కిరి**
- **ఎల్‌నినో ప్రభావంతో ఆలస్యంగా రుతుపవనాలు..**



**అమరావతి/హైదరాబాద్, మే 30:** తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత ఏమాత్రం తగ్గడం లేదు. వడగాలులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నప్పటికీ ఉష్ణోగ్రతలు మాత్రం తగ్గడం లేదు. మరోవైపు పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న సూపర్ ఎల్‌నినో ప్రభావంతో నైరుతి రుతుపవనాల రాక ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలంగాణలో పలుచోట్ల 45 డిగ్రీలకుపైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలోని 17 జిల్లాల్లో తీవ్ర ఎండలు నమోదవగా, మంచిర్యాల జిల్లా తాండూరులో అత్యధికంగా 46.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. పెద్దపల్లి, వరంగల్ జిల్లాల్లో 46.3 డిగ్రీలు, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, కుమురం భీం ఆసిఫాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో 46.2 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం జూన్ 1 నుంచి అక్టోబర్ వరకు కొనసాగే నైరుతి రుతుపవనాల కాలంలో దేశవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. దీనికి ప్రధాన కారణం ఎల్‌నినో ప్రభావమేనని నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా దేశంలోని పలు ప్రాంతాల్లో వర్షాల కొరత ఉండే అవకాశం ఉన్నట్లు హెచ్చరిస్తున్నారు. అయితే తెలంగాణలో మాత్రం సాధారణం నుంచి సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా హైదరాబాద్‌తో పాటు మధ్య తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్లు వెల్లడించింది. ఈ వర్షాలు భూగర్భ జలాల పునరుద్ధరణకు ఉపయోగపడతాయని పేర్కొంది. వాతావరణ నిపుణుల అభిప్రాయం ప్రకారం ఈ ఏడాది వానాకాలం 2018 పరిస్థితులను తలపించే అవకాశం ఉంది. జూన్, జూలై నెలల్లో సాధారణ వర్షాలు కురిసినా, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వర్షాల తీవ్రత తగ్గే అవకాశముందని అంచనా వేస్తున్నారు. గత ఐదు నుంచి ఆరు సంవత్సరాలతో పోలిస్తే ఈసారి రుతుపవన వర్షాలు తక్కువగా ఉండొచ్చని చెబుతున్నారు. దక్షిణ, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్షాల లోటు కనిపించే అవకాశం ఉండగా, మధ్య తెలంగాణలో మాత్రం ఆశాజనక వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు జూన్ రెండో వారంలో ప్రవేశించే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని, రైతులు పంటల ప్రణాళికలను వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రూపొందించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎండలు, ఆలస్యమవుతున్న రుతుపవనాలు రైతుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి.

# గొడ్డలి రాజకీయాలతో ప్రజాస్వామ్యం నడవదు

- **వివేకా హత్య కేసులో సునీత పోరాటానికి మద్దతు**
- **ఆయుధాలు పట్టిన నక్సలైట్లే నెగ్గలేకపోయారు.. వీళ్లు గొడ్డళ్లతో నెగ్గుకురాగలరా?**
- **తండ్రి హత్యపై సునీత చేస్తున్న ఒంటరి పోరాటంలో పూర్తి న్యాయం ఉంది**
- **ఎన్‌టీఆర్ భవన్‌లో సీఎం ఇష్టాగోష్టి**
- **రాజ్యసభ సీట్లపై ముమ్మర చర్చలు.. ఆశావహులకు చంద్రబాబు హామీ**
- **తెలంగాణపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బక్కని నర్సింహులుకు క్లాస్!**



**అమరావతి:** ఆధునిక సమాజంలో హింస, హత్య రాజకీయాలు చేసేవారిని ప్రజలు ఏమాత్రం ఆదరించరని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శనివారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయమైన ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "పూర్వం అధునాతన ఆయుధాలు పట్టిన నక్సలైట్లే గన్ ద్వారా రాజ్యాధికారాన్ని సాధించలేకపోయారు. అలాంటిది ఈ రోజుల్లో గొడ్డళ్లతో రాజకీయాలు చేస్తూ వీళ్లు ఎలా నెగ్గుకురాగలరు?" అని చంద్రబాబు ప్రశ్నించారు. హత్య రాజకీయాలు చేసిన వాళ్లు రాష్ట్రాన్ని ఏలవచ్చు కానీ, బాధితులు మాత్రం కనీసం జిల్లా రాజకీయాలు కూడా చేయకూడదనే విచిత్రమైన సిద్ధాంతాన్ని వైసీపీ నమ్ముతోందని విమర్శించారు. నేటి తరం యువతకు కూడా వీరి ఫ్యాక్షనిజం, కుట్రల గురించిన పూర్తి విషయాలు ఇప్పుడు స్పష్టంగా అర్థమవుతున్నాయన్నారు.

**సునీత పోరాటానికి పూర్తి మద్దతు:**

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఆయన కుమార్తె సునీత నర్రెడ్డి చేస్తున్న న్యాయపోరాటానికి సీఎం చంద్రబాబు పూర్తి మద్దతు ప్రకటించారు. సునీత చేస్తున్న పోరాటంలో వంద శాతం న్యాయం ఉందని, తన తండ్రిని ఎవరు చంపారో తెలుసుకునే హక్కు కూతురిగా ఆమెకు ఖచ్చితంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆమె ఒంటరిగా చేసిన ఈ ధీరోచిత పోరాటం వల్లే నేటికీ ఆ కేసు సజీవంగా ఉందన్నారు. బాధితులకు అండగా ఉంటూ, ఇలాంటి ఘోరాలకు పాల్పడిన వారిని ప్రజాక్షేత్రంలో ఎండగట్టడం సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి బాధ్యతని అభిప్రాయపడ్డారు. ఏపీలో 'సైకో' అనే పదం కంటే 'గొడ్డలి పార్టీ' అనే అంశాన్నే ప్రజలు బలంగా గుర్తించారని, ఈ నిజాలు వెలుగులోకి వస్తుండటంతోనే అవతలి వైపు ఫ్రస్ట్రేషన్ పెరిగిపోతోందని వ్యాఖ్యానించారు. మూడు దశాబ్దాల క్రితమే కడప జిల్లాలోని పాలెగాళ్ల రాజ్యంపై వచ్చిన ఒక పుస్తకాన్ని ఇప్పుడు సమాజం మొత్తం చదువుతోందని, ఇలాంటి హింసాత్మక ప్రవృత్తి గలవారు ప్రజాస్వామ్యానికి ఏమాత్రం పనికిరారని చంద్రబాబు స్పష్టం చేశారు.

**రాజ్యసభ సీట్లపై నేతల విజ్ఞప్తి:**

మీడియా ఇష్టాగోష్టి అనంతరం సీఎం చంద్రబాబు పార్టీ ముఖ్యనేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ నేతలు తమకు రాజ్యసభ అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రిని కోరారు. వర్ల రామయ్య, కంభంపాటి రామ్మోహన్ రావు, రెడ్డప్పగారి శ్రీనివాస్ రెడ్డి సీఎంను కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నేతలతో తాజా రాజకీయ పరిణామాలపై చర్చించిన చంద్రబాబు.. రాజ్యసభ స్థానాలతో పాటు, ఇటీవల ముగిసిన పార్టీ ప్రతిష్మాత్మక కార్యక్రమం 'మహానాడు' తదుపరి కార్యాచరణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మరియు ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టే వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ భవిష్యత్తులో ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని, కూటమి భాగస్వామ్య పక్షాలతో చర్చించిన తర్వాతే రాజ్యసభ అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తామని ఆశావహులకు హామీ ఇచ్చారు.

**తెలంగాణ గడ్డపైనే టీడీపీ పుట్టింది..**

ఇదే సమావేశంలో తెలంగాణ టి.టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల మహానాడు వేదికగా 'తెలంగాణ అనే పదం డిక్షనరీలోనే లేదు' అంటూ బక్కని చేసిన వ్యాఖ్యలను చంద్రబాబు తీవ్రంగా తప్పుపట్టారు. "ఎంతో చరిత్ర, సుదీర్ఘ నేపథ్యం ఉన్న ప్రాంతాల గురించి మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఏ ఒక్కరి మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడకూడదు" అని క్లాస్ తీసుకున్నారు. తెలుగుదేశం పార్టీ తెలంగాణ గడ్డపైనే పుట్టిందని, ఆ రాష్ట్రంలో టీడీపీకి ఇప్పటికీ బలమైన కేడర్ ఉందన్న విషయాన్ని గుర్తుచేశారు. తెలంగాణ నుంచి తరలివచ్చి మహానాడును విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, మహానాడులో ఆమోదించిన 33 శాతం మహిళా రిజర్వేషన్ల అంశాన్ని ప్రతి ఒక్క కార్యకర్త ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని చంద్రబాబు సూచించారు.

# హైబ్రిడ్ విధానంలో మహానాడు విజయవంతం

**కృషి చేసిన నేతలను అభినందించిన చంద్రబాబు**

**అమరావతి, మే 30:** తొలిసారిగా హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు ఘనవిజయం సాధించిందని టిడిపి అధినేత, సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. మహానాడును సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన పార్టీ నేతలు, కార్యకర్తలు, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు విజయంపై టీడీపీ జనరల్ సెక్రటరీలు, జోనల్ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నేతలతో ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నిర్వహించిన ఈ సమావేశంలో మహానాడు కార్యక్రమం నిర్వహణ, పార్టీ భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'తెలంగాణ టీడీపీ సీనియర్ నేత బక్కని నర్సింహులు చేసిన కొన్ని వ్యాఖ్యలు సరికావు. ఎంతో చరిత్ర, నేపథ్యం ఉన్న ప్రాంతాల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. తెలుగువారు ఎక్కడ ఉన్నా తెలుగుజాతి ఒక్కటే.. ఏ ఒక్కరి మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడకూడదు. టీడీపీ పుట్టిందే తెలంగాణ గడ్డపై, తెలంగాణలో ఇప్పటికీ బలమైన క్యాడర్ ఉంది. టీడీపీ ఆవిర్భావం తర్వాత తెలంగాణలో సామాజిక న్యాయం, అభివృద్ధికి బాటలు పడ్డాయి. తెలంగాణలో ఉత్సాహంగా మహానాడు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది. మహానాడులో ఆమోదించిన 33శాతం మహిళా రిజర్వేషన్ల అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి' అని అన్నారు.

# ఏపీపై కాంగ్రెస్ ఫోకస్

**షర్మిళకు రాజ్యసభ ఛాన్స్?**

- **ఆంధ్రప్రదేశ్‌పై అధిష్టానం ప్రత్యేక దృష్టి**
- **కర్ణాటక కోటాలో అవకాశం కల్పించే యోచన**
- **వైఎస్ వారసత్వాన్ని తిరిగి చేరువ చేసే వ్యూహం**
- **గాంధీ కుటుంబం మద్దతు షర్మిళకు ప్లస్**
- **కేవీపీ, రఘువీరా పేర్లు పరిశీలనలోనే**
- **పీసీసీ అధ్యక్షురాలి చురుకుదనానికి గుర్తింపు**
- **ఏపీలో పార్టీ పునర్నిర్మాణానికి రాజ్యసభ అస్త్రం**
- **కాంగ్రెస్ భవిష్యత్ వ్యూహంలో షర్మిళ కీలకం?**

**అమరామతి, మే 30:** ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీని మళ్లీ బలోపేతం చేయడంపై అధిష్టానం దృష్టి సారించింది. తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో పార్టీ ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో దక్షిణాదిలో బలహీనంగా ఉన్న ఏపీని తిరిగి గాడిలో పెట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో జరుగుతున్న రాజ్యసభ ఎన్నికలను పార్టీ వ్యూహాత్మకంగా వినియోగించుకోవాలని భావిస్తోంది. రాష్ట్రంలో పార్టీ శ్రేణులకు నూతన ఉత్సాహం కల్పించడంతో పాటు, కాంగ్రెస్ ఇంకా ప్రత్యామ్నాయ శక్తిగానే ఉందనే సందేశాన్ని పంపాలనే లక్ష్యంతో రాజ్యసభ అవకాశం ఏపీ నేతకు ఇవ్వాలన్న ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ పేరు బలంగా వినిపిస్తోంది. పార్టీ పెద్దల పరిశీలనలో పలువురు సీనియర్ నాయకుల పేర్లు ఉన్నప్పటికీ, ప్రస్తుతం షర్మిళకే ఎక్కువ ప్రాధాన్యత లభిస్తున్నట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. కేవీపీ రామచంద్రరావు, మాజీ మంత్రి రఘువీరారెడ్డి వంటి విధేయ నేతలు రేసులో ఉన్నప్పటికీ, భవిష్యత్ ఎన్నికల దృష్ట్యా చురుకైన నాయకత్వాన్ని ప్రోత్సహించాలనే అభిప్రాయం అధిష్టానంలో ఉన్నట్లు సమాచారం. వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తెగా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు కలిగి ఉండటం, పీసీసీ అధ్యక్షురాలిగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ధర్నాలు నిర్వహించడం, మీడియా దృష్టిని ఆకర్షించగల సామర్థ్యం కలిగి ఉండటం షర్మిళకు ప్రధాన బలాలుగా మారాయి. మహిళా నాయకత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలనే కాంగ్రెస్ విధానం కూడా ఆమెకు అనుకూలంగా కనిపిస్తోంది. ప్రస్తుతం కర్ణాటకలో నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. అందులో కాంగ్రెస్‌కు మూడు స్థానాలు దక్కే అవకాశం ఉంది. ఒక స్థానం పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఖాయంగా భావిస్తుండగా, మిగిలిన స్థానాల్లో ఒకదాన్ని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించే అంశాన్ని కాంగ్రెస్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. జూన్ 8 నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ కావడంతో అభ్యర్థుల ఎంపికపై అధిష్టానం ముమ్మర కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే షర్మిళ ఇటీవల రాహుల్ గాంధీని కలవడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు కర్ణాటకలోని కీలక కాంగ్రెస్ నేతలు సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లతో ఆమెకు ఉన్న సాన్నిహిత్యం కూడా అనుకూల అంశంగా మారినట్లు చెబుతున్నారు. వైఎస్ జగన్ కాంగ్రెస్‌ను వీడి వెళ్లిన తర్వాత రాష్ట్రంలో పార్టీ బలహీనపడింది. వైఎస్సార్ అభిమానులను తిరిగి కాంగ్రెస్ వైపు తిప్పుకోవాలంటే షర్మిళ నాయకత్వం ఉపయోగపడుతుందని పార్టీ అగ్రనేతలు భావిస్తున్నట్లు సమాచారం. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు కూడా ఈ విషయంలో సానుకూలంగా ఉన్నారని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సీనియర్ నేతలతో పోలిస్తే షర్మిళ అభ్యర్థిత్వానికే ఎక్కువ మొగ్గు చూపుతున్నట్లు రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. పార్టీని క్షేత్రస్థాయిలో చురుగ్గా ఉంచడంతో పాటు, వైఎస్ వారసత్వాన్ని కాంగ్రెస్‌తో అనుసంధానం చేసే ప్రయత్నంలో షర్మిళ కీలక పాత్ర పోషించగలరని అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే కాంగ్రెస్ సంప్రదాయ ఓటు బ్యాంకును తిరిగి సాధించడం, పార్టీ నాయకత్వాన్ని నిలబెట్టడం, వైసీపీ ప్రభావాన్ని ఎదుర్కోవడం వంటి సవాళ్లు షర్మిళ ముందున్నాయి. అయినప్పటికీ ప్రస్తుత పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు కనిపిస్తున్న అత్యంత గుర్తింపు కలిగిన నాయకురాలు షర్మిళేనన్న అభిప్రాయం పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. రాజ్యసభ అవకాశం ఖరారైతే అది కేవలం వ్యక్తిగత పదవి కాకుండా, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పునర్నిర్మాణానికి అధిష్టానం ఇస్తున్న ప్రాధాన్యతకు సంకేతంగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే, షర్మిళ రాజకీయ ప్రస్థానంలో రాజ్యసభ కొత్త మలుపు కావచ్చునే అంచనాలు పెరుగుతున్నాయి.



# మెగా డీఎస్సీలో ఏ చిన్న తప్పూ జరగలేదు

- నిజాలనే రిపోర్ట్ చేయండి.. అవాస్తవాలను నమ్మొద్దు
- డీఎస్సీ నిర్వహణపై అవాస్తవ కథనాలపై రిక్రూటైన టీచర్లు బాధపడొద్దు
- మెగా డీఎస్సీలో ఉద్యోగాలు వచ్చిన వారంతా కష్టపడి చదివిన వారే
- నిబంధనల ప్రకారమే స్పోర్ట్స్ కోటాలో నియామకాలు
- ఔట్ సోర్సింగ్ ఉద్యోగి నవీన్ కేసులో కోర్టులు చెప్పినట్లే నడుచుకున్నాం
- హారిజాంటల్ రిజర్వేషన్ల విధానం కొందరికి అర్థం కాకపోవచ్చు
- జిల్లాల స్కోర్స్ ముందుగానే పబ్లిష్ చేశాం
- లీకేజి అనే ప్రశ్నే ఉత్పన్నం కాదు
- ప్రతిష్టాత్మక పోటీ పరీక్షలు నిర్వహించిన టీసీఎస్ ఐయాన్‌తో మెగా డీఎస్సీ
- ఉద్దేశ్యపూర్వకంగా తప్పుడు ప్రచారం చేసిన వారిపై కేసులు పెడతాం
- విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్



**అమరావతి, మే 30 (మనసులోమాట ప్రత్యేక ప్రతినిధి) :** మెగా డీఎస్సీ-2025 నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు.. తప్పిదాలు జరగలేదని విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ స్పష్టం చేశారు. గతేడాది డీఎస్సీ ద్వారా రిక్రూటైన అభ్యర్థులు ఎవరూ బాధపడవద్దన్నారు. చాలా కష్టపడి చదివి డీఎస్సీ ద్వారా ఉద్యోగాలను పొందారని అన్నారు. డీఎస్సీ నిర్వహణపై జరుగుతోన్న దుష్ప్రచారాన్ని, అవాస్తవాలను నమ్మొద్దని కోరారు. గత కొంత కొన్ని రోజులుగా మెగా డీఎస్సీ-2025 నిర్వహణపై రాజకీయ దురుద్దేశంతో కొన్ని పార్టీలు, పత్రికలు చేస్తోన్న దుష్ప్రచారానికి విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ శనివారం విద్యా భవన్ లో నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్సులో స్పందించారు. ఇప్పటి వరకు ఏయే అంశాల్లో దుష్ప్రచారం జరుగుతుందో.. అ అంశాలపై సృష్టించిన అనుమానాలపై పూర్తి స్పష్టతనిచ్చారు. కొన్ని రోజులుగా డీఎస్సీ నిర్వహణపై చేస్తోన్న తప్పుడు ప్రచారంలో భాగంగా లేవనెత్తిన ప్రతీ ఆరోపణా తప్పేనంటూ ఆధారాలతో సహా ప్రెస్ మీట్ నిర్వహించారు. మెగా డీఎస్సీ 2025 నిర్వహణ ప్రక్రియను ఆసాంతం వివరిస్తూ మీడియా సమావేశంలో కోన శశిధర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కోన శశిధర్ మాట్లాడుతూ..."మెగా డీఎస్సీ-2025ను అత్యంత పారదర్శకంగా నిర్వహించాం. అభ్యర్థులు కష్టపడి చదవి ఉద్యోగాలు పొందారు. 2018 తర్వాత మళ్లీ 2025లో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. డీఎస్సీ నిర్వహణను సవాల్ చేస్తూ అడ్డుకునేందుకు 241 కేసులు వేశారు. వాటిని ఎదుర్కొని.. కోర్టుల్లో సరైన వాదనలు వినిపించి.. కోర్టు అనుమతులతో రికార్డు టైంలో 148 రోజుల్లో డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేశాం. పండుగ వాతావరణంలో రిక్రూట్మెంట్ లెటర్లు ఇచ్చాం. గతేడాది జరిగిన ఈ డీఎస్సీ నిర్వహణలో తప్పిదాలు జరిగాయంటూ ఇప్పుడు మళ్లీ ఆరోపణలు రావడం వస్తున్నాయి. డీఎస్సీ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగలేదని ఘంటా పథంగా చెబుతున్నాను. అయితే అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు కాబట్టి.. ప్రజలకు వాస్తవాలు వివరించాల్సిన బాధ్యత మాపై ఉంది. మెగా డీఎస్సీ-2025ను అత్యంత పారదర్శకంగా నిర్వహించాం. అభ్యర్థులు కష్టపడి చదవి ఉద్యోగాలు పొందారు. 2018 తర్వాత మళ్లీ 2025లో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. డీఎస్సీ నిర్వహణకు టెట్ నోటిఫికేషన్ ఇవ్వడమనేది మాండేటరి కాబట్టి.... ఆ నోటిఫికేషన్ కూడా ఇచ్చాం. టెట్-డీఎస్సీ మధ్య సమన్వయం ఉంది కాబట్టే ఇంత చక్కగా నిర్వహించగలిగాం. నార్మలైజేషన్ ప్రక్రియను ఏ విధంగా చేస్తామోననే అంశాన్ని కూడా ముందుగానే వివరించాం. చిన్న పొరపాటు లేకుండా అత్యుత్తమంగా డీఎస్సీ నిర్వహించాం. టీచర్ ఉద్యోగాలు ఇచ్చాం. ఎస్సీ వర్గీకరణ, వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్లు అమలు చేశాం. ప్రతీ అంశాన్ని ఆన్ లైన్లో పొందుపరిచాం... వెబ్ సైట్లో పెట్టాం. గడిచిన డీఎస్సీల నిర్వహణ అనుభవంతో చాలా జాగ్రత్తలు తీసుకున్నాం."అని కోన శశిధర్ చెప్పారు.

## ప్రతిష్టాత్మక పోటీ పరీక్షలు నిర్వహించిన సంస్థతో డీఎస్సీ నిర్వహణ

"154 టీసీఎస్ ఐయాన్ సెంటర్లల్లో ఈ డీఎస్సీ పరీక్షను నిర్వహించాం. ఒకే సబ్జెక్టుకు వివిధ తేదీల్లో పరీక్షలు నిర్వహించాం.. కాబట్టి వేర్వేరు పేపర్లే ఉంటాయి. ఒక్కో సబ్జెక్టుకు సుమారు 3 వేల క్వశ్చన్లతో క్వశ్చన్ బ్యాంకు రూపొందించాం. పర్మినెంట్ ఉద్యోగులైన ఇద్దరికి మాత్రమే క్వశ్చన్ బ్యాంకుకు యాక్సెస్ ఉంటుంది. ప్రతి రోజూ పాస్ వర్డ్స్ మారుతూ ఉంటాయి. ఎస్ఎస్‌సీ, ఆర్ఆర్‌బీ, ఐబీపీఎస్, గేట్, ఎన్టీఏ, సీఏటీ, ఏపీపీఎస్సీ, హైకోర్టు పరీక్షలు వంటివి నిర్వహించిన టీసీఎస్ ఐయాన్‌కే ఈ బాధ్యతలు అప్పగించాం. ఇది మాన్యువల్ ఎగ్జామ్ కాదు.. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ పద్ధతిలో మెగా డీఎస్సీ నిర్వహించాం. అన్ని జిల్లాల స్కోర్స్ వెబ్ సైట్లల్లో పబ్లిష్ చేశాం... టెట్, డీఎస్సీ స్కోర్స్ కూడా వెబ్ సైట్లల్లో పబ్లిష్ చేశాం.. ఇప్పటికీ ఉన్నాయి. స్కోర్స్ ఇవ్వలేదని చేస్తున్న ఆరోపణలు అవాస్తవం. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో భాగంగా ముందుగా ఆన్ లైన్లో అప్లోడ్ చేయాలని నిబంధన పెట్టాం.. అయితే వెరిఫికెషన్ కు వచ్చినప్పుడు సర్టిఫికెట్లు తెస్తామని రిక్వెస్ట్ చేయడంతో ప్రభుత్వం అంగీకరించింది. గతానుభవాల దృష్ట్యా వెయిటింగ్ లిస్టు కాకుండా.. 1:1 పద్దతిలో పిలిచాం.. దీన్ని ఆనాడే అందరికీ చెప్పాం. వెరిఫికేషన్లో ఎవరైనా ఫెయిల్ అయితే ఆ తర్వాత వారిని వెరిఫికేషన్‌కు పిలిచాం. హారిజంటల్ రిజర్వేషన్లలో స్పోర్ట్స్, మహిళ, దివ్యాంగులు, ఎక్స్ సర్వీస్ మెన్ కోటాలు ఉంటాయి. ఇలాంటి జాగ్రత్తలు తీసుకున్నాం కాబట్టే కోర్టులు డీఎస్సీ-2025 నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయి. ప్రస్తుతం పేపర్లల్లో వస్తోన్న కథనాలన్నీ హారిజాంటల్ రిజర్వేషన్లకు సంబంధించినవే. ప్రతి ఫిర్యాదును పరిశీలించాం....సమాధానాలిచ్చాం. ఎవరికైనా అనుమాలు ఉంటే.. వారికున్న అనుమానాలను నివృత్తి చేశాం. సంవత్సరం అయిన తర్వాత ఇప్పుడు ఆరోపణలు చేయడం ఆశ్చర్యంగా ఉంది."అని విద్యా శాఖ కార్యదర్శి అన్నారు.

## నవీన్ ఎపిసోడ్‌లో కోర్టులు మా వాదననే బలపరిచాయి

"నవీన్ అనే అభ్యర్థి ఎస్సీఈఆర్టీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి. రెండు పరీక్షలు రాశారు.. ఓ దాంట్లో 1వ ర్యాంక్, రెండో దాంట్లో 6వ ర్యాంక్ వచ్చింది. అతను సెలెక్షన్ లిస్టులో ఉన్నారు.. కానీ వెరిఫికేషన్ కోసం రాలేదు. దీంతో నిబంధన ప్రకారం అతణ్ని రిక్రూట్మెంట్ చేయలేకపోయాం. ఆ తర్వాత నవీన్ కోర్టుకు వెళ్లాడు... కోర్టుల్లో మేమూ మా వాదనలు వినిపించాం. కోర్టు మా వాదనను బలపరిచింది. నవీన్ కేసులో కోర్టులు చెప్పినట్టే నడుచుకున్నాం. అతను వెరిఫికేషన్ ప్రక్రియకు ఎందుకు రాలేదో అతనికే తెలియాలి. లక్షల మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తే ఒక్కరు కూడా ఫిర్యాదు చేయలేదు... తప్పు పట్టలేదు. హారిజంటల్ రిజర్వేషన్లను కొందరు అర్థం చేసుకోలేకపోయారు. ప్రస్తుతం పేపర్లల్లో వస్తున్న వార్తలు అవాస్తమని చెబుతున్నాను... ఆధారాలతో సహా వచ్చాను. స్పోర్ట్స్ కోటాలో కూడా ఎలాంటి తప్పులు జరగలేదు. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు దక్కించుకున్న వారు కూడా కష్టపడి ఉద్యోగాన్ని సాధించారు."అని శశిధర్ చెప్పారు.

## ప్రభుత్వ-ప్రైవేట్ బడుల మధ్య కాంపిటీషన్ ప్రారంభమైంది

"ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ప్రభుత్వ-ప్రైవేట్ బడుల మధ్య కాంపిటేషన్ ప్రారంభమైంది. మా టీచర్లు పిల్లల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ బడుల్లో చేర్పిస్తున్నారు. డీఎస్సీ-2025లో సెలెక్ట్ అయిన ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి పైకి వచ్చిన వారే. డీఎస్సీ నిర్వహణపై అవాస్తవాలు చెప్పొద్దు... ఏమైనా చెప్పాలనుకుంటే నిజాలు చెప్పండి. జరుగుతున్న అవాస్తవ ప్రచారంతో కష్టపడి చదివి టీచర్ ఉద్యోగాలు దక్కించుకున్న వారందరూ బాధపడతారు. టీచర్లెవ్వరూ బాధపడొద్దని కోరుతున్నాను. శాఖాపరంగా తప్పు ఏదైనా ఉంటే చెప్పండి.. నేర్చుకోవడానికి మేం సిద్ధంగా ఉన్నాం. త్వరలో మరో డీఎస్సీని కూడా నిర్వహిస్తాం. దానికీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. తప్పుడు సమాచారాన్ని ప్రజలకు పంపొద్దు. నిజాలనే రిపోర్ట్ చేయండి.. దయచేసి అబద్దాలు మాత్రం చెప్పొద్దు. ఉద్దేశ్యపూర్వకంగా తప్పుడు ప్రచారం చేసిన వారిపై కేసులు పెట్టాం."అని విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ స్పష్టం చేశారు.

# ఆర్టీసీ ఆధునీకరణకు కీలక నిర్ణయాలు

- భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు విశాఖపట్నం నుంచి 40 ప్రత్యేక బస్సులు
- గత ఐదేళ్లలో దెబ్బతిన్న ఆర్టీసీని కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టింది...
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**అమరావతి, మే 30 (మనసులోమాట ప్రత్యేక ప్రతినిధి) :** ముఖ్యమంత్రి అధ్యక్షతన నిర్వహించిన ఏపీఎస్ఆర్టీసీ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో బస్సుల ఆధునీకరణ, ఈవీ బస్సుల విస్తరణ, ఉద్యోగుల సంక్షేమం తదితర అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. గత ఐదేళ్లలో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్న ఆర్టీసీని కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టిందని మంత్రి పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్న స్త్రీ శక్తి పథకం విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకుని కొనసాగుతోందని తెలిపారు. రాష్ట్రంలో దశలవారీగా ఈవీ బస్సుల విస్తరణకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసిందని, తొలి దశలో 700 ఈవీ బస్సులు రెండు నెలల్లో అందుబాటులోకి రానున్నాయని వెల్లడించారు. జూలై నెలలో ఆరు డిపోలలో ఈవీ బస్సుల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు సిద్ధం కానున్నాయని తెలిపారు. తిరుపతికి ప్రత్యేకంగా 300 ఈవీ బస్సులు కేటాయించగా, మరో 500 ఈవీ బస్సుల కొనుగోలు ప్రక్రియ పూర్తయిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3,000 ఈవీ బస్సుల ఏర్పాటుకు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోందని చెప్పారు. విశాఖపట్నం నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి 40 ప్రత్యేక బస్సులను కేటాయించనున్నట్లు తెలిపారు. అలాగే గోదావరి పుష్కరాల సందర్భంగా గోదావరి పేరున ప్రత్యేక బస్సు సర్వీసులను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆర్టీసీని ప్రైవేటీకరించే ఆలోచన ప్రభుత్వానికి లేదని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఆర్టీసీ అవినాభావ అనుబంధమని పేర్కొన్నారు. పీపీపీ విధానంలో డిపోల ఆధునీకరణ చేపడతామని, కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే నైట్ ఔట్ అలవెన్స్ సహా ఉద్యోగుల పలు సమస్యలను పరిష్కరించినట్లు మంత్రి గుర్తుచేశారు. త్వరలో అందుబాటులోకి రానున్న కొత్త ఈవీ బస్సులతో ఏపీఎస్ఆర్టీసీకి మరింత కొత్త రూపు సంతరించుకుంటుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.



# జూన్ నెల పెన్షన్లకు 2728 కోట్లు విడుదల

**అమరావతి, మే 30 (మనసులోమాట ప్రతినిధి) :** రాష్ట్ర వ్యాప్తంగా జూన్ నెలలో 62,34,445 మంది పెన్షన్ దారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు కూటమి ప్రభుత్వం రు. 2728.67 కోట్లు విడుదల చేసినట్టు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శనివారం తెలిపారు. కొత్తగా 5606 స్పౌజ్ ( భార్య / భర్త ) పెన్షన్లు మంజూరు కాగా... ఈ లబ్ధిదారులకు రు 2.24 కోట్లను ప్రభుత్వం ప్రత్యేకంగా విడుదల చేసినట్టు మంత్రి తెలిపారు. ఈ నిధులు అన్నీ జూన్ 1వ తేదీ సోమవారం ఉదయం నుంచే లబ్ధిదారులకు నేరుగా పంపిణీ చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జూన్ నెలతో కలుపుకుని ఇప్పటి వరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కోసం రికార్డు స్థాయిలో రూ. 65,886.57 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. అవ్వాతాతలు, నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నిధులను ప్రతి నెలా 1వ తేదీనే లబ్ధిదారులకు అందిస్తోందని మంత్రి కొండపల్లి తెలిపారు.



# ధవళేశ్వరం ఆయకట్టు రైతులకు శుభవార్త

## నేటి నుంచి నీటి విడుదలకు నిర్ణయం

## నీటిపారుదల సలహామండలి భేటీలో నిర్ణయం

## మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడి

**కాకినాడ, మే 30:** మే 31వ తేదీ నుంచి ధవళేశ్వరం బ్యారేజీ నుంచి కాలువలకు నీటిని విడుదల చేయాలని నిర్ణయించినట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రైతులు ఖరీఫ్‌కు సన్నద్ధం అవుతున్నందన నీటిని విడుదల చేస్తామని అన్నారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తుగా నాట్లు వేసుకునేందుకు సిద్ధం కావాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. ప్రస్తుతం కాలువల మరమ్మతు పనులు కొనసాగుతున్నందున, పరిస్థితిని బట్టి దశలవారీగా వివిధ కాలువలకు నీటిని విడుదల చేస్తామని చెప్పారు. ఈ మేరకు నీటిపారుదల సలహా మండలి సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి సరఫరాపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బలరామకృష్ణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగునీరు అందించేందుకు కాలువలు తెరిచే తేదీలు, నీటి పంపిణీ ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల మరమ్మతుల కోసం రూ. 148 కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేసినట్లు మంత్రి వెల్లడించారు. అలాగే గోదావరి నది కాలుష్య నివారణ కోసం రూ. 100 కోట్లు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి ధన్యవాదాలు తెలుపుతూ మరో తీర్మానం ఆమోదించినట్లు చెప్పారు.

# అమరావతి అర్బన్ మొబిలిటీ ప్లానింగ్‌పై దృష్టి

## హైకోర్టు భవనాల వద్ద రూ.547 కోట్లతో మౌలిక సదుపాయాలు

## ఏపీసీఆర్డీఏ బిల్డింగ్ ట్రైబ్యునల్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

## ఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 61వ సీఆర్డీఏ అథారిటీ

## 18 అంశాలపై చర్చించి ఆమోదం తెలిపిన సీఆర్డీఏ అథారిటీ

**అమరావతి, మే 30 (మనసులోమాట ప్రత్యేక ప్రతినిధి) :** రాజధాని అమరావతిని అంతర్జాతీయ ప్రమాణాల నగరంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 61వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో మొత్తం 18 అంశాలకు ఆమోదం లభించింది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అర్బన్ మొబిలిటీ ప్లానింగ్, మౌలిక వసతుల విస్తరణ, ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి, ప్రత్యేక అగ్నిమాపక విభాగం ఏర్పాటు వంటి అంశాలపై నిర్ణయాలు తీసుకున్నారు. హైకోర్టు భవనాలకు అనుబంధంగా రహదారులు, డ్రైనేజీ, నీటి సరఫరా, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 547.07 కోట్ల వ్యయాన్ని అథారిటీ ఆమోదించింది. అలాగే రాజధానిలో పర్యాటక అభివృద్ధికి ఊతమిచ్చేలా పీపీపీ విధానంలో జెయింట్ అబ్జర్వేషన్ వీల్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అమరావతి ప్రాంతంలో భవన నిర్మాణాలు, అక్రమ కట్టడాలకు సంబంధించిన వివాదాల పరిష్కారం కోసం ప్రత్యేక బిల్డింగ్ ట్రైబ్యునల్ ఏర్పాటు చేయాలని అథారిటీ నిర్ణయించింది. వివాదాలను కోర్టులకు వెళ్లకుండా సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు మీడియేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. రాజధాని పరిధిలో అగ్నిమాపక అనుమతులు, భద్రతా ప్రమాణాల పర్యవేక్షణ కోసం సీఆర్డీఏ ఆధ్వర్యంలో ప్రత్యేక ఫైర్ వింగ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీంతో భవిష్యత్ నిర్మాణాలకు వేగవంతమైన అనుమతులు, మెరుగైన భద్రతా వ్యవస్థ అందుబాటులోకి రానుంది. ఏలూరు నుంచి ప్రకాశం జిల్లా వరకు విస్తరించిన తొమ్మిది జిల్లాల పరిధిలో అమరావతి ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళిక రూపొందించేందుకు ఆర్ఎఫ్‌పీ (రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్) సిద్ధం చేయాలని అథారిటీ ఆమోదించింది. పరిశ్రమలు, సేవారంగం, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాల విస్తరణకు అనుగుణంగా దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికలు రూపొందించనున్నారు. రాజధానిలో నిర్మించే ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య సముదాయాలు, నివాస భవనాలకు సెంట్రల్ డిస్ట్రిక్ట్ కూలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. బల్క్ చిల్లింగ్ యూనిట్ల నుంచి పైపుల ద్వారా శీతలీకరణ అందించే విధానాన్ని అమలు చేయాలని సూచించారు. దీనివల్ల విద్యుత్ వినియోగం తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు లభిస్తుందని అధికారులు వివరించారు. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు మార్గదర్శకాలకు అనుగుణంగా దిగువ, మధ్యతరగతి వర్గాల కోసం అందుబాటు ధరల్లో గృహ సముదాయాలు నిర్మించాలని సీఎం ఆదేశించారు. ప్రతి టౌన్‌షిప్‌లో నివాసాలతో పాటు వర్క్ ఫ్రమ్ హోమ్, వాణిజ్య కార్యకలాపాలకు అనువైన సదుపాయాలు ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఎల్పీఎస్ లేఅవుట్లలో 495 మంది రైతుల అలాట్‌మెంట్ కోడ్లు మారిన కారణంగా తిరిగి రిజిస్ట్రేషన్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడటంతో వారికి రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపునకు అథారిటీ ఆమోదం తెలిపింది. అలాగే అనువుకాని ప్లాట్లకు గ్రామకంఠంలో ఐదు సెంట్ల వరకు భూమి కేటాయించే ప్రతిపాదనకు కూడా అంగీకారం లభించింది. అమరావతి కేవలం పరిపాలనా కేంద్రంగా కాకుండా ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రబిందువుగా ఎదగాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లు, ఆస్పత్రులు, వాణిజ్య సముదాయాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆస్పత్రుల్లో రోగులతో వచ్చే అటెండెంట్లకు కూడా వసతి కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రాజధానిని "బ్లూ-గ్రీన్ సిటీ"గా తీర్చిదిద్దే లక్ష్యంతో సాంకేతికత, పర్యావరణ పరిరక్షణ, ఆర్థికాభివృద్ధి సమన్వయంతో ముందుకు సాగాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు.

మనసులో మాట



# జనాభా పెరుగుదల కాదు వసతుల కల్పనే దేశ ప్రగతికి మూలాధారం!

దేశాభివృద్ధి అనగానే చాలామంది జీడీపీ వృద్ధి, పారిశ్రామిక ప్రగతి, సాంకేతిక పురోగతి వంటి అంశాలను ప్రస్తావిస్తారు. కానీ ఒక దేశం నిజంగా అభివృద్ధి చెందిందా లేదా అన్నది అక్కడి ప్రజల జీవన ప్రమాణాలను బట్టి నిర్ణయించాలి. ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, అందుబాటులో వైద్యం, సురక్షిత నివాసం, ఉపాధి అవకాశాలు, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు, సామాజిక భద్రత అందుతున్నాయా లేదా అన్నదే అసలు కొలమానం. ఈ అంశాల్లో ఇంకా అనేక లోపాలు ఉన్న దేశంలో జనాభా పెంపును ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసమన్న ప్రశ్న తలెత్తుతోంది. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జనాభా పెంపుపై చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి. మూడో సంతానానికి రూ.30 వేలు, నాలుగో సంతానానికి రూ.40 వేలు ప్రోత్సాహకంగా ఇస్తామని ప్రకటించడం ద్వారా ఎక్కువ మంది పిల్లలను కనాలని పరోక్షంగా ప్రోత్సహించారు. దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల తగ్గిపోవడం వల్ల భవిష్యత్తులో పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల పునర్విభజనలో నష్టం జరిగే అవకాశాల నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేసినట్లు భావిస్తున్నారు. అయితే రాజకీయ లాభనష్టాల కంటే ప్రజల జీవన ప్రమాణాలే ముఖ్యమన్న వాస్తవాన్ని పాలకులు మరవకూడదు. ప్రస్తుతం దేశంలో ఉన్న జనాభాకే సరిపడా మౌళిక వసతులు అందుబాటులో లేవన్నది వాస్తవం. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల లేమి, ఉపాధ్యాయుల కొరత సమస్యలు కొనసాగుతున్నాయి. లక్షలాది మంది యువత ఉన్నత విద్య పూర్తిచేసినా ఉపాధి కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. పట్టణాల్లో నివాస సమస్యలు, ట్రాఫిక్ రద్దీ, కాలుష్యం, తగిన మౌలిక వసతుల లేమి రోజురోజుకు పెరుగుతున్నాయి.

దేశంలో ప్రతి సంవత్సరం లక్షలాది మంది యువకులు ఉద్యోగ మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నప్పటికీ, వారికి తగిన ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. నిరుద్యోగం ఇప్పటికే తీవ్రమైన సమస్యగా మారింది. మరోవైపు వ్యవసాయ రంగం కూడా అనిశ్చితితో కొట్టుమిట్టాడుతోంది. రైతులు పంటలకు గిట్టుబాటు ధరలు, సాగునీరు, రుణ సౌకర్యాల కోసం పోరాడాల్సి వస్తోంది. ఈ పరిస్థితుల్లో జనాభా పెంపు గురించి మాట్లాడటం కంటే ప్రస్తుతం ఉన్న జనాభాను ఉత్పాదక శక్తిగా మార్చే దిశగా చర్యలు తీసుకోవడం అత్యవసరం. జనాభా పెరుగుదల వల్ల ఏర్పడే సామాజిక, ఆర్థిక ప్రభావాలను కూడా విస్మరించరాదు. అధిక జనాభా కారణంగా వనరులపై ఒత్తిడి పెరుగుతుంది. భూమి, నీరు, ఆహార వనరుల వినియోగం పెరుగుతుంది. పర్యావరణంపై అదనపు భారం పడుతుంది. ఇప్పటికే వాతావరణ మార్పులు, నీటి కొరత, పర్యావరణ సంక్షోభం ప్రపంచ దేశాలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ నేపథ్యంలో జనాభా నియంత్రణను వదిలేసి పెంపును ప్రోత్సహించడం భవిష్యత్ తరాలపై మరింత భారం మోపే ప్రమాదం ఉంది. మహిళల కోణంలో ఈ అంశాన్ని పరిశీలిస్తే మరిన్ని ఆందోళనకర అంశాలు కనిపిస్తాయి. ఇప్పటికీ దేశంలోని అనేక ప్రాంతాల్లో మహిళలు వివాహం, సంతానం, కుటుంబ బాధ్యతల విషయంలో సామాజిక ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నారు. విద్య, ఉద్యోగం, ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలు ముందుకు సాగుతున్న తరుణంలో ఎక్కువ మంది పిల్లలను కనాలని ప్రోత్సహించడం వారిపై అదనపు ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో మహిళల ఆరోగ్య పరిస్థితులు ఇంకా ఆందోళనకరంగానే ఉన్నాయి. ప్రసూతి సమయంలో సరైన వైద్యం అందక తల్లీబిడ్డల మరణాలు సంభవిస్తున్న సంఘటనలు ఇంకా కనిపిస్తూనే ఉన్నాయి. పిల్లలను కనమని చెప్పడం సులభమే. కానీ వారికి నాణ్యమైన విద్య, ఆరోగ్యం, భద్రత, ఉపాధి అవకాశాలు కల్పించగలమా అనే ప్రశ్నకు ముందుగా సమాధానం చెప్పాలి. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రజా పంపిణీ వ్యవస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. పిల్లల పోషణ, విద్య, ఆరోగ్యం కోసం మరిన్ని వనరులు కేటాయించాలి. మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఇవన్నీ చేయకుండా కేవలం నగదు ప్రోత్సాహకాలు ప్రకటించడం సమస్యకు పరిష్కారం కాదు. మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే, జనాభా ఎక్కువగా ఉండటం వల్లే దేశం బలంగా మారుతుందనుకోవడం పొరపాటు. ప్రపంచంలో జనాభా తక్కువగా ఉన్న అనేక దేశాలు అభివృద్ధిలో అగ్రస్థానాల్లో ఉన్నాయి. వారి బలం జనాభా సంఖ్యలో కాదు, మానవ వనరుల నాణ్యతలో ఉంది. విద్యావంతులు, నైపుణ్యం కలిగిన యువత, సమర్థవంతమైన పరిపాలన, నాణ్యమైన మౌళిక వసతులే ఆ దేశాల విజయానికి కారణం. ప్రభుత్వాలు ప్రజల సంఖ్య పెంచడం కంటే ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంపై దృష్టి సారించాలి. ప్రతి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రతి పిల్లవాడికి నాణ్యమైన విద్య, ప్రతి యువకుడికి ఉపాధి అవకాశం, ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన జీవనం అందేలా చర్యలు తీసుకోవాలి. మహిళల విద్య, ఉపాధి, భద్రత, ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలి. మౌళిక వసతుల అభివృద్ధి, మానవ వనరుల నాణ్యత పెంపు ద్వారానే దేశం నిజమైన అభివృద్ధిని సాధించగలదు. అందుకే నేడు అవసరమైన చర్చ "ఎంత మంది పిల్లలను కనాలి?" అనేది కాదు. "ఇప్పుడున్న ప్రజలకు ఎంత మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించగలుగుతున్నాం?" అనేదే. జనాభా పెంపు కంటే మౌళిక వసతుల కల్పనే దేశ భవిష్యత్తును నిర్ణయించే అసలైన అంశం. ప్రజల అవసరాలను తీర్చగలిగినప్పుడే అభివృద్ధి సార్థకమవుతుంది. లేకపోతే జనాభా పెరుగుదల మరో భారంగా మారే ప్రమాదం ఉంది.

డాక్టర్ కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక



# ఉగ్ర కుట్ర భగ్నం



- ఢిల్లీ, ముంబై, పంజాబ్‌లలో భారీ దాడులకు కుట్ర
- ఐఎస్ఐ, దావూద్ లింకులతో 9 మంది అరెస్ట్
- ఉన్నత విద్యావంతులే సూత్రధారులు!



**ఢిల్లీ:** దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో భారీ ఎత్తున ఉగ్రదాడులు జరపడానికి వ్యూహం రచించిన తొమ్మిది మంది నిందితులను ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు అత్యంత చాకచక్యంగా అరెస్టు చేశారు. పట్టుబడిన ఈ ముఠాకు పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ, అలాగే అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంతో నేరుగా సంబంధాలు ఉన్నట్లు పోలీసులు ధృవీకరించారు. నిందితులు ఢిల్లీ, ముంబై, పంజాబ్ ప్రాంతాలకు చెందిన వారని, వీరిలో కొందరు విదేశీయులు కూడా ఉన్నారని ఉన్నతాధికారులు వెల్లడించారు. అరెస్ట్ చేసిన సమయాల్లో వారి స్థావరాల నుంచి పలు అధునాతన ఆయుధాలను, పేలుడు పదార్థాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఉగ్రవాదులు దేశంలోని కీలక మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకున్నట్లు విచారణలో తేలింది. ముఖ్యంగా అణుకేంద్రాలు, అంతర్జాతీయ విమానాశ్రయాలు, రద్దీగా ఉండే రైల్వేస్టేషన్లు, పవర్‌ప్లాంట్లు వంటి వ్యూహాత్మక ప్రాంతాలపై దాడులు చేయడానికి వీరు స్కెచ్ వేశారు. ప్రజల రక్షణలో ఉండే భద్రతా దళాలను కూడా టార్గెట్ చేసే యోచనలో వీరు ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ ఉగ్రమూక కదలికలపై గత కొంతకాలంగా నిరంతరం నిఘా ఉంచిన పోలీస్ యంత్రాంగం, సరైన సమయంలో దాడి చేసి వీరిని అదుపులోకి తీసుకుంది. ఈ కుట్ర వెనుక పాకిస్థాన్ పాత్ర ఏ మేరకు ఉంది, వీరికి విదేశాల నుంచి అందుతున్న ఆర్థిక వనరులు ఎక్కడి నుంచి వస్తున్నాయి, మరియు వీరిని నడిపిస్తున్న విదేశీ హ్యాండ్లర్లు ఎవరు అనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. రాజధాని ఢిల్లీలో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న ముందస్తు సమాచారంతో అక్కడి పోలీసులు పూర్తిగా అప్రమత్తమయ్యారు. నిఘా వర్గాలు, కేంద్ర పారామిలిటరీ దళాల సమన్వయంతో అన్ని జిల్లాల పోలీస్ యూనిట్లు హైఅలర్ట్‌లో ఉన్నాయి. గతేడాది ఎర్రకోట వద్ద జరిగిన పేలుడులో 15 మంది మరణించిన ఉదంతాన్ని దృష్టిలో ఉంచుకుని భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ప్రస్తుత కేసులో పట్టుబడిన నిందితులందరూ ఉన్నత విద్యావంతులు కావడంతో, సాంకేతికతను వాడుకుంటూ సాగుతున్న 'వైట్ కాలర్ ఉగ్రవాదం'పై కూడా పోలీసులు గట్టి నిఘా పెట్టారు.



# సాంకేతిక సమస్యతో సీయూఈటీ పరీక్ష ఆలస్యం

## కేంద్రంపై ప్రతిపక్షాల విమర్శలు

**న్యూఢిల్లీ, మే 30:** డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ) శనివారం పలు పరీక్షా కేంద్రాల్లో సాంకేతిక సమస్యల కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. దీంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోగా, కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నేత అతిషి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. "మొదట నీట్, తరువాత సీబీఎస్ఈ, ఇప్పుడు సీయూఈటీ.. జాతీయ స్థాయి పరీక్షల నిర్వహణలో కేంద్రం వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది" అని ఆమె సోషల్ మీడియా వేదికగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కూడా కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. "నాలుగు పరీక్షలు, కోటి మంది విద్యార్థులు.. కానీ ఒక్క పరీక్షను కూడా సక్రమంగా నిర్వహించలేకపోయారు" అని విమర్శించారు. విద్యా వ్యవస్థను దెబ్బతీసే విధంగా కేంద్రం వ్యవహరిస్తోందని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న ప్రభుత్వానికి యువతే తగిన సమాధానం చెబుతారని అన్నారు. ఈ అంశంపై స్పందించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ), కొన్ని కేంద్రాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తిన కారణంగా పరీక్ష ప్రారంభంలో జాప్యం జరిగిందని తెలిపింది. అయితే సమస్యను వెంటనే పరిష్కరించి పరీక్షలను సజావుగా నిర్వహించామని వెల్లడించింది. ఆలస్యాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు అదనపు సమయం కేటాయించినట్లు పేర్కొంది. అదేవిధంగా మధ్యాహ్నం నిర్వహించాల్సిన కొన్ని షిఫ్టుల సమయాల్లో కూడా మార్పులు చేసినట్లు ఎన్‌టీఏ తెలిపింది. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం కావాల్సిన పరీక్షను సాయంత్రం 4 గంటలకు వాయిదా వేసినట్లు వెల్లడించింది. కేంద్ర, రాష్ట్ర విశ్వవిద్యాలయాలతో పాటు పలు ప్రైవేటు యూనివర్సిటీల్లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సీయూఈటీ పరీక్షను నిర్వహిస్తోంది. ఈ ఏడాది పరీక్షలు మే 11 నుంచి మే 31 వరకు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి.

# ఆందోళనకరంగా నకిలీ నోట్ల చలామణి

## ఆర్‌బీఐ నివేదికలో పలు అంశాలు వెల్లడి

**ముంబయి, మే 30:** దేశంలో నకిలీ నోట్ల అంతకంతకూ పెరిగిపోతున్నాయి. దర్యాప్తు అధికారుల సోదాల్లో పెద్ద మొత్తంలో నకిలీ కరెన్సీ పట్టుబడుతుండటమే ఇందుకు నిదర్శనం. బ్యాంకింగ్ వ్యవస్థలో నకిలీ కరెన్సీ నోట్ల గుర్తింపు 2025-26లో 5.7 శాతం పెరిగిందని భారత రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. దీనికి ఆన్‌లైన లేదా కరెన్సీ రహిత ప్రవాహం పెరగాలని సూచిస్తున్నారు. నోట్ల రద్దు చేసినా నకిలీ నోట్ల ముద్రణ ఆగడం లేదని తెలుస్తోంది. ప్రధానంగా ముఖ విలువ రూ.200, రూ.500 ఉన్న నోట్లే ఇందులో ఎక్కువగా వుంటున్నాయని తెలిపింది. 2025-26లో మొత్తంగా నకిలీ నోట్ల సంఖ్య 2,29,746కి పెరిగిందని, అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య 2,17,396గా వుందని ఆర్‌బీఐ తన వార్షిక నివేదికలో పేర్కొంది. 2024-25లో నకిలీ రూ.500 నోట్లు 20.5 శాతం పెరిగాయి. అంతకుముందు 1,17,722 గుర్తించగా, తర్వాత ఆ సంఖ్య 1,41,907కి చేరింది. అలాగే రూ.20 ముఖ విలువ ఉండే నోట్లు నకిలీ చలామణి కూడా బాగా పెరిగిందని ఆ నివేదిక తెలిపింది. ఏడాది క్రితం 253 నోట్లు బయటపడగా అవి 47.4శాతం పెరిగి 373కి చేరాయి. 200 నకిలీ నోట్ల సంఖ్య తగ్గింది. 2024-25లో 32,600 వుండగా, 2025-26లో 30,591కి పడిపోయింది. అలాగే వంద నోట్ల నకిలీ కూడా తగ్గింది. 51,069 నుండి 45,621కి పడిపోయింది. రూ.50నోట్లు నకిలీ కూడా 12,015 నుండి 10,274కి తగ్గింది. 2 వేల నోట్లు చలామణి నుండి ఉపసంహరించడంతో వాటి నకిలీ దాదాపు పడిపోయిందని చెప్పవచ్చు. అంతకుముందు ఏడాదిలో 3508 బయటపడగా, 2025-26లో ఈ సంఖ్య 824కి తగ్గిపోయింది. ఆర్ బి ఐలో 2.4శాతం అంటే 5,412 నకిలీ నోట్లు కనుగొనగా ఇతర బ్యాంకుల్లో మొత్తంగా 97.6శాతం అంటే 2,24,334 నోట్లు కనుగొన్నారని నివేదిక పేర్కొంది. ఇంకా పోలీసులు, ఇతర ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నవి ఇందులో కలపలేదని తెలిపింది. పాడైపోయిన నోట్లను తీసివేయడం బాగా తగ్గిందని నివేదిక పేర్కొంది. 2025-26లో ఈ సంఖ్య 1.72లక్షల నోట్లుగా వుండగా అంతకుముందు ఏడాది ఈ సంఖ్య 2.38 లక్షలుగా వుంది.



# ఆపరేషన్ సిందూర్ 2.0కు సిద్ధం..

## పాక్‌కు ఆర్మీ చీఫ్ హెచ్చరిక

**న్యూఢిల్లీ, మే 30:** అవసరమైతే 'ఆపరేషన్ సిందూర్ 2.0' చేపట్టేందుకు భారత సాయుధ దళాలు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నాయని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది స్పష్టం చేశారు. దేశ భద్రతకు ఎలాంటి ముప్పు వచ్చినా సమర్థవంతంగా ఎదుర్కొనే సామర్థ్యం భారత త్రివిధ దళాలకు ఉందని పేర్కొన్నారు. పుణెలో నిర్వహించిన నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్‌డీఏ) 150వ పాసింగ్ ఔట్ పరేడ్ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, శాంతి అనేది తాత్కాలిక పరిస్థితి మాత్రమేనని, అవసరమైతే ఆపరేషన్ సిందూర్ రెండో దశకు కూడా సైన్యం సిద్ధంగా ఉంటుందని తెలిపారు. భవిష్యత్ యుద్ధాలు కేవలం భూమి, సముద్రం, ఆకాశానికే పరిమితం కావని, అంతరిక్షం, సైబర్, కాగ్నిటివ్ డొమెయిన్లలో కూడా పోరాటాలు సాగే అవకాశాలు ఉన్నాయని ద్వివేది పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సైనిక వ్యూహాలు, భద్రతా చర్యలు, సాంకేతిక సామర్థ్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు.



ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం తన సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిందని, లక్ష్యాలను కచ్చితత్వంతో ఛేదించే శక్తి తమకు ఉందని నిరూపించిందన్నారు. భవిష్యత్ యుద్ధాల్లో ప్రజల విశ్వాసం, జాతీయ ఐక్యత కూడా కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. గత పదేళ్లలో భారత సాయుధ దళాల సామర్థ్యంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని, ఇందులో యువత పాత్ర ఎంతో ముఖ్యమని ఆర్మీ చీఫ్ తెలిపారు. ఆధునిక యుద్ధ అవసరాలకు అనుగుణంగా డ్రోన్ బెటాలియన్లు, దివ్యాస్త్ర బ్యాటరీలు, శక్తిమాన్ రెజిమెంట్లు, భైరవ్ బెటాలియన్లు వంటి సాంకేతిక ఆధారిత ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. నెట్‌వర్కింగ్, డేటా ఆధారిత యుద్ధ వ్యూహాలు భవిష్యత్‌లో కీలక వనరులుగా మారనున్నాయని పేర్కొన్న ఆయన, డ్రోన్ల వినియోగంపై అన్ని సైనిక శిక్షణ అకాడమీల్లో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. భారత భద్రతకు ఎలాంటి ముప్పు వచ్చినా తగిన ప్రతిస్పందన ఇవ్వడానికి త్రివిధ దళాలు అప్రమత్తంగా, సర్వసన్నద్ధంగా ఉన్నాయని జనరల్ ఉపేంద్ర ద్వివేది స్పష్టం చేశారు.



# తెలుగు మహిళా చైతన్యానికి తొలి చిరునామా

## నేడు దేశ బాంధవి దువ్వూరి సుబ్బమ్మ వర్ధంతి

భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో మహిళల పాత్ర ఎంతో విశిష్టమైనది. దేశ స్వేచ్ఛ కోసం పురుషులతో సమానంగా పోరాడి త్యాగాలు చేసిన మహిళల్లో దువ్వూరి సుబ్బమ్మ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లిన తొలి తెలుగు మహిళగా ఆమె చరిత్ర సృష్టించారు. దేశభక్తి, ధైర్యసాహసాలు, సామాజిక సేవతో తెలుగు మహిళలకు ఆదర్శంగా నిలిచిన దువ్వూరి సుబ్బమ్మ వర్ధంతి నేడు. తూర్పుగోదావరి జిల్లా ద్రాక్షారామంలో 1880 నవంబర్‌లో మల్లాది సుబ్బావధాని దంపతులకు జన్మించిన సుబ్బమ్మ చిన్న వయసులోనే దువ్వూరి వెంకయ్యతో వివాహం జరిగింది. అయితే బాల్య వయసులోనే భర్తను కోల్పోయి వితంతువుగా మారారు. ఆ కాలంలో మహిళలపై ఉన్న సామాజిక ఆంక్షలను లెక్కచేయకుండా దేశసేవనే లక్ష్యంగా ఎంచుకున్నారు. మహాత్మా గాంధీ పిలుపుతో స్వాతంత్ర్యోద్యమంలో అడుగుపెట్టిన సుబ్బమ్మ సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ అనేక సభల్లో ప్రసంగించారు. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నందుకు పలుమార్లు జైలు శిక్షను అనుభవించారు. ఒక సందర్భంలో బ్రిటిష్ అధికారులు క్షమాపణ చెబితే విడుదల చేస్తామని చెప్పగా, "నా కాలి గోరు కూడా అలా చేయదు" అని ధైర్యంగా సమాధానమిచ్చి తన దేశభక్తిని చాటుకున్నారు. ఆమె నిబద్ధతను చూసి మహాత్మా గాంధీ సైతం ప్రశంసించారు. స్వాతంత్ర్యోద్యమంతో పాటు మహిళల విద్యాభివృద్ధి కోసం కూడా దువ్వూరి సుబ్బమ్మ విశేషంగా కృషి చేశారు. రాజమండ్రిలో బాలికల కోసం 'సనాతన స్త్రీవిద్యాలయం' స్థాపించి విద్యాబోధనకు తోడ్పడ్డారు. మహిళల్లో చైతన్యం పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఖద్దరు ప్రచారం, విరాళాల సేకరణ, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండేవారు. 1923లో కాకినాడలో జరిగిన కాంగ్రెస్ మహాసభల్లో ఆమె అందించిన సేవలకు గుర్తింపుగా 'దేశ బాంధవి' అనే గౌరవ బిరుదును ప్రదానం చేశారు. దాదాపు 16 సంవత్సరాల పాటు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) సభ్యురాలిగా సేవలందించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంగా ప్రజలకు స్వీట్లు పంచి ఆనందాన్ని పంచుకున్న సుబ్బమ్మ, జీవితాంతం ప్రజాసేవకు అంకితమయ్యారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మరణించిన రోజునే, 1964 మే 31న ఆమె కన్నుమూశారు. స్వాతంత్ర్యోద్యమంలో ధైర్యసాహసాలతో ముందుండి పోరాడిన దువ్వూరి సుబ్బమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం. దేశభక్తి, త్యాగం, సామాజిక చైతన్యానికి ప్రతీకగా ఆమె చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

# ధూమపానం... ఆరోగ్యానికి హానికరం

## నేడు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం




సొలనేసి కుటుంబానికి చెందిన ఒక చిన్న మొక్క ఆకుల ద్వారా తయారై, కాల్చినప్పుడు పొగను విడుదల చేయడం వలనే దీనికి 'పొగాకు' అనే పేరు వచ్చింది. దీని ఆకుల నుండి సిగరెట్లు, చుట్టలు తయారు చేస్తారు. దీనిని కొన్ని రకాల తాంబూలాలలో కూడా ఉపయోగిస్తుంటారు. చారిత్రక ఆధారాల ప్రకారం క్రీస్తు పూర్వం 1400 ఏళ్ల నాడే పొగాకు వాడకం మొదలైంది. ఉత్తర, దక్షిణ అమెరికా ప్రాంతాల్లోని స్థానిక తెగల వారు పొగాకును దేవుని కానుకగా పరిగణించే వారు. వివిధ వేడుకల్లో పొగ తాగడం ఒక ఆచారంగా ఉండేది. పొగాకు చుట్టల నుంచి వెలువడే ధూమ మేఘాల ద్వారా తమ ప్రార్థనలు భగవంతుని చేరుకుంటాయని వారు బలంగా నమ్మేవారు. యూరోపియన్లు అమెరికాలో అడుగు పెట్టడం ప్రారంభమయ్యాక, క్రీస్తుశకం 16వ శతాబ్దం నాటికి పొగాకు క్రమంగా యూరోపియన్ దేశాలకు, ఆ తర్వాత శరవేగంగా ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించింది. బ్రిటిష్ వారి ద్వారా పొగాకు భారతదేశానికి చేరుకుంది. పొగాకు పరిచయం కావడానికి ముందు భారతదేశంలో ఎక్కువగా గంజాయితోనే పొగ తాగేవారు. ఆధునిక వైద్య పద్ధతులు అందుబాటులోకి వచ్చిన తొలినాళ్లలో పొగాకును ఒక ఔషధంగా పరిగణించడం విశేషం. సిగరెట్ల కంపెనీలు వైద్యులతోనే వ్యాపార ప్రకటనలు ఇప్పించి ప్రచారం చేసుకునేవి. 20వ శతాబ్దిలో సగానికి సగం కాలం ఇలాగే గడిచింది. అయితే, పొగాకు వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక అనర్థాలు తలెత్తుతున్నట్లు శాస్త్రీయంగా గుర్తించిన తర్వాతే పరిస్థితిలో మార్పు వచ్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) సహా పలు అంతర్జాతీయ ఆరోగ్య సంస్థలు పొగాకు వ్యతిరేక ప్రచారాన్ని తీవ్రం చేశాయి. పలు ప్రభుత్వాలు కూడా పొగాకు వాడకంపై ఆంక్షలు అమలులోకి తెచ్చాయి. బొలీవియా, పెరూ దేశాలను పొగాకు జన్మస్థలంగా పరిగణిస్తారు. క్రిస్టోఫర్ కొలంబస్ యాత్రల ద్వారా ఐరోపాకు తీసుకురాబడిన పొగాకు సాగు.. క్రమంగా ఉత్తర అమెరికా, చైనా, భారతదేశం, పూర్వ యూఎస్‌ఎస్‌ఆర్ భూభాగం, ఉజ్బెకిస్తాన్, కజకిస్తాన్, ఉక్రెయిన్ వంటి దేశాలకు విస్తరించింది. పొగాకు




వినియోగం వల్ల ఎదురయ్యే అనర్థాలను వివరించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ 1988 నుంచి ప్రతి ఏటా మే 31వ తేదీని 'ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం'గా నిర్వహిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం 110 కోట్ల మంది పొగ తాగుతున్నారని, ఏటా పొగాకు కారణంగా దాదాపు 70 లక్షల మంది మరణిస్తున్నారని డబ్ల్యూహెచ్ఓ గణాంకాలు చెబుతున్నాయి. 1987లో జరిగిన ప్రపంచ ఆరోగ్య సంస్థ సమావేశంలో మొదట 1988, ఏప్రిల్ 7ను ధూమపాన రహిత దినోత్సవంగా పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా పొగాకు వినియోగదారులను ఆ రోజున 24 గంటలపాటు పొగాకు ఉత్పత్తులను వాడకుండా ఉండమని కోరారు. ఆ తర్వాత 1988లోనే జరిగిన మరో సమావేశంలో, ప్రతి సంవత్సరం మే 31న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ప్రకటించారు. ప్రపంచంలోనే అత్యధికంగా కిరిబాటి దీవిలో మూడు వంతుల్లో రెండొంతుల మంది పురుషులు, మూడొంతుల మంది మహిళలు ధూమపానానికి అలవాటు పడ్డారు. యూరప్‌లోని మాంటెనెగ్రో దేశంలో 46 శాతం మందికి ఈ అలవాటుంది. గ్రీస్‌లో 50 శాతం మంది మగవాళ్లు, 35 శాతం మంది ఆడవాళ్లు ధూమపానం చేస్తారు. ప్రపంచంలోనే అత్యధికంగా ఈస్ట్ తైమూర్‌లో 80 శాతం మంది పురుషులు పొగ తాగుతుండగా, అక్కడ కేవలం 6 శాతం మంది మహిళలకు మాత్రమే ఆ అలవాటుంది. రష్యాలో 15 ఏళ్లు పైబడిన మగవాళ్లలో 60 శాతం మంది, మహిళల్లో 23 శాతం మంది పొగ తాగుతున్నారు. ఇక తక్కువగా పొగ తాగేవారు ఉండే దేశాల జాబితాలో ఘనా, ఇథియోపియా, నైజీరియా, ఎరిత్రియా, పనామా ముందువరుసలో ఉన్నాయి. ఆఫ్రికా ఖండంలో కేవలం 14 శాతం మంది మాత్రమే పొగ తాగుతారని నివేదికలు చెబుతున్నాయి. ఇటీవలి కాలంలో విస్తృతంగా జరుగుతున్న అవగాహన కార్యక్రమాల ఫలితంగా భారతదేశంలో పొగతాగే వారి సంఖ్య 33.8 శాతం నుంచి 23 శాతానికి తగ్గడం కొంత ఉపశమనం కలిగించే అంశం. సిగరెట్లు, బీడీలు, సిగార్లు, హుక్కా వంటి ధూమపానం, గుట్కా నమలడం కోసం పొగాకును మార్కెట్లో రకరకాలుగా విక్రయిస్తున్నారు. నికోటిన్ అనేది పొగాకులో ఉండే ప్రధాన విష పదార్థం, ఇది మానవులను ధూమపానం వ్యసనానికి బానిసలుగా మారుస్తుంది. పొగాకును ఏ రూపంలో తీసుకున్నా నష్టాలే అధికం. ఇది శరీర అవయవాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఊపిరితిత్తులకు తీవ్ర ముప్పు వాటిల్లి ఎంఫసియా, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సీవోపీడీ) లాంటి ప్రమాదకరమైన వ్యాధులు సోకుతాయి. మెదడులో రక్త ప్రసరణకు అంతరాయం ఏర్పడుతుంది. గొంతు క్యాన్సర్, గుండెపోటు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అంతేకాకుండా, పొగ తాగే వారి పక్కన ఉండి ఆ పొగను పీల్చే (పాసివ్ స్మోకింగ్) వారికి కూడా సమానమైన ముప్పు ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మరణాలకు కారణమవుతున్న క్యాన్సర్‌లు, గుండె జబ్బులు, నాన్-కమ్యూనికెబుల్ వ్యాధులు (ఎన్సీడీ) వంటి దీర్ఘకాల శ్వాసకోశ వ్యాధులు ధూమపానం వలనే సంభవిస్తున్నాయి. పొగాకు ఊపిరితిత్తులను పూర్తిగా దెబ్బతీయడం వల్ల తాగే వారిలో తీవ్ర శ్వాస సంబంధిత సమస్యలతో పాటు అధిక శ్లేష్మంతో కూడిన దగ్గు వస్తుంది. 80 శాతం కంటే ఎక్కువ ఊపిరితిత్తుల క్యాన్సర్ మరణాలకు ధూమపానమే కారణమని తేలింది. ఒక సిగరెట్‌లో 70కి పైగా హానికరమైన, క్యాన్సర్ కలిగించే రసాయనాలు ఉంటాయి. గతంలో కోవిడ్ మహమ్మారి విజృంభించిన సమయంలో పొగ తాగడం చాలా వరకు తగ్గింది. పొగ తాగడం నేరుగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపుతుందనే భయం ఒక కారణమైతే, లాక్‌డౌన్ కట్టుదిట్టమైన చర్యల వల్ల షాపులు మూసివేయడం, ఇళ్ల నుండి బయటికి వెళ్లలేకపోవడం వల్ల పొగాకు వాడకం తాత్కాలికంగా తగ్గింది. సమాజంలో ఈ మహమ్మారి అలవాటును దూరం చేయాలంటే కేవలం చట్టాలు, ఆంక్షలు మాత్రమే సరిపోవు; ప్రతి ఒక్కరిలోనూ స్వీయ నియంత్రణ, ఆరోగ్య స్పృహ పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

# ట్రెండ్ సెట్టర్ ఘట్టమనేని కృష్ణ

## ఆంధ్రా జేమ్స్ బాండ్ జయంతి



తెలుగు జాతి గర్వించదగ్గ గొప్ప నటుడు కృష్ణ. నిజానికి తెలుగు చిత్రసీమలో ఆయన ఒక ట్రెండ్ సెట్టర్. నట శేఖరునిగా, సూపర్ స్టార్ గా స్వయం కృషితో తెలుగు సినీ ప్రేక్షకుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని దక్కించుకున్న గొప్పతనం ఆయనది. ఎన్టీఆర్ లాగా పౌరాణికాల, ఏ ఎన్ ఆర్ లాగా సాంఘికాల, కాంతారావు లాగా జానపదాల, శోభన్ బాబు లాగా కుటుంబ కథా భరితమైన, ఉదాత్తమైన వ్యక్తిత్వం కలిగిన పాత్రలలో నటించకున్నా, చిరంజీవి లాగా నృత్యం చేయ లేక పోయినా, ఇవన్నీ పక్కన పెట్టి, మాస్ ఓరియంటెడ్, ఎంటర్టైనర్ కౌబాయ్ జేమ్స్ బాండ్ చిత్రాలలో నటించి, యువతను థియేటర్ బాట పట్టించి, ఎందరికో రోల్ మోడల్ గా నిలిచిన అసాధ్యుడు కృష్ణ. కృష్ణ సాధించింది మామూలు స్టార్ డమ్ కానే కాదు. ఒక సమయంలో ఊరూరా కృష్ణకు రికార్డు స్థాయిలో 2500 అభిమాన సంఘాలు ఉండేవి అంటే అది సామాన్య విషయం కాదు. సినీ పరిశ్రమలోని 24 క్రాఫ్ట్స్ పై పట్టు ఉన్న కృష్ణ తెలుగు చిత్ర పరిశ్రమలో చేయని ప్రయోగం లేదు. తెలుగు వెండి తెరకు సరికొత్త ఒరవడులు దిద్దుతూ.. ఆయన పరిచయం చేయని కొత్త ప్రయోగం అంటే అతిశయోక్తి కాదు. కృష్ణ (ఘట్టమనేని శివరామ కృష్ణ మూర్తి) తెలుగు సినిమా నటుడు, దర్శకుడు, నిర్మాత. 1942 మే 31 న గుంటూరు జిల్లా, తెనాలి మండలం తెనాలి పట్టణానికి 4 కిలోమీటర్ల దూరంలోని బుర్రిపాలెం గ్రామస్తులైన ఘట్టమనేని వీర రాఘవయ్య చౌదరి, నాగరత్న దంపతుల పెద్ద కొడుకుగా జన్మించాడు. 1964లో ప్రముఖ దర్శక నిర్మాత ఆదుర్తి సుబ్బారావు అందరూ కొత్తవాళ్ళతో తాను తీస్తున్న తేనె మనసులు కోసం కొత్త నటులు కావాలని ఇచ్చిన పత్రికా ప్రకటనకు తన ఫోటోలు పంపించి, పలు వడపోతల తర్వాత ఆదుర్తి సుబ్బారావు ద్వారా కృష్ణన ఇద్దరు కథా నాయకుల్లో ఒకడిగా ఎంపిక కాబడినాడు. అలా తెలుగు చిత్రసీమలో అడుగు పెట్టిన కృష్ణ నట జీవితం ఉదయం, మధ్యాహ్నం మాత్రమే కాక మూడవ షిఫ్ట్ రాత్రి పది గంటల నుంచి తెల్లవారు జామున 2 గంటల వరకు ఉండేది. చివరికి నిద్ర పోతున్న సమయంలో కాస్ట్యూమ్స్ వేసుకుని పడుకుంటే నిద్రిస్తున్న సన్నివేశాలు చిత్రీకరించుకున్న సందర్భాలు ఉన్నాయి. 1968లో కృష్ణ నటించిన 10 సినిమాలు, 1969లో రికార్డు స్థాయిలో 19 సినిమాలు, 1970లో 16 సినిమాలు, 1971లో 11 సినిమాలు, 1972లో 18 సినిమాలు, 1973లో 15 సినిమాలు, 1974లో 13 సినిమాలు, 1975లో 8 సినిమాలు విడుదల కావడం గమనార్హం. 1972లో ఒకే ఏడాది 17 సినిమాలను విడుదల చేసి రికార్డు సృష్టించాడు. ప్రపంచం లో మరే సినీ నటుడికీ ఇలాంటి రికార్డు లేదు.

తెలుగులో "తొలి జేమ్స్ బాండ్ సినిమా" (గూఢచారి 116), తొలి "కౌబాయ్ సినిమా" (మోసగాళ్ళకు మోస గాడు), తొలి "ఫుల్ స్కోప్ సినిమా" (అల్లూరి సీతారామ రాజు), "తొలి 70 ఎంఎం సినిమా" (సింహాసనం) వంటివి సూపర్ స్టార్ కృష్ణ సినిమాలే. తెలుగులో సాంతకేతికం గానూ పలు తొలి తెలుగు సినిమాలు కృష్ణవే. కొల్లేటి కాపురంతో తెలుగులో ఆర్.ఓ. సాంకేతికత పరిచయం చేశాడు. మొదటి ఓఆర్‌డబ్ల్యు కలర్ సాంకేతిక తతో తీసిన సినిమా గూడుపు ఠాణి. తొలి తెలుగు ఫ్యూజీ కలర్ చిత్రం భలే దొంగలు. తెలుగులో 70 ఎంఎం సాంకేతికత ఉపయోగించిన తొలి సినిమా సింహాసనం. సింహాసనం సినిమా స్టీరియోఫోనిక్ 6 ట్రాక్ సాంకేతికతతో సౌండ్ టెక్నాలజీ వాడిన తొలి తెలుగు సినిమా. అల్లూరి సీతారామరాజు తెలుగులో ఫుల్‌స్కోప్ సినిమాల్లో మొదటిది. బాక్సాఫీస్ రికార్డుల పరంగా చూస్తే, మద్రాస్ నగరంలో వంద రోజులు పూర్తిచేసుకున్న తొలి తెలుగు చిత్రంగా చీకటి వెలుగులు, హైదరాబాద్ నగరంలో ఏడాది పాటు ఆడిన తొలి తెలుగు సినిమాగా అల్లూరి సీతారామరాజు నిలిచిపోయాయి. 1982లో భవనం వెంకట్రామ్ ప్రభుత్వం హైదరాబాద్లో పద్మాలయా సంస్థకు స్టూడియో నిర్మించుకోవడానికి జూబ్లీ హిల్స్ లో 10 ఎకరాల స్థలాన్ని ఇవ్వగా, 1983 నవంబరు 21న నాటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు చేతుల మీదుగా పద్మాలయా స్టూడియోస్ ప్రారంభింప చేసుకుని కృష్ణ స్టూడియో యజమాని అయ్యాడు. స్వంత నిర్మాణ సంస్థ పద్మాలయా పిక్చర్స్ ద్వారా 1971లో తీసిన మోస గాళ్ళకు మోసగాడు మాత్రం భారీ విజయాన్ని, సాహసిగా కృష్ణకు పేరును తెచ్చి పెట్టింది. మోస గాళ్ళకు మోసగాడు సినమా ఆంగ్లం లోకి ట్రెజర్ హంట్ పేరిట అనువాదమై 123 దేశాల్లో విడుదలైంది, మంచి విజయాన్ని సాధించింది. కృష్ణకు 1997లో ఫిల్మ్‌ఫేర్ సౌత్ జీవిత సాఫల్య పురస్కారం, 2003లో ఎన్టీఆర్ జాతీయ పుర స్కారం, 2008లో ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్, 2009లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారం వంటి గౌరవాలు లభించాయి. ఆస్ట్రేలియా ప్రభుత్వం కృష్ణను గౌరవిస్తూ ఓ పోస్టల్ స్టాంప్ కూడా విడుదల చేసింది. 1976లో కేంద్ర కార్మిక శాఖ మంత్రి కె.వి.రఘునాథ రెడ్డి చేతుల మీదుగా కృష్ణ "నటశేఖర" బిరుదును అందుకున్నాడు. 1972లో జైఆంధ్ర ఉద్యమం జరిగినప్పుడు కృష్ణ ఆ ఉద్యమానికి బహిరంగంగా మద్దతు నిచ్చాడు. 1984 అక్టోబరులో ఇందిరా గాంధీ దారుణహత్యకు గురైనప్పుడు కృష్ణ ఆమె అంత్యక్రియలకు ఢిల్లీ వెళ్ళి, రాజీవ్ గాంధీని కలవడం జరిగింది. అలా 1984లో కృష్ణ కాంగ్రెస్ పార్టీలో చేరాడు. 1989లో కృష్ణ కాంగ్రెస్ తరఫున ఏలూరు లోక్‌సభ నియోజక వర్గం నుంచి పోటీచేసి విజయం సాధించాడు. 2009 ఎన్నికల్లో వై.ఎస్.రాజశేఖర రెడ్డి కోరక మేరకు కాంగ్రెస్ పార్టీకి కృష్ణ కుటుంబం నైతిక మద్దతు అందించింది. కరువు బాధితుల సహాయ నిధికి సినిమా తారల యాత్ర పేరుతో 1972 అక్టోబరు 28 నుంచి నవంబరు 2 వరకు విజయవాడ, తెనాలి, గుంటూరు, రాజమండ్రి, హైదరాబాద్ లలో తోటి నటీనటులు, సాంకేతిక నిపుణులను కూడగట్టి కార్యక్రమాలు నిర్వహించాడు. వచ్చిన డబ్బు సహాయ నిధికి అందిం చారు. ప్రముఖ నటుడు, నిర్మాత, దర్శకుడు, పద్మాలయా స్టూడియో అధినేత, మాజీ ఎంపీ, సూపర్‌స్టార్ కృష్ణ (80) 2022 సంవత్సరం నవంబర్ 15న కార్డియాక్ అరెస్టుకు గురై, ఆసుపత్రికి తరలించబడి చికిత్స పొందుతూ తనువు చాలించి, ఆయన తుదిశ్వాస విడిచి, అశేష అభిమానులను శోక సంద్రంలో ముంచి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

# జూన్ నుంచి మారనున్న కీలక ఆర్థిక నిబంధనలు

**న్యూఢిల్లీ :** మే నెల ముగిసి జూన్ నెల ప్రారంభం కానున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా పలు కీలక ఆర్థిక నిబంధనలు అమల్లోకి రానున్నాయి. వంటగ్యాస్ ధరల సవరణ నుంచి క్రెడిట్ కార్డుల ఛార్జీలు, మ్యూచువల్ ఫండ్ల నిబంధనలు, ఆధార్ అప్‌డేట్ గడువు వరకు అనేక మార్పులు సామాన్యులపై ప్రభావం చూపనున్నాయి. ప్రతి నెల మాదిరిగానే జూన్ 1న వంటగ్యాస్ సిలిండర్ ధరలను చమురు సంస్థలు సమీక్షించనున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, ముడి చమురు ధరలను బట్టి గృహ, వాణిజ్య సిలిండర్ల ధరల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. భారతీయ రిజర్వు బ్యాంకు విధానాలకు అనుగుణంగా పలు బ్యాంకులు స్థిర నిక్షేపాలు, రుణాలపై వడ్డీ రేట్లను సవరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. కొత్తగా రుణాలు తీసుకునే వారు, ఇప్పటికే నెలవారీ వాయిదాలు చెల్లిస్తున్న వారిపై ఈ మార్పుల ప్రభావం ఉండొచ్చు. జూన్ నుంచి పలు బ్యాంకులు తమ క్రెడిట్ కార్డు నిబంధనల్లో కూడా మార్పులు తీసుకురానున్నాయి. రివార్డు పాయింట్ల పరిమితి, వినియోగ సేవల బిల్లులపై అదనపు రుసుములు, విమానాశ్రయ విశ్రాంతి కేంద్రాల సదుపాయాల విషయంలో మార్పులు ఉండనున్నట్లు సమాచారం. అందువల్ల వినియోగదారులు తమ బ్యాంకుల తాజా నిబంధనలను పరిశీలించాలని సూచిస్తున్నారు. అత్యంత ముఖ్యంగా ఆధార్ వివరాల ఉచిత సవరణకు సంబంధించిన గడువు జూన్ 14తో ముగియనుంది. పేరు, చిరునామా, పుట్టిన తేదీ వంటి వివరాలను ఆన్‌లైన్ ద్వారా ఉచితంగా సవరించుకునే




అవకాశం అప్పటి వరకు మాత్రమే ఉంటుంది. గడువు ముగిసిన తర్వాత రుసుము చెల్లించాల్సి రావచ్చు. మరోవైపు మ్యూచువల్ ఫండ్ లావాదేవీలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా మార్చేందుకు కొత్త నిబంధనలు దశలవారీగా అమల్లోకి రానున్నాయి. ఈ మార్పులు పెట్టుబడిదారులకు మరింత భద్రత, సౌలభ్యం కల్పిస్తాయని నిపుణులు చెబుతున్నారు. జూన్ నెలలో అమల్లోకి రానున్న ఈ మార్పులు సామాన్యుల ఆర్థిక ప్రణాళికలపై ప్రత్యక్ష ప్రభావం చూపనున్న నేపథ్యంలో ప్రజలు ముందుగానే అప్రమత్తంగా ఉండాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

# స్పైస్‌జెట్‌కు రూ.124 కోట్ల పన్ను నోటీసు




**న్యూఢిల్లీ :** ప్రముఖ తక్కువ ఖర్చు విమానయాన సంస్థ స్పైస్‌జెట్ మరోసారి ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుంది. జీఎస్టీ రిటర్నులు వరుసగా దాఖలు చేయకపోవడంతో వస్తు సేవల పన్ను శాఖ సంస్థకు రూ.124.65 కోట్ల పన్ను డిమాండ్ నోటీసు జారీ చేసింది. అంతేకాకుండా సంస్థ జీఎస్టీ నమోదు ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసు కూడా జారీ చేసినట్లు సమాచారం. అధికారుల వివరాల ప్రకారం నిర్దేశిత గడువులో రిటర్నులు సమర్పించకపోవడంతో సంబంధిత నిబంధనల ప్రకారం తాత్కాలిక అంచనా ప్రక్రియ చేపట్టి బకాయిలను ఖరారు చేశారు. వివిధ నెలలకు సంబంధించిన పన్ను బకాయిలను కలిపి మొత్తం రూ.124.65 కోట్ల డిమాండ్‌ను నిర్ణయించినట్లు తెలుస్తోంది. జీఎస్టీ నమోదు రద్దుకు సంబంధించి ఇప్పటికే నోటీసు జారీ చేసినప్పటికీ సంస్థ నుంచి ఇంకా పూర్తి స్థాయి సమాధానం అందలేదని అధికారులు పేర్కొన్నట్లు సమాచారం. పెండింగ్‌లో ఉన్న రిటర్నులను వెంటనే దాఖలు చేసి నిబంధనలను పాటించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే స్పైస్‌జెట్ ఆర్థికంగా క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. గత త్రైమాసికంలో కూడా సంస్థ భారీ నష్టాలను నమోదు చేసినట్లు వెల్లడించింది. ఈ పరిణామాల ప్రభావం సంస్థ షేర్లపై కూడా కనిపించినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. పన్ను శాఖ తాజా చర్యలతో స్పైస్‌జెట్ భవిష్యత్ కార్యాచరణపై విమానయాన రంగంలో ఆసక్తికర చర్చ సాగుతోంది. ప్రస్తుతం సంస్థ ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తుందనేది కీలకంగా మారింది.

# జూన్‌లో బ్యాంకులకు వరుస సెలవులు

## ముందుగానే ప్లాన్ చేసుకోండి..!

**హైదరాబాద్ :** జూన్ నెలలో బ్యాంకు ఖాతాదారులు తమ ఆర్థిక లావాదేవీలను ముందుగానే ప్రణాళిక చేసుకోవాల్సిన అవసరం ఉంది. భారతీయ రిజర్వు బ్యాంకు విడుదల చేసిన సెలవుల జాబితా ప్రకారం వారాంతపు సెలవులతో పాటు పలు ప్రాంతీయ పండుగల సందర్భంగా బ్యాంకులు మూసివేయబడనున్నాయి. జూన్ 15న వైఎంఏ డే సందర్భంగా మిజోరాంలో, రాజా సంక్రాంతి పండుగ కారణంగా ఒడిశాలో బ్యాంకులు పనిచేయవు. జూన్ 25న మొహర్రం సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో బ్యాంకులకు సెలవు ఉంటుంది. జూన్ 26న మొహర్రం సందర్భంగా తెలంగాణ, ఢిల్లీ, మహారాష్ట్ర, కర్ణాటక సహా పలు రాష్ట్రాల్లో బ్యాంకు సేవలు నిలిచిపోతాయి. జూన్ 29న సంత్ గురు కబీర్ జయంతి కారణంగా హిమాచల్ ప్రదేశ్‌లో బ్యాంకులు మూసి ఉంటాయి. జూన్ 30న రెమ్నా




ని పండుగ సందర్భంగా మిజోరాంలో ప్రాంతీయ సెలవు అమలులో ఉంటుంది. ఇవే కాకుండా దేశవ్యాప్తంగా ప్రతి ఆదివారం అయిన జూన్ 7, 14, 21, 28 తేదీల్లో బ్యాంకులు పనిచేయవు. అలాగే రెండో శనివారం జూన్ 13, నాలుగో శనివారం జూన్ 27న కూడా బ్యాంకు శాఖలు మూసి ఉంటాయి. అయితే బ్యాంకు శాఖలకు సెలవులు ఉన్నప్పటికీ ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఏటీఎంలు, యూపీఐ సేవలు యథావిధిగా అందుబాటులో ఉంటాయి. గూగుల్ పే, ఫోన్‌పే, నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ సేవలను వినియోగదారులు ఎలాంటి అంతరాయం లేకుండా ఉపయోగించుకోవచ్చు. నగదు డిపాజిట్లు, చెక్కుల క్లియరెన్స్, డిమాండ్ డ్రాఫ్టులు లేదా ఇతర శాఖాపరమైన పనులు ఉన్నవారు సెలవుల జాబితాను ముందుగానే పరిశీలించి తమ పనులను పూర్తి చేసుకోవాలని బ్యాంకింగ్ నిపుణులు సూచిస్తున్నారు.

# విక్రయాల కోసం భారీ తగ్గింపు

## టెస్లా మోడల్ వై ధరలో రూ.9 లక్షల కోత..!

**హైదరాబాద్ :** ప్రపంచ ప్రఖ్యాత విద్యుత్ వాహన తయారీ సంస్థ టెస్లా భారత మార్కెట్లో తన మోడల్ వై కారుపై భారీ ధర తగ్గింపును ప్రకటించింది. దేశీయ మార్కెట్లో ఆశించిన స్థాయిలో విక్రయాలు జరగకపోవడంతో కంపెనీ ఏకంగా రూ.9 లక్షల మేర ధరను తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం భారత విద్యుత్ వాహన రంగంలో చర్చనీయాంశంగా మారింది. భారీ ధరల కారణంగా వినియోగదారులు ఇతర కంపెనీల విద్యుత్ వాహనాల వైపు మొగ్గు చూపుతున్న నేపథ్యంలో టెస్లా తన వ్యూహాన్ని మార్చుకుంది. కొత్త ధరలతో మోడల్ వై వాహనం మరింత మందికి అందుబాటులోకి రానుంది. అలాగే భారత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వాహనాల శ్రేణిలో కూడా మార్పులు చేస్తూ కొత్త వేరియంట్లను ప్రవేశపెట్టేందుకు సంస్థ సిద్ధమవుతోంది. ధరల తగ్గింపు వల్ల విద్యుత్ వాహనాల విభాగంలో పోటీ మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా దేశీయ సంస్థలు, ఇతర అంతర్జాతీయ బ్రాండ్లపై ఈ నిర్ణయం ప్రభావం చూపే అవకాశముంది. పెరుగుతున్న పోటీ కారణంగా వినియోగదారులకు మరిన్ని ప్రయోజనాలు లభించే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. భారతదేశంలో విద్యుత్ వాహనాల వినియోగం క్రమంగా పెరుగుతున్న తరుణంలో టెస్లా ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. తక్కువ ధరలకు అత్యాధునిక సాంకేతికత కలిగిన వాహనాలను అందించడం




ద్వారా మార్కెట్ వాటాను పెంచుకోవడమే కంపెనీ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. కొత్త ధరలు తక్షణమే అమల్లోకి వచ్చినట్లు సమాచారం. ఈ భారీ ధర తగ్గింపు తర్వాత టెస్లా విక్రయాలు ఎంత మేర పెరుగుతాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.



# భారీగా తగ్గిన బంగారం

**హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా బంగారం కొనుగోళ్లలో మందగమనం కనిపిస్తున్న నేపథ్యంలో పసిడి ధరలు తగ్గుముఖం పట్టాయి. బంగారానికి డిమాండ్ గణనీయంగా తగ్గడంతో పాటు విక్రయాలు కూడా భారీగా పడిపోయినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రభావంతో శనివారం బంగారం ధరల్లో గణనీయమైన తగ్గుదల నమోదైంది. శుక్రవారం హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,57,640గా ఉండగా, శనివారం అది రూ.600 తగ్గి రూ.1,57,040కు చేరింది. అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.550 తగ్గి రూ.1,43,950గా నమోదైంది. 18 క్యారెట్ల బంగారం ధర కూడా రూ.450 తగ్గి రూ.1,17,780 వద్ద కొనసాగుతోంది. ప్రధాన నగరాల్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, ముంబై, బెంగళూరులో రూ.1,57,040గా ఉంది. ఢిల్లీలో రూ.1,57,190గా ఉండగా, చెన్నై, మధురై, కోయంబత్తూరులో రూ.1,59,600గా నమోదైంది. బంగారం ధరలు తగ్గుతున్నప్పటికీ అంతర్జాతీయ పరిస్థితులు, పెట్టుబడి ధోరణులు, డిమాండ్ ఆధారంగా ధరల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. కొనుగోలు చేసే ముందు తాజా ధరలను ఒకసారి పరిశీలించాలని సూచిస్తున్నారు.

# ముంబైలో మళ్లీ గ్యాస్ ధరల షాక్




**ముంబై:** మహారాష్ట్ర రాజధాని ముంబయిలో సామాన్యులపై ఇంధన భారం మరింత పెరిగింది. ముంబయి, పరిసర ప్రాంతాల్లో కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ ధరను కిలోగ్రాముకు రూ.2 మేర పెంచినట్లు గ్యాస్ పంపిణీ సంస్థ ప్రకటించింది. కేవలం 16 రోజుల వ్యవధిలో ధరలు పెరగడం ఇది రెండోసారి కావడం గమనార్హం. వాహనాల కోసం వినియోగించే గ్యాస్‌తో పాటు గృహ అవసరాలకు పైప్‌ల ద్వారా సరఫరా చేసే సహజ వాయువు ధరలను కూడా పెంచినట్లు సంస్థ వెల్లడించింది. తాజా సవరణతో ముంబయిలో గ్యాస్ ధర కిలోగ్రాముకు రూ.86కు చేరింది. గృహ వినియోగ గ్యాస్ ధర కూడా స్వల్పంగా పెరిగింది. ఈ తాజా పెంపుతో మే నెల మధ్య నుంచి ఇప్పటివరకు గ్యాస్ ధరలు మొత్తం రూ.4 మేర పెరిగినట్లయింది. దీంతో వాహనదారులు, గృహ వినియోగదారులపై అదనపు భారం పడనుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి లభించే దేశీయ గ్యాస్ కేటాయింపులు తగ్గడం, బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు గ్యాస్ కొనుగోలు చేయాల్సి రావడం, అంతర్జాతీయంగా రూపాయి విలువ క్షీణించడం వంటి కారణాల వల్ల వ్యయం పెరిగిందని సంస్థ తెలిపింది. మరోవైపు దేశంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. పలు నగరాల్లో గ్యాస్ పంపిణీ సంస్థలు ఇప్పటికే ధరలను పెంచగా, మరికొన్ని సంస్థలు కూడా అదే దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. అంతర్జాతీయ మార్కెట్‌లో కొనసాగుతున్న అనిశ్చిత పరిస్థితుల ప్రభావంతో గ్యాస్ ధరల్లో మరిన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. దీంతో వాహనదారులు, గృహిణుల నెలవారీ ఖర్చులు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# గోల్డ్ బాండ్‌లకు భారీ లాభం

ముంబై : సావరిన్ గోల్డ్ బాండ్ పథకంలో పెట్టుబడి పెట్టిన వారికి భారతీయ రిజర్వు బ్యాంకు శుభవార్త అందించింది. 2021-22 రెండో విడత కింద జారీ చేసిన గోల్డ్ బాండ్లకు ముందస్తు విమోచన ధరను ప్రకటిస్తూ యూనిట్‌కు రూ.15,672గా నిర్ణయించింది. ఐదేళ్ల క్రితం ఈ బాండ్లు జారీ చేసిన సమయంలో ఒక్క గ్రాము ధర రూ.4,792గా ఉండగా, ప్రస్తుతం ప్రకటించిన ధరతో పోలిస్తే పెట్టుబడిదారులకు 227 శాతానికి పైగా రాబడి లభించినట్లైంది. దీంతో అప్పట్లో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టిన వారికి ఇప్పుడు సుమారు రూ.3.27 లక్షల విలువ లభించే అవకాశం ఏర్పడింది. రిజర్వు బ్యాంకు నిబంధనల ప్రకారం గోల్డ్ బాండ్ల పూర్తి కాలపరిమితి ఎనిమిది సంవత్సరాలు అయినప్పటికీ, ఐదేళ్లు పూర్తయిన తర్వాత వడ్డీ చెల్లింపు తేదీల్లో ముందస్తు విమోచన సదుపాయం కల్పిస్తారు. ఈ బాండ్లు 2021 జూన్ 1న జారీ కావడంతో ఈ ఏడాది జూన్ 1 నుంచి వాటిని నగదుగా మార్చుకునే అవకాశం కల్పించారు. ముందస్తు విమోచన ధరను నిర్ణయించేందుకు బంగారం మార్కెట్ ధరలను ఆధారంగా తీసుకుంటారు. విమోచన తేదీకి ముందు మూడు పని దినాల్లో నమోదైన స్వచ్ఛమైన బంగారం ముగింపు ధరల సగటు ఆధారంగా ఈ ధరను ఖరారు చేసినట్లు సమాచారం. ఈ నిర్ణయంతో గోల్డ్ బాండ్ పెట్టుబడిదారులకు గణనీయమైన లాభం చేకూరనుంది. బంగారం ధరలు భారీగా పెరగడంతో ఈ పథకం ద్వారా పెట్టుబడి పెట్టిన వారు మంచి రాబడిని పొందుతున్నారని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. సురక్షిత పెట్టుబడితో పాటు బంగారం ధరల పెరుగుదల ప్రయోజనాన్ని అందించే ఈ పథకం మరోసారి పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షిస్తోంది.



## ఆసియా క్రీడల ట్రయల్స్‌లో అదరగొట్టిన వినేశ్..

### తొలి బౌట్‌లో ఘన విజయం..!

**న్యూఢిల్లీ:** ఆసియా క్రీడల కోసం నిర్వహిస్తున్న ఎంపికల ట్రయల్స్‌లో ప్రముఖ రెజ్లర్ వినేశ్ ఫోగట్ శుభారంభం చేసింది. ప్రారంభ బౌట్‌లో జ్యోతిపై 7-1 స్కోరు తేడాతో విజయం సాధించి తన సత్తా చాటింది. మ్యాచ్ ఆరంభంలో కొంత జాగ్రత్తగా ఆడిన వినేశ్, ఆ తర్వాత దూకుడు పెంచి ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. మొదటి పీరియడ్‌లో పుష్ పాయింట్‌తో ఖాతా తెరిచిన వినేశ్, అనంతరం డబుల్ లెగ్ అటాక్‌తో మరిన్ని పాయింట్లు సాధించింది. ప్రత్యర్థికి అవకాశమివ్వకుండా రక్షణాత్మకంగానూ, దూకుడుగానూ ఆడి ఆధిక్యంలో నిలిచింది. రెండో పీరియడ్‌లో వినేశ్ పూర్తిగా మ్యాచ్‌ను తన నియంత్రణలోకి తీసుకుంది. రైట్ లెగ్ అటాక్‌లతో వరుస పాయింట్లు సాధిస్తూ 3-0 ఆధిక్యం సంపాదించింది. జ్యోతి కూడా లెగ్ అటాక్‌కు ప్రయత్నించినప్పటికీ, ఆ పోరులో వినేశ్ పైచేయి సాధించింది. కౌంటర్ అటాక్‌లో వరుసగా రెండు వేగవంతమైన కదలికలతో స్కోరును 7-0కు చేర్చింది. చివర్లో జ్యోతి ఒక పుష్ ఔట్ పాయింట్ సాధించినప్పటికీ ఫలితాన్ని మార్చలేకపోయింది. ఈ విజయంతో వినేశ్ ఫోగట్ తదుపరి బౌట్‌లో నిషాతో తలపడనుంది. ట్రయల్స్‌లో పాల్గొనే అవకాశంపై గతంలో వివాదం నెలకొన్నప్పటికీ, న్యాయపరమైన పోరాటం అనంతరం అవకాశం దక్కించుకున్న వినేశ్ ఇప్పుడు తన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆసియా క్రీడల బెర్త్ కోసం ఆమె పోరాటం ఆసక్తికరంగా మారింది.




## వైభవ్ బ్యాటింగ్ అసాధారణం.. సీనియర్లకూ అసాధ్యం

### సర్ఫరాజ్ ఖాన్

**ముంబై:** రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న యువ సంచలనం వైభవ్ సూర్యవంశీపై భారత బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ ప్రశంసల వర్షం కురిపించాడు. చిన్న వయసులోనే వైభవ్ ప్రదర్శిస్తున్న ఆత్మవిశ్వాసం, భారీ షాట్లు ఆడే సామర్థ్యం అసాధారణమని కొనియాడాడు. వైభవ్ హిట్టింగ్ పవర్ గురించి మాట్లాడుతూ, ఎంతో అనుభవం ఉన్న సీనియర్ క్రికెటర్లు కూడా బంతిని అతడు కొట్టినంత సమర్థంగా బాదలేరని సర్ఫరాజ్ పేర్కొన్నాడు. క్రీజులో నిలబడి బంతిని టైమ్ చేసే తీరు, సరైన షాట్ల ఎంపిక అతడి ప్రత్యేకత అని అన్నాడు. అంత చిన్న వయసులోనే ఇంతటి పరిణతి ప్రదర్శించడం సాధారణ విషయం కాదని సర్ఫరాజ్ అభిప్రాయపడ్డాడు. ప్రతి మ్యాచ్‌లోనూ భయం లేకుండా దూకుడుగా ఆడుతూ జట్టుకు కీలక పరుగులు అందిస్తున్నాడని తెలిపాడు. ఐపీఎల్ వేలంలో భారీ ధరకు ఎంపికైనప్పటి నుంచే వైభవ్ సూర్యవంశీ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ప్రస్తుతం అతని ప్రదర్శనలు రాజస్థాన్ రాయల్స్‌కు కీలక బలంగా మారాయి. సర్ఫరాజ్ ఖాన్ వంటి ప్రముఖ ఆటగాడి నుంచి వచ్చిన ప్రశంసలు యువ బ్యాటర్‌కు మరింత ఉత్సాహాన్ని అందిస్తాయని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. భారత క్రికెట్‌కు వైభవ్ సూర్యవంశీ భవిష్యత్తులో కీలక ఆటగాడిగా ఎదిగే అవకాశాలు ఉన్నాయని, రాబోయే రోజుల్లో మరిన్ని రికార్డులు సృష్టించే సామర్థ్యం అతనిలో కనిపిస్తోందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఆసియా క్రీడల ప్రాథమిక జాబితా రెడీ

### వైభవ్‌కు చోటు.. సూర్యకు షాక్!






**న్యూఢిల్లీ :** జపాన్‌లోని ఐచీ-నగోయాలో జరగనున్న ఆసియా క్రీడలను లక్ష్యంగా పెట్టుకుని భారత క్రికెట్ నియంత్రణ మండలి 30 మంది ఆటగాళ్లతో కూడిన ప్రాథమిక జాబితాను సిద్ధం చేసింది. భారత ఒలింపిక్ సంఘానికి పంపిన ఈ జాబితాలో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి చోటు దక్కగా, ప్రముఖ ఆటగాళ్లు సూర్యకుమార్ యాదవ్, శుభ్‌మన్ గిల్ పేర్లు లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు ఆసియా క్రీడలు జరగనున్నాయి. అదే సమయంలో వెస్టిండీస్‌తో భారత్ వన్డే, టీ20 సిరీస్ ఆడాల్సి ఉండటంతో రెండు వేర్వేరు జట్లను ఎంపిక చేయాలని బీసీసీఐ భావిస్తోంది. వెస్టిండీస్ సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ కీలక బాధ్యతలు నిర్వహించే అవకాశం ఉండటంతో ఆయనను ఆసియా క్రీడల జాబితాలో చేర్చలేదని తెలుస్తోంది. భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు కూడా ఈ జాబితాలో స్థానం దక్కకపోవడం ఆశ్చర్యానికి గురిచేసింది. భవిష్యత్తు టోర్నీలను దృష్టిలో ఉంచుకుని యువ ఆటగాళ్లకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు సమాచారం. ఆసియా క్రీడల జట్టుకు శ్రేయస్ అయ్యర్, సంజూ శాంసన్ లేదా తిలక్ వర్మలలో ఒకరు నాయకత్వం వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు జాబితాలో చోటు దక్కినప్పటికీ, ఆయన వెస్టిండీస్ సిరీస్‌లో ఆడే అవకాశమే ఎక్కువగా ఉందని తెలుస్తోంది. అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణా వంటి బౌలర్లతో పాటు కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, హర్ష్ దూబే వంటి స్పిన్నర్లకు కూడా ప్రాధాన్యం లభించింది. ప్రాథమిక జాబితాలో యశస్వి జైస్వాల్, అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్, సంజూ శాంసన్, శ్రేయస్ అయ్యర్, రిషబ్ పంత్, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, తిలక్ వర్మ, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, నితీశ్ కుమార్ రెడ్డి, ప్రసిద్ధ్ కృష్ణ, వరుణ్ చక్రవర్తి, అనుకుల్ రాయ్, ఆయుష్ బదోని, హర్ష్ దూబే, ధ్రువ్ జురెల్, ఖలీల్ అహ్మద్, రుతురాజ్ గైక్వాడ్, రవి బిష్ణోయ్, షాబాజ్ అహ్మద్, శివం దూబే, విప్రజ్ నిగమ్, హర్షిత్ రాణా, యశ్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్ ఉన్నారు. ఆసియా క్రీడల్లో మరోసారి పసిడి పతకాన్ని గెలుచుకోవడమే లక్ష్యంగా బీసీసీఐ యువ ఆటగాళ్లపై దృష్టి సారించినట్లు ఈ జాబితా స్పష్టం చేస్తోంది.

# ఆరెంజ్ క్యాప్ కోసం త్రిముఖ పోరు

### వైభవ్‌కు గిల్, సుదర్శన్ సవాల్!



**అహ్మదాబాద్ :** ఐపీఎల్ 2026 సీజన్ ముగింపు దశకు చేరుకోగా ఆరెంజ్ క్యాప్ విజేత ఎవరు అన్న ఉత్కంఠ అభిమానుల్లో నెలకొంది. రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ 776 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నప్పటికీ, గుజరాత్ టైటాన్స్ ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్ అతడికి గట్టి పోటీ ఇస్తున్నారు. ఈ సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ అద్భుత ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. లీగ్ దశలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై శతకం సాధించిన అతడు, ఎలిమినేటర్‌లో 97 పరుగులు, క్వాలిఫయర్-2లో 96 పరుగులతో మెరిశాడు. మొత్తం 776 పరుగులతో ప్రస్తుతం ఆరెంజ్ క్యాప్ రేసులో అగ్రస్థానంలో నిలిచాడు. మరోవైపు గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ క్వాలిఫయర్-2లో సెంచరీతో చెలరేగి తన మొత్తం పరుగులను 722కు చేర్చుకున్నాడు. ఓపెనర్ సాయి సుదర్శన్ కూడా అర్ధశతకంతో 710 పరుగులకు చేరుకుని రేసులో నిలిచాడు. ఐపీఎల్ చరిత్రలో ఒకే సీజన్‌లో ముగ్గురు బ్యాటర్లు 700కు పైగా పరుగులు చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. రాజస్థాన్ రాయల్స్ టోర్నీ నుంచి నిష్క్రమించడంతో వైభవ్ ఖాతాలో ఇక పరుగులు చేరే అవకాశం లేదు. అయితే ఫైనల్లో ఆర్సీబీతో జరిగే మ్యాచ్‌లో గిల్ లేదా సుదర్శన్‌లో ఎవరో ఒకరు భారీ ఇన్నింగ్స్ ఆడితే వైభవ్‌ను అధిగమించే అవకాశం ఉంది. దీంతో ఫైనల్ మ్యాచ్ ఆరెంజ్ క్యాప్ విజేతను కూడా నిర్ణయించనుంది. ఇప్పటికే శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్ చెరోసారి ఆరెంజ్ క్యాప్ గెలిచారు. 2023లో గిల్ అత్యధిక పరుగులతో విజేతగా నిలవగా, 2025లో సాయి సుదర్శన్ ఆ ఘనత సాధించాడు. ఇప్పుడు మరోసారి ఈ ఇద్దరూ టైటిల్ కోసం పోటీ పడుతున్నారు. అయితే ఫైనల్లో ఆర్సీబీ పేసర్లు భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్ ధాటికి గుజరాత్ ఓపెనర్లు తక్కువ స్కోరుకే పరిమితమైతే, వైభవ్ సూర్యవంశీ ఆరెంజ్ క్యాప్‌ను సొంతం చేసుకునే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం క్రికెట్ అభిమానుల చూపంతా ఫైనల్‌తో పాటు ఆరెంజ్ క్యాప్ పోరుపైనే ఉంది.

## పరాగ్ వ్యాఖ్యలతో ఏకీభవించని సంగక్కర

### రాజస్థాన్ రాయల్స్‌లో ఆసక్తికర చర్చకు తెర

**అహ్మదాబాద్:** ఐపీఎల్-2026లో రాజస్థాన్ రాయల్స్ ప్రయాణం ముగిసిన అనంతరం జట్టులో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. కెప్టెన్ రియాన్ పరాగ్ చేసిన వ్యాఖ్యలతో హెడ్ కోచ్ కుమార్ సంగక్కర బహిరంగంగానే విభేదించడం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. క్వాలిఫయర్-2 మ్యాచ్ అనంతరం ఇద్దరూ జట్టు లక్ష్యాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. మ్యాచ్ అనంతరం మాట్లాడిన రియాన్ పరాగ్ తమ జట్టులో ఎక్కువ మంది యువ ఆటగాళ్లు, అనుభవం తక్కువ ఉన్న క్రికెటర్లు ఉండటంతో ప్లేఆఫ్స్‌కు చేరుకోవడం కూడా పెద్ద విజయమేనని వ్యాఖ్యానించాడు. సీజన్ ఆరంభంలో రాజస్థాన్ టాప్-4లో నిలుస్తుందని చాలా మంది ఊహించలేదని పేర్కొన్నాడు. అయితే ఈ వ్యాఖ్యలపై స్పందించిన సంగక్కర మాత్రం భిన్నంగా స్పందించాడు. రాజస్థాన్ రాయల్స్ ఎప్పుడూ కేవలం ప్లేఆఫ్స్‌కు చేరడానికే ఆడదని, టైటిల్ గెలవడమే తమ అసలు లక్ష్యమని స్పష్టం చేశాడు. జట్టులోకి ఎంపిక చేసే ప్రతి ఆటగాడిని మ్యాచ్ విజేతగానే భావిస్తామని, అనుభవం కంటే సామర్థ్యానికే ప్రాధాన్యం ఇస్తామని తెలిపాడు. వ్యాఖ్యల విషయంలో విభేదించినప్పటికీ కెప్టెన్‌గా పరాగ్ పనితీరును సంగక్కర ప్రశంసించాడు. పూర్తి స్థాయి నాయకుడిగా తొలి సీజన్‌లోనే పరాగ్ మంచి నిర్ణయాలు తీసుకున్నాడని, మైదానంలో నాయకత్వ లక్షణాలు కనబరిచాడని పేర్కొన్నాడు. భవిష్యత్తులో మరింత సమర్థ కెప్టెన్‌గా ఎదుగుతాడనే విశ్వాసం వ్యక్తం చేశాడు. టోర్నీ ప్రారంభానికి ముందు రాజస్థాన్ అవకాశాలపై అనేక సందేహాలు వ్యక్తమైనప్పటికీ జట్టు ప్లేఆఫ్స్ వరకు చేరి విమర్శకులకు సమాధానం ఇచ్చిందని సంగక్కర పేర్కొన్నాడు. ఈ సీజన్‌లో ఎదురైన అనుభవాలను పాఠాలుగా తీసుకుని వచ్చే ఏడాది మరింత బలంగా తిరిగి రావడమే తమ లక్ష్యమని వెల్లడించాడు.

# ఐపీఎల్‌లో అరుదైన ఘనత

### వరుసగా రెండుసార్లు హిట్ వికెట్‌గా సాయిసుదర్శన్




**చండీఘడ్:** ఐపీఎల్-2026 సీజన్‌లో రెండుసార్లు సాయిసుదర్శన్ హిట్ వికెట్‌గా వెనుతిరిగాడు. వరుస రెండు మ్యాచుల్లో ఇది జరిగింది. బెంగుళూరు, గుజరాత్‌లతో జరిగిన మ్యచ్‌లలో సాయిసుదర్శన్ హిట్ వికెట్‌గా వెనుతిరిగాడు. ఇకపోతే క్వాలిఫయర్-2లో గుజరాత్ టైటాన్స్ మరోసారి సత్తాచాటింది. రాజస్థాన్ రాయల్స్ నిర్దేశించిన 215 పరుగుల భారీ లక్ష్యాన్ని 3 వికెట్లు కోల్పోయి ఛేదించి, బెంగళూరుతో తుదిపోరుకు అర్హత సాధించింది. అయితే.. ఈ మ్యాచ్‌లో జీటీ ఓపెనర్ సాయి సుదర్శన్ ఔటైన తీరే చర్చనీయాంశమవుతోంది. బ్రిజేష్ శర్మ బౌలింగ్‌లో థర్డ్‌మ్యాన్ వైపు బౌండరీ కొట్టిన అనంతరం అతడి చేతిలోని బ్యాట్ జారి నేరుగా వికెట్లను తాకడంతో హిట్ వికెట్‌గా వెనుదిరిగాడు. అంతకుముందు క్వాలిఫయర్-1లో జరిగిన మ్యాచ్‌లోనూ ఆర్సీబీపై ఇదే తరహాలో ఔటయ్యాడు. దీంతో ఐపీఎల్‌లో వరుసగా 2 ఇన్నింగ్స్‌ల్లో హిట్ వికెట్‌గా వెనుదిరిగిన తొలి బ్యాటర్‌గా కోరుకుని రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు సాయి సుదర్శన్. మ్యాచ్ అనంతరం తాను ఔటైన తీరుపై సాయి సుదర్శన్‌కు ఓ ప్రశ్నకు అతడు సరదాగా స్పందించాడు. 'ఇకపై బ్యాట్ చేతికి అతుక్కుని ఉండేలా గ్రిప్ టెక్నిక్‌లు ఏవైనా ఉన్నాయేమో ప్రయత్నించాలి' అని నవ్వుతూ సమాధానమిచ్చాడు. ఈ మ్యాచ్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో ఇన్నింగ్స్ ఆరంభించిన సాయి సుదర్శన్.. తొలి వికెట్‌కు 167 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. ఐపీఎల్ ప్లేఆఫ్స్ చరిత్రలో ఏ వికెట్‌కైనా ఇదే అత్యధికం. గతంలో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున మైక్ హస్సీ, మురళీ విజయ్ 159 పరుగులు జోడించగా.. ఆ రికార్డును వీరు అధిగమించారు. అంతేకాకుండా గిల్-సుదర్శన్ జోడీ మరో ఘనతనూ సొంతం చేసుకుంది. టీ20 క్రికెట్ చరిత్రలో అత్యధికంగా 100కు పైగా భాగస్వామ్యాలు నెలకొల్పిన జోడీగా అవతరించింది. వీరిరువురూ 11 సెంచరీ భాగస్వామ్యాలతో.. క్రిస్ గేల్-కోహ్లీ, బాబర్ ఆజమ్-మహ్మద్ రిజ్వాన్, డివిలియర్స్-కోహ్లీ జోడీలను వెనక్కి నెట్టారు. క మ్యాచ్ విషయానికొస్తే.. 215 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో గిల్(53 బంతుల్లో 104) అద్భుత శతకంతో మెరిశాడు. మరోవైపు సాయి సుదర్శన్ 32 బంతుల్లో 58 పరుగులతో చెలరేగాడు. వీరి దూకుడుకు రాజస్థాన్ బౌలర్లు పూర్తిగా చేతులెత్తేశారు. జీటీ చరిత్రలో ఇదే అత్యధిక లక్ష్య ఛేదన కావడం విశేషం. అంతకుముందు టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఆర్ఆర్ 20 ఓవర్లలో 214/6 పరుగులు చేసింది. 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ 47 బంతుల్లో 96 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆకట్టుకోగా.. రవీంద్ర జడేజా 45 పరుగులతో రాణించాడు.

# వారణాసి స్టిల్స్ లీక్.. జక్కన్న మౌనం

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'వారణాసి'పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా ప్రకటించిన నాటి నుంచే ఈ ప్రాజెక్ట్‌పై అభిమానులు, సినీ వర్గాల్లో ఆసక్తి పెరుగుతూనే ఉంది. ఇటీవల విడుదలైన టీజర్‌తో ఈ చిత్రం ప్రేక్షకులను ఓ కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లబోతోందనే సంకేతాలు మరింత బలపడ్డాయి. అయితే సినిమా షూటింగ్ ఎంత వేగంగా సాగుతోందో, అంతే వేగంగా లీకుల సమస్య కూడా చిత్రబృందాన్ని వెంటాడుతోంది. ముఖ్యంగా రాజమౌళి సినిమాల విషయంలో భద్రతా చర్యలు అత్యంత కట్టుదిట్టంగా ఉంటాయని పేరుంది. గతంలో ఆయన తెరకెక్కించిన చిత్రాల సమయంలో కూడా లీకులను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. కానీ 'వారణాసి' విషయంలో మాత్రం వరుసగా కొన్ని విజువల్స్ బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది. కొద్ది నెలల క్రితం మహేష్ బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్ పాల్గొన్న కీలక సన్నివేశానికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో చిత్రబృందంపై రాజమౌళి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని యూనిట్ సభ్యులను హెచ్చరించినట్లు ప్రచారం జరిగింది.ఆ తర్వాత కొంతకాలం పరిస్థితి సద్దుమణిగినప్పటికీ, తాజాగా మరోసారి లీకుల వ్యవహారం తెరపైకి వచ్చింది. ఇటీవల చిత్రీకరించిన ఉగ్రభట్టి గుహల నేపథ్యంలోని కీలక సన్నివేశాలకు సంబంధించిన కొన్ని విజువల్స్ సోషల్ మీడియాలో దర్శనమివ్వడంతో అభిమానులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ దృశ్యాలు సినిమా కథలో కీలక భాగంగా భావిస్తున్న నేపథ్యంలో వాటి లీక్ కావడం యూనిట్‌కు ఆందోళన కలిగిస్తున్నట్లు తెలుస్తోంది. కొంతమంది నెటిజన్లు ఈ లీకులు ఉద్దేశపూర్వకంగా బయటకు వచ్చినవై ఉండొచ్చని అభిప్రాయపడుతుండగా, మరికొందరు లీకైన సన్నివేశాలు తుది చిత్రంలో ఉండకపోవచ్చని కామెంట్లు చేస్తున్నారు. ఇంకొందరు మాత్రం రాజమౌళి తనదైన శైలిలో పరిస్థితిని హ్యాండిల్ చేస్తున్నారని, సరైన సమయంలో స్పందిస్తారని భావిస్తున్నారు.







# అజిత్ కుమార్‌కు మాతృవియోగం

తమిళ సినీ పరిశ్రమలో ప్రముఖ నటుడు అజిత్ కుమార్ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన తల్లి మోహిని మణి శనివారం ఉదయం కన్నుమూశారు. గత కొంతకాలంగా వయోసంబంధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె, చెన్నైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ వర్గాలు వెల్లడించాయి. 84 ఏళ్ల మోహిని మణి మరణవార్త తెలిసిన వెంటనే తమిళ సినీ వర్గాలు, అభిమానులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆమెకు ముగ్గురు కుమారులు ఉన్నారు. వారిలో అజిత్ కుమార్‌తో పాటు అనూప్ కుమార్, అనిల్ కుమార్ కూడా ఉన్నారు. కుటుంబ సభ్యులతో ఎంతో ఆప్యాయంగా ఉండే మోహిని మణి మరణం వారి కుటుంబానికి తీరని లోటుగా మారింది. 2023లో అజిత్ తండ్రి పి.ఎస్. మణి అనారోగ్య కారణాలతో కన్నుమూశారు. తల్లి మరణవార్త అందుకున్న వెంటనే విదేశాల్లో ఉన్న అజిత్ కుమార్ అత్యవసరంగా చెన్నైకి బయలుదేరినట్లు సమాచారం. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# దర్శకుడు సంపదీప్ రెడ్డి సమర్పణలో రోమాచంకం



'అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో సంచలన విజయాలను అందుకున్న స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సరికొత్త అవతారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. టాలీవుడ్ యువ నటులు సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్‌కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'రోమాంచకం'. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను సందీప్ సమర్పించబోతున్నాడు. ఈ సందర్భంగా సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సందీప్ రెడ్డి వంగా సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా సినిమాపై తనకున్న ప్రేమను వ్యక్తపరుస్తూ ఒక ఎమోషనల్ నోట్ కూడా రాసుకొచ్చారు. చలనచిత్ర పరిశ్రమలో పంపిణీదారుగా తనకు ఇది మొదటి ప్రాజెక్ట్ అని వెల్లడించారు. కథ వింటున్నంత సేపూ తాను ఎంతగానో నవ్వుకున్నానని, ఈ వినోదం వెనుక ఒక బలమైన ఎమోషన్ కూడా దాగి ఉందని ఆయన పేర్కొన్నారు. భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై ఎంతో వైవిధ్యమైన మ్యూజికల్ రొమాంటిక్ కామెడీ చిత్రంగా ఈ 'రోమాంచకం' సినిమా రాబోతోందని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# పులి-మేకతో రోజా రీఎంట్రీ

సీనియర్ నటి, ఫైర్ బ్రాండ్ రోజా సెల్వమణి ఒకప్పుడు తెలుగు, తమిళ్ ఇండస్ట్రీలలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న రోజా.. రాజకీయాల్లోకి వచ్చాకా సినిమాలు తగ్గించారు. ఇక తాజాగా రోజా తమిళ్ సినిమాలో రీఎంట్రీ ఇచ్చారు. దాదాపు 12 ఏళ్ళ తరువాత ఆమె నటిస్తోన్న చిత్రం లెనిన్ పాండియన్. ఈ సినిమా తెలుగులో పులి మేక అనే పేరుతో రిలీజ్ కానుంది. డి.డి. బాలచంద్రన్ దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రానికి మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజా సంగీతం అందించారు. ఈ చిత్రంలో గంగై అమరన్, దర్శన్ గణేశన్ కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే పులి మేక చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా తెలుగు ట్రైలర్ ని మేకర్స్ రిలీజ్ చేశారు. ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. ఈ చిత్రం గ్రామీణ నేపథ్యం, రాజకీయాలు, మరియు పోలీసు వ్యవస్థ చుట్టూ తిరిగే ఒక పవర్‌ఫుల్ సామాజిక డ్రామాగా రూపొందింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా ఒక సామాన్య రైతు స్వేచ్ఛగా జీవించలేకపోతున్నాడనే బలమైన సంభాషణతో ఈ ట్రైలర్ మొదలయ్యింది. ఇంకోపక్క కానిస్టేబుల్ గా హీరో ఎన్ని అవమానాలు పడుతున్నాడో చూపించారు. పోలీస్ స్టేషన్లలో కానిస్టేబుళ్లపై జరిగే అణిచివేత, ఉన్నతాధికారుల అహంకారం, మరియు మట్టి మాఫియా వల్ల గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అన్యాయాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. చట్టం, న్యాయం, మరియు అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా జరిగే పోరాటమే ఈ సినిమా కథగా తెలుస్తోంది. ఇక ఈ చిత్రంలో రోజా ఒక వయస్సు మళ్ళిన మహిళగా కనిపించారు. మరి ఈ చిత్రంతో రోజా రీఎంట్రీ ఎలా ఉండబోతుందో చూడాలి.




# 300 కోట్లు దాటిన కరుప్ప

తమిళ స్టార్ హీరో సూర్య మరోసారి తన స్టార్ పవర్‌ను బాక్సాఫీస్ వద్ద నిరూపించారు. కరుప్పు చిత్రం విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకులను ఆకట్టుకుంటూ విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. ఈ చిత్రం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన రూ.300 కోట్ల గ్రాస్ కలెక్షన్ల మైలురాయిని అధిగమించి కొత్త రికార్డు సృష్టించింది. సినిమా విడుదలైనప్పటి నుంచి అన్ని ప్రాంతాల్లోనూ అద్భుతమైన స్పందన లభిస్తోంది. ముఖ్యంగా సూర్య పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, ఎమోషనల్ పర్ఫార్మెన్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దీంతో కుటుంబ ప్రేక్షకులు, యువత, మాస్ ఆడియన్స్ నుంచి సమానమైన ఆదరణ లభిస్తోంది. సినిమా విజయంలో సాంకేతిక విభాగం పాత్ర కూడా కీలకమైంది. యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ అందించిన నేపథ్య సంగీతం, పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.రూ.300 కోట్ల మార్క్‌ను దాటిన 'కరుప్పు' ఇప్పుడు మరిన్ని వసూళ్ల రికార్డులపై కన్నేసింది. తమిళ సినీ పరిశ్రమలో కూడా 'కరుప్పు' ఒక ప్రత్యేక విజయగాథగా నిలిచేలా కనిపిస్తోంది.






# కరిష్మాకపూర్ తాజా వెబ్ సీరిస్ బ్రౌన్

బాలీవుడ్ సీనియర్ నటి కరిష్మా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్ సిరీస్ 'బ్రౌన్'. ఈ సిరీస్ ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తుంటే.. సిరీస్ కోల్‌కతా నేపథ్యంలో సాగే ఒక సైకలాజికల్ క్రైమ్ థ్రిల్లర్ అని తెలుస్తుంది. ఒకప్పుడు నగరంలోనే అత్యుత్తమ పోలీసు అధికారిణిగా పేరు తెచ్చుకుని ఆ తర్వాత జరిగిన కొన్ని సంఘటనల వల్ల మానసిక క్షోభను అనుభవిస్తూ, మద్యానికి బానిసైన రీటా బ్రౌన్ (కరిష్మా కపూర్) అనే ఆఫీసర్ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. నగరంలో ఒక ప్రముఖ వ్యాపారవేత్త కుమార్తె దారుణ హత్యకు గురికావడంతో, ఈ కేసును దర్యాప్తు చేయడానికి రీటా బ్రౌన్ మళ్లీ విధుల్లోకి రావలసి వస్తుంది. ఈ క్రమంలో ఆమె తన జూనియర్ ఆఫీసర్ ఇన్‌స్పెక్టర్ అర్జున్ (సూర్య శర్మ)తో కలిసి విచారణను ప్రారంభిస్తుంది. ఈ కేసును ఛేదించే ప్రక్రియలో వారు తమ వ్యక్తిగత జీవితంలోని బాధలను, గతాన్ని ఎలా ఎదుర్కొన్నారనేదే ఈ సిరీస్ కథాంశం. ఈ సిరీస్ గురించి కరిష్మా కపూర్ మాట్లాడుతూ, రీటా బ్రౌన్ పాత్ర నేను ఇప్పటివరకు పోషించిన పాత్రల కంటే పూర్తి భిన్నమైనది. ఈ కథలోని భావోద్వేగాలు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. అభినయ్ డియో దర్శకత్వంలో, జీ స్టూడియోస్ నిర్మించిన ఈ 'బ్రౌన్' వెబ్ సిరీస్ జూన్ 5 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ 'జీ5' లో స్ట్రీమింగ్ కాబోతుంది.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/A2169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 08914540746

మనసులో మాట
KANCHARLA
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం | విజయనగరం | అనకాపల్లి
శ్రీకాకుళం | అల్లూరి జిల్లా (పాడేరు) | పార్వతీపురం
ఆదివారం 31 మే 2026 పేజీలు 16

## "స్వచ్ఛ ఆంధ్రకు మంత్రి సంధ్యారాణి మద్దతు"

**ఇంధన పొదుపుకు బైక్‌పై వచ్చి ఆదర్శంగా నిలిచిన మంత్రి గుమ్మడి**



3



## విశాఖ నగరాభివృద్ధికి రూ.1,500 కోట్ల ప్రాజెక్టులు

- **విశాఖ నగర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మరో భారీ అవకాశం**
- **దిశా సమావేశం అనంతరం మీడియాతోత మాట్లాడిన ఎంపీ శ్రీభరత్**

**విశాఖ సిటీ.. మే30(మనసులో మాట):**
కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.50 వేల కోట్ల అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద విశాఖపట్నానికి రూ.1,500 కోట్ల విలువైన మూడు కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు మంజూరయ్యాయని విశాఖపట్టణం ఎంపీ ఎం. శ్రీభరత్ తెలిపారు.

..మిగతా 2లో





# కాలువ నీరే దిక్కు.. రాళ్లబాటలోనే ప్రయాణం!

- **పి.మాకవరం పంచాయితీలో తాగునీరు, రహదారి సమస్యలతో అల్లాడుతున్న గిరిజనులు**
- **సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్, ఐటీడీఏ పీఓలకు విజ్ఞప్తి**

**కొయ్యూరు, మే 30 (మనసులో మాట):**
అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం పి. మాకవరం పంచాయితీ పరిధిలోని రామచంద్రాపురం, చిన్నయ్య కొండ గ్రామాల్లో తాగునీటి, రహదారి సమస్యలు తీవ్రరూపం దాల్చాయి. సంవత్సరాలు గడుస్తున్నా తమకు మౌలిక వసతులు కరువయ్యాయని, పాలకులు మారుతున్నా తమ బతుకులు మారడం లేదని రెండు గ్రామాల గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**బురద నీరే జీవనాధారం.. 'జల జీవన్' పడకేసింది!**

ఈ రెండు గ్రామాల్లోని ప్రజలు తాగేందుకు, వంట వండుకునేందుకు, చివరకు నిత్య అవసరాలకు కూడా స్థానిక కాలువ నీటిపైనే ఆధారపడుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో వర్షాలు పడినప్పుడు కాలువ నీరు పూర్తిగా బురదమయంగా మారుతుందని, వేరే ప్రత్యామ్నాయం లేకపోవడంతో అదే కలుషిత నీటిని తాగాల్సి వస్తోందని వారు ఆవేదన చెందుతున్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జల జీవన్ మిషన్' పథకం ఇక్కడ పూర్తిగా అటకెక్కింది. ఐదు నెలల క్రితం ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేస్తామని చెప్పి,

..మిగతా 5లో



## జిందాల్ మెగా ఇండస్ట్రియల్ పార్క్ శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయాలి

- **రాష్ట్ర పరిశ్రమల శాఖ సెక్రటరీ యువరాజ్ ఆదేశం**

**విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 30 :**
జిల్లాలోని ఎస్.కోట మండల పరిధిలో ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన "మెసర్స్ జేఎస్‌డబ్ల్యూ ఇండస్ట్రియల్ పార్క్ లిమిటెడ్ " (ప్రైవేట్ మెగా ఇండస్ట్రియల్ పార్క్ (మల్టీ యుటిలిటీ ఎంఎస్ఎంఈ పార్క్)) శంకుస్థాపనకు ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరితగతిన ఏర్పాట్లు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్య శాఖ సెక్రటరీ డాక్టర్ ఎన్. యువరాజ్ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ఆయన శనివారం అమరావతి నుంచి జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి, జాయింట్

..మిగతా 11లో



## మహిళా సాధికారత కల్పనలో బ్రాండిక్స్ భేష్

**కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్**

**అనకాపల్లి ప్రతినిధి /అచ్యుతాపురం, మే 30 (మనసులో మాట ):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వస్త్ర పరిశ్రమ రంగంలో అపారమైన అవకాశాలు ఉన్నాయని, బ్రాండిక్స్ తరహాలో మరిన్ని పరిశ్రమలు ఇక్కడికి వస్తే పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభించడం తో పాటు రాష్ట్ర పారిశ్రామిక రంగానికి బలమైన ఊతం లభిస్తుందని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ అన్నారు. శనివారం అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్ లోని ప్రముఖ అంతర్జాతీయ వస్త్ర తయారీ సంస్థ 'బ్రాండిక్స్' ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సంస్థలో జరుగుతున్న వస్త్ర ఉత్పత్తుల తయారీ, అంతర్జాతీయ ఎగుమతులు, దిగుమతుల ప్రక్రియను బ్రాండిక్స్ ఇండియా డైరెక్టర్,

..మిగతా 2లో

# ప్రభుత్వంపై దుష్ప్రచారం సరికాదు : ఎంపీ కలిశెట్టి

**విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 30 :**
రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల ఫలితాల మెరుగుదలే లక్ష్యంగా, ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతూ, రాష్ట్ర విద్యా రంగానికి బంగారు భవిష్యత్తును అందిస్తుంటే ఓర్వలేని కొంతమంది వ్యక్తులు దుష్ప్రచారం చేస్తున్నారని, ఇది సరికాదని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. శనివారం టీడీపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, ఆధునిక విద్యా విధానాలు అమలు, ఉపాధ్యాయుల నియామకాలు, ఖాళీల భర్తీ వంటి కీలక చర్యలతో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ ఉంటే, భారతదేశం అంతటా మన రాష్ట్ర విద్య విధానాన్ని మెచ్చుకుంటోందని తెలిపారు. ఈ నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి, ఆయన సమూహం అక్కసుతో ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. మంత్రి లోకేష్ కు వస్తున్న పేరు ప్రతిష్ఠలను ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని, ఇటువంటి దుష్ప్రచారన్ని

..మిగతా 7లో



# మహిళా సాధికారత కల్పనలో బ్రాండిక్స్ భేష్

(మొదటి పేజీ తరువాయి)

భారతీయ భాగస్వామి దొరస్వామి మంత్రికి క్షుణ్ణంగా వివరించారు. ఫ్యాక్టరీ అంతటా పర్యటించి కార్మికుల పని తీరును, వారికి కల్పిస్తున్న వసతులను పరిశీలించిన కేంద్రమంత్రి, యాజమాన్యం తీసుకుంటున్న శ్రద్ధను ప్రత్యేకంగా అభినందించారు.

**కోటి పెట్టుబడి కి 50 మందికి ఉపాధి**

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తున్న ఏకైక రంగం టెక్స్‌టైల్స్ (జౌళి) మాత్రమేనని మంత్రి గిరిరాజ్ సింగ్ స్పష్టం చేశారు. గార్మెంట్ రంగానికి ఉన్న ఉపాధి సామర్థ్యంపై కీలక వ్యాఖ్యలు చేశారు. టెక్స్‌టైల్ రంగంలో పెట్టే ప్రతి 1 కోటి రూపాయలు పెట్టుబడికి సుమారు 50 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తుందని ఆయన వెల్లడించారు. బ్రాండిక్స్ వంటి భారీ పరిశ్రమల ఏర్పాటు వల్ల గ్రామీణ ప్రాంతాలకు చెందిన మహిళలు, యువతులు వేల సంఖ్యలో ఉద్యోగాలు సాధిస్తూ ఆర్థికంగా స్థిరపడుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. బ్రాండిక్స్ రాకతో ఈ ప్రాంతంలో మహిళా సాధికారత గణనీయంగా పెరిగిందని స్థానికులు తనకు స్వయంగా తెలిపారన్నారు. ఇంట్లో ఒక మహిళ ఆర్థికంగా బలోపేతమైతే ఆ కుటుంబమంతా వృద్ధి చెందుతుందన్నదే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ల ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.

**టెక్నికల్ టెక్స్‌టైల్స్ రంగంలో సరికొత్త విప్లవం**

భవిష్యత్తు అంతా సాంకేతిక వస్త్రాలదేనని కేంద్ర మంత్రి చెప్పారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో జరిగిన సమావేశంలో ఈ రంగం అభివృద్ధిపై తాము సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. ప్రస్తుతం సాధారణ దుస్తులతో పాటు ఏరోస్పేస్, డ్రోన్లు, రక్షణ, వైద్య, వ్యవసాయ రంగాలలో టెక్నికల్ టెక్స్‌టైల్స్ వినియోగం విపరీతంగా పెరుగుతోందని వివరించారు. ఈ సరికొత్త విభాగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని, బ్రాండిక్స్ తరహాలో మరిన్ని పరిశ్రమలు ఇక్కడికి వస్తే పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభించడంతో పాటు రాష్ట్ర పారిశ్రామిక రంగానికి బలమైన ఊతం లభిస్తుందని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జౌళిశాఖ ఉన్నతాధికారులు, బ్రాండిక్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులతో పారిశ్రామిక అభివృద్ధికి కృషి : కలెక్టర్

- **జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం**



**విశాఖసిటీ.. మే30( మనసులో మాట)**

రోడ్లు, విద్యుత్ సరఫరా, నీటి వసతి, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి సమష్టి కృషి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. ముఖ్యంగా సింగిల్ విండో డెస్క్ ద్వారా అనుమతులను సులభతరంగా, వేగవంతంగా మంజూరు చేయాలని నిర్దేశించారు. ఔత్సాహికులకు తగిన విధంగా సహాయ, సహకారాలు అందించాలని సూచించారు. కలెక్టరేట్ మీటింగు హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశంలో ఆయన పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించటంతో పాటు, అధికారులకు తగిన మార్గదర్శకాలు జారీ చేశారు. పెండింగ్‌లో ఉన్న పారిశ్రామిక అనుమతులు, భూ కేటాయింపులు, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. వివిధ పారిశ్రామిక పార్కుల్లో పెండింగ్‌లో ఉన్న అనుమతులు, సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తుల క్లియరెన్స్‌పై త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహకారం అందిస్తూ నిర్ణీత గడువులోగా అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు.

# మెగా డీఎస్సీ అవకతవకాలపై ఆందోళన జయప్రదం చేయండి

**మునగపాక, మే 30, మనసులో మాట**

కూటమి గవర్నమెంట్ మెగా డీఎస్సీపై జరిగిన అవకతవకలు పై మాజీ సీఎం జగన్ ఆదేశాలు మేరకు నియోజకవర్గం ఇంచార్జి ధర్మ శ్రీ మరియు జిల్లా అధ్యక్షులు బొడ్డెడ ప్రసాద్ జిల్లా యూత్ అధ్యక్షులు పుల్లేటి వెంకటేష్ ఆధ్వర్యంలో 01/06/2026 న సోమవారం ఉదయం 9:00 గంటలకు అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద యువజన విభాగం ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం వుంది



కాబట్టి యువకులు నిరుద్యోగ యువత స్టూడెంట్స్ అందరు ఈ యొక్క ధర్నా కార్యక్రమం లో పాల్గొనీ ఈ యొక్క ధర్నా కార్యక్రమం ను విజయవంతం చేస్తారు అని కోరుకుంటున్నాను. ఈ యొక్క కార్యక్రమం లో జిల్లా సెక్రటరీ కాండ్రేగుల జగన్ అచ్చుతా పురం యూత్ అధ్యక్షులు కారుకుండి గంగూలీ శ్రీను రాంబిల్లి యూత్ అధ్యక్షులు ధూళి వెంకీ, శీయాద్రి నాగ నూకరాజు (బుజ్జి ) యూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# సేవ దృక్పథంతో పని చేస్తే ఏ ఉద్యోకైన ప్రజల్లో గుర్తింపు



**చీడికాడ, మే 30, (మనసులో మాట)**

ఏ ఉద్యోగ అయిన తాను పనిచేసిన చోట సేవ ధృక్పదంతో పనిచేస్తే ప్రజల్లో గుర్తింపు ఉంటుందని మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అన్నారు చీడికాడ ఎంపీడీగా పనిచేస్తున్న వేముల హేమ సుందర రావు ఈనెల 31న పదవి విరమణ చేస్తున్నారు ముందుగా చీడికాడ వైవిఆర్ ఫంక్షన్ హాల్ లో పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది వివిధ శాఖల అధికారులు ఎంపీడీవో వేముల హేమ సుందర రావుకు శనివారం వీడ్కోలు సభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు పాల్గొని ఎంపీడీవో హేమసుందరావును ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ మండల అభివృద్ధికి ఎంపీడీవో హేమసుందర్రావు రాజకీయాలు అతీతంగా సేవలు అందించారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయమ్మ మండల టిడిపి అధ్యక్షులు పోతల చిన్నంనాయుడు మాజీ ఎంపీపీ సింహాచలంనాయుడు డిప్యూటీ ఎంపీడీవోలు గుర్రం కోటేశ్వరరావు ప్రసన్ కుమార్ టిడిపి నాయకులు చిన్నంనాయుడు గండి ముసలి నాయుడు పైలా ముత్యాల నాయుడు పంచాయతీ కార్యదర్శులు వీఆర్పీలు విఆర్వోలు పాల్గొన్నారు

# విశాఖ నగరాభివృద్ధికి రూ.1,500 కోట్ల ప్రాజెక్టులు

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రాజెక్టులు నగర భవిష్యత్ అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (DISHA) సమావేశం అనంతరం ఆయన పోర్టుకో వద్ద మీడియాతో మాట్లాడారు.

దేశవ్యాప్తంగా పెరుగుతున్న పట్టణీకరణ, గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాలకు పెరుగుతున్న వలసలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నగరాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ వినూత్న పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం కింద విశాఖపట్నంలోని మధురవాడ జోన్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, 24 గంటల తాగునీటి సరఫరా, నగరవ్యాప్తంగా బల్క్, సెమీ బల్క్ వాటర్ సప్లై వ్యవస్థల అభివృద్ధికి రూ.1,500 కోట్ల ప్రాజెక్టులు మంజూరయ్యాయని వెల్లడించారు. ప్రాజెక్టులు మంజూరైన తర్వాత వాటి అమలు వేగవంతం చేయడంపై దిశా సమావేశంలో ప్రత్యేకంగా చర్చించినట్లు తెలిపారు. నిధుల సమీకరణతో పాటు పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడంపైనే ప్రధాన దృష్టి పెట్టామని పేర్కొన్నారు. గతంలో నిలిచిపోయిన పలు తాగునీటి, మౌలిక వసతుల ప్రాజెక్టులను తిరిగి పునరుద్ధరించి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో నిలిచిపోయిన పథకాలకు కొత్త రూపకల్పనతో నిధులు సమీకరించి ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు.ఇదే తరహాలో నగరవ్యాప్తంగా సమగ్ర మురుగునీటి నిర్వహణ, నీటి శుద్ధీకరణ, శుద్ధి చేసిన నీటిని పారిశ్రామిక, ఇతర అవసరాలకు వినియోగించే లక్ష్యంతో మరో రూ.1,500 కోట్ల ప్రాజెక్టును అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద ప్రతిపాదించన్నట్లు ఎంపీ శ్రీభరత్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. నగరంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, తీరప్రాంత కాలుష్య నివారణ చర్యలు, అండర్‌గ్రౌండ్ విద్యుత్ వ్యవస్థ, తాగునీటి ప్రాజెక్టులు, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పురోగతిపై దిశా సమావేశంలో సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. విశాఖపట్నాన్ని ఆధునిక మౌలిక సదుపాయాలు, మెరుగైన తాగునీటి వ్యవస్థ, సమర్థవంతమైన మురుగునీటి నిర్వహణ, పర్యావరణ పరిరక్షణతో కూడిన ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర కోసం మంత్రి సంధ్యారాణి చీపురు పట్టారు





- **ఇంధన పొదుపుకు బైక్‌పై వచ్చి ఆదర్శంగా నిలిచిన మంత్రి గుమ్మడి**

**పార్వతీపురం (సాలూరు) మనసులో మాట జిల్లా ప్రతినిధి,మే 30:**

స్వచ్ఛమైన పరిసరాలు, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల భాగస్వామ్యంతోనే "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" సాధ్యమవుతుందని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. సాలూరు పట్టణంలో శనివారం నిర్వహించిన "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో పాల్గొన్న ఆమె స్వయంగా చీపురు పట్టి రోడ్లు, కాలువలను శుభ్రం చేసి ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. పరిశుభ్రత ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్న మంత్రి, చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లో మాత్రమే వేయాలని సూచించారు. పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ, పారిశుధ్య నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని చెప్పారు. ఇంధన పొదుపుపై అవగాహన కల్పించేందుకు మంత్రి తన నివాసం నుంచి బైక్‌పై కార్యక్రమానికి చేరుకున్నారు. అధికారులు, పోలీసులు, సిబ్బంది కూడా బైక్‌లపై ప్రయాణించి ఇంధన సంరక్షణకు తమ మద్దతు తెలిపారు. అవసరం లేని కారు వినియోగాన్ని తగ్గించి ఇంధన పొదుపుకు అందరూ కృషి చేయాలని మంత్రి సూచించారు. కార్యక్రమం అనంతరం మహిళలతో కలిసి టీ తాగుతూ ఆత్మీయంగా మాట్లాడిన మంత్రి వారి సమస్యలు తెలుసుకున్నారు. మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. పారిశుధ్య సిబ్బందితో కలిసి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి, వారి సేవలను ప్రత్యేకంగా అభినందించారు. పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడంలో వారి పాత్ర ప్రశంసనీయమని పేర్కొన్నారు.

# యలమంచిలి 16వ వార్డులో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'



**యలమంచిలి మే 30 (మనసులో మాట)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్ - ఒక రాష్ట్రం, ఒక పరిశుభ్రత లక్ష్యం" కార్యక్రమంలో భాగంగా యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు ఫైర్ ఆఫీస్ కాలనీలో శనివారం ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లోని 123 పట్టణ స్థానిక సంస్థలు (యు ఎల్ బి ఎస్)లో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా శుభ్రమైన రోడ్లు, శుభ్రమైన డ్రెయిన్లు, పరిశుభ్రమైన పరిసరాల ఏర్పాటే ప్రధాన లక్ష్యంగా అధికారులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కాలనీలోని రోడ్లు, కాలువలు, ఖాళీ ప్రదేశాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అధికారులు, ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్యం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ప్రభుత్వం చేపడుతున్న పరిశుభ్రత కార్యక్రమాలకు సహకరించాలని పిలుపునిచ్చారు.

# గజరెడ్డిపాలెంను 'దీవి'గా మార్చిన సోలార్ కంపెనీ

- **గ్రామస్తుల ఆందోళనలపై రంగంలోకి దిగిన వైఎస్ఆర్సిపి నేతలు**
- **ఎం ర్ ఓకు వినతి .. "ఆర్అండ్ఆర్ లేకుంటే 14 డిమాండ్లు తీర్చాలి"**



**రాంబిల్లి మే 30 మనసులో మాట**

అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం గజరెడ్డిపాలెం గ్రామం 'రెన్యూ సోలార్ కంపెనీ' ఫెన్సింగ్ కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంపెనీ ఏర్పాటు చేసిన భారీ కంచెతో గ్రామం పూర్తిగా నిర్బంధంలోకి వెళ్లిపోయిందని, ప్రజలు రాకపోకలకు కూడా ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తున్నారు. గ్రామానికి వెళ్లే రహదారులు మూసుకుపోవడం, స్మశాన వాటికకు దారి లేకపోవడం, దేవాలయాల భూములు ఆక్రమణకు గురవడం, సంప్రదాయ మత్స్యకార ఉపాధి దెబ్బతినడం వంటి సమస్యలతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "అభివృద్ధి పేరుతో గ్రామాన్ని బలి తీసుకుంటున్నారా?" అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ సమస్యలపై స్పందించిన వైఎస్ఆర్సిపి నాయకులు గురువారం రాంబిల్లి మండల తహశీల్దార్ (MRO) కార్యాలయాన్ని కలిసి వినతి పత్రం సమర్పించారు. భూసేకరణ, పునరావాస మరియు పునర్నిర్మాణ చట్టం-2013 ప్రకారం గజరెడ్డిపాలెం గ్రామ ప్రజలకు పూర్తి స్థాయి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అమలు చేసి సురక్షిత ప్రాంతానికి తరలించాలని వారు డిమాండ్ చేశారు.

# మలేరియా నియంత్రణలో ముందడుగు.. లఘునాటికతో ప్రజలకు అవగాహన

- **ప్రజారోగ్యం మెరుగుకు సమష్టి కార్యాచరణతో వినూత్న కార్యక్రమాలు.**

**కురుపాం, మే 30 :**

ప్రజారోగ్యమే ధ్యేయంగా సమష్టి కార్యాచరణతో వినూత్న కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందనీ, మలేరియా నియంత్రణకై మరింత శ్రద్ధ వహిస్తూ చర్యలు చేపడుతున్నామని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కర రావు పేర్కొన్నారు. మర్రిగూడ గ్రామాన్ని సందర్శించి,. అక్కడ నిర్వహించిన మా ఊరికి మలేరియా వచ్చింది, లార్వా వేట, ఫ్రైడే డ్రైడే కార్యక్రమాల్లో పాల్గొని పర్యవేక్షణ చేశారు. గ్రామంలో ప్రతి వీధిని, పరిసరాలను పరిశీలిస్తూ లార్వా ఉనికి గుర్తించిన ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్ వేయించారు. ఇంటి పరిసరాల్లో నిల్వ నీటిని పారబోయించారు. అక్కడ ప్రజలకు లార్వాని చూపిస్తూ అవగాహన కల్పించారు. ఇళ్లను సందర్శించి దోమ తెరల వినియోగంపై పరిశీలించారు. వారితో మాట్లాడి ఆరోగ్య సమాచారం తెలుసుకున్నారు. గ్రామంలో ఐఆర్ఎస్ దోమల మందు స్ప్రేయింగ్ నిర్వహించిన తీరును తనిఖీ చేశారు. అనంతరం అక్కడ వైద్య శిబిరాన్ని తనిఖీ చేసి రక్త పరీక్షలు పరిశీలించారు. మందులు, ఓఆర్ఎస్ లభ్యత తనిఖీ చేశారు. వేసవి ఉష్ణోగ్రతల కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. బాలల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. నాటు వైద్యానికో నమస్కారం: శాస్త్రీయ ఆధారాలు లేని నాటు వైద్యాన్ని ఆశ్రయించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని డిఎంహెచ్ఓ సూచించారు. ఆరోగ్య కేంద్రాలు, గ్రామీణ స్థాయిలో వైద్య సిబ్బంది ప్రజలకు వైద్య సేవలు అందించడంలో అలసత్వం వహిస్తే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం నాటువైద్యంపై ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రదర్శించిన లఘునాటిక విశేషంగా ఆకట్టుకుంది. ప్రజల్లో అవగాహనకు మరింతగా దోహద పడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.సి.డి అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు, డిఎంఓ డి. సూర్యనారాయణ, ప్రోగ్రాం అధికారి డా కె. సూర్య కౌశిక్, ఎం.పి.డి.ఓ ఎస్. రమేష్ , వైద్యాధికారి డా ఎన్. యామిని, డిప్యూటీ ఎం.పి.డి.ఓ రాధా కృష్ణ, సబ్ యూనిట్ ఆఫీసర్ ఎస్. రమణ, పంచాయతీ సెక్రటరీ పి. సంజీతు, ఆరోగ్య పర్యవేక్షకులు పి.నవో నమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు సమాచారం లేకుండా రీ సర్వే పనులు

**గొలుగొండ, మే 30, (మనసులో మాట):**

మండలంలో కొత్త మల్లంపేట రెవెన్యూ గ్రామంలో మే నెల 29 నుంచి రీసర్వే కార్యక్రమం ప్రారంభించారు. అయితే సర్వే చేస్తున్న నెంబర్లకు సంబంధించిన రైతులకు ఎటువంటి సమాచారం అందించకుండా అధికారులు సర్వే చేస్తున్నారని పలువురు రైతులు చెబుతున్నారు. కొత్త మల్లంపేట రెవెన్యూ కి చెందిన 1, 2 సర్వే నెంబర్లలో శుక్రవారం జరిగిన ఈ సర్వేకు ఆ సర్వే నెంబర్లు కలిగి ఉన్న రైతులకి ఏ విధమైన సమాచారం లేదని సాగు రైతులైన మరిసా దేవుడు దన్నిన శ్రీనివాసు చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం రీసర్వే పనులకు రైతులు లేకుండా చేయకూడదని చెబుతున్నప్పటికీ అధికారులు ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తూ రీ సర్వే చేపట్టి రైతులని అయోమయానికి గురిచేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు రీసర్వే పనులు చేస్తున్నప్పుడు కచ్చితంగా సంబంధిత భూ యజమాని ఉండేటట్లుగా చూడాలని రైతుల కోరుతున్నారు. రైతులకు రీ సర్వే సమాచారం అందించి సంబధిత రైతుల సమక్షంలో రీ సర్వే చేపడితే ఏ విధయిన సమస్యలు ఉత్పన్నం కావని రైతులు పేర్కొన్నారు. గతంలో కూడా రీ సర్వే సమయంలో రైతులు లేకుండా వారి భూములకు రీ సర్వే చేయడం వల్ల చాలా సమస్యలు వచ్చాయని వాటిని పరిష్కరించుకోవడం కోసం ఇప్పటికీ రైతులు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నారని గుర్తుచేశారు. కావున రీ సర్వే సమయంలో ఆ రోజు సర్వే చేపట్టే భూములకు చెందిన రైతులను పిలిచి వారి సమక్షంలో నే సర్వే చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

# చెరువుల పరిరక్షణ పారిశుధ్యానికే ప్రథమ ప్రాధాన్యం



- జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి

**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి , మే 30:**

జిల్లాలోని చెరువుల పరిరక్షణ, మురుగునీటి కాలువల ఆధునీకరణ మరియు ప్రజా ఆరోగ్య రక్షణే ధ్యేయంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తోందని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక శివాలయం చెరువు వద్ద ముమ్మరంగా సాగుతున్న 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' పనులను, నూతనంగా అందుబాటులోకి వచ్చిన వాకింగ్ ట్రాక్‌ను శనివారం నాడు పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి గారు మున్సిపల్ అధికారులతో మాట్లాడి పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ పరిధిలోని జనావాసాలు, చెరువుల పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండాలి. 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'లో భాగంగా శివాలయం చెరువు పక్కనే ఉన్న డ్రైన్లు, స్టామ్ వాటర్ డ్రైన్లు (వరద నీటి కాలువలు) మరియు నాలాల్లో పూడికతీత పనులను ముమ్మరం చేయించాం. వర్షాకాలం రానున్న నేపథ్యంలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా, మురుగునీరు సజావుగా సాగిపోయేలా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.

జిల్లాలోని చెరువులు, కాలువలు, ఇతర జల వనరుల పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని కలెక్టర్ తెలిపారు. భూగర్భ జలాల మట్టాలు పడిపోకుండా వర్షపు నీటిని సక్రమంగా సంరక్షించుకోవాలని సూచించారు. చెరువుల ఆక్రమణలను నివారించడం, నీటి వనరుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చన్నారు. ఈ పర్యటనలో మునిసిపల్ కమీషనర్ పావని, మెప్మా పి.డి నాగభూషణ రావు, శ్రీహరి,సభ్యులు, మున్సిపాలిటీ, సచివాలయ అధికారులు, సిబ్బంది, వార్డ్ ప్రజలు ఉన్నారు.

# సువర్ణముఖి నీటి ప్రాజెక్టుకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే బేబీనాయన





- యూ. ఐ. డి. ఎఫ్. (అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ ) నిధులు రూ123.9 కోట్లతో బొబ్బిలి పట్టణానికి త్రాగునీటి ప్రాజెక్టు.
- ఈ ప్రాజెక్ట్ కింద పట్టణ పరిధిలో 4 కొత్త రిజర్వాయర్లను నిర్మించి ఇంటింటికీ నీటి సరఫరా చేయనున్నారు.
- సువర్ణముఖి నది నుంచి సుమారు 16 కిలోమీటర్ల మేర పైపులైను నిర్మాణం.

**బొబ్బిలి, మే 30,(మనసులో మాట)**

బొబ్బిలి నియోజకవర్గంలో, బొబ్బిలి పట్టణ ప్రజల త్రాగునీటి సమస్యను శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి, యూ. ఐ. డి. ఎఫ్.(అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్) నిధులు 123.9 కోట్ల మంజూరు చేయించడం జరిగింది. శనివారం ఉదయం స్వామివారి వీధిలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయం వెనుక రిజర్వాయర్ నిర్మాణానికి భూమిపూజ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబీనాయన మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా బొబ్బిలి పట్టణ ప్రజల త్రాగునీటి కష్టాలు తీరనున్నట్లు తెలిపారు. 2019లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 90కోట్లతో మంజూరైన ఈ ప్రాజెక్టు, ఎన్నికల కోడ్ కారణంగా అమలు కాలేదు. వైసీపీ ప్రభుత్వం హయాములో ఎటువంటి పురోగతి నోచుకొని కారణంగా, బొబ్బిలి ప్రజల త్రాగునీటి కష్టాలకు నేటికీ పరిష్కారం లభించలేదన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఈ. ఈ. ఎస్.జ్యోతి , మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి , మాజీ చైర్మన్ రాంబర్కి శరత్ , వార్డు ప్రతినిధులు, టీడీపీ మరియు జనసేన నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాలువలో పూడిక తీసిన కలెక్టర్

**విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 30 :**





పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యం ప్రజలందరి బాధ్యతని జిల్లా కలెక్టర్, కార్పొరేషన్ ప్రత్యేకాధికారి ఎస్.రాంసుందర్ రెడ్డి స్పష్టం చేశారు. పరిశుభ్రమైన నగరంగా విజయనగరాన్ని తీర్చిదిద్దడానికి ప్రతీఒక్కరూ ముందడుగు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో రెండో వారం కార్యక్రమాన్ని స్థానిక కణపాక వద్ద శనివారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. కాలువల్లో పూడిక తొలగించే ప్రక్రియను ఆయన స్వయంగా ప్రారంభించారు. అంతకు ముందు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములై, మన పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని కోరారు. నాలుగు వారాల ఈ కార్యక్రమంలో భాగంగా రెండో వారం కాలువలు, డ్రైన్లలో పూడిక తొలగించి శుభ్రపరచడం జరుగుతుందని చెప్పారు. చెత్తను కాలువల్లో వేయకూడదని, చెత్తబుట్టల్లో వేసి ఇంటింటికీ వచ్చే పారిశుధ్య పనివారికి అందజేయాలని కోరారు. వీలైనంత వరకు పాలిథిన్ ను, తడిచెత్తను వేరుచేయాలని, తడిచెత్త ను సేంద్రీయ ఎరువు తయారు చేయడానికి ఉపయోగించాలని సూచించారు.

# మంచానికే పరిమితమైన పట్నాల శ్రీనుకు రూ.18.40 లక్షల ఆర్థిక సాయం



**మాకవరపాలెం, మే 30:(మనసులో మాట)**

మాకవరపాలెం మండలం రాచపల్లి గ్రామానికి చెందిన పట్నాల శ్రీను అనారోగ్యంతో మంచానికే పరిమితమవడంతో ఆయన కుటుంబానికి అండగా నిలిచేందుకు "సాయం 10 రూపాయలు" స్వచ్ఛంద సంస్థ సభ్యులు చేపట్టిన విరాళాల సేకరణ కార్యక్రమం విశేష ఫలితాన్ని ఇచ్చింది.

సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన విరాళాల సేకరణ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. దాతలు అందించిన విరాళాల ద్వారా మొత్తం రూ.18.40 లక్షలు సేకరించగా, ఆ మొత్తాన్ని శనివారం పట్నాల శ్రీను కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, దాతలు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. సమాజ సేవ పట్ల సంస్థ సభ్యులు చూపిన చొరవను పలువురు అభినందించారు.

# ప్రమాధాలు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎస్ఐ పి మనోజ్ కుమార్

**బుచ్చియ్యపేట, మే 30 (మనసు లో మాట):**



ప్రమాధాలు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ పి మనోజ్ కుమార్ అన్నారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఎం. శ్రావణి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. కోటేశ్వరరావుల సూచనలతో మండలంలోని కందిపూడి గ్రామంలో శనివారం బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ పి మనోజ్ కుమార్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, మహిళల భద్రత, రోడ్డు భద్రత, ఇటీవల పెరుగుతున్న సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత బ్యాంకు వివరాలు, ఓ టి పి లు ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు.

# కాలువ నీరే దిక్కు.. రాళ్లబాటలోనే ప్రయాణం!





- **పి.మాకవరం పంచాయితీలో తాగునీరు, రహదారి సమస్యలతో అల్లాడుతున్న గిరిజనులు**
- **సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్, ఐటీడీఏ పీఓలకు విజ్ఞప్తి**

**కొయ్యూరు, మే 30 (మనసులో మాట):**

అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం పి. మాకవరం పంచాయితీ పరిధిలోని రామచంద్రాపురం, చిన్నయ్యకొండ గ్రామాల్లో తాగునీటి, రహదారి సమస్యలు తీవ్రరూపం దాల్చాయి. సంవత్సరాలు గడుస్తున్నా తమకు మౌలిక వసతులు కరువయ్యాయని, పాలకులు మారుతున్నా తమ బతుకులు మారడం లేదని రెండు గ్రామాల గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**బురద నీరే జీవనాధారం.. 'జల జీవన్' పడకేసింది!**

ఈ రెండు గ్రామాల్లోని ప్రజలు తాగేందుకు, వంట వండుకునేందుకు, చివరకు నిత్య అవసరాలకు కూడా స్థానిక కాలువ నీటిపైనే ఆధారపడుతున్నారు.ముఖ్యంగా వర్షాకాలంలో వర్షాలు పడినప్పుడు కాలువ నీరు పూర్తిగా బురదమయంగా మారుతుందని, వేరే ప్రత్యామ్నాయం లేకపోవడంతో అదే కలుషిత నీటిని తాగాల్సి వస్తోందని వారు ఆవేదన చెందుతున్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జల జీవన్ మిషన్' పథకం ఇక్కడ పూర్తిగా అటకెక్కింది. ఐదు నెలల క్రితం ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేస్తామని చెప్పి, చిన్నయ్యకొండ గ్రామంలో వాటర్ పైపులు తెచ్చి పడేశారని గ్రామస్తులు తెలిపారు. పైపులు తెచ్చి పడేసి ఐదు నెలలు గడుస్తున్నా, నేటికీ పనులు ప్రారంభించడానికి ఏ ఒక్క అధికారి కూడా ఇటువైపు కన్నెత్తి చూడలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నరకప్రాయంగా రహదారి ప్రయాణం**

ఇక రహదారి విషయానికొస్తే.. గానుగుల గ్రామం నుండి రామచంద్రాపురం వరకు సుమారు మూడు నుండి నాలుగు కిలో మీటర్ల మేర ఉన్న రహదారి పూర్తిగా ధ్వంసమైంది.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలి

## : ప్రకృతి వ్యవసాయం డిపిఎం విజయ్ కుమార్




**గంట్యాడ, మే 30 (మనసులో మాట):**

ప్రకృతి వ్యవసాయం వలన బహుళ ప్రయోజనాలు చేకూరుతాయని, అందువల్ల రైతులు ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని, శనివారం గంట్యాడ మండలం బోనంగి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ జీవి విజయ్ కుమార్ సూచించారు. బోనంగి గ్రామము లో క్షేత్రస్థాయి పర్యటన లో భాగంగా రైతుల కు ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యతను, ఉపయోగాలను తెలియజేశారు. పిఎండిఎస్ వలన నేలలో సూక్ష్మ జీవుల వృద్ధి చెందుతాయని, మొక్కలకు కావలసిన పోషకాలను బయట నుంచి ఇవ్వాల్సిన అవసరం లేకుండా నేరుగా సూక్ష్మజీవులే పంటకు కావలసిన పోషకాలు అందిస్తాయని ఆయన చెప్పారు. రైతులు ముందుగానే మేల్కొని పీఎండిఎస్ ద్వారా ఆదాయాన్నిసాధించాలనిసూచించారు.కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం సిబ్బంది గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# కాలువల సిల్టు తొలగింపు పనులు పరిశీలించిన కమిషనర్ రామలక్ష్మి

**బొబ్బిలి, మే 30,(మనసులో మాట)**

రానున్న వర్షాకాలం దృష్ట్యా ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణ పరిధిలో గల శ్వేతా చలపతి స్కూలు రోడ్డు, చాకలి వీధి, సున్నపు వీధి మరియు దిబ్బ వీధి ఏరియాలలో జరుగుతున్న మేజర్ డ్రైన్, స్టార్మ్ వాటర్ డ్రైన్ లలో అవసరమైన చోట జెసిబి మరియు పారిశుధ్య కార్మికుల చేత సిల్టు తొలగించుటను పరిశీలించిన మునిసిపల్ కమిషనర్ రామలక్ష్మి. పట్టణ పరిధిలో గల ప్రతి ఒక్క కాలువలలో పూర్తిస్థాయిలో సిల్టు తొలగించి నీరు పారే విధంగా చేయాలని శానిటరీ ఇన్స్పెక్టర్ వారికి తగు సూచనలు జారీ చేశారు.




# పల్లెపండగ బిల్లుల బకాయిలు త్వరగా చెల్లించాలి

## : భీశెట్టి బాబ్జి



**విజయనగరం, మే 30 (మనసులో మాట) :**

ఉపాధిహామీ పథకంలో భాగంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు పల్లె పండగ 2.0 పనులు చేసిన గ్రామీణ యువతకు నేటికీ కొంతమందికి ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో చాలా మంది ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఏపీ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జి ఆందోళన వ్యక్తం చేశారు. డ్వామా పీడీ ఎస్. శారద దేవి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువచ్చారు. శనివారం పీడీకి వినతిపత్రం అందచేశారు. అనంతరం భీశెట్టి విలేకరులతో మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పిన మాటను నమ్మి ప్రతీ వారం బిల్లుల్లు పడతాయనే ఆశతో కాంట్రాక్టర్లు ఎదురు చూస్తున్నారని తెలిపారు. సకాలంలో బిల్లులు అందకపోవడంతో ఉత్సాహంగా పనిచేసినవారు, అప్పుల పాలయిపోయారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉందని తెలిపారు. విజయనగరం జిల్లాలో వేజ్ కాంపొనెంట్ 75 కోట్లు, మెటీరియల్ కాంపోనెంట్ 100 కోట్లు పెండింగ్ లో ఉన్నాయని, చేబదులు తెచ్చి రోడ్లు, డ్రైనేజి లు పూర్తి చేసిన వారి పరిస్థితి గందరగోళం గా ఉందని చెప్పారు.

# ఖరీఫ్‌కు సన్నద్ధం..

# రైతులకు భారీ ఎత్తున రాయితీ విత్తనాలు



- **వ్యవసాయ పరికరాల పంపిణీ**
- **మంత్రి గుమ్మడి సంధ్యారాణి**

**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి , మే 30 :**

ఖరీఫ్2026 సీజన్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలు, పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు, వ్యవసాయ పరికరాలు సకాలంలో అందించి సాగుకు పూర్తి సహకారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని గిరిజన సంక్షేమ, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. రైతుల ఉత్పాదకత పెంపు, ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహం, గిరిజన రైతుల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ఖరీఫ్2026 విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి వర్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్2026కు అవసరమైన 22,348 క్వింటాళ్ల వరి విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఇందులో జనరల్ రాయితీ కింద 13,465 క్వింటాళ్లు, 90 శాతం రాయితీపై 8,883 క్వింటాళ్ల విత్తనాలను రైతులకు అందించనున్నట్లు చెప్పారు. అలాగే పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలను జనరల్, ఎస్సీ రైతులకు 50 శాతం రాయితీతో, ఎస్టీ రైతులకు 90 శాతం రాయితీతో అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. జీలుగ, కట్టె జనుము, పిల్లి పెసర విత్తనాలను పెద్ద ఎత్తున సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ద్వారా 202324 సంవత్సరానికి సంబంధించిన SCA to TSS పథకం కింద 802 టార్పాలిన్లు, 14 ఆయిల్ ఇంజన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

## జూన్ నెలాఖరుకు 8వేల పనులు పూర్తి కావాలి : కలెక్టర్



విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 30 :

జలధార - జల హారతి క్రింద చేపడుతున్న పనులు వేగంగా పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. జూన్ నెలాఖరు నాటికి కనీసం 8 వేల పనులు పూర్తి కావాలన్నారు. శనివారం కలెక్టర్ జలధార పనుల పై మండల వారీగా సమీక్షించారు. జిల్లాలో జలధార క్రింద 12,305 పనులు మంజూరు కాగా 5 వేల పనులు ఇంతవరకూ ప్రారంభం అయినాయని, 1303 పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా మండల వారీగా ఎన్ని పనులు మంజూరైనాయి, ఎన్ని ప్రారంభం చేసారు, ఎన్ని పనులు పూర్తయినాయని ఆరా తీసారు. మంజురైనవన్నీ వెంటనే ప్రారంభం కావాలని, ప్రారంభించిన పనులు వేగంగా పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు. పనుల డైలీ రిపోర్ట్ పంపాలని డ్వామా పి.డి. కి సూచించారు. అలాగే నీటి పరిరక్షణ నిర్మాణాలను తనిఖీ చేయాలనీ, నీటి నిల్వల స్థితిని పరిశీలించాలని అన్నారు.

ఉపాధి వేతన దారుల వేతనం పెరగాలని , ఉపాధి పనుల్లో వేగం పెరగాలని తెలిపారు. తాగు నీటి సరఫరా పై ఎక్కువ ఫిర్యాదులు అందుతున్నాయని, ఆర్.డబ్ల్యు.ఎస్ మండల స్థాయి అధికారులు నీటి సరఫరా పై దృష్టి పెట్టాలని, తాగు నీటి సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. పరిశుభ్రమైన తాగు నీరు అందకపోతే ఏదో ఒక నీరు తీసుకోవడం జరుగుతుందని, అలాంటప్పుడే వ్యాధులు ప్రబలె అవకాశం ఉంటుందని, దీని పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ టి సి లో ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ కవిత, దవమ పి.డి. శారద దేవి, ఇరిగేషన్ ఈ ఈ రమణ, డి.డి.ఓ లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి



పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి , మే 30:

జిల్లాలో చేపట్టిన వివిధ ప్రభుత్వ సివిల్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన సంబంధిత శాఖల అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి, ప్రగతిలో ఉన్న పలు అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా వేగంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సమీక్షలో భాగంగా అధికారులకు క్రింది కీలక ఆదేశాలను జారీ చేశారు.

జిల్లాలో నిర్మాణ పనులు పూర్తయిన భవనాలను జూన్ 12వ తేదీ నాటికి ప్రారంభోత్సవానికి పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలు ఆయా భవనాల నిర్మాణాలను పూర్తి చేసి, జూన్ 10వ తేదీ లోగా సంబంధిత శాఖలకు హ్యాండోవర్ చేయవలసి ఉంటుంది. నిర్మాణంలో ఉన్న భవనాలలో మరుగుదొడ్లు మరియు తాగునీటి వసతి పనులను జూన్ 10, 2026 నాటికి ఖచ్చితంగా పూర్తి చేయాలి. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనుల పురోగతిపై ప్రతి వారం స్టేటస్ రిపోర్ట్ తప్పనిసరిగా సమర్పించాలి.

జిల్లాలో ఏర్పాటు అవుతున్న వన్ స్టాప్ సెంటర్ భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి, జూన్ 30వ తేదీ లోగా హ్యాండోవర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి సీడీపీఓలు, సూపర్‌వైజర్లు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి





- ఐఓబి సీనియర్ రీజనల్ మేనేజర్ రవికుమార్ గుప్తా
- నర్సీపట్నంలో ఐఓబి శాఖ ప్రారంభం

నర్సీపట్నం రూరల్, మే 30, (మనసులో మాట) :

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐఓబి సీనియర్ రీజనల్ మేనేజర్ రవికుమార్ గుప్తా పిలుపునిచ్చారు. శనివారం నర్సీపట్నంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (ఐఓబీ) నూతన శాఖను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రవికుమార్ గుప్తా మాట్లాడుతూ, నర్సీపట్నం మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు ఆధునిక బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేయడమే ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లక్ష్యమని తెలిపారు. గృహ రుణాలు, వాహన రుణాలు, వ్యవసాయ రుణాలు, వ్యాపార రుణాలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు, ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలు వంటి అనేక సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.ఎస్.వి.ఎస్. నాయుడు మాట్లాడుతూ, నర్సీపట్నం అభివృద్ధి చెందుతున్న వాణిజ్య కేంద్రంగా ఎదుగుతోందని, ఈ ప్రాంత ప్రజలకు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ శాఖ ప్రారంభం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిన నర్సీపట్నం ఆర్డీవో వి.వి. రమణ ఇతర అధికారిక కార్యక్రమాల కారణంగా హాజరు కాలేకపోయినప్పటికీ, నూతన శాఖ ప్రారంభం సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## ఎల్ఐసిలో జమున రాణి సేవలు చిరస్మరణీయం

- వీడ్కోలు సభలో వక్తలు ప్రశంసలు



గరివిడి, మే 30 (మనసులో మాట):

భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) లో సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందిన గరివిడి బ్రాంచ్‌కు చెందిన హెచ్‌జీఏ (హయ్యర్ గ్రేడ్ అసిస్టెంట్) శ్రీమతి బాసూరి జమునరాణిని ఎల్ఐసీ ఉద్యోగులు, అభివృద్ధి అధికారులు, ఏజెంట్లు ఘనంగా సన్మానించి ఆమె సేవలను కొనియాడారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ, జమునరాణి తన ఉద్యోగ జీవితమంతా క్రమశిక్షణ, అంకితభావం, నిజాయితీతో కూడిన సేవలు అందించారని కొనియాడారు. సహోద్యోగులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, సంస్థ అభివృద్ధికి తనవంతు కృషి చేశారని పేర్కొన్నారు. ఆమె సేవలు ఎల్ఐసీ కుటుంబంలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అన్నారు.

కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ బోనీ వెంకట కుమార్ మాట్లాడుతూ, జమునరాణి సంస్థ పట్ల చూపిన నిబద్ధత, బాధ్యతాయుతమైన పనితీరు ప్రతి ఉద్యోగికి ఆదర్శమని అన్నారు. ఈ సందర్భంగా జమునరాణికి శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు.

అనంతరం జమునరాణి మాట్లాడుతూ, తన ఉద్యోగ జీవితంలో సహకరించిన సహోద్యోగులు, అధికారులు, ఏజెంట్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాయితీపై రైతులుకు పచ్చిరొట్ట విత్తనాలు పంపిణి

ఎస్. రాయవరం, మే 30,(మనసులో మాట):

మండలకేంద్రమైన ఎస్. రాయవరంలోని వ్యవసాయాధికారి కార్యాలయంవద్ద వ్యవసాయ శాఖ అధ్వర్యంలో రైతులుకు రాయితీపై పచ్చిరొట్ట ఎరువు విత్తనాలును పంపిణీచేసారు. ఖరీఫ్ సీజన్ లో దమ్ము లోఎరువుగా వినియోగించేందుకుగాను య్ జీలుగా, పిల్లిపెసర, జనుమువిత్తనాలు సిద్ధంగా ఉన్నాయని ఎఓ సౌజన్య తెలిపారు. 120 క్వింటాళ్ల జీలుగ, 15 క్వింటాళ్ల పిల్లి



పెసర, 30 క్వింటాళ్ళ జనుము విత్తనాలు 50శాతం రాయితీపై రైతులుకుఅందచేస్తున్నట్లు ఆమెతెలిపారు. శనివారం ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమం లో ఎంపిపి. కె. వెంకటలక్ష్మి, జెడ్పీటిసి కె. దేవి, వైస్ ఎంపిపి బోలిశెట్టిగోవిందరావు, టిడిపి మండల అధ్యక్షుడు అమలకంటిఅబ్బద్దం రైతులుకువిత్తనాలూ అందచేసారు. ఈకార్యక్రమంలో ఎస్. రాయవరం, కోరుప్రోలు పిఏసి ఎస్ అధ్యక్షులు తుంపాల నాగేశ్వరావు, గుర్రంరామకృష్ణ తోపాటు రైతుసేవాకేంద్రం సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపేట రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి రైల్వే నుంచి సానుకూల స్పందన





- **దశాబ్దానికి పైగా ఉన్న సమస్య పరిష్కారానికి అనకాపల్లి ఎంపి డాక్టర్**
- **సిఎం రమేష్ ప్రత్యేక చొరవ**
- **దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ తో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి ఎంపీ డాక్టర్ సీఎం రమేష్ కీలక భేటీ**

**అనకాపల్లి ప్రతినిధి, మే 30 (మనసు లో మాట ):**
అనకాపల్లి పట్టణంలో దశాబ్దానికి పైగా పెండింగ్‌లో ఉన్న లక్ష్మీదేవిపేట రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఈ మేరకు సికింద్రాబాద్‌లోని రైల్ నిలయం కార్యాలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ తో సమావేశమై పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా లక్ష్మీదేవిపేట లోని లెవెల్ క్రాసింగ్ నెం.485 స్థానంలో రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని అత్యవసరంగా చేపట్టాల్సిన అవసరాన్ని ఎంపీ సీఎం రమేష్ జీఎం దృష్టికి తీసుకెళ్లారు.ఈ ప్రాంతంలో రోజువారీగా వేలాది మంది ప్రజలు రాకపోకలు సాగిస్తుండగా, రైల్వే గేటు మూసివేతల కారణంగా తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు పలుమార్లు ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపిన విషయాన్ని గుర్తు చేస్తూ, ప్రజల భద్రతతో పాటు ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం లక్ష్మీదేవిపేట ఆర్వోబి నిర్మాణాన్ని అత్యధిక ప్రాధాన్యతా ప్రాతిపదికన చేపట్టాలని కోరారు.

# ప్రభుత్వంపై దుష్ప్రచారం సరికాదు :ఎంపీ కలిశెట్టి



**విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 30 :**
రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల ఫలితాల మెరుగుదలే లక్ష్యంగా, ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతూ, రాష్ట్ర విద్యా రంగానికి బంగారు భవిష్యత్తును అందిస్తుంటే ఓర్వలేని కొంతమంది వ్యక్తులు దుష్ప్రచారం చేస్తున్నారని, ఇది సరికాదని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. శనివారం టీడీపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, ఆధునిక విద్యా విధానాలు అమలు, ఉపాధ్యాయుల నియామకాలు, ఖాళీల భర్తీ వంటి కీలక చర్యలతో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ ఉంటే, భారతదేశం అంతటా మన రాష్ట్ర విద్యా విధానాన్ని మెచ్చుకుంటోందని తెలిపారు. ఈ నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి, ఆయన సమూహం అక్కసుతో ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. మంత్రి లోకేష్‌కు వస్తున్న పేరు ప్రతిష్ఠలను ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని, ఇటువంటి దుష్ప్రచారన్ని ఖండిస్తున్నామని తెలిపారు. దేశంలో మొదటిసారిగా డిజిటల్ వేదికగా తెలుగుదేశం పార్టీ మహానాడు 2026 కార్యక్రమాన్ని పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు వర్చువల్ గా జరిపించడం, రికార్డు స్థాయిలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయటం పట్ల అందరికీ ధన్యవాదములు తెలిపారు.

# కార్మిక హక్కులను హరిస్తున్న ప్రభుత్వాలను అరికడదాం

- **సిఐటియు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు**
- **పార్వతీపురం మున్సిపల్ కార్మికులు జండా ఆవిష్కరణ**



**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి, మే 30:**
దేశ కార్మిక వర్గ హక్కుల సాధన కోసం, శ్రమజీవుల సంక్షేమం కోసం, కార్మికుల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం నిరంతరం సిఐటియు పోరాడుతుందని సిఐటియు నాయకులు అన్నారు. శనివారం సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) 56 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సమస్త కార్మికులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా పార్వతీపురం పట్టణంలో మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులు, కళాసీ, ఆటో స్టాండ్ వద్ద సిఐటియు జెండాలు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు మాట్లాడుతూ 1970 మే 30న స్థాపించబడిన సిఐటియు, దేశంలోని కార్మిక వర్గానికి అండగా నిలుస్తూ వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం అనేక ఉద్యమాలను విజయవంతంగా నడిపిందనీ అన్నారు. అసంఘటిత రంగ కార్మికులు, నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కార్మికులు, మహిళా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిరంతరం కృషి చేస్తోందనీ తెలిపారు

# శాప్ స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం



- **ముఖ్యఅతిథిగా టీడీపీ నేత రామ్ మల్లిక్ నాయుడు**
- **విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి**

**చీపురుపల్లి మనసులో మాట మే 30:**
చీపురుపల్లిలో ఉత్సాహంగా ప్రారంభమైన 'సాప్' (శాప్) సమ్మర్ కోచింగ్ క్యాంప్ - ముఖ్య అతిథిగా యువనేత కిమిడి రామ మల్లిక్ నాయుడు పాల్గొన్నారు. చీపురుపల్లి పట్టణంలోని జెడ్పీ బాయ్స్ హై స్కూల్ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, యువనేత కిమిడి రామ మల్లిక్ నాయుడు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కిమిడి రామ మల్లిక్ నాయుడు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని పిలుపునిచ్చారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అద్భుతమైన క్రీడా ప్రతిభను వెలికితీసేందుకే ఇటువంటి శిక్షణ శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, శిక్షకులు, విద్యార్థులు మరియు క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

# పొగాకు వినియోగం వల్ల అనర్థాలు తప్పవు

## : పీహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ హేమలత

**గంట్యాడ, మే 30 ( మనసులో మాట):**
పొగాకు వినియోగం వల్ల ఎన్నో అనర్థాలు ఎదురవుతాయని, శనివారం గంట్యాడలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ హేమలత అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని గంట్యాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ హేమలత ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ర్యాలీ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గంట్యాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి పలు నినాదాలు చేసుకుంటూ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ హేమలత మాట్లాడుతూ, పొగాకు వినియోగం వల్ల ఎదురయ్యే అనర్థాలు గురించి వివరించారు. పొగాకును ఏ రూపంలో కూడా తీసుకోవద్దని సూచించారు. ఇంకా పలు విషయాలపై ఆమె అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రోగులకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలి

## :రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్





**గంట్యాడ, మే 30( మనసులో మాట):**
ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చే రోగులకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలని, శనివారం గంట్యాడ మండలం పెద్దమజ్జి పాలెం లో రాష్ట్ర సూక్ష్మ మధ్య చిన్న తరహా పరిశ్రమలు, సెర్ప్ ఎన్నారై సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. గంట్యాడ మండలంలోని పెద్దమజ్జిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి భవన పరిసరాలు, ఆపరేషన్ థియేటర్, మందులగది, ఔట్ పేషెంట్ల విభాగం తదితర గదులను ఆయన పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన అన్ని వివరాలను ఆన్లైన్లో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోజువారి రోగుల సంఖ్య, ఆసుపత్రిలో మందుల లభ్యత, రోగులకు అందిస్తున్న వైద్య సేవలు తదితర విషయాలపై వైద్యాధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ పల్లవి, డాక్టర్ సతీష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణకు సిద్ధమైన యంత్రాంగం కలెక్టర్



**పార్వతీపురం మనసులో మాట , మే 30 :**
జిల్లాలో జూన్ 15 నుంచి ప్రారంభం కానున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధమైంది. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించనున్న బి ఎల్ ఓ లకు అవసరమైన ప్రత్యేక కిట్లను జిల్లా కలెక్టర్ శనివారం తన ఛాంబర్లో పంపిణీ చేశారు.

జూన్ 15 నుంచి జూలై 14 వరకు నిర్వహించనున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా బి ఎల్ ఓ లు సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు ఈ కిట్లను సిద్ధం చేశారు. ప్రతి కిట్లో స్టేషనరీ సామగ్రితో పాటు గొడుగు, వాటర్ బాటిల్ తదితర అవసరమైన వస్తువులను ఒక బ్యాగ్లో ఉంచి అందజేశారు.

జిల్లాలోని 1,032 మంది బి ఎల్ ఓ లకు ఈ కిట్లను వెంటనే పంపిణీ చేయాలని జిల్లా రెవెన్యూ అధికారికి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.

# ఉపాధి శ్రామికులకు పనుల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలి

- సీపీఎం నాయకులు కిల్లంపల్లి రామారావు డిమాండ్



**నెల్లిమర్ల, మే 30 (మనసులో మాట)**
నెల్లిమర్ల మండలంలో నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల వద్ద కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని సీపీఎం నాయకులు కిల్లంపల్లి రామారావు డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానిక గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ రామారావుని కలిసి, ఉపాధి కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు.

ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను తాను క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు వెల్లడించారు. ఎండలు తీవ్రంగా ఉన్నప్పటికీ పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలైన తాగునీరు, నీడ కోసం టెంట్లు, ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) కిట్లు వంటివి అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేశారు.

**రూ. 600 కూలి ఇవ్వాలి..**
ఉపాధి కూలీలకు వస్తున్న వేతనాలు అత్యల్పంగా ఉన్నాయని రామారావు పేర్కొన్నారు. వారం రోజుల పాటు కష్టపడి పనిచేసినా కేవలం రూ. 400 మాత్రమే వేతనం వచ్చిందని కొందరు వేతనదారులు తన వద్ద ఆవేదన వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా ఉపాధి కార్మికులకు రోజుకు రూ. 600 కూలి గిట్టుబాటు అయ్యేలా పనులు కల్పించాలని, అలాగే పని ప్రదేశంలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. సీపీఎం నాయకుని డిమాండ్లపై ఏపీఓ రామారావు స్పందిస్తూ.. పనిప్రదేశాల్లో నిబంధనల ప్రకారం సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు.

# మెరైన్ ఫిష్ సీడ్ లాంచింగ్ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎన్ఈఆర్




**ఎచ్చెర్ల మే 30, (మనసులో మాట):**
శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం జీరుపాలెం సముద్ర తీరంలో ఈరోజు జిల్లా మత్స్య శాఖ వారి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ద్వారా "మెరైన్ ఫిష్ సీడ్ లాంచింగ్" (సముద్రపు చేప పిల్లల విడుదల) కార్యక్రమం శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు చేతుల మీదుగా నిర్వహించారు.

సముద్ర ఆధారిత చేపల పెంపకంలో (మెర్మ్యులర్), సముద్రపు చేపల విత్తనోత్పత్తి మరియు పెంపకం కార్యక్రమాలు కేంద్ర సముద్ర మత్స్య పరిశోధన సంస్థ (సీఎం ఎఫ్ ఆర్ ఐ) ద్వారా నిర్వహించడం జరుగుతున్న కార్యక్రమంలో మత్స్యకార కుటుంబాలను ఉద్దేశించి ఎమ్మెల్యే ఎన్ఈఆర్ మాట్లాడారు. వేట విరామ సమయంలో ప్రభుత్వం మత్స్యకారులకు ఆర్థిక సాయం అందించే కార్యక్రమాలు చేపట్టిందని ప్రధాని నరేంద్ర మోడీ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో ఫిషరీస్ డిడి, ఇతర మత్స్య శాఖ అధికారులు, మత్స్యకార నాయకులు దుమ్ము అశోక్ చీకటి శ్రీరాములు, అల్లుపల్లి రాంబాబు సూరాడ రాముడు, వారధి ఎర్రయ్య, అమర లక్ష్మణరావు, కొమర లక్ష్మణ్, రాజశేఖర్,ఆది మరియు మండల నాయకులు లంక శ్యామల రావు,పిసిని జగన్నాథం నాయుడు, సుంకర ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# 'పెద్ది' ప్రమోషనల్ మెగా టూర్ – మాస్ జాతర



**విజయనగరం, మే 30 (మనసులో మాట) :**
పెద్ది ప్రమోషనల్ మెగా టూర్ కార్ మాస్ జాతర వన్ సి మీడియా, విజయనగరం జిల్లా మెగా ఫ్యామిలీ అభిమానుల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఉత్తరాంధ్రుల ఇలవేల్పు పైడితల్లి అమ్మవారి కోవెల దగ్గరకు "పెద్ది కార్" ఆగమనం జరిగింది. పైడితల్లి అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తీన్మార్, కాంగో డప్పులతో, టపాసులు కాల్చి భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. అమ్మవారి కోవెల నుండి ప్రారంభమైన ర్యాలీ గంటస్తంభం, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, పెద్ద చెరువు (రామానాయుడు) రోడ్డు, మీదుగా ఎన్.సి.ఎస్. థియేటర్ వద్దకు చేరుకుంది. ఎన్.సి. ఎస్. థియేటర్ వద్ద పెద్ది మూవీ మెగా వేడుకల్లో భాగంగా కేక్ కటింగ్ చేసి, మెగా అభిమానులంతా స్వీట్స్ పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మెగా ఫ్యామిలీ అభిమానులు, జనసేన శ్రేణులు పాల్గొన్నారు.

# సర్వ హక్కులు ఉన్నా గిరిజనులకు ఇల్లు నిర్మాణానికి హక్కు లేదా!

- 1/70 చట్టంని ఉల్లంఘించిన హుకుంపేట తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలి.
- తనకు న్యాయం చేయాలని ఆదివాసీ యువకుడు కంబ శ్రీను విజ్ఞప్తి



**హుకుంపేట మే 30 మనసులో మాట**

హుకుంపేట మండల కేంద్రానికి చెందిన ఆదివాసీ యువకుడు కంబ శ్రీను శనివారం విలేకరుల సమావేశంలో తన సమస్యను వివరించారు.

తాను ఆదివాసినని, నిరుద్యోగినని, స్వయం ఉపాధి కోసం హుకుంపేట అనాధా ఆశ్రమం ఎదురుగా జిరాక్స్, నెట్ సెంటర్ ఏర్పాటు చేసుకోవడానికి 2009లో అప్పటి ఉమ్మడి జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ, సబ్ కలెక్టర్‌లకు దరఖాస్తు చేసుకున్నానని తెలిపారు. తన దరఖాస్తుపై స్పందించిన అధికారులు స్థానిక రెవెన్యూ అధికారులకు పంపించగా, వారు 2012లో సర్వే నంబర్ 75లో 3.5 సెంట్ల స్థలాన్ని కేటాయించి ఎల్‌పీసీ హక్కు పత్రం ఇచ్చారని చెప్పారు.

ఆ స్థలంలో చెక్కలతో బడ్డీ నిర్మించుకొని జిరాక్స్, నెట్ సెంటర్ నిర్వహిస్తూ జీవనోపాధి సాగిస్తున్నానని తెలిపారు. 2012 నుంచి ఆ స్థలం తన స్వాధీనంలోనే ఉందని, 15 సంవత్సరాలుగా శిస్తు కూడా చెల్లిస్తున్నానని పేర్కొన్నారు.

హుద్‌హుద్ తుఫాన్ సమయంలో తన షాపుపై చెట్ల కొమ్మలు పడటంతో షాపు శిథిలావస్థకు చేరిందని, జిరాక్స్ మిషన్, కంప్యూటర్ కూడా దెబ్బతిన్నాయని తెలిపారు. దీంతో తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని, అనంతరం తన భార్య అనారోగ్యంతో మరణించడంతో మానసికంగా, ఆర్థికంగా పూర్తిగా కుదేలయ్యానని చెప్పారు. ఆ కారణంగా పక్కా షాపు నిర్మించుకోలేక పోయానన్నారు.

కొద్ది రోజుల క్రితం ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పు చేసి నిర్మాణ పనులు ప్రారంభించగా, కాకినాడ విజయ మోదమాంబ అనే గిరిజనేతరురాలు తనపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిందని ఆరోపించారు. దాంతో తహసీల్దార్ తనపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారని, అలాగే గిరిజనేతరాలు ఉసిగొలిపి నాపై దాడి కూడా చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు.

# ఎల్.కోట ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే లలితకుమారి

**శృంగవరపుకోట,ఎల్.కోట, మే 30 (మనుసులో మాట ):**



ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎస్.కోట శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలితకుమారి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి తరలివచ్చిన ప్రజల నుండి ఆమె నేరుగా వినతులను, అర్జీలను స్వీకరించారు. ఈ ప్రజాదర్బార్‌లో పెన్షన్లకు సంబంధించి అత్యధికంగా 118 వినతులు రాగా, రెవెన్యూ శాఖకు సంబంధించి 3, అలాగే రీసర్వే, పోలీస్ శాఖ, ఈపీడీసీఎల్ (విద్యుత్) సమస్యలపై ఒక్కో వినతి చొప్పున మొత్తం 124 అర్జీలు ఎమ్మెల్యే దృష్టికి వచ్చాయి.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే లలితకుమారి గారు మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఆశతో క్యాంప్ కార్యాలయానికి వస్తున్నారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

# ధర్మవరం లో మంచి నీటి సమస్య పరిష్కారం కొరకు కదిలిన అధికార యంత్రాంగం

**ఎస్. రాయవరం, మే 30,(మనసులో- మాట):**

ఎస్.రాయవరం మండలం, ధర్మవరం అగ్రహారం గ్రామంలోని వివేకానంద కాలనీ, కొత్తూరు ధర్మవరం లో రక్షిత మంచినీరు కుళాయిలు అందక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న విషయంను అధికారులు ద్రుష్టికి తీసుకునివెళ్ళాగా, దీని పై స్పందించిన గ్రామీణ త్రాగునీరు సరఫరా విభాగం జే ఈ శ్రీనివాస్,గ్రామ కార్యదర్శి రాజు, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగరాజు,ఆపరేటర్ ఈశ్వరరావు గ్రామంలో పర్యటించి నీరు రావడం లేని కుళాయిలును పరిశీలించారు.



ఈ సందర్భంగా గ్రామీణ త్రాగునీరు సరఫరా విభాగం జే ఈ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు అందరికీ త్రాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని, ఇంటింటికి జల్ జీవన్ మిషన్ లో కుళాయిలు వేసినా ఎందుకు నీరు రాలేదు పరిశీలించి తొందరగానే ఈ సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.అప్పలరాజు, ఎస్.గోవిందరావు,వై.ప్రసాద్. పి.సాయి కుమార్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శనగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అదనపు డి ఎం అండ్ హెచ్ ఓ ఆకస్మిక తనిఖీ

**రాజాం (మనసులో మాట)**



ప్రజారోగ్య సంరక్షణ, ప్రభుత్వ వైద్యసేవలను బలోపేతం చేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో నిబద్ధతను ప్రదర్శిస్తూ, అదనపు జిల్లా వైద్యారోగ్యశాఖధికారిణి కె. రాణి శనివారం ఆదర్శ్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అన్ని విభాగాలు ఆమె పరిశీలించారు, వైద్య మరియు సహాయక సిబ్బందితో సంభాషిస్తూ ప్రజలకు అందిస్తున్న వైద్యారోగ్య సేవలు పనితీరు, రికార్డులు నిర్వహణ, మాతా, శిశు సంరక్షణ, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులైన అధిక రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్) వారికి అందిస్తున్న సేవలు, పరిశుభ్రత పాటించడం, రోగుల సంరక్షణ, మరియు అవసరమైన ఆరోగ్య సేవలను అందించడంలో సిబ్బంది కనబరుస్తున్న అంకితభావం పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. సేవా భావంతో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలను అందించడం మరియు రోగిస్నేహపూర్వక విధానానికి గాను డాక్టర్ ఉంగా కిరణ్ కుమార్ గారిని అదనపు జిల్లా వైద్యారోగ్యశాఖాధికారిణి ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జంప్ కృష్ణ మోహన్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్ రావు, సత్యారావు, ఎంపీహెచ్ఓ చంద్ర శేఖర్ రాజు, ల్యాబ్ టెక్నీషియన్ జె.సింహాచలం, స్టాఫ్ నర్సులు దేవి, రామలక్ష్మి, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాంబాబు, యల్ జి ఎస్ సంతోషి కుమారి పాల్గొన్నారు.

# అగనంపూడి జడ్పీ హై స్కూల్ అభివృద్ధి పనులు



**గాజువాక (మనసులోమాట )మే 30**

అగనంపూడి హై స్కూల్ నూతన ఆధునీకరణ పనులు సందర్శించిన కుటమి నాయకులు. ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రోత్సాహంతో 85 వార్డు మాజీ కార్పొరేటర్ శ్రీమతి ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్ కృషితో జివిఎంసి నిధులతో అగనంపూడి హై స్కూల్ ప్రహరీ చుట్టూ సీసీ కాలవ హై స్కూల్లో మెయిన్ గేట్ దగ్గర నుండి హెచ్ఎం ఆఫీస్ వరకు తారు రోడ్డు మరియు యోగా శిక్షణకు సీసీ ప్లాట్ఫారం నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని కార్పొరేటు పాఠశాలకు దీటుగా పాఠశాల అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నారని, ప్రధానోపాధ్యాయులు ఎం కృష్ణారావు నేతృత్వంలో ఉపాధ్యాయుల బృందం ఉత్తమ బోధన తో ఇటీవల పదో తరగతి పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించారని, ఉత్తమ బోధన, అక్షయపాత్ర మిడ్ మీల్స్, ఉచిత బుక్స్ , పిల్లలకు యూనిఫారం ,స్కూల్ బ్యాగులు, షూస్, తల్లికి వందనం పథకం ద్వారా పిల్లలకు నిధులు అందజేయడం జరుగుచున్నది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యకు ,పాఠశాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని కావున ప్రభుత్వ పాఠశాల లో పిల్లల్ని చేర్చాలని కోరారు.

టిడిపి సీనియర్ నాయకులు పలక అచ్యుత్, జనసేన పార్టీ నాయకులు బుదిరెడ్డి అప్పారావు, సమాజ సేవకులు బివి సుబ్బారావు, కాంట్రాక్టర్ జాజుల తాతారావు పాల్గొన్నారు.

# గంజాయి సమాచారం దాచడం కూడా నేరమే:

## ఎస్ఐ రామకృష్ణారావు హెచ్చరిక



**రోలుగుంట మనసులో మాట మే 30.**

అనకాపల్లి జిల్లా, రోలుగుంట మండలం (జానకిరాంపురం) పరిధిలోగల జీడిపిక్కలు కర్మాగారంలో వహించిన అవగాహన సదస్సులో గంజాయి అమ్మకాలు, రవాణా గురించి తెలిసి కూడా పోలీసులకు తెలియజేయకుండా దాచడం కూడా నేరమని రోలుగుంట ఎస్ఐ రామకృష్ణారావు స్పష్టం చేశారు. శనివారం మధ్యాహ్నం జానకిరాంపురం పరిధిలోని జీడిపిక్కల కర్మాగారంలో రోలుగుంట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణారావు మాట్లాడుతూ, సమాజంలో మహిళలపై జరుగుతున్న నేరాలు, ఘోరాల నివారణకు మహిళలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా యువత గంజాయి మత్తుకు లోనై నేరాలకు పాల్పడుతున్న పరిస్థితిని ప్రస్తావిస్తూ, ఇటువంటి దుష్ప్రవర్తనలపై కట్టడి చేయాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు.అలాగే, సైబర్ మోసాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ, తెలియని లింకులు క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత వివరాలు ఎవరికీ పంచుకోకూడదని హెచ్చరించారు

# బత్తిలి గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్



**పార్వతీపురం మనసులో మాట,, మే 30:**

జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, నిల్వలు, విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు పోలీసులు చేపట్టిన "వజ్ర ప్రహార్" ఆపరేషన్ మరింత ఉధృతంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో శనివారం బత్తిలి గ్రామంలోని కొత్తవీధిలో భారీ స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి అనుమానితుల కదలికలపై నిఘా పెట్టారు.

ఆపరేషన్‌లో భాగంగా పోలీసులు సుమారు 50 ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేసి, 200 మంది వ్యక్తుల వివరాలను ధృవీకరించారు. గంజాయి సాగు, రవాణా, విక్రయాలు లేదా ఇతర నేర కార్యకలాపాలతో ఎవరైనా సంబంధాలు కలిగి ఉన్నారా అనే అంశాలపై ఆరా తీశారు. గ్రామంలోని యువత, స్థానిక ప్రజలతో మాట్లాడి మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.

అదేవిధంగా అనుమానాస్పదంగా కనిపించిన నాలుగు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకుని వాటి రిజిస్ట్రేషన్, యాజమాన్య వివరాలపై విచారణ చేపట్టారు. అవసరమైన రికార్డుల పరిశీలన అనంతరం తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు పోలీసులు తెలిపారు.

జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు ఏమాత్రం అవకాశం ఇవ్వబోమని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు కూడా అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# టిడ్కో ఇళ్ల కేటాయింపులు రద్దుచేసి పేదలకు ఇవ్వాలని డిమాండ్

- **టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు**



**గాజువాక (మనసులోమాట )మే 30**

ఎంపీ శ్రీభరత్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గాజువాక నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో అంశాలపై పల్లా శ్రీనివాసరావు స్పష్టమైన సూచనలు చేశారు.

**టిడ్కో ఇళ్లపై తక్షణ చర్యలు అవసరం**

ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... టిడ్కో, రాజీవ్ గృహకల్ప పథకాల కింద కేటాయించిన అనేక ఇళ్లలో లబ్ధిదారులు ఇప్పటికీ నివాసం ఉండడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇళ్ల కేటాయింపులు జరిగి 17 నుంచి 18 సంవత్సరాలు గడిచినా, కొన్ని ఇళ్లకు ఇప్పటికీ తాళాలు కూడా వేయని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న ఇళ్లు అసాంఘిక శక్తులకు అడ్డాలుగా మారుతున్నాయని, గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు కేంద్రాలుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీని ప్రభావం చుట్టుపక్కల నివసిస్తున్న కుటుంబాలపై తీవ్రంగా పడుతోందని పేర్కొంటూ, ఇంతకాలం గడిచినా ఇళ్లలో నివాసం ఉండని లబ్ధిదారుల కేటాయింపులను సమీక్షించి, అవసరమైతే రద్దు చేసి అర్హులైన పేద కుటుంబాలకు తిరిగి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ అంశాన్ని గతంలో పలుమార్లు ప్రస్తావించినప్పటికీ ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోలేదని పేర్కొనగా, ఈసారి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ఉచిత హోమియో వైద్య శిబిరం




**విజయనగరం, మే 30 (మనసులో మాట) :**

వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని వడదెబ్బకు గురికాకుండా ముందు జాగ్రత్తగా ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని శనివారం స్థానిక కాళీఘాట్ కాలనీలో డాక్టర్ గాడి ప్రసాద్ నేతృత్వంలో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ ఆధ్వర్యంలో 42 వ వార్డు కార్పొరేటర్ పిన్నింటి కళావతి నేతృత్వంలో సన్ షైన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో ఈ ఉచిత హోమియో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ స్నేహలత, డాక్టర్ తనుశ్రీలు మాట్లాడుతూ అందరూ తగినంతగా నీరు, మజ్జిగ, నిమ్మరసం వంటివి తరచుగా తాగుతుండాలన్నారు. ఆహార, విహారాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మధుమేహం, బీపీ వంటి దీర్ఘకాలిక వ్యాధులున్నవారు ఇంకాస్త జాగరూకతతో మెలగాలని సూచించారు.

# 'ప్రజా దర్బార్ ' ద్వారా కర్రోతు వినతులు స్వీకరణ

- **పరిష్కార దిశగా అడుగులు**



**నెల్లిమర్ల, మే 30 (మనసులో మాట)**

భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో ఏపీ మార్క్‌ఫెడ్ ఛైర్మన్ & నెల్లిమర్ల టిడిపి ఇంచార్జి కర్రోతు బంగార్రాజు తన నివాసంలో ముఖ్యమంత్రి ఆదేశానుసారం "ప్రజా దర్బార్" అనే కార్యక్రమాన్ని నిర్వహించి కార్యకర్తలు,ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

వినతులలో భూ సమస్యలు,సిసి రోడ్లు, కాలువలు, ఎలక్ట్రికల్, గత ప్రభుత్వంలో ఉపాధి కోల్పోయిన బాధితుల సమస్యలు గ్రామాల్లో మౌలిక వసతుల సమస్యలు,గత ప్రభుత్వంలో రీసర్వే వలన జరిగిన పొరపాట్లు మరియు ఎయిర్పోర్ట్ లో ఉపాధి కోసం దరఖాస్తులు మొదలగు అనేక సమస్యలను గూర్చి వినతల రూపంలో దరఖాస్తులను స్వీకరించారు.

ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలనుసారం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని.

# అక్రమ ఇసుక తరలింపుపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని బోండా సన్నీబాబు డిమాండ్







**పెదబయలు మే 30 మనసులో మాట :**

అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం సీత గుంట గ్రామపంచాయతీ పరిధిలోగల కుమ్మరిపుట్టు పరిసర ప్రాంతాల్లో అక్రమ ఇసుక కోరి దందా అధికారుల కన్ను సైగల్లో జరుగుతున్నాయి. నేటికీ నెల రోజులుగా కుమ్మరి పుట్టు పరిసర ప్రాంతాల నుండి ఇసుక అక్రమంగా నాన్ డ్రైవ్ విచ్చేదారులు తరలిస్తుంటే అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు, ఆదివాసి ప్రాంతంలో ఇసుక, మైనింగ్, తీయాలంటే పీసా గ్రామసభ అనుమతి తప్పనిసరి అయి ఉండాలి అయినప్పటికీ పీసా గ్రామ సభ అనుమతి లేకుండా అక్రమంగా ఆదివాసి ప్రాంతాల నుండి గుత్తేదారులు ఇసుకను తరలిస్తున్నారు, అక్రమంగా ఇసుక తరలిస్తున్నటువంటి గుత్తేదారులపై సెక్షన్ 329, అండ్ 324 ఆఫ్ భారతీయ న్యాయ సన్నిహిత్, షెడ్యూల్ ఏరియాలో గిరిజనేతరులైన గుత్తేదారులు కూడా ఇసుక దందా లో ఉన్నారు, వారిపై ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ ఏరియా ట్రాన్స్ఫర్ రెగ్యులేషన్ 1959(1/70 )రెగ్యులేషన్ యాక్ట్ ప్రకారం షెడ్యూల్ ప్రాంతాల ఆదివాసి ప్రాంతాల నుండి మైనింగ్ ఇసుక తరలిస్తున్న వారిపై చట్టపరమైనటువంటి చర్యలు చేపట్టాలని పీసా ఉపాధ్యక్షులు బోండా సన్నిబాబు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఏడి మైనింగ్, పాడేరు, అల్లూరు జిల్లా కలెక్టర్ వారికి, స్థానిక తహసిల్దార్ వారికి ఫిర్యాదు చేస్తున్నట్లు బోండా సన్నీ బాబు ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి అక్రమ ఇసుక తరలింపును ఆపాలని ఇసుక తరలింపులో ఆ ప్రాంతంలో సాగు భూమి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించేలా చర్యలు చేపట్టాలని క్వారీ ద్వారా వచ్చేటటువంటి నిధులను స్థానిక

# నెల్లిమర్ల నగర పంచాయతీ కొత్త కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అప్పలరాజు

**నెల్లిమర్ల, మే 30, (మనసులో మాట)**



విజయనగరం నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ సి హెచ్. అప్పలరాజు నెల్లిమర్ల నగర పంచాయతీ కొత్త కమిషనర్ గా బాధ్యతలు చేపడుతూ శనివారం నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం శనివారం జీవో జారీ చేసింది. నెల్లిమర్ల నగర పంచాయతీ కమిషనర్‌గా పనిచేస్తున్న సైలాడ జనార్ధన రావు పదవీ విరమణ పొందడంతో, ఆయన స్థానంలో అప్పలరాజుకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు ఇచ్చారు. నెల్లిమర్ల నగర పంచాయతీ కమిషనర్‌గా సుదీర్ఘ కాలం సేవలందించిన సైలాడ జనార్ధన రావు శనివారం నాటితో ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా పురపాలక సంఘ కార్యాలయంలో సిబ్బంది ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన అందించిన సేవలను అధికారులు, సిబ్బంది కొనియాడారు.

# జిందాల్ మెగా ఇండస్ట్రియల్ పార్క్ శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయాలి

- రాష్ట్ర పరిశ్రమల శాఖ సెక్రటరీ యువరాజ్ ఆదేశం



**విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 30 :**

జిల్లాలోని ఎస్.కోట మండల పరిధిలో ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన "మెసర్స్ జేఎస్‌డబ్ల్యూ ఇండస్ట్రియల్ పార్క్ లిమిటెడ్ " (ప్రైవేట్ మెగా ఇండస్ట్రియల్ పార్క్ (మల్టీ యుటిలిటీ ఎంఎస్ఎంఈ పార్క్)) శంకుస్థాపనకు ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరితగతిన ఏర్పాట్లు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్య శాఖ సెక్రటరీ డాక్టర్ ఎన్. యువరాజ్ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ఆయన శనివారం అమరావతి నుంచి జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్ లతో నిర్వహించిన ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ లో పార్కుకు సంబంధించిన ప్రస్తుత ప్రగతి, భూసేకరణ, మౌలిక వసతుల కల్పనపై సమగ్రంగా సమీక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ పార్కుకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు.

# మాజీ సర్పంచ్ మజ్జి రత్నాలమ్మకు నివాళులర్పించిన టీడీపీ ఇన్‌చార్జి దొన్నుదొర



- రత్నలమ్మ దేహాన్ని టిడిపి జెండాను కప్పుతున్న టీడీపీ ఇన్‌చార్జి దొన్నుదొర

**హుకుంపేట మే 30 మనసులో మాట**

మండలంలోని బాకూరు పంచాయతీ గొర్లగూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, టీడీపీ సీనియర్ నాయకురాలు మజ్జి రత్నాలమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, అరకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి సియ్యారి దొన్నుదొర శనివారం గ్రామాన్ని సందర్శించి ఆమె భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని పాడే మోసారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ సందర్భంగా దొన్నుదొర మాట్లాడుతూ, మజ్జి రత్నాలమ్మ మరణం ఆమె కుటుంబానికే కాకుండా తెలుగుదేశం పార్టీకి కూడా తీరని లోటని అన్నారు. మహిళలకు రాజకీయంగా గుర్తింపు, గౌరవం కల్పించడంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఎన్టీఆర్ హయాంలోనూ, ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనూ మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో రత్నాలమ్మ టీడీపీ మండల అధ్యక్షురాలిగా సేవలందించారని, గ్రామాభివృద్ధికి అంకిత భావంతో పనిచేశారని కొనియాడారు. 2014లో బాకూరు పంచాయతీ సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు చేరువై సేవలందించారని గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు శతక బొంజు బాబు, మాజీ జీసీసీ చైర్మన్ చెట్టి లక్ష్మణుడు, మాజీ ఎంపీటీసీ పాడి బాలన్న, మాజీ మండల అధ్యక్షుడు కుర్ర తులసిరావు, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డ శ్యామ్తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనకాపల్లి జిల్లా రిజిస్టర్ గా భాద్యత లు చేపట్టిన ఎం.వి.రత్నకుమార్

**అనకాపల్లి ప్రతినిధి, మే 30 (మనసులో మాట ):**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ అనకాపల్లి జిల్లా రిజిస్ట్రార్ గా ఎం. వీ. రత్నకుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న జిల్లా కార్యాలయంలో రత్నకుమార్ పదవి బాధ్యతలను చేపట్టారు. కాగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రత్నకుమార్ ను రిజిస్ట్రార్ల సంఘం నాయకులు, సీనియర్ అధికారులు బంగారు వెంకటేశ్వరరావు, అప్పారావు, గీతాలక్ష్మి, బేగం, శ్రీనివాసరావు, శ్రీకాంత్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మెగా డీఎస్సీ పై విషం కక్కడం జగన్ కి సమంజసం కాదు

- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యానిర్వహాక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్



**అనకాపల్లి ప్రతినిధి, మే 30 (మనసులో మాట ):**

నిరుద్యోగులకి ఉద్యోగాలు వస్తున్నా యన్న బాధ వైఎస్ఆర్సీపి కి ఎక్కువై పోతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యానిర్వహక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు ఒక ప్రకటనలో అన్నారు. మరో మెగా డీఎస్సీ విడుదలకు ప్రభుత్వం సన్నాహా లు చేస్తుంటే ఓర్వలేక లేనిపోని ఆరో పణలు చేస్తూ నిరుద్యోగులను వీధిన పడే విధంగా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్న వైనం ప్రజలు గమని స్తున్నారని, డిఎస్సి కి అటెండ్ అయిన ఒక కేసుని ఆధారం చేసుకుని జగన్ రెడ్డి దుష్ప్రచారం చేయడం చూస్తుంటే ని రుద్యోగుల జీవితాలు నాశనం చేసేటట్లు ఉందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే, ప్రభు త్వం పై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నా రని మాజీ ఎమ్మెల్సీ నాగ జగదీష్, జగన్ రెడ్డి పై విరుచుకుపడ్డారు.

కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఎన్ని కల్లో ఇచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీ కి ప్రభుత్వం నోటిఫికేషన్ చేస్తే కోర్టులో వివిధ వర్గాల చేత కేసులు వేయించి మెగా డీఎస్సీ అపాలని చూసారని ఆయన దుయ్యబట్టారు. కష్టపడి చదివి ఉద్యోగాల సంపాదించిన 16వేల మంది కి జగన్ బహిరంగంగా క్షమాపణ చెప్పా లని ఆయన డిమాండు చేశారు.

---

# జూన్ 2వ తేదీ నుంచి శ్రీ షిర్డీ సాయిబాబా 9వ బ్రహ్మోత్సవాలు.

**విశాఖ ఎంవీపీ కాలని, మే 30, మనసులో మాట.**



రానున్న జూన్ నెల 2వ తేదీ మంగళ వరం నుంచి మూడు రోజుల పాటు హనుమంతవాక జంక్షన్, విమ్స్ ఆసు పత్రి ఎదురుగా ఉన్న విశాఖ షిర్డీ సాయి సంస్థాన్ సద్గురు శ్రీశ్రీశ్రీ సాయినాథ్ మహరాజ్ వారి 9వ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ఆలయ చైర్మన్ బి.వి.రమణ కుమార్ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆరిలోవ విమ్స్ ఆసుపత్రి ఎదురుగా విశాఖ షిర్డీ సాయి సంస్థాన్ ఆలయం నిర్మించి 9సంవత్సరంలు పూర్తయిన సందర్భంగా జూన్ నెల 2వ తేదీ మంగళవారం నాడు ఉదయం ఆరున్నరకు 108 కళశాలతో శ్రీ సాయి బాబా వారికి క్షీరాభిషేకం, అనంతరం ఉదయం 9గంటలకు శ్రీ లక్ష్మీ గణపతి హోమం, సాయంత్రం 5 గంటలకు శ్రీవే దానంద సరస్వతి మహారాజ్ గారి ప్రవ చనం ఉంటాయన్నారు. మరుచటి రోజు 3వ తేదీ బుధవారం నాడు ఉదయం 8 గంటలకు బ్రహ్మశ్రీ ఆకొండి సూర్య నారాయణ శాస్త్రి గారి శిష్య బృందంచే సత్సంగం, తరువాత ఉదయం 10 గంటలకు నాగభూషణ గుప్త వాటి బృందంచే భజన కార్యక్రమం ఉంటా యన్నారు. బ్రహ్మోత్సవాల చివరి రోజైన 4వ తేదీ గురువారం వేకువ జామున నాలుగున్నరకు సంకట చతుర్ధి గణపతి అభిషేకం, పూజ జరుగుతా యన్నారు. తరువాత ఉదయం 8గంటలకు ద్వారకా మయిలో సద్గురు శ్రీ సాయి బాబా వారి వ్రతం జరుగుతుం దన్నారు. అద్భుత ఫలాల నిచ్చే ఈ దివ్య వ్రతం చేయగోరే దంపతుల వివరాలు దేవస్థానంలో ఉన్న సిబ్బందికి జూన్ 3వ తేదీ లోగా సమర్పిం చా లన్నారు.

అదనపు వివరాల కోసం భక్తులు 8897599998 నంబర్ను సంప్రదించా లన్నారు.

---

# రీ-నీట్ 2026 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు : డీఆర్వో

**విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 30:**



డైరెక్టర్ జనరల్, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రీ నీట్ 2026 ప్రవేశ పరీక్షను విజయవంతం గా నిర్వహించేందుకు జిల్లాలో పకడ్బంది ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా రెవిన్యూ అధికారి సత్తిబాబు తెలిపారు. జూన్ 21వ తేదీ (ఆదివారం) మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.15 గంటల వరకు జిల్లాలోని 7 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్ష ని ర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షకు జిల్లాలో మొత్తం 1,901 మంది విద్యార్థులు హాజరుకానున్నారని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్ష సమా వేశంలో జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడు తూ, పరీక్షలను పారదర్శకంగా, ప్రశాం తంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదే శించారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, వైద్య సదుపాయా లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసు కోవాలని సూచించారు. పరీక్ష ప్రారంభా నికి ముందుగానే అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతించాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మార్గదర్శకాలను తప్పనిసరిగా అమలు చేయాలని చీఫ్ సూపరింటెండెంట్లకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులు తగిన ఏర్పాట్లు చేయాలని, అత్యవసర పరిస్థితుల కోసం వైద్య బృందాలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయడంతో పాటు, ప్రశ్నపత్రాల భద్రత, గోప్యత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదే శించారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు కనీసం రెండు గంటల ముందుగానే చేరు కోవాలని, అవసరమైన గుర్తింపు పత్రాలను వెంట తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు ఎలాంటి లోహ ఆభరణాలు, చెవిదిద్దులు, ఉంగరాలు, చైన్లు, గడియా రాలు, బెల్టులు ధరించి రావద్దని తెలిపారు. షూస్కు అనుమతి లేదని, సాధారణ స్లిప్పర్లు మాత్రమే ధరించాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోకి పెన్ను, ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, కాలిక్యులేటర్లు వంటి వస్తు వులను అనుమతించరని పేర్కొన్నారు.

---

# ఏడువొంపులగెడ్డ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే బేబీనాయన

- కొండకెంగువ గ్రామస్తులు మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆరాధించే "దేవుడుబాబు" ఆలయంలో సొంత నిధులతో అభివృద్ధి పనులు చేయించిన ఎమ్మెల్యే బేబీనాయన





**బొబ్బిలి, మే 30,(మనసులో మాట)**

బొబ్బిలి నియోజకవర్గం, రామభద్రపు రం మండలంలో ఏడువొంపులగెడ్డపై ఉన్న ఆనకట్ట నిర్వహణ మరియు అనుసంధానంగా ఉన్న చెరువుల ని ర్వహణకు ఓ&ఎం నిధులు రూ12 లక్షలు మంజూరు చేయించి, శాసన సభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) చేతుల మీదుగా పనులు ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబీనాయన మాట్లాడుతూ, ఏడువొంపులగెడ్డపై ఉన్న ఆనకట్ట నిర్వహణ లోపం వలన కనీసనిల్వ ఉండవలసిన నీరు ఉండడం లేదని అన్నారు.. అలానే, ఏడువొంపుల గెడ్డ కుడికాలువ నుంచి కంబాలచెరువు, అక్కడ నుంచి కొత్త చెరువు మరియు నిష్ఠల చెరువుకు వెళ్ళే నీటి మార్గాల మరమ్మత్తులు కూడా చేయనున్నట్లు తెలిపారు.

---

# ఎంపీటీసీ నిధులతో బస్ షెల్టర్ పునన్నిర్మాణం

**బుచ్చియ్యపేట, మే 30 (మనసు లో మాట):**



శిధిలమైన మండలంలోని కే పి అగ్రహా రం బస్ షెల్టరు ను ఎంపిటీసీ నిధులతో పునన్నిర్మించారు. చాలా కాలం క్రితం నిర్మించిన కే పి అగ్రహారం బస్ షెల్టరు శిధిలావస్తకు చేరుకోవటంతో ప్రయాణీ కులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని గమనించిన స్థానిక ఎంపీటీసీ సభ్యులు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దేవర అప్పరావు తన ఎంపీటీసీ నిధులతో పాటు చోడవరం శాసనసభ్యులు కె ఎస్ ఎన్ ఎస్ రాజు ప్రోత్సాహంతో బస్ షెల్టరు పునన్నిర్మా ణం పనులు చేపట్టారు. బస్ షెల్టరు పునన్నిర్మాణం పనులు పూర్తయ్యాయని త్వరలో చోడవరం శాసనసభ్యులు కె ఎస్ ఎన్ ఎస్ రాజు చేతుల మీదుగా ఈ బస్ షెల్టర్ ప్రారంభోత్సవాన్ని నిర్వహిస్తామ ని దేవర అప్పరావు శనివారం విలేఖరు లకు తెలిపారు.

# ఎమ్మెల్యే మాధవమ్మ 'ప్రజా దర్బార్'కు పోటెత్తిన అర్జీలు




- ప్రజా సమస్యల పరిష్కారమే నా ప్రథమ కర్తవ్యం ఎమ్మెల్యే

**నెల్లిమర్ల, మే 30, (మనసులో మాట)**

నెల్లిమర్ల నియోజకవర్గం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటిని పరిష్కరించేందుకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రజలు తమ సమస్యలపై ఎమ్మెల్యే లోకం నాగమాధవి కి స్వయంగా వినతిపత్రాలు అందజేశారు.
ఈ ప్రజా దర్బార్‌లో ప్రధానంగా ఈ క్రింది సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు:

*** భోగాపురం భూసేకరణ సమస్యలు:**
భోగాపురం విమానాశ్రయం భూసేకరణకు సంబంధించి ఎదుర్కొంటున్న ఇబ్బందులను, తమకు జరగాల్సిన న్యాయాన్ని వివరిస్తూ బాధిత రైతులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.

*** ఆయుష్ ఆరోగ్య మందిరాల విలీనంపై అభ్యంతరం:**
పేరాపురం, వెంపడం, సి.హెచ్.అగ్రహారం గ్రామాల్లోని ఆయుష్ ఆరోగ్య మందిరాలను (వెల్నెస్ సెంటర్స్) రెల్లివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో విలీనం చేయవద్దని, దీనివల్ల స్థానికంగా వైద్య సేవలు దూరమవుతాయని ఆయా గ్రామాల ప్రజలు కోరారు.

*** రెవెన్యూ, పెన్షన్ సమస్యలు:**
దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పలు రెవెన్యూ సమస్యలను, అలాగే అర్హులైనప్పటికీ సాంకేతిక కారణాల వల్ల పెన్షన్లు అందని లబ్ధిదారులు తమకు న్యాయం చేయాలని మొర పెట్టుకున్నారు.

*** ఉపాధి, మౌలిక వసతులు:**
నియోజకవర్గంలోని యువత ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరగా, పలు గ్రామాల ప్రజలు తమ ప్రాంతాల్లో దెబ్బతిన్న రోడ్ల నిర్మాణం, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు.

## కూలీలకు సైబర్ నేరాలు, మహిళా చట్టాలపై పోలీసుల అవగాహన




**గజపతినగరం మే 30 తేదీ మనసులో మాట:-**

మండల పరిధిలోని మరుపల్లి మరియు ఎం. గుమ్మడం గ్రామాలలో శనివారం ఉపాధి హామీ కూలీలతో గజపతినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ సన్యాసినాయుడు మాట్లాడుతూ...ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీలు, బ్యాంక్ వివరాలు చెప్పి మోసపోవద్దని హెచ్చరించారు. అలాగే సమాజంలో మహిళల రక్షణ, మహిళా సాధికారత ప్రాధాన్యతను వివరిస్తూ.. చట్టాలపై మహిళలకు కనీస అవగాహన ఉండాలని పేర్కొన్నారు.

## మాజీ సర్పంచ్ ను పరామర్శించిన మాజీ శాసన సభ్యులు శంబంగి

**బొబ్బిలి, మే 30,(మనసులో మాట)**

రామభద్రపురం మండలం నాయుడు వలస గ్రామంలోని నడిమింటి సత్యం సతీమణి మాజీ సర్పంచ్ నడిమింటి లక్ష్మీ కి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న బొబ్బిలి మాజీ శాసనసభ్యులు శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు శనివారం నాయుడువలస గ్రామంలో లక్ష్మీ నివాసానికి వెళ్లి ఆవిడను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆవిడ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలో పాల్గొనాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్



సావు వెంకట మురళీ కృష్ణారావు, వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి బొద్దల సత్యనారాయణ, లాయర్ రుంకాణ ప్రసాదరావు మరియు కార్యకర్తలు ఉన్నారు

# పొగాకు కు వ్యతిరేకంగా ర్యాలీ



**పాలాకి, మే, 30:మనసులో మాట :**

మే 31 ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఏ పీ వి హెచ్ ఏ గుంటూరు వారి సౌజన్యం తో, పాలకొండ కు చెందిన జన చేతన సంస్థ ఆధ్వర్యం లో శనివారం శ్రీకాకుళం జిల్లా పోలాకి మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో "ప్రాణాలను పీల్చేస్తున్న పొగాకు" మరియు 2026 సంవత్సరం అంశం పై "నికోటిన్, పొగాకు ఆకర్షణ ముసుగును తొలగిద్దాం పొగాకు వ్యసనాన్ని అరికడదాం" అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ముందుగా హాజరైన వారితో "పొగ త్రాగవద్దు క్యాన్సర్ కి గురి కావద్దు" "సిగరెట్ పొగ జీవితానికి సెగ" "పొగ త్రాగడం ఆరోగ్యానికి హానికరం" "ధూమపానం క్యాన్సర్ కి కారకం" "పొగాకుకు దూరంగా ఉందాం నికోటిన్ వ్యాధిని అరికడదాం" లాంటి చైతన్య పరిచే నినాదాలు తో ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం స్థానిక కేంద్రం వైద్యులు డా. సుమ ప్రియ, డా. శ్రీనాథ్ కుమార్ లు మాట్లాడుతూ పొగాకు రహిత సమాజం కోసం మనం పాటించాల్సిన నియమాలు, ఉత్తమ మార్గాలు,ధూమపానం, పొగాకు వల్ల కలిగే ఇబ్బందులు, పర్యావరణంపై ప్రభావం, పేదరికానికి కారణాలు మొదలైన అంశాలపై మాట్లాడడం జరిగింది. జన చేతన కోఆర్డినేటర్ పండిత వెంకట పాణిగ్రాహి మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు అయిన చుట్ట, బీడీ, సిగరెట్, గుట్కా, జరద, నస్యం, ఖైనీ, హుక్కా మొదలైన వి పీల్చడం,నమలడం అనే అలవాటు క్రమేపీ తప్పనిసరి వ్యసనంగా మారి ప్రాణాంతక వ్యాధులకు గురి చేస్తుందని అన్నారు. ఎం పీ హెచ్ ఈ ఓ ఎన్. రవికుమార్, ఎం. శేఖరబాబు లు మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల్లో ఉండే నికోటిన్ చాలా ప్రమాదరమైనవి, క్యాన్సర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులకు గురిచేస్తుంది, వాటి జోలికి పోకూడదని హితవు పలికారు.
ఈ కార్యక్రమం లో జన చేతన కోఆర్డినేటర్ పీ వి పాణిగ్రాహి, సచివాలయం సెక్రటరీ కె.చంద్రరావు, వి ఆర్ ఓ ఆర్. రాంబాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ పి. అప్పల నాయుడు, మహిళా పోలీస్ కె. ప్రశాంతి, ఏ ఎన్ ఎం కె. తులసీలక్ష్మి, ఇతర సిబ్బంది డి. ఢిల్లేశ్వర రావు, కె. జగన్నాధరావు, కె. హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## పంటల ధరలు పెంచండి ప్రాజెక్టులకు నిధులు కేటాయించండి



**పాలకొండ, మే30,మనసులోమాట :**

పాలకొండ సిఐటియు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు దాసు, అభ్యుదయ రైతు సంఘం సీనియర్ నాయకులు ఖండాపు ప్రసాద రావు మాట్లాడుతూ 2026 27 బడ్జెట్లో పార్వతీపురం మన్యం జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు రాష్ట్రప్రభుత్వం రూపాయి కూడా కేటాయించలేదని ఎందుకు మా జిల్లాకు అన్యాయం చేస్తున్నారని చంద్రబాబును నిలదీయకపోగా అధికారులే జిల్లాకు అన్యాయం చేస్తున్నట్టు జిల్లా ఎమ్మెల్యేలు రంకెలు వేస్తున్నారు అన్నారు. ఇది రైతు ప్రజల ప్రభుత్వం కాదు కార్పొరేట్లకు వేల కోట్లు విలువచేసే ప్రజల భూమి దఖలు పరచడం రాయితీలు ఇవ్వడమే చంద్రబాబు పని 100 రోజుల్లో భూ సర్వే లోపాలు సరిచేస్తామని రైతులకు ఉత్తుత్తి కబుర్లు చెప్పి మోసం చేయడమే రివాజ్ గత ఐదేళ్ల ఇప్పుడు రెండేళ్లు అధికారం వెలగబెట్టిన చంద్రబాబు నాయుడు తోటపల్లి, పెద్ద గడ్డ నిర్వాసితులు పునరావాసానికి రూపాయి ఇవ్వలేదు మోసం చేయడం వారి వంతు మోసపోవడం మన వంతు కారాదని అన్నారు.

# గిరిజనులపై అన్యాయం జరిగితే ఊరుకోం

### -టిడిపి ఇన్చార్జి సియ్యారి దొన్ను దొర హెచ్చరిక

- **ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న హక్కులు చట్టాలనుఅధికారులు గౌరవించాలి.**
- **ప్రభుత్వ భూములను పరాయిపాలు చేస్తే రెవిన్యూ అధికారులకు కఠిన చర్యలు తప్పవు! టీడీపీ ఇంచార్జి సియ్యారి దొన్ను దొర.**
- **వివాద స్థలాన్ని పరిశీలిస్తున్న డాక్టర్ దొన్నుదొర.**



**హుకుంపేట మే 30 మనసులో మాట**

ఏజెన్సీ ప్రాంతంలో సర్వహక్కులు కలిగిన గిరిజనుల హక్కులను కాలరాసే విధంగా వ్యవహరిస్తే సహించేది లేదని, 1/70 చట్టానికి విరుద్ధంగా ఎవరైనా చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ డాక్టర్ సియ్యారి దొన్ను దొర హెచ్చరించారు. శనివారం హుకుంపేట మండల కేంద్రంలో పర్యటించిన ఆయన, గిరిజనుల భూములు, స్థలాలకు సంబంధించిన వివాదాలు మరియు అధికారుల వ్యవహారశైలిపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో వివాదాస్పద ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల భూములు, ఆస్తుల రక్షణ కోసం అమలులో ఉన్న 1/70 భూ బదలాయింపు నియంత్రణ చట్టంను అధికారులు, ఇతరులు తప్పనిసరిగా గౌరవించాలని అన్నారు. గిరిజనుల హక్కులకు భంగం కలిగించే విధంగా లేదా చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.
రెవెన్యూ అధికారుల ఏకపక్ష వైఖరిని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. గిరిజనులను మాత్రమే లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు.

## జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో క్రీడాకారుల సత్తా



**పార్వతీపురం మనసులో మాట , మే 30:**

జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్ఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాలు యువ క్రీడాకారుల ప్రతిభకు వేదికగా నిలిచాయి. శిబిరాల ముగింపు సందర్భంగా ఆఫీసర్స్ క్లబ్‌లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో అండర్ 12, అండర్ 14, అండర్ 16 బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు విజేతలుగా నిలిచి ప్రశంసలు అందుకున్నారు. టోర్నమెంట్ సందర్భంగా జరిగిన పోటీలు ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగగా, క్రీడాకారుల ఆటతీరు ప్రేక్షకులను ఆకట్టుకుంది.

**విజేతల వివరాలు:**

**అండర్-10 విభాగం:**

బాలురు: కుశ్వంత్ విజేతగా నిలవగా, వరుణ్ సందీప్ రన్నరప్‌గా నిలిచాడు.
బాలికలు: సమీక్ష నాయుడు విజేతగా నిలవగా, వేద సాహితి రన్నరప్‌గా నిలిచింది.

**అండర్-12 విభాగం:**

బాలురు: జితేంద్ర సాయి విజేతగా నిలవగా, సర్జిత్ రన్నరప్‌గా నిలిచాడు.
బాలికలు: రోషిత సాన్వి విజేతగా నిలవగా, మోక్ష రన్నరప్‌గా నిలిచింది.

**అండర్-14 విభాగం:**

బాలురు: శశాంక్ విజేతగా నిలవగా, కుశాల్ రన్నరప్‌గా నిలిచాడు. బాలికలు: పూజిత విజేతగా నిలవగా, రామలక్ష్మి రన్నరప్‌గా నిలిచింది.

**అండర్-16 విభాగం:**

బాలురు: భరద్వాజ్ విజేతగా నిలవగా, పవన్ సాయి రన్నరప్‌గా నిలిచాడు.

## భాజపా సంస్థాగత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

### :-బీజేపీ జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి శివప్రకాశ్





**గాజువాక (మనసులోమాట )మే 30**

పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణా మహా అభియాన్ తరగతులు కూర్మన్నపాలెం లోని దామా కన్వెన్షన్ లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా పార్టీ జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి(సంస్థాగత) శివప్రకాశ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ తరగతులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని మూడేళ్లకోసారి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ముఖ్యంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన సమగ్ర మానవతావాదం,అంత్యోదయ సిద్ధాంతాలపై అవగాహన కల్పించడం ,పార్టీ కార్యకర్తలకు బూత్ నిర్వహణ, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం, సోషల్ మీడియా , సంస్థాగత బాధ్యతలపై శిక్షణ అందించడంతోపాటు కార్యకర్తల్లో క్రమశిక్షణ దేశభక్తి సేవా భావాన్ని పెంపొందించే దిశలో, పార్టీ విస్తరణ కోసం తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.దేశ రక్షణే మొదటి కర్తవ్యంగా భావించి ప్రధాని ఎన్నో కార్యక్రమాలు విజయ వంతం చేస్తున్నారన్నారు.

## వ్యవసాయశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే బేబీనాయన



- **ఎరువుల కార్డుపై రైతులకు అవగాహన.**
- **ఈ-పంట నమోదు.**
- **ఖరీఫ్ కు కావలసిన విత్తనాల సరఫరా.**

**బొబ్బిలి, మే 30,(మనసులో మాట)**

బొబ్బిలి నియోజకవర్గ వ్యవసాయశాఖ అధికారులతో శనివారం బొబ్బిలి కోటలో శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె. రంగారావు (బేబీ నాయన) సమీక్ష నిర్వహించి, పలు అంశాలపై చర్చించారు. ప్రధానంగా, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇవ్వబోయే ఎరువుల కార్డుపై కొందరు రైతులకు ఉన్న అనుమానాలను తొలగించేలా నాలుగు మండలాల వ్యవసాయశాఖ అధికారులు ప్రతి గ్రామంలో రైతులకు (ఉదా: అవసరమైన రైతులకు మోతాదు ప్రకారం ఎరువులు ఇస్తారని) అవగాహన కల్పించాలని సూచించారు. అలానే, ఈపంట నమోదు కూడా క్రమం తప్పకుండా జరిగేలా చూడాలని మరియు ఖరీఫ్ సీజన్ కు కావలసిన విత్తనాలను సమకూర్చుకుని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

## క్రీడలు తోనే పిల్లలకు ఆరోగ్యం : మాజీ కార్పొరేటర్ జగన్



**గాజువాక (మనసులోమాట )మే 30**

క్రీడాలతోనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారానికి మాజీ కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) అన్నారు.గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధి కణితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లలకు వేసవి శిబిరం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ పిల్లలు సెల్ ఫోన్లకు, చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉంచాలని ఒక మంచి ఆలోచనలో భాగంగా ఈ వేసవి శిబిరం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి, వారికి పౌష్టికాహారం కూడా అందిస్తుందని ఇంత మంచి కార్యక్రమంలో నన్ను భాగస్వామ్యం చేసిన వారికి ధన్యవాదములు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు విజయరామరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, వర్రే రాంబాబు, ఆనంద్ కుమార్, కదుపుట్ల శ్రీను, గణేష్, కోచ్ వెంకట్ పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వం జీవో నెంబర్ 30 ని వెంటనే ఉపసంహరించుకోవాలి





- ఎమ్మెల్యే మాధవికి వందలాదిమంది రైతులు, మహిళలు సంతకాలు చేసి అందజేసిన వినతి పత్రం

**నెల్లిమర్ల, మే 30, (మనసులో మాట)**

భోగాపురం మండల పరిధిలోని వ్యవసాయ భూముల సేకరణ కోసం ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో నెంబర్ 30 ను తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరుతూ, ఇది వరకే ఈ గ్రామాలు అల్లూరి సీతారామ రాజు అంతర్జాతీయ విమానాశ్రయం కు భూములు ఇచ్చి ఉన్నామని మరల ఇప్పుడూ ఈ డేటా సెంటర్ కు భూములు ఇవ్వడానికి సిద్ధంగా లేమని భోగాపురం పంచాయితీ మరియు దాని అనుబంధ గ్రామాలకు చెందిన వ్యవసాయ రైతులు, రైతు కూలీలు శనివారం నెల్లిమర్ల నియోజకవర్గ శాసనసభ్యురాలు లోకం నాగ మాధవిని వారి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో కలిసి ఒక భారీ వినతి పత్రాన్ని సమర్పించారు.
ఈ సందర్భంగా ప్రజా దర్బార్‌కు తరలివచ్చిన రైతులు తమ ఆవేదనను వ్యక్తపరుస్తూ, భోగాపురం పూర్తిగా వ్యవసాయాధారిత గ్రామమని, తరతరాలుగా తమ పూర్వీకుల నుంచి వస్తున్న భూములను నమ్ముకుని, వ్యవసాయమే ప్రధాన వృత్తిగా తాము జీవిస్తున్నామని ఎమ్మెల్యే కి వివరించారు. ప్రభుత్వం అభివృద్ధి పేరుతో సుమారు 854 ఎకరాల వ్యవసాయ భూములను "డేటా సెంటర్" ఏర్పాటు కోసం సేకరించాలని జీవో 30 విడుదల చేయడం వల్ల తామంతా తీవ్ర మనోవేదనకు, ఆందోళనకు గురవుతున్నామని వారు పేర్కొన్నారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో భోగాపురం ప్రాంతానికి చెందిన వందలాది మంది వ్యవసాయ రైతులు, మహిళలు మరియు రైతు కూలీలు పాల్గొని సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే గారికి అందజేశారు.

# పథకాలెన్నో ప్రవేశపెట్టిన జగన్మోహన్ రెడ్డి హాయం లోనే మహిళలకు మేలు

- మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొడ్డేడ దుర్గ లక్ష్మి



**అనకాపల్లి ప్రతినిధి, మే 30 (మనసు లో మాట ):**

గతంలో ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి మహిళలకు ఎంతో మేలు చేకూర్చారని మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొడ్డేడ దుర్గ లక్ష్మి, 81 వ వార్డు వైఎస్ఆర్సీపి మహిళా అధ్యక్షురాలు సుధా అన్నారు. అనకాపల్లి లో శనివారం రాష్ట్ర గవర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బొడ్డేడ శివ కార్యాలయం లో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో దుర్గ లక్ష్మి, సుధా మాట్లాడుతూ 2019 నుంచి 2024 వరకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో మహిళలు కు ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టి ఆర్థిక సహకారం అందించారన్నారు. డ్వాక్రా రుణాలు మాఫీ చేసి మహిళలకు ఎంతో మేలు చేసారన్నారు. అమ్మఒడి పథకం తో పిల్లల తల్లిదండ్రులుకు 15000 రూపాయలు అందజేసి ఇచ్చిన మాట నిలబెట్టు కున్నారన్నారు.81 వ వార్డు వైఎస్ఆర్సీపి ఇంచార్జి బొడ్డేడ శివ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సీపి అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ ఆదేశాలు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త మలసాల భరత్ సూచనలతో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు

# గొల్ల వాని చెరువు పనులు పరిశీలించి న ఏ. పి. ఓ. కే. సాయిరాం

**బొబ్బిలి, మే 30,(మనసులో మాట)**




కోడూరు గ్రామ పంచాయతీ లో రామచంద్ర పురం లో గొల్ల వాని చెరువు ఉపాధి పనిని ఏ. పి. ఓ. కే. సాయిరాం శనివారం పరిశీలించారు. ఈ చెరువు లో 112 మంది పని చేస్తున్నారు.. పని ప్రదేశం లో చలువ పందిరిలు, ప్రథమ చికిత్స పెట్టె, ఓ. ఆర్. ఎస్. లు, మట్టి కుండ తో నీరు తీసుకురావాలని తెలియచేసారు. వాటర్ బెల్ లేదా విజిల్ కచ్చితంగా వేయాలని ప్రతి అరగంట కు నీరు త్రాగాలని చూసించారు.. కొలతలు ప్రకారం పని చేయాలనీ తెలియ చేసారు.. ఏ. పి. ఓ. సాయిరాం తో పాటు, టెకినికల్ అసిస్టెంట్ శంకర్ రావు, ఫీల్డ్ అసిస్టెంట్ పాపయ్య, మేట్లు పాల్గొన్నారు.

# హుకుంపేట సంతలో సైబర్ క్రైమ్ అవగాహన కల్పించిన పోలీసులు



**హుకుంపేట మే 30 మనసులో మాట**

హుకుంపేట మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన వారపు సంతలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) ఎస్. విజయ్ కుమార్ నేతృత్వంలో ప్రజలకు సైబర్ క్రైమ్స్, మహిళలపై నేరాలు హెల్మెట్ వినియోగం-రోడ్డు భద్రత, పోక్సో చట్టం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా సీఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తెలియని లింకులు, ఫోన్ కాల్స్, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఇతరులకు వెల్లడించవద్దని సూచించారు. మహిళల భద్రతకు సంబంధించి ప్రభుత్వం, పోలీసు శాఖ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.
రోడ్డు ప్రమాదాల నివారణలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే చిన్నారులపై లైంగిక వేధింపులు, దాడులను అరికట్టేందుకు అమలులో ఉన్న పోక్సో చట్టం గురించి వివరించి, అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఎస్సై దుర్గ ప్రసాద్, పోలీసు సిబ్బంది పాల్గొని ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ అవగాహన కల్పించారు. వారపు సంతకు వచ్చిన వ్యాపారులు, ప్రజలు కార్యక్రమంలో పాల్గొని పోలీసుల సూచనలను ఆసక్తిగా విన్నారు.

# గోవా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే అదితి గజపతి



**విజయనగరం, మే 30 (మనసులో మాట) :**

గోవా రాష్ట్ర 40వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు శనివారం లోక్ భవన్ లో భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ కు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ప్రత్యేక విందులో గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్ తో పాటు విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ఆదివాసులకు తీవ్ర అన్యాయం

- **గిరిజన వికాసం పై ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రకటన హాస్యాస్పదం**

**అరకులోయ, మే 30 (మనసులో మాట):**



2024 ఎన్నికల హామీ అమలులో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని గిరిజన వ్యతిరేక వైఖరిని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పలనర్స తీవ్రంగా ఖండించారు. అరకులోయ లో గల గిరిజన సంఘం కార్యాలయంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పలనర్స నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత రెండేళ్లలో ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి, భూ హక్కులు, సంక్షేమం విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఎన్నికల ముందు హామీలన్నీ మరిచిపోయి గిరిజన ప్రాంతాలను కార్పోరేట్ బడా సంస్థలకు అప్పగించే విధానాలను అమలు చేస్తుందని ఇది స్పష్టమైన ఆదివాసి వ్యతిరేక వైఖరి అన్నారు. అంతేకాకుండా గత రెండేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసులకు పోడు భూమి హక్కు పత్రాలు ఇవ్వకుండా నిరాకరించారన్నారు. అర్హత కలిగిన వారు వేలాదిమంది ఉంటే ఒక్కరిని కూడా హక్కు పత్రాలు ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. గిరిజనులకు ఇవ్వవలసిన పోడు భూమి పట్టాలు ఇవ్వకుండా ఆలస్యం చేయడం అటవీ భూములను మైనింగ్ కంపెనీ హైడ్రోపవర్ పేరిట కార్పోరేట్ కంపెనీ జరుగుతుందని 1/70 చట్టం ఆధ్వర్యంలో గిరిజనుల భూములను పరిరక్షించాల్సిన ప్రభుత్వం వాటిని బలహీన పరిచే ఆలోచనసరి అయిందికాదన్నారు.

**గిరిజన సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం**

గిరిజనుల జనాభా నిష్పత్తి ప్రకారం కేటాయించాల్సిన 18 వేల కోట్లకు గాను కేవలం నాలుగు వేల కోట్లు కేటాయించడం ఏమిటని కూటమి ప్రభుత్వాన్ని అప్పల నర్స నిలదీశారు.

- ఉద్యోగాలు మరియు రిజర్వేషన్ల ఉల్లంఘన
- ఆరోగ్యం, విద్య మరియు మౌలిక సదుపాయాలపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం
- ఆదివాసి ప్రాంతంలో మైనింగ్ మరియు పర్యావరణం నిలువు దోపిడి

# కొండగుంపాం ఘనంగా 'ఋతుస్రావ పరిశుభ్రత', 'ప్రపంచ పొగాకు వ్యతిరేక' దినోత్సవాలు



- **బాలికలు, మహిళలు ఆరోగ్య సూత్రాలు పాటించాలి**
- **ఎంఎల్ హెచ్‌ఓ భాగ్యలక్ష్మి**

**నెల్లిమర్ల, మే 30, (మనసులో మాట)**

మండలంలోని కొండగుంపాం గ్రామంలో శనివారం ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలో 'ఋతుస్రావ పరిశుభ్రత దినోత్సవం', 'ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం' కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఎంఎల్ హెచ్‌ఓ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన బాలికలు, మహిళలకు ఆరోగ్య సంరక్షణపై విస్తృత అవగాహన కల్పించారు.

**ఋతుస్రావ సమయంలో పరిశుభ్రత ప్రాణాధారం..**

ఈ సందర్భంగా ఎంఎల్ హెచ్‌ఓ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. బాలికలు, మహిళలు తమ జీవితంలో అత్యంత కీలకమైన ఋతుస్రావ (నెలసరి) సమయంలో పరిశుభ్రత పాటించాలని పిలుపునిచ్చారు. పాత బట్టలు (క్లాత్) వాడటం వల్ల ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉందని, కాబట్టి వాటి స్థానంలో విధిగా శానిటరీ ప్యాడ్స్ మాత్రమే వినియోగించాలని సూచించారు. ప్యాడ్స్ మార్చే ముందు, మార్చిన తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలని (హ్యాండ్ వాష్), ప్రతిరోజూ క్రమం తప్పకుండా స్నానం చేస్తూ శరీరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె అవగాహన కల్పించారు.

**పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండండి..**

అదేవిధంగా, సమాజానికి హానికరంగా మారిన పొగాకు వినియోగంపై ఆమె తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పొగాకు ఉత్పత్తుల వాడకం అత్యంత ప్రాణాంతకమని హెచ్చరించారు.

# కౌలు రైతులు పత్రాలు పంపిణీ చేసిన జెడి రామారావు

**గజపతినగరం మే 30 తేదీ మనసులో మాట:-**





రానున్న ఖరీఫ్ సీజన్ దృష్టిలో పెట్టుకుని రైతులు, కౌలు రైతులకు యూరియా కార్డులతో పాటు, సిసిఆర్సి కార్డులను జెడి రామారావు పంపిణీ చేశారు. శనివారం మండలంలో కొనిస, కొత్తబగ్గం రైతు సేవ కేంద్రాల పరిధిలో జిల్లా వ్యవసాయ అధికారి వీటి రామారావు, ఏ డి ఏ గాలి శ్రీనివాస్, ఏవో కిరణ్ కుమార్ రైతులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి వర్షాభావ పరిస్థితులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా నవధాన్యాలు రాయితీపై పలువురు రైతులకు పంపిణీ చేశారు. అనంతరం జెడి వి టి రామారావు మాట్లాడుతూ... మండలంలో ఉన్న అన్ని రైతు సేవా కేంద్రాలలో పచ్చి రొట్టె ఎరువులు, వరి విత్తనాలు అందుబాటులోకి తీసుకుని వచ్చామని, వర్షా బావ పరిస్థితి దృశ్య ప్రతి ఒక్క రైతు కూడా నవధాన్యాలు విత్తనాలు తొలకరి జల్లు పడగానే చల్లుకోవాలని సూచించారు. రాయితీపై ఎంటి యు 1121 వరి విత్తనాలు జూన్ నెల మొదటి వారం తర్వాత పంపిణీ చేస్తామని తెలిపారు. వరి విత్తనాల శుద్ధి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చేసుకోవాలని కోరారు. వరి విత్తనాలు సుడోమోనస్ 250 గ్రాములు ఒక ఎకరాకి ఉపయోగించి 30 కేజీలు విత్తనాలకు శుద్ధి చేసుకోవాలని కోరారు. సుడోమోనోస్ విత్తన రేటుకు అదనంగా 40 రూపాయలు చెల్లించి రైతు సేవా కేంద్రాల వద్ద వ్యవసాయ సహాయకులు నుండి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి రాజేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు దేవుడు, మస్తాన్, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# పాల డబ్బాల వితరణ



**దుంబ్రిగుడ, మే 30 మనసులో మాట:**

తల్లిపాలకు దూరమైన అయిదు నెలల శిశువుకు యూనిటీ ఫర్ ఛారిటీ సంస్థ ఔదర్యాన్ని చాటించి పాలడబ్బాలను వితరణ చేసి అదుకున్నారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సూర్య నారాయణ తల్లిపాలకు దూరమైన బాధిత కుటుంబంపై సంస్థ దృష్టికి తీసుకెళ్లారు. సంస్థ ప్రతినిధులు నీలి నారాయణ, జోస్పిన్ స్పందించి బాధిత కుటుంబానికి పాలడబ్బాలను వితరణ చేశారు. శిశువుకు బలన్నిచ్చే పాలడబ్బాలను ప్రతినెల అందిస్తామని వారన్నారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో విద్య, ఆరోగ్యంపై దృష్టిసారించి సంస్థ సేవలు అందించడం అభినందనీయమని ఆయన అన్నారు. బాధిత శిశువు తండ్రి రాజుకుమార్, శాంతి, అప్పారావు, లలిత తదితరులు పాల్గొన్నారు.

# పంపిణీకి సిద్ధంగా వరి విత్తనాలు

**దుంబ్రిగుడ, మే 30 మనసులో మాట:**



గిరిజన వ్యవసాయ అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఖరిఫ్కు ముందే వరి విత్తనాల పంపిణీకి శ్రీకారం చుట్టింది. గత ప్రభుత్వ ప్రభుతంవ హయంలో జూలై ఆగష్టు నెల్లలో విత్తనాల పంపిణీ చేస్తుండడంతో సకాలంలో విత్తనాలు పొందలేక వారపు సంతలను వేదికగా చేసుకుని గిరిజన రైతులు విత్తనాలు స్వయంగా కొనుగోలు చేసి పంట పండించేవారు గత రెండేళ్ల నుంచి కూటమి ప్రభుత్వం చొరవతో వ్యవసాయ సీజన్కు ముందే విత్తనాల పంపిణీకి చర్యలు చేపడుతోంది. మండల వ్యాప్తంగా 15 రైతు సేవా కేంద్రాలుండగా 850క్వింటాళ్ల ఆరు రకాల విత్తనాల సరఫరాకు చర్యలు చేపట్టింది. ప్రస్తుతానికి ఏడు రైతు సేవా కేంద్రాలకు వరి విత్తనాలే చేరగా, మిగిలిన కేంద్రాల్లో రెండు రోజుల్లో సరఫరా కానుంది.

మనసులో మాట
KANCHARLA
కోస్తాంధ్ర
రాజమహేంద్రవరం | కాకినాడ | కోనసీమ
అమలాపురం | తుని | ఏలూరు | భీమవరం
ఆదివారం 31 మే 2026 పేజీలు 16

# ఇళ్ళన్నారు..ఇవ్వనే లేదు

- అధికారంలోకి వచ్చి రెండేళ్ళు కావస్తోంది..
- వచ్చే ఎన్నికల ముందు ఓట్లు కోసం తూతూ మంత్రంగా ఇస్తారా??
- రాజమహేంద్రవరంలో మున్సిపల్ కార్మికులకు ప్రత్యేకంగా ఇళ్ల స్థలాలు ఇవ్వాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు

2





2

# పిఠాపురంలో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'

- కుంతీ మాధవ స్వామి కోనేరు వద్ద ప్రత్యేక పారిశుధ్య పనులు
- కమిషనర్ నామ కనకారావు ఆధ్వర్యంలో 200 మంది సిబ్బందితో విస్తృత ప్రక్షాళన



# నేటి నుంచే ఖరీఫ్‌కు సాగునీరు విడుదల




- ధవళేశ్వరం బ్యారేజీ నుంచి దశల వారీగా సాగు, త్రాగు నీటి విడుదల
- జిల్లా సాగు నీటి సలహా మండలి సమావేశంలో నిర్ణయం
- రైతులు ముందస్తుగా నాట్లు వేసుకోవాలి
- మంత్రి కందుల దుర్గేష్

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 30:**

తూర్పు గోదావరి జిల్లాలో ఖరీఫ్-2026 (ఫసలీ 1436) పంటలకు సాగునీరు అందించేందుకు ఆదివారం (మే 31) నుండి ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ నుంచి కాలువలకు నీటిని విడుదల చేయాలని జిల్లా సాగునీటి సలహా మండలి (ఐఏబీ) సమావేశంలో నిర్ణయించారు. కాలువల మరమ్మతుల పరిస్థితిని బట్టి దశల వారీగా నీటి విడుదల చేపట్టాలని తీర్మానించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశానికి ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ..మిగతా 2లో

# మహిళలు, చిన్నారుల రక్షణ చర్యలపై విస్తృత ప్రచారం



8

# మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

- రూ.45 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన
- 12వ డివిజన్ అభివృద్ధికి రూ.7.48 కోట్ల భారీ ప్రణాళికలు
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

2



# "సీఎం తుని పర్యటనకు భద్రతా సమీక్ష"

- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర



2

# నేటి నుంచే ఖరీఫ్‌కు సాగునీరు విడుదల

(మొదటిపేజీ తరువాయి)
కాలువల మరమ్మతులు కొనసాగుతున్న ప్రాంతాల్లో పరిస్థితులను పరిశీలించి అవసరమైన మేరకు దశల వారీగా నీటి విడుదల చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు వర్షాలపై మాత్రమే ఆధారపడకుండా ముందస్తు నాట్లు వేసుకునేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులపై ముందస్తు ప్రణాళిక నేపథ్యంలో ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించామన్నారు. అటు వంటి పరిస్థితులు ఎదురైనా రైతులకు సాగునీరు అందించేందుకు అవసరమైన నీటి నిల్వలు, పంపిణీ విధానాలపై ముందస్తు ప్రణాళిక రూపొందించాలని నిర్ణయించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, ప్రధాన కాలువలు, ఉప కాలువల ద్వారా నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కొంతమంది ప్రజాప్రతినిధులు కాలువల మరమ్మతు పనులు పూర్తి కాని నేపథ్యంలో నీటి విడుదలను కొంత కాలం వాయిదా వేసే అంశాన్ని పరిశీలించాలని సమావేశం లో సూచించారు. దీనిపై స్పందించిన మంత్రి కందుల దుర్గేష్, ప్రజా ప్రతినిధులు చేసిన సూచనలు పనుల పురోగతి, సాంకేతిక అంశాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. పనులు 15 రోజుల్లో పూర్తయ్యే అవకాశాలపై స్పష్టత ఇవ్వాలని సూచించారు.


కాటన్ బ్యారేజీ పరిరక్షణకు భారీ నిధులు..

సీఎం చంద్రబాబు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు కృతజ్ఞతలు.. ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ 175 గేట్ల మరమ్మతులు, బ్యారేజీ పరిరక్షణ చర్యల కోసం సుమారు రూ.148 కోట్ల నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు సమావేశం హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపింది. తదుపరి గోదావరి పరిరక్షణకు రూ.100 కోట్ల నిధులిచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు సమావేశంలో ధన్యవాదాలు తీర్మానం చేశారు. అదే విధంగా గోదావరి నది పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు రూ.100 కోట్ల నిధుల విడుదల చెయ్యడం పై సమావేశం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది. గోదావరి నదీ పరిరక్షణ, పుష్కరాల దృష్ట్యా చేపట్టాల్సిన పనులు, మురుగునీటి శుద్ధి, కాలుష్య నియంత్రణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సమావేశంలో నిర్ణయించామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ప్రజాప్రతినిధుల సూచనలకు ప్రాధాన్యం, సాగునీటి పనులు వేగవంతం చేయాలని సూచనలు చేసినట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ గోదావరి పుష్కరాల నేపథ్యంలో కేంద్ర జలశక్తి మిషన్ ద్వారా ప్రతిపాదిత నిధులను ఒకే విడతలో విడుదల చేయించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు.

రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ కాలువల మరమ్మతు పనులు వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. సాగునీటి సంఘాలకు మరింత బాధ్యతలు అప్పగించాలని కోరారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సాగునీటి విడుదల తేదీల నిర్ణయానికి ముందు ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు తీసుకోవడం అవసరమన్నారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు మాట్లాడుతూ సాగునీటి సలహా మండలి సమావేశాలను ముందస్తుగా నిర్వహించడం వల్ల రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ముసురుమిల్లి, భూపతిపాలెం, సూరంపాలెం ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

# పిఠాపురంలో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'

**పిఠాపురం, (మనసులో మాట) మే 30:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమంలో భాగంగా పిఠాపురం పట్టణ పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కుంతీ మాధవ స్వామి ఆలయ కోనేరు వద్ద శనివారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. పిఠాపురం మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు ఆధ్వర్యంలో జరిగిన శ్రమదానంలో పురపాలక సంఘ అధికారులు, సిబ్బందితో పాటు పట్టణ జనసేన, తెలుగుదేశం పార్టీల నాయకులు ఇతర ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దశాబ్దాల ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన ఈ కోనేరు పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు సుమారు 200 మంది పారిశుధ్య కార్మికులు క్షేత్రస్థాయిలో భాగస్వాములై చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించారు. కుంతీ మాధవ స్వామి కోనేరు ప్రాంగణం నుండి ఉప్పాడ బస్టాండ్ వరకు గల ప్రధాన వీధులు, రహదారుల పొడవునా విస్తృతంగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి రహదారులను శుభ్రపరిచారు.

**ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛత సాధ్యం**

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు మాట్లాడుతూ.. ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతోనే విజయవంతం అవుతుందని తెలిపారు. ప్రజలందరూ భాగస్వాములు అయితేనే పట్టణం పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన శ్రీ కుంతీ మాధవ స్వామి కోనేరును ఈ కార్యక్రమం ద్వారా పరిశుభ్రంగా మార్చడం ఆనందదాయకమని తెలిపారు. పట్టణ ప్రజలందరూ తమ పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, పారిశుధ్య కార్యక్రమాలకు పూర్తి సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన అధ్యక్షురాలు చిక్కాల వరలక్ష్మి, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం, ఇంజనీరింగ్ విభాగం, రెవెన్యూ విభాగం, శానిటరీ విభాగపు సిబ్బంది, కుంతీ మాధవ స్వామి ఆలయ అర్చకులు,తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సత్కరించిన ఎస్పీ

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 30:**

తూర్పుగోదావరి జిల్లా పోలీసు విభాగంలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన అధికారులను జిల్లా ఎస్పీ డీ నరసింహ కిశోర్ ఘనంగా సన్మానించి, ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా పరిధిలో పదవీ విరమణ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పదవీ విరమణ చేసిన కే ఆంజనేయులు (సబ్ ఇన్‌స్పెక్టర్ జిల్లా స్పెషల్ బ్రాంచ్), ఆర్వీ సోమేశ్వరరావు (అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ జిల్లా స్పెషల్ బ్రాంచ్), కొప్పిశెట్టి రామకృష్ణ (అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఉండ్రాజవరం), చిట్టిబొమ్మ వరప్రసాద్ (అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏఓఏ జిల్లా పోలీసు కార్యాలయం)లను జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ కిశోర్ మాట్లాడుతూ సన్మాన గ్రహీతలు పోలీసు డిపార్ట్‌మెంట్ కు చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. వారి భావి జీవితం నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో తులతూగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, హృదయపూర్వక పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ (ఎస్.బి) బీ రామకృష్ణ, డీఎస్పీ (ఏ.ఆర్) టీఆర్కే రవికుమార్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 30:**

ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, 12వ డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. నగరంలోని 12వ డివిజన్‌లోని సోమాలమ్మ ఆలయం సమీపంలో రూ.45 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 'కూటమి' ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 12వ డివిజన్‌లో అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. ఇప్పటి వరకు రూ.1.48 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, రూ.63 లక్షల పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయని, మరో రూ.51 లక్షల విలువైన పనులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని వివరించారు. అదే విధంగా రూ.1.24 కోట్ల పనులు టెండర్ దశలో ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే రూ.3.87 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. అంతే కాకుండా మరో రూ.3.61 కోట్ల విలువైన పనుల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామని, అవి కూడా ఆమోదం పొందిన వెంటనే అమలులోకి వస్తాయని వెల్లడించారు. మొత్తంగా 12వ డివిజన్‌లో రూ.7.48 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపడుతున్నామని, రాబోయే గోదావరి పుష్కరాల నాటికి ఈ పనులన్నింటినీ పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్పష్టం చేశారు. ప్రజలు కోరుకున్న చోట రోడ్లు, డ్రైన్లు, తాగునీటి సదుపాయాలు, వీధి దీపాలు, పార్కులు వంటి మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అవసరం లేని పనులకు నిధులు ఖర్చు చేయకుండా, ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలకే ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. నగరాన్ని ఆరోగ్యకరమైన, సుందరమైన నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పార్కుల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. ఇప్పటికే పలు పార్కులను అభివృద్ధి చేశామని, వాటి నిర్వహణ కోసం ప్రత్యేకంగా టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లకు అప్పగిస్తున్నామని చెప్పారు. అభివృద్ధి పనులు చేపట్టడం మాత్రమే కాకుండా వాటిని దీర్ఘకాలం నిలబెట్టే విధంగా నిర్వహణ చర్యలు కూడా చేపడుతున్నామని వివరించారు. గత ప్రభుత్వంలో ప్రజలు సమస్యలు చెప్పినా పరిష్కారం దొరకని పరిస్థితులు ఉండేవని, ప్రస్తుతం ప్రజలు కోరిన ప్రతి ప్రాంతానికి వెళ్లి సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కార చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాపాలనను కూటమి ప్రభుత్వం అందిస్తోందన్నారు. నగరంలోని 42 డివిజన్లలో కూడా ఇదే తరహాలో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే వాసు తెలిపారు. ప్రజలు తమకు ఎదురయ్యే సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని, వాటి పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.

# ఇళ్ళన్నారు.. ఇవ్వనే లేదు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 30:**

రాజమహేంద్రవరం నగర పాలక సంస్థలో పని చేస్తున్న స్వంత ఇళ్ల స్థలాలు లేని పారిశుధ్య కార్మికులకు ప్రత్యేకంగా ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తాటిపాక మధు కోరారు. శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు 14,15,16 వార్డులలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిటీ సమితి ఆధ్వర్యంలో దరఖాస్తులు రాశారు. ఈ సందర్భంగా తాటిపాక మధు మాట్లాడుతూ గత ఎన్నికల ముందు మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఇళ్లు లేని వారికి గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు చొప్పున భూమి పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి..వచ్చే నెల 12న రెండు సంవత్సరాలు పూర్తి అవుతుందని మధు గుర్తు చేశారు. త్వరలో స్థానిక ఎన్నికలు వస్తాయని ఆ ఎన్నికల లోపు ప్రతి ఒక్క మున్సిపల్ కార్మికులకు రెండు సెంట్లు చొప్పున కొలిచి ఇవ్వాలని, లేకుంటే మా యూనియన్ మూడు ప్రభుత్వ స్థలాలు చూశామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో భూ పోరాటం చేస్తామని మధు హెచ్చరించారు. సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పందించి మున్సిపల్ కార్మికులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని మధు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లం వెంకటేశ్వరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షురాలు దానాల దుర్గమ్మ, యూనియన్ సిటీ ప్రధాన కార్యదర్శి కాకి శారద, సిటీ కోశాధికారి జె సరస్వతి, యూనియన్ సిటీ సహాయ కార్యదర్శి వీ సుకున, కిలారి వీర వెంకటరావు, అల్లం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ ఎందరికో ఆదర్శం

- నున్న తిరుమల రావు
- ఘనంగా రోటరీ ఒకేషనల్ ఎక్సలెన్స్ అవార్డుల వేడుక
- 31 మందికి విశిష్ట సేవా పురస్కారాలు

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 30:**

రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎందరికో ఆదర్శనీయమని తిరుమల విద్యా సంస్థల అధినేత నున్న తిరుమల రావు అన్నారు. స్థానిక జాంపేటలో గల ఉమా రామలింగేశ్వర కల్యాణ మండపంలో శుక్రవారం రాత్రి రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ అధ్యక్షుడు లంకపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన "రోటరీ ఒకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు ప్రదాన (ఆర్వీఈఏ) కార్యక్రమంలో ఆయన



ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుమలరావు మాట్లాడుతూ స్వచ్ఛందంగా వివిధ రంగాలలో నిష్ణాతులైన వారిని గుర్తించి విశిష్ట పురస్కారంతో సత్కరించడం మంచి సంప్రదాయమని, ఇది ఎందరికో స్ఫూర్తినిస్తుందని అన్నారు. రోటరీ ఒకేషనల్ సర్వీసెస్ డైరెక్టర్ సుంకర నాగేంద్ర కిషోర్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి.. రోటరీ ఒకేషనల్ ఎక్సలెన్సీ అవార్డుతో సత్కరిస్తోందన్నారు. 202526 సంవత్సరానికి విద్య, వైద్యం, పోలీసు, ఫారెస్ట్, ఆర్టీసీ, మున్సిపల్ కార్పొరేషన్ మున్నగు వివిధ రంగాల అధిపతులతో మాట్లాడి, ఆయా సేవా రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 31 మందికి ఈ రోజు రోటరీ ఒకేషనల్ ఎక్సలెన్సీ అవార్డుతో సత్కరిస్తున్నామని తెలిపారు. రోటరీ క్లబ్ గత జిల్లా గవర్నర్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఏకేవీస్వీ భాస్కర్ రామ్, ముఖ్య అతిథి నున్న తిరుమలరావుని జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ అధ్యక్షుడు లంకపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి దీపిక, అసిస్టెంట్ గవర్నర్ వీవీఎస్ కృష్ణారావు, ఒకేషనల్ సర్వీసెస్ డైరెక్టర్ సుంకర నాగేంద్ర కిషోర్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో సృజనాత్మకతే ప్రభుత్వ బడుల లక్ష్యం

- ఎంఈఓ నరసింహమూర్తి

**రాజోలు మే 30, మనసులోమాట:**

విద్యార్థులలో సృజనాత్మకతే ప్రభుత్వ బడుల లక్ష్యమని అందుకే తల్లితండ్రులు తమ పిల్లలను కార్పొరేట్ పాఠశాలలో కాకుండా ప్రభుత్వ పాఠశాలలలోనే చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి గొల్లపల్ల నరసింహమూర్తి పేర్కొన్నారు. బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ రాజోలు మండలంలోని ములికిపల్లి, చింతలపల్లి, కూనవరం, సోంపల్లి, పాలగుమ్మి గ్రామాలలో బడి పిలుస్తుంది కార్యక్రమాలు ఎంఈఓ ఆధ్వర్యంలో శనివారం జరిగాయి. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మన బడి మన భవిష్యత్తు కార్యక్రమంతో మన ప్రభుత్వ పాఠశాలలు భౌతిక సౌకర్యాలలో ప్రైవేట్ పాఠశాలలను మించి పోయాయని, అత్యాధునిక లాబ్స్, కంప్యూటర్ విద్య విద్యార్థులలో సాంకేతికతకు ఎంతగానో దోహదం చేస్తున్నాయని తెలిపారు. అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో అందించే పోషకాలు విద్యార్థుల శారీరక ఎదుగుదలకు ఎంతో దోహదం చేస్తుందని, తల్లికి వందనం ద్వారా



వచ్చే మొత్తమును ఎవ్వరికి ఇవ్వనవసరం లేదని ఆ మొత్తని విద్యార్థి భవిష్యత్తుకు ఉపయోగించుకోవచ్చని అన్నారు. అలాగే పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్, బ్యాగ్, బెల్ట్, షూస్, సాక్స్ లకు ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా అన్ని సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్టు ద్వారా లభిస్తాయని తెలిపారు.
అందుకే విద్యార్థి భవిష్యత్తు బాగుండాలంటే మీ పిల్లలను తప్పని సరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కస్తూరి హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు అరుమిల్లి రోహిణి, దొంగ జానకిరామయ్య, ఉపాధ్యాయులు పయిడిపర్తి సత్యనారాయణ మూర్తి, కట్టా రవికుమార్, కలిగితి నాగవేణి, నాగమణి, వెంకాయమ్మ, ఎవివి శ్రీనివాసరావు, టి. శ్రీనివాసరావు, కె. సత్యనారాయణ, ఎం. బేబీ, జి. మధుసారధి, కె. సాయిగోపాల్, ఎస్. విజయలక్ష్మి, దొంగ సత్యనారాయణ, ఎం. సుమతి, సిఆర్ఎంటి అప్పారి దేవి, ఉండ్రు రామలక్ష్మి తదితరులు పాల్గున్నారు.

# జగన్నాధరావుకు రోటరీ ఒకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 30:**

స్థానిక ఆంధ్ర నగర్ లో గల పవర్స్ ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న పరస జగన్నాధరావును రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ 'రోటరీ ఒకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు' (ఆర్వీఈఏ)తో సత్కరించింది. స్థానిక జాంపేట ఉమా రామలింగేశ్వర కల్యాణ మండపంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందజేశారు. రోటరీ క్లబ్ గత జిల్లా గవర్నర్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట ఏకేవీస్వీ భాస్కర్ రామ్, రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ అధ్యక్షుడు లంకపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి దీపిక, అసిస్టెంట్ గవర్నర్ వీవీఎస్ కృష్ణారావు, ఒకేషనల్ సర్వీసెస్ డైరెక్టర్ సుంకర నాగేంద్ర కిషోర్ తదితరుల సమక్షంలో ముఖ్య



అతిథి, తిరుమల విద్యా సంస్థల అధినేత నున్న తిరుమలరావు చేతుల మీదుగా జగన్నాధరావు ఈ అవార్డు అందుకున్నారు. ప్రతి సంవత్సరం రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి.. రోటరీ ఒకేషనల్ ఎక్సలెన్సీ అవార్డుతో సత్కరిస్తుంది. రోటరీ క్లబ్ వారి విశిష్ట పురస్కారం అందుకున్న ఉపాధ్యాయుడు జగన్నాధరావుని జిల్లా విద్యా శాఖాధికారి కంది వాసుదేవరావు, ప్రముఖ మానసిక వైద్యుడు కర్రి రామారెడ్డి, రాజమహేంద్రవరం అర్బన్ ఎంఈఓ ఎంవీఎం సుబ్రహ్మణ్యం, ఎంఈఓ 2 రమా రజని, విశ్రాంత అర్బన్ రేంజ్ డీఐ బీ దిలీప్ కుమార్, పవర్స్ ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాల కరెస్పాండెంట్ వీ పద్మజ, సీఆర్ఎంటీ జయంతి శాస్త్రి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు అభినందించారు.



# ముగిసిన వేసవి శిక్షణా తరగతులు

- చిత్రలేఖనం, చేతివ్రాతలో తర్ఫీదు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 30:**

మనం ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక గోకవరం బస్టాండు వద్దనున్న దామెర్ల రామారావు ప్రభుత్వ ఆర్ట్స్ గ్యాలరీలో శనివారం ఉచిత చిత్రలేఖన వేసవి శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన చిన్నారులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు. అనంతరం 'మనం' అకాడమీ వ్యవస్థాపక కార్యదర్శి ఇజ్జిన వినోద్ కుమార్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో నెల రోజుల పాటు విద్యార్థులకు చిత్ర కళలో శిక్షణ ఇచ్చి వారికి బహుమతులు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాదేటి రవి ప్రకాష్, తారా నగేష్.. దివంగత దామెర్ల రామారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవి ప్రకాష్ మాట్లాడుతూ నెల రోజుల పాటు పిల్లల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసిన 'మనం' ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకుడు ఇజ్జిన వినోద్ కుమార్, అధ్యక్షురాలు ఇజ్జిన నవీన కుమారిలను అభినందించారు. తారా నగేష్ మాట్లాడుతూ పిల్లలు ఈ చిత్రకళ ద్వారా వికాసాన్ని పొందవచ్చన్నారు. ఈ వేసవి శిబిరానికి విద్యార్థులను పంపిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ట్ గ్యాలరీ కేర్ టేకర్ ఎంపీ గౌరీ, ఆర్ట్ గ్యాలరీ విశ్రాంత సిబ్బంది పి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం చిన్నారులు దామెర్ల ఆర్ట్స్ గ్యాలరీలో ఉన్న చిత్రాలను తిలకించారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను అవమానించిన వారిని అరెస్టు చెయ్యాలి



**అమలాపురం( మనసులోమాట) మే30**

హైదరాబాద్ ప్రెస్ క్లబ్ నందు శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుల ముసుగులో కొంతమంది మీడియా సమావేశం నిర్వహించారు. అందులో ప్రొఫెసర్ నాగేశ్వర్ మద్దతుదారులుగా, తెలంగాణ ఉద్యమకారులుగా ప్రాంతీయ విద్వేషాలు రేపేలా వాఖ్యలు చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి తీవ్ర అవమానం చేశారు. ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ అమలాపురం జనసేన పార్టీ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్ నందు శనివారం ఫిర్యాదు చేశారు. ప్రాంతీయ విద్వేషాలు రేపిన వారిని తక్షణమే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అమలాపురం పట్టణ సీఐ వీరబాబుకు ఫిర్యాదు చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హ్యాండీ క్రాఫ్ట్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్డీఎస్ ప్రసాద్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ యాళ్ళ నాగ సతీష్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కల్వకొలను తాతాజీ, మాజీ కౌన్సిలర్ యేడిద శ్రీను, సుధా చిన్న, గండి స్వామి, డి ఎస్ ఎన్ కుమార్, మోటూరి సూర్యకిరణ్ జనసేన పార్టీ నాయకులు ఉన్నారు.



# జట్లపాలెంలో మెగా వైద్య శిబిరం

**తాడేపల్లిగూడెం (మనసులో మాట) మే 30:**



గ్రామం పై అభిమానంతో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర భవన, ఇతర నిర్మాణ కార్మిక బోర్డు చైర్మన్ వలవల బాబ్జీ అన్నారు. ఆశ్రం ఆసుపత్రి వైద్య సహకారంతో శనివారం పెంటపాడు మండలం జట్లపాలెంలో గ్రామ పెద్ద రావి గోపాల కృష్ణ వర్ధంతి సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. తొలుత శిబిరాన్ని బాబ్జీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసీజీ నుంచి క్యాన్సర్ వరకు పరీక్షలు చేస్తున్నారని, ఇటువంటి వైద్య శిబిరాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇటువంటి వైద్య సేవలు పొందాలంటే దాదాపు రూ.5వేలు పైబడి ఖర్చు అవుతుందన్నారు. ఆశ్రం ఆసుపత్రి సౌజన్యంతో ఉచితంగా వైద్యం అందిస్తున్నారన్నారు. నిర్వాహకులు మణికంఠను ఆయన అభినందించారు. ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి మాట్లాడుతూ గోపాలకృష్ణకు గ్రామంలో మంచి పేరు ఉందన్నారు. ఆయన కుమారుడు ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. మాజీ జెడ్పీటీసీ కిలపర్తి వెంకటరావు, ముదునూరు సొసైటీ చైర్మన్ దాసరి అప్పన్న, కట్టుబోయిన కృష్ణ ప్రసాద్, నిర్వాహకులు మణికంఠ, శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అధిక శబ్దాలతో వాహనాలు నడిపితే చర్యలు: సీఐ

- **రరాజోలు సీఐ సురేష్ బాబు హెచ్చరిక**
- **రాజోలు మే 30, మనసులోమాట:**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం లో యువకులు తమ ద్విచక్ర వాహనాలను ఇష్టానుసారంగా అధిక వేగంతో, పెద్ద పెద్ద శబ్దాలతో వాహనాలు నడుపుతూ ప్రజలకు ఇబ్బంది కలిగించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని రాజోలు సీఐ వి.సురేష్ బాబు హెచ్చరించారు. రాజోలు సిఐ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 29 తేదిన మలికిపురం మండలం లక్కవరం గ్రామంలోని సినిమా థియేటర్ వద్ద మహేష్ బాబు అతిథి సినిమా రీ రిలీజ్ సందర్భంగా కొంత మంది యువకులు తమ బైక్ ల సైలెన్సర్లు తీసి అధిక శబ్దాలు వచ్చేవిధంగా వాహనాలను నడుపుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగించారని అన్నారు. వారిని గుర్తించి సైలెన్సర్లు మార్చిన వాహనాలను, సైలెన్సర్ లేని వాహనాలను, ముందు వెనక నెంబర్ ప్లేట్ లేని 15 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసామన్నారు. ఎవరైనా యువకులు, కాలేజీ స్టూడెంట్లు తమ అభిమాన హీరోల సినిమా రిలీజ్ రోజున బైకులపై ట్రాఫిక్కుకు అంతరాయం కలిగించడం గాని, సైలెన్సర్లు ఊడదీసి సౌండ్ పొల్యూషన్ కలిగిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగించిన, రోడ్లను బ్లాక్ చేయడం వంటివి చేసిన వారిపై, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను నడిపినా, మైనర్లకు మోటార్ సైకిల్ ఇచ్చి ప్రోత్సహించిన తల్లిదండ్రులపై చట్టపరమైన కేసులు తప్పవని హెచ్చరించారు.

## అంగన్‌వాడీ- ఆశా వర్కర్ల బలోపేతానికి

# కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు

- **కేంద్ర ఆరోగ్య శాఖ సానుకూల స్పందనపై ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి హర్షం**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 30:**



గ్రామీణ ఆరోగ్య, పోషణ వ్యవస్థకు వెన్నెముకలుగా పనిచేస్తున్న ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తల నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ సదుపాయాల కల్పన, వ్యాధుల ప్రారంభ దశ గుర్తింపు, పోషకాహార అవగాహన, పారదర్శక ప్రోత్సాహక వ్యవస్థల పై తాను లోక్‌సభలో ప్రస్తావించిన అంశాలకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సమగ్ర సమాధానం ఇవ్వడం సంతోషకరమని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ఏడాది మార్చి 13న లోక్‌సభలో రూల్ 377 కింద తాను ప్రస్తావించిన అంశాలపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తల సామర్థ్యాన్ని మరింత పెంపొందించేందుకు పలు కీలక చర్యలు చేపట్టడం అభినందనీయం అన్నారు. కోవిడ్ 19 వంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్య రక్షణ కోసం అంకిత భావంతో పనిచేసిన ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తల సేవలను గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం వారి శిక్షణ, సంక్షేమం, సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం శుభ పరిణామం అన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కింద నిరంతర నివాస, అనివాస శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, తల్లిశిశు ఆరోగ్యం, పోషణ, డిజిటల్ హెల్త్, సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సేవలపై సమీకృత శిక్షణ మాడ్యూల్స్ అమలు చేయడం, జిల్లా, బ్లాక్ స్థాయిలలో స్కిల్ ల్యాబ్స్, రిఫ్రెషర్ శిక్షణలు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపడుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించిందని ఎంపీ తెలిపారు. అలాగే డిజిటల్ హెల్త్ ప్లాట్‌ఫార్ములు, వ్యాధుల ప్రారంభ దశ గుర్తింపు, కమ్యూనిటీ భాగస్వామ్యంపై నైపుణ్యాధారిత శిక్షణలు, హెచ్‌బీవైసీ, ఎన్‌సీడీ స్క్రీనింగ్, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మందిర్ సేవలపై ప్రత్యేక శిక్షణలు అందించనున్నట్లు పేర్కొన్నారని చెప్పారు.

ఎన్‌ఐఓఎస్ సహకారంతో ఆశా సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ ద్వారా సర్టిఫికేషన్‌తో పాటు ఆర్థిక ప్రోత్సాహకాలు, మానసిక ఆరోగ్యం, వృద్ధుల సంరక్షణ, అత్యవసర సేవలపై ఈలెర్నింగ్ మాడ్యూల్స్, ఆయుష్మాన్ భారత్‌పీఎంజేఏవై కవరేజ్, ఆశా ఘర్‌లు, ఆశా అవార్డులు, ఉన్నత విద్య అవకాశాలు వంటి సంక్షేమ చర్యలు కూడా అమలులో ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం వివరించిందని తెలిపారు. అదే విధంగా చెల్లింపులు, పని వాతావరణానికి సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం నిర్మిత ఫిర్యాదు పరిష్కార వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా కార్యకర్తల సమస్యలకు వేగంగా పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు. ఈ చర్యలు ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తల సేవలకు మరింత గౌరవం తీసుకురావడమే కాకుండా గ్రామీణ భారత దేశ ఆరోగ్య, పోషణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని పురంధరేశ్వరి అన్నారు. తాను లోక్‌సభలో ప్రస్తావించిన అంశంపై స్పందించి, సానుకూల చర్యలు చేపట్టిన కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ప్రతాపరావు జాదవ్‌కు ఈ సందర్భంగా రాజమహేంద్రవరం ఎంపీ పురంధరేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు.

# రాజమహేంద్రవరంలో జాబ్ మేళా

- **49 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపిక**
- **జిల్లా ఉపాధి అధికారిణి సీహెచ్ శిరీష**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 30:**

జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో శనివారం జాబ్ మేళా నిర్వహించారు. రాజమహేంద్రవరం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని జిల్లా ఉపాధి కార్యాలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమం కొనసాగింది. జాబ్ మేళాలో ప్రముఖ సంస్థలైన క్లౌడ్ మెల్లో, సంధ్యా మెరియన్ కంపెనీలు పాల్గొని తమ సంస్థలలో ఖాళీగా ఉన్న వివిధ ఉద్యోగాల భర్తీ కోసం అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించాయి. మొత్తం 125 మంది అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరు కాగా, వారి విద్యార్హతలు, ప్రతిభ ఆధారంగా నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో 49 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు జిల్లా ఉపాధి అధికారి సీహెచ్ శిరీష తెలిపారు

. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ తరహా జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆమె సూచించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో ఉద్యోగ మేళాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యంగ్ ప్రొఫెషనల్ సీహెచ్ రాజ్‌కుమార్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ పావని ప్రియ, నిరుద్యోగ యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.






# జనసంద్రంగా తొలి తిరుపతి క్షేత్రం

**పెద్దాపురం (మనసులో మాట) మే 30;**



యావత్తు భారతదేశంలోనే ప్రసిద్ధి చెందిన పెద్దాపురం మండలం తొలి తిరుపతి క్షేత్రం శనివారం జనసంద్రంగా మారింది. శ్రీ శృంగార వల్లభ స్వామి దర్శనానికి వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన వేలాది మంది భక్తులు ఏడు వారాలు స్వామిని దర్శించేందుకు నడిచి వచ్చారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

ఆలయ కమిటీ చైర్మన్ మొయిల్లా సంధ్య, ఈవో వడ్డీ వీరభద్రరావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు పెద్దింటి నారాయణచార్యులు శ్రీ భూ సమేత శ్రీ శృంగార వల్లభ స్వామికి విశేష పూజలు చేశారు. శనివారం ఒక్కరోజే స్వామి దర్శనాలకు వచ్చిన భక్తుల ద్వారా స్వామివారికి రికార్డు స్థాయిలో మూడు లక్షల, 06వేల770 రూపాయల ఆదాయం లభించినట్లు ఈవో వడ్డీ శ్రీనివాసరావు తెలిపారు. ఆలయంలో ఉదయం భక్తులకు మజ్జిగ,పులిహోర పంపిణీ చేశారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్న సమర్పణ నిర్వహించారు. ఎండలు దడ పుట్టిస్తున్న యాలాదిగా భక్తులు స్వామి దర్శనాలకు సరళి రావటం ప్రాధాన్యతను సంతరించుకుంది. గ్రామ మాజీ సర్పంచ్ మొయ్యిళ్ళ కృష్ణమూర్తి, గ్రామస్తులు, దేవాదాయ శాఖ సిబ్బంది భక్తుల సేవలో పాల్గొన్నారు.

## వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదానం



**కాకినాడ (మనసులో మాట) మే 30**

మల్లాడి రాజేంద్రప్రసాద్ కనకదుర్గ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక 36వ డివిజన్ లక్ష్మీ గణపతి ఆలయంలో సుమారు వంద మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భాగంగా కాకినాడ పార్లమెంట్ జనసేన పార్టీ ఎలక్షన్ కమిటీ సభ్యులు మరియు మల్లాడి ట్రస్ట్ చైర్మన్ మల్లాడి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదనే ఉద్దేశంతో పేదలకు వృద్ధులకు మహిళలకు బాటసారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు .ఈ కార్యక్రమంలో మల్లాడి రాజేంద్రప్రసాద్ అభిమానులు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్లను ఇబ్బంది పెట్టొద్దు



**తాడేపల్లిగూడెం (మనసులో మాట) మే 30:**

మొక్కజొన్న లోడు దిగుమతి చేసి పంపించాలని, లేకుంటే తానే దిగుమతి చేసి పంపిస్తానని, లారీ డ్రైవర్లను ఇబ్బంది పెట్టొద్దని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సీడబ్ల్యూసీ గోడౌన్ అధికారులకు సూచించారు. శనివారం తాడేపల్లిగూడెం క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ లారీ డ్రైవర్లు తమ దుస్థితిని ఆయనకు విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ లారీ డ్రైవర్లకు ఏ సమస్య వచ్చినా తనకు తెలియజేయాలన్నారు. అనంతరం లారీ డ్రైవర్లకు భోజన ఏర్పాట్లు చేశారు.

## జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుల నియామకం

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 30:**

ప్రతిష్ఠాత్మకమైన జాతీయ ఆహార భద్రత చట్టం అమలు, ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, సమర్థవంతమైన నిర్వహణ, బాధ్యతాయుత వ్యవస్థను నిర్ధారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయిలో విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో సభ్యులుగా గొట్టిముక్కల అనంతరావు, ధర్నాలకోట వెంకటేశ్వరరావు, డీఎస్ రాజేశ్వరరావు, బిక్కిన సత్యనారాయణ, సలాది ఉదయ భాస్కర్, యార్లగడ్డ రాణిలను నియమించినట్లు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. వీరు మూడేళ్లపాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ కమిటీకి చైర్మన్ గా జిల్లా కలెక్టర్, కో చైర్మన్లు గా జడ్పీ చైర్మన్లు, వైస్ చైర్మన్ గా జాయింట్ కలెక్టర్, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా పరిషత్ సభ్యులు, జిల్లా అధికారులు సభ్యులుగా ఉంటారు. జాతీయ ఆహార భద్రత చట్టంలోని అన్ని పథకాల అమలును నిరంతరం పర్యవేక్షించడం. చట్టంలోని నిబంధనల ఉల్లంఘనలు, అవినీతి, నిధుల దుర్వినియోగం లేదా అక్రమాలు గుర్తించిన పక్షంలో లిఖిత పూర్వకంగా జిల్లా ఫిర్యాదుల పరిష్కార అధికారికి తెలియజేయడం, మధ్యాహ్న భోజన పథకం, సామాజిక సంక్షేమ హాస్టళ్లు, ఐసీడీఎస్ వంటి ఇతర సంక్షేమ పథకాల కింద సరఫరా అవుతున్న ఆహార ధాన్యాలు లేదా భోజనాల నాణ్యతను పర్యవేక్షించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేసింది.

# జిల్లాలో రేషన్ కార్డు సభ్యుల ఈ-కేవైసీ 98.71 శాతం పూర్తి

- **ఇంకా 23,434 కార్డు దారులు.. జూన్ 15 లోగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలి**
- **జిల్లా జాయింట్ కలెక్టర్ మేఘా స్వరూప్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 30:**

తూర్పు గోదావరి జిల్లాలో రేషన్ కార్డు సభ్యుల ఈకేవైసీ ప్రక్రియ విజయవంతంగా కొనసాగుతోందని జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 6 లక్షల 52 వేల రేషన్ కార్డులు ఉండగా, వాటిలో 18 లక్షల 35 వేల మంది లబ్ధిదారులు ఉన్నారని చెప్పారు. వారిలో 17 లక్షల 91 వేల మంది సభ్యులు ఇప్పటికే ఈకేవైసీ పూర్తి చేసుకున్నారని, ఇది మొత్తం లబ్ధిదారుల్లో 98.71 శాతమని వెల్లడించారు. జిల్లాలో ఇంకా 23,434 రేషన్ కార్డులకు సంబంధించిన సభ్యుల ఈకేవైసీ పూర్తి కావాల్సి ఉందన్నారు. వీరిలో రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో 13,107 , కొవ్వూరు డివిజన్ పరిధిలో 10,327 కార్డులకు చెందిన లబ్దిదారుల ఈకేవైసీ పెండింగ్‌లో ఉందని వివరించారు. జూన్ 15 లోగా ఈకేవైసీ పూర్తి చేసుకోవాలన్నారు. ఈకేవైసీ పూర్తి కాని వారి వివరాలు అందుబాటులోనే తహసీల్దార్ కార్యాలయంలో, రేషన్ దుకాణాలు, గ్రామ సచివాలయాల వద్ద అందుబాటులో ఉంచాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈకేవైసీ పూర్తి చేయని సభ్యుల వివరాలు తహసీల్దార్లు, వీఆర్వోలు, రేషన్ డీలర్ల ఈపీడీఎస్ లాగిన్లలో అందుబాటులో ఉన్నాయని జాయింట్ కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డు సభ్యులు తమ ఈకేవైసీ స్థితిని వెంటనే తనిఖీ చేసుకుని, పూర్తి చేయని వారు ఆధార్ నెంబర్‌తో సమీప ఫెయిర్ ప్రైస్ (ఎఫ్‌పీ) దుకాణంలో ఇపాస్ యంత్రం ద్వారా ఈకేవైసీ పూర్తి చేసుకోవచ్చన్నారు. అదే విధంగా స్వర్ణ గ్రామస్వర్ణ వార్డు సచివాలయాల్లోని వీఆర్వోలను సంప్రదించి కూడా ఈకేవైసీ పూర్తి చేయించుకోవచ్చు అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిరంతరంగా అందు కోవాలంటే రేషన్ కార్డు సభ్యులందరూ ఈకేవైసీ పూర్తి చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఈకేవైసీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్డీవోలు, తహసీల్దార్లు, పౌర సరఫరాల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో 100 శాతం ఈకేవైసీ పూర్తి చేయడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో చర్యలు చేపడుతున్నారని చెప్పారు.

# "సీఎం తుని పర్యటనకు భద్రతా సమీక్ష"

- **జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, ఇన్చార్జి ఎస్పీ రాహుల్ మీనా**



**తుని (మనసులో మాట) మే 30**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూన్ 1వ తేదీన తుని మండలంలో పర్యటించనున్న నేపథ్యంలో శనివారం చామవరం గ్రామంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, జిల్లా ఇన్చార్జి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాహుల్ మీనా, సీఎం భద్రత అధికారి కృష్ణారావు ఇతర రెవెన్యూ, పోలీస్ అధికారులతో కలిసి ఏఎస్ఎల్ (అడ్వాన్స్డ్ సెక్యూరిటీ లైజనింగ్) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించనున్న ప్రదేశాలన్నిటిని జిల్లా కలెక్టర్, ఎస్పీ, సీఎం భద్రత అధికారులు.. రెవెన్యూ, పోలీస్ ఇతర అధికారులతో కలిసి ప్రతి ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. చామవరం గ్రామంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్, పార్టీ క్యాడర్ సమావేశం వేదిక, ప్రజా వేదిక, స్టాల్స్, పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పింఛను పంపిణీ చేయనున్న లబ్ధిదారుల గృహాన్ని అక్కడ పరిస్థితులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జిల్లా ఇన్చార్జి ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుని మండలం చామవరం గ్రామం పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తి స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందుకు రెవెన్యూ, పోలీస్ ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక మానసిక దృఢత్వానికి పునాది

- **సెట్రాజ్ సీఈఓ ఎస్వీకే కాశీ విశ్వేశ్వరరావు**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 30:**

విద్యార్థులు, యువత క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలని, క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని సెట్రాజ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎస్వీకే కాశీ విశ్వేశ్వరరావు అన్నారు. రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపులను శనివారం సెట్రాజ్ సీఈఓ కాశీ విశ్వేశ్వరరావు, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి డీఎం ఎం శేషగిరి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కే రామచంద్రరావు సందర్శించారు. ఈ సందర్భంగా సమ్మర్ కోచింగ్ క్యాంపుల్లో పాల్గొంటున్న క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్, ఉషు విభాగాల్లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులను కలుసుకుని వారి ప్రతిభను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ఎస్కేవీటీ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్ శిక్షణ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా సెట్రాజ్ సీఈఓ మాట్లాడుతూ ఉషు వంటి ఆత్మరక్షణ క్రీడల్లో బాలికలు అధిక సంఖ్యలో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఇటువంటి క్రీడలు




ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా ఆత్మ విశ్వాసం, ఆత్మస్థైర్యాన్ని కూడా పెంచుతాయని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించడం ద్వారా సమగ్ర వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి డీఎం ఎం శేషగిరి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కే రామచంద్రరావు, కోచ్‌లు, క్రీడాకారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# డీఆర్వో సీతారామ మూర్తి సేవలు అభినందనీయం

- **పదవీ విరమణ అనంతర జీవితం సుఖసంతోషాలతో గడపాలి**
- **మంత్రి కందుల దుర్గేష్**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 30:**



తూర్పు గోదావరి జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) టీ సీతారామమూర్తి గత ఏడాదిన్నర కాలంగా జిల్లా పరిపాలనలో అందించిన సేవలు అభినందనీయమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ కందుల దుర్గేష్ అన్నారు. శనివారం రాజమహేంద్రవరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సాగునీటి సలహా మండలి (ఐఏబీ) సమావేశం అనంతరం వయోపరిమితి కారణంగా పదవీ విరమణ పొందుతున్న డీఆర్వో టీ సీతారామమూర్తిని మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జ్యోతుల నెహ్రూ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ జిల్లా పరిపాలనలో డీఆర్వో సీతారామమూర్తి అంకిత భావంతో విధులు నిర్వహించారని, ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతూ ప్రభుత్వ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఉద్యోగ జీవితంలో ఆయన చూపిన నిబద్ధత, క్రమశిక్షణ ఇతర అధికారులకు ఆదర్శప్రాయమన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలు, ఆనందాలు, కుటుంబ సభ్యుల మధ్య సుఖసంతోషాలతో గడవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ సీతారామమూర్తి సుదీర్ఘ ప్రభుత్వ సేవలో ప్రజల పట్ల సానుకూల దృక్పథంతో పనిచేశారని కొనియాడారు. తన అనుభవాన్ని జిల్లా అభివృద్ధి కార్యక్రమాలకు సమర్థవంతంగా వినియోగించారని తెలిపారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ రెవెన్యూ పరిపాలనలో సీతారామమూర్తి ప్రత్యేక గుర్తింపు పొందారని, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ అధికారిగా మాత్రమే కాకుండా అందరితో సత్సంబంధాలు కలిగి పనిచేసిన వ్యక్తిగా సీతారామమూర్తి గుర్తుండిపోతారన్నారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సేవలో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, పదవీ విరమణ అనంతరం కూడా సమాజానికి తన అనుభవంతో మార్గనిర్దేశం చేయాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రజా ప్రతినిధులు, అధికారులు కలసి డీఆర్వో టీ సీతారామమూర్తిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ వై మేఘా స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య పోరాటాల వేదిక
# సిఐటియు

**కాకినాడ మనసులో మాట మే 30**

1970 మే 30 న ఏర్పడిన సి ఐ టి యి 56 వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం కాకినాడ రూరల్ ఇంద్రపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వాసంశెట్టి చంద్రావు సి ఐ టి యి జెండాను ఆవిష్కరించారు. అనంతరం సి. హెచ్. అజయ్ కుమార్ చంద్రరావులు మాట్లాడుతూ సిఐటియు ఏర్పడిన తర్వాత గత ఐదున్నర దశాబ్దాల కాలంలో సంఘటిత అసంఘటిత సేవా రంగాల్లో కార్మిక సంక్షేమం కోసం స్థానికంగా దేశ వ్యాప్తంగా జరిగిన సమ్మె పోరాటాల్లో సిఐటియు కీలకమైన పాత్ర నిర్వహించిందని వారన్నారు. 1975 లో జరిగిన భారత రైల్వే కార్మికుల సమ్మె నుండి నేటి విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ పరి రక్షణకై జరుగుతున్న పోరాటాలు కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల మున్సిపల్ పంచాయతీ అంగన్వాడి ఆశ తదితర రంగాల కార్మికులకు కనీస వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ ల కోసం జరుగుతున్న ఉద్యమాలకు సిఐటియు అండగా నిలిచిందని వారన్నారు. కార్మికులు వివిధ సంఘాల మధ్య ఐక్యతను సాధించడం లో పాలకవర్గాల దోపిడీకి వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు నిర్వహించడంలో సిఐటియు చారిత్రాత్మకమైన పాత్రను నిర్వహిస్తున్నదని అజయ్ కుమార్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో వీరభద్ర రావు యేసు సత్యనారాయణ సందీప్ కన్నా తదితరులు పాల్గొన్నారు.





# గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- **రాష్ట్ర ఎస్టీ కమిటీ చైర్మన్ సోళ్ల బుజ్జి రెడ్డి**

**రంపచోడవరం, (మనసులో మాట)మే 30**

పోలవరం జిల్లాలోని వివిధ సమస్యల దరఖాస్తులను గిరిజనుల నుండి స్వీకరించి నిబంధన ప్రకారం సమస్యలు పరిష్కారం కొరకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జిరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎస్టీ కమిషన్ వారి క్యాంపు కార్యాలయంలో వివిధ సమస్యల దరఖాస్తులను స్వీకరించే విధంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జిరెడ్డి, ఎస్టీ కమిషన్ మెంబర్లు గొర్లె సునీత, కాకి.లక్ష్మి, కిలో సాయిరాం గ్రివెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని గిరిజనులకు సంబంధించిన వివిధ రకాలైన సమస్యలు నిబంధన ప్రకారం ఎస్టీ కమిషన్ పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మారుమూల ప్రాంతాలలోని గిరిజన గ్రామాలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసే విధంగా కమిటీ తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. వ్యక్తిగతమునకు సంబంధించిన సమస్యలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని వచ్చిన సమస్యల దరఖాస్తులను ఆయా శాఖ అధికారులతో సంప్రదించడం జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలోని గిరిజనులకు సంబంధించిన సమస్యలు మా దృష్టికి తీసుకు వచ్చిన ఎడల పరిష్కారం కొరకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితుల గ్రామాలైన మంటూర్, మడిపల్లి, పినికిలపాడు తదితర ముంపు బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, ల్యాండ్ టు ల్యాండ్ ముంపు బాధిత గిరిజనులకు ప్యాకేజీ 50 మందికి అమలు చేయాలని కుండ్ల సాయిరాం రెడ్డి, రామన్న దొర, స్వప్న కుమారి దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్, ఓ ఎస్ డి కట్ట సాంబయ్య, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారి జె.శంభుడు, సూపరింటెంట్ బి. కిషోర్, సీఎం ఓ బుడమల మంగిరెడ్డి,చక్రధర్,మడకం వర ప్రసాద్ దొర తదితరులు పాల్గొన్నారు.



# రామేశ్వరం మెట్టపై వైయస్సార్ కాంగ్రెస్ ఆందోళన

**పెద్దాపురం (మనసులో మాట) మే 30;**

పెద్దాపురం డివిజన్ రామేశ్వరం మెట్టపై జగనన్న కాలనీ వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు శనివారం నిర్వహించారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేద ప్రజల కోసం రామేశ్వరం మెట్టపై ఇళ్ల స్థలాలను మంజూరు చేయగా, ఆ స్థలాన్ని కార్పొరేట్ సంస్థలకు దార దత్తం చేస్తారా? అంటూ... నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెద్దాపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దవులూరి దొరబాబు మాట్లాడుతూ 11 గ్రామాల పేద ప్రజలకు ఇళ్ల స్థలాలుగా ఇచ్చిన స్థలంలో చెత్తతో విద్యుత్ ఉత్పత్తి చేసే జిందాల్ పరిశ్రమను ఏర్పాటు చేస్తారా అంటూ ప్రశ్నించారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయలు చినరాజప్పపై దొరబాబు తీవ్రంగా ధ్వజమెత్తారు. తక్షణమే పేదల ఇళ్ల స్థలాలను పరిరక్షించాలని దొరబాబు డిమాండ్ చేశారు. పేదల ఇళ్ల స్థలాలు కార్పొరేట్ సంస్థలకు ఎందుకు కట్టబెడుతున్నారో ఎమ్మెల్యే చినరాజప్ప సమాధానం చెప్పాలని దొరబాబు కోరారు. పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు నెక్కంటి సాయి ప్రసాద్, ఆవాల లక్ష్మీనారాయణ,పాగా సురేష్ కుమార్, ఇరుసుమల్ల సాయి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉపకేంద్రం వాడుకలోకి వస్తే
## అయినవిల్లి మండల సర్వ సభ్య సమావేశం

**అయినవిల్లి (మనసులోమాట) మే 30:**

అయినవిల్లి మండలం అయినవిల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న 400 11 కెవి విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణం లో ఉందని అది డిశంబరు నెలలో పూర్తవుతుందని అది వాడుకలోకి వస్తే మండలంలో విద్యుత్ సమస్యలు పూర్తిగా తగ్గుతాయని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం అయినవిల్లి మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి నాగవి జయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ హాజరయ్యారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు వేసవికాలం కాబట్టి మండలంలో లోవోల్టేజ్ విద్యుత్ సమస్యలు అధికంగా ఉన్నాయని వీటి సమస్యలు పరిష్కరించాలని సమావేశం దృష్టి కి తీసుకొచ్చారు. దీనిపై విద్యుత్ ఏఈ సమాధానం ఇచ్చారు. అసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం అయినవిల్లి లో 400 11కెవి విద్యుత్ ఉపకేంద్రాన్ని ఏపి ట్రాన్స్కో సంస్థ నిర్మాణం చేపడుతుందని డిశంబరు నెలలో ఇది వాడుకలోకి వస్తుందని ఆ తరువాత అయినవిల్లి మండలం నిత్యం విద్యుత్ ఉంటుందని ఎటువంటి విద్యుత్ సమస్యలు తలెత్తవని చెప్పారు. ఇటీవల పదవతరగతి పరీక్షలు ఫలితాల్లో మండలం ప్రధమ స్థానం రావడంతో ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ అధికారులను ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అభినంధచారు. అనంతరం అయినవిల్లి మండలంలో పలు పంచాయతీలకు పారిశుధ్యంరిక్షాలు,చెత్తబుట్టలు ఎమ్మెల్యే చేతులమీదుగా పంపిణీ చేసారు. సమావేశం అనంతరం అయినవిల్లలో మారెట్ యార్డ్ స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. దీనిపై చర్యలు తీసుకొని రైతులకు మేలుకలిగేలా చూస్తానని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ హామి ఇచ్చారు.ఈ కార్యక్రమం లోతహాశీల్ధార్ విద్యాపతి,డిప్యూటీ ఎంపిడివో వాణి బెహారా మండలస్తాయి అధికారులు కూటమి నాయకులు ఎంపిటీసిలు పాల్గొన్నారు.



## కచేరిపేటలో ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం

**కాకినాడ (మనసులో మాట) మే 30**

సిఐటియు ఏర్పడి 56 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కాకినాడ కచేరిపేట నందు లక్ష్మీ దాస్ భవన్ ప్రాంగణంలో సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిఐటియు నగర కన్వీనర్ మలకా రమణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాకినాడ జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి జెండా ఆవిష్కరణ చేసి అనంతరం సిఐటియు వ్యవస్థాపక అధ్యక్ష కార్యదర్శులు బీటీ రణధీవే పి.రామ్మూర్తి పర్స సత్యనారాయణ నండూరి ప్రసాదరావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ నగర కోకన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ 1970 మే 30 వ తేది న ఐక్యత పోరాటం నినాదంతో సిఐటియు ఆవిర్భవించి 56 ఏళ్ళు పూర్తి చేసుకుందని పెట్టుబడిదారీ అనుకూల దోపిడీ విధానాలపై సిఐటియు నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఇతర కార్మిక సంఘాలతో ఐక్య పోరాటాలు నిర్వహించడంలో సిఐటియు కీలక పాత్ర పోషిస్తుందన్నారు. నూతన ఆర్థిక విధానాలు 1991 ప్రారంభించిన 36 ఏళ్ల అనంతరం దేశం తెరుకోలేని అప్పుల ఊబిలో కూరుకుపోయి ప్రజల సంపద ఆవిరి అయిపోతుందని ఇదే సమయంలో వేళ్ళ మీద లెక్కపెట్టే బడా పెట్టుబడిదారులైన అదాని అంబానీల వంటి కొద్దీ మంది సంపద విపరీతంగా కేంద్రీకృతం అవుతుందని అందుకు 36 ఏళ్లలో పాలించిన పాలక పార్టీల ఆర్థిక విధానాలే కారణమని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్లు ఈ దోపిడీని మరింత తీవ్రతరం చేయడం కోసమే మోడీ అమలు చేస్తున్నారని దీనికి వ్యతిరేకంగా పోరాటాలకు కార్మికులకు సిద్ధపడాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో కనీస వేతనాన్ని సవరించి 15 ఏళ్లు గడుస్తుందని ధరలకు అనుగుణంగా ఏ రంగంలో పనిచేసే కార్మికుడికైనా కనీస వేతనం 26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిఐటియు నగర కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ రాజేంద్రప్రసాద్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు దడాల పద్మ ఎరుబండి చంద్రావతి చామంతి ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ ఆంధ్రప్రదేశ్ మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చివుకుల వెంకటరావు రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్ రాణి తదితరులు పాల్గొన్నారు.

## బాటసారులకు మంచినీటి సీసాలు పంపిణీ

**కాకినాడ (మనసులో మాట) మే 30**

కడారి సాంబశివరావు భవాని దంపతుల సౌజన్యంతో బాటసారులకు పెన్షనర్ కార్యాలయ సభ్యులచే పంపిణీ చేశారు.ఈ కార్యక్రమములో కె. పద్మనాభం ఇబ్రహీం నరసింహారావు అజిజుల్లా సీతారామ మూర్తి,బి భాస్కరరావు సాజిదా శేషగిరి వరలక్ష్మి పాల్గొన్నారు.



# మురుగు నీటి శుద్ధికి డెడికేటెడ్ ఛానల్ అవసరం

- **మురుగు నీటిని శుద్ధిచేసి ధవలేశ్వరం బ్యారేజీ దిగువ లంకల్లో వదిలేలా..**
- **ఒక డెడికేటెడ్ ఛానల్ నిర్మాణం అవసరం**
- **రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 30:**

రాజమహేంద్రవరం గోదావరి నది కాలుష్యంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటించి రివ్యూ తర్వాత ఓ కదలిక వచ్చిందని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. శనివారం సాగునీటి సలహా మండలి సమావేశం అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ఏపీ పేపర్ మిల్లు కాలుష్యం, రాజమండ్రి నగర, రూరల్ కాలుష్యం, పారిశ్రామిక కాలుష్యం ప్రమాదకరంగా తయారైందని గోరంట్ల చెప్పారు. రాజమండ్రి మురుగు నీటిని శుద్ధిచేసి గోదావరిలో ధవళేశ్వరం బ్యారేజ్ దిగున లంకల్లో వదిలేలా ఒక డెడికేటెడ్ ఛానల్ నిర్మాణం అవసరమని అన్నారు. ఇందు కోసం 440 కోట్ల రూపాయలతో ప్రతిపాదన సిద్ధం చేస్తామన్నారు.



కొన్ని ఎస్టీపీ ప్లాంట్లు నిర్మాణం చేయాల్సి ఉందని మురుగునీరును శుద్ధి చేసి మ్యారేజి దిగువ వదిలితేనే కాలుష్యం నుంచి మోక్షం ఉంటుందని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటించిన తర్వాత కాలుష్యం నియంత్రణకై ఒక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశారన్నారు. గోదావరి లో రాజమండ్రి మురుగునీరు కలవకుండా చూస్తేనే జలజీవన్ మిషన్‌లో రక్షిత మంచి నీటిని ప్రజలకు అందించవచ్చునన్నారు. జల జీవన్ మిషన్‌లో చేపట్టే పథకానికి ఇచ్చిన ఇరిగేషన్ స్థలంపై కొందరు సొసైటీ పేరుతో కోర్టు కెళ్లారని దాని వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు.

**కడియం పేపర్ మిల్ లాకౌట్ ఎత్తివేత పై..**

తూర్పు గోదావరి జిల్లా కడియం బ్రాంచ్ ఏపీ పేపర్ మిల్లులో కొనసాగుతున్న లాకౌట్ ను కొంత మందిని తొలగించి ఎత్తివేస్తున్నట్టు యాజమాన్యం ప్రకటించడంపై మంత్రి కందుల దుర్గేష్, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి సీరియస్ అయ్యారు.

గత నెల 27వ తేదీ నుంచి కడియం ఏపీ పేపర్ మిల్లులో కార్మికుల సమ్మెతో యాజమాన్యం లాకౌట్ ప్రకటించింది. అయితే కార్మిక సంఘాలకు యాజమాన్యానికి అనేక చర్చలు జరిగినప్పటికీ సమస్యలు పరిష్కారానికి యాజమాన్యం ముందుకు రాలేదు. అయినప్పటికీ తాజాగా 59 కాంట్రాక్టు కార్మికులను, వారికి మద్దతు తెలిపినందుకు 11 మంది రెగ్యులర్ కార్మికులను తొలగిస్తూ లాకౌట్ ను ఎత్తివేస్తున్నట్టు యాజమాన్యం ప్రకటించింది. దీనిపై స్పందించిన మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి యాజమాన్యం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలగించిన వారిని కూడా విధుల్లోకి తీసుకుని లాకౌట్ ని ఎత్తివేస్తేనే అంగీకరిస్తామని, లేదంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఎమ్మెల్యే గోరంట్ల హెచ్చరించారు. పేపర్ మిల్లు యాజమాన్యం కార్మికులకు సంబంధించిన వేతనాలు పెంచకపోవటం వారి సమస్యలు పరిష్కరించకపోవడం దారుణమని, యాజమాన్యం వైఖరిని తీవ్రంగా ఖండించారు.



## పెద్దాపురంలో ఎమ్మెల్యే ప్రజా దర్బార్

**పెద్దాపురం (మనసులో మాట ) మే 30:**

పెద్దాపురంలో ఎమ్మెల్యే నిమ్మకాయలు చినరాజప్ప శనివారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ చేపట్టినట్లు ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి ఇప్పటివరకు మొత్తం 1500కు పైగా అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఇళ్ల స్థలాలు, పింఛన్లు, రేషన్ కార్డులు, వివిధ వ్యక్తిగత సమస్యలపై అర్జీలు రావడం జరిగిందన్నారు. శాఖల వారీగా విభజించి, ఆయా అర్జీలపై జిల్లా అధికారుల సహకారంతో చర్యలు చేపడతామని ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. పెద్దాపురం నియోజకవర్గంలో సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

మహానాడు విజయవంతనికి కృషిచేసిన నేతలందరినీ కూడా ఎమ్మెల్యే చినరాజప్ప, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నేతలు రాజా సూరిబాబు రాజు, బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, అడబాల కుమారస్వామి, పడాల వీరబాబు, నూని రామారావు, కాపువరపు కుమార్, గోల్టి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ మాట మార్చేశారు!

- **ఆర్భాటమే తప్ప ఏమీ లేదు**
- **పేపర్ మిల్లు కాలుష్య సమస్యపై చర్యలు తుస్సు**
- **ఈ విషయాన్ని ఆర్పీసీ ముందే చెప్పింది**
- **రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 30:**

గోదావరి నది ప్రక్షాళన అంటూ రెండు రోజుల పాటు రాజమహేంద్రవరంలో హడావిడి చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాటలకు చేతలకు..ఆయన ఆలోచనలకు చాలా వ్యత్యాసం ఉందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పీసీ) వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ అన్నారు. హడావిడి..ఆపై తుస్సు అంతే అని ఎద్దేవా చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. పవన్ కళ్యాణ్ రాజమహేంద్రవరం దాటిన వెంటనే కాలుష్యం పై మాట మార్చటం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పేపర్ మిల్లు రాసాయనిక వ్యర్థాల నుండి గోదావరి జలాలను, ప్రజల ఆరోగ్యాలను కాపాడుతానని నమ్మించిన పవన్ కళ్యాణ్.. 262 పంచాయితీలను మురుగు రహితంగా తీర్చిదిద్దాలి అనటం వెనుక మాయ మోసం ఏమిటో వివరించాలని మేడా డిమాండు చేశారు. పేపర్ మిల్లు తెరిచి వుండగా కాలుష్య రహిత పుష్కరాలు నిర్వహించటం సాధ్యమేనా పవన్ కళ్యాణ్ అని ఆయన ప్రశ్నించారు. ఈ మాత్రం దానికి మా మంత్రి, కలెక్టరమ్మ లపై విరుచుకు పడటం ఎందుకు పవన్ కళ్యాణ్ అని ప్రశ్నించారు. గోదావరి జలాలను శుద్ధి చేయమంటే పంచాయితీల మురుగును శుద్ధి చేస్తానంటావు ఏమిటి పవన్ కళ్యాణ్ ?.. రాజమండ్రిలో మాటలు ఒక విధం గాను, అమరావతిలో మాటలు మరో విధంగా ఉండటానికి కారణం ఏమిటో చెప్పగలరా డిప్యూటీ సీఎం పవన్ అని మేడా ప్రశ్నించారు.



పేపర్ మిల్లు యాజమాన్యం మిమ్ములను కలిసిందా.. మీరే మిల్లు యాజమాన్యంతో మాట్లాడారా ..పవన్ కళ్యాణ్ మాటల్లో పొంతన లేక పోయిందన్నారు. మిల్లు తెరిచి వుండగా కాలుష్య రహిత పవిత్ర పుష్కరాలు నిర్వహించటం జరిగే పని కాదని పవన్ కళ్యాణ్ వంటి మేధావులకు తెలియదా అని ప్రశ్నించారు. కొన్ని మీడియా సంస్థలు సైతం సిగ్గూ ఎగ్గూ లేని వార్తలు వ్రాస్తున్నారు.. సమస్య గోదావరి జలాలది, రాజమండ్రి ప్రజల ఆరోగ్యాలది అయినప్పుడు కాలుష్య రహిత పుష్కరాలు నిర్వహిస్తాం అని ఎలా రోత వ్రాతలు వ్రాస్తున్నారని ఆ ప్రకటనలో మేడా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కనీసం పుష్కరాల్లో నైనా వాస్తవ కథనాలు రాస్తే జర్నలిజం విలువలు కాపాడినవారవుతారని హితవు పలికారు.

# ఏజెన్సీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

- **జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**



**రంపచోడవరం, (మనసులో మాట)మే, 30**

పోలవరం జిల్లాలోని ప్రైవేటు సంస్థలు ఈ ప్రాంత గిరిజన యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ముందుకు రావాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఐటిడిఏ సమావేశ పహాల్లో డ్రోగో ప్రైవేట్ సంస్థ ద్వారా డ్రోన్ పైలెట్ శిక్షణ కొరకు దరఖాస్తులు సమర్పించిన 30 మందిని ఎంపిక చేసి ఉద్యోగ నియామక పత్రాలు పంపిణీ కార్యక్రమానికి పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరైనారు.

ఈ సందర్భంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ డ్రోన్ సాంకేతికత ప్రస్తుతం వ్యవసాయం, సర్వే, విపత్తు నిర్వహణ, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అనేక రంగాల్లో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. భవిష్యత్తులో డ్రోన్ రంగంలో మరిన్ని ఉపాధి అవకాశాలు అందుబాటులోకి రానున్నందున యువత ఈ రంగంలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఉద్యోగం పొందిన అభ్యర్థులు జిల్లా యంత్రాంగం మరియు డ్రోగో సంస్థ కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ సూచించారు.గిరిజన యువతకు ఉపాధి కల్పన డ్రోన్ పైలట్ శిక్షణ మరియు ఉద్యోగ అవకాశాలు నూతనంగా ఏర్పాటైన మన పోలవరం జిల్లాలోని నిరుద్యోగ యువతకు, ముఖ్యంగా 10వ తరగతి పూర్తి చేసిన గిరిజన యువతీ యువకులకు ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం కోసం జిల్లా యంత్రాంగం సంయుక్తంగా ప్రముఖ డ్రోన్ తయారీ సంస్థ అయిన 'డ్రోగో డ్రోన్స్' తో ఒక ప్రత్యేక ఒప్పందాన్ని కుదుర్చుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ఈ వినూత్న కార్యక్రమం ద్వారా జిల్లాలోని 50 మంది గిరిజన యువతకు అత్యాధునిక డ్రోన్ పైలట్ శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నారనీ జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ తెలిపారు. చింతూరు మరియు రంపచోడవరం ప్రాంతాలకు చెందిన 30 మంది గిరిజన యువకులు దరఖాస్తు చేసుకోగా,వారందరికీ ఈరోజు ప్లేస్‌మెంట్ ఆర్డర్లను అందజేయడం జరిగిందనీ ఆయన తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు విజయవాడలో 2 నుండి 3 నెలల పాటు డ్రోన్ పైలట్ కోర్సులో ఉచిత శిక్షణ ఇస్తారనీ ఈ శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న తర్వాత, సదరు కంపెనీలోనే 2 సంవత్సరాల పాటు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించేలా బాండ్ ఒప్పందం ఉంటుందనీ వీరికి నెలకు సుమారు ₹20,700 జీతం) లభించడం జరుగుతుందనీ ఆయన అన్నారు.అదేవిధంగా రాబోయే రోజుల్లో డ్రోన్లకు మరియు డ్రోన్ పైలట్లకు మార్కెట్లో భారీ డిమాండ్ ఉండబోతోందని ఆయన తెలిపారు. ఈ డ్రోన్ జాబ్స్ మొత్తం 50 ఖాళీలు ఉండగా , ఇప్పటి 30 ఖాళీలను భర్తీ చేయడం జరిగిందని , ఇంకా 20 ఖాళీలు ఉన్నాయని అయన పేర్కొన్నారు.ఈ డ్రోన్ పైలెట్ శిక్షణ మరియు ఉద్యోగాలు కొరకు ఆసక్తి గలవారు. కనీసం 10వ తరగతి అర్హత కలిగి,ఆసక్తి ఉన్న జిల్లాలోని గిరిజన యువత ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరియు మిగిలిన ఖాళీల కోసం వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ డ్రోన్ పైలెట్ శిక్షణ పొందిన అనంతరం రాను రాను 25వేల రూపాయల నుండి 30 వేల రూపాయల వరకు జీతం సంపాదించుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ ఎంపికైన డ్రోన్ పైలెట్లకు జూన్ 6వ తారీకు నుండి విజయవాడలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని చదువుకున్న గిరిజన యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా వివిధ రకాలైన స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఆయన అన్నారు. రెండో విడత జూన్ 9 వ తారీకు నుండి మరో 20 మందిని దరఖాస్తు సమర్పించిన డ్రోన్ పైలెట్ ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈరోజు ఉద్యోగ పత్రాలు పొందిన యువతీ యువకులకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి అంబేద్కర్, డ్రోగో స్వచ్ఛంద సంస్థ అధికారి మోహన్ రెడ్డి,ఎస్.కె నజీర్, రవికుమార్,గోవింద్, మండల వ్యవసాయ శాఖ అధికారి కింటుకూరు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు, చిన్నారుల రక్షణ చర్యలపై విస్తృత ప్రచారం

**తాడేపల్లిగూడెం (మనసులో మాట) మే 30:**

మహిళలు, చిన్నారుల రక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తాడేపల్లిగూడెం పట్టణ ఆది ప్రసాద్ తెలిపారు. శనివారం తాడేపల్లిగూడెం జీవీ మాల్ సెంటర్లో మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాల నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ ఆది ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి ఆదేశాల మేరకు డీఎస్పీ విశ్వనాథ్ సూచనలతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రధానంగా ఆపరేషన్ చిన్నారి తల్లి, ఆపరేషన్ దండయాన్ గురించి మహిళలు, చిన్నారులు తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. లైంగిక దాడులు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. చిన్నారులపై లైంగిక దాడులను అరికట్టడానికి ఆపరేషన్ చిన్నారి తల్లి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలపై జరుగుతున్న దాడుల్లో పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు ఉపకరించే 181, 112, 1930, 1098 టోల్ ఫ్రీ నెంబర్లపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల నియంత్రించడానికి పటిష్ఠ చర్యలు చేపట్టామన్నారు. పట్టణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు బాదం శ్రీనివాస్, వెంకటరమణ, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



## 33 శాతం సీట్లు కేటాయింపుపై హర్షం వ్యక్తం చేసిన తెలుగు మహిళలు

**కాకినాడ (మనసులో మాట) మే 30**

మహిళా సాధికారతే తెలుగు దేశం పార్టీ లక్ష్యం అని మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మహిళా రిజర్వేషన్ కు బలమైన పునాది వేసి మహిళా సాధికారతకు బాటలు వేసేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని కాకినాడ స్మాట్ సిటీ నియోజకవర్గ మహిళ నాయకులు మల్లిపూడి నాగ దీపిక తుమ్మల సునీత సుంకర పావని కొపనాతి నాగ కుమారి శనివారం తెలిపారు. పార్లమెంట్ బిల్లుతో సంబంధం లేకుండా తెలుగుదేశం పార్టీ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయించటకు మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు తీసుకున్న నిర్ణయం పై కాకినాడ స్మాట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో బాలాజీ చెరువు సెంటర్ నందు థాంక్ యు సీఎం సర్ కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని థాంక్యూ సీఎం సార్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాకినాడ నగర క్లస్టర్ ఇంచార్జ్ మల్లిపూడి నాగ దీపిక మాట్లాడుతూ మహిళా సాధికారత అనేది మాటల్లో కాకుండా చేతల్లో చూపించిన పార్టీగా తెలుగుదేశం పార్టీ చరిత్రలో నిలిచి పోతుందని మహిళా రిజర్వేషన్లు మహిళలకు ప్రాధాన్యత పేపర్లు ప్రకటనలకే పరిమితం కాకుండా వాస్తవ రూపం దాల్చేలా మహానాడు లో తెలుగుదేశం పార్టీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని మహిళలకు రాజకీయ స్వేచ్ఛ సముచిత స్థానం కల్పిస్తూ తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు తీసుకున్న నిర్ణయం అభినంద నీయమని మహిళలకు గౌరవం అవకాశాలు నాయకత్వం కల్పించే పార్టీ తెలుగు దేశం పార్టీ అని అన్నారు. టీ డి పి మహిళా రాష్ట్ర కార్యదర్శి తుమ్మల సునీత మాట్లాడుతూ.. మహిళలకు ఆస్తి హక్కు కల్పించడం నుండి సామాజికంగా రాజకీయం గా ప్రోత్సహించడం వరకు ప్రతి దశలోనూ తెలుగు దేశం పార్టీ పాత్ర ప్రతి ఆడబిడ్డ మర్చిపోలేనిది అని చట్టసభల్లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తూ మహానాడు లో తీసుకున్న నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతిస్తున్నారని మహిళలు గృహాలకే పరిమితం కాకుండా ప్రజా సేవలో భాగస్వామ్యులయ్యేందుకు ఉజ్వల భవిష్యత్ కల్పించేందుకు తెలుగు దేశం పార్టీ బాటలు వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మల్లిపూడి నాగ దీపిక సుంకర పావని తుమ్మల సునీత కలగా శివరాణి గుజ్జు దుర్గ బంగారు సూర్యావతి కోపనాతి నాగ కుమారి వడిసెల దాలమ్మ నల్లూరు తులసి పలివెల లక్ష్మి ముత్యాల రాణి పొంగా సత్య చింతలపూడి భవాని కుసుమ కుమారి వీరంరెడ్డి వెంకటలక్ష్మి మూగు చిన్ని బుర్ర అప్పలనరసమ్మ చెక్క సత్యవతి బుంగా నూకాలమ్మ కోడూరి నీలిమ రామలక్ష్మి రమాదేవి రవణమ్మ జగదాంబ రమాదేవి కలగా సువర్ణ వల్లపు మంగ తదితరులు పాల్గొన్నారు



## లారీ ఢీకొని వివాహిత మృతి

- **మరొకరికి తీవ్ర గాయాలు**

**రౌతులపూడి (మనసులో మాట), మే 30:**



మండలంలోని శృంగవరం గ్రామం సమీపంలో లారీ ఢీకొని వివాహిత మహిళా మృతి చెందింది మరొకరికి తీవ్ర గాయాలయ్యాయని స్థానికులు చెప్పన్నారు. సంఘటన స్థలాన్ని రౌతులపూడి సబ్ ఇన్స్పెక్టర్ జి వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శృంగవరం గ్రామానికి చెందిన ఎలమంచిలి అమ్మాజీ భర్త సత్యనారాయణ ఎలమంచిలి చక్రవేణి భర్త ఏసుబాబు ఇద్దరు మహిళలు ఒక శుభకార్యానికి వెళ్లడానికి బస్సు కోసం రాగా క్వారీ లారీ ఢీకొని తీవ్రంగా గాయపడ్డారాని . వైద్య చికిత్స నిమిత్తం కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్ తరలించగా ఎలమంచిలి అమ్మాజీ మృతి చెందిందని ఎస్సై వెంకటేశ్వర తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

# జలధార పనుల్లో అలసత్వం సహించం

- జలధార-జలహారతి కార్యక్రమంలో అవకతవకలకు పాల్పడితే సస్పెన్షన్ తప్పదు

**ఏలూరు, మే 30(మనసులో మాట)**



జిల్లాలో జలధార జలహారతి కార్యక్రమంలో అవకతవకలకు పాల్పడితే సస్పెన్షన్ తప్పదని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు.కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశమందిరంలో శనివారం జలధార జలహారతిలో పోలవరం నియోజకవర్గంలోని ఏడు మండలాలు, చింతలపూడి నియోజకవర్గం చింతలపూడి, టి.నర్సాపురం మొత్తం తొమ్మిది మండలాలు మండలాలు వారీగా పనుల ప్రగతిపై జిల్లా కలెక్టరు సమీక్ష అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరు వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో జలధార జలహారతి కాల్వలు, చెరువులలో పూడికతీత పనులను సక్రమంగా చేపట్టడంలేదని తన దృష్టికి వచ్చిందన్నారు. ఎంపిడిఓలు, డ్వామా, ఇరిగేషన్ అధికారులు పనులు నిబంధనల మేరకు పూర్తి అయ్యాయా లేదా అన్నది పరిశీలించకుండా, కేవలం 6 అంగుళాలు పూడికతీత పనులను కూడా పనులు పూర్తి అయినట్లుగా చూపిస్తున్నారన్నారు. కనీసం 2 అడుగుల మేర పూడికతీత తీస్తేనే వాటిలో నీటినిల్వ సామర్ధ్యం గతం కన్నా పెరుగుతుందని, జలధార కార్యక్రమం ఉద్దేశ్యం నెరవేరుతుందని, అధికారులు ఆ దిశగా పనిచేయాలన్నారు. జలధార జలహారతి కార్యక్రమంలో నిర్లక్ష్యం, అలసత్వం వ్యవహరిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటివరకు చేపట్టిన పనులలో తక్కువ స్థాయిలో పూడికతీత పనులు గుర్తించి వాటిల్లో నిబంధనలతో నిర్దేశించిన మేరకు పూడికతీసి తరవాతే మాత్రమే పనులు పూర్తిచేసి నివేదిక సమర్పించాలన్నారు. కొన్ని మండలాలు లక్ష్యాలు సాధించుటలో వెనుకబడి ఉన్నారని, పద్ధతి మార్చుకోవాలని లేదంటే సస్పెండు చేస్తానని జిల్లా కలెక్టరు హెచ్చరించారు. జలధార జలహారతి పనులు నాణ్యత ప్రమాణాలను పాటించాలని, నాణ్యత లోపిస్తే విజిలెన్స్ శాఖా ద్వారా తనిఖీలు ఉంటాయని హెచ్చరించారు. పనులు పూర్తయిన అనంతరం సంబంధిత డ్వామా, ఇరిగేషన్ సిబ్బంది, ఎంపిడిఓ లు ధృవీకరించి నివేదికలు పంపాలన్నారు. పనుల నాణ్యతలోపిస్తే సంబంధిత అధికారులను బాధ్యులను చేస్తానన్నారు.జిల్లాలో జలధార జలహారతి కార్యక్రమంలో చేపట్టిన పనులు జూన్ 15వ తేదీ నాటికి నూరుశాతం పనులను పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. జూన్ రెండవ వారం వర్షాలు ప్రారంభం కానున్న దృష్ట్యా, కురిసిన ప్రతీ నీటి బొట్టును పరిరక్షించుకునేందుకు పనులు త్వరితగతిన పూర్తి చెయ్యాలని అన్నారు. పనులు ప్రారంభించక ముందు, పనులు పురోగతిలో ఉన్నప్పుడు, పూర్తి ఐన తరవాత ఫోటోలు తీసి ఆన్లైన్ లో అప్లోడ్ చెయ్యాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. మంజూరైన పనులలో ఇంకా ప్రారంభించని పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. గ్రామాల్లో జలధారజలహారతి కార్యక్రమంలో ద్వారా చేపట్టేందుకు అర్హత కలిగిన అన్నిపనులు గుర్తించి పనులను ప్రతిపాదించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



## మెగా డీఎస్సీ పై వైసీపీ ఆరోపణలు పూర్తిగా అవాస్తవం

- ఎమ్మెల్సీ పేరాభత్తులు రాజశేఖర్

**కాకినాడ (మనసులో మాట) మే 30**

మెగా డీఎస్సీ విషయం లో వైసీపీ నేతలు విష ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్ శనివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులను మోసం చేసిన వైసీపీకి డీఎస్సీ పై మాట్లాడే హక్కు లేదన్నారు. ఐదేళ్లలో వైసీపీ పాలలో ఒక డీఎస్సీ కూడా నిర్వహించ లేదని ఆయన మండిపడ్డారు. ఉపాధ్యాయులను అవమానించిన వైసీపీ నేతలు ముందుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల్లో అపోహాలు అలజడి సృష్టించడానికి ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. వైసీపీ జగన్ మోహన్ రెడ్డి అధికారం లో ఉన్నప్పుడు ఒక డీఎస్సీ పోస్ట్ ఇచ్చిన జాడే లేదని ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ అంటూ నిరుద్యోగులకు యువతని మోసం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. టీచర్లు తమ హక్కుల కోసం ధర్నా చేస్తే తప్పుడు కేసులు పెట్టి అరెస్టులు లాఠీ చార్జిలు చేసిన చరిత్ర సృష్టించారని పెరభత్తులు అక్షేపించారు. అంతేకాక టీచర్లను బ్రాందీ షాపు దగ్గర డ్యూటీలు కూడా వేశారని ఆయన గుర్తు చేసారు . కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే డీఎస్సీ నిర్వహించి ఎక్కువ టీచర్ పోస్టు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని ఎమ్మెల్సి పేరాభత్తుల రాజశేఖర్ తెలిపారు.

## ప్రజాసమస్యల పరిష్కారం లక్ష్యం

- ఎమ్మెల్యే వేగుళ్ళ

**మండపేట (మనసులో మాట) మే 30**

ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే లక్ష్యం గా పనిచేస్తున్నామని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట పట్టణ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు నిర్వహించారు. హౌస్సింగ్ కు సంబంధించిన 84 ఫిర్యాదులు వచ్చాయి. విద్యుత్ శాఖ కు సంబంధించిన ఐదు ఫిర్యాదులు వచ్చాయి. పొల్యూషన్ కు సంబంధించిన రెండు అర్జీలు, భూ వివాదం పై ఫిర్యాదు వచ్చింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ మండపేట నియోజక వర్గంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా తను ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ప్రతి సమస్య సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పరు.తన కార్యాలయం వద్ద పలు సమస్యలు వివరించడానికి వచ్చిన ప్రజల వద్ద కు ఆయనే నేరుగా వెళ్లి వారి సమస్యలను పూర్తిగా శ్రద్ధ గా విని వారికి భరోసా ఇచ్చారు.



## ఏ పి మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్ కన్సెప్ట్ ఎంతో ప్రయోజనకరం




- ఎమ్మెల్సీ కర్రి పద్మ శ్రీ

**కాకినాడ (మనసులో మాట) మే 30**

వ్యాపార పరంగా అభివృద్ధి చెందేందుకు వెండర్స్ డెవలప్మెంట్ ప్రోగ్రాం చిన్న తరహా వ్యాపార సంస్థలకు ఎంతగానో దోహద పడుతుందని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ పేర్కొన్నారు. స్థానిక పిఆర్ గవర్నమెంట్ డిగ్రీకాలేజ్ (అటానమస్ ) లో శనివారం నిర్వహించిన వర్క్ షాప్ కి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ పాల్గొని కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిన్న తరహా వ్యాపార సంస్థల ప్రతినిధులు పాల్గొని వర్క్ షాప్ ను జయప్రదం చేశార.ఈ సందర్భంగా కర్రీ పద్మ శ్రీ మాట్లాడుతూ ఏపీ మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ అనే కాన్సెప్ట్ తో వ్యాపారంలో అభివృద్ధి పరచుకోవడం లో మెలకువలను అవగాహన కల్పించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా నిర్వహిస్తున్న ఏపీ ఎంఎస్ఎమ్ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఏపీ ఎంఎస్ఎమ్ఈ టూల్, సి ఐ టి డి ప్యూటీ డైరెక్టర్ వెంకటకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రం లో 75 ఈవెంట్ల ను నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా పదో ఈవెంట్గా ఈరోజు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. రెండు రోజులు పాటు నిర్వహించే ఈ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ను క్రయ విక్రయ దారులకు ఒక వేదికను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో వికాస ప్రాజెక్టు డైరెక్టర్ లచ్చారావ్ కుటీర పరిశ్రమ నిర్వాహకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మారుమూల గిరిజన గ్రామాలలో 'జన్ మన్' కార్యక్రమం ద్వారా విద్యుత్తు వెలుగులు

**ఏలూరు, మే, 30(మనసులో మాట)**

విద్యుత్ సౌకర్యం లేని మారుమూల గిరిజన గ్రామాలకు తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ అధికారులు విద్యుత్ వెలుగులు తీసుకువచ్చారు. ప్రధానమంత్రి జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (పీఎం జె ఏ ఎన్ ఎం ఏ ఎన్) పథకం లో బాగంగా కుక్కునూరు మండలంలోని రావి గూడెం పంచాయతీ లోని చీపురు గూడెం గ్రామంలో 65 లక్షల రూపాయలతో 13 కే డబ్ల్యు మరియు బండారు గూడెం గ్రామం లో 12 కె డబ్ల్యూ సోలార్ ఓ ఎఫ్ ఎఫ్ గ్రిడ్ ఏర్పాటుచేసి అక్కడ ఉన్న 85 ఆదివాసి కుటుంబాలకు తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ విద్యుత్ సౌకర్యం కల్పించారు.ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఏలూరు సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ పి.సాల్మన్ రాజు కుక్కునూరు మండలం చీపురుగూడెం లో సోలార్ ఓ ఎఫ్ ఎఫ్ గ్రిడ్ ను ప్రారంభించారు. ఇప్పటివరకు విద్యుత్ వెలుగులు ఎరుగని ఆ మారుమూల గిరిజన గ్రామాల ప్రజలు తమ గ్రామాలకు పిఎం జన్ మన్ పథకం ద్వారా విద్యుత్ సౌకర్యం అందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి లకు తమ కృతజ్ఞతలు తెలియజేసారు.

# నిజాయితీకి నిలువెత్తు సాక్ష్యం...

- రూ.20 లక్షల బంగారు నగల బ్యాగ్ దొరికినా... ఆశపడకుండా యజమానికి అప్పగించిన ఏడిద యువకుడు

**మండపేట (మనసులోమాట) మే, 30**

నిజాయితీకి నిలువెత్తు రూపంగా నిలిచారు ఏడిద గ్రామానికి చెందిన నామాల లక్ష్మణ కుమార్. ఈ నెల 24 సాయంత్రం సీతానగరానికి చెందిన పెరిచర్ల శ్రీలేఖ కుటుంబంతో శుభకార్యానికి వెళ్తూ ఆటోలో రూ.20 లక్షల విలువైన బంగారు ఆభరణాల బ్యాగ్‌ను పోగొట్టుకున్నారు. అదే బ్యాగ్ దేవుడు కాలనీ సమీపంలో లక్ష్మణ కుమార్ కి లభించింది. బ్యాగ్‌లోని ఆధార్ కార్డు ఆధారంగా యజమానురాలిని గుర్తించి, కుటుంబ సభ్యుల కు సమాచారం అందించారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండపేట మండలం ఏడిద సీతానగ రం గ్రామానికి చెందిన గాదిరాజు కృష్ణం రాజు కుమార్తె పేరిచర్ల శ్రీ లేఖ కుటుంబ సభ్యులు ఈ నెల 24 న మల్కిపురం మండలం లక్కవరం గ్రా మానికి తమ బంధువులు ఇంటికి ఒక ఆటోలో వెళుతుండగా మార్గ మధ్యలో బంగారు ఆభరణా లతో ఉన్న వారి బ్యాగ్ పడిపోయింది. పి. గన్నవ రం మండలం, గంటి గ్రామం వెళ్లి చూసుకోగా బ్యాగ్ కనిపించకపోయే సరికి వెంటనే వెనుతిరిగి చుట్టూ వెతుక్కుంటూ రాగా ఆ బ్యాగ్ దొరకలే దు. మండపేట రూరల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ పి దొరరాజు ఆధ్వర్యంలో మండపేట రూరల్ ఎస్ ఐ, ప్రత్యేక బృందం గాలింపు చేపట్టారు. ఏడిద గ్రామానికి చెందిన నామాల లక్ష్మణ్ కుమార్ ఆ బ్యాగ్ తనకు ఏడిద గ్రామం లోని మార్గ మధ్యలో దొరికిందని తన నిజాయితీ చాటుకున్నారు.



మండపేట రూరల్ సి ఐ దొర రాజు, ఎస్ ఐ వి. కిషోర్ సమక్షంలో బ్యాగ్‌ను క్షేమంగా అప్పగించా రు. ఎలాంటి ఆశకు పోకుండా నగలు తిరిగిచ్చిన లక్ష్మణ కుమార్‌ను పోలీసులు, స్థానికులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు. సిఐ దొర రాజు మాట్లాడుతూ.. ఇలాంటి నిజాయితీపరులు సమా జానికి ఆదర్శమన్నారు. లక్ష్మణ కుమార్ చేసిన పని యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ ఘటనతో ఏడిద గ్రామం పేరు మరోసారి మారుమోగింది.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సేవా కార్యక్రమాలు అభినందనీయం

- కట్టుంగ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం సందర్శించిన జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి

**కొత్తపేట (మనసులో మాట )మే 30**

అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం మండలం కట్టుంగ గ్రామంలో వడలి, బమిడిపాటి రూరల్ డెవలప్మెంట్ చారిటబుల్ ట్రస్ట్ వడలి భద్రరావు ఆధ్వర్యంలో గౌతమి నేత్రాలయం ప్రముఖ వైద్య సిబ్బందిచే నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి సందర్శించా రు. ఈ శిబిరాన్ని ఏపీ స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ మద్దూరి సుబ్బారావు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం ఎంతో గొప్ప సామాజిక సేవ అని కొనియాడారు. కంటి సంబంధిత సమస్యలను ముందుగానే గుర్తించి



తగిన చికిత్స అందించడం ద్వారా ప్రజల ఆరోగ్యా న్ని కాపాడవచ్చని పేర్కొన్నారు.

# హైవేపై యువకులు బైక్ తో వీరంగం

- వృద్ధుడికి తీవ్ర గాయాలు

**అమలాపురం( మనసులోమాట) మే30:**

రోడ్లపై బైక్ స్టంట్లు, అతివేగం (రాష్ డ్రైవింగ్) అమా యకుల ప్రాణాల మీదకు తెస్తోంది. అమలాపురం ముమ్మిడివరం జాతీయ రహదారిపై శనివారం అటువంటి ఘటనే ఒకటి చోటుచేసుకుంది.స్థానికు లు తెలిపిన వివరాల ప్రకారం.. ఇద్దరు యువకులు FZ బైక్ (నెంబర్: AP40 DC 5669) పై అమలా పురం వైపు వస్తూ రోడ్డుపై తీవ్ర వీరంగం సృష్టించా రు.బైక్‌ను ఇష్టమొచ్చినట్టు మెలికలు తిప్పుతూ, కేకలు వేస్తూ, అతివేగంతో స్వైరవిహారం చేశారు. ఈ క్రమంలోనే ఎదురుగా వస్తున్న ఒక వృద్ధుడిని వారి బైక్ బలంగా ఢీకొట్టింది. దీంతో ఆ వృద్ధుడికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో సదరు పెద్దాయ నకు తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదం జరిగిన వెంటనే ఘటనా స్థలంలో రక్త స్రావం అధికమవ డంతో స్థానికులు ఆందోళన చెందారు.వెంటనే స్పందించి వారు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. తీవ్రంగా గాయపడిన వృద్ధుడిని ప్రథమ చికిత్స అనంతరం అమలాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హైవేపై యువకులు బైక్ స్టంట్ల పై స్థానికుల ఆగ్రహం వ్యక్తంచేసా రు. యువకుల నిర్లక్ష్యపు డ్రైవింగ్‌పై స్థానికులు తీవ్రంగా మండిపడ్డారు. "రోడ్లపై ఇలాంటి వారు కేకలు వేస్తూ, బైక్ స్టంట్లు చేస్తూ వెళ్తుండడం వల్ల నిబంధనల ప్రకారం జాగ్రత్తగా వెళ్లే అమాయకు లు కూడా బలవుతున్నారని ఇలాంటి ఘటనలపై పోలీసులు తీవ్రంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలసిన రాజ్యసభ సభ్యుడు సానా

**కాకినాడ (మనసులో మాట) మే 30**

కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్‌ను రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశం లో జిల్లాలో రాజ్యసభ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్ర మాలపై ఆయన చర్చించారు.అనంతరం జూన్ 1 వ తేది న తునిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు పర్యటన నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్‌తో కలిసి రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు తునికి వెళ్లారు.

# కుడ్య చిత్రాల పరిరక్షణకు చర్యలు తీసుకోండి

**పిఠాపురం, (మనసులో మాట) మే 30:**

పట్టణ సుందరీకరణలో భాగంగా గోడలపై వేసిన కళా చిత్రాలను పరిరక్షించాలని కోరుతూ విశ్వ హైందవ పరిషత్ నాయకులు మున్సిపల్ కమిషనర్ నామ కనకారావుకు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విశ్వ హైందవ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు డి. వెం కటేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి వేయించిన సాంస్కృతిక పెయింటింగ్‌లపై కొందరు పోస్టర్లు, ప్రకటనలు అంటిస్తూ పట్టణ అందాన్ని దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళా చిత్రాలు ఉన్న గోడలపై పోస్టర్లు వేసే వారిపై నిఘా ఉంచి, ని



బంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం పట్టణ అధ్యక్షుడు కొండేపూడి శివ నారాయణ పాల్గొన్నారు.

## జూన్ 1న 2.55 లక్షల మందికి

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

**ఏలూరు, మే, 30(మనసులో మాట)**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామజిక పెన్షన్ల పంపిణీ జిల్లాలో జూన్ 1వ తేదీ ఉదయం ఉదయం 7 గంటల నుండి ప్రారంభం అవుతుంది అని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలి యజేసారు.ఏలూరు జిల్లా లో జూన్ నెలలో 2,55,816 మంది ఫించన్ దారులకు 113.29 కోట్ల రూపాయిలు పంపిణీ చేయడం జరుగుతుంది. జిల్లా లో ఫించన్ లు పంపిణీ 1 వ తేదీన 100 శాతం పంపిణీ చేయుటకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధి కారులను ఆదేశించారు. అనివార్య కారణం ల చేత 1 వ తేదీన తీసుకోని వారికి 2వ తేదీ న పంపిణీ చేయడం జరుగుతుందన్నా రు. జిల్లా లో 4959 మంధి సచివాలయ మరియు ఇతర ప్రభుత్వ సిబ్బంది తో ఫించనల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పింఛను పొందేందుకు పింఛను దారులు వారి సంబంధిత ఇళ్లలో జూన్,1వ తేదీన అందుబాటులో ఉండేలా ముందస్తు సమాచారం అందించాలని, సచివాలయ సిబ్బంది ద్వారా ఉదయం 7.00 గంటల నుండి పించను పంపిణి జరిగే విధముగా చర్యలు తీసుకో వాలని డిఆర్డిఏ పీడీ విజయలక్ష్మి ని కలెక్టర్ ఆదేశించారు.

# ఉపాధి అవకాశాలపై అవగాహన వేదిక

- ఆదివారం గొల్లపాలెంలో ప్రత్యేక సదస్సు ఎంపీడీవో జే. రాంబాబు

**కాజులూరు, (మనసులో మాట) మే 30**



కాజులూరు మండలం లోని మహిళలకు ఉపాధి అవకాశాలపై అవగా హన కల్పించేందుకు ఆదివారం గొల్లపాలెం గ్రామంలోని తిరుమల ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేక అవగాహన సదస్సు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరు గుతుందని మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) జే. రాంబాబు తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీడీవో రాంబాబు ఒక ప్రకటనలో తెలుపుతూ మహిళలకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏ ఏ రంగాల్లో ఉపాధి అవకాశాలు ఉన్నాయో తెలియజేసి వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి కల్పిం చేందుకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

ఈ అవగాహన సదస్సు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదస్సులో ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, మహిళల కు మార్గదర్శనం చేయనున్నారు. స్వయం ఉపాధి రంగాల్లో ఆసక్తి ఉన్న మహిళలు ఈ కార్యక్రమంలో హాజరుకావాలని ఆయన కోరారు. సదస్సుకు హాజరయ్యే అభ్యర్థుల కోసం రిజి స్ట్రేషన్ ప్రక్రియను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మండలంలోని అన్ని గ్రామాల మహిళలు, పెద్ద సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంపీడీవో జే. రాంబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శులు వెల్ఫేర్ అసిస్టెంట్లు గ్రామాల్లోని మహిళల కు అవగాహన కల్పించి ఈ సదస్సుకు హాజరు అయ్యేలా చేయాలని ఆయన ఆదేశించారు.

## తణుకులో ఐపీఎల్ ఫైనల్ హంగామా

- **భారీ స్క్రీన్‌పై ఐపీఎల్ లైవ్**

**తణుకు (మనసులో మాట) మే, 30:**



స్థానిక యువత, క్రికెట్ అభిమానుల కోసం తణుకులో ఐపీఎల్ 2026 ఫైనల్ మ్యాచ్ భారీ లైవ్ స్క్రీనింగ్ ఏర్పాటు కానుంది.
గుజరాత్ టైటాన్స్ , రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరగబోయే ఈ ఉత్కంఠభరిత పోరును ఉమ్మడిగా వీక్షించేందుకు తగిన ఏర్పాట్లను తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ చేశారు.
ఈ మేరకు నియోజకవర్గ యువతకు, విద్యార్థులకు, క్రీడా ప్రేమికులకు ఆయన ప్రత్యేక ఆహ్వానం పలికారు. మే 31, ఆదివారం సాయంత్రం గం 7:30 ల నుండి మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారం ప్రారంభం కానుంది. హౌసింగ్ బోర్డ్ కాలనీలోని శివాలయం బ్రిడ్జ్ సమీపంలో ఉన్న 'బాక్స్ క్రికెట్ గ్రౌండ్స్' వేదిక కానుంది. "యువత శక్తి... తణుకు గర్వం!" అనే నినాదంతో, స్నేహితులతో కలిసి క్రికెట్ పండుగను ఎంజాయ్ చేయాలని ఎమ్మెల్యే కోరారు. నియోజకవర్గ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## పుష్కర ఏర్పాట్లపై అధికారుల సమీక్ష సమావేశం



**మండపేట (మనసులో మాట) మే 30**

మండల కేంద్రం స్థానిక కపిలేశ్వరపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పుష్కర స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మహేష్ ఆదేశాల మేరకు పుష్కరములు 2027 సంబంధించి అన్ని ప్రభుత్వ శాఖల వారీగా తీసుకుంటున్న చర్యలు విషయమై శనివారం సమీక్ష సమావేశము నిర్వహించారు.
కపిలేశ్వరపురం మండలంలో మొత్తం 9 పుష్కర ఘాట్లుగా గుర్తించినట్లు, వాటిలో తాతపూడి,కపిలేశ్వరపురం ,పెద కోరుమిల్లి, చిన్న కోరుమిల్లి,వాకతిప్ప నారాయణలంక,కేదార్లంక,అద్దంకివారిలంక లలో అన్ని C క్యాటగిరీకి చెందినట్లు,ఈ ఘాట్లను ఆధునీకరణ చేయుటకు ప్రతిపాదనలు పంపించామని గౌతమి గోదావరి హెడ్ లైట్స్ హెడ్వర్క్స్ అధికారులు తెలిపారు.
పంచాయతీరాజ్ శాఖ మండలంలోని గ్రామాల పుష్కర ఘాట్లకు సంబంధించి భక్తులు చేరు ఘాట్లకు ఆయా పంచాయతీ రోడ్లను నిర్మాణము, పటిష్టతలకు ప్రతిపాదనలు పంపడమైనదని పంచాయతీరాజ్ అధికారులు ఈ సమీక్ష సమావేశాలు వివరించారు.
ఆర్ అండ్ బి శాఖకు కు సంబంధించి ముఖ్యమైన రోడ్లకు అభివృద్ధి కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఘాట్ల వద్ద బారికేడ్స్ ఏర్పాటు,శానిటేషన్, లైటింగ్, షామియానాలు పంచాయతీ తదితర భక్తులకు ఏర్పాట్లు,

**త్రాగునీరు, బయో టాయిలెట్ ఏర్పాటు,**

దేవదాయ శాఖ చే పిండ ప్రధానములు సంబంధించిన పురోహితులను నయామకం,ఆదేవిధంగా ఘాట్లకు సమీపంలో ఉన్న ప్రతి దేవాలయం వద్ద భక్తులు సౌకర్యార్థం త్రాగునీరు, క్యూ లైన్ల వద్ద బారికేడ్స్ ఏర్పాటుకు సభలో చర్చించారు.
ఈ సమావేశము లో కపిలేశ్వరపురం మండల తాహసిల్దార్ జి.శ్రీనివాస్ , ఎంపీడీవో బానోజిరావు పంచాయతీ రాజ్,ఇరిగేషన్, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన





**కాకినాడ (మనసులో మాట) మే 30**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూన్ 1 వ తేదిన కాకినాడ జిల్లా తుని మండలం చామవరం గ్రామంలో నిర్వహించనున్న పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు వేగవంతమయ్యాయి.ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తుని ఎమ్మెల్యే యనమల దివ్యతో కలిసి పర్యటన ఏర్పాట్లను అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు.
ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా నిర్వహించ నున్న పేదల సేవలో ప్రజా వేదిక కార్యక్రమం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ అలాగే పార్టీ క్యాడర్ సమావేశం విజయవంతంగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లపై రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం చామవరంలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఇన్‌చార్జ్ ఎస్పీ రాహుల్ మీనా ముఖ్యమంత్రి భద్రతా విభాగం అధికారులు వివిధ శాఖల ఉన్నతాధికారులు సమావేశం లో పాల్గొని భద్రతా ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు . ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం లబ్ధిదారులకు మరింత చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావేదిక కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కార మార్గాలు చూపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.
అనంతరం వేదిక నిర్మాణం సభా ప్రాంగణం పార్కింగ్ ప్రాంతాలు ప్రజల రాకపోకలకు సంబంధించిన ఏర్పాట్లు తాగునీరు వైద్య సదుపాయాలు ట్రాఫిక్ నిర్వహణ భద్రతా చర్యలను రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు స్వయంగా పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో తుని ఎమ్మెల్యే యనమల దివ్య జిల్లా స్థాయి అధికారులు సీఎం సెక్యూరిటీ బృందం ప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

**పిఠాపురం (మనసులో మాట), మే 30:**



ఇటీవలే సామర్లకోట రోడ్డు ప్రమాదంలో మరణించిన యు.కొత్తపల్లి గ్రామ నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం తరఫున మంజూరైన రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం చెక్కులను శనివారం బాధితులకు అందజేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పాడా పీడీ డాక్టర్ ఎన్.వి. శివరామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో పిఠాపురం నియోజకవర్గం జనసేన ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, జిల్లా జనసేన అధ్యక్షుడు తుమ్మల బాబు, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, ఓదూరి కిషోర్ లు కలిసి ఈ చెక్కులను మృతుల కుటుంబ సభ్యులకు శనివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ, ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల విద్యాభ్యాసానికి మరియు వారి భవిష్యత్తుకు జనసేన పార్టీ పూర్తి అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యు కొత్తపల్లి మండల నాయకులు డా. జ్యోతుల శ్రీనివాస్, తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, వేగిశెట్టి సూర్య నిఖిల్, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్లు మొగలి అప్పారావు, సూరిశెట్టి జయకృష్ణ, దానం లాజర్ బాబు, పెంకే జగదీష్, కంచర్ల భవాని శంకర్, వంక కొండబాబు, మార్కెట్ కమిటీ చైర్మ, స్థానిక ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతి

- **కాజులూరు**



పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతి
కాజులూరు మండలంలో పనిచేస్తున్న ఐదుగురు పంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్ త్రీ నుండి గ్రేడ్ టూ పంచాయతీ కార్యదర్శి లుగా పదోన్నతి లభించింది. కోలంక పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న చంద్రశేఖర్ , శీల పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న హేమాదేవి ,బంధనపూడి పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న రవికుమార్ ,సలపాక పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న శివకుమార్ మంజీరు పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న శ్రీనివాస్ లకు పదోన్నతి లభించింది వీరు వారం రోజుల్లో గ్రేడ్ టూ పంచాయతీ కార్యదర్శులుగా ఇతర మండలాల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు .

# కాకినాడలో ఆపరేషన్ క్లీన్ స్వీప్





**కాకినాడ (మనసులో మాట) మే 30**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు కాకినాడ నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారి అయిన జిల్లా కలెక్టర్ సూచనల మేరకు కాకినాడ నగరాన్ని పరిశుభ్రంగా స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ తెలిపారు. శనివారం ఉదయం స్థానిక బాలాజీ చెరువు సెంటర్ వద్ద నిర్వహించిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని కాకినాడ నగరంలోని మూడు డివిజన్ పరిధిలోని పారిశుద్ధ్య పనులను నిర్వహించే విధంగా సుమారు 150 మంది సానిటరీ సిబ్బందితో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం లో కూటమి నాయకులు పాల్గొని మూడు డివిజన్లో ని పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకు వచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరాన్ని స్వచ్ఛ కాకినాడగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.కాకినాడ నగరం లోని ప్రధాన డ్రైనేజీల్లో ఇప్పటికే పెద్ద ఎత్తున సిల్ట్ తొలగింపు పనులు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీల సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు . అయితే ప్రజలు డ్రైనేజీల్లో చెత్త వేయడం వల్ల నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి భారీ వర్షాల సమయంలో నగరంలోని పలు ప్రాంతాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

అందువల్ల ప్రతి పౌరుడు పారిశుద్ధ్య నిర్వహణలో భాగస్వామి కావాలని ఇంటి వద్దనే తడి చెత్త పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని సూచించారు. ప్రజల సహకారం తోనే కాకినాడ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం సాధ్యమవు తుందని ఆయన చెప్పారు. పరిశుభ్రత వ్యర్థాల నిర్వహణ డ్రైనేజీల నిర్వహణ అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని అన్ని సర్కిళ్ల లో కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృద్వీ చరణ్ శానిటేషన్ సూపర్వైజర్ నాయుడు కూటమి నాయకులు కార్పొరేషన్ అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గంజాయి నిర్మూలనే లక్ష్యం: సీఐ

**రంపచోడవరం( మనసులో మాట, )మే 30:**



పోలవరం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆధ్వర్యంలోఅడ్డతీగల సర్కిల్ పరిధిలో గంజాయి నిర్మూలనతో పాటు మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు సీఐ తెలిపారు. గంజాయి వినియోగాన్ని సమూలంగా అరికట్టేందుకు ప్రభుత్వం, పోలీసు శాఖ సంయుక్తంగా కొత్త విధానాలను అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు.

గంజాయి సేవించిన వారిని గుర్తించేందుకు ఇటీవల ప్రత్యేక రాపిడ్ టెస్ట్ కిట్లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించారు. ప్రెగ్నెన్సీ టెస్ట్ తరహాలో పనిచేసే ఈ కిట్ ద్వారా మూత్ర నమూనాలను పరీక్షించి ఫలితాలు తెలుసుకుంటారు. పరీక్షలో కేవలం 'C' గుర్తు మాత్రమే కనిపిస్తే గంజాయి వినియోగించినట్లు (పాజిటివ్) నిర్ధారించి, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. 'C', 'T' గుర్తులు రెండూ కనిపిస్తే నెగిటివ్‌గా పరిగణిస్తారని వివరించారు.

కొత్తగా గంజాయి అలవాటు పడిన వ్యక్తులను గుర్తిస్తే వారికి కౌన్సెలింగ్ నిర్వహించి, అవసరమైతే పోలీసుల పర్యవేక్షణలో ఉంచి వ్యసనం నుంచి బయటపడేలా చర్యలు చేపడతామని చెప్పారు. అడ్డతీగల పోలీస్ స్టేషన్‌కు 25 రాపిడ్ టెస్ట్ కిట్లు కేటాయించగా, ఇప్పటివరకు నిర్వహించిన మూడు పరీక్షల్లోనూ నెగిటివ్ ఫలితాలే వచ్చినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో గంజాయి విక్రయాలు, వినియోగం ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టనున్నట్లు సీఐ పేర్కొన్నారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రజలు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇదే సమయంలో మహిళలపై వేధింపులు, లైంగిక దాడులు, ఇతర మహిళా సంబంధిత నేరాల విషయంలో ఎలాంటి రాజీ లేకుండా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. మహిళల భద్రతకు భంగం కలిగించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమాజంలో శాంతిభద్రతలు కాపాడేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు

# వైఎస్సార్సీపీ బీసీ సెల్ అధ్యక్షుడిగా నీలపాల

- **పలువురు అభినందనలు**

**తాళ్లరేవు (మనసులో మాట) మే 30:**

వైఎస్సార్సీపీ తాళ్లరేవు మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా నీలపాల శ్రీనివాస్ ఎంపికైనట్లు పార్టీ మండల అధ్యక్షుడు కాదా గోవిందకుమార్ తెలిపారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాలతో శ్రీనివాస్ ఎంపికైనట్లు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నియామకపత్రం అందిందన్నారు. జి. వేమవరం పంచాయతీ రాయమెరక గ్రామానికి చెందిన నీలపాల శ్రీనివాస్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారని తెలిపారు. శ్రీనివాస్ ఈ పదవికి ఎంపిక కావడంపట్ల ముమ్మిడివరం నియోజకవర్గం వైఎస్సార్సీపీ కోఆర్డినేటర్ పొన్నాడ వెంకట సతీష్ కుమార్, పార్టీ సీఈసీ సభ్యుడు పితాని బాలకృష్ణ, జడ్పీటీసీ సభ్యుడు దొమ్మేటి



సామ్యూల్ సాగర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

## ప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించాలి



- **ఎస్సై ఎం. మోహన్ కుమార్**

**కాజులూరు (మనసులో మాట) మే 30**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని గొల్లపాలెం ఎస్సై ఎం. మోహన్ కుమార్ కోరారు. శనివారం కాజులూరు మండలంలోని కోలంక శివారులో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న పలువురిని గుర్తించి జరిమానాలు విధించారు. అలాగే వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఎస్సై మోహన్ కుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. యువత ముఖ్యంగా రహదారి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్టు వినియోగించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. అధిక వేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కా ర ణ మ వు తు న్నా య ని చెప్పారు. ప్రజల ప్రాణాలను కాపాడడమే పోలీసుల లక్ష్యమని, అందుకే తరచూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొని వాహనదారులకు రోడ్డు భద్రతపై సూచనలు అందించారు. ఈ తనిఖీల్లో ఏఎస్ఐ మురళి కృష్ణ ,సిబ్బంది సత్తిబాబు, శేఖర్ , నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం



**కోటనందూరు (మనసులో మాట) మే 30**

కోటనందూరు లో మండల సిఐటియు అధ్యక్షుడు ముక్కుడుపల్లి బాబురావు,కార్యదర్శి షేక్ పద్మ ల ఆధ్వర్యంలో 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగినవి. ఈ సందర్భంగా సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మిక వర్గం కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం హక్కుల సాధన కోసం నిరంతరము పోరాడుతున్న సంఘం సిఐటియు అని, 1970 మే 30వ తేదీన ఐక్యత పోరాటం అనే నినాదంతో కార్మిక వర్గ సమస్యల పరిష్కారమే ధ్యేయముగా సిఐటియు ఆవిర్భవించడం జరిగిందని అన్నారు. రాబోయే రోజులలో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయాలు, ఆశా వర్కర్లు, పంచాయతీ కార్మికులు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

## 4 లేబర్ కోడ్స్ రద్దు కోసం పోరాటం ఉధృతం చేస్తాం



**కాకినాడ (మనసులో మాట) మే 30**

పోరాటాల వేగుచుక్క సిఐటియు 57వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి మధ్య గేటు వద్ద ఉన్న సిఐటియు జండా స్థూపం దగ్గర సిఐటియు జెండాను శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు విజయ్ కుమార్, మెస్ వర్కర్స్ యూనియన్ నాయకులు అనపర్తి ఏడుకొండలు ఎగరవేశా. ఈ కార్యక్రమానికి అధ్యక్షత సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలకా వెంకటరమణ వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1970 మే 30 తేదీన భారత దేశంలో సిఐటియు ఐక్యత పోరాటం అనే నినాదంతో అవిర్భవించిందని నేటికీ 57 వసంతాలలోకి అడుగుపెడుతుందని అన్నారు. సిఐటియు ఏర్పడిన నాటి నుంచి కార్మిక వర్గం మధ్య ఐక్యత కార్మిక సంఘాల మధ్య ఐక్యత తీసుకురావడం కోసం కార్మిక హక్కుల సాధన కోసం నిరంతరం అలుపులేని పోరాటాలు ఎన్నో చేస్తుందని భవిష్యత్తులో కూడా కార్మిక హక్కులు సాధించుకోవడానికి మరిన్ని పోరాటాలు చేస్తుందని అన్నారు. 57వ ఆవిర్భావ దినోత్సవ స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని పోరాటం మరింత ఉధృతం చేస్తుందని అన్నారు. అవసరమైతే చలో ఢిల్లీ అయినా వెళ్లి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి నాలుగు లేబర్ కోడ్స్ రద్దు కోసం పోరాటం చేస్తుందని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో కనీస వేతనాల సాధన కోసం మరిన్ని పోరాటాలు సాగిస్తుందన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ పరిశ్రమల్లో కనీస వేతనాల సవరణ 2011లో చేసిందని నాటి నుంచి నేటి వరకు అదే వేతనాలకు కార్మికులు పనిచేస్తున్నారని ఈ 15 ఏళ్ల కాలంలో ధరలు విపరీతంగా పెరిగినా వేతనాలు మాత్రం పెంచలేదని తక్షణమే కనీస వేతనాల సవరణ చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఏళ్ల తరబడి ఏ హక్కులు లేకుండా బానిసలుగా పనిచేస్తున్నారని వెంటనే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను అందర్నీ రెగ్యులర్ చేయాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ కోసం పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ వంటి ధరలు తగ్గించాలని భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేయడానికి సిద్ధపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కాకినాడ నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు మేడిశెట్టి వెంకటరమణ రమణమ్మ మంగ శేషు రవి తలుపులమ్మ సోమరాజు శ్రీను బాలరాజు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

## కోటనందూరు సర్పంచ్ అభ్యర్థిగా కొరుప్రోలు కృష్ణ గెలుపునకు సహకరించండి

- **మాజీ మంత్రి దాడిశెట్టి రాజా**

**కోటనందూరు (మనసులో మాట)మే 30**

కోటనందూరు వైకాపా సర్పంచ్ అభ్యర్థిగా కొరుప్రోలు కృష్ణ స్థానిక ఎన్నికలలో పోటీ చేస్తారని కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, బూతు లెవెల్ ఏజెంట్లు ఏకతాటిపైకి వచ్చి గెలుపుకు సహకరించాలని మాజీ మంత్రి దాడిశెట్టి రాజా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇప్పటినుండి ప్రజలతో మమేకమై సత్సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని, సర్పంచ్ గా కృష్ణ ని గెలిపించి బహుమతిగా ఇవ్వాలని గ్రామ వైసీపీ క్యాడర్ ను కోరారు

# ఐపీఎల్ ఫ్యాన్ పార్క్‌లో అభిమానుల సందడి

- **కాకినాడలో భారీ ఎల్ఈడీ స్క్రీన్లపై ప్రత్యక్ష ప్రసారాలు**
- **ఉచిత ప్రవేశంతో ప్రత్యేక వినోద కార్యక్రమాలు**

**కాకినాడ (మనసులో మాట) మే 30**



కాకినాడ నగరంలో నిర్వహిస్తున్న ఐపీఎల్ 2026 ఫ్యాన్ పార్క్‌కు క్రికెట్ అభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. బీసీసీఐ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ ఫ్యాన్ పార్క్ కార్యక్రమాన్ని కాకినాడకు తీసుకువచ్చిన రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు కి అభిమానులు యువత కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. సాధారణంగా టైర్2 నగరాల్లో మాత్రమే నిర్వహించే ఈ భారీ స్పోర్ట్స్ ఈవెంట్‌ను కాకినాడలో నిర్వహించేందుకు ఆయన చేసిన కృషి అభినందనీయమని పలువురు తెలిపారు . భారీ ఎల్ఈడీ స్క్రీన్లపై మ్యాచ్‌ల ప్రత్యక్ష ప్రసారాలు ఏర్పాటు చేయడంతో అభిమానులు స్టేడియంలో కూర్చొని మ్యాచ్ చూస్తున్నట్టే అనుభూతిని పొందుతున్నారు. ప్రవేశాన్ని పూర్తిగా ఉచితంగా ఉంచడం మ్యాచ్‌లతో పాటు సంగీత కార్యక్రమాలు ఫుడ్ స్టాల్స్, ఐపీఎల్ మర్చండైజ్ స్టాల్స్, వివిధ వినోదాత్మక కార్యక్రమాలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. చిన్నారుల నుంచి యువత వరకు పెద్ద ఎత్తున హాజరై ఉత్సాహంగా సందడి చేస్తున్నారు. రాజస్థాన్ రాయల్స్ గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగిన మ్యాచ్ సందర్భంగా ఫ్యాన్ పార్క్ అభిమానులతో కిక్కిరిసిపోయింది. అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ అభిమాన జట్లకు మద్దతుగా హర్షధ్వానాలు చేశారు. సాయంత్రం చల్లని వాతావరణంలో కుటుంబ సభ్యులు యువత చిన్నారులు కలిసి మ్యాచ్‌ను ఆస్వాదిస్తూ ప్రత్యేక ఉత్సాహాన్ని ప్రదర్శించారు. దాదాపు 8000 పైగా క్రీడాభిమానులు భారీ ఎల్ఈడి స్క్రీన్ పై మ్యాచ్ ఆస్వాదించారు.ప్రతి ఫోర్ సిక్స్‌కు అభిమానుల కేరింతలతో ఫ్యాన్ పార్క్ మార్మోగి పోయింది. ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ ఫ్యాన్ పార్క్‌కు హాజరై అభిమానులతో కలిసి పెద్ద ఎల్ఈడీ స్క్రీన్‌పై మ్యాచ్‌ను వీక్షించారు. క్రికెట్ పట్ల యువతలో ఉన్న ఆసక్తిని అభినందిస్తూ ఇటువంటి కార్యక్రమాలు నగరంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు. అభిమానులు ఆయనతో సెల్ఫీలు దిగుతూ ఉత్సాహం వ్యక్తం చేశారు. ఈ ఫ్యాన్ పార్క్ ద్వారా చిన్న పట్టణాల్లో కూడా ఐపీఎల్ సంబరాలను తీసుకెళ్తూ స్టేడియానికి వెళ్లలేని అభిమానులకు అదే తరహా అనుభూతిని అందించడం గొప్ప ప్రయత్నమని క్రికెట్ అభిమానులు అభిప్రాయపడుతున్నారు. కాకినాడలో ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు

- **పోలీసులకు జనసేన ఫిర్యాదు**
- **సోషల్ మీడియాలో అవమానకర వీడియోలపై తక్షణ చర్యలకు డిమాండ్**

**పిఠాపురం, (మనసులోమాట )మే 30:**



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్‌పై సోషల్ మీడియా వేదికగా అనుచిత, అవమానకర వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పిఠాపురం జనసేన నాయకులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మణికుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఎక్స్ (ట్విట్టర్) సామాజిక మాధ్యమంలో ఒక నిర్దిష్ట ఖాతా ద్వారా పవన్ కళ్యాణ్‌ను అవమానపరిచే విధంగా, రాజకీయ విద్వేషాలను రెచ్చగొట్టేలా వీడియోలను రూపొందించి ప్రచారం చేస్తున్నారని నాయకులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు పార్టీ శ్రేణులు, అభిమానుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజమని, కానీ వ్యక్తిత్వ హననానికి పాల్పడితే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఈ తప్పుడు ప్రచారానికి కారణమైన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యుడు ఓదూరి కిషోర్, పట్టణ ఉపాధ్యక్షుడు బాలిపల్లి అనిల్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు పెంకే జగదీష్, కంచర్ల భవాని శంకర్, మాజీ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ బాలిపల్లి రాంబాబు, కొండేపూడి శివ, చెక్కపల్లి వినయ్, మొగిలి రాజా తదితర నాయకులు పాల్గొన్నారు.

# తణుకులో కొనసాగుతున్న వేసవి విజ్ఞాన తరగతులు

**తణుకు, (మనసులో మాట) మే, 30:**

విద్యార్థులు వ్యాకరణాన్ని సక్రమంగా నేర్చుకోవడం ద్వారా తప్పులు లేని ఇంగ్లీషు వాక్యాలను వ్రాయడంతో పాటు మాట్లాడగలుగుతారని రిటైర్డ్ ఆంగ్ల భాష అధ్యాపకులు కోట రామ ప్రసాద్ తెలిపారు.

స్థానిక అమరవీరుల భవనంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణా తరగతుల మూడో రోజు కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా కోట రామ ప్రసాద్ విద్యార్థులకు ఆంగ్ల వ్యాకరణంపై శిక్షణ ఇచ్చారు.



విద్యార్థులకు చెస్ ఆట మెళకువలను, గణిత సమస్యల సాధనలో ఉపయోగపడే పద్ధతులను వివరించారు. అలాగే ఒరిగామి కళలో భాగంగా కాగితంతో వివిధ ఆకృతులను తయారు చేసి చూపించడంతో పాటు విద్యార్థులతో వాటిని తయారు చేయించారు. చిత్రలేఖనం, పెయింటింగ్‌లలో శిక్షణ అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం, పెయింటింగ్ లలో పోటీలు నిర్వహించారు. వాతావరణం కొంత చల్లబడిన నేపథ్యంలో శిక్షణా శిబిరాన్ని మరో రోజు పొడిగించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారంతో శిబిరం ముగుస్తుందని తెలిపారు.

శిబిరానికి హాజరైన విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతరులకు నిర్వాహకులు బిస్కెట్లు,త్రాగునీరు, జామపండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థినీ విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

## కేఓ అగ్రహారంలో సేంద్రీయ వ్యవసాయంపై అవగాహనా సదస్సు



**కోటనందూరు (మనసులో మాట) మే 30**

కోటనందూరు మండలం కే ఓ అగ్రహారం గ్రామంలో నాసా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలోని రైతులకు, ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు శిక్షణ ఇచ్చారు. ద్రవ జీవామృతం తయారీ విధానం మరియు ఘన జీవామృతం తయారీ విధానం ప్రత్యక్షంగా చేసి రైతులకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. ఫీల్డ్ కోఆర్డినేటర్ B. స్వర్ణలత, న్యాచురల్ ఫార్మింగ్ లీడ్ ఫార్మర్స్ కాపారపు అప్పారావు, అల్లు నాగేశ్వరరావు మరియు ఎన్ ఆర్ ఇజి ఎస్ సిబ్బంది శివకృష్ణ గ్రామ పెద్దలు ప్రకృతి వ్యవసాయరైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ద్రవ జీవామృతం తయారు చేసే విధానము ఈ క్రింది విధంగా తెలియజేశారు.

**ద్రవ జీవామృతం తయారు చేడానికి కావలసినవి.**

200 డ్రమ్ము - 200 లీటర్లు నీళ్లు
దేశీ ఆవు పేడ - 3 కిలోలు
దేశీ ఆవు మూత్రం - 3 లీటర్లు
బెల్లం - 2 కిలోలు
శనగపిండి / ఏదైనా పప్పు పిండి - 1 కిలో
పుట్టమన్ను - 1 కిలో

**తయారుచేయు విధానము:**

200 లీటర్ల ప్లాస్టిక్ డ్రమ్‌లో నీరు పోయాలి.
ఆవు పేడను బాగా కలపాలి.
ఆవు మూత్రం కలపాలి.
బెల్లాన్ని నీటిలో కరిగించి పోయాలి.
శనగపిండి కలపాలి.
పుట్టమట్టిని ఆ నీటిలో కలపాలి
ఆ మిశ్రమ ద్రావాన్ని నీడలో ఉంచి ఉదయం సాయంత్రం కర్రతో కలపాలి. వారం 10 రోజుల్లో ద్రవజీవామృతం తయారవుతుందని తెలియజేశారు.

ప్రయోజనాలు నేలలో సూక్ష్మ జీవుల సంఖ్య పెరుగుతుంది, మొక్కల వేర్ల పెరుగుదల మెరుగుపడుతుంది.
పోషకాల లభ్యత పెరుగుతుంది.
రసాయన ఎరువుల అవసరం తగ్గుతుంది.
దిగుబడి మరియు నాణ్యత మెరుగుపడతాయి

## ఇక 24 గంటల్లోనే జనన మరణ ధృవీకరణ పత్రాలు: కమిషనర్



**పిఠాపురం, (మనసులో మాట) మే 30:**

పిఠాపురం మున్సిపాలిటీలో ప్రజలకు త్వరితగతిన సేవలు అందించేందుకు బిడ్డ పుట్టిన 24గంటలలోపు జనన ధృవపత్రాన్ని, ఎవరైనా మరణించిన 24 నుండి 48 గంటలలోపు మరణ ధృవపత్రాన్ని జారీ చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు తెలిపారు. శనివారం మున్సిపల్ కౌన్సిల్ హాల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సేవలు ప్రజలకు వేగంగా అందాలంటే ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది, శ్మశాన వాటికల కాటికాపరులు పూర్తి వివరాలను సేకరించి, డేటా ఎంట్రీ నమోదు కోసం మున్సిపాలిటీకి తక్షణమే అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ వైద్యులు, శానిటరీ మేస్త్రీలు, శ్మశాన వాటిక వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# లోకేష్ నిర్ణయానికి హర్షం వ్యక్తం చేసిన మహిళలు






**అనపర్తి ( మనసులో మాట ),మే 30:**

తెలుగుదేశం పార్టీ మహిళలకు అధిక ప్రాధాన్యం కల్పిస్తుంది అనడంలో ఏ మాత్రం సందేహం లేదని, నారా లోకేష్ నిర్ణయమే అందుకు నిదర్శనమని అనపర్తి నియోజకవర్గ మహిళా నాయకులు అన్నారు. అనపర్తి నియోజకవర్గం కేంద్ర ప్రాంతమైన అనపర్తి గ్రామంలో తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. చట్టసభల్లో ఎన్నో సంవత్సరాలుగా చర్చకు మాత్రమే పరిమితమైన మహిళా రిజర్వేషన్ అంశాన్ని, పార్టీ స్థాయిలో అమలు చేస్తూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని మహానాడు వేదికగా ప్రకటించిన నిర్ణయాన్ని మహిళలు స్వాగతించారు. ఈ సందర్భంగా మహిళా నాయకులు మాట్లాడుతూ మహిళలకు రాజకీయంగా మరింత ప్రాధాన్యత కల్పించే దిశగా ఈ నిర్ణయం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మహిళలకు సముచిత స్థానం కల్పించాలనే ఆలోచనతో తీసుకున్న ఈ నిర్ణయం వల్ల మహిళల్లో కొత్త ఉత్సాహం నెలకొంటుందని తెలిపారు. అనపర్తిలో సమావేశమైన తెలుగు దేశం పార్టీ మహిళా నాయకులు, "మహిళలకు మాటల్లో కాదు. అవకాశాల్లో భాగస్వామ్యం కల్పిస్తున్న నాయకుడు నారా లోకేష్" అంటూ హర్షం వ్యక్తం చేశారు. పార్టీ అభివృద్ధిలో మహిళల పాత్రను మరింత బలోపేతం చేసే ఈ నిర్ణయం భవిష్యత్తులో మహిళా నాయకత్వానికి దారి చూపుతుందని అభిప్రాయపడ్డారు. మహానాడు వేదికగా ప్రకటించిన ఈ 33 శాతం రిజర్వేషన్ నిర్ణయం మహిళా సాధికారతకు నాంది పలుకుతుందని, మహిళల రాజకీయ ప్రస్థానానికి ఇది మైలురాయిగా నిలుస్తుందని మహిళా నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లమిల్లి మహాలక్ష్మి, నల్లమిల్లి సుమేగా రెడ్డి, కర్రి శేషారత్నం, ఏఎంసీ చైర్మన్ జుత్తుక సూర్యకుమారి, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ప్రారంభమైన చిల్డ్రన్స్ క్లబ్ సమ్మర్ క్యాంప్

- **ఆట పాటలతో అలరించిన చిన్నారులు.**
- **జూన్ 5వ తేదీ వరకు నిర్వహణ.**



**తాళ్లరేవు (మనసులో మాట) మే 30:**

తాళ్లరేవు చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేసవి వినోదం, విజ్ఞానం అందించేందుకు నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ శుక్రవారం ప్రారంభమైంది. రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు మందాల గంగ సూర్యనారాయణ, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావు, జడ్పిటిసి సభ్యులు దొమ్మేటి సామ్యూల్ సాగర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆట పాటలతో సందడి చేశారు. ప్రారంభానికి వచ్చిన నాయకులు కూడా పిల్లలతో ఆడుతూ పాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అందరూ బెలూన్లు గాలిలోకి వదిలి శిబిరాన్ని ప్రారంభించారు. వచ్చే నెల జూన్ 5వ తేదీ వరకు వారం రోజులు పాటు నిర్వహించే ఈ సమ్మర్ క్యాంప్ ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. వేసవి సెలవులు సందర్భంగా పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ శిబిరం దోహదపడుతుందని వక్తలు అన్నారు. పాటలు డాన్స్ తో పాటు స్పోకెన్ ఇంగ్లీష్, స్పెషల్ తెలుగు, వ్యాసరచన, నీతి కథలు, బొమ్మల తయారీ, డ్రాయింగ్ పై శిక్షణ, క్రికెట్ వాలీబాల్ కబడ్డీ వంటి క్రీడలు వివిధ అంశాలలో పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. చిన్నారులలో ఆసక్తిని పెంచడానికి మ్యాజిక్ షో కూడా నిర్వహిస్తామని క్లబ్ ప్రతినిధులు తెలిపారు. జూన్ 5వ తేదీ ముగింపు సభ జరిపి ఈ శిబిరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ఆయా విభాగాల వారి బహుమతులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు అతిలి బాబురావు, లయన్స్ క్లబ్ ప్రతినిధి చోడే శ్రీనివాస్, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు పట్టా ఆదినారాయణ వర్మ, ఐసిడిఎస్ చినబాబు, చిట్టూరి చలపతి, వాతాడి శివ, ఎండియూడబ్ల్యూఏ అధ్యక్షులు కన్నీడి వెంకటరమణ, ప్రజా సంఘాల నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, వల్లు రాజబాబు, క్లబ్ ప్రతినిధులు గుత్తుల మల్లేశ్వరరావు, వెదురు పావులూరి నాని, పాలిక శ్రీనివాస్, పులపకూర కృష్ణ, తణుకు రాంబాబు, చిట్టి తల్లి, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్ల నిర్మాణానికి స్థల పరిశీలన

**అనపర్తి (మనసులో మాట) మే 30:**

అనపర్తి బస్టాండ్ వద్ద ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మరుగుదొడ్ల నిర్మాణానికి స్థలాన్ని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనపర్తి నుండి అటు కాకినాడ, రాజమండ్రి వెళ్ళు ప్రయాణీకుల రద్దీ "స్త్రీ శక్తి" పథకం ప్రారంభించిన తరువాత పెరగడం జరిగిందన్నారు. ప్రయాణికులు సౌకర్యార్థం గ్రామ పంచాయతీ నిధులతో ఇక్కడ మరుగుదొడ్ల నిర్మాణం చేయడం జరుగుతుంది. ప్రయాణికులకే కాదు ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చిన కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేయడానికి చేయడానికి ముందుంటుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి టౌన్ కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## సర్ పేరుతో వైసిపీ ఓట్లు తొలగిస్తారు జాగ్రత్త



- **మాజీ మంత్రి, జిల్లా వైసీపీ అధ్యక్షుడు దాడిశెట్టి రాజా**

**కోటనందూరు(మనసులో మాట) మే 30**

సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పేరుతో వైసిపి ఓట్లు తొలగించి 2029 ఎన్నికల లో గెలుపు కోసం కూటమి ప్రయత్నిస్తుందని బూత్ లెవెల్ ఏజెంట్లు అప్రమత్తం గా ఉండాలని కాకినాడ జిల్లా వైసీపీ అధ్యక్షుడు మాజీ మంత్రి దాడిశెట్టి రాజా హెచ్చరించారు. కాకినాడ జిల్లా, కోటనందూరు మండల పర్యటనకు వచ్చిన రాజా జగన్నాధపురం, భీమవరపుకోట, కోటనందూరు గ్రామాలలో పర్యటించి బూత్ లెవెల్ ఏజెంట్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి రాజా మాట్లాడుతూ రాబోవు స్థానిక ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలని ప్రజా సమస్యలపై స్పందించి ప్రజలకు చేరువగా ఉండాలని అన్నారు. ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్ లు ఓటర్ లిస్టులు పట్ల అవగాహన కలిగి ఉండాలని, అధికారులు ఓట్లు తొలగించడానికి ప్రయత్నిస్తే ప్రతిఘటించాలని తెలియజేశారు. జూన్ 12వ తేదీన జరిగే వెన్నుపోటు దినం కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

డీఎస్సీ నియామకాల్లో అవకతవకలు జరిగాయని కొన్ని ఉద్యోగాలు అమ్ముకున్నట్లు కొంతమంది పరీక్షలు రాయకుండా ఇచ్చారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో 1లక్షా 34 వేల ఉద్యోగాలు పారదర్శకంగా ఇచ్చామని అన్నారు. వాలంటీర్లకు 10 వేలు జీతం ఇచ్చి వాడుకుంటామని తెలియజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆ విషయం ఎక్కడ ప్రస్తావించలేదని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ మహానాడు పేరుతో స్టంట్లు చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని కావున వైసిపి కార్యకర్తలు నాయకులు అందరూ జగన్ ప్రభుత్వంలో చేసిన పనులు ప్రజలకు వివరించగలిగితే స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించవచ్చని తద్వారా 2029 ఎన్నికల్లో గెలుపు సునాయాసం అవుతుందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం వైసిపి నాయకులను, కార్యకర్తలను, ఇబ్బందులకు గురిచేస్తుందని 2029 మేము అధికారులకు వచ్చిన తర్వాత అంతకు పదింతలు ఇబ్బందులకు గురిచేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లగుడు శ్రీనివాస్, చింతకాయల చినబాబు, గొర్లి రామ చంద్రరావు, వెలగా వెంకట కృష్ణాజీ, వేముల రాజబాబు, కొరుప్రోలు కృష్ణ, లంక ప్రసాద్, లంక కృపానందం, నల్లమిల్లి గోవిందు, వత్సవాయి నారాయణ మూర్తి రాజు, తోలెం విజయ్, ముక్కుడుపల్లి బాబురావు, ఉల్లూరి శ్రీను, ఏడిద రవికుమార్, బూత్ లెవెల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు



## రెండు నెలల్లో అందుబాటులోకి హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల : ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

- **ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో కేంద్ర నిధుల విడుదల**
- **ఉప్పాడలో పనుల పరిశీలన**



**పిఠాపురం, (మనసులో మాట) మే 30:**

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో ఉప్పాడలో నిర్మాణంలో ఉన్న ప్రతిష్ఠాత్మక స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ సంస్థ మరో రెండు నెలల్లో పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుందని కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన సంబంధిత శాఖ అధికారులు, జనసేన నాయకులతో కలిసి ఇన్స్టిట్యూట్ ప్రాంగణాన్ని సందర్శించి నిర్మాణ పనుల ప్రగతిని పరిశీలించారు. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రూ. 12 కోట్ల వ్యయంతో 5.01 ఎకరాలలో ఈ ఇన్స్టిట్యూట్ నిర్మాణం చేపట్టామని, గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నిధులు నిలిచిపోయి పనులు ఆగిపోయాయని ఎంపీ విమర్శించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను కలిసి విజ్ఞప్తి చేయడంతో పెండింగ్ నిధులు విడుదలై పనులు మళ్లీ వేగం పుంజుకున్నాయని ఎంపీ వివరించారు. ఇప్పటికే 98 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన అంతర్గత పనుల కోసం అవసరమైన రూ. 2 కోట్ల అదనపు నిధులను కూడా త్వరలోనే విడుదల చేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని పేర్కొన్నారు. పొన్నాడలో ఇప్పటికే ఏర్పాటైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్‌తో పాటు ఈ హోటల్ మేనేజ్‌మెంట్ సంస్థ కూడా నియోజకవర్గ యువతకు ప్రపంచ స్థాయి ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, ప్రభుత్వ అధికారులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ కు దూరంగా ఉండండి భవిష్యత్తును కాపాడుకోండి: ఎస్పీ రాహుల్ మీనా

**అమలాపురం(మనసులోమాట) మే30:**





డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అమలాపురంలో "డ్రగ్స్ వద్దు" అనే అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ రాహుల్ మీనా యువతను ఉద్దేశించి మాట్లాడారు. డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించిన ఎస్పీ, యువత తమ భవిష్యత్తును పణంగా పెట్టవద్దని సూచించారు. మాదకద్రవ్యాల వ్యసనం వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబాలు, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని చెప్పారు. గంజాయి వినియోగం, అక్రమ రవాణాపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారని, ముందుగా పరీక్షలు నిర్వహించి అనంతరం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చట్టాలు కఠినంగా ఉన్నందున యువత విలువైన జీవితాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. "గంజాయి రహిత సమాజమే మా లక్ష్యం" అంటూ పోలీసులు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలు, ముఖ్యంగా యువత సహకరించాలని కోరారు. పోలీసు అధికారులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ టి ఏస్ ఆర్ కే ప్రసాద్,పట్టణ సీఐ వీరబాబు ,రూరల్ సీఐ ప్రశాంత్ జిల్లా పోలీసు అధికారులు , ఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు .

## ఉపాధి కూలీలకు కంబాల సౌజన్యంతో మజ్జిగ పంపిణీ





**గోకవరం (మనసులో మాట), మే 30 :**

విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ1 కంబాల శ్రీనివాసరావు సౌజన్యంతో గోకవరం మండలం తంటికొండ గ్రామంలోని ఉపాధి కూలీలకు రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, సిబ్బంది శనివారం మజ్జిగను పంపిణీ చేశారు. ప్రస్తుత ఎండలు విపరీతంగా మండుతున్న తరుణంలో ఉపాధి కూలీలకు దాహార్తి తీర్చడానికి కంబాల శ్రీనివాసరావు మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆయన అదుబాటులో లేక పోవడంతో ఆయన తరుపున రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామసేన సభ్యులు మాట్లాడుతూ కంబాల శ్రీనివాసరావు అమెరికాలో ఉన్నపటికీ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయన్నారు. ఏ నాయకుడు కూడా చేయని విధంగా మూడు నియోజకవర్గాల్లో సొంత నిధులతో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, సిబ్బంది బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, నెల్లి శ్రీను, శేషగిరి, సూర్య ప్రకాష్, వీరబాబు, సాయి, అభి తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని రెండు రోజుల్లో పూర్తి చేయాలి

**ఏలూరు, మే , 30(మనసులో మాట)**



జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని 48 గంటలలోగా పూర్తిచేవలసిందేనని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లాలో జనగణన కార్యక్రమం ప్రగతిపై శనివారం సాయంత్రం తహసీల్దార్లు, రెవిన్యూ అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భముగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జనగణన ను నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేయవలసిన బాధ్యత తహసీల్దార్లదేనాని, నిర్దేశించిన లక్ష్యాలను సాధించని అధికారులపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.ప్రస్తుతం చేస్తున్న జనగణనను 2011 జనాభా వివరాలతో పోల్చి చూడాలని, అధిక సంఖ్యలో హెచ్చు, తగ్గులు ఉన్న ప్రాంతాలలో గణన కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. శాశ్వత వలసదారులు సక్రమంగా నమోదు చేయాలనీ , చనిపోయిన వారి వివరాలను నిబంధనల మేరకు డాకుమెంట్స్ పరిశీలించి తొలగించాలన్నారు. రాష్ట్ర, జిల్లా సరిహద్దు ప్రాంతాలలో జనగణనలో ఎన్యూమరేటర్లు జాగ్రత్తగా గణన చేయాలన్నారు. ఎట్టిపరిస్థితులలోనూ జనగణన ప్రక్రియను వెంటనే పూర్తిచేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

## బైక్ అదుపుతప్పి చెరువులో పడి యువకుడు మృతి

- ఎస్సై వెంకటేష్

**పిఠాపురం, (మనసులో మాట ) మే 30:**

యు కొత్తపల్లి మండలంలోని పాత ఇసుకపల్లి సమీపంలోని మలుపు వద్ద బైక్ అదుపుతప్పి చెరువులో పడిపోవడంతో ఒక యువకుడు మృతి చెందగా, మరో ఇద్దరు గాయపడినట్లు సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్ తెలిపారు. ముగ్గురు యువకులు బైక్‌పై అన్నవరం నుండి కోనపాపపేట, మూలపేట మీదుగా తిరిగి పిఠాపురం వస్తుండగా శనివారం మధ్యాహ్నం ఈ ప్రమాదం జరిగింది.మలుపు వద్ద బైక్ వేగం అదుపుకాక పక్కనే ఉన్న చెరువులోకి దూసుకెళ్లడంతో పిఠాపురం అయితే నగర్‌కు చెందిన సాకా సాయిరాం(16) అనే యువకుడు అక్కడికక్కడే మరణించాడు. గాయపడిన మిగిలిన ఇద్దరు యువకులను మెరుగైన చికిత్స కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సాయిరాం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ వివరించారు. ఈ సంఘటనతో అయితే నగర్ ప్రాంతంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి.

## చక్కెర వ్యాధి గాయాల నివారణపై పరిశోధనకు జాతీయ స్థాయి ఎంపిక

**కాకినాడ (మనసులో మాట) మే 30**



భారత జంతు శాస్త్ర సర్వేక్షణ సంస్థ స్థాపించి 111 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశ వ్యాప్తంగా 16 ప్రాంతీయ కేంద్రాలలో సంప్రదాయ విజ్ఞానం ప్రకృతి పరిరక్షణ అంశంపై నిర్వహించిన జ్ఞాన పోటీలలో కాకినాడకు చెందిన ఉపాధ్యాయుడు విశిష్ట ప్రతిభ కనబరిచారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు సంయుక్తంగా హైదరాబాద్ లోని మంచినీటి జీవశాస్త్ర ప్రాంతీయ కేంద్రంలో మే 29, 30 తేదీలలో జరిగిన పోటీలలో కాకినాడ జిల్లా లోని తొండంగి మండలం దానవాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కె.వి.కె. మహేశ్వరరావు సమర్పించిన చక్కెర వ్యాధి గాయాల నివారణలో ఉపయోగపడే ఔషధ వృక్ష జాతులు అనే పరిశోధన పత్రం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించింది. ఈ విజయంతో వారు జూన్ 10వ తేదీన డెహ్రాడూన్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. చక్కెర వ్యాధి కారణంగా ఏర్పడే గాయాల నివారణలో ఉపయోగపడే ఔషధ వృక్షాల విశిష్టత వాటి ఔషధ గుణాలు సంప్రదాయ వైద్య విజ్ఞానం గురించి జాతీయ స్థాయిలో తమ పరిశోధనను ప్రదర్శించనున్నారు.ఈ సందర్భంగా ప్రాంతీయ కేంద్ర సంచాలకురాలు డాక్టర్ దీపా జైస్వాల్, ఆంధ్రప్రదేశ్ ఔషధ వృక్షాల మండలి సంచాలకులు డాక్టర్ చంద్రశేఖర్ అభినందనలు తెలియజేస్తూ జాతీయ స్థాయిలో విజయం సాధించి తెలుగు రాష్ట్రాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి పి. రమేష్ ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు కె.వి.కె మహేశ్వరరావు ను ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలుగు రాష్ట్రాలకు కాకినాడ జిల్లాకు మరింత కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు.సంప్రదాయ విజ్ఞానాన్ని శాస్త్రీయ పరిశోధన తో అనుసంధానిస్తూ ప్రకృతి పరిరక్షణకు దోహదపడే ఈ పరిశోధన జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం కాకినాడ జిల్లాకు గర్వ కారణమని విద్యావేత్తలు అన్నారు

## వంతెన నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల

**గోకవరం (మనసులో మాట), మే 30 :**



ఏజెన్సీ ముఖ్య ద్వారం, మండల కేంద్రం గోకవరం లోని నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు జ్యోతుల నెహ్రూ పర్యవేక్షించారు. రోడ్డు విస్తరణలో వ్యాపార దుకాణాలు పాక్షికంగా నష్టపోవడం వలన దుకాణదారులు ఎమ్మెల్యే కు తమ గోడును మొర పెట్టుకోవడం జరిగిందన్నారు. నష్టపోతున్న దుకాణదారులను ఆదుకోవాలని రాజమహేంద్రవరం ఆర్డీఓ ఆర్ శివ రాముడు ను కోరిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేషనల్ హైవే అథారిటీ వారు గత వైసిపి ప్రభుత్వంలో అప్రూవల్ చేసిన డిపిఆర్ కొనసాగిస్తున్నారని, బ్రిడ్జి మార్పునకు ఢిల్లీ వెళ్లి నేషనల్ హైవే అథారిటీ వారిని కోరడం జరిగిందన్నారు. అయితే డిపిఆర్ మార్పు జరిగితే టెండర్ రద్దు అవుతుందని, మరల కొత్త డి పి ఆర్ కు ఎక్కువ సమయం పడుతుందని వారు తెలపడం వలన ట్రాఫిక్ తీవ్ర సమస్యగా మారిందని , తప్పని పరిస్థితుల్లో వల్ల బ్రిడ్జి పనులను ప్రారంభించవలసిన పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్యే తెలిపారు. దీనిపై ఇప్పుడు గత వైసిపి నాయకులు రూపొందించిన డిపిఆర్ పై విమర్శలు చేయదలుచుకోలేదని , కేవలం ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసమే ఆలోచిస్తున్నామన్నారు. అదేవిధంగా బ్రిడ్జి విస్తరణలో దగ్గరలో ఉన్న చర్చి కాంపౌండ్ వాల్ నష్టపోవడం వల్ల చర్చి కాంపౌండ్ వాల్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కన్నబాబు,జగ్గంపేట మార్కెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, మండల కన్వీనర్ పిల్ల అర్జున్ సారధి (చంటిబాబు), సొసైటీ మాజీ చైర్మన్ దాసరి తమ్మన దొర, మాజీ జడ్పిటిసి పాలూరి బోసు బాబు, తంటికొండ దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర,మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్ ,రాజమండ్రి జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షుడు బత్తుల సత్తిబాబు,దాసరి సీతారామకృష్ణ,మండిగ గంగాధర్,గళ్ళ రాము,ఆచంట రాజు, పోసిన ప్రసాద్,ఎస్.బాబు,గన్నెడ్డి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు

## తంటికొండలో అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ







**గోకవరం (మనసులో మాట), మే 30 :**

గోకవరం మండలం తంటికొండ గ్రామంలో శనివారం అర్థరాత్రి రెండు షాపులు అగ్నికి ఆహుతి కావడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శనివారం బాధితులను పరామర్శించారు. 3 నెలలు క్రితం కొత్తగా నిర్మించిన ఆకుల సత్తిబాబు టిఫెన్ హోటల్, జొన్నల రాజా కిరాణా షాప్ పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. నష్టపోయిన వారికి సహాయం అందిస్తానని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హామీ ఇచ్చారు. నష్టపోయిన వారికి ప్రభుత్వపరంగా సహాయం అందించాలని రెవెన్యూ అధికారులు ఆదేశించారు. మండల టిడిపి నాయకులు దాసరి సీతారామకృష్ణ రెండు కుటుంబాలకు వేరువేరుగా రూ. 5 వేలు చొప్పున రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి కన్నబాబు, జగ్గంపేట మార్కెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, గోకవరం మండల కన్వీనర్ పిల్ల చంటిబాబు, తంటికొండ దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర, క్లస్టర్ కో ఇన్చార్జ్ బద్దిరెడ్డి బాబి, మలిరెడ్డి సిరి, బద్దిరెడ్డి రవి, గళ్ళ రాము, నాగం వెంకటపతి, జనసేన నాయకులు మిరియాల గాంధీ, టిడిపి మాజీ ఎంపీటీసీ గెద్దం బాబు తదితరులు పాల్గొన్నారు

# మనసులో మాట

KANCHARLA

## అమరావతి

| | | |
|---|---|---|
| ఎన్టీఆర్ | పల్నాడు | కృష్ణ |
| గుంటూరు | బాపట్ల | ప్రకాశం |

ఆదివారం 31 మే 2026 పేజీలు 16


# సత్యాజీ మా బడా సాబ్

**విజయవాడ, మే 30 (మనసులోమాట ప్రత్యేక ప్రతినిధి) :**

"సత్యాజీ.. మా బడా సాబ్" అంటూ కేంద్ర వస్త్ర, జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ఆప్యాయంగా పలకరించారు. ఇందుకు విశాఖ విమానాశ్రయం శనివారం వేదిక నిలిచింది.సత్యకుమార్ యాదవ్ తో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని పంచుకుంటూ, ఆప్యాయంగా "సత్యాజీ బడా సాబ్", "సత్యాజీ మా నాయకుడు" అంటూ గతంలో వారి ఇరువురు కలిసి పనిచేసిన సందర్భాలను కేంద్ర మంత్రి గుర్తు చేసుకున్నారు. ..మిగతా 2లో





## పేట పోక్సో కేసులో నిందితుడికి 3 ఏళ్ల శిక్ష

- విశాఖ స్పెషల్ హోమ్‌కు తరలింపు

**చిలకలూరిపేట రూరల్ మే30 మనసులో మాట:**

2022లో పేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఒక ఐదేళ్ల బాలికపై పోక్సో కేసులో నిందితుడికి కోర్టు మూడు సంవత్సరాల శిక్ష విధించింది. ఈ శిక్షా కాలాన్ని అనుభవించేందుకు నిందితుడిని విశాఖపట్నంలోని స్పెషల్ హోమ్‌కు పంపాలని ..మిగతా 3లో



# ప్రతిష్టాత్మకంగా జూన్ 21న యోగాంధ్ర@2026

- జూన్ 7 నుంచి 14 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర
- రాజధాని అమరావతిలో 25 వేల మందితో రాష్ట్ర స్థాయి కార్యక్రమం
- వెయ్యి మందితో జిల్లా కేంద్రాల్లో యోగా ఈవెంట్స్
- రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు కోటి మంది పాల్గొనేలా కార్యాచరణ
- యోగాంధ్ర 2026 పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, మే 30 (మనసులోమాట ప్రత్యేక ప్రతినిధి) :**

రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా, ఘనంగా యోగాంధ్ర2026 నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా డే నిర్వహణకు సంబంధించి మంత్రులు, అధికారులతో సీఎం సమీక్ష చేశారు. ఈ సందర్భంగా యోగాంధ్ర 2026పై తలపెట్టిన కార్యక్రమాలపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. యోగాంధ్ర 2026 కార్యక్రమంలో భాగంగా జూన్ 7 నుంచి 14 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాజధాని అమరావతిలో 25 వేల మందితో నిర్వహించే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. రాజధాని ప్రాంతంలోని కృష్ణా నదీ వంతెనపై యోగా ..మిగతా 2లో

## కన్వొకేషన్ ఏర్పాట్లపై వీసీ చంద్రశేఖర్ పరిశీలన

**విజయవాడ, మే 30 (మనసులోమాట ప్రత్యేక ప్రతినిధి) :**

డాక్టర్ ఎన్.టి.ఆర్. యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వైస్ ఛాన్సలర్డాక్టర్ పి. చంద్రశేఖర్ సోమవారం నిర్వహించనున్న 29, 30వ స్నాతకోత్సవాల ఏర్పాట్లను శనివారం సాయంత్రం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమ వేదిక, అతిథుల కూర్చునే ఏర్పాట్లు, పట్టభద్రుల ప్రవేశం, భద్రతా చర్యలు, పార్కింగ్, విద్యుత్, తాగునీరు తదితర సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. స్నాతకోత్సవానికి రాష్ట్ర గవర్నర్, డాక్టర్ ఎన్.టి.ఆర్. యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఛాన్సలర్ ఎస్. అబ్దుల్ నజీర్ తోపాటు ఇతర ప్రముఖులు హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి లోపాలకు తావులేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే పట్టభద్రులు, అతిథులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.





## మహిళా భద్రత, సాధికారతపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన

- ఆపరేషన్ దండాయన పోస్టర్ ఆవిష్కరణ
- మహిళలపై నేరాలకు పాల్పడితే దండన తప్పదు
- ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్

3

# మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక నిఘా

- మాదకద్రవ్యాల రహిత జిల్లా గా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం..
- మత్తు పదార్థాలను అరికట్టడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి.. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, పోలీస్ కమిషనర్




2

# సత్యాజీ మా బడా సాబ్ కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ అప్యాయ పలకరింపు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర మంత్రికి సత్యకుమార్ కృతజ్ఞతలు

దేశంలో మంజూరైన ఏకైక మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గానికి మంజూరు చేసినందుకు కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ కు మంత్రి సత్యకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే హ్యాండ్లూమ్ రంగ అభివృద్ధి, నేతన్నల సంక్షేమం, పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై వారివురు చర్చించారు. మరోవైపు బీజేపీ జాతీయ సహ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత వ్యవహారాలు) శివప్రకాశ్ జీని కూడా మంత్రి సత్య కుమార్ కలుసుకున్నారు.



# సర్వేంద్రియానం నయనం ప్రధానం

**రెంటచింతల మే 30 (మనసులో మాట)**

ప్రతి ఒక్కరూ కంటి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మాచర్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేషిరెడ్డి సూచించారు. శనివారం స్థానిక వైఆర్ ఎస్ హై స్కూల్ ఆవరణలో షేక్ దాదాసాహెబ్ చారిటబుల్ ట్రస్ట్, ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వృద్ధులు, విద్యార్థులు, మధుమేహం వంటి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు నిర్దిష్ట వ్యవధిలో కంటి పరీక్షలు చేయించుకోవటం ఎంతో అవసరం అన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని, ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. శిబిరంలో వైద్యులు 527 మందికి కంటి పరీక్షలు జరుపగా, 124 మందికి కంటి శస్త్ర చికిత్సకు అర్హులుగా భావించి శంకర్ కంటి ఆసుపత్రికి రిఫర్ చేశారు. కార్యక్రమంలో వైద్యులు షేక్ వశీం మీరా, అశ్విని, ఈశ్వర్ కాలేజీ చైర్మన్ షేక్ మీరావలి, కరస్పాండెంట్ షేక్ కరీం మహబుద్దీన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్ నజీమా తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిష్టాత్మకంగా జూన్ 21న యోగాంధ్ర@2026

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. వెస్ట్ బైపాస్ రోడ్ నిర్మాణంలో భాగంగా నదిపై నిర్మించిన బ్రిడ్జిపై కార్యక్రమం ఇంటర్నేషనల్ యోగా డే జూన్ 21న నిర్వహిస్తారు. అలాగే అదే రోజు జిల్లా కేంద్రాల్లో 1000 మందితో నిర్వహించే కార్యక్రమాల్లో మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొంటారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని అన్ని ప్రాంతాల్లో, అన్ని స్థాయిల్లో, అన్ని విభాగాల్లో నిర్వహించాలని సీఎం సూచించారు. మొత్తంగా కలిపి కోటి మంది భాగస్వాములు అయ్యేలా కార్యాచరణ సిద్ధం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న 1.50 లక్షల మంది ట్రైనర్లకు అదనంగా మరో లక్ష మందిని ట్రైనర్లుగా చేసేందుకు అవసరమైన శిక్షణ ఇస్తారు. ఒక జిల్లా ఒక థీమ్ తో 14 రోజుల యోగాంధ్ర నిర్వహిస్తారు. జిల్లాల్లో యోగాంధ్ర నిర్వహణకు జిల్లాకు రూ.25 లక్షల చొప్పున నిధులు కేటాయించారు.

**అన్ని శాఖల సమన్వయం... కోటి మంది భాగస్వామ్యం**

ఆరోగ్య, మానవవనరులు, మునిసిపల్, పంచాయతీ రాజ్, దేవాదాయ, ఐటీ శాఖల సమన్వయంతో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించనున్నారు. ప్రతి జిల్లాలోని రెండు ప్రముఖ టూరిస్టు ప్రాంతాల్లో అంటే 56 టూరిస్టు కేంద్రాల్లో ప్రత్యేక సెషన్స్ నిర్వహిస్తారు. ఒక రోజు రెండు జిల్లాల చొప్పున 500 మందితో టూరిస్టు ప్రాంతాల్లో యోగా నిర్వహిస్తారు. అలాగే 14 రోజుల పాటు పార్కులు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, స్వర్ణ వార్డు, స్వర్ణ గ్రామం కార్యాలయాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తారు. యోగాంధ్ర ఈవెంట్స్ కు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా నుంచి రాష్ట్రస్థాయి వరకు అవార్డులు చేస్తారు.



**యోగాపై మంతెన సత్యనారాయణ రాజు ప్రత్యేక వీడియోలు**

రాష్ట్రప్రభుత్వ యోగా, నాచురోపతి విభాగ సలహాదారు మంతెన సత్యనారాయణ రాజు యోగాంధ్ర నిర్వహణకు సంబంధించి రూపొందించిన పోస్టర్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. యోగాపై అవగాహనకు, శిక్షణకు తాను చేపట్టిన కార్యక్రమాలను సత్యనారాయణ రాజు సీఎంకు వివరించారు. 90 ఆసనాల వీడియోలు, 21 ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ఆసనాల వీడియోలు, రోజు వారీ సాధన కోసం యోగాసనాలు, ప్రాణాయామంపై 7 వీడియోలు, యోగా సందేహాలు ప్రశ్నలుసమాధానాలపై చేసిన వీడియోలను పబ్లిక్ డొమైనులో పెట్టనున్నట్లు తెలిపారు. మీడియా, సోషల్ మీడియా, వివిధ డిజిటల్ ప్లాట్ ఫామ్స్ ద్వారా వీటిని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. 8142404888 నెంబర్ కు హాయ్ అని మెసేజ్ పంపడం, క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా ఈ వీడియోలను డౌన్ లోడ్ చేసుకోవచ్చని సత్యనారాయణ రాజు వివరించారు. సమీక్షలో మంత్రులు నారాయణ, సత్యకుమార్, ఆనం రామనారాయణ రెడ్డి, కందుల దుర్గేష్ తో పాటు సీఎస్ సాయి ప్రసాద్, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, కమిషనర్ వీర పాండియన్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థలు, హాట్ స్పాట్‌ల్లో అవగాహన కార్యక్రమాలు

**విజయవాడ, మే 30 (మనసులో-మాట ప్రతినిధి) :**

మాదక ద్రవ్యాల మత్తుతో యువత విలువైన జీవితం చిత్తు కాకూడదని మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, విద్యాసంస్థలు, హాట్ స్పాట్‌ల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లా గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకై ఏర్పాటు చేసిన నషా ముక్త్ భారత్ అభియాన్ నార్కో కోఆర్డినేషన్ సెంటర్ జిల్లా స్థాయి సమన్వయం సమావేశం శనివారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డా. జి లక్ష్మీశ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో డ్రగ్స్‌పై దండయాత్ర విజయం, జిల్లాలో నిర్వహిస్తున్న విస్తృత అవగాహన కార్యక్రమాలు, ఈగల్ ఆపరేషన్స్, డీ అడిక్షన్ కేంద్రం సేవలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్, హాట్‌స్పాట్స్ తనిఖీలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మాదకద్రవ్యాలను సేవించే వ్యక్తిని మాత్రమే కాకుండా వారికి సంబంధించిన మొత్తం కుటుంబంపై తీవ్రంగా ప్రభావాన్ని చూపుతుందన్నారు. డ్రగ్స్ సేవించడం వలన శరీరం మనస్సు సమాజిక జీవితం చిన్నాభిన్నమవుతుందన్నారు. శరీరక ఆనారోగ్యంతో పాటు గుండె జబ్బులు కాలేయం, ఊపిరితిత్తుల సమస్యల బారిన పడి రోగనిరోధక శక్తి తగ్గడం ద్వారా ప్రాణాపాయస్థితికి చేరుకోవాల్సి వస్తుందన్నారు. మానసిక ఆందోళన జ్ఞాపకశక్తి తగ్గడం ఏకాగ్రత లోపించడం తదితర కారణాలతో డిప్రెషన్‌కి లోనై కుటుంబ కలహాలు ఆర్థిక ఇబ్బందులతో పాటు చట్టపరమైన చిక్కులను ఎదురుకోవాల్సి వస్తుందన్నారు. ఈ క్రమంలో డ్రగ్స్ ఆనవాళ్లను సమూలంగా తొలగించే సంకల్పంతో ఈగల్, పోలీస్, రెవెన్యూ, విద్య, వైద్య ఆరోగ్యం తదితర సమన్వయ శాఖల భాగస్వామ్యంతో పెద్దఎత్తున నిర్వహించిన డ్రగ్స్‌పై దండయాత్ర విజయవంతమైందన్నారు. జిల్లాలోని గుర్తించిన సుమారు 150 హాట్‌స్పాట్‌ల్లో కీలకమైన ప్రాంతాల్లో రాత్రిపూట కూడా అత్యాధునిక నైట్ విజన్ డ్రోన్లతో నిఘా ఉంచాలని సూచించారు. మాదక ద్రవ్యాలపై పోరులో స్వచ్ఛంద సంస్థలు కూడా కీలక భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. 1972 టోల్‌ఫ్రీ నంబరు గురించి ప్రజలకు తెలియజేసేలా విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరముందన్నారు. మాదకద్రవ్య సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరూ చేయిచేయి కలిపి అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈగల్ స్టాల్స్‌తో ప్రజాబాహుళ్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మాదక ద్రవ్యాలను సమూలంగా నివారించేందుకు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ డా.జి.లక్ష్మీశ సూచించారు.

పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థతో పాటు సమాజాన్ని అస్తవ్యస్తం చేసే మాదకద్రవ్యాలను సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మాదక ద్రవ్యాల సరఫరా వినియోగం చేసే వారిపై ఉక్కుపాదం మోపుతున్నామని పటిష్టమైన పోలీస్ నిఘాను ఏర్పాటు చేసి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిని గురించి కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల నిర్మూలన వినూత్న కార్యక్రమాలను ఉధృతంగా నిర్వహించి యువతలో అవగాహన కల్పిస్తున్నామని సీపీ ఎస్వీ రాజశేఖరబాబు తెలిపారు. హాట్‌స్పాట్ ప్రాంతాలతో పాటు రైల్వేస్టేషన్, బస్టాండ్ తదితర ప్రాంతాల్లోనూ నిఘా పెంచాడంతో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని వినూత్న కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక బద్ధంగా అడుగులు వేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలకు నివారణపై ప్లవర్లలో అవగాహన కల్పించేందుకు రూపొందించిన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పోలీస్ కమీషనర్ ఎస్వీ రాజశేఖరబాబు ఆవిష్కరించారు.

**కార్యక్రమంలో డీసీపీ కేజీవీ సరిత,** ఏ డి సి పి లలిత కుమారి, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, టీజీ, వయోవృద్ధుల సంక్షేమ అధికారి ఎం ఫణి దూర్జటి, డిఇవో చంద్రకళ, ఈగల్ అధికారులు ఎం.రవీంద్ర, సంక్షేమ శాఖ ముఖ్యకార్యనిర్వహణ అధికారి డా. కొల్లేటి రమేష్, హెల్త్ కేర్ అండ్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు ఎం అనిల్ కుమార్, ప్రముఖ ఫిజియాలజిస్ట్ ఆకర్ష ఫౌండేషన్ సైకాలజిస్టులు డా. శంకర్‌రావు, నవజీవన్ బాల్ భవన్ ప్రతినిధి శేఖర్‌బాబు, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ కో ఆర్డినేటర్ ఆరవ రమేష్,వివిధ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీ వేంకటేశ్వర స్వామి గానామృతం



**తెనాలి మే30(మనసులో మాట)**

లక్ష్మీ నారాయణ స్వరూపమైన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో భూదానం చేయడం ద్వారా 16తరాలవారు తరిస్తారని భూదానం ఆవశ్యకతను, జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయ ఆగమ విభాగాధిపతి, టీటీడీ ఆగమ సలహాదారులు వేదాంతం శ్రీ విష్ణు భట్టాచార్యులు భక్తులకు వివరించారు.

స్థానిక బాలాజీరావుపేట ప్రియాడీలక్స్ ఎదుట, నారాయణ అష్టాక్షరీ క్షేత్రం గా రూపుదిద్దుకోనున్న కోట బద్రీనాథ్ గుప్తా స్థలం నందు శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి గానామృత కార్యక్రమం 49 శనివారం ఘనంగా ముగిసింది. శ్రీ భూ సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం లక్ష్యంగా ఏడుకొండల స్వామికి ఏడు శనివారములు,శ్రీ వెంకటేశ్వర గానామృత సేవ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ వేదాంతం విష్ణు భట్టాచార్యులు శ్రీ వెంటేశ్వర గానామృత సేవ నిర్వహణ పట్ల ట్రస్ట్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఆలయ వ్యవస్థ ప్రాధాన్యతను ఆయన వివరించారు. సర్వ ప్రాణులలో నరజన్మ ఉత్తమమైనదని ప్రతి భక్తుడు శరణాగతి తత్వం అలవర్చుకోవాలన్నారు. మనుధర్మం ప్రకారం ధర్మబద్ధమైన సంపాదనలో రూపాయిలో 16పైసలు ధర్మం చేయాలని చెప్పారు. దైవ సన్నిధానంలో పొందే ఆనందానికి అవధులు గాని,రూపం గాని లేవని, ఆ ఆనందం అనుభవం ఇచ్చే అనుభూతి అన్నారు. కల్యాణ వెంకటేశ్వర ఆలయం ద్వారా శ్రీమన్నారాయణుడే ఈ ప్రాంగణంలో కొలువై ఉంటారనే భావన వ్యక్తం చేశారు. ప్రకృతి పురుషులైన లక్ష్మీ నారాయణుల దివ్యానుగ్రహం ఉంటేనే,అన్ని విధాలుగా స్వామి సేవ చేసుకునే భాగ్యం లభిస్తుందని, ఏడుకొండల స్వామి ఆలయ నిర్మాణ సంకల్పంలో అందరి భాగస్వామ్యం ద్వారా త్వరలోనే కార్యరూపం దాల్చనుందని పేర్కొన్నారు. ఆగమ ప్రకారం అన్నీ సక్రమంగా ఉన్నాయని, నారాయణ అష్టాక్షరి దివ్య క్షేత్రం మహా క్షేత్రంగా పరిడవిల్లనుందని అన్నారు. కార్యక్రమంలో శ్రీ టౌన్ సి ఐ, ఎస్. సాంబశివరావు ఆత్మీయ అతిథిగా పాల్గొని స్వామి సేవలో తరించారు. శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్. వి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఏడుకొండల స్వామికి ఏడు శనివారములు ఘనంగా పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని, ఆదివారం స్వామివారికి ఉదయాస్తమసేవ కార్యక్రమాన్ని ఇదే ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సుప్రభాత సేవ నుండి పవళింపు సేవ వరకు, తిరుమలలో నిర్వహించే తీరుగా స్వామివారికి అర్చనాది కైంకర్యములు ఉంటాయని, భక్తులు యావన్మంది కార్యక్రమంలో పాల్గొని, కార్యక్రమాలను తిలకించి, ట్రస్ట్ లక్ష్యసాధనలో భక్తులు తమ శక్త్యానుసారము సహకరించాలని కోరారు. తొలుత శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారికి,శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సంకీర్తన బృందం అధ్యక్షురాలు మూర్తి అనురాధ నేతృత్వంలో మహిళలు విశేష పూజలు నిర్వహించి గానామృతాన్ని భక్తిశ్రద్ధలతోఆలపించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు మూర్తి వెంకటేశ్వర రావు,మదుపల్లి చంద్రశేఖర్, గుడివాడ బాలకృష్ణ ,జంజం రామారావు, ట్రస్టు జీవితకాల సేవా సభ్యులు మాజేటి వెంకటేష్ ,కట్టమూరి రమణ కుమార్,తుమ్మలపెంట శ్రీనివాసులు ,అంబటి శ్రీనివాసరావు, సుగ్గుల మల్లికార్జునరావు, గోలి సోమశేఖర్, సంకీర్తన బృందం సభ్యులు, ట్రస్టు సభ్యులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు



# విద్యార్థులకు ఆధ్యాత్మిక శిక్షణా తరగతులు

**తెనాలి మే30(మనసులో మాట)**

స్థానిక రామలింగేశ్వరపేటలోని శ్రీ దుర్గా పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఉచిత ఆధ్యాత్మిక వేసవి శిక్షణ తరగతులు ఆధ్యాత్మిక వాతావరణంలో శనివారం ఘనంగా ముగిసాయి. వేసవి సెలవుల్ని దృష్టిలో పెట్టుకుని దేవాలయ ప్రాంగణంలో దేవాదాయ ధర్మ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆధ్యాత్మిక విషయాల పట్ల అవగాహన కల్పిస్తూ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈ.వో హరిప్రసాద్ తెలిపారు. శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ తెలుగు మాస్టర్ ములుకుట్ల విశ్వనాథ శర్మ విద్యార్థులకు ఆధ్యాత్మికత ,సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమానికి అతిథిగా పాల్గొన్న నాట్య గురువు చల్లా బాలా త్రిపుర సుందరి సంస్కృతి, సాంప్రదాయాలను పెంపొందించేలా దేవదాయ శాఖ కార్యక్రమాలను నిర్వహించడం హర్షనీయ మన్నారు. విద్యార్థిని, విద్యార్థులలో ఆధ్యాత్మిక భావన కలిగించేందుకు వేసవి శిక్షణ తరగతులు దోహదపడతాయని పేర్కొన్నారు. ఆలయ ఈ.వో హరిప్రసాద్ చేస్తున్న చర్యలను వక్తలు అభినందించారు. కార్యక్రమంలో శిక్షణ తరగతుల శిక్షకులు త్రిపురారి పట్ల ప్రమీలను సత్కరించి విద్యార్థులకు దేవస్థానం తరపున శిక్షణ సర్టిఫికెట్లు ఈ. ఓ హరిప్రసాద్ అందజేశారు. కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య అర్చకులు వడ్డమూడి రాఘవేంద్ర వరప్రసాద్, పలువురు స్థానికులు, పెద్ద సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా భద్రత, సాధికారతపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన

**చీరాల మే 30( మనసులో మాట)**

మహిళలపై నేరాలకు పాల్పడితే దండన తప్పదని, మహిళలపై జరిగే నేరాల విషయంలో బాపట్ల జిల్లా పోలీస్ శాఖ 'జీరో టాలరెన్స్' పాలసీని అవలంబిస్తోందని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ తెలిపారు. స్థానిక కొత్తపేటలో గల రావి జయలక్ష్మి సుబ్బారాయుడు కళ్యాణ మండపంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మహిళల భద్రత, సాధికారతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఆపరేషన్ దండాయన" పోస్టర్‌ను జిల్లా ఎస్పీ గారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి చీరాల పట్టణం పరిసర ప్రాంతాల నుంచి సుమారు 1,000 మంది మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో మహిళలు, బాలికలపై జరిగే నేరాల విషయంలో పోలీస్ శాఖ 'జీరో టాలరెన్స్' పాలసీని అవలంబిస్తోందన్నారు. నిందితులు ఎంతటి ప్రభావశీలులైనా చట్టం ముందు అందరూ సమానమేనని స్పష్టం చేశారు. మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, మహిళా సంబంధిత కేసుల్లో నిర్దేశిత 60 రోజుల్లోగా పక్కాగా దర్యాప్తు పూర్తి చేసి, కోర్టుల్లో ఛార్జిషీట్ దాఖలు చేయడం తప్పనిసరి చేశామన్నారు.తీవ్రమైన కేసులను ఫాస్ట్ ట్రాక్ కోర్టులకు బదిలీ చేసి, నిందితులకు అత్యంత వేగంగా కఠిన శిక్షలు పడేలా పోలీస్ యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందని తెలిపారు. మహిళలపై నేరాలకు పాల్పడితే చట్టం నుంచి తప్పించుకోవడం ఎవరికైనా అసాధ్యమని హెచ్చరించారు. జిల్లాలో మహిళా సంబంధిత కేసుల్లో పక్కా ఆధారాలతో నిందితులకు కోర్టుల ద్వారా కఠిన శిక్షలు పడేలా చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు మహిళలపై నేరాలకు పాల్పడిన 37 మందికి కోర్టుల ద్వారా జైలు శిక్షలు ఖరారయ్యాయని తెలిపారు. ఇందులో 6 మందికి జీవిత ఖైదు, మరో 5 మందికి 20 సంవత్సరాల సుదీర్ఘ జైలు శిక్ష, 26 మందికి పది సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ కాలం జైలు శిక్షలు పడేలా పోలీస్ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసిందని తెలిపారు. రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్ ఆదేశాల మేరకు, మహిళా మరియు శిశు భద్రత విభాగం ఐజీ శ్రీమతి రాజకుమారి, ఐపీఎస్ పర్యవేక్షణలో "స్పీడ్ ట్రయల్ మానిటరింగ్" విధానాన్ని ఏపీ పోలీస్ శాఖ పకడ్బందీగా అమలు చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, గృహహింస, పోక్సో కేసుల్లో నేరస్తులపై శిక్షలు పడేలా చేయడం, నేరాల నియంత్రణ లక్ష్యంగా "ఆపరేషన్ దండాయన" కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం 1930, పిల్లలపై వేధింపులు లేదా బాలల రక్షణ కోసం 1098, గృహహింస వేధింపుల కోసం 181 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఒకవేళ ఈ నంబర్లన్నీ గుర్తుంచుకోవడం కష్టమైతే, నేరుగా 112కు కాల్ చేసి సమాచారం అందించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ ఎండి.మోయిన్, సిడిపిఒ యూన్సీ రాణి, సెంటెన్స్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మి, మహిళ కళాశాల లెక్చరర్ నీలిమ, గౌతమి కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్ర ఇతర పోలీసు అధికారులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేట పోక్సో కేసులో నిందితుడికి 3 ఏళ్ల శిక్ష

(మొదటి పేజీ తరువాయి)

గుంటూరు జువైనల్ జస్టిస్ బోర్డు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి శోభారాణి ఉత్తర్వులు జారీ చేశారు. చిలకలూరిపేట మండలం కావూరు గ్రామానికి చెందిన ఓ మహిళ తన 5 ఏళ్ల కుమార్తెను అమ్మమ్మ వద్ద వదిలి వెళ్లిన సమయంలో ఈ ఘోరం జరిగింది. బాలిక రోడ్డుపై ఆడుకుంటుండగా, నిందితుడు ఆమెను పక్కనే ఉన్న నిర్మాణంలో ఉన్న ఇంట్లోకి తీసుకెళ్లి వేధించాడు. బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి రూరల్ ఎస్సై వి. బాలకృష్ణ కేసు నమోదు చేయగా, నరసరావుపేట మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ యు. రవిచంద్ర దర్యాప్తు పూర్తి చేసి చార్జ్ షీట్ దాఖలు చేశారు.

**పోలీస్ అధికారులకు ఎస్పీ అభినందనలు**

పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్ ఆదేశాల మేరకు అమలవుతున్న "ట్రైల్ కేసుల ప్రత్యేక పర్యవేక్షణ" ఈ కేసులో సత్ఫలితాలను ఇచ్చింది. నరసరావుపేట డిఎస్పీ ఎం. హనుమంతరావు పర్యవేక్షణలో, చిలకలూరి రూరల్ సీఐ బి. సుబ్బనాయుడు బృందం కోర్టులో సరైన సాక్ష్యాధారాలను ప్రవేశపెట్టింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్.ఎస్.ఎస్. సుకుమార్ కేసు నిరూపణలో కీలక పాత్ర పోషించారు. నిందితుడికి శిక్ష పడేలా శ్రమించిన పోలీస్ అధికారులు, కోర్టు మానిటరింగ్ సిబ్బందిని ఎస్పీ కృష్ణారావు ప్రత్యేకంగా అభినందించారు.



## టిబి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార పంపిణీ

**రేపల్లె మే 30మనసులోమాట**

శ్రీశ్రీశ్రీ రామానంద సరస్వతి స్వామీజీ దివ్య ఆశీస్సులతో, రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశానుసారం, రామానంద ట్రస్ట్ వాడరేవు చీరాల వారిచే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ బ్రాంచ్ ద్వారా శనివారం ప్రభుత్వ వైద్యశాలలో టీబీ వ్యాధిగ్రస్తులకు 35 మందికి పౌష్టికాహార పోషక పదార్థాల కిట్ల పంపిణీ చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ గణేష్ హాస్పిటల్ హెడ్ నర్స్ ప్రభావతి, రమణ స్టాఫ్ , ఎన్ టి ఇ పి ఎస్ టి ఎస్ వెంకటేశ్వరావు, శ్రీధర్ ,నాగమణి, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి గణేష్ మాట్లాడుతూ టిబి వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడుతూ ,మంచి పౌష్టికాహారం తీసుకోవాలని త్వరలోనే టీబీ రహిత క్షయ వ్యాధి రహిత భారతదేశం o రావాలని కోరినారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ వసంతం వీర రాఘవయ్య మాట్లాడుతూ రెడ్ క్రాస్ ద్వారా అందిస్తున్న ఈ సహాయాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని క్షయ వ్యాధి రోగస్తులు వ్యక్తిగత శుభ్రత మైంటైన్ చేయాలని బయట సంచరించే అప్పుడు మాస్క్ వాడాలని ఇతరులకు జబ్బు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు డి శ్రీనివాసరావు, సయ్యద్ కరిముల్లా పాల్గొన్నారు .ఎన్ టి ఈ పి ద్వారా లభించే ఉచిత ముందుల్ని తప్పకుండా క్రమం తప్పకుండా వాడుకోవాలని ఎస్ టి ఎస్ వెంకటేశ్వర రావు తెలియజేశారు.

## పౌర్ణమి సందర్భంగా ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ

**ఇంద్రకీలాద్రి, మే 30 (మనసులో మాట)**

పౌర్ణమి సందర్భంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ఆలయ అధికారులు ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణకు ఏర్పాట్లు ఏర్పాటు చేశారు . పౌర్ణమి గడియలను పురస్కరించుకొని ఆదివారం ఉదయం ఉదయం 5.30 కు ఘాట్ రోడ్ శ్రీ కామధేను అమ్మవారి ఆలయం నుండి గిరి ప్రదక్షిణ కార్యక్రమం ప్రారంభం అవుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి శీనా నాయక్ తెలియజేసారు. అర్జునుడు పశుపాస్త్రాస్త్రం కోసం ఇంద్రకీలాద్రిపై తపస్సు ఆచరించారని, అదేవిధంగా కార్యసిద్ధి కోసం మునులు ఋషులు తపస్సు ఆచరించారని ప్రతీతి

అలాంటి ఇంద్రకీలాద్రి పర్వతంపై సకల దేవతలు కొలువైవున్నారు అనీ ఇంద్రకీలాద్రి పర్వతం చుట్టూ గిరి ప్రదక్షిణ చేయడం వలన కోరిన కోరికలు తీరుతాయని ప్రతీతి. ఈ కార్యక్రమంలో భక్తులందరూ భక్తి శ్రద్ధలతో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కార్యనిర్వాహణ అధికారి భక్తుల్ని కోరారు .








## మహిళల భద్రతే పోలీస్ శాఖ లక్ష్యం: ఎస్పీ ఉమామహేశ్వర్

**చీరాల రూరల్ మే 30: (మనసులో మాట)**

చీరాలలో నిర్వహించిన మహిళా భద్రత అవగాహన కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ పాల్గొని మాట్లాడారు. మహిళలు, బాలికల భద్రత కోసం పోలీస్ శాఖ సమిష్టిగా పనిచేస్తోందని ఆయన తెలిపారు. మహిళల పట్ల అగౌరవంగా ప్రవర్తించడం, దాడులు చేయడం వంటి ఘటనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలు భద్రంగా ఉన్నప్పుడే కుటుంబం, సమాజం సురక్షితంగా ఉంటుందని పేర్కొన్నారు. మహిళల రక్షణ కోసం "ఆపరేషన్ దండయాన్" కార్యక్రమాన్ని ప్రారంభించామని, కోర్టు మానిటరింగ్ కమిటీతో పాటు పోలీస్ శాఖ సంయుక్తంగా నేరస్తులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటోందన్నారు. జిల్లా ఏర్పడినప్పటి నుంచి మహిళా వేధింపుల కేసుల్లో నిందితులకు 10 నుంచి 20 సంవత్సరాల వరకు జైలు శిక్షలు పడేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈవ్ టీజింగ్, మహిళల వేధింపులు, సైబర్ నేరాలు, హెరాస్మెంట్, గంజాయి వంటి అంశాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ మహిళలకు గౌరవం, భద్రత కల్పించే విధంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా తెలుగు బాప్టిస్ట్ చర్చి మందిర ప్రతిష్ట మహోత్సవం

- **ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ**

**నరసరావుపేట మే 30 (మనసులో మాట):::**



నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామంలో తెలుగు బాప్టిస్ట్ చర్చి నూతన ప్రార్థనా మందిర ప్రతిష్ఠ మహోత్సవం శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చర్చి నిర్వాహకులు విశ్వాసులతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన ప్రార్థనా మందిరం సమాజంలో ఆధ్యాత్మిక విలువలను పెంపొందిస్తూ శాంతి సౌభ్రాతృత్వానికి కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రతి మతాన్ని గౌరవించడం, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేయడం తన ప్రాథమిక బాధ్యతగా భావిస్తున్నట్లు డాక్టర్ చదలవాడ అరవింద బాబు స్పష్టం చేశారు. మత సామరస్యాన్ని కాపాడుతూ నియోజకవర్గంలోని అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్, స్థానిక చర్చి పెద్దలు, సంఘ కాపరులు, విశ్వాసులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోటప్పకొండలో ఆపరేషన్ క్లీన్ స్వీప్

- **కోటప్పకొండను "బ్లూ మూన్ పౌర్ణమి"కి స్వచ్ఛంగా సిద్ధం చేసిన ఎమ్మెల్యే చదలవాడ**

**నరసరావుపేట మే 30 (మనసులో మాట)::**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లాలోని నరసరావుపేట నియోజకవర్గంలో "ఆపరేషన్ క్లీన్ స్వీప్" ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శనివారం కోటప్పకొండ వద్ద విస్తృత స్థాయిలో శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం (మే 31) బ్లూ మూన్ పౌర్ణమి సందర్భంగా కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు, వ్రతాలు నిర్వహించనున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పరిసరాలను ముందుగానే శుభ్రపరచాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జరిగిన ఈ డ్రైవ్‌లో కోటప్పకొండ ఘాట్ రోడ్డు నుంచి శివ కుటుంబం వరకు ప్రత్యేక సానిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు, నరసరావుపేట మున్సిపాలిటీ సిబ్బంది, కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి దేవస్థానం సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ మనం ఆదివారం బ్లూ మూన్ అనే అరుదైన పౌర్ణమిని చూడనున్నాం. ఒకే నెలలో రెండో పౌర్ణమి అనేది చాలా విశేషం. ఈ పవిత్ర సందర్భంలో కోటప్పకొండను స్వచ్ఛంగా, పవిత్రంగా ఉంచడం మనందరి బాధ్యత. ఆపరేషన్ క్లీన్ స్వీప్ ద్వారా ఆలయ పరిసరాలను భక్తులు సౌకర్యంగా వస్తే పూజలు చేసుకోవడానికి అనువుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర లక్ష్యాన్ని సాధించడంతో పాటు, భక్తుల సౌకర్యాన్ని కూడా దృష్టిలో ఉంచి పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు.



# మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక నిఘా

- విద్యాసంస్థలు, హాట్ స్పాట్‌ల్లో అవగాహన కార్యక్రమాలు మాదకద్రవ్య రహిత జిల్లా గా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం..
- మత్తు పదార్థాలను అరికట్టడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి.. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు.

**విజయవాడ, మే 30 (మనసులో-మాట ప్రతినిధి) :**



మాదక ద్రవ్యల మత్తుతో యువత విలువైన జీవితం చిత్తు కాకూడదని మాదకద్రవ్యల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, విద్యాసంస్థలు, హాట్ స్పాట్‌ల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లా గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు పిలుపునిచ్చారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనకై ఏర్పాటు చేసిన నషా ముక్త్ భారత్ అభియాన్ నార్కో కోఆర్డినేషన్ సెంటర్ జిల్లా స్థాయి సమన్వయం సమావేశం శనివారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో డ్రగ్స్‌పై దండయాత్ర విజయం, జిల్లాలో నిర్వహిస్తున్న విస్తృత అవగాహన కార్యక్రమాలు, ఈగల్ ఆపరేషన్స్, డీ అడిక్షన్ కేంద్రం సేవలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్, హాట్‌స్పాట్స్ తనిఖీలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మాదకద్రవ్యాలను సేవించే వ్యక్తిని మాత్రమే కాకుండా వారికి సంబంధించిన మొత్తం కుటుంబంపై తీవ్రంగా ప్రభావాన్ని చూపుతుందన్నారు. డ్రగ్స్ సేవించడం వలన శరీరం మనస్సు సమాజిక జీవితం చిన్న భిన్నమవుతుందన్నారు. శరీరక అనారోగ్యంతో పాటు గుండె జబ్బులు కాలేయం, ఊపిరితిత్తుల సమస్యల బారిన పడి రోగనిరోధక శక్తి తగ్గడం ద్వారా ప్రాణాపాయస్థితికి చేరుకోవాల్సి వస్తుందన్నారు. మానసిక ఆందోళన జ్ఞాపకశక్తి తగ్గడం ఏకాగ్రత లోపించడం తదితర కారణాలతో డిప్రెషన్‌కి లోనై కుటుంబ కలహాలు ఆర్థిక ఇబ్బందులతో పాటు చట్టపరమైన చిక్కులను ఎదురుకోవాల్సి వస్తుందన్నారు. ఈ క్రమంలో డ్రగ్స్ ఆనవాళ్లను సమూలంగా తొలగించే సంకల్పంతో ఈగల్, పోలీస్, రెవెన్యూ, విద్య, వైద్య ఆరోగ్యం తదితర సమన్వయ శాఖల భాగస్వామ్యంతో పెద్దఎత్తున నిర్వహించిన డ్రగ్స్‌పై దండయాత్ర విజయవంతమైందన్నారు. జిల్లాలోని గుర్తించిన సుమారు 150 హాట్‌స్పాట్‌ల్లో కీలకమైన ప్రాంతాల్లో రాత్రిపూట కూడా అత్యాధునిక నైట్ విజన్ డ్రోన్లతో నిఘా ఉంచాలని సూచించారు. మాదక ద్రవ్యాలపై పోరులో స్వచ్ఛంద సంస్థలు కూడా కీలక భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. 1972 టోల్‌ఫ్రీ నంబరు గురించి ప్రజలకు తెలియజేసేలా విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరముందన్నారు. మాదకద్రవ్య సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరూ చేయూచేయూ కలిపి అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈగల్ స్టాల్స్‌తో ప్రజాబాహుళ్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మాదక ద్రవ్యాలను సమూలంగా నివారించేందుకు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ డా.జి.లక్ష్మీశ సూచించారు. పోలీస్ కమీషనర్ ఎస్వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థతో పాటు సమాజాన్ని అస్తవ్యస్తం చేసే మాదకద్రవ్యాలను సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మాదక ద్రవ్యల సరఫరా వినియోగం చేసే వారిపై ఉక్కుపాదం మోపుతున్నామని పటిష్టమైన పోలీస్ నిఘాను ఏర్పాటు చేసి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిని గురించి కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యల నిర్మూలన వినూత్న కార్యక్రమాలను ఉద్యమంగా నిర్వహించి యువతలో అవగాహన కల్పిస్తున్నామని సీపీ ఎస్వీ రాజశేఖరబాబు తెలిపారు. హాట్‌స్పాట్ ప్రాంతాలతో పాటు రైల్వేస్టేషన్, బస్టాండ్ తదితర ప్రాంతాల్లోనూ నిఘా పెంచాడంతో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని వినూత్న కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక బద్ధంగా అడుగులు వేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఫోరం ఫర్ చెల్డ్ రైట్స్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలకు నివారణపై ప్పోరేలో అవగాహన కల్పించేందుకు రూపొందించిన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పోలీస్ కమీషనర్ ఎస్వీ రాజశేఖరబాబు ఆవిష్కరించారు.

కార్యక్రమంలో డీసీపీ కేజీవీ సరిత, ఏ డి సి పి లలిత కుమారి, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, టీజీ, వయోవృద్ధుల సంక్షేమ అధికారి ఎం ఫణి దూర్జటి, డిఇవో చంద్రకళ. ఈగల్ అధికారులు ఎం.రవీంద్ర, సంక్షేమ శాఖ ముఖ్యకార్యనిర్వహణ అధికారి డా. కొల్లేటి రమేష్, హెల్త్ కేర్ అండ్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు ఎం అనిల్ కుమార్, ప్రముఖ ఫిజియాలజిస్ట్ ఆకర్ష ఫౌండేషన్ సైకాలజిస్టులు డా. శంకర్‌రావు, నవజీవన్ బాల్ భవన్ ప్రతినిధి శేఖర్‌బాబు, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ కో ఆర్డినేటర్ ఆరవ రమేష్,వివిధ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



## చిల్డ్రన్స్ పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి

**బాపట్ల మే 30 మనసులో మాట:**

బాపట్ల పట్టణం పేయింటర్స్ కాలనీలో 25 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన చిల్డ్రన్స్ పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, బాపట్ల జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి, బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ తో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,రాష్ట్ర గ్రంథాలయ అభివృద్ధి సంస్థ చైర్మన్, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తాతా జయప్రకాష్ నారాయణ,ఆర్.డి.ఓ. గ్లోరియా, బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి, బాపట్ల మార్కెట్ చైర్మన్ కాపూరి శ్రీనివాస్ రెడ్డి,మరియు కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బాలికలు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

**వేమూరు మే 30 (మనసులో మాట):**

విద్య ద్వారా బాలికలు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. జంపని అంగన్వాడీ కేంద్రంలో కిశోరి వికాస కార్యక్రమంలో భాగంగా అమృతవాణి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కిశోరి బాలికలకు భవిష్యత్తు వృత్తి అవకాశాలపై అవగాహన సదస్సు జరిగింది.ఈ సమావేశంలో అమృతవాణి మాట్లాడుతూ వ్యక్తిగత మరియు సామాజిక ఎదుగుదలకు విద్య ప్రధానమైనది అన్నారు. సామాజిక మరియు ఆర్థిక అసమానతలు తగ్గించుట ద్వారా విమర్శనాత్మకంగా ఆలోచించడానికి ప్రశ్నించడానికి మరియు ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి వారికి శక్తి నిచ్చే జ్ఞానం నైపుణ్యాలు మరియు విలువలతో వ్యక్తులను సన్నద్ధం చేస్తుందన్నారు. ప్రతి బాలిక తన విద్యను పూర్తి చేసుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని ప్రోత్సహించారు.

# ప్రత్తిపాటి పుల్లారావు పుట్టినరోజు వేడుకలు

- పేదలకు బట్టల పంపిణీ, అన్నదానం

**చిలకలూరిపేటమే 30 మనసులో మాట**

మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పుట్టినరోజు వేడుకలు పట్టణంలోని 11వ వార్డులో ఘనంగా నిర్వహించారు. వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బెజ్జం రవి ఆధ్వర్యంలో వేలూరు రోడ్డు నందు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో 200 మంది పేదలకు బట్టల పంపిణీ మరియు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సేవా కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్, మాజీ మునిసిపల్ చైర్మన్ షేక్ రఫాని, బేరింగ్ మౌలాలి, ముల్లా కరీముల్లా మరియు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ఏఎస్పీగా సలికినిడి భవ్య కిషోర్

**చిలకలూరిపేట రూరల్ మే 30 మనసులో మాట**



గతంలో కదిరి డీఎస్పీగా పని చేసిన ఎస్. భవ్య కిషోర్‌కు అడిషనల్ ఎస్పీగా పదోన్నతి లభించింది. ఆమె గ్రూప్1 2018 బ్యాచ్‌కు చెందిన అధికారి. విధుల్లో చూపిన ప్రతిభకు గాను ఈ పదోన్నతి దక్కినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఆమె మెటర్నిటీ సెలవులో ఉన్నారని వెల్లడించారు. సెలవులు ముగిసిన అనంతరం మంగళగిరి పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఆమె పదోన్నతి పట్ల పలనాడు జిల్లా చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామానికి చెందిన పోలీస్ అధికారి ఎస్పీగా పదోన్నతి పొందటం వేలూరు గ్రామానికి గర్వకారణమని గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.



# జిందాల్ ప్లాంట్‌ను సందర్శించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**యడ్లపాడుమే 30 (మనసులో మాట):**

మండలంలోని కొండవీడు గ్రామ పరిధిలో ఉన్న జిందాల్ వేస్ట్‌టుఎనర్జీ (వ్యర్థాల నుండి విద్యుత్ తయారీ) ప్లాంట్‌ను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్లాంట్‌లో చెత్తను విద్యుత్‌గా మార్చే సాంకేతిక ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన, కంట్రోల్ రూమ్‌లో అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. చాలా కాలంగా పేరుకుపోయిన వ్యర్థాల ప్రాసెసింగ్ విధానం, పర్యావరణ పరిరక్షణ చర్యలతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయబోయే మరిన్ని ప్లాంట్ల ప్రగతిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

జిందాల్ ప్లాంట్‌లో 'సైంటిఫిక్'గా గంజాయి ధ్వంసం: పవన్‌కు అధికారుల వెల్లడి జిందాల్ ప్లాంట్‌ను సందర్శించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు అధికారులు పలు వివరాలు వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న గంజాయిని గతంలో సాధారణంగా తగులబెట్టే వారని, కానీ ఇప్పుడు పర్యావరణానికి హాని కలగకుండా కోర్టు ఆదేశాల ప్రకారం పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సమక్షంలో ఇక్కడే సైంటిఫిక్ పద్ధతిలో ధ్వంసం చేస్తున్నామని వివరించారు. ఇదే పద్ధతిలో ఇప్పటివరకు దాదాపు 40 టన్నుల నిషేధిత సిగరెట్లను కూడా కాల్చివేసినట్లు అధికారులు ఆయనకు తెలియజేశారు.

# ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడితే ఖబడ్దార్

- పవన్ కళ్యాణ్‌పై విమర్శలు చేస్తే సహించేది లేదు
- జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

**చిలకలూరిపేటమే 30 (మనసులో మాట):**

జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌ను తెలంగాణా మేధావుల పేరుతో కొంతమంది విమర్శలకు పాల్పడుతున్నారని, ఆంధ్ర తెలంగాణా అంటూ విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కోకన్వీనర్ పెంటేల బాలాజి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ప్రొఫెసర్ నాగేశ్వరర్ ఈ వివాదానికి తెరలేపారని, తానే ఈ వివాదం ముగిస్తున్నానంటూ చెప్పారు. కానీ తాజాగా రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి, తెలంగాణలో పవన్ కళ్యాణ్ కు వ్యతిరేకంగా అసభ్యకరంగా తిట్టడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. జర్నలిస్టులైనా, అనలిస్టులైనా వాస్తవాలు మాట్లాడితే మేం ఖచ్చితంగా స్వాగతిస్తామని, అవాస్తవాలు మాట్లడి, లేనివి ఉన్నట్లు సృష్టించి, మా నాయకుడు పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంలో తొంగి చూసి, నోరు పారేసుకుంటే గట్టిగా బదులిస్తామని, . ఎవరినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.నోటికొచ్చిన విమర్శలు చేస్తే సహించం



పవన్ కళ్యాణ్‌పై కొంతమంది చేసిన అనుచిత వ్యాఖ్యలు, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల మధ్య ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలను బాలాజి తీవ్రంగా ఖండించారు. 12 సంవత్సరాల తర్వాత కూడా ప్రాంతీయ భేదాలు, ప్రజల సెంటిమెంట్ రెచ్చగొట్టడం దేనికి సంకేతం? ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజమే కానీ వ్యక్తిగత దూషణలు, ప్రాంతీయభావోద్వేగాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలకు ఎలాంటి స్థానం లేదన్నారు. నోరు ఉందికదా అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని, . సమాచారం ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. మీ పబ్లిసిటీ కోసం మాట్లాడితే, నోటికొచ్చిన విమర్శలు చేస్తే సహించమని హెచ్చరించారు ప్రజా వేదికలపై మాట్లాడే ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు అనేవి అర్థవంతంగా, వాస్తవాల ఆధారంగా ఉండాలే తప్ప.. వ్యక్తిగత దూషణలకు, ప్రాంతీయ సెంటిమెంట్లను రెచ్చగొట్టేలా ఉండకూడదని పెంటేల బాలాజి స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ గౌరవానికి భంగం కలిగించేలా మాట్లాడిన సదరు మేధావులు తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో జనసేన శ్రేణుల నుండి గట్టి ప్రతిఘటన తప్పదని ఆయన హెచ్చరించారు.

# ఎండా, గాలుల దెబ్బకి చుక్కలు చూస్తున్న విద్యుత్ సిబ్బంది

**కారంపూడి, మే 30, ( పలనాడు జిల్లా) మనసులో మాట :-**

వేసవికాలం ఎండల వేడిమికి కరెంటు తీగలు బాగా సాగి లూజు ఏర్పడటంతో, ఎండలతోపాటు అతిగా వీస్తున్న గాలులకు వైర్లు కొట్టుకొని తరచుగా విద్యుత్ సరఫరాలో ఆటంకాలు రావడం వల్ల,మండలంలో సిబ్బంది కొరత ఉండటం వలన, ఉన్న సిబ్బంది లైన్ల మరమ్మత్తుల నిమిత్తం ఎండల్లో తిరుగుతూ విద్యుత్ సరఫరాను పునరుద్ధిస్తూ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీనికి కారణం గతంలో 63, 100 కెవి ట్రాన్స్ఫార్మర్లు ఉండి లో టెన్షన్ ( యల్ టి ) లైన్లు వేసి బోరు బావులకు విద్యుత్ సరఫరా చేసేవారు. అయితే హెచ్ వి డి ఎస్ అనే పథకం ద్వారా మూడు బోరు బావులకు ఒక ట్రాన్స్ఫార్మర్ పెడుతూ, అప్పటివరకు బోరు బావులకు వచ్చే లో టెన్షన్ లైన్లను హై టెన్షన్ 11కె వి లైన్లుగా మార్చడం వలన ప్రతి గ్రామం లోనూ సుమారు 10 నుండి 20 కిలోమీటర్ల వరకు 11 కె.వి లైన్ గా మార్చడం జరిగినది. ఆ ట్రాన్స్ఫార్మర్ పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ అప్పుడు ఉన్న అధికారులతో కుమ్మక్కై ఎల్టి లైన్ లూజులు లాగకుండా తమ పబ్బం గడుపుకొని,తమ బిల్లులను తాము వసూలు చేసుకుని ఇక్కడ నుండి జారుకుని వెళ్ళిపోయారని తీవ్ర విమర్శలు ఉన్నాయి. అప్పుడు వారు చేసిన తప్పులను,ఆ బాధలను విద్యుత్ సిబ్బంది ఎదుర్కొంటూ ,నానా విధాలైన కష్ట నష్టాలను ఓర్చుకుంటూ విద్యుత్ వినియోగదారులకు తమ శాయశక్తుల విద్యుత్ సరఫరాను అంతరాయం లేకుండా సరఫరా చేస్తున్నామని కారంపూడి మండల విద్యుత్ సిబ్బంది తమ గోడును తమ అధికారుల వద్ద వెళ్ళబుచ్చుకుంటున్నారు. అధికారులు సైతం హెచ్ వి డి ఎస్ ట్రాన్స్ఫార్మర్లు పెట్టిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించే సమయంలో లైన్లను అప్పటి మండల అధికారులు పరిశీలించి వారి చేత పనులను సక్రమంగా చేపించి ఉన్న యెడల, ఈరోజు విద్యుత్ వినియోగదారులకు మరియు విద్యుత్ సిబ్బందికి ఈ కష్టాలు ఉండేవి కాదని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. మరీ ముఖ్యంగా సిబ్బంది కొరతతో అల్లాడిపోతూ కూడా ఉన్న సిబ్బంది తమ శాయశక్తుల శ్రమిస్తున్న కానీ రెవెన్యూ వసూళ్లు పెంచమని ఒత్తిడి పెంచటం సమంజసంగా లేదని మండల ప్రజలు అంటున్నారు. విద్యుత్ రెవెన్యూ వసూళ్లను తప్పనిసరిగా చేయాలి కానీ ప్రస్తుతం ఎండా, గాలుల వలన కరెంటు తీగలు సాగిపోయి లూజ్ అయ్యి గాలికి కొట్టుకుంటూ ,సబ్ స్టేషన్ లో బ్రేకర్లు ట్రిప్ అవుతూ, బ్రేక్డౌన్స్ అవటం వలన ప్రతిసారి ఛార్జ్ చేస్తూండటంతో బ్రేకర్లు పాడవుతున్నాయని అధికారులు మందలిస్తున్నారని ఉపకేంద్రంలోని సిబ్బంది తమ బాధలు తాము వెళ్లబుచ్చుకుంటున్నారు. అయితే ఇంత జరుగుతున్న కొంతమంది సిబ్బంది తమకేమీ పట్టదన్నట్లు తామేదో దైవంశ సంభూతులనున్నట్లుగా విధుల నిర్వహణలో అలసత్వం, అశ్రద్ధ, తాము చేయవలసిన పనిభారాన్ని ప్రైవేటు వర్కర్లపై మోపి,వారు మాత్రం తాము క్రియేట్ చేసుకున్న గ్రూపుల్లో మెసేజ్లు పెడతానికి మాత్రమే పరిమితమయ్యారని మండల ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. వారు విధులను సరిగా నిర్వర్తించనందునే ఎండలను సైతం లెక్కచేయక కారంపూడి మండల విద్యుత్ అధికారి తానే స్వయంగా లైన్లో తిరుగుతూ విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూసేందుకు ప్రయత్నం చేస్తున్నారని పట్టణ ప్రజలు ఆ అధికారిపై జాలి చూపిస్తున్నారు. మరోపక్క తమ సిబ్బందితో సరిగా పనిచేయించలేనందున విమర్శలను కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని మండల ప్రజలు అంటున్నారు. ఇది ఇలా ఉండగా కొంతమంది విద్యుత్ సిబ్బంది విద్యుత్ ఉపకేంద్రంలో విధులను నిర్వర్తిస్తున్న శాశ్వత సిబ్బంది మాత్రం షిఫ్ట్ డ్యూటీలు మాత్రమే చేస్తూ రెవెన్యూ వసూళ్లకు గాని బ్రేక్డౌన్ ఆపరేషన్స్ కి కానీ రాకుండా దూరంగా ఉండటం పై కూడా కారంపూడి పట్టణ ప్రజలు విమర్శలు చేస్తున్నారు. శాశ్వత సిబ్బందిని వదిలిపెట్టి కేవలం 15 వేల రూపాయలు తీసుకుంటూ, శాశ్వత సిబ్బందితోపాటు షిఫ్ట్ డ్యూటీలు చేసే కాంట్రాక్ట్ ఉద్యోగులను మాత్రం నానా విధాలైన పనులకు వినియోగించుకుంటున్నారని, ఒకవేళ ఎవరైనా రాని ఎడల వారిపై కొంతమంది సిబ్బంది,అధికారులు తమ ప్రతాపం చూపిస్తున్నారని కాంట్రాక్ట్ షిఫ్ట్ ఆపరేటర్లు వాపోతున్నారు. లక్షలాది రూపాయలు జీతాలుగా తీసుకునే షిఫ్ట్ డ్యూటీలు చేస్తున్న శాశ్వత సిబ్బందిని మండల, సబ్ డివిజన్ స్థాయి అధికారులు ఎందుకు వినియోగించుకోలేకపోతున్నారని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అది కాకుండా ప్రస్తుతం పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సిబ్బంది కష్టాలను తొలగించాలంటే ప్రస్తుతం ఎండలకు వైర్లు బాగా సాగి లూజులు వచ్చినందున, ఇప్పుడు మొత్తం ఒకసారి రీ స్టింగ్ చేపించిన ఎడల ఇంకా ఎప్పటికీ వైర్లు లూజు రాకుండా, ఫీల్డ్ సిబ్బంది ఇబ్బందులను తొలగించిన వారు అవుతారని, వారు ముఖ్యంగా బ్రేక్డౌన్స్ అనే సమస్య లేకపోతే విద్యుత్ రెవెన్యూ పై దృష్టి సారించి ఈసారి సి పి డి సి ఎల్ పరిధిలో 125 పర్సెంట్ రెవెన్యూ వసూళ్లు చేసి మరోసారి వారి సత్తాను చాటుకునే విధంగా ఉన్నతాధికారులు అవకాశం ఇచ్చినట్లుగా ఉంటుందని మండల ప్రజలు సూచనలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పైన తెలిపిన సమస్యలపై చర్యలు తీసుకొని ఇటు వినియోగదారులకు అటు విద్యుత్ సిబ్బందికి ఇబ్బందులు లేకుండా చేయవలసిందిగా మండల ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ కాంగ్రెస్ రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశం

- నేషనల్ కోఆర్డినేటర్ ఓబీసీ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ ఆంధ్ర ప్రదేశ్ రుద్ర సంతోష్ గారు ఛార్జ్
- త్వరలోనే రాష్ట్రస్థాయి ఓబిసి మహాసభ ఏర్పాటు - ఢిల్లీ నుండి పెద్దలు
- షర్మిల గారి నాయకత్వంలో బలపడుతున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ
- రాష్ట్రంలో ఓబీసీ డిపార్ట్మెంట్ ముందంజు సంతోషకరం - నేషనల్ కోఆర్డినేటర్ రుద్ర సంతోష్ కుమార్
- బీసీలను మోసం చేసిన బీజేపీకి 2029లో ప్రజలే గుణపాఠం చెబుతారు – కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ హెచ్చరిక
- శౌంరి నాగరాజు గారు రాష్ట్ర ఓబీసీ కాంగ్రెస్ చైర్మన్

**విజయవాడ, మే 30 (మనసులో-మాట ప్రత్యేక ప్రతినిధి) :**

దేశ రాజకీయ చరిత్రలో బీసీలు, రైతులు, కార్మికులు, చేనేత కార్మికులు, చిన్న వ్యాపారులు, యువత, మహిళలు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. కానీ గత 12 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బీసీల అభివృద్ధి పేరుతో ఎన్నో హామీలు ఇచ్చి, ఆచరణలో మాత్రం వారిని తీవ్రంగా నిరాశపరిచిందని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ డిపార్ట్మెంట్ తరపున మేము ప్రజలకు తెలియజేస్తున్నాం.

2014లో అధికారంలోకి వచ్చినప్పుడు "సబ్కా సాథ్ – సబ్కా వికాస్" అంటూ అందరికీ సమాన న్యాయం చేస్తామని చెప్పిన ప్రధాని నరేంద్ర మోడీ గారు, బీసీలకు రాజకీయ, ఆర్థిక, విద్యా రంగాల్లో ప్రత్యేక అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఈ 12 సంవత్సరాల కాలంలో బీసీలకు లభించిన ప్రయోజనాల కంటే ప్రచారం ఎక్కువగా కనిపించింది. దేశంలో బీసీల అసలు జనాభా ఎంత ఉందో తెలుసుకునేందుకు కుల గణన చేపట్టాలని అనేక రాజకీయ పార్టీలు, సామాజిక సంఘాలు, మేధావులు ఎన్నో సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నాయి. కానీ కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తూ వచ్చింది. బీసీల జనాభా, వారి సామాజికఆర్థిక పరిస్థితులపై పూర్తి సమాచారం లేకుండా వారి అభివృద్ధికి సరైన ప్రణాళికలు ఎలా రూపొందిస్తారని మేము ప్రశ్నిస్తున్నాం.

ఇంకోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా ప్రైవేటీకరణ చేయడం వల్ల లక్షలాది ఉద్యోగ అవకాశాలు తగ్గిపోయాయి. ప్రభుత్వ ఉద్యోగాలే బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు మరియు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం అందించే ప్రధాన మార్గం. కానీ ప్రభుత్వ రంగాన్ని బలహీనపరచడం ద్వారా రిజర్వేషన్ల అవకాశాలు కూడా క్రమంగా తగ్గిపోతున్నాయనే ఆందోళన ప్రజల్లో పెరుగుతోంది.

దేశ యువత పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. ప్రతి సంవత్సరం కోట్లాది మంది యువకులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. చదువుకున్న యువతకు స్థిరమైన ఉపాధి లేకపోవడం, పోటీ పరీక్షల నిర్వహణలో వివాదాలు, నియామకాలలో ఆలస్యం వంటి సమస్యలు వారి భవిష్యత్తుపై ప్రభావం చూపుతున్నాయి.

రైతుల పరిస్థితి కూడా భిన్నంగా లేదు. ఎరువులు, విత్తనాలు, డీజిల్, విద్యుత్ ఖర్చులు పెరిగిపోయాయి. పంటలకు గిట్టుబాటు ధరలు లభించక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. చేనేత కార్మికులు, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, నాయీబ్రాహ్మణ, మత్స్యకారులు, గౌడలు, యాదవులు, రజకులు, విశ్వబ్రాహ్మణులు వంటి సంప్రదాయ వృత్తులపై ఆధారపడిన కుటుంబాలు జీవనోపాధి కోసం తీవ్రంగా పోరాడుతున్నాయి.

బీజేపీ ప్రభుత్వం ప్రజల అసలు సమస్యలైన నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతు సంక్షోభం, సామాజిక న్యాయం వంటి అంశాలపై సమాధానం చెప్పకుండా మతాన్ని, భావోద్వేగాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ప్రజల మధ్య ఐక్యతను పెంచాల్సిన ప్రభుత్వాలు విభజన రాజకీయాలకు దూరంగా ఉండాలని మేము కోరుతున్నాం.

దేశ ప్రజలు ఇప్పుడు వాస్తవాలను అర్థం చేసుకుంటున్నారు. ప్రచారానికి, వాస్తవ అభివృద్ధికి మధ్య ఉన్న తేడాను గుర్తిస్తున్నారు. గత 12 సంవత్సరాలుగా దేశ సంపద కొద్దిమంది కార్పొరేట్ వర్గాల చేతుల్లో కేంద్రీకృతమవుతుండగా, సాధారణ ప్రజల జీవన వ్యయం మాత్రం రోజురోజుకీ పెరుగుతోంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య కుటుంబాలపై అదనపు భారం మోపుతున్నాయి.

ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ డిపార్ట్మెంట్ రాష్ట్రవ్యాప్తంగా బీసీల ఐక్యత కోసం పెద్ద ఎత్తున ఉద్యమాత్మక కార్యక్రమాలు చేపట్టబోతోంది. ఇప్పటికే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని 26 జిల్లాల్లో జిల్లా ఓబీసీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, నియోజకవర్గ చైర్మన్లు, నియోజకవర్గ వైస్ చైర్మన్లు, మండల చైర్మన్లు, మండల వైస్ చైర్మన్లు, మహిళా ఓబీసీ చైర్మన్లు, మహిళా ఓబీసీ వైస్ చైర్మన్లతో కూడిన బలమైన సంస్థాగత నిర్మాణం పూర్తయింది. రాబోయే రోజుల్లో గ్రామ కమిటీలు, వార్డ్ కమిటీలు కూడా పూర్తిచేసి రాష్ట్రంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డు, ప్రతి బీసీ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలతో అనుసంధానం చేయబోతున్నాం. బీసీల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం, విద్యా అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు, సామాజిక న్యాయం కోసం మరింత బలంగా పోరాటం చేయబోతున్నాం.

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి గారి మార్గదర్శకత్వంలో ఓబీసీ డిపార్ట్మెంట్ రాష్ట్రవ్యాప్తంగా మరింత చురుకుగా పనిచేస్తుంది. ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ప్రజల మధ్యకు వెళ్లి బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై అవగాహన కల్పించాలి. ప్రజల సమస్యలను ప్రజల భాషలో ప్రజలకు వివరించారు.

*ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐసీసీ ఓబీసీ డిపార్ట్మెంట్ నేషనల్ కోఆర్డినేటర్ మరియు ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ రుద్ర సంతోష్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ డిపార్ట్మెంట్‌ను గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మరింత పటిష్టంగా నిర్మించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రతి జిల్లా, నియోజకవర్గ, మండల మరియు గ్రామ కమిటీలను తక్షణమే పూర్తి చేసి పార్టీని ప్రజల్లోకి మరింత బలోపేతంగా తీసుకెళ్లాలని నాయకులకు సూచించారు. త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ ఓబీసీ మహాసభ నిర్వహించనున్నట్లు వెల్లడిస్తూ, ఆ సభకు ఢిల్లీ నుండి జాతీయ నాయకత్వంతో పాటు నేషనల్ చైర్మన్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ప్రముఖ కాంగ్రెస్ నాయకులు హాజరవుతారని తెలిపారు. దేశంలో ఓబీసీల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం నిజాయితీగా పోరాడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ గారేనని పేర్కొంటూ, “మాకు ఎంత జనాభా ఉందో మాకు అంత హక్కు, అంత వాటా” అనే రాహుల్ గాంధీ గారి నినాదాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యరూపంలోకి తీసుకువస్తుందని స్పష్టం చేశారు. బీజేపీ ప్రభుత్వం ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించకుండా ఓబీసీలను మోసం చేసిందని విమర్శిస్తూ, రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ గారిని దేశ ప్రధానమంత్రిగా చేయడం ద్వారా సామాజిక న్యాయం సాధ్యమవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా ఓబీసీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇస్తూ, ఓబీసీలందరూ రాజకీయ భేదాలు పక్కన పెట్టి ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. అలాగే స్థానికంగా కొన్ని రాజకీయ పార్టీలు బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ ఓబీసీల ప్రయోజనాలను దెబ్బతీస్తున్నాయని ఆరోపిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ డిపార్ట్మెంట్‌ను మరింత బలంగా నిర్మించేందుకు రాష్ట్ర నాయకత్వం సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్వలి గారు విజయవాడ నగర అధ్యక్షుడు నరహరిశెట్టి గారు జనరల్ సెక్రెటరీ అడ్మిన్ ఇంచార్జ్ శివాజీ గారు మాజీ అధికార ప్రతినిధి రాణి మేకల సతీష్ అలానే రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల ఓబిసి చైర్మన్లు 100 నియోజకవర్గాల నుండి నియోజకవర్గ చైర్మన్లు వైస్ చైర్మన్లు అలానే రాష్ట్ర ఓబిసి కార్యవర్గం మొత్తం భారీగా పాల్గొనడం జరిగింది.

# బాలికలు విద్య ద్వారానే అభివృద్ధి చుండూరు

**చుండూరు మే 30(మనసులో మాట):**



బాలికలు విద్య ద్వారానే అభివృద్ధి చెందుతారని మోదుకురు సెక్టర్ సూపర్వైజర్ పద్మావతి అన్నారు. శనివారం తొట్టెంపూడి అంగన్వాడి కేంద్రంలో కిశోరి వికాసం కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిశోరి బాధితులకు భవిష్యత్తు వృత్తి అవకాశాల అన్వేషణపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో పద్మావతి మాట్లాడుతూ బాలికలు విద్యతోపాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలు నాయకత్వ లక్షణాలు సమయపాలన ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడం ద్వారా జీవితంలో విజయాలను సాధించవచ్చని తెలిపారు. బాలికలు ఉన్నత విద్య ఉత్తమ శిక్షణతో వారి భవిష్యత్తు కు బంగారు బాట వేసుకోవాలన్నారు. బాలికలు విద్యతో పాటు నైపుణ్య అభివృద్ధి కోర్సులు నేర్చుకోవాలన్నారు. బాలికలకు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఎస్కె నాగలక్ష్మి, ఏఎన్ఎం పద్మ, అంగన్వాడి కార్యకర్తలు దయమ్మ, హెల్పర్ల సురేఖ, ప్రసన్నలక్ష్మి కిశోరి బాలికలు పాల్గొన్నారు.

# కనపర్రులో పౌరహక్కుల దినోత్సవం

**నాదెండ్ల మే 30 మనసులోమాట**

పల్నాడు జిల్లా నాదెండ్ల మండల పరిధిలోని కనపర్రు గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో కుటుంబరావు మాట్లాడుతూ.. ప్రజలంతా పౌరహక్కులపై అవగాహన కలిగి ఉండాలని, వివక్ష లేని సమాజ స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని సమస్యల పరిష్కారానికి రెవెన్యూ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన పేర్కొన్న ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రముఖులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



మనసులో మాట





# పుతుంబాక వెంకటపతికి ఘన నివాళులు

**సత్తెనపల్లి మే 30 (మనసులో మాట)**

సత్తెనపల్లి పట్టణంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సత్తెనపల్లి మాజీ శాసనసభ్యులు స్వర్గీయ కామ్రేడ్ పుతుంబాక వెంకటపతి 33వ వర్ధంతి సభలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వెంకటపతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి,అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా ప్రజాతంత్ర పని విధానంతో సిపిఎం శాసనసభ్యులుగా పని చేశారని,. ఈ సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి డి విమల అధ్యక్షత వహించారు. దేశ ప్రధాని మోడీ మొదలుకొని ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎమ్మెల్యేలు,వార్డు కౌన్సిలర్ల వరకు అవినీతి,అధికార దుర్వినియోగానికి, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ, ప్రతిపక్షాలపై దాడులకు దిగుతున్నారని అన్నారు.ఈ ధోరణి ప్రజాస్వామ్యానికి తీవ్ర విగ్రహం కలిగిస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో పుతుంబాక వెంకటపతిని ఆదర్శంగా తీసుకొని పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వెంకటపతి ఊటుకూరు గ్రామ సర్పంచ్ గా పనిచేసినా, ఫిరంగిపురం సమితి ప్రెసిడెంట్ గా పనిచేసినా,సత్తెనపల్లి శాసనసభ్యులుగా పనిచేసినా ఎక్కడ అవినీతికి,అధికార దుర్వినియోగానికి, కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డ పరిస్థితులు కాన రాలేదని అన్నారు. ఆయన నిరంతరం అధికారులతో ,ప్రజలతో మమేకమై ప్రజాతంత్ర పని విధానంతో పని చేశారని అన్నారు. కమ్యూనిస్టులే ప్రజా ప్రతినిధులు అయితే ఎలా పనిచేస్తారు ఆయన చేసి చూపించారని అన్నారు. ఈ సభలో సిపిఎం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు గద్దె చలమయ్య మాట్లాడుతూ కామ్రేడ్ వెంకటపతి యువకుడిగా ఉన్నప్పుడే కామ్రేడ్ ఆమంచి నరసింహారావుతో కలిసి కమ్యూనిస్టు ఉద్యమంలో పని చేశారని అన్నారు.వెంకటపతి ప్రజాతంత్ర పని విధానంతో,స్వయంకృషితో ప్రజానాయకుడిగా ఎదిగారని అన్నారు. స్వాతంత్ర్యానంతరం భారత ప్రభుత్వం బెల్లంకొండ మండలంలో పేదలు సాగు చేసుకుంటున్న పంచాయతీ ఫారెస్ట్ భూములను రిజర్వ్ ఫారెస్ట్ భూములలో కలపాలని కుట్ర చేస్తుంది. ఇది గమనించిన వెంకటపతి సత్తెనపల్లి నుండి బెల్లంకొండ ప్రాంతానికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను అక్కడి ప్రజలకు వివరించి ప్రజలను చైతన్య పరసి ఉద్యమం చేపట్టాడని అన్నారు. పోలీసుల హెచ్చరికలను సైతం లెక్కచేయకుండా అక్కడే ప్రజలందరితో కలిసి పంచాయతీ ఫారెస్ట్ భూములను ఆక్రమించుకొన్నారు. ఈ నేపథ్యంలో వెంకటపతి పై ఎన్ని కేసులు పెట్టినప్పటికీ వెనకడుగు వేయకుండా ఆ భూములను సాగు చేసుకుంటున్న పేదలకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చేవరకు పోరాడి సాధించారని అన్నారు. ప్రజాతంత్ర పని విధానం అంటే ఏమిటో వెంకటపతి ఈ పోరాటం ద్వారా చేసి చూపించారని అన్నారు. కామ్రేడ్ వెంకటపతి చదువుకున్నది నాలుగో తరగతి అయినప్పటికీ స్వయంకృషితో ఇంగ్లీష్ నేర్చుకొని హిందూ పేపర్ చదవడం ద్వారా అంతర్జాతీయ రాజకీయ విషయాలను తెలుసుకున్నారని అన్నారు కమ్యూనిస్టు పార్టీ సభ్యులందరూ పార్టీ లక్ష్యాలను సాధించాలంటే వెంకటపతిని ఆదర్శంగా తీసుకొని ప్రజాతంత్ర పని విధానంతో పని చేయడం ద్వారా సాధించగలమని అన్నారు. ఈ సభలో సిపిఎం పలనాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అనుముల లక్ష్మేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సిపిఎం కార్యకర్తలు కమ్యూనిస్టు ప్రమాణాలను పాటిస్తూ, క్రమశిక్షణతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ముందుగా స్థానిక సిపిఎం కార్యాలయం నుండి బైక్ ర్యాలీగా బయలుదేరి ఆర్టీసీ బస్టాండ్ వద్దనున్న వెంకటపతి స్తూపం వద్దకు చేరుకొని వెంకటపతి స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య, సిపిఎం మండల కార్యదర్శి పి మహేష్, డి పుల్లారావు, ఈ లింగయ్య, జీ ఉమాశ్రీ, జి రజిని,జి బాలకృష్ణ, ఎం జ్యోతి, పి ప్రభాకర్, ఈ అరుణ, కే దుర్గారావు ,సీనియర్ నాయకులు కూరపాటి శంకర్రావు, జి సుసులోవ్,డి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి పై అంతస్తువార్డు నుంచి దూకి రోగి ఆత్మహత్య..!

**గుంటూరు మే 30 (మనసులో మాట )**



GGH లోఆసుపత్రి కిడ్నీవార్డు పైనుంచి దూకి పశ్చిమగోదావరి జిల్లాకు చెందినవ్యక్తి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. కాలకృత్యాల కోసం బాత్రూంలోకి వెళ్లిన ఆయన కిటికీ నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన పరిసర ప్రాంత సిబ్బంది,రోగి బంధువులు వైద్యులకు,స్థానిక ఔట్ పోస్ట్ పోలీస్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ప్రదేశానికి చేరుకొని దర్యాప్తు ఆరంభించారు.పశ్చిమగోదావరి జిల్లా ఉండి గ్రామానికి చెందిన చెన్నం శెట్టి శ్రీనివాస్ అనే 50 ఏళ్ల వ్యక్తి కిడ్నీ సమస్యతో ఈనెల 23న గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సకు చేరారు. చికిత్స పొందుతూ శనివారం ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారు. ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు. గతంలోనే భార్య మృతి చెందారు. శ్రీనివాస్ ఆత్మహత్యకు గల కారణాలను పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కిడ్నీ వార్డులో ఆత్మహత్యా ఘటన పరిసర ప్రాంత వార్డుల్లోని రోగుల్లోను, సిబ్బందిలోను కలకలం రేపింది.

## ఆహ్లాదకరంగా ఎన్టీఆర్ స్టేడియం రూపకల్పన

**గుంటూరు మే 30 (మనసులో మాట)**



ఎన్.టి.ఆర్ స్టేడియాన్ని అధునాతన ప్రమాణాలతో, ఆహ్లాదకరంగా ఉండేలా గ్రీనరి అభివృద్ధి చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని నగర కమిషనర్ కే. మయూర్ అశోక్ తెలిపారు. శనివారం నగర పాలక సంస్థలోని కమిషనర్ ఛాంబర్ నందు ఎన్.టి.ఆర్ స్టేడియం పాలకవర్గం మరియు ఆకాష్ ఆర్కిటెక్ ప్రతినిధులతో, జియంసి అధికారులతో ఎన్.టి.ఆర్ స్టేడియం అభివృద్ధి పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.సమావేశం నందు తొలుత స్టేడియంలో మహిళకు, పురుషులకు వేరుగా వేరుగా జిమ్ లను అభివృద్ధి చేయడానికి ఆకాష్ ఆర్కిటెక్ సంస్థ ప్రతినిధులు తయారు చేసిన ప్రతిపాదనలు మరియు డిజైన్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలో ఎన్.టి.ఆర్ స్టేడియానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, అటువంటి స్టేడియాన్ని ప్రజల సౌకర్యార్ధం అంతర్జాతీయ ప్రమాణాలతో, ఆహ్లాదకరంగా ఉండేలా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దానికి కోసం ప్రత్యేకంగా కన్సల్టెంట్ల ద్వారా ప్రతిపాదనలు తయారు చేయిస్తున్నామన్నారు. సదరు కన్సల్టెంట్లు స్టేడియంలోని జిమ్ లను స్రీ, పురుషులకు ప్రత్యేకంగా అత్యాధునిక పరికరాలతో అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారని తెలిపారు. సదరు జిమ్ లలో ఆధునిక వెయిట్ లిఫ్టింగ్ పరికరాలు, ట్రేడ్ మిల్స్, స్టీం బాత్ మరియు ఇతర పరికరాలు ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. అంతేకాక ఎన్.టి.ఆర్ స్టేడియంలోని వాకింగ్ ట్రాక్, టెన్నిస్, వాలీ బాలల్ కోర్టులలో సమస్యలేమైనా ఉంటె వాటికి కూడా పూర్తి స్తాయిలో మరమ్మతులు చేయిస్తామన్నారు. అదేవిధంగా వాకింగ్ చేయుటకు స్టేడియానికి వచ్చే ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా గ్రీనరి అభివృద్ధి చేయాలని, దానికి అవసరమైన మొక్కలను నాటాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఇంకా స్టేడియంలో అసరమైన మౌలిక సదుపాయాలను గుర్తించి వాటిని అభివృద్ధి చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సదరు సమావేశం ఎన్.టి.ఆర్ స్టేడియం సెక్రటరీ వజ్జా రామాక్రిష్ణ, కమిటీ మెంబర్లు, ఆకాష్ ఆర్కిటెక్ సూరజ్ వారి ప్రతినిధులు, నగర పాలక సంస్థ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





# అవినీతి తిమింగలం బొల్లా బ్రహ్మనాయుడు

- ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు
- విలేకరులతో మాట్లాడుతున్న జివి ఆంజనేయులు

**సింగరచెరువులో నీటిని పరిశీలిస్తు-న్న జివి**

వినుకొండ,మే 30,(మనసులో మాట) పట్టణంలోని ప్రధాన తాగునీటి నిల్వ కేంద్రమైన సింగరచెరువును ప్రభుత్వ చీఫ్ విప్ జివి శనివారం సందర్శించారు. పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా సాగర్ జలాలతో ఈ చెరువును వెంటనే నింపాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం వినుకొండ పట్టణం శివారు చెక్ వాగు వద్ద నిర్మాణంలో ఉన్న మురుగునీటి శుద్ధి ప్లాంట్ ఎస్ టి పి యూనిట్ పనులను పరిశీలించారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బొల్లా బ్రహ్మనాయుడు ఒక అవినీతి తిమింగలమని, జోసెఫ్ ఫీల్డ్ అనే దళితుని భూములను కూడా వినుకొండలో కబ్జా చేశారని మండిపడ్డారు, ఈ రాష్ట్రంలో అవినీతి చాలక పక్క రాష్ట్రాల్లో ప్రభుత్వ భూములను కాజేసేందుకు తప్పుడు జీవోలు సృష్టించి భూ కబ్జాలకు పాల్పడటం సిగ్గు చేటని విమర్శించారు. తెలంగాణలో రూ. 1500 కోట్ల విలువైన భూములను కేవలం రూ. 35 కోట్లకు దోచుకోవాలని ప్రయత్నించడం వినుకొండ ప్రాంతానికి బాధాకరమన్నారు. "ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా" అన్నట్లు జగన్ అవినీతి చేస్తుంటే, వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కూడా అవినీతి, భూ కబ్జాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ రాష్ట్రాన్ని దోచుకొని, రూ. 10 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని తీవ్ర ఆర్థిక కష్టాల్లోకి నెట్టేశారని విమర్శించారు. వినుకొండలో పేద ప్రజలకు ఇళ్ల స్థలాల పేరుతో బొల్లా బ్రహ్మనాయుడు తన సొంత భూములను ప్రభుత్వానికి విక్రయించి రూ. 18 కోట్లు సంపాదించారని ఘాటుగా స్పందించారు. పేదలకు నివాసయోగ్యం కాని, నిరుపయోగమైన భూములు ఇచ్చి పేద, బడుగు, బలహీన వర్గాలకు బొల్లా అన్యాయం చేశారని దుయ్యబట్టారు. ఇలాంటి వాళ్ళు రాజకీయాల్లో ఉండే అవకాశం లేదని, రాజకీయాల నుంచి తక్షణమే బొల్లాను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ హయాంలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని జీవీ ఆంజనేయులు తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా వినుకొండలో రూ. 18.47 కోట్లతో రెండు ఎస్ టి పి ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా మురుగునీటి శుద్ధి ఎంతో దోహదపడుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వలన టిడ్కో ఇళ్ళు, ఎస్ టి పి యూనిట్లు, ఇతర పథకాలు పట్టించుకోలేదని, దీంతో కేంద్రం నుండి రావలసిన 80 శాతం నిధులు వెనక్కిపోగా, కేటాయించవలసిన 20 శాతం నిధులు కూడా వైసీపీ ప్రభుత్వం కేంద్ర నిధులను సద్వినియోగం చేసుకోలేక చేతులెత్తేసిందని ధ్వజమెత్తారు. వినుకొండ పట్టణంలోని కారంపూడి రోడ్డులో నూతనంగా రూ. 2 కోట్ల వ్యయంతో అమృత్ పథకం కింద వెట్ అండ్ డ్రై యూనిట్‌ను తెస్తున్నామన్నారు. వినుకొండ పట్టణంలో రూ. 240 కోట్ల రూపాయల నిధులతో అమృత్ 2.0 పనులు శరవేగంగా జరుగుతున్నాయని, రెండేళ్లలో పనులు పూర్తి చేసి ప్రతి రోజూ ప్రజలకు తాగునీటిని అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అమరావతి నిర్మాణం, పోలవరం నిర్మాణం వేగంగా చేపట్టడమే కాకుండా వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను లాభాల బాట పట్టించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాలని, వైసీపీ ఎప్పటికీ అధికారంలోకి రాకుండా ప్రజలు జాగ్రత్తపడాలని జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ మల్లికార్జునరావు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు టీడీపీ భరోసా...

- రూ. 5 లక్షల బీమా చెక్కులు అందజేసిన జీవీ ఆంజనేయులు

**వినుకొండ,మే30 ,(మనసులో మాట)**



మండలం పిట్టంబండ గ్రామానికి చెందిన జిర్రా తిరుపాల్ కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వ ప్రమాద బీమా కింద ఐదు లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చెక్కును ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే కార్యకర్తల సంక్షేమానికి, వారి కుటుంబాల భద్రతకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తను తమ కుటుంబ సభ్యుడిగా భావిస్తామని, ఇలాంటి కష్టసమయాల్లో వారిని ఆదుకోవడమే కాకుండా భవిష్యత్తులోనూ అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అన్న నందమూరి తారక రామారావు గారి ఆశయ సాధన దిశగా పేద, మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, ప్రతి కార్యకర్త సంక్షేమానికి పెద్దపీట వేసినప్పుడే పార్టీ ఆశయం నెరవేరుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తలకు ధీమా కల్పించేలా ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టి, నిరంతరం వారి భద్రత గురించి ఆలోచించే ఘనత పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌కే దక్కుతుందని కొనియాడారు ఈ మొత్తాన్ని బాధిత కుటుంబాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని, కష్ట కాలంలో ధైర్యంగా ఉండాలని జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు నాయకులు పాల్గొన్నారు.

# జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా డా. సుందరాచారి కి అదనపు బాధ్యతలు

**గుంటూరు మే 30 మనసులో మాట**



ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (జీజీహెచ్) సూపరింటెండెంట్‌గా సేవలందిస్తున్న డా. ఎస్.ఎస్.వి. రమణ శనివారంపదవీ విరమణ కార్యక్రమం జరిగింది. ఈ నేపథ్యంలో, వైద్య విద్యా సంచాలకుల కార్యాలయం (డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్), గుంటూరు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సూపరింటెండెంట్ పూర్తి అదనపు బాధ్యతలను, ప్రస్తుతం గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న డా. ఎన్.వి.వి. సుందరాచారికి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గుంటూరు వైద్య కళాశాలలో డా. సుందరాచారి నాయకత్వంలో గత కొంతకాలంగా చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు విశేష గుర్తింపు పొందిన విషయం తెలిసిందే. మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యా ప్రమాణాల మెరుగుదల, ఆధునిక సాంకేతిక వనరుల కల్పన, ప్రజా ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు వంటి అనేక కార్యక్రమాలు ఆయన హయాంలో విజయవంతంగా అమలయ్యాయి.ఈ నేపథ్యంలో ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో కూడా ఇదే తరహా అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని పలువురు వైద్యులు, అధ్యాపకులు మరియు సిబ్బంది ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డా. సుందరాచారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో జీజీహెచ్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# పేట పోక్సో కేసులో నిందితుడికి 3 ఏళ్ల శిక్ష

- విశాఖ స్పెషల్ హోమ్‌కు తరలింపు

**చిలకలూరిపేట రూరల్ మే30 మనసులో మాట**

చిలకలూరిపేట 2022లో పేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఒక ఐదేళ్ల బాలికపై పోక్సో కేసులో నిందితుడికి కోర్టు మూడు సంవత్సరాల శిక్ష విధించింది. ఈ శిక్షా కాలాన్ని అనుభవించేందుకు నిందితుడిని విశాఖపట్నంలోని స్పెషల్ హోమ్‌కు పంపాలని గుంటూరు జువైనల్ జస్టిస్ బోర్డు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి శోభారాణి ఉత్తర్వులు జారీ చేశారు. చిలకలూరిపేట మండలం కావూరు గ్రామానికి చెందిన ఓ మహిళ తన 5 ఏళ్ల కుమార్తెను అమ్మమ్మ వద్ద వదిలి వెళ్లిన సమయంలో ఈ ఘోరం జరిగింది. బాలిక రోడ్డుపై ఆడుకుంటుండగా, నిందితుడు ఆమెను పక్కనే ఉన్న నిర్మాణంలో ఉన్న ఇంట్లోకి తీసుకెళ్లి వేధించాడు. బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి రూరల్ ఎస్సై వి. బాలకృష్ణ కేసు నమోదు చేయగా, నరసరావుపేట మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ యు. రవిచంద్ర దర్యాప్తు పూర్తి చేసి చార్జ్ షీట్ దాఖలు చేశారు. పోలీస్ అధికారులకు ఎస్పీ అభినందనలు పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్ ఆదేశాల మేరకు అమలవుతున్న "ట్రైల్ కేసుల ప్రత్యేక పర్యవేక్షణ" ఈ కేసులో సత్ఫలితాలను ఇచ్చింది. నరసరావుపేట డిఎస్పీ ఎం. హనుమంతరావు పర్యవేక్షణలో, చిలకలూరి రూరల్ సీఐ బి. సుబ్బానాయుడు బృందం కోర్టులో సరైన సాక్ష్యాధారాలను ప్రవేశపెట్టింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్.ఎస్.ఎస్. సుకుమార్ కేసు నిరూపణలో కీలక పాత్ర పోషించారు. నిందితుడికి శిక్ష పడేలా శ్రమించిన పోలీస్ అధికారులు, కోర్టు మానిటరింగ్ సిబ్బందిని ఎస్పీ కృష్ణారావు ప్రత్యేకంగా అభినందించారు.



## గ్రామపంచాయతీ తరుపున సైడ్ కాలువల పూడికతీత

**నాదెండ్ల మే 30 మనసులోమాట**

పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం సంక్రాంతి పాడు గ్రామంలో సైడ్ కాలువల పూడిక తీత గ్రామ పంచాయతీ తరఫున గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సాంబశివరావు గ్రామంలో ఉన్న అన్ని బజార్లలో కాలువల్లో పూడి క పోయిన మట్టిని, గ్రామ గుమస్తా అయినటువంటి కట్టిబోయిన వెంకటసుబ్బయ్య ద్వారా, విలేజ్ లో ఉన్న అన్ని బజార్లు అన్ని ఏరియాల లో సైడ్ కాలువలు పూడిక తీత కూలీలను పక్క గ్రామాల నుండి తెప్పించి గ్రామంలో ఉన్న చెత్తాచెదారం, పూడిపోయిన మట్టి శానిటేషన్ వర్కర్స్ ను పిలిపించి వారి ద్వారా సైడ్ కాలవలు మరమ్మత్తులు చేపట్టారు. పంచాయతీ అనుమతి తో గ్రామంలో ఏ ప్రాబ్లమ్స్ ఉన్నా త్వరగా స్పందించి గ్రామ ప్రజలకు వారి యొక్క సమస్యలను సత్వరమే పరిస్థితి ఉంచవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.

## 33%మహిళా రిజర్వేషన్స్ ప్రకటించటం హర్షనీయం

- **జాతీయ బీసీ బహుజన ఫ్రంట్ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు**



**చిలకలూరిపేట మే 30 (మనసులో మాట):**

33% మహిళా రిజర్వేషన్లు సామాజిక విప్లవం అని మహిళా సాధికారతకు నేటి ప్రభుత్వం కట్టుబడి ఉందని పార్టీ పదవులలో 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తామన్న చారిత్రాత్మక నిర్ణయం మంత్రి నారా లోకేష్ తీసుకోవడం హర్షనీయమని జాతీయ బీసీ బహుజన ఫ్రంట్ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు తెలిపారు.

మాటలకు పరిమితం కాకుండా ఆచరణలో చూపించే సంస్కరణ అని అన్నారు. 30 సంవత్సరాల పాటు కేంద్ర పాలకులు మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు ఉపకోటా తెల్చ లేదని గుర్తు చేశారు

ఆనాటి ముఖ్య మంత్రి ఎన్టీ రామారావు మహిళలకు పురుషులతో సమానంగా ఆస్తి హక్కు కల్పించాలని నేడు సీఎం చంద్రబాబు మంత్రి లోకేష్ మహిళా రిజర్వేషన్లు ప్రకటించటం దేశానికి ఆదర్శం గా నిలిచారని అన్నారు.

టిడిపి ప్రభుత్వం మహిళలకు డ్వాక్రా రుణాలు ద్వారా ఆర్థిక స్థితిని బలోపేతం చేయటం, వంటగ్యాస్ సబ్సిడీలు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యము, మహిళా శక్తిని వారి అపార మైన శ్రమను గుర్తించి రాజకీయాలలో సముచిత స్థానం కల్పించడం నేటి ప్రభుత్వానికే సాధ్యమైందని నరసింహారావు అన్నారు.

# గ్రీన్ గుంటూరుకు ప్రణాళికలు సిద్ధం చేయండి

**గుంటూరు మే 30 (మనసులో మాట)**



రానున్న వర్షాకాలంలో గుంటూరు నగరంలో గ్రీనరి అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ అధికారులను ఆదేశించారు. శనివారం నగర పాలక సంస్థలోని ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ నందు రానున్న వర్షాకాలంలో గ్రీనరి అభివృద్ధి మరియు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై వివిధ విభాగాధిపతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రానున్న వర్షాకాలంలో గుంటూరు నగరంలో గ్రీనరీని అభివృద్ధి చేయడానికి పార్కులు మరియు సెంట్రల్ డివైడర్లలో మొక్కలను విరివిగా నాటాలని, పార్కులలో ఉన్న సిబ్బంది అందరికి విధులు కేటాయించాలని ఆదేశించారు. అలాగే అత్యవసర సమయాల్లో భారీ గాలులతో వర్షాలు కురిసే సమయాల్లో భారీ వృక్షాలు పడిపోయే సమయాల్లో నగర పాలక సంస్థ అధికారులు, అటవీశాఖ అధికారులు సంయుక్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వాటిని తొలగించడానికి చర్యలు తీసుకోవాలని, అందుకు అవసరమైన సామగ్రిని బుధవారం నాటికి సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతేకాక నగరంలో కూలడానికి సిద్ధంగా ఉన్న శిధిలమైన వృక్షాలను గుర్తించడానికి అటవీ శాఖ మరియు నాగార్జున యూనివర్సిటీ బోటనీ విభాగం అధ్యాపకుల సహకారం కోసం వారికి లేఖలు పంపాలన్నారు. అంతేకాక పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు సిబ్బంది నగరంలో శిధిలావస్థలో ఉన్న భవనాల జాబితాలను సిద్ధం చేసి, సదరు భవనాలను ఖాళీ చేయుటకు యజమానులకు నోటీసులను అందజేయాలన్నారు. అలాగే నగరంలో ఉన్నహోర్డింగ్స్ పై దృష్టి సారించి, హోర్డింగ్స్ యొక్క స్ట్రక్చరల్ స్టేబిలిటి సర్టిఫికేట్లను సచివాలయాల వారీగా కార్యదర్శులు అందజేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో బహులంతస్తుల భవన నిర్మాణాలు జరిగే సమయాల్లో పిల్లర్లు నిర్మించడానికి గుంటలు తీసే సమయాల్లో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా, ఆస్తి నష్టం మరియు ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సదరు సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సి.హెచ్ శ్రీనివాస్, యస్.ఈ జి. వెంకటేశ్వర రావు, డి.సి.పి సూరజ్ కుమార్, ఏ.డి.హెచ్ శాంతి, ఈ.ఈ వేణు, డి.ఈ.ఈ, ఏ.ఈ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

**చిలకలూరిపేటరూరల్ మే 30 మనసులో మాట**



మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చొరవతో నియోజకవర్గంలోని బొప్పూడి, గోపాలవారిపాలెం, కట్టుబడివారిపాలెం, కావూరు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన రూ.2,86,342 విలువైన చెక్కులను చిలకలూరిపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ జవ్వాజి మదన్ చేతుల మీదుగా ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతోందన్నారు. అనారోగ్యం, ప్రమాదాలు మరియు ఇతర అత్యవసర పరిస్థితుల్లో బాధిత కుటుంబాలకు ఈ నిధి ఎంతో ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయ నిధిని మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నారని, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బడుగు జాకబ్ రాజు, కో క్లస్టర్ గద్దె పున్నయ్య చౌదరి, చెన్నంశెట్టి సాంబశివరావు, సాగర్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి భ్రష్టు పట్టించిన విద్యా వ్యవస్థను గాడిలో పెట్టిన ఘనత లోకేష్ దే

**గుంటూరు మే 30 (మనసులో మాట)**



గత వైసిపి ప్రభుత్వ హయంలో విద్యావ్యవస్థ భ్రష్టు పట్టిందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. సంగడిగుంట ఎల్ ఆర్ నగర్ లోని దేవర సాయి కృష్ణ కల్యాణ మండపంలో ప్రతిభ పురస్కారాలు మంత్రి సవిత పంపిణీ చేశారు. సమావేశంలో కురుబ, కురుమ సామాజిక వర్గీయులు, తో పాటు అధ్యక్షులు మర్రి టెన్త్, ఇంటర్ లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన 104 మంది కురబ, కురమ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు, నగదు, టెన్త్, ఇంటర్ లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన కురుబ, కురమ, కురవ విద్యార్థుల కు పురస్కారాలు అందజేయడం అభినందనీయం అని మంత్రి సవిత అన్నారు. విద్యలో రాణిస్తున్న విద్యార్థులను సత్కరించడం ద్వారా వారికి మరింత ప్రోత్సాహం లభించినట్లు అవుతుంది...కూటమి ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యమిస్తోంది.. ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ ... ఏపీ విద్యా వ్యవస్థను అత్యున్నత స్థానాలకు తీసుకెళుతున్నారుగత పాలనలో భ్రష్టుపట్టిన విద్యా వ్యవస్థను గాడిన పెడుతున్న మంత్రి లోకేశ్ టెన్త్, ఇంటర్ పరీక్షలకు ముందు వందరోజుల ప్రణాళికలు అమలు చేసి, అత్యుత్తమ ఫలితాలు సాధించడంలో మంత్రి లోకేశ్ ముందు చూపు ఉంది... తల్లికి వందనం, విద్యా మిత్ర కిట్లు, సన్నబియ్యంతో భోజనం, నాణ్యమైన విద్య... ప్రభుత్వ విద్యా సంస్థల్లో అందుతున్నాయి... బీసీ గురుకులాలు, బీసీ హాస్టళ్లలో ఆహార, ఆరోగ్య భద్రతతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నాం ఆర్వో ప్లాంట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం బీసీ గురుకులాలు, బీసీ హాస్టళ్లలో నిరంతర విద్యుత్ కు ఇన్వర్టర్లు అమర్చుతున్నాం క్రీడలకు ప్రోత్సహించేలా బీసీ గురుకులాల్లో స్పోర్ట్స్ కిట్లు అందజేయబోతున్నాం కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలను తీర్చి దిద్దుతున్నాం విద్యార్థులు ఇక్కడితో ఆగిపోకూడదు... ఇక్కడి నుంచి అసలు జీవితం ప్రారంభమవుతుంది...టార్గెట్ లు పెట్టుకుని... ఆ లక్ష్యాలకు చేరాలి... తల్లిదండ్రులు, సమాజం గర్వించేలా ఉన్నత స్థానాలకు చేరాలి...మా తండ్రి మీద ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం అందిస్తున్నాంవద్యతోనే కురుబ సామాజిక వర్గీయులు ఉన్నత స్థానాలు అధిరోహించగలరు అని సవిత

# నేడు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

- "ఆకర్షణల ముసుగును తొలగిద్దాం" అంటూ ముందుకొచ్చిన
- ప్రపంచ ఆరోగ్య సంస్థ.

**సత్తెనపల్లి మే 30 (మనసులో మాట)**



యువతను లక్ష్యంగా చేసుకుంటున్న వ్యసన మాయాజాలం పొగాకును తరిమికొట్టేందుకు పొగాకు వ్యతిరేక దినోత్సవం రోజున "ఆకర్షణల ముసుగును తొలగిద్దాం" అనే ఈ ఏడాది ఇతివృత్తం తీసుకొని మానవ మనుగడకు, ప్రజారోగ్యానికి పెద్ద ముప్పుగా మారిన పొగాకు మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రపంచం ఆరోగ్య సంస్థ మరోసారి సిద్ధమైంది. ప్రతి సంవత్సరం మే 31వ తేదీని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో 'ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం'గా పాటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే నష్టాలు, ప్రాణాంతక వ్యాధులపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో చైతన్యం తీసుకురావడానికి దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు చేపట్టనున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ ఏడాది "ఆకర్షణల ముసుగును తొలగిద్దాం – నికోటిన్, పొగాకు వ్యసనాన్ని తిప్పికొడదాం ప్రకటించింది. ఫ్లేవర్డ్ ఇసిగరెట్లు, నికోటిన్ పౌచ్‌లు, ఆకర్షణీయమైన ప్యాకేజింగ్స్ ద్వారా కొత్త తరాన్ని, ముఖ్యంగా విద్యార్థులను, యువతను పొగాకు కంపెనీలు ఎలా బురిడీ కొట్టిస్తున్నాయో ఈ ప్రచారం ద్వారా బట్టబయలు చేయనున్నారు. విస్తరిస్తున్న క్యాన్సర్ రక్కసి గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఏటా 80 లక్షల మందికి పైగా పొగాకు వల్ల మరణిస్తున్నారు. ఇందులో కేవలం ధూమపానం చేసేవారే కాక, పక్కవారు వదిలిన పొగను పీల్చడం వల్ల 12 లక్షల మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం ఆందోళనకరం. నోటి క్యాన్సర్ల ముప్పు: పొగాకును ఏ రూపంలో (సిగరెట్, బీడీ, గుట్కా, ఖైనీ) తీసుకున్నా అందులో కనీసం 70 రకాల క్యాన్సర్ కారక రసాయనాలు ఉంటాయి. ఇవి నోటి లోపలి పొరను దెబ్బతీసి ల్యూకోప్లాకియా (తెల్లటి మచ్చలు), ఎరిత్రోప్లాకియా (ఎర్రటి మచ్చలు) వంటి క్యాన్సర్ ముందస్తు లక్షణాలకు దారితీస్తాయి. అవయవాలపై ప్రభావం: ఊపిరితిత్తుల క్యాన్సర్, పక్షవాతం, గుండె జబ్బులు, దీర్ఘకాలిక శ్వాసకోశ సమస్యలకు పొగాకే ప్రధాన కారణం.

**చట్టాలు – కఠిన అమలు అవసరం**

పొగాకు నియంత్రణకు మనదేశంలో 'కోట్పా' (COTPA2003) చట్టం అందుబాటులో ఉన్నప్పటికీ, బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం, పాఠశాలల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై మరింత కఠినంగా నిఘా పెట్టాల్సిన అవసరం ఉందని చట్టపరమైన నిపుణులు, సామాజిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. యువతను తప్పుదోవ పట్టించేలా డిజిటల్, సోషల్ మీడియా వేదికల్లో వచ్చే పరోక్ష ప్రకటనలను అడ్డుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఒక్క అడుగు.. ఎంతో మార్పు! పొగాకు వ్యసనాన్ని వదిలించుకోవడం అసాధ్యమేమీ కాదు. దృఢ సంకల్పం, కుటుంబ సభ్యుల మద్దతు, అవసరమైతే వైద్యుల కౌన్సిలింగ్ ద్వారా ఈ మహమ్మారి నుండి విముక్తి పొందవచ్చు. రేపటి ఆరోగ్యకరమైన సమాజం కోసం నేడే పొగాకును వీడదాం... ప్రాణాలను కాపాడుకుందాం అని వైద్య నిపుణులు పిలుపునిస్తున్నారు.

# ఫిర్యాదులు పెండింగ్‌లో ఉండగానే మున్సిపల్ షాపుల వేలం

**నందిగామ, మే 30: మనసులో మాట**

జగ్గయ్యపేట మున్సిపాలిటీ పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాల వేలం ప్రక్రియపై వివాదం నెలకొంది. వేలం నిర్వహణలో పారదర్శకత లోపించిందని ఆరోపిస్తూ స్థానికులు, ఫిర్యాదుదారులు మున్సిపల్ అధికారులకు వరుసగా ఫిర్యాదులు సమర్పించారు. ఫిర్యాదుదారుల వివరాల ప్రకారం, మే 29న షాపుల వేలం ప్రక్రియకు సంబంధించిన పలు అంశాలపై మున్సిపల్ అధికారులకు లిఖిత పూర్వక ఫిర్యాదు అందజేశారు. వేలం నోటిఫికేషన్, ప్రచారం, అర్హత నిబంధనలు, పాల్గొనే వారికి సమాన అవకాశాలు కల్పించడంపై సందేహాలు వ్యక్తం చేస్తూ వివరణ కోరినట్లు తెలిపారు. అయితే తమ ఫిర్యాదుపై ఎలాంటి స్పష్టమైన సమాధానం లేదా అధికారిక సమాచారం ఇవ్వకుండానే మరుసటి రోజైన మే 30న వేలం ప్రక్రియ నిర్వహించారని వారు ఆరోపిస్తున్నారు. ప్రజల అభ్యంతరాలు మరియు ఫిర్యాదులను ముందుగా పరిశీలించకుండా వేలం నిర్వహించడం వల్ల ప్రక్రియపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. వేలం నిర్వహణకు ముందు వచ్చిన ఫిర్యాదులను అధికారులు పరిశీలించారా? వాటిపై ఏవైనా చర్యలు తీసుకున్నారా? ఫిర్యాదుదారులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదు? అనే ప్రశ్నలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. మరోవైపు, మున్సిపల్ కమిషనర్ పదవీ విరమణకు ముందు రోజు ఈ ప్రక్రియ పూర్తి కావడం కూడా స్థానికంగా చర్చకు దారితీసింది. ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలు, ఫిర్యాదులు మరియు వేలం నిర్వహణ విధానంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ఫిర్యాదుదారులు డిమాండ్ చేస్తున్నారు.





ఈ వ్యవహారంపై మున్సిపల్ అధికారుల అధికారిక వివరణ రావాల్సి ఉంది. అధికారుల స్పందన అనంతరం మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# మహిళా భద్రత, సాధికారతపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన

- ఆపరేషన్ దండాయన పోస్టర్ ఆవిష్కరణ
- మహిళలపై నేరాలకు పాల్పడితే దండన తప్పదు
- ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్

**చీరాల మే 30( మనసులో మాట)**



మహిళలపై నేరాలకు పాల్పడితే దండన తప్పదని, మహిళలపై జరిగే నేరాల విషయంలో బాపట్ల జిల్లా పోలీస్ శాఖ 'జీరో టాలరెన్స్' పాలసీని అవలంబిస్తోందని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ తెలిపారు. స్థానిక కొత్తపేటలో గల రావి జయలక్ష్మి సుబ్బారాయుడు కల్యాణ మండపంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మహిళల భద్రత, సాధికారతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఆపరేషన్ దండాయన" పోస్టర్‌ను జిల్లా ఎస్పీ గారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి చీరాల పట్టణం పరిసర ప్రాంతాల నుంచి సుమారు 1,000 మంది మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో మహిళలు, బాలికలపై జరిగే నేరాల విషయంలో పోలీస్ శాఖ 'జీరో టాలరెన్స్' పాలసీని అవలంబిస్తోందన్నారు. నిందితులు ఎంతటి ప్రభావశీలులైనా చట్టం ముందు అందరూ సమానమేనని స్పష్టం చేశారు. మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, మహిళా సంబంధిత కేసుల్లో నిర్దేశిత 60 రోజుల్లోగా పక్కాగా దర్యాప్తు పూర్తి చేసి, కోర్టుల్లో చార్జిషీట్ దాఖలు చేయడం తప్పనిసరి చేశామన్నారు.

తీవ్రమైన కేసులను ఫాస్ట్ ట్రాక్ కోర్టులకు బదిలీ చేసి, నిందితులకు అత్యంత వేగంగా కఠిన శిక్షలు పడేలా పోలీస్ యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందని తెలిపారు. మహిళలపై నేరాలకు పాల్పడితే చట్టం నుంచి తప్పించుకోవడం ఎవరికైనా అసాధ్యమని హెచ్చరించారు. జిల్లాలో మహిళా సంబంధిత కేసుల్లో పక్కా ఆధారాలతో నిందితులకు కోర్టుల ద్వారా కఠిన శిక్షలు పడేలా చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు మహిళలపై నేరాలకు పాల్పడిన 37 మందికి కోర్టుల ద్వారా జైలు శిక్షలు ఖరారయ్యాయని తెలిపారు. ఇందులో 6 మందికి జీవిత ఖైదు, మరో 5 మందికి 20 సంవత్సరాల సుదీర్ఘ జైలు శిక్ష, 26 మందికి పది సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ కాలం జైలు శిక్షలు పడేలా పోలీస్ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసిందని తెలిపారు. రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్ ఆదేశాల మేరకు, మహిళా మరియు శిశు భద్రత విభాగం ఐజీ శ్రీమతి రాజకుమారి, ఐపీఎస్ పర్యవేక్షణలో "స్పీడ్ ట్రయల్ మానిటరింగ్" విధానాన్ని ఏపీ పోలీస్ శాఖ పకడ్బందీగా అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, గృహహింస, పోక్సో కేసుల్లో నేరస్తులపై శిక్షలు పడేలా చేయడం, నేరాల నియంత్రణ లక్ష్యంగా "ఆపరేషన్ దండాయన" కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం 1930, పిల్లలపై వేధింపులు లేదా బాలల రక్షణ కోసం 1098, గృహహింస వేధింపుల కోసం 181 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఒకవేళ ఈ నంబర్లన్నీ గుర్తుంచుకోవడం కష్టమైతే, నేరుగా 112కు కాల్ చేసి సమాచారం అందించవచ్చని వివరించారు.

# పేదల పక్షపాతి ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్

- **2026 టిడిపి మహానాడు సందర్భంగా నియోజకవర్గ పేదలకు ధూళిపాళ్ళ తీపి కబురు బహుమతి**



**పెదకాకాని, మే 30. మనసులో మాట:** రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా లక్షలాది పేద, మధ్యతరగతి కుటుంబాలను వేధిస్తున్న 22A ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ సమస్యకు జీవో నెంబర్ 306 ద్వారా కూటమి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపడంపై టీడీపీ రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్ మరియు టీడీపీ రాష్ట్ర గిరిజన నాయకులు తిరువీధుల శంకర్ ప్రసాద్ పెదకాకాని మండలం టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అహర్నిశలు చేసిన కృషి వల్లే ఈ చారిత్రాత్మక జీవో సాధ్యమైందని వారు కొనియాడారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్ మాట్లాడుతూ.. "ఎన్నికల ప్రచార సమయంలో పొన్నూరు నియోజకవర్గంలోని ప్రతి కార్నర్ మీటింగ్‌లోనూ మహిళలు, పేద ప్రజలు తమ ఇళ్లకు రిజిస్ట్రేషన్లు లేక, పిల్లల చదువుల కోసం విద్యా రుణాలు కూడా పొందలేక కన్నీళ్లు పెట్టుకున్న ఘటనలను మన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గుండెల్లో పెట్టుకున్నారు. నాడు ఆయన పేదలకు ఇచ్చిన మాట కోసం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. అసెంబ్లీ వేదికగా గళం విప్పారు, రెవెన్యూ సదస్సుల్లో పోరాడారు, సీఎం కి ప్రత్యేక లేఖలు ఇచ్చి, జిల్లా సమీక్షా సమావేశంలోనూ ప్రత్యేకంగా ప్రస్తావించి ఈ జీవో 306 వచ్చేలా సింహభాగం కృషి చేశారు. గత వైసిపి ప్రభుత్వం పేదల భూములను లాక్కుని, అనుమర్లపూడి లాంటి గ్రామాల్లో దళితుల భూములను అక్రమంగా ఇతరుల పేర్లకు మార్చుకుంటే.మన ధూళిపాళ్ళ మాత్రం పొన్నూరులో సుమారు 7 వేల పేద కుటుంబాలకు శాశ్వత ఇంటి హక్కు కల్పించి నిజమైన ప్రజా నాయకుడిగా నిలిచారు. ప్రతి పేదవాడి ఇంటి తలుపు తట్టి హక్కు పత్రాలు అందిస్తామన్న ఎమ్మెల్యే నిర్ణయం ఆయన ప్రజా సంకల్పానికి, నిబద్ధతకు నిదర్శన్నారు. టీడీపీ రాష్ట్ర గిరిజన నాయకులు తిరువీధుల శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ.. "గత ఐదేళ్ల వైసిపి పాలనలో దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాలు ఘోరమైన అన్యాయానికి గురయ్యారు. పేదల సమస్యలను పట్టించుకోని ఆనాడు వైసిపి నేతలు స్వార్ధ రాజకీయాలు చేశారు. కానీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని ఈ జీవో 306 నిరూపించింది. 10 సంవత్సరాలకు పైబడి అసైన్డ్ స్థలాల్లో నివసిస్తూ ఇంటి పన్ను, కరెంట్ బిల్లులు ఉన్న ప్రతి పేద కుటుంబానికి 22A నుండి మినహాయింపు ఇచ్చి రిజిస్ట్రేషన్ హక్కు కల్పించడం గిరిజన, దళిత, వెనుకబడిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతుంది. అసెంబ్లీలో సైతం మా నియోజకవర్గ పేదల సమస్యను బలంగా వినిపించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ కి, ఈ చారిత్రాత్మక జీవోను విడుదల చేసిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి నియోజకవర్గ గిరిజన, బడుగు బలహీన వర్గాల తరపున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం అని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో టిడిపి నేతలు కోలాటపు మాణిక్యరావు,ఇస్తర్ల అమృతరావు తదితరులు పాల్గొన్నారు

# పిల్లలను దత్తత ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది



- **కలెక్టర్ డా. వినోద్ కుమార్**

**బాపట్ల మే 30 (మనసులోమాట):** జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ బాపట్ల జిల్లా వారి ఆధ్వర్యంలో శిశు గృహ నందు ఆశ్రమం పొందుతున్న పాప మరియు బాబు ను కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ బాపట్ల చేతుల మీదుగా చెన్నై కి చెందిన దత్తత తల్లిదండ్రులకు కారా నూతన మార్గదర్శకాలు అనుసరించి దత్తత ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా మ్యాజిస్ట్రేట్ మాట్లాడుతూ.....బాపట్ల జిల్లా నుండి పిల్లలను దత్తత ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని, పిల్లలు లేని తల్లిదండ్రులు పిల్లల కొరకు మిషన్ వాత్సల్య పోర్టల్ నందు నమోదు చేసుకున్న యెడల వారికి ప్రభుత్వం నుండి చట్టబద్ధమైనటువంటి దత్తత ద్వారా పిల్లల్ని ఇవ్వడం జరుగుతుంది అని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో పి.పురుషోత్తమరావు జిల్లా బాలల పరిరక్షణ అధికారి, జి.కృష్ణ బాలల సంరక్షణ అధికారి, రోజిలిన్ శిశు గృహ మేనేజర్, దత్తత తల్లిదండ్రులు, ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# అనాసాగరంలో కాస్ట్యూమ్ జ్యువెలరీ శిక్షణ శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ మే 30 మనసులో మాట:** పట్టణ పరిధిలోని అనాసాగరం గ్రామంలో శనివారం నిర్వహిస్తున్న యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలోని కాస్ట్యూమ్ జ్యువెలరీ శిక్షణ శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న మహిళలతో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖాముఖిగా మాట్లాడి, వారికి అందిస్తున్న శిక్షణ విధానం, ఉపాధి అవకాశాలు, భవిష్యత్ ప్రణాళికల గురించి తెలుసుకున్నారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదిగి కుటుంబాలకు అండగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. ప్రభుత్వం మహిళల సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వివిధ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటునందిస్తోందని తెలిపారు. కాస్ట్యూమ్ జ్యువెలరీ వంటి వృత్తి ఆధారిత శిక్షణలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.శిక్షణా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, శిక్షణ సంస్థ ప్రతినిధులు మరియు శిక్షణార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలి

- **డాక్టర్ శ్రావణ్ బాబు**



**పెదకాకాని, మే 30. మనసులో మాట:** మండల కేంద్రమైన పెదకాకాని లోని ప్రభుత్వ వైద్యశాలను గుంటూరు జిల్లా ఇమ్యూ నైజేషన్ అధికారి, డాక్టర్. ఏ శ్రావణ బాబు శనివారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకి,రోగులకి మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను అందుబాటులో ఉన్న మందులను ఆసుపత్రి రికార్డులను, పరిసరాలలో శుభ్రత ను తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని కాన్పుల గది మందులు నిర్వహించు స్టోర్స్, వ్యాక్సిన్ నిల్వ చేయు పరికరాలను తనిఖీ చేశారు. అనంతరం ఆరోగ్య కేంద్రం పరిధిలోని 5గురు లబ్ధిదారులకు అందచేసిన హెచ్పీవీ వ్యాక్సినేషన్ పర్యవేక్షించారు. అంతేకాకుండా ఆసుపత్రి కి వొచ్చే రోగులకు అందచేయు సేవల పట్ల పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పృథ్వీ లత, పి.హెచ్.సి సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వేటపాలెంలో వరుస దొంగతనాలు.. పోలీసుల పనితీరుపై ప్రజల అసంతృప్తి

**వేటపాలెం మే 30 మనసులో మాట:**



బాపట్ల జిల్లా : వేటపాలెం మండలంలో వరుస దొంగతనాలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. వేటపాలెంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఎదురుగా ఉన్న ఓ మెడికల్ షాపు వద్ద సైకిళ్లు దొంగిలించిన ఘటన సీసీ కెమెరాల్లో నమోదైనట్లు స్థానికులు తెలిపారు. అంతకుముందు వారం రోజుల క్రితం అమరావతి డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపు ఎదురుగా నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనం కూడా అదే వ్యక్తి దొంగతనం చేసినట్లు సీసీ ఫుటేజీలో గుర్తించినట్లు సమాచారం. అయితే ఘటనలు జరిగి పది రోజులు గడుస్తున్నా నిందితుడిని పట్టుకోలేకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సీసీ కెమెరాల్లో దృశ్యాలు నమోదైనా చర్యలు కనిపించడం లేదని, దీంతో పోలీసుల పనితీరుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. నిన్న బైక్, ఈరోజు సైకిల్ , మరల గ్యాస్ సిలిండర్లు దొంగతనాలు వరుసగా జరిగితే రేపు మరే వస్తువులు లక్ష్యంగా మారతాయోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. వేటపాలెంలో పోలీసులు నిఘా పెంచి, వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని త్వరితగతిన పట్టుకుని చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



---

# గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ గా బాధ్యతలు స్వీకరించనున్న

- డాక్టర్ సుందరాచారి
- జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా డా. ఎన్.వి.వి. సుందరాచారి కి అదనపు బాధ్యతలు

**గుంటూరు మే 30 (మనసులో మాట):**



గుంటూరు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (జీజీహెచ్) సూపరింటెండెంట్‌గా సేవలందిస్తున్న డా. ఎస్.ఎస్.వి. రమణగారు ఈ నెలలో పదవీ విరమణ పొందనున్న నేపథ్యంలో, వైద్య విద్యా సంచాలకుల కార్యాలయం (డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్) గుంటూరు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సూపరింటెండెంట్ పూర్తి అదనపు బాధ్యతలను ప్రస్తుతం గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న డా. ఎన్.వి.వి. సుందరాచారిగారికి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గుంటూరు వైద్య కళాశాలలో డా. సుందరాచారి నాయకత్వంలో గత కొంతకాలంగా చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు విశేష గుర్తింపు పొందిన విషయం తెలిసిందే. మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యా ప్రమాణాల మెరుగుదల, ఆధునిక సాంకేతిక వనరుల కల్పన, ప్రజా ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు వంటి అనేక కార్యక్రమాలు ఆయన హయాంలో విజయవంతంగా అమలయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో కూడా ఇదే తరహా అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని పలువురు వైద్యులు, అధ్యాపకులు మరియు సిబ్బంది ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డా. సుందరాచారి గారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో జీజీహెచ్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

---

# పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కొలుసు పార్ధసారథి

**బాపట్ల మే 30 మనసులో మాట:**



బాపట్ల పట్టణంలోని ప్యాడిసన్ పేటలో ఒక కోటి ఇరవై లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, బాపట్ల జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి, బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,రాష్ట్ర గ్రంథాలయ అభివృద్ధి సంస్థ చైర్మన్, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు,జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,ఆర్.డి.ఓ గ్లోరియా,సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులు తాతా జయప్రకాష్ నారాయణ ,పమిడి భాస్కరరావు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తల సంక్షేమానికి రూ.5 లక్షల విరాళం ప్రకటించిన బాజీ చౌదరి



**నకరికల్లు మే 30, మనుసులో మాట:**

తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధికి కనుమూరి బాజీ చౌదరి రూ.5 లక్షల విరాళం అందజేశారు. డిజిటల్ మహానాడు-2026 విజయవంతం లక్ష్యంతో పాటు పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం ఈ విరాళం ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఆయనను అభినందించారు.

---

# రోడ్లు, డ్రైనేజీల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పార్ధసారథి



**బాపట్ల మే 30 మనసులో మాట:**

బాపట్ల పట్టణం ప్యాడిసన్ పేటలో వివధ వార్డులలో మూడు కోట్ల నిధులతో నిర్మించబోయే రోడ్లు మరియు డ్రైనేజీల శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, బాపట్ల జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి, బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ తో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,రాష్ట్ర గ్రంథాలయ అభివృద్ధి సంస్థ చైర్మన్, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు,జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తాతా జయప్రకాష్ నారాయణ,ఆర్ .డి.ఓ. గ్లోరియా, బాపట్ల పట్టణ మున్సిపల్ జి.కమిషనర్ రఘునాథరెడ్డి, బాపట్ల మార్కెట్ చైర్మన్ కావూరి శ్రీనివాస్ రెడ్డి,మరియు కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఎన్నికల్లో ఓడించారన్న అక్కసుతోనే నిరుద్యోగ యువతపై

# గొడ్డలి పార్టీ కక్ష...!

- రాజకీయ దురుద్దేశంతోనే పారదర్శక డిఎస్సీపై అనవసర ఆరోపణలు
- వైసిపి తప్పుడు ప్రచారంపై రాష్ట్ర వ్యాప్తంగా యువత తిరుగుబాటు చేయాలి
- తిరుపతి రౌండ్ టేబుల్ సమావేశంలో శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు
- జగన్మోహన్ రెడ్డిని యువత తరిమికొట్టడం ఖాయం: ఎమ్మెల్సీ శ్రీకాంత్

తిరుపతి, మే 30 (మనసులోమాట ప్రత్యేక ప్రతినిధి) : గత ఎన్నికల్లో 11కి పరిమితమైన గొడ్డలిపార్టీకి నిరుద్యోగ యువత తమను ఓడించారన్న అక్కసుతో వారిపై కక్షపూరితంగా వ్యవహరిస్తోందని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. డిఎస్సీపై తప్పుడు ఆరోపణలకు నిరసనగా తిరుపతి లక్ష్మీనారాయణ కళ్యాణ మండపంలో "నిరుద్యోగ యువతపై గొడ్డలివేటు" పేరిట నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి దాదాపు వెయ్యి మందికి పైగా కొత్తగా ఉద్యోగాలకు ఎంపికైన టీచర్లు హాజరయ్యారు. సమావేశంలో శాప్ చైర్మన్ నాయుడు మాట్లాడుతూ... గొడ్డలిపార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారంపై డిఎస్సీలో ఎంపికైన టీచర్లు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. అత్యంత పారదర్శకంగా నిర్వహించిన డిఎస్సీపై తప్పుడు ఆరోపణలు బాధ కలిగిస్తున్నాయి. పేద కుటుంబాల నుంచి కష్టపడి చదివి టీచర్ పోస్టులు సాధించిన యువతీయువకులు వైసిపి నాయకులు చేస్తున్న దుష్ప్రచారంపై కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. రాజకీయంగా కక్ష తీర్చుకోవాలంటే ప్రత్యర్థి పార్టీగా మాతో తలపడండి, యువత జీవితాలతో ఆడుకోవడం తగునా? 2019 ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే డిఎస్సీ ద్వారా నిరుద్యోగ టీచర్లకు ఉద్యోగాలిస్తానని చెప్పిన జగన్ అయిదేళ్లపాటు ఒక్క టీచర్ పోస్టు అయినా భర్తీచేశారా? 2024లో మరో రెండునెలల్లో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందనగా అసమగ్రంగా డిఎస్సీ ప్రకటించారు. దానివల్ల ఎటువంటి ఉపయోగం లేకుండా పోయింది.

**యువత జీవితాలతో చెలగాటం తగదు**

యువగళం పాదయాత్రలో తిరుపతిలో నిర్వహించిన హలో లోకేష్ కార్యక్రమంలో యువత కోరిక మేరకు డిఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీచేస్తామని, జాబ్ క్యాలెండర్ ఇస్తామని యువనేత లోకేష్ ప్రకటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక అత్యంత పారదర్శకంగా 150రోజుల్లో ప్రక్రియ విజయవంతంగా పూర్తిచేసి 15,941మంది నిరుద్యోగ టీచర్లకు

..మిగతా 2లో

మనసులో మాట
KANCHARLA
రాయలసీమ
చిత్తూరు | అన్నమయ్య | అనంతపురం
కర్నూలు | కడప | నెల్లూరు
ఆదివారం 31 మే 2026 పేజీలు 16



## సమాజానికి దిశానిర్దేశం చేసే టార్చ్ లైట్‌లా వార్తలు ఉండాలి..!

- **జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**కడప, మనసులో మాట,మే 30,**
మీడియా అందించే ప్రతి వార్త సమాజానికి వెలుగు చూపే టార్చ్‌లైట్‌లా ఉండాలని, ప్రజలను ఆలోచింపజేస్తూ సామాజిక మార్పుకు వారధిగా నిలవాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా గ్రామీణ విలేకరులకు సూచించారు.శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రాష్ట్ర సీఆర్ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో వైఎస్సార్ కడప జిల్లా గ్రామీణ విలేకరులకు నిర్వహిస్తున్న రెండు రోజుల పునశ్చరణ శిక్షణా తరగతుల ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ అధ్యక్షత

..మిగతా 14లో





## వైయస్సార్ బూత్ లెవెల్ ఏజెంట్లు కు అవగాహన

6



5

## బైరెడ్డిపల్లి మండల పరిధిలో జరుగుతున్న భూకబ్జను అరికట్టాలి

14

## గోవింద నామస్మరణతో మార్మోగిన తిరుపతి..

- వైభవంగా శ్రీ గోవిందరాజస్వామి రథోత్సవం
- భక్తి పారవశ్యంలో రథాన్ని లాగిన వేలాది మంది భక్తులు
- ఆత్మతత్వాన్ని చాటిన దివ్య రథయాత్ర

# ఎన్నికల్లో ఓడించారన్న అక్కసుతోనే నిరుద్యోగ యువతపై గొడ్డలి పార్టీ కక్ష...!

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగాలిచ్చారు. డిఎస్సీని అడ్డుకునేందుకు వైసిపినేతలు సుప్రీం కోర్టు దాకా వెళ్లి 150 కేసులు వేయించారు. అటువంటి వైసిపి నేతలు డిఎస్సీపై అభాండాలు వేయడం సిగ్గుచేటు. ఒకవ్యక్తి చేసిన నిరాధార ఆరోపణలు పట్టుకొని రాద్ధాంతం చేస్తున్నారు, అతనిపై ఆరోజే కేసు నమోదు చేయడం జరిగింది. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు అమ్ముకున్నామని నిరాధారమైన ఆరోపణలు చేస్తూ క్రీడాకారుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. క్రీడాకారులకు సర్టిఫికేట్లు ఇచ్చేది శాప్ చైర్మన్, మంత్రి లోకేష్, ప్రజాప్రతినిధులు కాదు. ప్రతిభావంతులైన క్రీడాకారులకు స్పోర్ట్స్ అసోసియేషన్లు, పెడరేషన్లు సర్టిఫికేట్లు ఇస్తాయి. సంబంధిత సర్టిఫికేట్లు సరైనవా, కాదా అని ఆయా అసోసియేషన్ల ద్వారా ధృవీకరించుకున్నాక స్పోర్ట్స్ కోటాలో 427 పోస్టులు భర్తీచేయడం చేయడం జరిగింది. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్రచరిత్రలో తొలిసారిగా 3శాతం స్పోర్ట్స్ కోటాను అమలుచేస్తే దానిపై నిందలు వేయడం దారుణం. గ్రామ సచివాలయ రిక్రూట్ మెంట్ సమయంలో స్పోర్ట్స్ కోటాలో ఇచ్చిన 2వేల పోస్టులు ఎలా ఇచ్చారు, స్పోర్ట్స్ కోటా లిస్టు పబ్లిక్ డొమైన్ లో ఉంది, వైసిపి కూటమి ప్రభుత్వంలో ఎలా ఇచ్చామనే అంశాలపై ఎటువంటి విచారణకైనా మేం సిద్ధం.

**తప్పుడు ప్రచారంపై నిరుద్యోగ లోకం తిరగబడాలి**

ప్రతిభావంతమైన యువతపై వైసిపి చేస్తున్న తప్పుడు ప్రచారానికి గుండెమండుతోంది. ఇది కచ్చితంగా యువత ఆశలు, ఆకాంక్షలపై గొడ్డలిపోటే. బాబాయిని గొడ్డలితో వేసేసి చంద్రబాబునాయుడు గారి చేతిలో కత్తిపెట్టిన చందంగానే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించిన క్రీడాకారులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. పింక్ డైమండ్ చంద్రబాబుగారి ఇంట్లో ఉందని గోబెల్స్ ప్రచారం చేశారు, వైసిపి అధికారంలో ఉన్న అయిదేళ్లలో అది ఎక్కడ ఉందో తేల్చకపోగా, అసలు పింక్ డైమండే లేదని చేతులెత్తులేశారు. వైసిపి చేస్తున్న తప్పుడు ప్రచారం 16వేలమంది డిఎస్సీ ప్రతిభావంతులు, లక్షలాది నిరుద్యోగ యువత కుటుంబాలపై దాడిగానే భావించాలి. తాజాగా యూనివర్సిటీల్లో అధ్యాపక పోస్టుల భర్తీకోసం వెలువడిన నోటిఫికేషన్ ను అడ్డుకునేందుకు కుట్ర పన్నుతున్నారు. కోర్టులో కేసులువేసి అడ్డుకోవాలనే ఉద్దేశంతో కొందరిని రెచ్చగొట్టి యూనివర్సిటీల్లో డబ్బు వసూలు చేస్తున్నారు. ఈ ఏడాది ప్రకటించబోయే డిఎస్సీని అడ్డుకోవాలని గత డిఎస్సీపై అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారు. వైసిపి నేతల తప్పుడు ప్రచారం, కుట్రలపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువత చైతన్యవంతం కావాలి. యువత జీవితాలపై వైసిపి చేస్తున్న దాడిపై రాష్ట్రవ్యాప్తంగా యువతీయువకులంతా తిరగుబాటు చేయాలని రవినాయుడు పిలుపునిచ్చారు.



**జగన్ ను యువత తరిమికొట్టడం ఖాయం: ఎమ్మెల్సీ శ్రీకాంత్**

ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ... శాసనమండలి ఎన్నికల సమయంలో ఎంతోమంది నిరుద్యోగులను కలసి, వారి పడుతున్న బాధలను ప్రత్యక్షంగా తెలుసుకున్నాం. ఒక్కపూట తిని కోచింగ్ కు ప్రిపేరైన పిల్లలను చూశాం. అటువంటి బిడ్డలపై తప్పుడు ఆరోపణలు చేయడానికి జగన్ కు ఎలా మనసు వస్తుందో అర్థంకావడం లేదు. లక్షలాది యువత ఆశలపై విషం చిమ్ముతున్న జగన్ నరరూప రాక్షసుడు అనే పదానికి ప్రత్యక్ష నిదర్శనం. వారు ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా యువత కష్టపడి సాధించిన ఉద్యోగాలకు ఎటువంటి డోకా ఉండదు. కూటమి ప్రభుత్వం మీకు అండగా అంటుంది. యువత భవిష్యత్తును కాపాడటానికి ఏస్థాయికి వెళ్లడానికైనా మేం సిద్ధంగా ఉన్నాం. ప్రతిపక్షంలో ఉన్నపుడు జగన్ నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ఇస్తామని పెద్దపెద్ద హామీలు ఇచ్చారు. యువత రక్తాన్ని చెమటగా మార్చి ఉద్యోగాలు పొందిన యువతపై అనవసరమైన ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు. జగన్మోహన్ రెడ్డి అవినీతి చరిత్ర ఏమిటో, ఆయన గత జీవితమేంటో రాయలసీమలో ఎవరిని అడిగినా చెబుతారు, అటువంటి వ్యక్తి పారదర్శకంగా నిర్వహించిన డిఎస్సీపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉంది.



రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఏకమై జగన్ ను తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. ఎన్నికల సమయంలో యువతకు 20లక్షల ఉద్యోగాలు ఇస్తామని చంద్రబాబునాయుడు, యువనేత లోకేష్ ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని శ్రీకాంత్ అన్నారు.

**యువత ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీస్తున్నారు: రాంభూపాల్ రెడ్డి**

మరో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... నోటిఫికేషన్ నుంచి సెలక్షన్ వరకు విద్యాశాఖ అత్యంత పారదర్శకంగా, విజయవంతంగా డిఎస్సీ ఎంపిక ప్రక్రియ పూర్తిచేసింది. అభ్యంతరాలకు అవకాశం ఇచ్చిన తర్వాతే ఫైనల్ సెలక్షన్ లిస్టు విడుదల చేయడం జరిగింది. సర్టిఫికేషన్ వెరిఫికేషన్ సమయంలో వివిధ కారణాలతో ఉద్యోగాలు రాని పలువురు అభ్యర్థులను నేను స్వయంగా విద్యాశాఖ అధికారుల వద్దకు తీసుకెళ్లి వారి అనుమానాలను నివృత్తి చేశా. యువత ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీసే విధంగా ఈరోజు కొందరు మాట్లాడుతున్నారు. ఇది సరైన పద్ధతికాదు. వారంరోజులుగా వైసిపి నేతలు యువ టీచర్లపై తప్పుడు ఆరోపణలతో దండయాత్ర చేస్తున్నారు. రాష్ట్రంలో స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన అభ్యర్థుల లిస్టును పబ్లిక్ డొమైన్ లో పెడుతున్నాం. ప్రతిఒక్కరి సర్టిఫికేట్, అడ్రస్ లు అందులో ఉన్నాయి. వారు ఎలా ఉద్యోగం పొందారో పూర్తి వివరాలు ఉన్నాయి, వెరిఫై చేసుకోండి. తప్పు జరిగిందని నిరూపిస్తే బహిరంగ క్షమాపణకు మేం సిద్ధం. రోశయ్య అనే ఒక మోసగాడు ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి బేరసారాలకు దిగడమే ఈ అపోహలకు ప్రధాన కారణం. గతప్రభుత్వ హయాంలోనే ఆ వ్యక్తిపై శ్రీకాకుళం జిల్లాలో కేసునమోదైంది. బురదజల్లడమే వైసిపి పనిగా పెట్టుకుంది. గత ప్రభుత్వ హయాంలో గ్రూప్1 ఉద్యోగాల భర్తీ ఎంత అడ్డగోలుగా జరిగిందో రాష్ట్రంలో ఉన్న యువత అందరికీ తెలుసు. మంగళగిరి సమీపంలోని హాయ్ ల్యాండ్ అనే ఎమ్యూజ్ మెంట్ పార్కులో డ్రైవర్లు, పనివాళ్లతో పేపర్లు దిద్దించారు. అటువంటి వైసిపి నేతలకు పారదర్శకంగా డిఎస్సీ నిర్వహించిన కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేసే అర్హత ఉందా అని రాంగోపాల్ రెడ్డి ప్రశ్నించారు.

---

# మచిలీపట్నంలో అభివృద్ధి పనులను వేగం చెయ్యండి

- **అధికారులకు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశం**

**మచిలీపట్నం, మే 30 (మనసులో-మాట ప్రతినిధి) :**

మచిలీపట్నం నగరంలోని రహదారులు భవనాల అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, సంయుక్త కలెక్టర్ ఎం. నవీన్ లతో కలిసి శనివారం సాయంత్రం మచిలీపట్నం శాసనసభ నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మంగినపూడి తీర ప్రాంతంలో రిసార్టుల ఏర్పాటు, 84 ఎకరాలలో పీతల పెంపకం, శాసినిధులతో తాళ్లపాలెం వంతెన నిర్మాణం, తదితర భూ కేటాయింపులకు సంబంధించి రెవెన్యూ పరిధిలో గల



వివిధ రకాల భూ సమస్యల పరిష్కారంపై జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ తో చర్చించారు. నగరపాలక సంస్థ పరిధిలో 13 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన అంతర్గత మురుగునీటి వ్యవస్థ పనుల పురోగతిని సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వ నిధులు సాసి, భవ్య పథకాల కింద లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునే నిమిత్తం త్వరలో సమావేశం నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలన్నారు గ్రామాల్లో ప్రజలకు తాగు నీటికి ఇబ్బంది లేకుండా నీటి సరఫరా ఏర్పాట్లు చేయాలని, ఎక్కడైనా లీకేజీలు ఉంటే సరి చేయాలని సూచించారు. నగరపాలక సంస్థ పరిధిలో 15వ ఆర్థిక సంఘం నిధుల కేటాయింపు, వినియోగంపై మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో మచిలీపట్నం ఆర్డీఓ సాంబశివరావు, సర్వే భూ రికార్డుల ఏడి లక్ష్మణ్ బాబు, మచిలీపట్నం తహసిల్దారు నాగభూషణం, మచిలీపట్నం నగరపాలక సంస్థ సహాయ మున్సిపల్ కమిషనర్ గోపాల్ రావు, పలువురు సర్వేయర్లు పాల్గొన్నారు.

# ఉచిత న్యాయవాది అవకాశాన్ని ఖైదీలు సద్వినియోగం చేసుకోండి

- సీనియర్ సివిల్ జడ్జ్ టి. వెంకటేశ్వర్లు.



**ధర్మవరం మే 30 (మనసులో మాట):**

సబ్ జైల్లో ఉండు ఖైదీలు ఉచిత న్యాయవాది అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని సీనియర్ సివిల్ జడ్జ్ టి. వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సభ్యులను వారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వారితో సమావేశాన్ని నిర్వహించి, చట్టాలపై అవగాహన కల్పించారు. తదుపరి ఖైదీలతో ముఖాముఖిగా మాట్లాడారు. ఖైదీలకు అన్ని సౌకర్యాలు సబ్ జైల్లో ఉన్నాయా? లేదా? అనే విషయాలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఎవరికైనా న్యాయవాది లేకుంటే ఉచితంగా కోర్టు ద్వారా ఏర్పాటు చేస్తామని తెలిపారు. తదుపరి ఖైదీల గదులను వారు పరిశీలించారు. ఖైదీలకు పెట్టే భోజనాన్ని కూడా వారు రుచి చూశారు. ఖైదీలకు ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని వసతులు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సబ్ జైలర్ కు వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వెంకట రామిరెడ్డి, నరసింహులు, బాబా ఫక్రుద్దీన్, సబ్ జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

---

# వైయస్సార్సీపీ నాయకులపై టీడీపీ నాయకులు ధ్వజం.




**ధర్మవరం మే 30 (మనసులో మాట):**

వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగులకు ఎన్నో వాగ్దానాలు చేసి, అప్పట్లో అధికారంలోకి వచ్చిన తర్వాత వాళ్లని మోసం చేసింది నిజం కాదా అని టిడిపి నాయకులు వైసీపీ నాయకుల పై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కేసకాల శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రధాన ఉద్దేశంతో ఎన్నికల్లో హామీ ఇచ్చి డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని వారు స్పష్టం చేశారు. అయితే గొడ్డలి పార్టీకి చెందిన కొంతమంది నాయకులు అవ్వక తవ్వకలు జరిగాయి అంటూ తెలపడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. గత ఏడాది 16,347 పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయగా అందులో ఉత్తీర్ణత సాధించిన 15,949 మంది యువతకు ఉపాధ్యాయులుగా భర్తీ చేయడం జరిగిందని వారు గుర్తు చేశారు. పోలీస్ శాఖలో కూడా ఏడు పోస్టులు భర్తీ చేయడం జరిగిందన్నారు. ఇవన్నీ వైయస్సార్సీపి పార్టీ వాళ్లకు ఇష్టం లేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సిబిఎన్ రామకృష్ణ, బీరే శ్రీనివాసులు, శామ్యూల్ ,ఆజాద్ పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల ఐక్యతకు భంగం కలిగిస్తే ఊరుకోం: చిలకం మధుసూదన్ రెడ్డి



**ధర్మవరం మే 30 (మనసులో మాట):**

ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చుపడితే సహించేది లేదని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రొఫెసర్ నాగేశ్వరరావు రాజకీయ విశ్లేషకులు అని ఆయన వాక్యాలతో ఆంధ్ర తెలుగు రాష్ట్రాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని వారు తీవ్రంగా విమర్శించారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆంధ్రా లేదా తెలంగాణ నాయకుడు మాత్రమే కాదని ఆయన దేశాన్ని కూడా నాయకుడు అని, వేలాదిమంది అభిమానులు ఉన్నారని తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో అభివృద్ధి సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. మరి కొంతమంది విశ్లేషకులు వైసిపి పార్టీ కోవత్తుగా మారి అనవసర వ్యాఖ్యలు చేయడం చాలా దురదృష్టకరమని తెలిపారు. ఇటువంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. ప్రజలకు సేవ చేయడానికి ఏ ప్రాంతం అనేది లేదని ఎక్కడైనా పని చేయవచ్చునని వారు హితవు పలికారు. ఏదైనా తప్పులు చేస్తే ఆ ప్రభుత్వాలపై మాట్లాడాలని ఆ తప్పులను సరి చేసుకుంటున్నారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ట్రాప్ లో పడి తెలుగు రాష్ట్రాల మధ్య రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వైసిపి పార్టీ దౌర్జన్యాలను ఎండ కట్టడానికి మా అధినేతతో పాటు టిడిపి బిజెపి బిజెపి పార్టీలను కలుపుకొని వైసీపీని సాగనంపడం జరిగిందని తెలిపారు. మున్ముందు కూడా కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుందని వారు స్పష్టం చేశారు.

---

# ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి: తహసీల్దార్ సురేష్‌బాబు

**ధర్మవరం మే 30 (మనసులో మాట)**



ఎఫ్ పి షాపు డీలర్లు ప్రభుత్వ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించి అమలు చేయాలని తాసిల్దార్ సురేష్ బాబు, సిఎస్డిటి రమణబాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎఫ్ పి షాపు డీలర్లతో ఆర్డిఓ కార్యాలయ సమావేశము భవనములో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ జూన్ 1 మరియు 2 తేదీలలో బియ్యం పంపిణీ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న అన్ని నాన్ ఈ కేవైసీ కేసులను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలి అని,సరుకుల పంపిణీ సమయంలో ప్రతి లబ్ధిదారుడికి బయోమెట్రిక్ ధృవీకరణ సక్రమంగా పూర్తి చేయాలి అని,ప్రతి నెల 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు మరియు దివ్యాంగులకు సరుకుల పంపిణీ తప్పనిసరిగా పూర్తి చేయాలి అని తెలిపారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన నిత్యావసర సరుకులను ప్రతి నెల 3వ తేదీ లోపు సరఫరా చేయాలి అని తెలిపారు. ఎఫ్ పి షాప్ స్టాక్ బోర్డును క్రమం తప్పకుండా నవీకరిస్తూ సరైన నిల్వ వివరాలను ప్రదర్శించాలి అని తెలిపారు.. లబ్ధిదారులు సరుకులు స్వీకరించిన అనంతరం క్యూఆర్ కోడ్ ద్వారా ఫీడ్‌బ్యాక్ ఇవ్వడానికి డీలర్లు ప్రోత్సహించాలి అని తెలిపారు. ఐ వి ఆర్ ఎస్ ఫీడ్‌బ్యాక్ కాల్స్ గురించి లబ్ధిదారులకు అవగాహన కల్పించి, అందిన సేవల ఆధారంగా సానుకూల స్పందన ఇవ్వాలన్నారు.సకాలంలో సరుకుల పంపిణీ, మర్యాదపూర్వక ప్రవర్తన, పారదర్శకత మరియు ఫిర్యాదుల తక్షణ పరిష్కారం ద్వారా ఐ వి ఆర్ ఎస్ ఫీడ్‌బ్యాక్‌లో 100 శాతము సానుకూల అభిప్రాయం సాధించేలా కృషి చేయాలి అని,నాణ్యమైన సేవలు అందిస్తూ, లబ్ధిదారుల సమస్యలను వెంటనే పరిష్కరించడం ద్వారా ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూడాలి అని తెలిపారు. పై సూచనలను పాటించడంలో ఏవైనా ఆలస్యం, నిర్లక్ష్యం లేదా ఉల్లంఘనలు జరిగినట్లయితే వాటిని తీవ్రంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోబడతాయి అని హెచ్చరించారు.

# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్



**ధర్మవరం మే 30 (మనసులో మాట):**

పట్టణంలోని మార్కెట్ యార్డులోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ తనిఖీ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈ నెలవారీ తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈవీఎంల భద్రత విషయంలో రాజీ పడకూడదని, 24/7 పటిష్టమైన నిఘా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. గోడౌన్ వద్ద భద్రతా చర్యలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన పలు సందేహాలను ఆయన నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య ధర్మవరం తహసీల్దార్ సురేష్ బాబు,ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ఈశ్వరయ్య, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తోతాపూరి మామిడి కొనుగోళ్లు ప్రారంభం..



**గంగాధర నెల్లూరు, మే 30 (మనసులో మాట):**

Fగంగాధర నెల్లూరు మండల కేంద్రంలోని జైన్ ఫామ్ ఫ్రెష్ మామిడి గుజ్జు పరిశ్రమలో మామిడికాయల కొనుగోలు మొదలయ్యాయి. గత ఏడాది కంటే నెల రోజులు ముందే ప్రారంభం కావడంతో రైతుల హర్షం వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమ యాజమాన్యం టన్ను రూ. 7వేల రూపాయలు నిర్ణయించడంతో మొదటిరోజు 100 ట్రాక్టర్లు ఫ్యాక్టరీ ఎదుట క్యూ కట్టింది, రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన కాయలు మాత్రమే తీసుకొని రావాలని పరిశ్రమ నిర్వాహకులు రైతులకు ఐడి కార్డులు అందజేశారు. కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# గ్రామస్థాయి నుండి జాతీయస్థాయికి మొదటి వరుసలో మద్దెల లోకేష్




**రైల్వే కోడూరు మే 30 మనసులో మాట:**

అథ్లెటిక్స్ రంగంలో గ్రామీణ ప్రాంత యువత తమ ప్రతిభను చాటుకుంటూ జాతీయ స్థాయికి ఎదుగుతున్నారు. అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు పరిసర ప్రాంతానికి చెందిన ఒక యువ అథ్లెట్ పరుగు పందాలలో అద్భుత విజయాలు సాధిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామానికి చెందిన ఎం. కొనయ్య, ఎం. ఆయిలమ్మల కుమారుడు మద్దెల లోకేశ్వర్ వృత్తిపరమైన క్రీడాకారుడిగా (ప్రొఫెషనల్ అథ్లెట్) రాణిస్తూ వరుస పతకాలతో దూసుకుపోతున్నారు. 2020 నుండి 2025 వరకు జరిగిన వివిధ క్రీడా పోటీలలో ఈ యువకుడు అసాధారణ ప్రతిభను కనబరిచారు. రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ఆరు సార్లు పాల్గొన్న ఈ క్రీడాకారుడు, వేర్వేరు విభాగాలలో స్వర్ణ పతకాలను కైవసం చేసుకున్నారు. 200 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్ల పరుగు పందాలతో పాటు 4x400 మీటర్ల రిలే పోటీలలోనూ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలను సొంతం చేసుకున్నారు.రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలోనూ తన పరుగును కొనసాగించారు. భారత అథ్లెటిక్స్ సమాఖ్య (ఏఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలలో రెండు సార్లు, అలాగే సౌత్ జోన్ నేషనల్స్ పోటీలలో ఒకసారి చొప్పున మొత్తం మూడు సార్లు జాతీయ వేదికలపై పాల్గొని ప్రతిభను చాటారు. గ్రామీణ నేపథ్యం నుండి వచ్చి, కఠిన శ్రమతో జాతీయ స్థాయి పోటీల వరకు ఎదిగిన ఈ యువ అథ్లెట్ ప్రదర్శన పట్ల స్థానికులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# సరైన అనుమతులు లేని కళాశాలపై చర్యలు తీసుకోవాలి



- డిమాండ్ చేసిన విద్యార్థి సంఘ నాయకులు

**గూడూరు ( మనసులో మాట ) మే 30:**

స్థానిక ఒకటవ పట్టణ పరిధిలో ఉన్న ఓ ప్రైవేటు జూనియర్ కళాశాల సరైన అనుమతులు లేని బిల్డింగ్ లో కళాశాల నిర్వహిస్తుంది. దీనికి సంబంధించి గూడూరు ఆర్డీవో ఆఫీస్ ఏవో మేడం శిరీష కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఏప్రిల్ 13వ తేదీ గ్రీవెన్స్ నందు మున్సిపల్ అధికారులు ఆ బిల్డింగ్ కు కళాశాల నడుపుటకు ఎటువంటి అనుమతి లేదు అన్నారు. నెల తిరగకముందే రూల్స్ అన్నీ మారిపోయి పర్మిషన్ వచ్చిందని చెప్తున్నారు. అదేవిధంగా టు టౌన్ లో ఉన్న ఒక ప్రైవేటు జూనియర్ కళాశాలను కొని షిఫ్టింగ్ లేకుండా ఈ కళాశాల నడుపుతున్నారు. కోర్టు పరిధిలో ఉన్న ఈ కళాశాల అంశానికి రెన్యువల్ ఎలా వచ్చిందో అధికారులు తెలియచేయాలని డిమాండ్ చేశారు. ఆ కళాశాలకు సంబంధించిన పి ఆర్ ఓ లు తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అడ్మిషన్లు చేస్తున్నారని విద్యార్థుల సంఘ నాయకుల దృష్టికి వచ్చిందన్నారు. తల్లిదండ్రులు ఆ మాయ మాటలు నమ్మకుండా విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఆ కళాశాలను ప్రోత్సహించవద్దని కోరారు. సంబంధిత అధికారులు కూడా ఈ విషయంపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ వెంకటేష్ నాయకులు చందు గిరి వేణు పాల్గొన్నారు.

# మద్యపానం.. సేవించడం వల్లే కుటుంబాలు ఛిద్రం




- యూహెచ్సీ డాక్టర్ రేష్మ, ఎన్టీసీపీ కోఆర్డినేటర్ లలిత

**గూడూరు ( మనసులో మాట )మే 30:**

గూడూరు పట్టణంలోని పెద్ద మసీదు వీధిలో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు, ఏఎన్ఎంలు, సిబ్బంది శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రేష్మా, నేషనల్ టొబాకో కంట్రోల్ ప్రోగ్రాం గూడూరు శాఖ కో ఆర్డినేటర్ లలిత మాట్లాడుతూ ఆదివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం కావడంతో ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా, ఆర్ఎంఓ ప్రసన్న సూచనలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించామన్నారు. ధూమ, మద్యపాన సేవనంతో కుటుంబాలు ఛిద్రమవుతాయన్నారు. ముఖ్యంగా యువకులు తమ తండ్రులు, సినిమాలలో హీరోలు సిగరెట్, బీడీ, చుట్ట, హాన్స్ వంటివి తీసుకోవడం చూసి అదొక ఫ్యాషన్ గా భావించి అలవాటు చేసుకుంటున్నారని అన్నారు. దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధూమపానం, మద్యం సేవించడం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే మద్యపానం ఆపివేయాలనుకునే వారికి కాళహస్తి, నెల్లూరు ఆస్పత్రులల్లో టోబాకో సెషన్ సెంటర్లలో ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పెద్ద మసీదు వీధిలోని అర్బన్ హెల్త్ సెంటర్ నుండి సాధుపేట సెంటర్ వరకూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# బైరెడ్డిపల్లి మండల పరిధిలో జరుగుతున్న భూ కబ్జాలను అరికట్టాలలి



**పలమనేరు మే 30( మనసులో మాట):**

పలమనేరు ఆర్ డి ఓ భవానికి సిపిఐ విన్నతి బైరెడ్డిపల్లి మండల పరిధిలో జరుగుతున్నా భూ కబ్జా లను అరికట్టాలని కోరుతూ శనివారం పలమనేరు రెవెన్యూ డివిజన్ అధికారి వారికీ సిపిఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపి విన్నతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్. నాగరాజు మాట్లాడుతూ... గత కొన్ని సం రాలుగా బైరెడ్డి పల్లి మండల పరిధిలో కొంత మంది వంక పురంబోకు, కాలువ భూములు, స్మశాన భూములను దౌర్జన్యంగా అక్రమించుకొని కబ్జాలు చేసి దర్జాగా విక్రయించుకుని సొమ్ము చేసుకుంటున్న రెవెన్యూ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం తగదన్నారు భవిష్యత్తులో కాలువలు, వంక పురంబోకులు ఆక్రమణ గురి అయితే వర్షాకాలంలో ప్రవహించే నీటి ప్రవాహం గ్రామాల వైపు పయనించి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగే అవకాశాలు ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం లాగుతున్న భూ ఆక్రమణ జరుగుతున్న బైరెడ్డిపల్లి రెవెన్యూ అధికారులు ఏమి చేస్తున్నారని సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా పలమనేరు రెవెన్యూ డివిజన్ అధికారి జోక్యం చేసుకొని ఎవరైతే భూ కబ్జా చేశారు. ఆక్రమించుకున్నారో సంబంధిత రెవెన్యూ అధికారులు గుర్తించి ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ప్రభుత్వ భూములు కబ్జాకు, ఆక్రమణకు గురి కాకుండా కాపాడాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పలమనేరు నియోజకవర్గం కార్యదర్శి సి.చెన్నకేశవులు, సిపిఐ పలమనేరు పట్టణ కార్యదర్శి బుర్ర మంజునాథ బాబు, గంగవరం మండలం సిపిఐ నాయకులు వి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ కోస్తా రైల్వే సీపీఆర్వో గా బాలాజీ కిరణ్

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 31:**

2013 బ్యాచ్‌కు చెందిన భారతీయ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ (IRTS) అధికారి వై. బాలాజీ కిరణ్ దక్షిణ కోస్తా రైల్వే (South Coast Railway) ప్రధాన ప్రజా సంబంధాల అధికారి (CPRO)గా అదనపు బాధ్యతలు స్వీకరించారు.

శ్రీ బాలాజీ కిరణ్ నవంబర్ 2025 నుంచి దక్షిణ కోస్తా రైల్వేలో డిప్యూటీ జనరల్ మేనేజర్‌కమ్‌సెక్రటరీ టు జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. భారతీయ రైల్వేల్లో ట్రాఫిక్, కమర్షియల్ విభాగాల్లో విశేష అనుభవం కలిగిన ఆయన గుంతకల్ డివిజన్‌లో సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్‌గా, సికింద్రాబాద్ మరియు హైదరాబాద్ డివిజన్లలో సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. వెంకటగిరికి చెందిన బాలాజీ



కిరణ్, శ్రీ కళహస్తీశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (SKIT)లో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌లో బీటెక్ పట్టా పొందారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎంబీఏ పూర్తి చేయడంతో పాటు, పొలిటికల్ సైన్స్ మరియు ఇండస్ట్రియల్ రిలేషన్స్‌లో మాస్టర్స్ డిగ్రీలను కూడా సాధించారు. ఆంధ్రప్రదేశ్‌లోని నాయుడుపేటకు చెందిన ఆయన సామాజిక సేవా కార్యక్రమాలు, యువత అభివృద్ధి పట్ల ప్రత్యేక ఆసక్తి కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. నాయుడుపేటలో "ఆశయ" అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి, పలు సామాజిక సంక్షేమ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. సివిల్ సర్వీసుల్లో చేరకముందు సింగపూర్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశారు. అలాగే ఢిల్లీలోని శ్రీ చైతన్య ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్‌గా సేవలందిస్తూ, అనేక మంది సివిల్ సర్వీసెస్ అభ్యర్థులకు మార్గదర్శకత్వం వహించారు. తన విస్తృత పరిపాలనా అనుభవం, వృత్తిపరమైన నైపుణ్యం, సమర్థమైన కమ్యూనికేషన్ సామర్థ్యాలతో వై. బాలాజీ కిరణ్ దక్షిణ కోస్తా రైల్వే ప్రజా సంబంధాలు, మీడియా అనుసంధాన కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తారని రైల్వే వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# వైయస్సార్ బూత్ లెవెల్ ఏజెంట్లు కు అవగాహన

**పలమనేరు మే 30( మనసులో మాట):**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు, భూమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పలమనేరు మాజీ శాసనస భ్యులు నియోజకవర్గ ఇంచార్జ్ వెంకటే గౌడ గారి సారథ్యంలో పలమనేరు పట్ట ణంలోని వీ టి ఎస్ కళ్యాణ మండపం నందు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు ( బి.ఎల్ ఏ )లకు కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ ఐ ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ - ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ) ప్రక్రియపై అవగాహన సమావేశం ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, దానిని కాపాడుకోవడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు.దాని ప్రాముఖ్యతను గుర్తించే వైఎస్ జగన్ ముందుగా పార్టీ శ్రేణులను అప్రమత్తం చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, జూన్ 15 నుండి జూలై 14 వరకు బి.ఎల్.ఏ లకు క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష మద్దతుదారుల ఓట్ల తొలగింపుకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా అప్రమత్తంగా ఉండాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు అందేలా కృషి చేయాలని, తప్పుడు లేదా అనర్హ ఓట్లను నిబంధనల ప్రకారం గుర్తించి తొలగింపు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి కార్యకర్త అప్రమత్తంగా పనిచేయాలని, ఓటర్ల జాబితా పూర్తిగా పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఉండేలా పార్టీ శ్రేణులు సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు రెడ్డప్ప ఎస్ ఐ ఆర్ . టాస్క్ ఫోర్స్ సభ్యులు వజ్ర భాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి పలమనేరు నియోజకవర్గ నాయకులు,బూతు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధి జగనన్న పాలనలోనే సాధ్యం: తల్లెం భరత్‌కుమార్ రెడ్డి

**రైల్వే కోడూరు మే 30 మనసులో మాట:**



ప్రజల సంక్షేమం, అభివృద్ధి ఒక్క జగనన్న స్వర్ణ పాలనలోనే సాధ్యమవుతుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాయలసీమ బూత్ జోనల్ కన్వీనర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. స్థానికంగా రైల్వే కోడూరులో రాజ్ కన్వెన్షన్ నందు నిర్వహించిన బి ఎల్ ఓలు బూత్ స్థాయి అధికారులు, పార్టీ బూత్ కన్వీనర్లు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలు రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ లబ్ధి చేకూర్చాయని గుర్తుచేశారు. కులం, మతం, వర్గం, రాజకీయాలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ప్రజల గుమ్మాలకే అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందని కొనియాడారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చి, నాడునేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల రూపురేఖలు మార్చడంతో పాటు, సచివాలయాల వ్యవస్థ ద్వారా గ్రామీణ స్వరాజ్యాన్ని సాకారం చేశారని వివరించారు. సమావేశంలో పాల్గొన్న పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని భరత్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాపై నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పార్టీ సిద్ధాంతాలను, గతంలో చేసిన అద్భుతమైన అభివృద్ధిని ఇంటింటికీ వివరించాలని క్యాడర్‌కు దిశా నిర్దేశం చేశారు. కార్యకర్తలే పార్టీకి కొండంత బలమని, వారి శ్రమను పార్టీ ఎల్లప్పుడూ గుర్తిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ఇదే క్రమంలో ప్రతిపక్షాల తీరుపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్షాలు కేవలం రాజకీయ ఉనికి కోసమే తప్పుడు ప్రచారాలు చేస్తూ, ప్రజలను నమ్మించేందుకు డ్రామాలాడుతున్నాయని విమర్శించారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను నట్టేట ముంచిన నాయకులు, ఇప్పుడు మళ్లీ అబద్ధపు హామీలతో ప్రజల ముందుకు వస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షాల కుట్రలను, దుష్ప్రచారాలను బూత్ స్థాయిలోనే తిప్పికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజలందరూ జగనన్న పాలనలోని సంక్షేమాన్ని, అభివృద్ధిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో మళ్లీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని భరత్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ ముఖ్య నేతలు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానాన్ని సందర్శించిన శ్రీ హిమాలయ గురూజీ



**ఏర్పేడు (గుడిమల్లం) మే 30 (మనసులో మాట) :**

శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానానికి శ్రీ హిమాలయ గురూజీ సంపూర్ణ పాదయాత్రలో భాగంగా శుక్రవారం విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న గురూజీకి దేవస్థానం చైర్మన్ బత్తల గిరినాయుడు, కార్యనిర్వాహణాధికారి మరియు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గురూజీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి స్వామివారి ఆశీర్వచనాలను అందించారు.పౌర్ణమి సందర్భంగా దేవాలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.స్వామివారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు, విశేష అలంకరణలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.పౌర్ణమి వేడుకలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# సోమవారం నుంచి యూరియా పంపిణీ ప్రారంభం



- **చైర్మన్ భాస్కర్ ముదిరాజ్**

**తొట్టంబేడు (శ్రీకాళహస్తి) మే 30 (మనసులో మాట) :**

తొట్టంబేడు మండలంలోని తంగేళ్లపాలెం సింగల్ విండో బ్యాంకు చైర్మన్ భాస్కర్ ముదిరాజ్ శనివారం విలేకరులతో మాట్లాడారు.తొట్టంబేడు మండలంలోని రైతులకు ఈ సోమవారం నుంచి యూరియా అందుబాటులో ఉంటుందని చైర్మన్ భాస్కర్ ముదిరాజ్ తెలిపారు.ఖరీఫ్ పంటల సాగు దృష్ట్యా రైతులందరూ సకాలంలో యూరియా తీసుకొని ఉపయోగించుకోవాలని కోరారు.తంగేళ్లపాలెం సింగల్ విండో బ్యాంకు ద్వారా రైతులకు అవసరమైన మేర యూరియా పంపిణీ చేస్తామన్నారు. రైతులు తమ పాస్‌బుక్, ఆధార్ కార్డు తీసుకొని బ్యాంకుకు రావాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో ఎరువులు అందిస్తామని, దళారులను నమ్మి మోసపోవద్దని భాస్కర్ ముదిరాజ్ ఈ సందర్భంగా తెలిపారు.

## యువత పొగాకు కు దుర్వ్యసనానికి దూరంగా ఉండాలి.



- ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు డాక్టర్ సంకరపు నరసింహులు.

**ధర్మవరం మే 30 (మనసులో మాట):**

యువత పొగాకు కు దుర్వ్యసనానికి దూరంగా ఉండాలి అని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు డాక్టర్ సంకారపు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పలు సూచనలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పొగాకు ఆరోగ్యానికి హానికరమని, దానిని ఏ రూపంలోనూ వాడకూడదు అని వారు తెలిపారు. అందులోని నికోటిన్ అనే రసాయనం శరీరంలోని అవయవాలపై దుష్ప్రభావాలకు కారణమవుతుందని తెలిపారు. పొగాకును సామాన్యంగా నోటి ద్వారా, పాన్ మసాలా, జెడ్దా రూపంలోనూ, బీడీ, సిగరెట్, రూపములో పొగ పీల్చుట ద్వారా ఉపయోగిస్తారు అని తెలిపారు. నోటి ద్వారా ఉపయోగించడం వలన నోటికి క్యాన్సర్ వస్తుందని, పొగ పీల్చడం వలన శ్వాసకోశ సంబంధిత వ్యాధులు వస్తాయి అని తెలిపారు. అందులో సాధారణమైన దీర్ఘ కాలము తగ్గ తోపాటు స్వర పేటిక క్యాన్సరు ఊపిరితిత్తుల క్యాన్సరు వస్తాయని వారు తెలిపారు. రక్తనాళములలో అడ్డంకులు ఏర్పడి గుండెపోటుకు కూడా కారణమవుతుందని తెలిపారు. అంతేకాకుండా కడుపులో అల్సర్లు క్యాన్సర్ కూడా వచ్చే అవకాశం మెండుగా ఉన్నాయని తెలిపారు. ఈ విధంగా యువత యొక్క జీవన ప్రమాణం తగ్గడమే కాకుండా దుర్భరమైన జీవితం గడపవలసి వస్తుందని తెలిపారు. ఇంట్లో పొగ తాగే వారి వలన కుటుంబంలోని స్త్రీలు పిల్లలకు కూడా అనారోగ్యాలకు గురి అవుతారని తెలిపారు. యువతకు పొగాకుకు దూరం చేయుట సామాజిక బాధ్యత అని వారు గుర్తు చేశారు.

---

## ఘనంగా జరిగిన 56వ సిఐటియు ఆవిర్భవ దినోత్సవం వేడుకలు.. సిఐటియు నాయకులు



**ధర్మవరం మే 30 (మనసులో మాట):**

56వ సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిఐటియు నాయకులు ఎస్ హెచ్ భాష, ఎల్ ఆదినారాయణ, చేనేత కార్మిక సంఘం నాయకులు జె.వి.రమణ, వెంకటస్వామి ,కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి బి కదిరప్ప మాట్లాడుతూ భారతదేశంలో సిఐటియు సంఘం కార్మికుల కోసం 56 సంవత్సరాలుగా కార్మికుల పక్షాన పోరాటాలు నిర్వహిస్తూ ఉన్నదని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని, నాలుగు కార్మిక కోడలను రద్దు చేయాలని, కార్మికుల పని దినాలను పెంచరాదని ఎనిమిది గంటల పని విధానం కొనసాగించాలని, కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ వర్తింపచేయాలని, స్కీం వర్కర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేయాలని ,పెన్షన్ సౌకర్యం కల్పించాలని ,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని ,కార్మికులకు సంబంధించిన అనేక రకాల సమస్యలను పోరాటాల ద్వారా ప్రభుత్వానికి తెలియజేసే విధంగా పోరాటాలు నిర్వహించాలని ఈ సందర్భంగా కార్మికులకు పిలుపునివ్వడం జరిగిందన్నారు.

---

## పిల్లల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న 'బడిపిలుస్తోంది' కార్యక్రమం

- జూన్ 1 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యాశాఖ అధికారుల పిలుపు




**తడ మే 30 (మనసులో మాట):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'బడిపిలుస్తోంది' కార్యక్రమంలో భాగంగా మండలంలో జూన్ 1న చేపట్టనున్న కార్యక్రమానికి సంబంధించిన ప్రచార రథం శనివారం మండల విద్యాశాఖ కార్యాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు వేములు, మల్లికార్జునరావు మాట్లాడుతూ, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే మండల సమీపంలోని పాఠశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కొత్తగా పాఠశాలలో చేరబోయే చిన్నారులు వారి కుటుంబ సభ్యులు కూడా కార్యక్రమంలో పాల్గొనేలా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించి, ఎక్కువ మంది హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోనే ఆదర్శవంతంగా, అంగరంగ వైభవంగా 'బడిపిలుస్తోంది' కార్యక్రమాన్ని మండలంలో నిర్వహించేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని విద్యాశాఖ అధికారులు పిలుపునిచ్చారు.

---

## పదవి విరమణ ఉద్యోగికి బంగారు ఉంగరం బహుమతిగా ఇచ్చిన ఎంపీపీ ఆదినారాయణ యాదవ్

**ముదిగుబ్బ మే 30: (మనసులో మాట):**



మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బిఎస్ శ్రీనివాసులు పదవి విరమణ పొందారు ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ఉన్న ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ సమక్షంలో ఏఓ శ్రీనివాసులు వారి శ్రీమతిని ఘనంగా సన్మానించారు ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ మాట్లాడుతూ ఏవో శ్రీనివాసులు 39 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని జిల్లా పరిషత్ లో గతంలో విధులు నిర్వహించారని ప్రజలు ఏ సమస్యపై కార్యానికి వచ్చిన నవ్వుతూ మాట్లాడుతూ వారి సమస్యలు తక్షణం పరిష్కరించే విధంగా చాలా కృషి చేసిన మంచి ఉద్యోగిగా పేరు ఉందని అన్నారు అనంతరం బంగారు ఉంగరాన్ని బహుమతిగా ఏవో శ్రీనివాసులకు అందించారు పదవీ విరమణ వీడ్కోలు పలికిన జిల్లా అధికారులు ఎంపీడీవోలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

---

## చప్పిడి మహేష్ నాయుడు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సుగువాసి ప్రసాద్‌బాబు

**అన్నమయ్య బ్యూరో మనసులో మాట మే 30:**



చప్పిడి మహేష్ నాయుడు జన్మదిన వేడుకలో బస్టాండ్ & బస్సు షెల్టర్ ప్రారంభోత్సవంలో రాజంపేట టిడిపి పార్లమెంటు అధ్యక్షులు సుగ వాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుండుపల్లి ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్న యువ నాయకుడు, ప్రజాసేవనే ధ్యేయంగా ముందుకు సాగుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ చప్పిడి మహేష్ నాయుడు గారి జన్మదినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించామని తెలిపారు. సుండుపల్లిలో నూతనంగా నిర్మించిన బస్టాండ్ మరియు బస్సు షెల్టర్‌ను ప్రముఖ అతిథుల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం చప్పిడి మహేష్‌నాయుడు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజా సేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. "ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తూ, అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న యువ నాయకుడు చప్పిడి మహేష్ నాయుడు. ఆయన సేవా దృక్పథం యువతకు ఆదర్శం" అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు ఛైర్మన్ కేకే చౌదరి, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు బాలిశెట్టి హరి ప్రసాద్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇన్‌చార్జ్ యల్లటూరి శ్రీనివాసరాజు, తానా మాజీ అధ్యక్షులు వేమన సతీష్, మదనపల్లి ఎమ్మెల్యే కుమారుడు జునైద్ బాషా, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్, తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు..

# మత్తు రహిత సమాజమే లక్ష్యం- పీలేరు పరిధిలో 'డ్రగ్ డిటెక్షన్' కిట్లతో ముమ్మర తనిఖీలు

- గంజాయి రాపిడ్ టెస్ట్ లో పాజిటివ్ వస్తే కఠిన చర్యలు తప్పవు.. పీలేరు సిఐ. పి యుగంధర్

**పీలేరు మనసులో మాట మే 30:**





పీలేరులో మాదకద్రవ్యాల నిర్మూలనే ధ్యేయంగా పోలీస్ శాఖ వినూత్న కార్యక్రమానికి నిర్వహించారు . జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, గారి ఆదేశాల మేరకు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగదారులను గుర్తించేందుకు అధునాతన సాంకేతికతతో కూడిన డ్రగ్ డిటెక్షన్ కిట్లను వినియోగిస్తూ ప్రత్యేక అవగాహన, తనిఖీ కార్యక్రమాలు నిర్వహించామని పీలేరు సిఐ పి యుగంధర్ తెలిపారు. రాయచోటి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ ఎం.ఆర్. కృష్ణమోహన్ గారి పర్యవేక్షణలో పీలేరు సీఐ పి.యుగంధర్ ఆధ్వర్యంలో గతంలో గంజాయి సేవిస్తూ పట్టుబడిన నిందితులు, అనుమానితులపై నిఘా ఉంచి శనివారం ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించారు. పోలీస్ సిబ్బంది 8 మందికి యూరిన్ శాంపిల్ టెస్టులు చేయగా అందరికీ నెగిటివ్ వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. యువత భవిష్యత్తును బుడిద పాలు చేస్తున్న గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం, నిల్వ, అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై పీలేరు పోలీస్ శాఖ నిరంతరం కట్టుబడి పనిచేస్తోందని, నిందితులపై నిరంతర నిఘా కొనసాగుతోందని ఈ సందర్భంగా పోలీస్ అధికారులు స్పష్టం చేశారు. సమాజాన్ని మత్తు రహితంగా మార్చడం కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్క పౌరుని బాధ్యత అని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా యువత ఇటువంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాలలో ఎవరైనా మాదకద్రవ్యాల వినియోగానికి పాల్పడినా లేదా అక్రమ రవాణా చేస్తున్నట్లు గమనించినా, ఆ సమాచారాన్ని వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు గానీ, లేదా డయల్ 112 , ఈగల్ సెల్ సెల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడుతాయని, మాదకద్రవ్యాల రహిత సురక్షిత నిర్మాణంలో ప్రజలందరూ పోలీస్ శాఖతో చేతులు కలపాలని అధికారులు పిలుపునిచ్చారు.

## గిరిజనులకు కేటాయించిన మేయర్ స్థానం విషయం లో కుటిల రాజకీయాలు మానాలి



- - జయవర్ధన్

**నెల్లూరు జిల్లా బ్యూరో( మనసులో మాట )మే 30:**

మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న సమయం లో మాజీ మేయర్ స్రవంతి భర్త జయవర్ధన్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రం లో అత్యంత ప్రాధాన్యత కలిగిన నగరపాలక సంస్థ నెల్లూరు, 50 సంవత్సరాల తర్వాత ఈ మేయర్ స్థానం గిరిజనులకు రావడం జరిగింది. అయితే గతం లో జరిగిన పరిణామాల నేపత్యం లో దాదాపు మూడు నెలల సమయం గిరిజనులకు దక్కకుండా పోయిన్ది, ఎట్టకేలకు అనేక పరిణామాల నేపథ్యం లో తప్పక ఆ స్థానం లో గిరిజనులకు చెందిన వారిని కూర్చోబెట్టారు. అయితే మళ్ళి అదే కుటిల రాజకీయాలు చేస్తూ ముందుగానే నెల్లూరు నగరపాలక సంస్థ కార్యవర్గాన్ని డిసాల్వ చేసి ఎన్నికలకు వెళ్ళాలి అనే ఆలోచన ప్రభుత్వ పెద్దలు చేస్తున్నట్టు నాకు ఉన్న సమాచారం. అటువంటి ఆలోచన ఉంటె వెంటనే విరమిచుకోవాలి అని ప్రభుత్వ పెద్దలను కోరుతున్న అన్నారు. ఇది గిరిజనుల హక్కులపై జరుగుతున్న దాడిగా మేము భావిస్తామని అన్నారు అటువంటి పరిస్థితి వస్తే రాజకీయపరమైన, న్యాయ పరమైన పోరాటాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు.

## పదవ తరగతి యాదవ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



**నెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట ) మే 30:**

ఈ సంవత్సరం పదో తరగతిలో 480 మార్కులు పైగా సాధించినప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న యాదవ విద్యార్థినీ విద్యార్థులకు నెల్లూరు కొండాయపాలెం గేటు, గొలగమూడి రోడ్, సాయిబాబ గుడి వద్ద గల యాదవ భవన్ నందు ఈ నెల 31 ఆదివారం నాడు ప్రతిభా పురస్కారాలు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, మాజీ మంత్రివర్యులు అనిల్ కుమార్ యాదవ్, నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఇతర యాదవ ప్రముఖులు అందరూ పాల్గొంటారు . కావున అర్హత కలిగిన విద్యార్థిని విద్యార్థులు దిగువ ఫోన్ నెంబర్ల కు 6300728589, 9490662651 ఈనెల 30వ తేదీలోగా ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా YEPA జిల్లా ప్రధాన కార్యదర్శి మేక మహేష్, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి బూచి మధుసూదన్ రావు ఒక ప్రకటన లో పేర్కొన్నారు. కావలి లోని ఒక కళ్యాణ మండపం లో జరిగిన yepa కావలి కార్యవర్గ సమావేశం లో వారు మాట్లాడుతూ కావలి డివిజన్, కందుకూరు ప్రాంతానికి చెందిన యాదవ విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సొంత బంధువు ఇంటిలో చోరీకి పాల్పడిన యువకుడు అరెస్ట్

- - చోరీ జరిగిన 24 గంటల్లోనే కేసును ఛేదించిన తిరుపతి క్రైమ్ పోలీసులు.
- - రూ.28.16 లక్షల విలువైన 177.6 గ్రాముల బంగారు ఆభరణాల స్వాధీనం.
- - నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్, మొదలగునవి స్వాధీనం.



**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 30:**
తిరుపతి నగరంలో సంచలనం కలిగించిన ఇంటి చోరీ కేసును జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ (క్రైమ్స్) శ్రీ ఏ. శ్రీనివాసులు గారు, తిరుపతి క్రైమ్ సీఐ శ్రీ ఎన్. శివకుమార్ రెడ్డి గారి పర్యవేక్షణలో తిరుపతి క్రైమ్ పోలీసులు కేవలం 24 గంటల్లోనే ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. చోరీకి గురైన రూ.28,16,000 విలువైన 177.6 గ్రాముల బంగారు ఆభరణాలను పూర్తిగా రికవరీ చేయడంతో పాటు నేరానికి ఉపయోగించిన హోండా యాక్టివా ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్, ఇంటి తాళం చెవి, స్క్రూడ్రైవర్‌ను స్వాధీనం చేసుకున్నారు.
అరెస్టు చేసిన నిందితుడు అన్యం పృథ్వీ (20), చెన్నారెడ్డి కాలనీ, తిరుపతి అర్బన్ మండలానికి చెందినవాడు. తనపై ఉన్న కుటుంబ నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని సొంత పెద్దమ్మ నివాసాన్నే లక్ష్యంగా ఎంచుకుని చోరీకి పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది.
తిరుపతి క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసులో ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు ప్రత్యేక బృందాలతో వేగవంతమైన దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారం, అనుమానితుల కదలికలు, సీసీటీవీ ఫుటేజీలను విశ్లేషిస్తూ కేసును అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని విచారణ కొనసాగించారు.

**చోరీ చేసిన విధానం.**

ఈ నెల 28వ తేదీన ఇంటి యజమానులు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన విషయాన్ని గమనించిన నిందితుడు, ముందుగానే తన వద్ద ఉన్న తాళం చెవితో ఇంటిలోకి ప్రవేశించాడు. అనంతరం బెడ్‌రూమ్‌లోని బీరువా సేఫ్‌ను స్క్రూడ్రైవర్ సహాయంతో బలవంతంగా తెరిచి అందులో ఉన్న బంగారు ఆభరణాలను అపహరించాడు. అనంతరం ఎవరూ అనుమానించకుండా కుటుంబ సభ్యులతో సాధారణంగా వ్యవహరిస్తూ తనపై అనుమానం రాకుండా జాగ్రత్త పడ్డాడు.

**ఇలా పట్టుబడ్డాడు:**

హరే రామ హరే కృష్ణ రోడ్డు, అలిపిరి సమీపంలో పోలీసులు నిర్వహించిన తనిఖీల సందర్భంగా నిందితుడు అనుమానాస్పదంగా సంచరిస్తూ కనిపించాడు. అతని వద్ద ఉన్న బంగారు ఆభరణాలపై విచారణ చేపట్టగా పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో అదుపులోకి తీసుకుని లోతుగా విచారించారు. విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించాడు.
నిందితుడి వద్ద నుంచి చోరీకి గురైన మొత్తం 177.6 గ్రాముల బంగారు ఆభరణాలు, నేరానికి ఉపయోగించిన హోండా యాక్టివా ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్, ఇంటి తాళం చెవి, స్క్రూడ్రైవర్‌ను స్వాధీనం చేసుకున్నారు.

**నేరానికి కారణం:**

పోలీసుల విచారణలో నిందితుడు మద్యం సేవించడం, ధూమపానం వంటి వ్యసనాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో ఈ చోరీకి పాల్పడినట్లు వెల్లడించాడు. చోరీ చేసిన ఆభరణాలను విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసులకు చిక్కాడు. చోరీ జరిగిన 24 గంటల్లోనే కేసును ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేసి, పూర్తి స్థాయిలో ఆస్తులను రికవరీ చేసిన తిరుపతి క్రైమ్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారు అభినందించారు.

**ప్రజలకు పోలీసుల సూచనలు**

విలువైన బంగారు ఆభరణాలు, నగదును బ్యాంకు లాకర్లు లేదా సురక్షిత ప్రదేశాలలో భద్రపరచుకోవాలి.
ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లే సమయంలో తగిన భద్రతా చర్యలు తీసుకోవాలి. అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి. ఎల్‌హెచ్‌ఎంఎస్ (LHMS) సేవలను వినియోగించుకుని పోలీసుల సహకారం పొందాలని సూచించారు.

# పాత్రికేయుల సమస్యల పై జాప్ ఆధ్వర్యంలో మీడియా అకాడమీ చైర్మన్ కు వినతి



- పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు, పెన్షన్ అంశాలను పరిశీలిస్తాం
- సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ హామీ

**కడప , మే 30 (మనసులో మాట):**
రాష్ట్ర సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ గారిని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) జిల్లా నాయకులు కడప ఆర్ & బి గెస్ట్ హౌస్ లో జాప్ స్టేట్ జనరల్ సెక్రెటరీ ఆర్ వి సూర్యనారాయణ రెడ్డి కడప జిల్లా అధ్యక్షులు మాదాల వెంకటేశ్వర్లు , ఉపాధ్యక్షులు, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పాత్రికేయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రతిసారి ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని ప్రభుత్వాలు హామీలు ఇవ్వడం, ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించడం అనంతరం ఆ ప్రక్రియను మధ్యలోనే నిలిపివేయడం వల్ల పాత్రికేయులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని వివరించారు. స్టేట్ పాలసీ పేరుతో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతోందని, దీనికి చరమగీతం పాడి వెంటనే ప్రక్రియను పునఃప్రారంభించాలని కోరారు. పాత్రికేయ వృత్తిలో దీర్ఘకాలంగా కొనసాగుతున్నప్పటికీ ఇప్పటివరకు ఇంటి స్థలం పొందని జర్నలిస్టులకు నిబంధనల పేరుతో ఇబ్బందులు కలిగించకుండా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, గృహ నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఆర్థిక భద్రత కోసం జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. జాప్ స్టేట్ జనరల్ సెక్రటరీ కడప జిల్లా అధ్యక్షులు తోపాటు ఉపాధ్యక్షులు భరత్ కుమార్ రెడ్డి, నాగేష్ నాయుడు, రామాంజనేయులు, రామ ప్రతాప్ రెడ్డి తదితరులు కలిసి తెలియజేయడం జరిగింది. జర్నలిస్టుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన జాప్ నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది.

# మసీద్ వద్ద చికెన్ దుకాణం తొలగింపు పై హర్షం





**సూళ్లూరుపేట ( మనసులో మాట ) మే 30:**
సూళ్లూరుపేట మున్సిపాలిటీలోని ఎన్విఆర్ థియేటర్ ప్రక్కన ఉన్న మసీద్ వద్ద ఇబ్బందికరంగా వున్న చికెన్ దుకాణాన్ని కమిషనర్ చిన్నయ్య చొరవతో తొలగించడంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ విషయమై పలుమార్లు పట్టణ ప్రజలు కమిషనర్ చిన్నయ్య కి విన్నవించు కోవడంతో ఆ చికెన్ దుకాణం ను మున్సిపల్ సిబ్బంది తొలగించడం జరిగింది. దీంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# జూన్ 2న శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుపతి ( మనసులో మాట ) మే 30:**
కార్వేటినగరంలోని శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలకు ముందు నిర్వహించే కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జూన్ 2వ తేదీ ఉదయం 7.30 గంటల నుంచి 11 గంటల వరకు వైభవంగా జరుగనుంది. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలు జూన్ 6 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం బ్రహ్మోత్సవాలకు ముందు ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి తదితరాలను పవిత్ర జలాలతో శుద్ధి చేస్తారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ వంటి సుగంధ ద్రవ్యాలతో తయారు చేసిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు.

# స్మార్ట్ పోలీసింగ్ తో రాష్ట్రంలోనే కడప జిల్లా అగ్రగామిగా చేయాలి

- రౌడీ లు, అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపాలి
- నేర సమీక్షా సమావేశంలో కడప జిల్లా ఎస్.పి షెల్కేనచికేత్ విశ్వనాథ్




**కడప మే 30 (మనసులో మాట):**

స్మార్ట్ పోలీసింగ్ ఇండికేటర్స్ అయిన CEIR, ఈసాక్ష్య, సి.సి.టి.ఎన్.ఎస్, ఈ సమ్మన్స్ తదితర మాడ్యూల్స్ పై పట్టు పెంచుకుని ప్రజలకు మరింత సమర్ధవంతమైన సేవలు అందించడం ద్వారా రాష్ట్రంలోనే అగ్రగామి జిల్లాగా నిలిపేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలని కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ పోలీస్ అధికారులకు సూచించారు. శనివారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నెలవారీ నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి గ స్మార్ట్ పోలీసింగ్ పై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి రాష్ట్ర పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండి సంబంధిత నిపుణులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించిన అనంతరం జిల్లా ఎస్.పీ స్మార్ట్ పోలీసింగ్ మాడ్యూళ్ళపై సమీక్ష నిర్వహించారు. ఈ ఆఫీస్ ను సమర్ధవంతంగా వినియోగించుకోవాలని ఎస్.పి ఆదేశించారు. డ్రోన్ టెక్నాలజీ ని వినియోగించి నేరాలకు అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను(బ్లాక్ స్పాట్స్) గుర్తించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఆర్ అండ్ బి ఇతర శాఖల సమన్వయంతో తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మలుపుల వద్ద అతి వేగం, వేగ నియంత్రణ లేకపోవడం వల్ల అధికంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు చేపట్టి ప్రమాదాలను అరికట్టాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిరంతరం నిఘా ఉంచాలన్నారు. రౌడీలపై ఉక్కుపాదం మోపాలని, రౌడీ షీటర్ల కార్యకలాపాలపై నిఘా ఉంచాలన్నారు. పదే పదే నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ తో పాటు జిల్లా బహిష్కరణ కు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. లాడ్జి లలో నిరంతరం తనిఖీలు నిర్వహించాలన్నారు. పెట్రోలింగ్ ముమ్మరంగా చేయాలని, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిస్సింగ్ కేసులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, త్వరితగతిన ఆచూకీ కనుగొని వారి కుటుంబ సభ్యుల కు అప్పగించాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులను సమీక్షించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసారు.. త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. దొంగతనాలు జరగకుండా రాత్రి, పగలు గస్తీ ముమ్మరంగా చేయాలని ఆదేశించారు. గతంలో జరిగిన ప్రాపర్టీ నేరాలలో సొత్తు రికవరీ చేయాలని, రికవరీ శాతం పెంచాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. మహిళలపై నేరాలు జరగకుండా శక్తి టీముల నిఘా పెంచాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు , రాజంపేట ఏ.ఎస్.పి మనోజ్ రామనాథ్ హెగ్డే, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్ , కడప ఇంచార్జ్ డి.ఎస్.పి ఇ.బాలస్వామి రెడ్డి , జమ్మలమడుగు డి.ఎస్.పి కె.వెంకటేశ్వర రావు , ప్రొద్దుటూరు ఏ.ఎస్.పి విబు కృష్ణ ఐ.పి.ఎస్ , పులివెందుల డి.ఎస్.పి బి.మురళి నాయక్ , మైదుకూరు డి.ఎస్.పి జి.రాజేంద్రప్రసాద్ , సి.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.



# కౌశలం పోర్టల్ ద్వారా పరిశ్రమలకు స్థానిక మానవ వనరుల కల్పనకు చర్యలు

- పారిశ్రామికవేత్తలు కౌశలం పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి
- రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పారిశ్రామికవేత్తలతో ముఖాముఖీ.. సలహాలు, సూచనలు స్వీకరణ
- పరిశ్రమల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం
- జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**పెనమలూరు, కృష్ణా జిల్లా, మే 30 (మనసులో మాట ప్రతినిధి) :**

పరిశ్రమలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో నైపుణ్య మానవ వనరుల కొరత ఒకటని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కౌశలం పోర్టల్ కార్యక్రమాన్ని పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పిలుపునిచ్చారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, స్వర్ణ గ్రామస్వర్ణ వార్డు సచివాలయం శాఖల ఆధ్వర్యంలో శనివారం పెనమలూరు నియోజకవర్గం కానూరులోని వెలగపూడి రామకృష్ణ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన ఉపాధి కల్పన వేదిక "కౌశలం పోర్టల్" అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కౌశలం డైరెక్టర్ రవికుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి సమావేశమై పరిశ్రమల్లో మానవ వనరుల అవసరాలు, ఎదురవుతున్న సమస్యలు, సూచనలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో పారిశ్రామికవేత్తలతో జిల్లాలో నిర్వహించిన సమావేశాల్లో అత్యధికంగా వినిపించిన సమస్య నైపుణ్య మానవ వనరుల కొరతేనని పేర్కొన్నారు. స్థానికంగా కార్మికులు అందుబాటులో లేకపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి సిబ్బందిని తీసుకురావాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఉద్యోగ మేళాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ దూర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేయడానికి చాలా మంది ముందుకు రావడం లేదన్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రొఫెషనల్ విధానంలో "కౌశలం" కార్యక్రమాన్ని రూపొందించిందన్నారు. ప్రతి స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయ పరిధిలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతను గుర్తించి, వారి విద్యార్హతలు, అనుభవం ఆధారంగా ప్రాథమిక స్క్రీనింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అభ్యర్థులను సరిపోల్చి ఇంటర్వ్యూలకు పంపడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నామని వివరించారు.

జిల్లాలోని అనేక పరిశ్రమలు ఇంకా కౌశలం పోర్టల్‌లో నమోదు చేసుకోకపోవడం ఆందోళనకరమని, దీనికి ప్రధాన కారణం అవగాహన లోపమేనని కలెక్టర్ పేర్కొన్నారు. పరిశ్రమల యజమానులు తమ మానవ వనరుల అవసరాలను పోర్టల్‌లో నమోదు చేస్తే స్థానికంగానే తగిన సిబ్బందిని అందించే అవకాశం ఉంటుందన్నారు. స్థానిక ఉద్యోగులను నియమించుకోవడం ద్వారా పరిశ్రమలకు వసతి, రవాణా వంటి అదనపు వ్యయాలు తగ్గడమే కాకుండా ఉద్యోగుల ఉత్పాదకత, ఉద్యోగ స్థిరత్వం కూడా పెరుగుతాయని చెప్పారు. పరిశ్రమల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారం అందిస్తుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. "ముందుగా పరిశ్రమలను గ్రౌండ్ చేయండి... మీకు తోడుగా నేనుంటాను. ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు అన్ని విధాల సహకారం అందిస్తోంది. ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. ఐదేళ్లుగా భూములు కేటాయించుకొని కూడా ప్రారంభం కాని పరిశ్రమ యూనిట్లకు నోటీసులు జారీ చేసి అవసరమైతే కేటాయింపులు రద్దు చేసే చర్యలు తీసుకుంటాం" అని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో నిరుద్యోగాన్ని తగ్గించి, స్థానిక యువతకు అధిక సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కౌశలం కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు పారిశ్రామికవేత్తలు తమ సూచనలు, సలహాలు అందించాలని, జిల్లాలోని అన్ని పరిశ్రమలు తప్పనిసరిగా కౌశలం పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**కౌశలం ద్వారా స్థానిక యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు**

**ఎంప్లాయర్లు, ఉద్యోగార్థులకు వారధిగా కౌశలం ప్లాట్‌ఫారమ్**

**కౌశలం పోర్టల్ డైరెక్టర్ రవికుమార్**

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య మానవ వనరులను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "కౌశలం" కార్యక్రమం సమర్థవంతమైన వేదికగా నిలుస్తోందని కౌశలం ప్రాజెక్ట్ డైరెక్టర్ రవికుమార్ తెలిపారు. ఉద్యోగాలను అందించే సంస్థలు ఒకవైపు, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు మరోవైపు ఒకరినొకరు చేరుకోవడంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు కౌశలం వారధిగా పనిచేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ఈ కార్యక్రమాన్ని అత్యంత సమర్థవంతంగా అమలు చేయగలుగుతున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 14,006 సచివాలయాల ద్వారా ఉద్యోగార్థుల వివరాలను సేకరించి, వారి విద్యార్హతలు, నైపుణ్యాలు, అనుభవాన్ని అంచనా వేస్తున్నామని తెలిపారు. ఈ ప్రక్రియలో నిర్వహించే అసెస్‌మెంట్ పరీక్షలు పాస్ లేదా ఫెయిల్ కోసం కాదని, అభ్యర్థులు అందించిన వివరాలను ధృవీకరించడానికేనని వివరించారు. దీని వల్ల ఎంప్లాయర్లకు విశ్వసనీయమైన సమాచారంతో కూడిన అభ్యర్థులు అందుబాటులోకి వస్తారని పేర్కొన్నారు. డిసెంబర్ 2025 నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 లక్షల మంది ఉద్యోగార్థులకు అసెస్‌మెంట్ నిర్వహించామని, ప్రతిరోజూ సుమారు 30 వేల మంది అభ్యర్థులకు షెడ్యూలింగ్ జరుగుతోందని తెలిపారు. ఏ జిల్లాలో ఏ తరహా నైపుణ్యం కలిగిన యువత ఎక్కువగా ఉన్నారో గుర్తించి, వారికి అనుగుణంగా పరిశ్రమలు, సంస్థలను అనుసంధానం చేస్తున్నామని చెప్పారు. మే నెలలో ప్రతిరోజూ రాష్ట్రంలోని ఏదో ఒక ప్రాంతంలో నియామక ప్రక్రియలు నిర్వహించబడ్డాయని, దాదాపు 4వేల నుంచి 5వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించగలిగామని వెల్లడించారు. ప్రస్తుతం బజాజ్ ఫైనాన్స్, హెటిరో డ్రగ్స్, టాటా ఎలక్ట్రానిక్స్, అపోలో టైర్స్ వంటి ప్రముఖ సంస్థలు కౌశలం ద్వారా నియామకాలు చేపడుతున్నాయని తెలిపారు. స్థానిక యువతకు వారి స్వంత జిల్లాల్లోనే ఉపాధి అవకాశాలు కల్పించడం, రాష్ట్రం వెలుపలకు వలస వెళ్లాల్సిన అవసరం లేకుండా చేయడం కౌశలం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులు అందుబాటులోకి రావడంతో పాటు యువతకు స్థిరమైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు.

కౌశలం గొప్ప పోర్టల్..

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం









- **కావలిలో 48 మంది లబ్ధిదారులకు రూ.35.37 లక్షల చెక్కుల పంపిణీ**
- **మహానాడు తీర్మానాల అమలే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేయాలి: ..**
- **.ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి**

**నెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట )మే:30:**
పేద, మధ్యతరగతి కుటుంబాలకు అత్యవసర వైద్య చికిత్సలు,ఇతర అవసరాల సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పేర్కొన్నారు. కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చేతుల మీదుగా 35వ విడతలో 48 మంది లబ్ధిదారులకురూ.35,37,408 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిమాట్లాడుతూ..

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఆశీస్సులతో ఇప్పటివరకు కావలి నియోజకవర్గంలో 1,188 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.9,66,47,935 మేర ముఖ్యమంత్రి సహాయనిధి అందజేయడం జరిగిందన్నారు.అవసరమైన సమయంలో ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడంలో సీఎంఆర్ఎఫ్ కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. ఇటీవల మే 27, 28 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం ఘన విజయవంతమైందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించి పలు కీలక తీర్మానాలు మహానాడులో ఆమోదించారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తోందనిచెప్పారు.పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి స్పష్టమైన కార్యాచరణరూపొందించ బడిందన్నారు. అలాగే పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ మహానాడునువిజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.మహానాడు విజయవంతానికి కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు ,నిర్వాహకులకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు. కావలి నియోజకవర్గంలోని 12 క్లస్టర్లు,మండల పార్టీ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో మహానాడును ఘనంగా నిర్వహించి పార్టీ పట్ల తమ నిబద్ధత, క్రమశిక్షణను చాటుకున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు.మహానాడులో ఆమోదించిన తీర్మానాలను ప్రతి కార్యకర్త అధ్యయనం చేసి వాటి అమలుకు కృషి చేయాలనిసూచించారు. కావలి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు విషయంలో తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడమే పార్టీ లక్ష్యమని చెప్పారు. వచ్చే మహానాడు నాటికి ఈసారి తీసుకున్న తీర్మానాల అమలులో గణనీయమైన పురోగతి సాధించి పార్టీకి, రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, నారా లోకేష్‌కు మంచి పేరు తీసుకురావాలని కార్యకర్తలకుపిలుపునిచ్చారు.అదేవిధంగా కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం ద్వారా సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. సహాయం అవసరమైన ప్రతి అర్హుడికి సీఎం రిలీఫ్ ఫండ్ అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి ప్రభుత్వానికి పంపించడం ద్వారా పెద్ద ఎత్తున లబ్ధిదారులకు సహాయం అందుతోందన్నారు.ముఖ్యమంత్రి సహాయనిధి కోసం అడిగిన వెంటనే స్పందిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కావలి నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు,అల్లూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండి శ్రీనివాస్ రెడ్డి,మాజీ సోమశిల చైర్మన్ కండ్లకుంట మధు బాబు నాయుడు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షురాలు కోసూరి ప్రత్యూష, తెలుగుదేశం పార్టీ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వెన్నుపోటుకు రెండేళ్లు

- **ప్రజా వ్యతిరేక పాలనపై రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలి – సజ్జల రామకృష్ణారెడ్డి**



**అమరావతి, మే 30 (మనసులో-మాట బ్యూరో):**
తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాలను మోసం చేసిన అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న "వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని వైఎస్సార్సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.

శనివారం తాడేపల్లిలో పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా పార్టీ అధ్యక్షులతో నిర్వహించిన జూమ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. గత రెండేళ్లలో టీడీపీ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, ఉద్యోగార్థులు సహా అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర నిరాశ కలిగించిందన్నారు. ప్రజలకు జరిగిన అన్యాయం, మోసం, దగా గురించి విస్తృత స్థాయిలో చర్చ జరిగేలా కార్యక్రమాలను రూపొందించినట్లు చెప్పారు.

కార్యక్రమాల షెడ్యూల్

**జూన్ 1: పార్టీ కేంద్ర కార్యాలయంలో పోస్టర్, బుక్‌లెట్ ఆవిష్కరణ.**

**జూన్ 2: జిల్లా కేంద్రాల్లో జిల్లా పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో పోస్టర్, బుక్‌లెట్ ఆవిష్కరణ.**

**జూన్ 3: నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌-చార్జిల ఆధ్వర్యంలో పోస్టర్, బుక్‌లెట్ ఆవిష్కరణ.**

**జూన్ 4: మండల కేంద్రాల్లో టీడీపీ ఎన్నికల మేనిఫెస్టో, సూపర్ సిక్స్ హామీలు, ఎన్నికల సమయంలో ఇచ్చిన బాండ్ల ప్రతులను దహనం చేస్తూ నిరసన కార్యక్రమాలు.**

**జూన్ 8 లేదా 9: ప్రభుత్వ వైఫల్యాలు, యువత, మహిళలు, రైతులకు జరిగిన మోసాలపై ఇండోర్ సమావేశాలు. సమావేశాలకు ముందు నల్ల బెలూన్లు ఎగరవేయడం, ఫోటో ఎగ్జిబిషన్ లేదా వీడియో ప్రదర్శన నిర్వహించడం.**

**జూన్ 12: నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు.**

ఈ కార్యక్రమాలన్నీ ప్రజల్లో చర్చనీయాంశంగా మారేలా నిర్వహించాలని, టీడీపీ ప్రభుత్వం చేసిన మోసాలు, అమలు కాని హామీలను ప్రజలకు వివరించాలని సజ్జల సూచించారు. ప్రజా సంఘాలు, వివిధ వర్గాల ప్రతినిధులు, కలిసివచ్చే రాజకీయ పార్టీలను కూడా ఈ ఉద్యమంలో భాగస్వామ్యం చేయాలని కోరారు.

డీఎస్సీ అంశంపై పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని పేర్కొన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వల్ల సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, రెండేళ్ల పాలనలో ప్రజలు ఎదుర్కొన్న నష్టాలను విస్తృతంగా వివరించగలిగితే ప్రజల మద్దతు మరింత పెరుగుతుందని చెప్పారు. పార్టీ కమిటీలు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి రెండేళ్ల పాలనలో జరిగిన వైఫల్యాలపై తీర్మానాలు చేసి వాటిని డిజిటల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ప్రజల్లో ఉన్న అసంతృప్తి, ఆగ్రహాన్ని ఎంత సమర్థంగా ప్రతిబింబించగలిగితే ఉద్యమం అంత విజయవంతమవుతుందన్నారు. అందరూ దీనిని సవాల్‌గా తీసుకుని సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహించాలని, నియోజకవర్గ సమన్వయకర్తలతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని సజ్జల సూచించారు.

**ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలి**

జూన్ 15 నుంచి జులై 14 వరకు ఎస్ఐఆర్‌కు సంబంధించి ఇంటింటి సర్వే కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో పార్టీ నాయకులు అప్రమత్తంగా ఉండాలని సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. బీఎల్ఏలు, బీఎల్‌వోలు సమన్వయంతో పనిచేయాలని, సర్వే ప్రారంభమయ్యేలోగా అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. నియోజకవర్గ ఇన్‌చార్జిలు స్థానిక నాయకులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ అవసరమైన మ్యాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు.

అలాగే జూన్ 1న యువజన విభాగం ఆధ్వర్యంలో డీఎస్సీ అంశంపై చేపట్టనున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని, పార్టీ ఐడీ కార్డుల వెరిఫికేషన్ ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.

# శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి మే 30 (మనసులో మాట) :**

శ్రీకాళహస్తి" ఎమ్మెల్యే" బొజ్జల" సుధీర్" రెడ్డి" శుక్రవారం" శ్రీకాళహస్తి" ప్రభుత్వ" ఏరియా" ఆసుపత్రిని"ఆకస్మికంగా"తనిఖీ"చేశారు."ఆసుపత్రిలోని"వివిధ"విభాగాలను"పరిశీలించిన" ఆయన,"రోగులతో"నేరుగా"మాట్లాడి"వారికి" అందుతున్న"వైద్య"సేవలు,"సౌకర్యాల"గురించి" వివరాలు"అడిగి"తెలుసుకున్నారు.ఆసుపత్రిలో"మెరుగైన"వైద్య"సేవలు"అందుతున్నాయని" రోగులు" ఎమ్మెల్యేకు" తెలియజేయడంతో" ఆయన"సంతోషం"వ్యక్తం"చేశారు."ప్రజలకు" నాణ్యమైన"వైద్య"సేవలు"అందించడమే"ప్రభుత్వ"లక్ష్యమని"ఆయన"పేర్కొన్నారు."చెన్నైలోని" అపోలో"ఆసుపత్రి"నుంచి"శ్రీకాళహస్తి"ఏరియా" ఆసుపత్రికి"వచ్చి"రోగులకు"ఉచిత"వైద్య"సేవలు" అందిస్తున్న"డాక్టర్"రవి"కృష్ణ"రెడ్డి"కి"ఎమ్మెల్యే అభినందనలు"తెలిపారు."డాక్టర్"రవికృష్ణా"రెడ్డి" నెలకు"రెండు"సార్లు"శ్రీకాళహస్తి"ఏరియా"ఆసుపత్రికి"వచ్చి"ఉచిత"వైద్య"సేవలు"అందిస్తారని," ఈ"అవకాశాన్ని"ప్రజలందరూ"సద్వినియోగం" చేసుకోవాలని" ఎమ్మెల్యే" కోరారు.ఆసుపత్రి" అభివృద్ధి"కోసం"దాతల"సహకారంతో"ప్రత్యేక" కార్యాచరణ"చేపట్టినట్లు"ఎమ్మెల్యే"తెలిపారు." మరో"92"రోజుల్లో"అభివృద్ధి"పనులు"పూర్తయ్యేలా"చర్యలు"తీసుకుంటున్నామని,"అనంతరం" రోగులకు"మరింత"ఆహ్లాదకరమైన"వాతావరణం"లో"మెరుగైన"వైద్యసౌకర్యాలు"అందుబాటులోకి"వస్తాయని"వెల్లడించారు."ఆసుపత్రిని" ప్రజలకు"మరింత"ఉపయోగ"కరంగా"తీర్చిదిద్దేందుకు"నిరంతరం"కృషి"చేస్తున్నట్లు"ఆయన" తెలిపారు.

# చిట్టత్తూరులో పర్యటించిన స్వచ్ఛ రథం



**తొట్టంబేడు (శ్రీకాళహస్తి) మే 30 (మనసులో మాట) :**

తొట్టంబేడు" మండలంలోని" చిట్టత్తూరు" గ్రామంలో" శుభ్రమైన" పల్లెలే" లక్ష్యంగా" కూటమి" ప్రభుత్వం" ప్రవేశపెట్టిన" స్వచ్ఛ" రథం" పర్యటించింది." గ్రామ" సచివాలయ" అభివృద్ధి"అధికారిణి"శాంతి,"గ్రీన్"అంబాసిడర్లు"గ్రామంలో"ఇంటింటికి"వెళ్లి"వ్యర్థ"వస్తువులను" సేకరించారు." గ్రామస్తులు" కూడా" పెద్ద"ఎత్తున"స్పందించి"తమ"వద్ద"ఉన్న"పాత" ప్లాస్టిక్,"లోహపు"వస్తువులను"స్వచ్ఛ"రథానికి" అందజేశారు."గ్రామ"అభివృద్ధి"అధికారిణి" శాంతి"మాట్లాడుతూ"ఇంట్లో"నెలల"తరబడి" పనికిరాకుండా"ఉన్న"ప్లాస్టిక్"వ్యర్థాలు,"పాత" లోహపు"వస్తువులు,"ఇతర"నిరుపయోగ"సామగ్రిని"సేకరించి"వాటికి"బదులుగా"నగదు" లేదా"నిత్యావసర"వస్తువులను"గ్రామస్తులకు"అందజేస్తున్నామని"ఆమె"పేర్కొన్నారు." మార్కెట్"ధరకు"అనుగుణంగా"నగదు"అందజేస్తామని"తెలిపారు."నగదు"వద్దనుకునే" వారికి"నిత్యావసర"వస్తువులను"అందించే" అవకాశం" కల్పిస్తున్నామని" చెప్పారు." ఈ" కార్యక్రమాన్ని"గ్రామస్తులు"సద్వినియోగం" చేసుకోవాలని"ఆమె"కోరారు."గ్రామాల్లో"పేరుకుపోతున్న"ప్లాస్టిక్"వ్యర్థాల"సమస్యకు"ఈ" విధానం"శాశ్వత"పరిష్కారంగా"మారుతుందని,"పరిశుభ్రమైన"గ్రామాల"నిర్మాణానికి"ప్రతి" ఒక్కరూ"సహకరించాలని"ఆమె"పిలుపునిచ్చారు.ఈ"కార్యక్రమానికి"గ్రామస్తుల"నుంచి" విశేష"స్పందన"లభిస్తుంది.

# ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయశ్రీ

**సూళ్లూరుపేట మే 30 (మనసులో మాట):**



సూళ్లూరుపేట" మున్సిపాలిటీ" పరిధిలో" చేపడుతున్న"ఆపరేషన్"క్లీన్"స్వీప్"కార్యక్రమంలో"భాగంగా"స్థానిక"ఫిష్"మార్కెట్" ప్రాంతంలో" సూళ్లూరుపేట" శాసనసభ్యురాలు"నెలవల"విజయశ్రీ"పారిశుధ్య" కార్మికులతో"కలిసి"ఆపరేషన్"క్లీన్"స్వీప్" కార్యక్రమంలో"పాల్గొన్నారు."సందర్భంగా"ఫిష్"మార్కెట్"పరిసరాల్లో"పరిశుభ్రత" పనులను"పరిశీలించిన"ఎమ్మెల్యే"పారిశుధ్య"సిబ్బందితో"కలిసి"పరిశుభ్రమైన" వాతావరణం" కల్పించేందుకు" చేపడుతున్న" చర్యలను" అభినందించారు." ఎమ్మెల్యే""మాట్లాడుతూ,"పరిశుభ్రత"ప్రతి" ఒక్కరి"బాధ్యత"అని"పేర్కొన్నారు."ప్రజలు" తమ"ఇళ్లతో"పాటు"పరిసరాలను"కూడా" శుభ్రంగా"ఉంచుకోవాలని,"చెత్తను"ఎక్కడపడితే"అక్కడ"వేయకుండా"బాధ్యతాయుతంగా"వ్యవహరించాలని"సూచించారు." పరిశుభ్రమైన" పట్టణ" నిర్మాణానికి" ప్రజల"సహకారం"ఎంతో"అవసరమని" అన్నారు.అనంతరం"స్థానిక"ప్రజలతో" మాట్లాడి"వారి"సమస్యలను"అడిగి"తెలుసుకున్నారు." అవసరమైన" మౌలిక" వసతుల" అభివృద్ధిపై" అధికారులకు" తగిన"సూచనలు"చేశారు.

# కాలువల్లో పేరుకుపోతున్న ప్లాస్టిక్ బాటిళ్లు.. ప్రజల్లో పెరగాల్సిన అవగాహన

**శ్రీకాళహస్తి మే 30 (మనసులో మాట) :**



శ్రీకాళహస్తి" పట్టణంలోని" కాలువలు" ప్లాస్టిక్"బాటిళ్లు,"కవర్లు"మరియు"ఇతర" వ్యర్థాలతో"నిండిపోవడం"ఆందోళన"కలిగిస్తోంది."ప్రజలు"రోజువారీ"జీవితంలో" ప్లాస్టిక్"బాటిళ్ల"వినియోగాన్ని"అధికంగా" చేస్తుండటంతో"అవి"చివరకు"కాలువలు," చెరువులు,"రహదారుల"పక్కన"పేరుకుపోతున్నాయి.కాలువల్లో"పేరుకుపోయిన" ప్లాస్టిక్"వ్యర్థాలు"మురుగు"నీటి"ప్రవాహానికి"అడ్డంకిగా"మారడమే"కాకుండా"పర్యావరణానికి"తీవ్ర"నష్టం"కలిగిస్తున్నాయి." వర్షాకాలంలో"ఇవి"నీటి"ప్రవాహాన్ని"అడ్డుకుని"వరదలు,"నీటి"నిల్వలకు"కారణమవుతాయి."అలాగే"దోమల"పెరుగుదలకు" అవకాశం"కల్పించి"ప్రజారోగ్య"సమస్యలను"సృష్టిస్తాయి."కాలువల్లో"కనిపిస్తున్న"ప్లాస్టిక్"బాటిళ్ల"దృశ్యాలు"ప్రజలకు" కనువిప్పు"కలిగించేలా"ఉన్నాయి."ఒక్కసారి"ఉపయోగించే"ప్లాస్టిక్"వస్తువులకు" దూరంగా"ఉంటూ,"వాటికి"బదులుగా" పునర్వినియోగ"వస్తువులను"ఉపయోగించడం"అవసరం."ప్లాస్టిక్"వ్యర్థాలను" ఎక్కడపడితే"అక్కడ"పడేయకుండా"చెత్త" సేకరణ"కేంద్రాలకు"అందించడం"ద్వారా" పర్యావరణ"పరిరక్షణకు"ప్రతి"ఒక్కరూ" తమ" వంతు" బాధ్యత" నిర్వర్తించాలి." స్వచ్ఛమైన" పట్టణం," ఆరోగ్యకరమైన" భవిష్యత్తు"కోసం"ప్లాస్టిక్"వినియోగాన్ని" తగ్గించి"పర్యావరణహిత"జీవన"విధానాన్ని" అలవర్చుకోవాల్సిన" అవసరం" ఉందని"పర్యావరణ"ప్రేమికులు"సూచిస్తున్నారు.

# నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కారానికే ప్రజా దర్బార్

- ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

**సూళ్లూరుపేట మే 30 (మనసులో మాట):**



సూళ్లూరుపేట"నియోజకవర్గం"లో"ప్రతి" వారం"నిర్వహించే"ప్రజా"దర్బార్"కార్యక్రమం" ప్రజల" సమస్యలను" పరిష్కరించేందుకే"అని"ఎమ్మెల్యే"నెలవల"విజయశ్రీ" తెలిపారు." శనివారం" సూళ్లూరుపేట" మండలం"కడపత్ర"పంచాయతీలో"నిర్వహించిన" ప్రజాదర్బార్" కార్యక్రమానికి" ఎమ్మెల్యే"ముఖ్యఅతిథిగా"పాల్గొని"ప్రజల" నుండి"వినతులు"స్వీకరించారు."పంచాయతీలోని"ప్రతి"సమస్యను"పరిష్కరిస్తామని"ఎమ్మెల్యే"తెలిపారు."రాష్ట్రం"ఆర్థిక"ఇబ్బందుల్లో" ఉన్న" ముఖ్యమంత్రి" చంద్రబాబు" నాయుడు"అటు"అభివృద్ధి"ఇటు"సంక్షేమ" కోసం"శ్రమిస్తూ"రాష్ట్రాన్ని"సరైన"గాడిలో"పెట్టేందుకు"కృషి"చేస్తున్నారని"తెలిపారు."కడపత్ర"పంచాయతీలో"వచ్చిన"377"అర్జీలను" వివిధ"శాఖల"అధికారులకు"పంపి"త్వరితగతిన"సమస్యలు"పరిష్కరించేలా"చర్యలు" తీసుకోవాలని" అధికారులకు" తెలిపారు." ఈ"కార్యక్రమంలో"తాసిల్దార్"శైలాకుమారి," అన్ని"శాఖల"మండల"స్థాయి"అధికారులు," తెదేపా"రూరల్"అధ్యక్షులు"పాకం"వెంకటసుబ్బయ్య,"మాజీ"రూరల్"అధ్యక్షులు"కొక్కు" శంకరయ్య,"మాజీ"సర్పంచ్"లు"వెంకటేశ్వర్లు,"తిరుపాలు,"యల్లయ్య,"సుధాకర్"రెడ్డి," మురళి"రెడ్డి,మండల"ఐ"టీడీపీ"అధ్యక్షులు" ప్రభాకర్"తెలుగుదేశం"పార్టీ"కార్యకర్తలు" అర్జీదారులు"పాల్గొన్నారు.

# స్వచ్ఛ రథం సేవలు పరిశీలించిన భాను ప్రసాద్

**కలకడ( మనసులో మాట):**

స్వచ్ఛ రథం షెడ్యూల్‌లో భాగంగా శనివారం బాలయ్యగారి పల్లి గ్రామ పంచాయతీలో స్వచ్ఛ రథం సేవలు ప్రజలకు అందించ బడుతున్నాయి. ఈ సందర్భంగా కలకడ ఎంపీడీఓ ఆకస్మికంగా గ్రామంలో ఫీల్డ్ పర్యటన నిర్వహించి స్వచ్ఛ రథం పనితీరును పరిశీలించారు.స్వచ్ఛ రథం ద్వారా గ్రామంలో చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ, పరిశుభ్రత కార్యక్రమాలు ఎలా అమలవుతున్నాయో ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడి స్వచ్ఛ రథం సేవలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రజలకు పొడి చెత్తను వేరుగా సేకరించి స్వచ్ఛ రథానికి అందజేస్తే ప్రభుత్వం అందించే ప్రోత్సాహక పథకాల ద్వారా అవసరమైన సరుకులు పొందే అవకాశం ఉంటుందని అవగాహన



కల్పించారు. గ్రామాల్లో పరిశుభ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛ రథం సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, తడి చెత్త-పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి అందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, శానిటరీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామ పరిశుభ్రత కోసం చేపడుతున్న స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని ప్రజలు అభినందించారు.

# బాలయ్యగారి పల్లెలో ఉపాధి హామీ పనుల పరిశీలన

- **పనులు నాణ్యతగా పూర్తి చేయాలని కూలీలకు ఎంపీడీఓ భాను ప్రసాద్ సూచన.**

**కలకడ (మనసులో మాట):**

కలకడ మండలంలోని బాలయ్యగారిపల్లె గ్రామపంచాయతీలో కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీఓ భాను ప్రసాద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గ్రామంలో చేపడుతున్న ఫీడర్ ఛానల్ పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.శ్యామలకుంట నుంచి చిన్న ఒడ్డుకుంట వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర చేపడుతున్న ఫీడర్ ఛానల్ పనులను పరిశీలించిన ఆయన, పనుల నాణ్యత, పురోగతి, కూలీల హాజరు తదితర అంశాలపై ఆరా తీశారు. అక్కడ పనిచేస్తున్న కూలీలతో నేరుగా మాట్లాడి వేతనాలు సకాలంలో వారి ఖాతాల్లో జమ అవుతున్నాయా, పనుల నిర్వహణలో ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే విషయాలను తెలుసుకున్నారు.అనంతరం మస్టర్ రోల్‌ను



పరిశీలించి, గ్రామంలో మరింత మంది కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని క్షేత్ర సహాయకుడికి సూచించారు. గ్రామ ప్రజలను చైతన్యపరిచి ఉపాధి హామీ పనులకు అధిక సంఖ్యలో హాజరయ్యేలా మొబిలైజేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "జలధార - జలహారతి" కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు. నీటి వనరుల అభివృద్ధి, భూగర్భ జలాల పరిరక్షణ, వ్యవసాయానికి నీటి లభ్యత పెంపు లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టబడుతోందని తెలిపారు.అలాగే గ్రామంలో జరుగుతున్న అన్ని ఉపాధి హామీ పనులను జూన్ 15లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కూలీలు అందరూ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించాలని, గ్రామాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు .ఈ పరిశీలన కార్యక్రమంలో కలకడ ఏపీఓ సుజాత, ఈసీ నాగవేణి, క్షేత్ర సహాయకుడు మల్లికార్జునతో పాటు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు నిరంతరం పర్యవేక్షించడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

# రాజంపేట ఆర్టీసీ బస్టాండ్ దగ్గర సిఐటియు జెండా ఆవిష్కరణ

**రాజంపేట (మనసులో మాట ప్రతినిధి) మే 30:**

రాజంపేట ఆర్టీసీ బస్టాండ్ దగ్గర సిఐటియు జండా ఆవిష్కరణ చేయడం జరిగినది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేల్ రవికుమార్ మాట్లాడుతూ సిఐటియు దేశవ్యాప్తంగా ఎంతో మంది కార్మికులకు అండగా ఉంటూ కనీస వేతనం చట్టాల కోసం వాళ్ళ హక్కుల కోసం అన్నిరంగాల్లోని కార్మికులకు అండగా ఉంటూ వాళ్ళ సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పోరాడుతుంది. ప్రధానంగా సిఐటి లక్ష్యం



కనీస వేతనం చట్టం అమలు చేయాలా నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలా కార్మికులందరికీ కూడా మెడికల్ ఉచితంగా వైద్యం అందించాలి ఈ మూడు డిమాండ్ పైన పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధం కావాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పివి రమణ, ఎం లక్ష్మీదేవి, సిహెచ్ బాబయ్య, ప్రసాదు, రమణ, బుజ్జమ్మ, ఆటో యూనియన్ నాయకులు పెంచలయ్య, చిన్న , విష్ణు తదితరులు పాల్గొన్నారు ఉన్నారు.

# మురుగునీటి కాలువల్లో వ్యర్థాలు - అనారోగ్యానికి మార్గాలు



- **డిప్యూటీ కమిషనర్ అమరయ్య.**

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 30:**

మురుగునీటి కాలువల్లో వేసే వ్యర్థాల వలన ప్రజలు అనారోగ్యం పాలు అయ్యే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య ప్రజలకు సూచించారు ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా అన్నారావు కూడలి వద్ద ఉన్న పెద్ద డ్రైనేజి కాలువలో పేరుకు పోయిన చెత్త, మట్టిని శనివారం ఉదయం తొలగించారు. కాలువల్లో చెత్త వేయడం వలన కలిగే అనర్థాలపై డిప్యూటీ కమిషనర్ అమరాయ్యతో గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సిబ్బంది కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. కాలువల్లో చెత్త చెదారం వేయడం వలన అవి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లో ఇరుక్కుపోయి కుళ్ళిపోతున్నాయని తెలిపారు. అలాగే మురుగునీరు సజావుగా వెళ్ళక రోడ్డుపైకి వచ్చి అపరిశుభ్రత ఏర్పడుతోందని తెలిపారు. అలాగే దోమలు పెరిగి ప్రజలు అనారోగ్యం పాలు అవుతారని తెలిపారు మీ ఇల్లు, కార్యాలయాల వద్ద ఏర్పడిన చెత్త ను తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలు గా విభజించి తమ సిబ్బందికి ఇవ్వాలని తెలిపారు. అంతే తప్ప కవర్లలో కట్టి కాలువల్లో, కూడళ్ళలో వేయవద్దని తెలిపారు. నగరపాలక అధికారులకు, సిబ్బందికి సహకరించి స్వచ్ఛ తిరుపతి సాధనకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో మురుగునీటి కాలువలు, వాగులను సిబ్బంది శుభ్రం చేశారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య విభాగం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# సాయి గిరిధర్ కు డీఎస్పీగా పదోన్నతి



**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 30:**

ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ లో రిజర్వు ఇన స్పెక్టర్ (ఆర్ఐ) బి సాయి గిరిధర్ కు డీఎస్పీ గా పదోన్నతి లభించింది. బాధ్యతలు స్వీకరించిన ఆయన తిరుపతి జిల్లా ఎస్పీ, టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు గారిని జిల్లా పోలీసు కార్యాలయంలో కలిశారు. తరువాత టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పి. శ్రీనివాస్ గారిని కలిశారు. తాను డీఎస్పీ గా పదోన్నతి పొందడంతో వారిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నట్లు ఆయన తెలిపారు. డీఎస్పీగా మరింత బాధ్యతతో విధి నిర్వహణ చేస్తానని అన్నారు. తరువాత టాస్క్ ఫోర్స్ ఏఎస్పీ శ్రీ జె. కులశేఖర్ గారిని కూడా ఆయన కలుసుకున్నారు.

# గోవింద నామస్మరణతో మార్మోగిన తిరుపతి..





- ఆత్మతత్వాన్ని చాటిన దివ్య రథయాత్ర

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 30:**

తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన శనివారం రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గోవింద నామ స్మరణలతో తిరువీధులు మార్మోగగా, వేలాది మంది భక్తులు భక్తి శ్రద్ధలతో రథాన్ని లాగి తమ భక్తిని చాటుకున్నారు.ఉదయం 5.40 గంటలకు ప్రారంభమైన రథోత్సవం కర్ణాల వీధి, బేరి వీధి, గాంధీ రోడ్డు మీదుగా తిరిగి ఆలయ రథమండపానికి చేరుకుంది. మార్గమంతా భక్తులు టెంకాయలు కొట్టి, కర్పూర హారతులు సమర్పిస్తూ స్వామివారికి మంగళారతులు అర్పించారు.రథోత్సవం వెనుక ఆధ్యాత్మిక సందేశం:రథోత్సవం కేవలం ఉత్సవం మాత్రమే కాదు, ఆత్మజ్ఞానాన్ని బోధించే మహత్తర తాత్విక సందేశం కూడా. ఆత్మను రథికుడిగా, శరీరాన్ని రథంగా, బుద్ధిని సారథిగా, మనసును పగ్గంగా, ఇంద్రియాలను గుర్రాలుగా, విషయాలను వీధులుగా భావించడం ద్వారా ఆత్మ-అనాత్మ వివేకాన్ని ఈ ఉత్సవం భక్తులకు బోధిస్తుంది.వేడుకగా స్నపన తిరుమంజనం:రథోత్సం అనంతరం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామి వారికి, నమ్మాళ్వార్ల ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం, వివిధ పండ్లరసాలతో విశేష అభిషేకం చేశారు. నేడు అశ్వవాహనంపై గోవిందుడి దివ్య దర్శనం:సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు ఊంజల్‌సేవ జరగనుంది. అనంతరం రాత్రి 7 నుండి 9 గంటల వరకు అశ్వవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. రథోత్సవంలో శ్రీ శ్రీ శ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి, టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ జి. భానుప్రకాశ్ రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ఏఈవో శ్రీ ఏబి నారాయణ చౌదరి, ఆలయ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, పోలీసు అధికారులు, శ్రీవారి సేవకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మే 31న కపిలతీర్థంలో చక్రస్నానం: శ్రీ గోవిందరాజస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మే 31, ఆదివారం ఉదయం 8 నుండి 9.30 గంటల వరకు కపిలతీర్థం (ఆళ్వార్ తీర్థం)లో చక్రస్నానం వైభవంగా నిర్వహించనున్నారు. ఇందుకోసం ఉదయం 6 గంటలకు స్వామివారు, అమ్మవార్లు తిరుచ్చిపై, చక్రతాళ్వార్ పల్లకీలో కపిలతీర్థానికి ఊరేగింపుగా బయలుదేరనున్నారు. చక్రస్నానం అనంతరం పీఆర్ తోటకు వేంచేపు చేసి, సాయంత్రం 6 గంటలకు తిరిగి ఆలయానికి చేరుకుంటారు.

# మీడియా సమాజానికి దిశానిర్దేశం చేయాలి: కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి




**కడప, మనసులో మాట మే 30:**

వార్తలు కేవలం సంఘటనల వివరణగా కాకుండా సమాజానికి వెలుగు చూపే టార్చిలైట్‌లా ఉండాలని, ప్రజల్లో చైతన్యం పెంచి సామాజిక మార్పుకు వారధిగా నిలవాలని వైఎస్సార్ కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రాష్ట్ర సీఆర్ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో గ్రామీణ విలేకరులకు నిర్వహిస్తున్న రెండు రోజుల పునశ్చరణ శిక్షణా తరగతుల ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేగంగా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా మీడియా ప్రతినిధులు తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని సూచించారు. దేశ అభివృద్ధిలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని, ప్రజల జీవితాలను ప్రభావితం చేసే విధంగా కనీసం 70 శాతం మేర ఉపయోగకరమైన వార్తలు అందించే దిశగా జర్నలిస్టులు ఆలోచించాలని అన్నారు. "వార్త అనేది కేవలం సమాచారం కాదు, సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తి" అని పేర్కొన్న ఆయన ప్రజా సమస్యలపై లోతైన అధ్యయనం చేసి నిర్మాణాత్మక చర్చకు దోహదపడే కథనాలు అందించాలని కోరారు. భావ ప్రకటన స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా సమానంగా ఉండాలని, వృత్తి నైతిక విలువలను పాటిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని పిలుపునిచ్చారు. డిజిటల్ యుగంలో కంటెంట్ క్రియేషన్‌కు ప్రాధాన్యం పెరిగిందని, కృత్రిమ మేధస్సు, డిజిటల్ మీడియా, ఆధునిక సమాచార సాంకేతికతలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆలపాటి సురేశ్ కుమార్ మాట్లాడుతూ పాత్రికేయులు ప్రజాస్వామ్యానికి కాపలాదారులుగా వ్యవహరించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా వారధిగా నిలుస్తోందన్నారు. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఏడీ పద్మజ మాట్లాడుతూ గ్రామీణ జర్నలిస్టుల నైపుణ్యాభివృద్ధి కోసం అకాడమీ నిరంతరం శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఏపియుడబ్ల్యూజె రాష్ట్ర నాయకులు రామసుబ్బారెడ్డి మీడియా సమాజ హితం కోసం శక్తివంతమైన భాగస్వామిగా నిలవాలని పేర్కొన్నారు. సీనియర్ పాత్రికేయులు, రచయిత ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మంచి వార్తలో ఏమి, ఎక్కడ, ఎప్పుడు, ఎవరు, ఎందుకు అనే ఐదు అంశాలపై స్పష్టత ఉండాలని వివరించారు. గ్రామీణ జర్నలిస్టులే మీడియా వ్యవస్థకు మూలస్తంభాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకర్లు, వీడియోగ్రాఫర్లు, ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం ర్యాలీ

**ముదిగుబ్బ మే 30: (మనసులో మాట ):**



ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మొలకవేముల నందు డాక్టర్ A.N. చైతన్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి పొగాకు తాకడం వల్ల వచ్చే అనర్థాలను గురించి వివరించి పొగాకు ఉత్పత్తులు వాడటం వల్ల పొగతాగే అలవాటు ఉన్న వారు పొగ త్రాగని వారి కంటే పది సంవత్సరం ముందే మరణిస్తారని, పొగాకు తాగినప్పుడు ఊపిరితిత్తులలో ప్రవేశించి ఊపిరితిత్తుల క్యాన్సర్, నోటికి క్యాన్సరు, స్వర పేటిక, గొంతు క్యాన్సర్, మహిళల్లో పునరుత్పత్తి సమస్యలు, గర్భ స్రావలు మరియు పిల్లల్లో పుట్టుకతోనే శరీర లోపాలు మొదలైనవి జరుగుతాయని పొగాకు అలవాటు కాదు అది నిశ్శబ్ద ప్రమాదమని, పొగాకు వాడకం తగ్గేది కాదు పూర్తిగా మానితేనే క్యాన్సర్ నుండి గెలుపు వస్తుంది,ఒక మంచి నిర్ణయం పొగాకు గుడ్ బై ఆరోగ్యానికి పునాది అని తెలియజేసి ప్రజలందరి చేత భవిష్యత్తులో పొగాకు ఉత్పత్తులను ఉపయోగించమని అదేవిధంగా వారి కుటుంబ సభ్యులను గాని మరియు సమాజంలో ఇతర వ్యక్తులను గాని పొగాకు ఉత్పత్తులను వాడకుండా చూసుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ A.N. చైతన్య,MPHEO వేణుగోపాల్ రెడ్డి, సూపర్వైజర్ P. N. రవిశంకర్, అలివేలమ్మ , CHO భార్గవి , ANM కృష్ణవేణమ్మ,MPHA(M) హరినాథ్ రెడ్డి LT మహబూబ్ బాషా ,SN గంగాదేవి , ఆశ వర్కర్స్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కార్యదర్శులుగా చిరంజీవి, బాబు

- హార్దికశుభాకాంక్షలు తెలిపిన ఏపీటీఎఫ్ నాయకులు, కార్యకర్తలు

**గూడూరు( మనసులో మాట ) మే 30:**





ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో నిరంతరం పోరాటం చేసే ఏపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎస్ చిరంజీవి, రాష్ట్ర కార్యదర్శిగా ఎస్ కే బాబులను విజయవాడలో జరిగిన నూతన కౌన్సిల్ సమావేశంఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శనివారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 రాష్ట్ర నూతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశం నందు రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర నూతన ప్రధాన కార్యదర్శిగా రాబోయే రెండు సంవత్సరాలకు చిల్లకూరు మండలం పాలిచర్ల వారి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న సంచి.చిరంజీవి అదేవిధంగా గూడూరు మండలంలోని నెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు హిందీ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న . ఎస్. కె.బాబు లను రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .వీరిరువురు గూడూరు ప్రాంత ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ఎప్పుడు ముందుంటారని వీరు రాష్ట్రస్థాయి నాయకులుగా ఎదగడం గూడూరు ప్రాంత ఉపాధ్యాయులకు వారి సమస్యలు తీర్చుకోవడానికి ఒక శుభ పరిణామంగా ఉంటుందని గూడూరు మండల ఏ పిటీఎఫ్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రెండు సంవత్సరాలు ఉపాధ్యాయ వర్గాల సమస్యలైన సర్వీసు, ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను పరిష్కరిస్తూ ఉపాధ్యాయ సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేయాలని, విద్యార్థుల సంక్షేమం కోసం అలుపెరుగనిపోరాటం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎస్.చిరంజీవి,రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన ఎస్ కే .బాబు లకు ఏపిటిఎఫ్ గూడూరు మండల అధ్యక్షుడు ఏ. భాస్కర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఎమ్. లక్ష్మీ నారాయణ, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.జైపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బి శివకుమార్ లు, గూడూరు టౌన్ నాయకులు శివరాం ప్రసాద్ ,షఫీ , మోహన్ , కార్యకర్తలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడమైనది.

# డిజిటల్ రంగంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించడంలో మీడియా పాత్ర అత్యంత కీలకమం

- కడప సైబర్ క్రైమ్ సెల్ ఇన్స్పెక్టర్ మధు మల్లేశ్వర్ రెడ్డి

**కడప, మనసులో మాట, మే,30,**



డిజిటల్ యుగంలో నేరాల స్వరూపం మారిపోతోందని, ప్రజలు అప్రమత్తంగా లేకపోతే ఆర్థిక, సామాజిక నష్టాలను ఎదుర్కొనే ప్రమాదం ఉందని కడప సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మధుమల్లేశ్వర్ రెడ్డితెలిపారు. ఆయన మాట్లాడుతూ, "చట్టవిరుద్ధంగా జరిగే ఏ చర్యనైనా నేరం (Crime) అంటారు. వ్యక్తి, సమాజం లేదా ప్రభుత్వానికి హాని కలిగించే చర్యలు నేరాలుగా పరిగణించబడతాయి. అయితే కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్, సోషల్ మీడియా వేదికలు లేదా ఇతర డిజిటల్ సాంకేతికతలను ఉపయోగించి జరిగే నేరాలను సైబర్ క్రైమ్ (Cyber Crime) అంటారు" అని వివరించారు. ప్రస్తుతం సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయని, ముఖ్యంగా ఆన్‌లైన్ మోసాలు, బ్యాంకింగ్ ఫ్రాడ్లు, ఫేక్ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ఖాతాల హ్యాకింగ్, ఫేక్ లింకులు, OTP మోసాలు, డిజిటల్ అరెస్టు పేరుతో మోసాలు, పెట్టుబడుల పేరుతో మోసాలు, ఉద్యోగ అవకాశాల పేరుతో మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. జర్నలిస్టులు కేవలం వార్తలను ప్రచారం చేయడమే కాకుండా ప్రజల్లో చైతన్యం కల్పించే బాధ్యతను కూడా నిర్వర్తించాలని సూచించారు. సైబర్ నేరాలపై వచ్చిన ప్రతి సమాచారాన్ని పరిశీలించి, నిజానిజాలు నిర్ధారించి ప్రజలకు చేరవేయాలని అన్నారు. ప్రజలకు అవగాహన పెరిగితే సైబర్ నేరాల బారిన పడే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రతి సమాచారం నిజం కాదని, తెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయకూడదని, బ్యాంకు ఖాతా వివరాలు, OTPలు, పాస్‌వర్డ్లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోకూడదని సూచించారు. అనుమానాస్పద కాల్స్, సందేశాలు వచ్చినప్పుడు వెంటనే అప్రమత్తం కావాలని చెప్పారు. సైబర్ నేరాలకు గురైన వారు ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు ఫిర్యాదు చేయాలని, అలాగే నేషనల్ సైబర్ క్రైం రిపోర్టు పోర్టల్ cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు నమోదు చేయవచ్చని వివరించారు. "సైబర్ భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు. ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండాలి. ప్రజలకు సరైన సమాచారాన్ని చేరవేసి, సైబర్ నేరాలపై అవగాహన కల్పించడంలో మీడియా కీలక భాగస్వామిగా ఉండాలి" అని మధు మల్లేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

# కొండబిట్రగుంట దేవస్థాన పనులు పరిశీలించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి





**నెల్లూరు జిల్లా బ్యూరో /బోగోలు ( మనసులో మాట )మే 30:**

నెల్లూరు జిల్లా,బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి శనివారం పరిశీలించారు. ఆలయ అధికారులు,కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలతో కలిసి దేవస్థానాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, ప్రస్తుతం చేపడుతున్న నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న తూర్పు గాలిగోపురం, పడమర గాలి గోపురం, భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్న మెట్లు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. పనుల నాణ్యత, నిర్మాణ వేగం, భక్తులకు అందుబాటులో ఉండే సౌకర్యాలపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, అధికారులతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో దేవస్థానం అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. రోజురోజుకు పెరుగుతున్న భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని మరిన్ని సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తాగునీరు, పారిశుద్ధ్యం, విశ్రాంతి వసతులు, రహదారి సౌకర్యాలు, పార్కింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. దేవస్థానం ఆధ్యాత్మిక కేంద్రంగా మాత్రమే కాకుండా ఈ ప్రాంతానికి గుర్తింపుగా నిలుస్తోందని ఎమ్మెల్యే అన్నారు. భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, అవసరమైన నిధుల కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి చెందడం వల్ల జిల్లాలోని భక్తులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులకు కూడా మరింత సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రాధాకృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్, శ్రీరామ్ మాలాద్రి కమిటీ సభ్యులు,ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు..

## పొగాకు విరమణ దినోత్సవం సందర్బంగా అవగాహన కార్యక్రమం

**తోటపల్లి గూడూరు మే 30(మనసులో మాట ):**



పొగాకు వినియోగం ద్వారా వచ్చే ప్రణాంతక వ్యాధుల గురించి అవగాహనా కార్యక్రమాన్ని శరత్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లో శనివారం నిర్వహించారు. హోమీబాబా క్యాన్సర్ హాస్పిటల్ సిసిఎస్పి నెల్లూరు ప్రాజెక్టు మరియు కోడూరు ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ మరియు సిబ్బంది ఆధ్వర్యంలో శరత్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ లోని సిబ్బందికి మరియు వర్కర్స్ కు ప్రపంచ పొగాకు విరమణ దినోత్సవ సందర్భంగా వారికి పొగాకు సేవించడం ద్వారా వచ్చే ప్రాణాంతక వ్యాధులను గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి సిసిఎస్ ప్రాజెక్ట్ మెడికల్ ఆఫీసర్ అవగాహన కల్పించారు . మరియు కోడూరు పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ హేనా గ్రేస్ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులను వినియోగించడం ద్వారా కలిగే దుష్పరిణామాలు గురించి హెచరీ కార్మికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ సిబ్బంది సి హెచ్ ఓ రమేష్ , ఎం పి హెచ్ ఎస్ సతీష్, మరియు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు సిద్ బృందం సిసిఎస్పి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ మరియు డాక్టర్ దీప్తి వారి బృందం, మరియు శరత్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ హెచ్ ఆర్ మేనేజర్ పాల్సన్ పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# జిల్లా గ్రామీణ విలేకరుల మొదటి రోజు పునశ్చరణ

**కడప, మనసులో మాట,మే,30,**

శిక్షణా తరగతులు శనివారం మధ్యాహ్న షెషన్ లో పాత్రికేయులకు భాషా వినియోగంపై సీనియర్ పాత్రికేయులు, శిక్షకులు రాఘవ శర్మ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన.. జర్నలిజంలో భాష ప్రాధాన్యంపై విస్తృతంగా వివరిస్తూ, ఆధునిక తెలుగు భాష, వ్యవహారిక భాష, గ్రాంధిక భాషల మధ్య ఉన్న తేడాలు మరియు వాటి వినియోగ విధానాలను పాత్రికేయులకు వివరించారు. భాష కాలానుగుణంగా మారుతూ ప్రజల నిత్యజీవితంలో సులభంగా వినియోగంలోకి వచ్చినప్పుడు అది వ్యవహారిక భాషగా రూపాంతరం చెందుతుందని ఆయన తెలిపారు. ప్రజలు మాట్లాడే భాష, వారి ఆలోచనలు, జీవన విధానాలు, సామాజిక పరిస్థితులు భాషా రూపాన్ని ప్రభావితం చేస్తాయని పేర్కొన్నారు. జర్నలిజంలో పాఠకులకు సందేశం స్పష్టంగా చేరడం ప్రధాన లక్ష్యమని, అందుకే వార్తా రచనలో క్లిష్టమైన పదజాలం కంటే సరళమైన, సూటిగా అర్థమయ్యే పదాలను ఉపయోగించాలని సూచించారు. వార్తల్లో అనవసరమైన అలంకార పదాలు, పొడవైన వాక్యాలు, అధిక గ్రాంధిక పదజాలం వాడకం పాఠకుడికి భారంగా మారుతుందని చెప్పారు. ఒక వార్తను చదివిన వెంటనే పాఠకుడు దాని భావాన్ని అర్థం చేసుకునేలా భాష ఉండాలని పేర్కొన్నారు. ప్రజల భాషలోనే వార్త రాస్తే అది మరింత ప్రభావవంతంగా ఉంటుందని వివరించారు. భాషా పరిణామ క్రమాన్ని వివరిస్తూ కడప జిల్లాకు చెందిన ప్రముఖ సాహితీవేత్తలు, రచయితలు తెలుగు భాషకు చేసిన సేవలను గుర్తు చేశారు. 16వ శతాబ్దానికి చెందిన పెద్దతిరుమలాచార్యులు, తాళ్లపాక అన్నమాచార్యులు తమ రచనల ద్వారా భక్తి సాహిత్యాన్ని ప్రజలకు చేరువ చేశారని తెలిపారు. వారి కీర్తనల్లో కనిపించే సరళమైన భాష ప్రజలతో నేరుగా అనుసంధానం ఏర్పరిచిందన్నారు. అలాగే పుట్టపర్తి నారాయణాచార్యులు, గజ్జల మల్లారెడ్డి, కేతు విశ్వనాథరెడ్డి వంటి రచయితలు తెలుగు భాషకు ప్రత్యేకమైన శైలిని అందించారని చెప్పారు. ముఖ్యంగా కేతు విశ్వనాథరెడ్డి రచనల్లో రాయలసీమ మాండలిక భాషకు విశిష్ట స్థానం కల్పించడం ద్వారా ప్రాంతీయ భాషా సంపదను సాహిత్యంలో నిలబెట్టారని వివరించారు. రచయితలు తమ ప్రాంతీయ సంస్కృతి, జీవన విధానాలను భాష ద్వారా ఎలా ప్రతిబింబించారో ఉదాహరణలతో వివరించారు. ప్రస్తుత సమాజంలో పత్రికలు కేవలం వార్తలను అందించే సాధనాలు మాత్రమే కాకుండా నిరంతర విద్యా కేంద్రాలుగా పనిచేస్తున్నాయని రాఘవ శర్మ పేర్కొన్నారు. ప్రజలు ప్రతిరోజూ చదివే పత్రికల ద్వారానే కొత్త పదాలు, కొత్త భావనలు, భాషా వినియోగ పద్ధతులను నేర్చుకుంటారని చెప్పారు. అందువల్ల భాషను సంరక్షించడం, అభివృద్ధి చేయడం, కొత్త తరాలకు చేరవేయడంలో పాత్రికేయుల బాధ్యత ఎంతో కీలకమన్నారు. మాండలిక పదాల వినియోగంపై మాట్లాడుతూ, ప్రాంతీయ భాషా వైవిధ్యం తెలుగు భాషకు సంపద అని పేర్కొన్నారు. అయితే వార్తా రచనలో మాండలిక పదాలను ఉపయోగించినప్పుడు వాటి అర్థం అందరికీ సులభంగా అర్థమయ్యేలా జాగ్రత్త వహించాలని సూచించారు. స్థానికతను కాపాడుతూ, పాఠకుడికి స్పష్టతను అందించడం పాత్రికేయుడి నైపుణ్యమని తెలిపారు. తెలుగు వ్యాకరణంపై అవగాహన ప్రతి పాత్రికేయుడికి తప్పనిసరి అని



చెప్పారు. వాక్య నిర్మాణం, విరామ చిహ్నాల వినియోగం, పదాల సరైన రూపాలు, సంధులు, సమాసాలు వంటి అంశాలపై పట్టు ఉంటే వార్త మరింత నాణ్యంగా తయారవుతుందని వివరించారు. భాషా స్థిరత్వం కోసం ప్రమాణ భాషను పాటించడంతో పాటు కాలానుగుణ మార్పులను కూడా స్వీకరించాల్సిన అవసరం ఉందన్నారు. మొత్తంగా భాష అనేది పాత్రికేయుడి ప్రధాన ఆయుధమని, సరైన పదప్రయోగం, స్పష్టమైన భావవ్యక్తీకరణ, వ్యాకరణ బద్ధమైన రచన, పాఠకుడికి చేరువైన శైలి ఉంటేనే మంచి జర్నలిస్టుగా ఎదగగలరని రాఘవ శర్మ సూచించారు. భాషను ప్రేమిస్తూ, నిరంతరం చదువుతూ, రచనలో మెరుగులు దిద్దుకుంటూ ఉంటే జర్నలిజం రంగంలో విశిష్ట స్థానం సంపాదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

---

# బాలికల గురుకులంలో దోమల నివారణ



**ముత్తుకూరు మే 30(మనసులో మాట):**

మండల కేంద్రంలోనిడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల బాలికలజూనియర్ కళాశాలలో దోమల నివారణ కోసం ఎ. సి.ఎమ్.5% అనే దోమల నివారణ మందును శనివారం ఫోకల్ స్ప్రేయింగ్ ద్వారా పిచికారీ చేయడం జరిగింది . జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,జిల్లా మలేరియా అధికారి సింహాచలం సూచనలతో సబ్ యూనిట్ ఆఫీసర్ సుధాకర రెడ్డి పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది. వేసవి సెలవులు ముగింపు సమయంలో దోమకాటు నుంచి హాస్టల్ విద్యార్థులకు రక్షణ కల్పించే సంకల్పంతో జిల్లాలోని అన్ని వసతి గృహాలలో ప్రతీ సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సబ్ యూనిట్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి తెలిపారు. దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, చికెన్ గున్యా,, మలేరియా, వంటి ప్రమాధకర కీటక జనిత వ్యాదుల పట్ల అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ప్రతీ శుక్రవారం డ్రైడే పాటించి పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని కోరారు. రానున్న వర్షాకాలంలో ఇండ్ల మధ్య నీటి నిల్వలు లేకుండ చూసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ సుజాత హెల్త్ సూపర్వైజర్ మార్కు, ఆరోగ్య సహాయకులు బూదూరు బాలకృష్ణ, ఏఎన్ఎంలు శేషు బాయ్, పెంచలమ్మ ఆశా కార్యకర్తలు ఇందిరావతి, కుమారి, మస్తానమ్మ,సుజాత, పాల్గొన్నారు.

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ




**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 30 :**

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం"సందర్భంగా ఈరోజు ఉదయంతిరుపతి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించడమైనది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం నుండి శ్రీ వేంకటేశ్వర వైద్య కళాశాల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ V బాల కృష్ణ నాయక్ గారు జండా ఊపి ప్రారంభించారు. పొగాకువ్యతిరేక నినాదాలతో ర్యాలీ నిర్వహించి శ్రీ వేంకటేశ్వర వైద్య కళాశాల కూడలి వద్ద మానవహారం నిర్మించి విద్యార్థినులు, సిబ్బంది మరియు జిల్లా అధికారులతో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి పొగాకు నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ పొగాకు వినియోగం వల్ల నోటి క్యాన్సరు ,ఊపిరితిత్తుల క్యాన్సర్ తో పాటు ఇతర ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని కావున ప్రజలు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. పొగాకు సేవించే వారికే కాకుండా వారి చుట్టూ ఉన్నవారు కూడా పరోక్ష ధూమపానం వల్ల క్యాన్సర్ మరియు ఇతర ఆరోగ్య సమస్యలకు గురి అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. పొగాకు అలవాటు ఉన్నవారు వెంటనే ఆ వ్యసనం నుండి విముక్తి పొందేందుకు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రూప్ కుమార్ , డిపిఎమ్ఓ డాక్టర్ చత్ర ప్రకాష్ రెడ్డి, , స్టాటిస్టికల్ ఆఫీసర్ నాగేంద్ర కుమార్, డిప్యూటీ డెమో బల రామరాజు, జిల్లా ప్రోగ్రాం అధికారులు, కార్యాలయ సిబ్బంది, రత్నాకర్, మోహన్ బాబు,మలేరియా సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు,( మగ, ఆడ), ఎన్ సి డి విభాగం సిబ్బంది, పోలీస్ శాఖకు చెందిన ఈగల్ టీం సభ్యులు, శ్రీ పద్మావతమ్మ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
# తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
ఆదివారం 31 మే 2026


## రైతులకు వాతావరణ సూచనలు

తెలంగాణ వాతావరణ సలహా కార్యక్రమం ప్రారంభించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

02

రాష్ట్రంలోని రైతులకు సమయానుకూల వాతావరణ సమాచారం, శాస్త్రీయ వ్యవసాయ సూచనలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెలంగాణ వాతావరణ సలహా కార్యక్రమంను రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం అధికారికంగా ప్రారంభించారు.



## పట్టణ పేదలకు పెద్దన్నరేవంత్ రెడ్డి కానుక



- తొలి విడతగా లక్ష, మలి విడత మరో లక్ష ఇళ్ల నిర్మాణం
- ఏడాదిలోగా లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక
- పేదవాని గుమ్మం వద్దకు ప్రజా ప్రభుత్వ పథకాలు
- ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శంకుస్థాపన
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి

03

## పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం



02

- సిబిఎస్ఇ మూల్యంకలనంలో లోపాలు దారుణం
- అసమర్థ వ్యవస్థలపై దేశాన్ని నిర్మించలేమన్న కెటిఆర్
- విద్యార్థులకు అండగా పోరాడుతామని ప్రకటన

# మోటర్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీచేయను

- ఉచిత విద్యుత్ ఆపేసినా రాజకీయాల నుంచి తప్పుకుంటా
- లేకుంటే బిఆర్ఎస్ రాజకీయాల నుంచి తప్పుకుంటుందా
- రైతుల ముసుగులో లబ్ధికి కెసిఆర్ రాజకీయ ఎత్తుగడలు
- ధాన్యం కొరుగోళ్లలో కేంద్రం తీరు దుర్మార్గం
- కొనకపోతే బిజెపి ఎంపిల ఇళ్లముందు ధాన్యం పోస్తాం
- హరీష్ రావు భవిష్యత్తు ఆయన చేతుల్లోనే లేదు
- మహేశ్ గౌడ్‌ది నాది విన్నింగ్ కాంబినేషన్
- మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి



"తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ నిలిపివేసినా, మోటార్లకు మీటర్లు పెట్టినా తాము ఎన్నికల్లో పోటీ చేయబోమని, ఈ సవాల్‌కు బీఆర్ఎస్ సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. రాజకీయ లబ్ది కోసమే కేసీఆర్ రైతుల ముసుగులో లైఫ్ లైన్ కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు."

## తెలుగు రాష్ట్రాల్లో తగ్గని ఎండల తీవ్రత

ఎల్‌నినోతో ఆలస్యం కానున్న రుతుపవనాలు



04

## తెలంగాణ ఉద్యమకారులకు తగిన గుర్తింపు

జూన్ 4న అఖిలపక్ష భేటీ జరపాలని నిర్ణయం

కేశవరావు కమిటీ తొలి భేటీ





## సింగరేణిపై బాల్క సుమన్ వ్యాఖ్యలు కేసు పెట్టి అరెస్ట్ చేసిన పోలీసులు

ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూనే ఉంటానన్న బాల్క

## బిఆర్ఎస్ నేతలవి దుర్మార్గపు ఆలోచనలు

అందులో భాగంగానే బాల్క వ్యాఖ్యలు

మండిపడ్డ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్



.. వివరాలు 2లో

## బాల్క సుమన్ వ్యాఖ్యలు దుర్మార్గం

అందుకే అరెస్ట్ చేసిన పోలీసులు

బల్క వెనక కెసిఆర్ కుట్ర దాగివుంది

మీడియాతో ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్

.. వివరాలు 3లో

# సింగరేణిపై బాల్క సుమన్ వ్యాఖ్యలు

హైదరాబాద్,మే30(మనసులో మాట): బీఆర్ఎస్ పార్టీ కీలక నేత బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. సింగరేణిపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. బాల్క సుమన్‌ను నాంపల్లి కోర్టుకు తరలించారు. పోలీసులు అరెస్ట్ చేయడానికి ముందు బాల్క సుమన్ మీడియాతో మాట్లాడుతూ.. 'నేను ఎక్కడికీ పారిపోలేదు. తెలంగాణ భవన్‌లోనే ఉన్నా. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే జైలుకు పంపుతున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నాపై 250కి పైగా కేసులు పెట్టారు. క్యాతనపల్లి ఎన్నిక సమయంలోనూ నన్ను జైల్లో పెట్టారు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నన్ను టార్గెట్ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రశ్నిస్తూనే ఉంటాం. సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు ఇస్తామన్నారు. దానినే ప్రశ్నించా. మరోసారి నన్ను జైలుకు పంపాలని రేవంత్, వివేక్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నన్ను జైలుకు పంపి పైశాచిక ఆనందం పొందాలని చూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రశ్నిస్తూనే ఉంటాం' అని అన్నారు. బాల్క సుమన్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది. ఆనంద్ అనే వ్యక్తి బాల్క సుమన్‌పై నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బొగ్గు గని కార్మికుల సమావేశంలో బాల్క సుమన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదులో పేర్కొన్నాడు. 'సింగరేణిని తగలపెట్టండి. మిలిటెంట్ యాక్టివిటీ చేయాలి. ఆఫీస్‌లను తగలబెడదాం. నెల రోజులు జైలుకు పోయి వస్తాము' అని బాల్క సుమన్ కామెంట్లు చేసినట్లు ఆనంద్ తెలిపాడు.

# బీఆర్ఎస్ నేతలవి దుర్మార్గపు ఆలోచనలు



హైదరాబాద్,మే30:(మనసులో మాట): బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామాలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బలయ్యాడని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. ఇటీవల కాలంలో బీఆర్ఎస్ నాయకులు వాడుతున్న భాష, చేస్తున్న వివాదాస్పద వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. శనివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. బీఆర్ఎస్ అగ్రనాయకత్వం అనుసరిస్తున్న రాజకీయ శైలిపై, వారి అణచివేత ధోరణిపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ.. 'బాల్క సుమన్‌తో ఎవరు మాట్లాడించారో కూడా తెలియాలి. పట్టాలు కోయాలని, దాడులు చేయాలని పిలుపునివ్వడం పూర్తిగా బీఆర్ఎస్ సంస్కృతి. ఇది ముమ్మాటికీ కేసీఆర్ నైజం. ఆయనకు తెలిసిన రాజకీయ నీతి ఇదే. కేసీఆర్ తనకు తెలిసిన కుటిల రాజకీయాన్నే కొడుకు కేటీఆర్‌కు నేర్పించారు. కేటీఆర్ తనకు తెలిసిన ఆ నీతినే బాల్క సుమన్‌కు నూరిపోశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ తప్పులు చేసి, దాన్ని ప్రశ్నిస్తే జై తెలంగాణ అంటారు. ఫార్ములా రేస్ నిధుల దుర్వినియోగంపై విచారణకు వెళ్తూ కూడా కేటీఆర్ జై తెలంగాణ అంటారు. తప్పులు చేసి వాటిని గొప్పగా చెప్పుకోవడం బీఆర్ఎస్ నేతలకే చెల్లింది. ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగ సంఘాలు, చివరకు రైతులను కూడా రెచ్చగొట్టడమే ఏకైక ఎజెండాగా పెట్టుకున్న బీఆర్ఎస్ నాయకులు.. అధికారం కోసం ఎంతకైనా తెగిస్తారు. సుమన్‌తో మాట్లాడించింది ఎవరో పోలీస్ అధికారులు విచారణ చేయాలని అన్నారు. ఇలాంటి దుర్మార్గపు ఆలోచనల నుండి బీఆర్ఎస్ నేతలు బయటకు రావాలన్నారు.

# పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం

- సిబిఎస్ఇ మూల్యాంకలనంలో లోపాలు దారుణం
- అసమర్థ వ్యవస్థలపై దేశాన్ని నిర్మించలేమన్న కెటిఆర్
- విద్యార్థులకు అండగా పోరాడుతామని ప్రకటన



హైదరాబాద్,మే30 (మనసులో మాట): దేశంలో నీట్ పరీక్షల అక్రమాలపై రేగిన వివాదం ఇంకా చల్లబడకముందే, భారతీయ విద్యా వ్యవస్థ ప్రతిష్టను మరింత మసకబారుస్తూ సీబీఎస్ఈ 12వ తరగతి ఫలితాల వివాదం తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇటీవలే విడుదలైన సీబీఎస్ఈ ఫలితాలలో డిజిటల్ మూల్యాంకనం లోపాల కారణంగా తీవ్ర గందరగోళం నెలకొంది. ఈ మార్కుల తారుమారు వ్యవహారం దేశవ్యాప్తంగా దాదాపు 18.5 లక్షల మంది విద్యార్థులను, వారి తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనలో ముంచెత్తింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. న్యాయం కోసం ఉధృతంగా పోరాడుతున్న విద్యార్థులకు తన పూర్తి మద్దతును ప్రకటిస్తూ.. దేశ భవిష్యత్తును ఇలాంటి కుళ్ళిన, అసమర్థ వ్యవస్థల మీద ఎంతమాత్రం నిర్మించలేమని హెచ్చరించారు. ఈ మొత్తం వ్యవహారంలో గతంలో తెలంగాణను కుదిపేసిన ఒక చేదు జ్ఞాపకం మళ్లీ తెరపైకి వచ్చిందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. 2019లో తెలంగాణలో ఇంటర్మీడియట్ ఫలితాలను అస్తవ్యస్తం చేసి, పలువురు విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైన 'గ్లోబరీనా' సంస్థే ఇప్పుడు కేవలం తన పేరును మార్చుకుని, సీబీఎస్ఈ నుంచి అంతకంటే పెద్ద కాంట్రాక్ట్‌ను దక్కించుకోవడం అత్యంత దురదృష్టకరమని మండిపడ్డారు. కేంద్ర బోర్డు నిర్లక్ష్యం వల్లే ఇప్పుడు దేశవ్యాప్తంగా ఇంత పెద్ద గందరగోళం నెలకొందని విమర్శించారు. నాడు గ్లోబరీనా వ్యవహారంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించిందని కేటీఆర్ గుర్తుచేశారు. లోపాలను వెలికితీసేందుకు తక్షణమే ముగ్గురు నిపుణులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశామని, ఆ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా తప్పు చేసిన సంబంధిత అధికారులను పదవుల నుంచి తక్షణమే తొలగించామని కేటీఆర్ వివరించారు. అంతేకాకుండా, బాధ్యురాలైన సదరు సంస్థపై కోర్టులో చట్టపరమైన క్రిమినల్ చర్యలు కూడా తీసుకున్నామని ప్రస్తావించారు. ఇంతటి చెడ్డ పేరు ఉన్న ఒక అసమర్థ సంస్థను సీబీఎస్ఈ బోర్డు ఎలా నమ్మిందని కేటీఆర్ ప్రశ్నించారు. కేవలం ఆ సంస్థకు లబ్ధి చేకూర్చేందుకే బోర్డు తన నిబంధనలను పదే పదే మార్చిందని ఆయన ఆరోపించారు. ఒక చిన్న పేరు మార్పు ప్రక్రియతో పాత తప్పులను దాచిపెట్టి, లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో, భవిష్యత్తుతో ఆడుకోవడం క్షమించరాని నేరమని స్పష్టం చేశారు. నిరుద్యోగం, పరీక్షల లీకేజీలు, తప్పుడు మూల్యాంకనాలతో దేశంలోని విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టేస్తున్నారని, లక్షలాది మంది మానసిక క్షోభకు కారణమైన ఈ మార్కుల వివాదానికి కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర విద్యాశాఖ మంత్రి కచ్చితంగా దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. బాధితులైన విద్యార్థులకు పూర్తి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉండి పోరాడుతుందని కేటీఆర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# రైతులకు వాతావరణ సూచనలు

## తెలంగాణ వాతావరణ సలహా కార్యక్రమం ప్రారంభించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



హైదరాబాద్,మే30(మనసులో మాట):: రాష్ట్రంలోని రైతులకు సమయానుకూల వాతావరణ సమాచారం, శాస్త్రీయ వ్యవసాయ సూచనలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెలంగాణ వాతావరణ సలహా కార్యక్రమంను రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం అధికారికంగా ప్రారంభించారు. తెలంగాణ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, డెవలప్మెంట్ ఇన్నోవేషన్ ల్యాబ్ ఇండియా (డీఐఎల్ ఇండియా), ఎవిడెన్స్ యాక్షన్ సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ, డెవలప్మెంట్ ఇన్నోవేషన్ ల్యాబ్ ఇండియా మరియు ఎవిడెన్స్ యాక్షన్ సంస్థల మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. ఈ సందర్భంగా ఎవిడెన్స్ యాక్షన్ సంస్థ కంట్రీ డైరెక్టర్ శ్రీ అంకుర్ గర్ న్యూఢిల్లీ నుండి జూమ్ ద్వారా పాల్గొని, తమ సంస్థ రైతుల కోసం కృత్రిమ మేధస్సు ఆధారంగా అమలు చేస్తున్న కార్యక్రమాలను మంత్రి గారికి వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా లక్షలాది మంది తెలంగాణ రైతులకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొంటూ, ఈ అవకాశాన్ని కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి మరియు ప్రత్యేకంగా మంత్రి గారికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి భవిష్యత్తులో మరిన్ని సేవలను రైతులకు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వాతావరణ మార్పులు వ్యవసాయ రంగానికి సవాళ్లుగా మారుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు ఖచ్చితమైన, సమయానుకూల వాతావరణ సమాచారం అందించడం అత్యంత అవసరమని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రైతులకు క్షేత్రస్థాయిలో ఉపయోగపడే సూచనలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

# పట్టణ పేదలకు పెద్దన్న రేవంత్ రెడ్డి కానుక

- తొలి విడతగా లక్ష, మలి విడత మరో లక్ష ఇళ్ల నిర్మాణం
- ఏడాదిలోగా లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక
- పేదవాని గుమ్మం వద్దకు ప్రజా ప్రభుత్వ పథకాలు
- ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శంకుస్థాపన
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,మే30 (మనసులో మాట):** పట్టణ పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసించే ప్రాంతాల పరిధిలోనే అధునాతనమైన ఇందిరమ్మ ఇళ్లను కట్టి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. త్వరలో క్యూర్ పరిధిలో తొలివిడతగా మంజూరు చేసిన లక్ష ఇళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడమేగాక ఏడాది తిరిగిలోగా వాటి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. శనివారం నాడు బంజారాహిల్స్‌లో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సముదాయానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పొంగులేటి మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వలే ప్రజలు ఒకచోట ఇళ్లు 30-40 కిలోమీటర్ల అవతల ఉండేలా చేయబోమని , ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్ గా తీసుకొని ఏ నియోజకవర్గ ప్రజలకు ఆ నియోజకవర్గంలోనే ఇళ్లు నిర్మిస్తామని ఇది పేదలకు పెద్దన్న , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానుకగా అందిస్తామని అన్నారు. రాష్ట్రంలో పేదవాని గుమ్మం వద్దకే ప్రజా ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామన్నారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , సర్వే తదితర శాఖలు ఒకే చోట అందుబాటులోకి తెచ్చేలా ఈ సమీకృత భవనాల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. తమ ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలలో భాగంగా మూడు కార్పొరేషన్ల పరిధిలోని 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటు రంగానికి ధీటుగా కార్పొరేట్ తరహాలో అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. అంతేగాక ప్రభుత్వానిపై ఈ నిధుల భారం పడకుండా రియల్ ఎస్టేట్ నిర్మాణరంగంలో ప్రసిద్ధమైన సంస్థలకు నిర్మించే బాధ్యత అప్పగిస్తున్నామన్నారు. మరి కొద్ది నెలల్లో ఇక్కడ ఫినిక్స్ సంస్థ 30వేల చదరపు అడుగుల్లో ఈ భవనాన్ని పూర్తి చేసి ఇస్తుందని వెల్లడించారు. బంజారాహిల్స్ సమీకృత భవనంలో ఎస్.ఆర్. నగర్, బంజారాహిల్స్, గోల్కొండ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు , డిఐజి కార్యాలయం, రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ - గోల్కొండ కార్యాలయాలు వస్తాయని వీటివలన ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని ఉద్యోగ, వ్యాపార సౌకర్యాలు కలుగుతాయన్నారు. వందలాది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో నమాజ్‌చేసుకుంటున్న ముస్లిం సోదరులకు ఏటా రెండు సార్లు నమాజు కార్యక్రమం నిర్వహించుకునేలా అధికారులను ఆదేశించామని ప్రకటించారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ అధ్యక్షత వహించగా ఎంపీ అనీల్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే నవీన్ యాదవ్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ల ధర్నాకు బిఆర్ఎస్ మద్దతు

## వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలన్న కెటిఆర్

**హైదరాబాద్,మే30(ఆర్ఎన్ఎ)(మనసులో మాట):** హైదరాబాద్ నగరంలో జరిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నిర్వహించిన ధర్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ.. కాంట్రాక్టర్ల సమస్యలు, హామీల అమలు తీరుపై ప్రశ్నలు లేవనెత్తారు. ప్రజలకు న్యాయం చేయడంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..'కేసీఆర్ హయాంలో అధికారులకు స్వేచ్ఛనిచ్చి పని చేయమని చెప్పారు. ఒక్కో విద్యార్థి మీద ప్రత్యేక దృష్టి పెట్టి తొమ్మిదిన్నర ఏళ్ళు చదివించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు ఇచ్చారు. రేవంత్.. పేమెంట్ కోటాలో సీఎం పదవి తెచ్చుకున్నాడు. మూడు నెలల్లో పిల్లలు పుడతారా అని సీఎం అంటున్నాడు. మూడు నెలల్లో పిల్లలు పుట్టరని తెలుసు.. 30నెలల్లో కూడా పిల్లలు పుట్టకుంటే ఏమంటారు? కాంట్రాక్టులన్నీ సీఎం బామ్మర్దికి, మంత్రి పొంగులేటి కొడుకుకు వస్తున్నాయి. ముఖం బాగాలేక అద్దం పగుల కొట్టినట్లు ఉంది పరిస్థితి . కేసీఆర్ అప్పుల పాలు చేశారు



అంటున్నాడు. కేసీఆర్ అప్పు చేసి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశారు. ఢిల్లీకి పోదాం.. జీవో నెంబర్ 17 రద్దు అయ్యేవరకు పోరాడుదాం. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. సెక్యూరిటీ లేకుండా రోడ్డు మీదకు రండి.. మీకు పరిస్థితి తెలుస్తుంది. మళ్ళీ 2028లో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది' అని కేటీఆర్ అన్నారు.

# బాల్క సుమన్ వ్యాఖ్యలు దుర్మార్గం



**హైదరాబాద్,మే30 (మనసులో మాట):** బాల్క సుమన్ అరెస్ట్ కావడానికి కారణం ఆయన మాటలేనని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. గాంధీభవన్ లో ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ మీడియాతో మాట్లాడుతూ... బాల్క సుమన్ అరెస్ట్ కావడానికి ఆయన మాటలే కారణం. సుమన్ వ్యాఖ్యల వెనక కేసీఆర్ కుట్ర ఉంది. మీకు కోపం ఉంటే మాపై దాడి చేయండి. సామాన్య ప్రజలు తిరిగే రైళ్లపై మీకు ఎందుకు అంత అక్కసు. రైళ్లలో తిరిగేది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేదలే. మీకు ఓట్లేయలేదని పెదలపై కోపమా?. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నేనూ నిరసన కార్యక్రమాలు చేశాను. మేం ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు చేశాము' అని వెంకట్ అన్నారు.బీఆర్ఎస్ పార్టీ నేత బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. సింగరేణిపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే జైలుకు పంపుతున్నారని బాల్క సుమన్ ఆరోపించారు. ఆయన మాటలకు కౌంటర్ గా ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ స్పందించారు. కేసీఆర్ ఒకయానికి డ్రగ్ శాఖ ఇచ్చాడు. మరొకరికి పిచ్చోడిలా వాగే శాఖ ఇచ్చాడు. సుమన్‌కి రైలు పట్టాలు కోసే శాఖ ఇచ్చాడు. బీఆర్ఎస్ పార్టీని ఎవరూ పట్టించుకోవడం లేదు. తెలంగాణలో శాంతిభద్రతలకు విఘాతం కల్పించాలని కేసీఆర్ కుట్ర చేస్తున్నారు. సుమన్ లాంటి వ్యక్తులపై పీడీ యాక్ట్ పెట్టాలి' అంటూ బల్మూరి వెంకట్గ్ అన్నారు

## కాళేశ్వరంను పడావు పెట్టడం సరికాదు

**పెద్దపల్లి,మే30 (మనసులో మాట):**
లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుతం రైతులకు, ప్రజలకు పనికి రాకుండా పోయిందని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ విమర్శించారు. ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి కనిపించడం లేదని ఆరోపించారు. బండారు దత్తాత్రేయ గోదావరిఖనిలో పర్యటించి కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజ్‌పై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఇప్పటికే స్పష్టమైన నివేదిక ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని రైతులు సాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దత్తాత్రేయ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మూడు ప్రధాన బ్యారేజీల్లో ప్రస్తుతం నీరు లేకపోవడం ఆందోళనకర విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి, రైతులకు సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన సాగునీటిని అందించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనపై పోరాటానికి సిద్ధం కావాలి

**చల్లా ధర్మారెడ్డి**

**ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపు**

**హన్మకొండలో సర్పంచులు, ఉపసర్పంచులతో మాజీ ఎమ్మెల్యే సమీక్ష**



**హన్మకొండ,(మనసులో మాట):** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ఈ ప్రజా వ్యతిరేక పాలనపై పోరాటానికి కార్యకర్తలు సిద్ధం కావాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం హన్మకొండలోని ఆయన నివాసంలో సంగెం, గీసుగొండ మండలాలకు చెందిన సర్పంచులు, ఉపసర్పంచులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చి, నేడు ప్రజలకు సమాధానం చెప్పలేని దుస్థితిలో ఉందని మండిపడ్డారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగులు.. ఇలా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా స్తంభించిపోయిందని, బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు మళ్లీ గులాబీ పార్టీ వైపు ఆసక్తి చూపుతున్నారని ఆయన పేర్కొన్నారు. సభ్యత్వ నమోదు: పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్.ఐ.ఆర్ (SIR) ప్రక్రియపై పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజాస్వామ్య హక్కులను కాపాడటంలో బీఆర్ఎస్ ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. పంచాయతీల్లో అవినీతి: గ్రామ పంచాయతీల్లో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రత్యేక అధికారుల పాలనలో భారీగా అవినీతి, అవకతవకలు జరుగుతున్నాయని సర్పంచులు మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వీటిని తీవ్రంగా పరిగణించిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగెం, గీసుగొండ మండలాలకు చెందిన పలువురు సర్పంచులు, ఉపసర్పంచులు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలనకు పోలీసుల ప్రత్యేక గస్తీ

**అర్ధరాత్రి రంగంలోకి దిగిన ఎస్పీ డా. శబరీష్**

**మహబూబాబాద్,(మనసులో మాట):** జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నివారణకు పోలీసులు చర్యలు ముమ్మరం చేశారు. ఎస్పీ డా. శబరీష్ స్వయంగా అర్ధరాత్రి బైక్‌పై గస్తీ తిరుగుతూ అనుమానిత ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. యువత గంజాయికి బానిస కాకుండా ప్రత్యేక యూరిన్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, పాజిటివ్ వచ్చిన వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో కౌన్సెలింగ్, చికిత్స అందిస్తున్నామని ఎస్పీ తెలిపారు. గంజాయిపై సమాచారం కోసం 8712656999 నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

# తెలుగు రాష్ట్రాల్లో తగ్గని ఎండల తీవ్రత

## ఎల్‌నినోతో ఆలస్యం కానున్న రుతుపవనాలు



**హైదరాబాద్,మే30(మనసులో మాట):** తెలుగు రాష్ట్రాల్లో ఎండలకు తోడు, వడగాలులు కూడా ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అడపాదడపా కొన్నిచోట్ల ఉరుములతో కూడిన వర్షాలు పడుతున్నా, మొత్తంగా ఎండలు మాత్రం శాంతించడం లేదు. రుతుపవనాలు కూడా ఆలస్యం అవుతున్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న 'సూపర్ ఎల్‌నినో' ప్రభావంతోజూన్ 1 నుంచి అక్టోబర్ వరకు నైరుతి సీజన్‌లో ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదయ్యే పరిస్థితులు లేవని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలో భిన్నవాతావరణం కొనసాగుతున్నది. తెల్లవారుజామున, రాత్రివేళలో వర్షం కురుస్తుండగా.. మిగతా సమయంలో ఎండలు దంచికొడుతున్నాయి. 17 జిల్లాల్లో 45 డిగ్రీలకుపై గా గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డు అయ్యాయి. మంచిర్యాల జిల్లా తాండూరులో అత్యధికంగా 46.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. పెద్దపల్లి, వరంగల్ జిల్లాల్లో 46.3 డిగ్రీలు, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, కుమ్రం భీం ఆసిఫాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో 46.2 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లో వర్షపాతం కొద్దిగా ఆశించినస్థాయిలో ఉన్నప్పటికీ దేశంలోని ఇతర ప్రాంతాల్లో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఇది దేశవ్యాప్తంగా రుతుపవనాల విస్తరణపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. వాతావరణంలో నెలకొన్న ఈ అనిశ్చితి దృష్ట్యా నీటిని పొదుపుగా వాడుకొంటూ, పంటల ప్రణాళికలను రూపొందించు కోవాలని వాతావరణ నిపుణులు హెచ్చరించారు. 2026 నైరుతి రుతుపవనాల కాలానికి సంబంధించిన తుది దీర్ఘకాలిక వాతావరణ అంచనాలను భారత వాతావరణ శాఖ విడుదల చేసింది. ఈ సీజన్‌లో తెలంగాణలో సాధారణం, అంతకంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్టు తెలిపింది. ముఖ్యంగా హైదరాబాద్‌తోపాటు మధ్య తెలంగాణ ప్రాంతంలో భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్టు వెల్లడించింది. ఈ వర్షాలు భూగర్భ జలవనరుల పునరుద్ధరణకు ఎంతో ఉపయోగపడుతాయని వివరించింది. సంవత్సరం వానకాలం ఎల్‌నినో ప్రభావంతో 2018 మాదిరిగానే ఉంటుందని వాతావరణ నిపుణులు వెల్లడించారు. తక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. 2025 సంవత్సరం మాదిరి వర్షాలను ఆశించవద్దని తెలంగాణ వెదర్‌మ్యాన్ సూచించారు. జూన్, జూలై నెలల్లో సాధారణ వర్షాలు ఉంటాయని, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో సాధారణంకంటే తక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని అంచనా వేశారు. అయినప్పటికీ.. 2014-15లా సాధారణ వర్షపాతం 905.4 మి.మీ. కురువాల్సి ఉండగా కేవలం 562.1 మి.మీ. కురిసినంత తీవ్రంగా ఉండకపోవచ్చని తెలిపారు. గత 5-6 సంవత్సరాలతో పోలిస్తే ఈ సంవత్సరం రుతుపవన వర్షాలు తక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ ఏడాది దక్షిణ, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్షాల లోటు తీవ్రంగా ఉంటుందని, మధ్య తెలంగాణలో మంచి వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. ఈ ఏడాది రెండో వారంలో రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల ఆరంభం ఉంటుందని చెప్పారు.

# తెలంగాణ ఉద్యమకారులకు తగిన గుర్తింపు

- **జూన్ 4న అఖిలపక్ష భేటీ జరపాలని నిర్ణయం**
- **కేశవరావు కమిటీ తొలి భేటీ**

**హైదరాబాద్,మే30: (మనసులో మాట):** తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం నియమించిన కమిటీ శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఛైర్మన్ డా. కె. కేశవరావు అధ్యక్షతన సమావేశం అయ్యింది. కమిటీ సభ్యులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి లు సంబంధిత ఉన్నతాధికారులతో జరిపిన ఈ సమావేశంలో విధి విధానాలు, ఉద్యమకారుల సమాచార సేకరణ తదితర అంశాలపై చర్చించారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం ఈ నెల 15వ తేదీన జివో .679 జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కమిటీ సచివాలయంలో మొదటి సారి నేడు సమావేశమైంది. జూన్ 4వ తేదీన అన్ని పార్టీల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం



నిర్వహించి తగు సూచనలు, సలహాలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనాడు ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న వారందరిని గుర్తించి ప్రభుత్వం సముచితంగా గౌరవించాలని ప్రభుత్వ లక్ష్యమని కమిటీ చైర్మన్ డా. కె. కేశవరావు తెలిపారు. అమరవీరుల కుటుంబాలు, తెలంగాణ ఉద్యమం తొలి, మలి దశ లలో క్షేత్రస్థాయిలో ఉద్యమంలో పాల్గొన్న వారి వివరాలు సేకరించి పారదర్శకంగా అర్హుల జాబితా తయారీకి తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులను కమిటీ ఆదేశించింది. ఉద్యమకారుల గుర్తింపు ప్రమాణాలు, జైలు శిక్షలు అనుభవించిన వారు, పలు పోలీస్ కేసుల నమోదు, ఉద్యమంలో పాల్గొన్న మేధావులు, కళాకారులు, రచయితలు, ఉద్యోగులు, జర్నలిస్టులు, అడ్వకేట్ లు, విద్యార్థులు, ఆర్.టి.సి కార్మికులు, సింగరేణి కార్మికులు, వారందరిని గుర్తించి, సముచితంగా గౌరవించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడం, అలాగే వారి సేవలు, త్యాగాలకు తగిన గౌరవం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో విశేష కృషి చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం తరపున తగిన గౌరవం, గుర్తింపు అందేలా సిఫార్సులు చేయాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని, సమాచార సేకరణలో ఎటువంటి విమర్శలకు తావు లేకుండా ఉద్యమంలో పాల్గొన్న వారందరిని గుర్తించి సముచితంగా గౌరవించాలని ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్, హోం శాఖ ముఖ్యకార్యదర్శి శిఖా గోయల్, జి.ఎ.డి కార్యదర్శి రఘునందన్ రావు, జి.ఎ.డి ప్రోటోకాల్ డైరెక్టర్ హరీష్, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహా రెడ్డి, న్యాయ శాఖ కార్యదర్శి పాపి రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# మోటర్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీచేయను

- ఉచిత విద్యుత్ ఆపేసినా రాజకీయాల నుంచి తప్పుకుంటా
- లేకుంటే బిఆర్ఎస్ రాజకీయాల నుంచి తప్పుకుంటుందా
- రైతుల ముసుగులో లబ్ధికి కెసిఆర్ రాజకీయ ఎత్తుగడలు
- ధాన్యం కొనుగోళ్లలో కేంద్రం తీరు దుర్మార్గం
- కొనకపోతే బిజెపి ఎంపిల ఇళ్లముందు ధాన్యం పోస్తాం
- హరీష్ రావు భవిష్యత్తు ఆయన చేతుల్లోనే లేదు
- మహేశ్ గౌడ్‌ది నాది విన్నింగ్ కాంబినేషన్
- మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మే30(మనసులో మాట):** తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ నిలిపివేసినా, మోటార్లకు మీటర్లు పెట్టినా తాము ఎన్నికల్లో పోటీ చేయబోమని, ఈసవాల్‌కు బీఆర్ఎస్ సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. రాజకీయ లబ్ధి కోసమే కేసీఆర్ రైతుల ముసుగులో లైఫ్ లైన్ కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దేశంలోనే తొలిసారిగా రైతుల కోసం ప్రత్యేకంగా 'రైతు డిస్కం' ఏర్పాటు చేశామని, దీనివల్ల ప్రభుత్వానికి తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేసే వెసులుబాటుతో పాటు జవాబుదారీతనం పెరుగుతుందని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మోటార్లకు మీటర్లు పెడితే, రైతులకు ఉచిత విద్యుత్ నిలిపివేస్తే.. తాము ఎన్నికల్లో పోటీ చేయబోమన్నారు. తాము ఉచిత విద్యుత్ కొనసాగిస్తే.. బీఆర్ఎస్ ఎన్నికలకు దూరంగా ఉంటుందా అని సిఎం రేవంత్ సవాల్ విసిరారు. రైతుల ముసుగులో కేసీఆర్ రాజకీయ లబ్ధికి యత్నిస్తున్నారని ఆరోపించారు. అన్నదాతలకు 24గంటల ఉచిత విద్యుత్ అందించేందుకే రైతు డిస్కం ఏర్పాటు చేస్తున్నాం. ఉచితంగా అందిస్తున్న విద్యుత్ వినియోగాన్ని దీనికి కనెక్ట్ చేస్తున్నాం. రైతు డిస్కంతో జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలని ప్రధాని మోడీ ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇది చెప్పకున్నా బిఆర్ఎస్ తన రాజకీయ లబ్ధి కోసం పదేపదే దీనిని వాడుకుందని ఆరోపించారు. ఎపిలో కూడా జగన్ స్మార్ట్ మీటర్లు పెడతానని ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇకపోతే మేం ఏడాదికి రూ.70 వేల కోట్లు అప్పు చేస్తే.. రూ.95 వేల కోట్ల అప్పు తీరుస్తున్నాం. మేం తీరుస్తున్న అప్పుల గురించి హరీశ్‌రావు చెప్పడం లేదు. రూ.54 వేల కోట్లు అప్పులు తీసుకుంటామని ముందే చెప్పాం. ఎఫ్ఆర్‌బీఎం పరిధి దాటి అప్పులు చేయడానికి అనుమతి లేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి వదిలేసిందే తప్ప ఒక్క గింజ కూడా కొనడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో వరి, జొన్న, మొక్కజొన్న పంటలను తమ ప్రభుత్వమే పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తోందని, ఇప్పటివరకు 62లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. తడిచిన ధాన్యానికి సైతం మద్దతు ధర కల్పిస్తున్నామని, సన్న వడ్లకు బోనస్ ఇస్తామని భరోసా ఇచ్చారు. బీజేపీ నేతలు ఢిల్లీకి బస్సులు వేసుకుని వెళ్లి ధాన్యం కొనుగోలుకు ఒత్తిడి తేవలన్నారు. లేకుంటే తాము వారి ఇళ్ల ముందుకే ట్రాక్టర్లతో వడ్లు తెచ్చి పోస్తామని ఆయన హెచ్చరించారు. అంతర్రాష్ట్ర జల వివాదాలపై ప్రధాని మోదీ మాటలు చెబుతున్నా, తుమ్మిడిహట్టి కోసం మహారాష్ట్ర సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని ఆక్షేపించారు. కేంద్రంలోని భాజపా సర్కారు వడ్లు సరిగ్గా కొనుగోలు చేయడం లేదు. రాష్ట్రంలో 32శాతం ధాన్యం మాత్రమే కొంటోంది. ధ్యాన్యం కొనకపోతే భాజపా నేతల ఇళ్ల ముందు ధాన్యం పోస్తాం. అంతర్రాష్ట్ర జలవివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీ చెబుతున్నారు. ప్రాణహిత ప్రాజెక్టుపై మహారాష్ట్ర సీఎంతో చర్చలకు ప్రయత్నిస్తున్నాం. ఆయన ఎందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. హరీష్ రావు ఇదులకుంట చెరువు అక్రమాలపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఎన్టీఆర్ విగ్రహం చుట్టూ ప్రాంతీయ, కుల వివాదాలు చేయడం బుద్ధిలేనితనమని, తన దృష్టి అంతా అభివృద్ధి పైనే ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ మీద ఒట్టేసి.. బీఆర్ఎస్‌లోనే ఉంటానని హరీశ్‌రావు చెప్పాలన్నారు. గతంలోనూ హరీశ్‌రావు.. వైఎస్సార్ దగ్గరికి వెళ్లారు. ఆయన ఎవరెవరితో మాట్లాడుతున్నారో నాకు తెలుసు.. కానీ చెప్పను. ఇటీవల పార్టీ మీటింగ్ వదిలేసి ఆయన ఢిల్లీకి ఎందుకు వెళ్లారు? భాజపా, బీఆర్ఎస్‌లు కలిసి పోటీ చేస్తాయనడంలో అనుమానమే లేదు. సీబీఎస్ఈలో జవాబపత్రాలు తారుమారు చేసిన గ్లోబరీనా.. కేటీఆర్ బినామీ సంస్థ. గ్లోబరీనా సంస్థ కేటీఆర్ బినామీదేనని ఆరోపించిన సీఎం అదే ఇప్పుడు పేరు మార్చుకుందన్నారు. 2034వరకు రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటాను. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, నాది విజయవంతమైన కాంబినేషన్. మేం అన్ని ఎన్నికలు గెలిచాం. భవిష్యత్తులోనూ విజయం సాధిస్తాం. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆయనకు మంచి పదవి రావొచ్చు. జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పుడే తొందర లేదు. ఎన్టీఆర్‌ను కులం,ప్రాంతంతో పోల్చడం బుద్ధిలేనితనం. పొట్టి శ్రీరాములు వర్సిటీకి సురవరం పేరు పెట్టిందే నేను. వివాదాలు, సెంటిమెంట్‌తో రాజకీయాలు చేయాలని అనుకోవడంలేదని సీఎంరేవంత్ వ్యాఖ్యానించారు.

## ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు త్వరలో ప్రత్యేక టెట్

పులగం దామోదర్ రెడ్డి

ఏడాదికి మూడుసార్లు టెట్ నిర్వహించేలా ప్రభుత్వం కసరత్తు

జగిత్యాల జిల్లా ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవంలో రాష్ట్ర అధ్యక్షుల వెల్లడి



**జగిత్యాల,(మనసులో మాట):** రాష్ట్రంలో పనిచేస్తున్న ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల కోసం ప్రత్యేకంగా టెట్ (TET) పరీక్ష నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని, దీనికి సంబంధించి ఎస్‌సీఈఆర్‌టీ (SCERT) అధికారుల ఆమోదం పొందిన ఫైల్ ముఖ్యమంత్రి ఆమోదం కోసం పంపినట్లు పిఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి ప్రకటించారు. శనివారం జగిత్యాలలోని పొన్నాల గార్డెన్స్‌లో పిఆర్టీయూ టీఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన పదో తరగతి ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇకపై టెట్ పరీక్షలను ఏడాదికి మూడుసార్లు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని, త్వరలోనే దీనిపై స్పష్టమైన ఆదేశాలు వెలువడతాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు అపోహలకు గురికావద్దని, హెల్త్ కార్డుల ప్రక్రియను ట్రస్ట్ ద్వారా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, ఇందులో ఉద్యోగ సంఘాలకు కూడా భాగస్వామ్యం ఉందని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం జనాభా లెక్కల ప్రక్రియ కొనసాగుతోందని, జూన్ 9వ తేదీ నాటికి ఇది పూర్తవుతుందని ఆయన తెలిపారు. అనంతరం జూలై నెలలో ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ప్రభుత్వం చేపడుతుందని వెల్లడించారు. ప్రభుత్వం వంద రోజుల్లో ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలను చెల్లిస్తామని హామీ ఇచ్చిందని, పీఆర్సీ (గ్రా=జ) నివేదికను కూడా వెంటనే తెప్పించుకుని అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం, ప్రీ-ప్రైమరీ తరగతుల నిర్వహణను ఆయన అభినందించారు. పదో తరగతి ఫలితాల్లో జగిత్యాల జిల్లా రాష్ట్రస్థాయిలో నాలుగో స్థానంలో నిలిచిందని, అందుకు కారకులైన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనపట్ల దినేష్ మాట్లాడుతూ, విద్యాశాఖలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున పబ్లిక్ స్కూల్, ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ఏర్పాటుకు ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపుతున్నారని చెప్పారు. జిల్లా విద్యాశాఖ అధికారి (DEO) రాము మాట్లాడుతూ, ఉపాధ్యాయుల కృషి, ప్రధానోపాధ్యాయుల నాయకత్వం వల్లనే జిల్లాకు ఈ ఘనత దక్కిందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 100 శాతం ఉత్తీర్ణత సాధించిన 178 మంది ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌లను ఘనంగా సన్మానించారు. అలాగే, టాపర్ విద్యార్థులు 50 మందికి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు బోయినిపల్లి ఆనంద్ రావు, ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్నాథ్ రెడ్డితో పాటు పలువురు ఉపాధ్యాయ సంఘం నేతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తేనే దేశాభివృద్ధి

**యువతుల మాక్ పార్లమెంట్ సదస్సులో పాల్గొన్న కలెక్టర్**

**విద్యపై దృష్టి సారించాలని, బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని బాలికలకు సూచన**



మనసులో మాట, మే 30, ఆదిలాబాద్: మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశం, రాష్ట్రం ప్రగతి సాధిస్తాయని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో జరిగిన యువతుల మాక్ పార్లమెంట్ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కిశోర బాలికలు బాల్య వివాహాలు, ఇతర ఆకర్షణలకు దూరంగా ఉండి, తమ లక్ష్యసాధన కోసం విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలని హితవు పలికారు.

**విద్యార్థి దశలోనే పునాది:**

9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన దశ అని కలెక్టర్ అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే క్రమంలో ఆన్‌లైన్ విద్యా వేదికలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేజీబీవీ (KGBV) పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచడంతో పాటు, విద్యార్థినులలో ఖగోళ శాస్త్రంపై ఆసక్తిని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యాలను కల్పిస్తోందని తెలిపారు. బాలికలు శాస్త్ర, సాంకేతిక రంగాల పట్ల మక్కువ పెంచుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సదస్సులో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను కలెక్టర్ అభినందించారు. అనంతరం సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, మహిళా ప్రతినిధులను సన్మానించారు. మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ, అందరూ చదువుతోనే అద్భుతాలు సృష్టించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**కలెక్టర్ ప్రతిమా సింగ్**

**పారిశ్రామిక పార్కుల ఏర్పాటుపై సమీక్ష**



మెదక్,(మనసులో మాట): జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మూడు డివిజన్ల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. రెవెన్యూ, టీజీఐఐసీ (TGIIC) అధికారులు సమన్వయంతో పనిచేసి, భూసేకరణలో తలెత్తుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీలు

- కొత్తగూడలో హెలిప్యాడ్, కాగజ్‌నగర్ ఎక్స్‌రోడ్డులో సభా ప్రాంగణాల సందర్శన
- భద్రతా ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేసిన ఎస్పీలు నితికా పంత్, అఖిల్ మహాజన్



**కొమురం భీం ఆసిఫాబాద్,(మనసులో మాట) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన నేపథ్యంలో చేపడుతున్న భద్రతా ఏర్పాట్లను ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్, ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ శనివారం సంయుక్తంగా పరిశీలించారు. కెరమెరి మండలం కొరాడి పంచాయతీ పరిధిలోని కొత్తగూడలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్‌ను సందర్శించి, భద్రతా ప్రమాణాల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం రెబ్బెన మండలం కాగజ్‌నగర్ ఎక్స్‌రోడ్డు వద్ద నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. సభా ప్రాంగణం, వాహనాల పార్కింగ్ స్థలాలు, ప్రజల రాకపోకల కోసం ఏర్పాటు చేస్తున్న ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలను డ్రోన్ ద్వారా పర్యవేక్షించారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, భద్రతా ఏర్పాట్లను పకడ్బందీగా అమలు చేయాలని ఎస్పీలు స్పష్టం చేశారు. కార్యక్రమం విజయవంతానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) చిత్తరంజన్, ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్, రెబ్బెన సీఐ సంజయ్, ఎస్ఐలు వెంకటకృష్ణ, సుబ్బారావు తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన సందర్భంగా జిల్లా సమస్యలపై దృష్టి సారించాలి

- సాగునీరు, ఉపాధి, వైద్యం, విద్యారంగాల్లో తక్షణ చర్యలు చేపట్టాలని సీపీఎం డిమాండ్
- సిర్పూర్ పేపర్ మిల్లులో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి
- అసంపూర్తి ప్రాజెక్టుల వల్ల రైతుల ఇబ్బందులు, సాంకేతిక విద్యా సంస్థల కొరతపై ఆందోళన
- జిల్లాను సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించాలని ప్రభుత్వానికి సీపీఎం జిల్లా కమిటీ విజ్ఞప్తి

**కొమురం భీం ఆసిఫాబాద్,(మనసులో మాట):** జిల్లాకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రికి సీపీఎం జిల్లా కమిటీ తరపున హృదయపూర్వక స్వాగతం పలుకుతూనే, జిల్లా అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న ప్రధాన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. ప్రకృతి సంపద, అడవులు, సాగునీటి వనరులు పుష్కలంగా ఉన్నప్పటికీ జిల్లా అభివృద్ధిలో వెనుకబడి ఉండటం బాధాకరమని వారు పేర్కొన్నారు.

**ముఖ్య డిమాండ్లు:**

సాగునీరు: జిల్లాలో అనేక ప్రాజెక్టులు, కాలువల నిర్మాణాలు సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్నాయి. ప్రాజెక్టులు నిర్మించినా కాలువలు పూర్తి చేయకపోవడం లేదా కాలువలు నిర్మించినా ప్రాజెక్టులు పూర్తి కాకపోవడంతో వేలాది ఎకరాలు సాగుకు నోచుకోవడం లేదు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ పనులను పూర్తి చేయాలి.

ఉపాధి: సిర్పూర్ పేపర్ మిల్లు స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించడంలో విఫలమవుతోంది. స్థానిక నిరుద్యోగులు అర్హతలు కలిగి ఉన్నప్పటికీ, బయటి ప్రాంతాల వారికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. దీనివల్ల యువత వలస వెళ్తున్నారు. కాలుష్యాన్ని మాత్రం స్థానికులు భరిస్తూ, ఆర్థిక ప్రయోజనాలు బయటి వారికి దక్కడం దురదృష్టకరం. స్థానికులకు ప్రాధాన్యత కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

వైద్యం, విద్య: ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, నిపుణుల కొరతతో ప్రజలు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. అలాగే జిల్లాలో



సాంకేతిక విద్యా సంస్థలైన ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలలు లేకపోవడంతో విద్యార్థులు ఇతర జిల్లాలకు వెళ్లాల్సి వస్తోంది. నాణ్యమైన సాంకేతిక కళాశాలలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి పర్యటన ఈ సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేస్తుందని, జిల్లాను సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించాలని సీపీఎం జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది.

# భక్తిశ్రద్ధలతో వేణుగోపాలస్వామి ఆలయంలో స్నాపన తిరుమంజనం

- నమ్మాళ్వార్ తిరునక్షత్రం సందర్భంగా ఘనంగా విశేష పూజా కార్యక్రమాలు

**చౌదెపల్లి,(మనసులో మాట ):** చౌదెపల్లిలోని రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం శనివారం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. నమ్మాళ్వార్ తిరునక్షత్రం పురస్కరించుకుని, ఆలయంలో స్వామివారికి స్నాపన తిరుమంజనం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వశిష్టాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం నుంచే ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు పాలు, పెరుగు, తేనె, పంచామృతాలతో విశేష అభిషేకాలను శాస్త్రోక్తంగా జరిపారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో, ఆభరణాలతో స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. మంగళవాయిద్యాల నడుమ జరిగిన ఈ తిరుమంజన కార్యక్రమం భక్తులకు కన్నుల పండువగా సాగింది. నమ్మాళ్వార్ తిరునక్షత్ర వేడుకల్లో పాల్గొనేందుకు చౌదెపల్లితో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం "గోవింద నామస్మరణ"తో మార్మోగింది. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. వేడుకలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.



# దగ్ధమైన ఈత వనాల బాధితులకు నష్టపరిహారం అందించాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్
- 18 వేలకు పైగా ఈత చెట్లు దగ్ధం; వందలాది గౌడ కుటుంబాల జీవనాధారం దెబ్బతిన్న వైనం
- తక్షణమే ప్రత్యేక సర్వే నిర్వహించి బాధితులను ఆదుకోవాలని విజ్ఞప్తి



**జగిత్యాల, (మనసులో మాట):** కోరుట్ల నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదాల్లో భారీగా దగ్ధమైన ఈత వనాల సమస్యపై కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గురువారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రమాదాల వల్ల తీవ్రంగా నష్టపోయిన గౌడ కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆయన కోరారు.

### జీవనాధారం కోల్పోయిన వందలాది కుటుంబాలు:

మెట్‌పల్లి, కోరుట్ల, ఇబ్రహీంపట్నం మండలాల్లోని పలు గ్రామాల్లో తీవ్ర ఎండల కారణంగా జరిగిన అగ్నిప్రమాదాల్లో సుమారు 18,100 ఈత చెట్లు దగ్ధమయ్యాయని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనివల్ల వందలాది గౌడ కుటుంబాలు తమ జీవనాధారాన్ని కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని వివరించారు. రెవెన్యూ, ఎక్సైజ్ శాఖల ద్వారా వెంటనే ప్రత్యేక సర్వే నిర్వహించి, నష్టపోయిన బాధితులకు తగిన పరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

### భవిష్యత్తులో అగ్నిప్రమాదాల నివారణకు చర్యలు:

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, ఈత వనాలు అధికంగా ఉన్న గ్రామాల్లో ప్రత్యేకంగా వాటర్ బోర్లు మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. నీటి సౌకర్యం అందుబాటులో ఉంటే, అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు సకాలంలో స్పందించి ఆస్తి నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

### సానుకూలంగా స్పందించిన కలెక్టర్:

ఎమ్మెల్యే వినతిపై కలెక్టర్ సత్యప్రసాద్ సానుకూలంగా స్పందించారు. సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి, నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందే సహాయాన్ని అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గౌడ కుటుంబాలకు అండగా ఉంటామని, బాధితులకు న్యాయం జరిగే వరకు కృషి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ స్పష్టం చేశారు.

# సరస్వతి పుష్కర ముగింపు వేళ.. అధికారులారా అప్రమత్తం

- చివరి రెండు రోజుల్లో భారీగా పెరగనున్న భక్తుల రద్దీ
- ఏర్పాట్లలో నిర్లక్ష్యం వద్దు.. నిరంతరం అందుబాటులో ఉండాలి: కలెక్టర్ రాహుల్ శర్మ







**కాళేశ్వరం,(మనసులో మాట):** సరస్వతి అంత్య పుష్కరాలు ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో, రానున్న రెండు రోజుల్లో భక్తుల రద్దీ భారీగా ఉండే అవకాశం ఉందని, ఈ మేరకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. కాళేశ్వరంలోని త్రివేణి సంగమం వద్ద పుష్కర ఏర్పాట్లపై ఆయన సమీక్ష నిర్వహించారు.

### ప్రత్యేక దృష్టి సారించాల్సిన అంశాలు:

పుష్కర ఘాట్ల వద్దకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా కింది అంశాలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు: పారిశుద్ధ్య & తాగునీరు: భక్తుల సంఖ్య పెరగనున్న నేపథ్యంలో ఘాట్ల వద్ద పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా చేపట్టాలని, భక్తులకు నిరంతరాయంగా తాగునీటిని అందించాలని పంచాయతీరాజ్, మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.

వైద్య సేవలు: ఎండల తీవ్రత దృష్ట్యా భక్తులు వడదెబ్బకు గురికాకుండా, అన్ని పుష్కర ఘాట్ల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, తగిన మందులను అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖకు సూచించారు.

ట్రాఫిక్ నియంత్రణ: వాహనాల రాకపోకలు పెరిగే అవకాశం ఉన్నందున, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా రవాణా, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. వాహనాల పార్కింగ్ స్థలాల వద్ద సిబ్బందిని అదనంగా నియమించాలని తెలిపారు.

### నిరంతరం అందుబాటులో ఉండాలి:

ఎండల తీవ్రత దృష్ట్యా, భక్తులు తెల్లవారుజాము నుంచే త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు ఆచరించి స్వామివారి దర్శనానికి క్యూ కట్టే అవకాశం ఉందని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు తమకు కేటాయించిన విధుల్లో నిరంతరం అందుబాటులో ఉండాలని, ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సురక్షితంగా పుష్కర స్నానాలు, స్వామివారి దర్శనం పూర్తయ్యేలా చూడటమే యంత్రాంగం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# మొక్కజొన్న రైతులకు రూ.5.42 కోట్ల చెల్లింపులు

### జిల్లాలోని 460 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన మార్క్‌ఫెడ్



**భూపాలపల్లి,(మనసులో మాట):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మొక్కజొన్న (మైజ్) పంటను సాగు చేసిన రైతులకు మార్క్‌ఫెడ్ ద్వారా చెల్లింపులు అందాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని వివిధ కొనుగోలు కేంద్రాల ద్వారా మొక్కజొన్నను విక్రయించిన 460 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో మొత్తం రూ.5.42 కోట్ల నగదును జమ చేసినట్లు ఆయన వెల్లడించారు. రైతులు కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే కాకుండా, చెల్లింపులు సకాలంలో అందేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ పేర్కొన్నారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. ఒకవేళ కొనుగోలు ప్రక్రియలో గానీ, చెల్లింపుల విషయంలో గానీ ఏవైనా సమస్యలు ఎదురైతే రైతులు సంబంధిత కొనుగోలు కేంద్రాల అధికారులను వెంటనే సంప్రదించాలని సూచించారు. రైతుల సంక్షేమం కోసం, వారికి ఆర్థిక భరోసా కల్పించడంలో జిల్లా యంత్రాంగం నిరంతరం కట్టుబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# సింగూర్‌లో అత్యవసర పంపింగ్ పనులను వేగవంతం చేయాలి

### జూన్ 1 నుంచి పంపింగ్ ప్రారంభానికి జలమండలి ఎండీ ఆదేశం

**హైదరాబాద్,(మనసులో మాట):** నగర తాగునీటి అవసరాల దృష్ట్యా సింగూర్ రిజర్వాయర్‌లో చేపడుతున్న అత్యవసర పంపింగ్ పనులను జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సమీక్షించారు. సింగూర్‌లో ప్రస్తుతం 5.477 టీఎంసీల నీరు అందుబాటులో ఉండగా, జూన్ 1 నుంచి పాక్షికంగా పంపింగ్ ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పనుల్లో నాణ్యత, భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, ఎటువంటి అంతరాయం లేకుండా నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.



# పత్తి దిగుమతులపై కస్టమ్స్ సుంకాలు పూర్తిగా మినహాయింపు

**దేశీయ టెక్స్టైల్, వస్త్ర పరిశ్రమకు భారీ ఊరట**

**కల్పించిన కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం**

**న్యూఢిల్లీ,(మనసులో మాట):** దేశీయ వస్త్ర (టెక్స్టైల్) పరిశ్రమను అంతర్జాతీయ మార్కెట్‌లో బలోపేతం చేసేందుకు మరియు ముడిసరుకు కొరతను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది. దేశంలో వస్త్ర పరిశ్రమకు అవసరమైన పత్తి లభ్యతను భారీగా పెంచేందుకు వీలుగా.. విదేశాల నుండి దిగుమతి చేసుకునే పత్తిపై విధించే అన్ని రకాల కస్టమ్స్ సుంకాలను (Import Duties) పూర్తిగా మినహాయిస్తూ కేంద్ర ఆర్థిక శాఖ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తాత్కాలిక సుంకాల మినహాయింపు నిబంధనలు రాబోయే 2026 జూన్ 1వ తేదీ నుండి అక్టోబర్ 30వ తేదీ వరకు అమలులోకి వస్తాయని కేంద్రం స్పష్టం చేసింది.

**ఉత్పత్తి వ్యయం తగ్గి.. పరిశ్రమకు ఊరట..**

కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయంతో దేశంలోని టెక్స్టైల్, దుస్తుల తయారీ (గార్మెంట్స్) రంగాల్లో ముడిసరుకు కొరత తీరడమే కాకుండా, భారీగా పెరిగిన కొనుగోలు వ్యయం తగ్గి తయారీదారులకు పెద్ద ఎత్తున ఆర్థిక ఉపశమనం లభించనుంది. దీనివల్ల అంతిమంగా మార్కెట్‌లో దుస్తుల ధరలు తగ్గి సామాన్య వినియోగదారులకు కూడా గణనీయమైన ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది. ఒకవైపు దేశీయ కాటన్ రైతుల ప్రయోజనాలను, మరోవైపు మిల్లుల అవసరాలను సంపూర్ణంగా సమతుల్యం చేస్తూ, కేవలం స్థానిక పత్తి మార్కెట్లోకి వచ్చే లోపు (లీన్ పీరియడ్‌లో) మాత్రమే ఈ తాత్కాలిక మినహాయింపును అమలు చేస్తున్నట్లు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది.

**ఎంఎస్ఎంఈ రంగానికి మరింత ఊతం..**

అంతర్జాతీయంగా పత్తి సరఫరా గొలుసులో మార్పులు వచ్చిన నేపథ్యంలో, ఈ దిగుమతులు సులభతరం కావడం వల్ల భారతీయ మార్కెట్లో పత్తి అందుబాటు మునుపటి కంటే చాలా మెరుగుపడుతుందని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా ఉన్న సూక్ష్మ, చిన్న, మధ్య తరహా వస్త్ర పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) ఉత్పత్తి సామర్థ్యం, మిల్లుల నిర్వహణ వేగం పెరిగేందుకు ఈ నిర్ణయం ఎంతగానో దోహదపడనుంది. కేంద్రం తీసుకున్న ఈ వ్యూహాత్మక చర్య దేశీయ టెక్స్టైల్ పరిశ్రమ అంతర్జాతీయ ఎగుమతుల్లో పోటీ పడేలా చేస్తుందని, తద్వారా రాబోయే రోజుల్లో వస్త్ర ఉత్పత్తి రంగానికి మరియు ఉపాధి కల్పనకు మరింత ఊతమివ్వనుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి అభివృద్ధి పనులపై చర్చ**

**ఖమ్మం,మనసులో మాట:** ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ను సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ శనివారం కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనుల ప్రతిపాదనలను కలెక్టర్‌కు అందజేశారు. అనంతరం నియోజకవర్గంలో సంక్షేమ కార్యక్రమాల అమలు, తీరుపై చర్చించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, వాటిని త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

# మోటార్ సైకిళ్లకు వైద్యం.. రోగులకు తీవ్ర ఇబ్బందులు

- గజ్వేల్ జిల్లా ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద అస్తవ్యస్తంగా ద్విచక్ర వాహనాల పార్కింగ్
- అత్యవసర అంబులెన్స్‌ల రాకపోకలకూ తప్పని తిప్పలు వృద్ధులు, గర్భిణీల అవస్థలు
- ఫిర్యాదులు చేసినా పట్టించుకోని ఆసుపత్రి అధికారులు ప్రత్యేక పార్కింగ్ జోన్ ఏర్పాటు చేయాలని డిమాండ్




**మనసులో మాట, గజ్వేల్:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి (ఏరియా హాస్పిటల్) ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద మోటార్ సైకిళ్లను ఇష్టారాజ్యంగా, అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తుండటంతో చికిత్స నిమిత్తం వచ్చే రోగులు, వారి సహాయకులు తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారు. నిత్యం వందలాది మంది పేద రోగులకు వైద్య సేవలు అందించాల్సిన ఈ ప్రాంగణం.. ప్రస్తుతం ఎలాంటి నిఘా, పర్యవేక్షణ లేకపోవడంతో ప్రైవేట్ ద్విచక్ర వాహనాల అక్రమ పార్కింగ్ స్థలంగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆసుపత్రి ప్రధాన ప్రవేశ ద్వారం (మెయిన్ గేట్) ఎదుటే వాహనాలను అడ్డంగా నిలిపివేయడంతో అత్యవసర పరిస్థితుల్లో వచ్చే బాధితులు లోపలికి వెళ్లేందుకు, వీల్‌చైర్లు, స్ట్రెచర్లపై రోగులను తరలించేందుకు దారి లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా సుదూర గ్రామాలనుంచి వచ్చే వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులతో వచ్చే తల్లులు ఈ మోటార్ సైకిళ్ల రద్దీ మధ్య నుంచి నడవలేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. అత్యవసర ప్రాణ రక్షణ సేవల కోసం సైరన్ వేసుకుంటూ వచ్చే 108 అంబులెన్స్‌లకు సైతం ఈ అస్తవ్యస్త పార్కింగ్ వల్ల లోపలికి రావడానికి కొన్నిసార్లు తీవ్ర అంతరాయం కలుగుతోందని ఆసుపత్రి ముందరి దుకాణదారులు, స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నీడ ప్రాంతాలన్నీ వాహనాలే ఆక్రమణ..**

ఆసుపత్రికి వచ్చే రోగుల బంధువుల వాహనాలతో పాటు, బయటి మార్కెట్ ప్రాంతానికి వచ్చే ఇతర వ్యక్తులు కూడా ఉచిత పార్కింగ్ స్థలమంటూ తమ మోటార్ సైకిళ్లను తెచ్చి ఇక్కడే పార్కింగ్ చేయడం వల్ల పరిస్థితి మరింత దిగజారుతోంది. ఆసుపత్రి ఆవరణలో రోగులు, వారి సహాయకులు ఎండ తీవ్రతకు తలదాచుకునేందుకు ఉన్న నీడ ప్రాంతాలను (చెట్ల కింద) సైతం ఈ ద్విచక్ర వాహనాలే ఆక్రమించాయి. దీంతో రోగులు ఎండలోనే నిల్చోవాల్సిన దారుణ పరిస్థితి నెలకొంది. ఈ ప్రైవేట్ వాహనాల పార్కింగ్ సమస్యపై గతంలో పలుమార్లు రోగులు ఆసుపత్రి ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ.. వారు తాత్కాలిక చర్యలతో సరిపెడుతున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఆసుపత్రి ఆవరణలో ఖాళీగా ఉన్న స్థలంలో ఒక ప్రత్యేక పార్కింగ్ జోన్‌ను గుర్తించి, బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రధాన ద్వారం వద్ద నో-పార్కింగ్ జోన్‌గా ప్రకటించి సెక్యూరిటీ సిబ్బందిని కాపలా ఉంచాలని రోగులు, ప్రజా సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్య అధికారులు తక్షణమే స్పందించి, రోగుల సౌకర్యార్థం పార్కింగ్ వ్యవస్థను క్రమబద్ధీకరించాలని గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# చట్టాలపై యువత పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- సోషల్ మీడియాను విద్యాభివృద్ధి, నైపుణ్యాల పెంపుదల కొరకే సానుకూలంగా ఉపయోగించాలి
- విద్యార్థినులు నిర్భయంగా ప్రశ్నించే సామర్థ్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి
- కలెక్టరేట్‌లో 'స్నేహ' కార్యక్రమం; 33 శాతం రిజర్వేషన్లతో రాజకీయాలపై అవగాహన పెంచుకోవాలని పిలుపు




**మనసులో మాట, జగిత్యాల టౌన్:** ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేకంగా 'స్నేహ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సుకు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. యువత, ముఖ్యంగా బాలికలు తమ హక్కులు, చట్టాలు మరియు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమాజంలో మహిళల భద్రత, గౌరవం, సమాన అవకాశాల కోసం ప్రభుత్వం అనేక చట్టాలు, రక్షణ పథకాలను అమలు చేస్తోందని, వాటిని తెలుసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.

**సోషల్ మీడియాను విద్యాభివృద్ధికి వాడాలి..**

ప్రస్తుత ఆధునిక సమాజంలో సోషల్ మీడియా ప్రభావం విపరీతంగా ఉన్న నేపథ్యంలో యువత, విద్యార్థినులు తమ విద్యాభివృద్ధి, నైపుణ్యాల పెంపుదల మరియు వ్యక్తిత్వ వికాసానికి మాత్రమే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే అసత్య ప్రచారాలు, తప్పుడు సమాచారానికి (ఫేక్ న్యూస్) యువత పూర్తిగా దూరంగా ఉండాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సానుకూల దృక్పథంతో ఉపాధి అవకాశాల కోసం వినియోగించాలని తెలిపారు. విద్యార్థినులు క్లాస్ రూమ్ నుండి సమాజం వరకు నిర్భయంగా ప్రశ్నించే అలవాటును అలవర్చుకోవాలని, ప్రశ్నించడం ద్వారానే సరికొత్త జ్ఞానం పెరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సొంతంగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని చిన్నతనం నుంచే అభివృద్ధి చేసుకోవాలన్నారు.

**రాజకీయాలపై అవగాహన పెంచుకోవాలి..**

సమాజంలో ఇంకా వేరూనుకుని ఉన్న బాల్య వివాహాలు, లింగ వివక్ష, సరికొత్తగా వేధిస్తున్న సైబర్ నేరాలు, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలపై ప్రతి విద్యార్థిని అప్రమత్తంగా ఉండాలన్నారు. చట్టసభల్లో ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్న నేపథ్యంలో యువ బాలికలు గ్రామ స్థాయి నుండి కేంద్ర స్థాయి రాజకీయాల వరకు దేశంలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అసెంబ్లీ, పార్లమెంట్ సమావేశాల్లో ప్రజాప్రతినిధులు మాట్లాడే తీరును, చట్టాల తయారీని నిశితంగా గమనించాలని సూచించారు. సమాజ ప్రగతిలో మహిళల పాత్ర కీలకమని, ప్రతి బాలిక ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్య, ఉపాధి, సేవా రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ ఉన్నత స్థాయి అవగాహన కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (DRDO) అధికారి రఘువరన్, మెప్మా అధికారులు, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# వరి కొయ్యలు కాల్చొద్దు.. భూసారాన్ని కాపాడండి

- కొయ్యలను తగలబెడితే భూమిలో మేలు చేసే సూక్ష్మజీవులు నశించి, దిగుబడులు క్షీణిస్తాయి
- పిడిచెడ్ గ్రామంలో రైతులకు వరి అవశేషాల యాజమాన్యంపై క్షేత్రస్థాయిలో ముమ్మర అవగాహన
- దుక్కిలో ఎస్ఎస్‌పీ వాడితే కొయ్యలు త్వరగా కుళ్లుతాయి
- డీఏపీ ఖర్చు సగం తగ్గుతుందని వెల్లడి



**మనసులో మాట, గజ్వేల్:** యాసంగి వరి కోతలు పూర్తయి తదుపరి సాగుకు భూములను సిద్ధం చేస్తున్న తరుణంలో రైతులు సాంప్రదాయ పద్ధతుల్లో వరి కొయ్యలను కాల్చడం వల్ల భూమి సారవంతత తగ్గడంతో పాటు పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం జరుగుతుందని గజ్వేల్ వ్యవసాయ సహాయ సంచాలకులు (ఏడీఏ) బాబు నాయక్ తెలిపారు. శనివారం గజ్వేల్ మండలంలోని పిడిచెడ్ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు వరి కొయ్యలను కాల్చడం వల్ల కలిగే అనర్థాలు, వాటిని భూమిలోనే కలిపి దున్నడం ద్వారా పొందే దీర్ఘకాలిక ప్రయోజనాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ బాబు నాయక్ మాట్లాడుతూ.. వరి కొయ్యలను పొలాల్లోనే వేసి తగలబెట్టడం వల్ల ఉత్పన్నమయ్యే విపరీతమైన అధిక వేడి కారణంగా భూమి పైపొరల్లో ఉండి పంటలకు రక్షణగా నిలిచే, రైతులకు మేలు చేసే వానపాములు, మిత్ర పురుగులు మరియు వివిధ రకాల సూక్ష్మజీవులు పూర్తిగా నశిస్తాయని హెచ్చరించారు. దీనివల్ల ప్రకృతి సమతుల్యత దెబ్బతిని భూసారం క్రమంగా తగ్గిపోయి రాబోయే రోజుల్లో పంటల దిగుబడులు ఘోరంగా క్షీణించే ప్రమాదం ఉందన్నారు. అంతేకాకుండా కొయ్యలను కాల్చడం వల్ల దట్టమైన పొగ కమ్మేసి వాతావరణ కాలుష్యం పెరగడమే కాకుండా, పంటలకు సహజసిద్ధంగా అందాల్సిన నత్రజని, పొటాష్ వంటి ముఖ్యమైన పోషకాలు గాల్లో కలిసిపోతాయని వివరించారు.

## సేంద్రీయ కర్బనం పెంచే మార్గాలు..

రైతులు ఆధునిక పద్ధతులను అవలంబిస్తూ వరి కొయ్యలను భూమిలోనే కలిపి రోటవేటర్ ద్వారా దున్నడం వల్ల నేలలో సేంద్రీయ కర్బన (ఆర్గానిక్ కార్బన్) శాతం పెరిగి భూమి అత్యంత సారవంతంగా మారుతుందని ఏడీఏ రైతులకు సూచించారు. దుక్కి దున్నే సమయంలో ఎకరాకు సరిపడా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ (యూరియా) ఎరువును చల్లడం ద్వారా వరి అవశేషాలు, గడ్డి చాలా వేగంగా కుళ్లిపోయి మొక్కలకు అవసరమైన పోషకాలుగా రూపాంతరం చెందుతాయన్నారు. ఈ పద్ధతిని పాటిస్తే తదుపరి పంటలో ఖరీదైన డీఏపీ (యూరియా) ఎరువు వినియోగాన్ని సగం వరకు తగ్గించుకుని పెట్టుబడి ఖర్చు ఆదా చేసుకోవచ్చని పేర్కొన్నారు.

అదేవిధంగా వరి వ్యర్థాలను భూమిలో కలపడం వల్ల నేల గుల్లబారి తేమను, నీటిని నిల్వ చేసుకునే సామర్థ్య పెరుగుతుందని, తద్వారా మొక్కల వేర్లు బలంగా పాతుకుని పంటల ఎదుగుదల, దిగుబడులు అద్భుతంగా మెరుగుపడతాయని రైతులకు వివరించారు. ఈ క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) గణేష్, గ్రామ రైతులు పవన్, స్థానిక రైతు ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో అన్నదాతలు పాల్గొన్నారు.

# "పొగాకు వద్దు ఆరోగ్యం ముద్దు" పొగాకు రహిత సమాజమే మన లక్ష్యం!

- నారాయణపేటలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ న్యాయ విజ్ఞాన సదస్సు; జడ్జి అవినాష్ పిలుపు
- సిగరెట్, గుట్కాలతో ప్రాణాంతక క్యాన్సర్లు; ప్యాసివ్ స్మోకర్లకు సైతం సమానమైన ముప్పు
- ఉచిత న్యాయ సహాయం కోసం '15100' నెంబర్‌ను సంప్రదించాలి: లీగల్ ఎయిడ్ కౌన్సెల్ లక్ష్మిపతి గౌడ్




**నారాయణపేట(మనసులోమాట):** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ (RDO) కార్యాలయ ప్రాంగణంలో గల డీఎం,హెచ్ఓ (ఐవీ&ఎూ) ఆఫీస్‌లో శనివారం 'ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం' (మే 31) పురస్కరించుకుని ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ (DLSA), తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు, జిల్లా జూనియర్ సివిల్ జడ్జి అవినాష్ అధ్యక్షతన ఈ అవగాహన కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి అవినాష్ మాట్లాడుతూ.. పొగాకు మహమ్మారి వల్ల కలిగే ప్రాణాంతక అనారోగ్య సమస్యల గురించి ప్రజల్లో ముందస్తు అవగాహన కల్పించడమే ఈ అంతర్జాతీయ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పొగాకు వాడకం అనేది కేవలం ఒక వ్యక్తి శారీరక ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా, వారి కుటుంబాలను కూడా ఆర్థికంగా, మానసికంగా పూర్తిగా చిన్నాభిన్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి సమాజంలో ఎంతోమంది యువకులు చిన్న వయస్సులోనే ఈ వ్యసనాలకు బానిసపడి ప్రాణాలు కోల్పోతున్నారని, మన ఆరోగ్యం, మన కుటుంబాల భద్రత కోసం ప్రతి ఒక్కరు పొగాకుకు దూరంగా ఉండాలని గట్టిగా నిర్ణయించుకోవాలని పిలుపునిచ్చారు.

## ఏ రూపంలో తీసుకున్నా ప్రాణాంతకమే..

పొగాకును ఏ రూపంలో తీసుకున్నా – సిగరెట్లు, బీడీలు, గుట్కా, ఖైనీ, జర్దా లేదా నమిలే పొగాకు – అది కచ్చితంగా ప్రాణాలకు హానికరమేనని జడ్జి స్పష్టం చేశారు. పొగాకులో ఉండే 'నికోటిన్' అనే అత్యంత ప్రమాదకరమైన విష పదార్థం మనిషిని చాలా త్వరగా వ్యసనపరుడిగా (అడిక్ట్) మారుస్తుందన్నారు. దీనివల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్, నోరు మరియు గొంతు క్యాన్సర్, గుండెపోటు (హార్ట్ ఎటాక్), పక్షవాతం వంటి తీవ్రమైన వ్యాధులు వస్తాయని హెచ్చరించారు. అంతేకాకుండా, ధూమపానం (స్మోకింగ్) చేసేవారికే కాకుండా, ఆ ప్రమాదకరమైన పొగను పీల్చే చుట్టుపక్కల ఉండే అమాయక ప్రజలకు, కుటుంబ సభ్యులకు (Passive smokers) కూడా సమానమైన ఆరోగ్య ముప్పు పొంచి ఉందన్నారు.

## బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థను రూపుమాపాలి..

ఈ సదస్సులో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ.. సమాజంలో ఇంకా కొనసాగుతున్న బాల్య వివాహాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలని, బాలకార్మిక వ్యవస్థను మూలాల నుండి రూపుమాపాలని పిలుపునిచ్చారు. చట్టాలపై పేదలు అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా నిరుపేదలు ఎవరైనా సరే టోల్ ఫ్రీ నెంబర్ '15100' కి కాల్ చేసి ఉచితంగా చట్టపరమైన న్యాయ సహాయాన్ని, సలహాలను పొందవచ్చని వెల్లడించారు. ఈ జిల్లా స్థాయి న్యాయ విజ్ఞాన సదస్సులో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎం&హెచ్ఓ) డాక్టర్ జయచంద్ర మోహన్, డిప్యూటీ డీఎంఓ డాక్టర్ లక్ష్మీకాంత్, డాక్టర్ జాం రాజు, ఏఎస్ఐ ఆంజనేయులు, సీనియర్ న్యాయవాది రఘువీర్, పారా లీగల్ వాలంటీర్లు, పెద్ద సంఖ్యలో ఆశా (ఆశా) కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థిని భవితకు అండగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**స్కూల్ ఫీజు రూ. 60 వేలు చెల్లింపు.. తక్షణ అవసరాల కోసం అదనంగా రూ. 20 వేల ఆర్థిక సాయం**



**హైదరాబాద్,(మనసులో మాట) :** రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకుంటూ మానవతా హృదయంతో స్పందించారు. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 600 మార్కులకు గాను 582 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచిన భవిత అనే ప్రతిభావంతురాలైన విద్యార్థిని, కుటుంబ ఆర్థిక ఇబ్బందుల కారణంగా పాత ఫీజు బకాయిలు చెల్లించలేక, పాఠశాల నుండి తన ఒరిజినల్ సర్టిఫికెట్లు పొందలేకపోతున్న విషయం సోషల్ మీడియా వేదికగా మంత్రి దృష్టికి వచ్చింది. దీనిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెంటనే స్పందించి, ఆ విద్యార్థిని పూర్తి వివరాలు సేకరించారు. అనంతరం సదరు పాఠశాల ప్రిన్సిపల్‌తో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫీజు వివరాలు అడిగి తెలుసుకున్నారు. శనివారం విద్యార్థిని భవితను, ఆమె కుటుంబ సభ్యులను హైదరాబాద్‌లోని తన మినిస్టర్స్ క్వార్టర్స్ నివాసానికి పిలిపించుకుని, ఆమె విద్యాభ్యాసం, భవిష్యత్తు లక్ష్యాలు మరియు కుటుంబ ఆర్థిక పరిస్థితుల గురించి ఎంతో ఆప్యాయంగా ఆరా తీశారు.

## సర్టిఫికెట్లు ఇప్పించి.. పైచదువులకు భరోసా..

ఇటీవల జరిగిన పాలీసెట్ పరీక్షలో సైతం భవిత రాష్ట్ర స్థాయిలో 634వ అత్యుత్తమ ర్యాంకు సాధించి, ఉన్నత చదువులు చదవాలనే బలమైన ఆకాంక్షను మంత్రి వద్ద వ్యక్తం చేసింది. దాంతో మంత్రి కోమటిరెడ్డి తక్షణమే స్పందించి, ఆమె చదివిన స్కూల్‌కు బకాయి ఉన్న రూ. 60 వేల ఫీజు మొత్తాన్ని స్వయంగా చెల్లించి, ఆమెకు రావాల్సిన సర్టిఫికెట్లను సగర్వంగా అందజేశారు. దీనితో పాటు ఆమె తదుపరి కాలేజీ అడ్మిషన్లు, ఇతర తక్షణ అవసరాల నిమిత్తం అదనంగా రూ. 20 వేల నగదు ఆర్థిక సహాయాన్ని చేతికి అందించారు. భవిష్యత్తులో భవిత ఉన్నత చదువులకు పూర్తి బాధ్యత వహిస్తానని, అవసరమైతే ల్యాప్‌టాప్ సహా ఇతర సాంకేతిక సాయాల కోసం ఎప్పుడైనా తనను నేరుగా సంప్రదించవచ్చని కొండంత అండగా నిలిచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతిభ ఉండి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులను ప్రోత్సహించడం, ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం సమాజంలో ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని, మానవత్వంతో చేసే సేవే నిజమైన దైవత్వమని పేర్కొన్నారు. మంత్రి ప్రత్యేక చొరవతో తమ పెద్ద సమస్య చిటికెలో పరిష్కారమైందని, తమకు దేవుడిలా అండగా నిలిచిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన ఈ మహోపకారాన్ని జీవితాంతం మర్చిపోలేమని విద్యార్థిని భవిత, ఆమె తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమవుతూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పట్టణ పేదలకు సీఎం రేవంత్ రెడ్డి కానుకగా ఇందిరమ్మ ఇళ్లు

**ప్రతి నియోజకవర్గమే యూనిట్‌గా నివసించే ప్రాంతాల్లోనే నిర్మాణం; మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**



**హైదరాబాద్,(మనసులో మాట):** పట్టణ ప్రాంతాల్లో నివసించే నిరుపేదల జీవనోపాధికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా, వారు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాల పరిధిలోనే అన్ని వసతులతో కూడిన అధునాతన ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లో రూపుదిద్దుకోనున్న 'ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సముదాయం' (సమీకృత భవనం) నిర్మాణానికి శనివారం మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్‌లతో కలిసి ఆయన ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. పట్టణ పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు తొలి విడతగా లక్ష ఇందిరమ్మ ఇళ్లకు త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేస్తామన్నారు. ఈ నిర్మాణాలను కేవలం ఏడాది కాల పరిమితిలోనే పూర్తి చేసేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని, ఆ తర్వాత మలి విడతలో మరో లక్ష ఇళ్ల నిర్మాణం చేపడతామని వివరించారు. గత ప్రభుత్వంలా పేద ప్రజలను వారుండే ప్రాంతాలకు 30 నుండి 40 కిలోమీటర్ల దూరంలో తీసుకెళ్లి పడేయకుండా, ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని అదే పరిధిలో ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాని గుమ్మం వద్దకే చేరాలన్నదే తమ లక్ష్యమన్నారు.

**కార్పొరేట్ తరహాలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు..**

స్టాంపులు, రిజిస్ట్రేషన్, సర్వే తదితర కీలక శాఖల సేవలను ప్రజలకు ఒకే చోట, సులభంగా అందించేందుకే ఈ సమీకృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి వివరించారు. మూడు కార్పొరేషన్ల పరిధిలోని 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో అత్యాధునికంగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. బంజారాహిల్స్‌లో ఫీనిక్స్ సంస్థ సామాజిక బాధ్యత (CSR) కింద 30 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ అద్భుత భవనాన్ని నిర్మిస్తోందని తెలిపారు. ఈ నూతన భవనంలో ఎస్.ఆర్. నగర్, బంజారాహిల్స్, గోల్కొండ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులతో పాటు డీఐజీ కార్యాలయం, రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్-గోల్కొండ ఆఫీసులు ఏర్పాటు కానున్నాయి. అలాగే ఈ ఆవరణలో స్థానిక ముస్లిం సోదరులు ఏటా రెండుసార్లు పవిత్ర నమాజ్ నిర్వహించుకునేందుకు వీలుగా తగిన స్థలాన్ని కేటాయించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ ఉన్నత స్థాయి శంకుస్థాపన కార్యక్రమానికి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అధ్యక్షత వహించగా, సికింద్రాబాద్ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే నవీన్ యాదవ్, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు మరియు రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో పోలీసుల మెగా స్పెషల్ డ్రైవ్





- గంజాయి, భారీగా మద్యం సీజ్
- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్ ఆదేశాలతో రంగంలోకి దిగిన డీఎస్పీ అంజయ్య, పోలీస్ బలగాలు
- ఇందిరానగర్‌లో ఇల్లాళ్ల ఇళ్లపై దాడులు; 55 బీర్లు, 43 క్వాటర్ల రికవరీ.. పాత నేరస్థుడు అరెస్ట్
- తప్పిపోయిన పెద్దేముల్ బాలుడిని రక్షించి సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించిన ఖాకీలు

**వికారాబాద్ (మనసులోమాట):** వికారాబాద్ జిల్లా కేంద్రంలో నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల నిర్మూలన మరియు శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీస్ యంత్రాంగం ఒక్కసారిగా కదిలింది. వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్ (IPS) గారి కఠిన ఆదేశాల మేరకు శనివారం వికారాబాద్ డీఎస్పీ అంజయ్య స్వయంగా రంగంలోకి దిగి పట్టణ వ్యాప్తంగా భారీ ప్రత్యేక తనిఖీలు (రాజూవఙఖుత్రీ ణతీఱజవ) నిర్వహించారు. ఈ మెరుపు దాడుల్లో గంజాయి ముఠాలు, అక్రమ మద్యం బెల్ట్ షాపు నిర్వాహకులకు పోలీసులు గట్టి షాక్ ఇచ్చారు.

**గంజాయి స్వాధీనం.. ఇందిరానగర్‌లో మద్యం పట్టివేత..**

ఈ ప్రత్యేక తనిఖీల్లో భాగంగా వికారాబాద్ పట్టణంలోని ఒక నిర్మానుష్య ప్రదేశంలో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి సేవిస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతని వద్ద నుండి సుమారు 2 గ్రాముల నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. అదేవిధంగా, పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో కొందరు యువకులు ఒక ఇంటి ముందు గుమిగూడి బహిరంగంగా మద్యం సేవిస్తుండగా బ్లూకోల్ట్స్ సిబ్బంది గమనించారు. వెంటనే సదరు ఇల్లాన్ని, పరిసరాలను క్షుణ్ణంగా సోదా చేయగా అక్కడ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా విక్రయించడానికి నిల్వ ఉంచిన 55 బీర్ బాటిళ్లు, 43 క్వాటర్ల మద్యం సీసాలను పోలీసులు గుర్తించి, వాటిని తక్షణమే సీజ్ చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న పలు లాడ్జీలను, హోటళ్లను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. దొంగతనం కేసుల్లో ఉన్న ఒక పాత నేరస్థుడిని పాపిలోన్ డివిజన్ బృందంతో కలిసి రైల్వే స్టేషన్ వద్ద గుర్తించి చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు.

**బాలుడిని కాపాడిన డీఎస్పీ అంజయ్య..**

ఈ తనిఖీల క్రమంలో రైల్వే స్టేషన్ పరిసరాల్లో భయపడుతూ, అనుమానాస్పదంగా తిరుగుతున్న 15 సంవత్సరాల ఒక మైనర్ బాలుడిని పోలీసులు గుర్తించారు. డీఎస్పీ అంజయ్య సమక్షంలో ఆ బాలుడిని ప్రేమగా విచారించగా.. అతని పేరు శ్రీకాంత్ అని, పెద్దేముల్ మండలం రుక్మాపూర్ నివాసి అని తెలిసింది. ఇంట్లో తల్లిదండ్రులతో గొడవపడి ఎవరికీ చెప్పకుండా పారిపోయి వచ్చినట్లు బాలుడు ఒప్పుకున్నాడు. డీఎస్పీ అంజయ్య తక్షణమే మానవత్వంతో స్పందించి బాలుడి తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి కౌన్సెలింగ్ ఇచ్చారు. స్టేషన్‌కు రప్పించి బాలుడిని సురక్షితంగా వారి చెంతకు అప్పగించారు. కుమారుడిని చూసుకున్న తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమవుతూ వికారాబాద్ పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పట్టుబడిన నిందితులందరిపై సమగ్ర విచారణ జరుపుతున్నామని, వికారాబాద్‌లో గంజాయి, అక్రమ మద్యం అమ్మితే చట్టప్రకారం పీడీ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ అంజయ్య స్పష్టం చేశారు. ఈ మెగా డ్రైవ్‌లో వికారాబాద్ ఎస్‌హెచ్‌ఓ (SHO) రఘు కుమార్, క్విక్ రెస్పాన్స్ టీమ్ (QRT) బృందం, వికారాబాద్ క్రైమ్ టీమ్, బ్లూకోల్ట్స్ (BC) సిబ్బంది మరియు స్టేషన్ సిబ్బంది సంయుక్తంగా పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

- జూన్ 1న కొరారి కొత్తగూడకు ముఖ్యమంత్రి, మంత్రుల రాక; అదనపు కలెక్టర్లతో కలిసి ఏర్పాట్ల పరిశీలన
- సీఎం చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం; గ్రామస్తులతో సహ పంక్తి భోజనం, ముఖాముఖి
- హెలిప్యాడ్, సభాప్రాంగణం వద్ద నిరంతర విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్య పనులపై అధికారులకు ఆదేశాలు

**ఆసిఫాబాద్, (మనసులోమాట):** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ఎలాంటి లోటుపాట్లు లేకుండా అత్యంత పకడ్బందీగా చేపట్టాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. రాబోయే జూన్ 1వ తేదీన జిల్లాలోని కెరమెరి మండలం కొరారి కొత్తగూడ గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు మరియు రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు విచ్చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో శనివారం జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి (ఆర్డీఓ) లోకేశ్వర్ రావు, గృహ నిర్మాణ శాఖ పి.డి. ప్రకాష్ రావులతో కలిసి కలెక్టర్ పర్యటన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం కానున్న అధునాతన ఇందిరమ్మ ఇళ్లను ఆమె నిశితంగా వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. హరిత మాట్లాడుతూ.. సీఎం ప్రారంభించబోయే ఇందిరమ్మ ఇళ్లను సాంప్రదాయ పద్ధతిలో చక్కగా అలంకరించాలని సూచించారు. ముఖ్యమంత్రి గారు స్వయంగా గ్రామస్తులతో కలిసి సహ పంక్తి భోజనం చేయనున్నారని, అలాగే లబ్ధిదారులతో నేరుగా ముఖాముఖి (ఆత్మీయ సమ్మేళనం) కార్యక్రమం ఉన్నందున సమావేశ వేదిక వద్ద పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ నిర్మించే స్థలం నుండి గ్రామంలోకి వచ్చే ప్రధాన రహదారి పొడవునా ఆకర్షణీయమైన స్వాగత తోరణాలు ఏర్పాటు చేయాలన్నారు. పర్యటన ముగిసేవరకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని, తాగునీటికి ఎలాంటి



ఇబ్బందులు లేకుండా వాటర్ ట్యాంకర్లను సిద్ధం చేయాలని, పారిశుద్ధ్య (క్లీనింగ్) పనులను ఎప్పటికప్పుడు ముమ్మరంగా చేపట్టాలని స్పష్టం చేశారు. మన జిల్లాకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రికి, మంత్రులకు ఘనంగా, చిరస్మరణీయంగా స్వాగతం పలికేలా ప్రతి ఒక్క అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ ఉన్నత స్థాయి క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో కెరమెరి తహసీల్దార్, ఎంపీడీఓ, గృహనిర్మాణ శాఖ ఈఈ, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో రిటైర్డ్ సిబ్బంది అందించిన సేవలు అభినందనీయం

- ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్
- ధన్వాడ ఏఎస్సై సమద్, నర్వ హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయుల పదవీ విరమణ; ఎస్పీ కార్యాలయంలో ఘన సన్మానం
- శేష జీవితం కుటుంబ సభ్యులతో హాయిగా గడపాలి; రిటైర్డ్ ఉద్యోగులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది
- రిటైర్మెంట్ బెనిఫిట్స్ తక్షణమే అందజేయాలని కార్యాలయ సూపరింటెండెంట్‌కు ఎస్పీ కఠిన ఆదేశాలు



నారాయణపేట(మనసులో మాట): పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం పాటు ప్రజలకు సేవలందించి, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు ఎంతో అభినందనీయమని నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ (IPS) కొనియాడారు. ధన్వాడ పోలీస్ స్టేషన్‌లో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఎస్సై)గా విధులు నిర్వర్తించి నేడు పదవీ విరమణ పొందిన ఎం.ఏ. సమద్, అలాగే నర్వ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా (హెచ్‌సీ) విధులు నిర్వర్తించి శనివారం పదవీ విరమణ పొందుతున్న కె. ఆంజనేయులుల వీడ్కోలు సమావేశం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో (ఎస్పీ ఆఫీస్) ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ముఖ్య అతిథిగా హాజరై, పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు అందజేశారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర..

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగ నిర్వహణలో ప్రతి ఒక్కరికీ పదవీ విరమణ అనేది ఒక తప్పనిసరి మరియు సహజమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. కానిస్టేబుల్ (పీసీ) స్థాయి నుంచి అంకితభావంతో పనిచేస్తూ, నేడు ఉన్నత స్థాయిలో రిటైర్ అవుతున్న 1984 బ్యాచ్‌కు చెందిన ఏఎస్సై ఎం.ఏ. సమద్, 1992 బ్యాచ్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ కె. ఆంజనేయులుల సేవలను శాఖ ఎప్పటికీ మరువదన్నారు. ఉమ్మడి జిల్లా కాలం నుండి నారాయణపేట పరిధిలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాల అదుపులో వారు పోషించిన పాత్రను ఎస్పీ ప్రత్యేకంగా ప్రశంసించారు. పదవీ విరమణ అనంతరం వారి శేష జీవితం కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో, ప్రశాంతంగా సాగాలని, వయస్సు రీత్యా ఆరోగ్యాన్ని ఎంతో జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.

## ఆర్థిక ప్రయోజనాలు త్వరగా అందాలి..

రిటైర్ అయిన సిబ్బందికి ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ నుండి రావలసిన అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలను (రిటైర్మెంట్ బెనిఫిట్స్) ఎలాంటి ఆలస్యం లేకుండా తక్షణమే అందేలా తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆఫీస్ సూపరింటెండెంట్‌ను ఆయన ఆదేశించారు. పదవీ విరమణ తర్వాత భవిష్యత్తులో కుటుంబానికి గానీ, వ్యక్తిగతంగా గానీ ఏవైనా ఇబ్బందులు ఎదురైతే పోలీస్ శాఖ పూర్తి అండగా ఉంటుందని, ఏ అవసరమున్నా నేరుగా తనను సంప్రదించవచ్చని అధికారులకు ఎస్పీ గట్టి భరోసా ఇచ్చారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో నారాయణపేట డీఎస్పీ మహేష్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు (సీఐ) శివశంకర్, రామ్ లాల్, సబ్ ఇన్‌స్పెక్టర్లు (ఎస్సై) నరేష్, రమేష్, వెంకటేష్ గౌడ్, డీపీఓ సిబ్బంది, రిటైర్డ్ అధికారుల కుటుంబ సభ్యులు మరియు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నిరుద్యోగ హామీలపై రాహుల్‌ను నిలదీయాలి

- 'యూత్ డిక్లరేషన్' పేరిట నిరుద్యోగ యువతను మోసం చేసిన కాంగ్రెస్; ముషీరాబాద్ బీఆర్ఎస్ సభలో ధ్వజం
- కొత్త ఉద్యోగాలు ఇవ్వకుండా గత ప్రభుత్వ నియామకాలనే తమ ఖాతాలో వేసుకుంటున్నారని విమర్శ

హైదరాబాద్,(మనసులో మాట): 'యూత్ డిక్లరేషన్' పేరిట తెలంగాణలోని నిరుద్యోగ యువతను కాంగ్రెస్ పార్టీ నమ్మించి ఘోరంగా మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్ హామీలపై రాష్ట్రానికి వస్తున్న రాహుల్ గాంధీని నిరుద్యోగ యువత నిలదీసి ప్రశ్నించాలని ఆయన పిలుపునిచ్చారు. ముషీరాబాద్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగ నియామకాలనే పూర్తి చేసి, వాటిని తామే ఇచ్చామంటూ డబ్బా కొట్టుకుంటూ తమ ఘనతగా చెప్పుకుంటోందని విమర్శించారు. ఎన్నికల వేళ యువతకు అండగా ఉంటానని ప్రగల్భాలు పలికిన రాహుల్ గాంధీ, ఇప్పుడు ఇచ్చిన హామీల అమలుపై మొహం చాటేశారని దుయ్యబట్టారు.

## ఓటర్ల నమోదుపై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి..

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై బీఆర్ఎస్ కార్యకర్తలు, బూత్ లెవెల్ అసిస్టెంట్లు (బీఎల్ఏ) అత్యంత అప్రమత్తంగా ఉండాలని కేటీఆర్ సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్క ఓటును కాపాడేలా బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. అధికార కాంగ్రెస్, బీజేపీలు డబుల్ ఓట్లు, దొంగ ఓట్లను అక్రమంగా నమోదు చేసే అవకాశముందని, అదే సమయంలో బీఆర్ఎస్ మద్దతుదారుల ఓట్లను జాబితా నుండి తొలగించే కుట్రలు జరుగుతున్నాయని, వాటిపై జాగ్రత్తగా ఉండాలన్నారు. హైదరాబాద్ నగర ప్రజలు ఎప్పుడూ బీఆర్ఎస్‌కు అండగా ఉన్నారని, నగర ఊహించని అభివృద్ధి తమ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఫ్లైఓవర్లు, డబుల్ బెడ్రూం ఇండ్లు, సిగ్నల్ ఫ్రీ రోడ్లు నిర్మించిన బీఆర్ఎస్ మార్కు అభివృద్ధికి భిన్నంగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరిట కేవలం కూల్చివేతలకే పరిమితమైందని ఆరోపించారు. వచ్చే నెల జూన్ నుంచి పార్టీ సభ్యత్వ నమోదును పూర్తిగా డిజిటల్ విధానంలో చేపడతామని, బూత్ స్థాయిలో కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని కేటీఆర్ ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ సమావేశంలో ముషీరాబాద్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.



# టీజేఎఫ్ రజతోత్సవ ముగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**మే 31న హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లాల్లో వేడుకలు; అమరవీరుల స్థూపాల వద్ద కొవ్వొత్తుల ప్రదర్శనకు పిలుపు**

హైదరాబాద్,మనసులో మాట : "తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు" అనే నినాదంతో ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) రజతోత్సవ ముగింపు కార్యక్రమాన్ని మే 31వ తేదీ ఆదివారం నాడు హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కేంద్రాల్లో అత్యంత ఘనంగా నిర్వహించాలని టీజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద, అలాగే అన్ని జిల్లాల కేంద్రాల్లోని అమరవీరుల స్థూపాల వద్ద జర్నలిస్టులంతా ఏకమై కొవ్వొత్తులు వెలిగించి అమరుల త్యాగాలను ఘనంగా స్మరించుకోవాలని ఆయన కోరారు. స్వరాష్ట్ర సాధన కోసం నాడు కలం పట్టిన జర్నలిస్టులు.. నేడు నూతన తెలంగాణ పునర్నిర్మాణంలో సైతం బాధ్యతాయుతమైన పాత్ర పోషిస్తూ మళ్లీ పునరంకితం అవుతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు.

## 25 ఏళ్ల కలం యోధుల ప్రస్థానం..

2001 మే 31వ తేదీన కేవలం పది మందితో ప్రత్యేక స్వరాష్ట్ర ఆకాంక్ష కోసం కలం యోధులుగా ప్రారంభమైన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం, నేటితో విజయవంతంగా 25 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని రజతోత్సవ వేడుకలకు చేరుకుందని అల్లం నారాయణ తెలిపారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో వేలాది మంది జర్నలిస్టులను ఒకే వేదికపైకి తెచ్చి, ఉద్యమంలో టీజేఎఫ్ అత్యంత కీలకమైన పాత్ర పోషించిందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టుల సంక్షేమంతో పాటు సరికొత్త భవిష్యత్తులో ఈ ఫోరం మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ చారిత్రాత్మక రజతోత్సవ ముగింపు వేడుకల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అల్లం నారాయణ కోరారు.

# బాధితులను కాపాడితే రూ. 25 వేల బహుమతి కలెక్టర్

**'రహదారి వీరులు' పథకంపై కామారెడ్డిలో సమీక్ష**

కామారెడ్డి,(మనసులో మాట): రహదారి ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడే 'రహదారి వీరులు' (రహవీర్) పథకాన్ని జిల్లాలో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే ప్రజలు స్పందించి బాధితులకు సహాయం చేయాలని, సకాలంలో ప్రాణాలు కాపాడిన వారికి ప్రభుత్వం తరఫున రూ. 25 వేల నగదు బహుమతి అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ పథకం పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన.. ఎస్పీ, రవాణా అధికారి, డీఎంహెచ్ఓ సభ్యులుగా 'డిస్ట్రిక్ట్ అప్రిసియేషన్ కమిటీ'ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రమాదాల నివారణకు ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.



# విదేశీ విద్యకు చీఫ్ మినిస్టర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్

**జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.ఏ. రషీద్!**

**జూన్ 1 నుండి 30 వరకు ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం; ఎంపికైన విద్యార్థులకు రూ. 20 లక్షల ఆర్థిక సాయం**

**నారాయణపేట,మనసులో మాట :** అర్హులైన మైనారిటీ విద్యార్థుల విదేశీ ఉన్నత విద్య కోసం తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న 'చీఫ్ మినిస్టర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్' పథకం (CMOSS) ఫాల్/స్ప్రింగ్ సీజన్-2026 కింద ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నారాయణపేట జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎం.ఏ. రషీద్ శనివారం ఒక ప్రెస్ నోట్‌లో తెలిపారు. విదేశాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ), పీహెచ్‌డీ చదవాలనుకునే ముస్లిం, క్రైస్తవ, సిక్కు, జైన, బౌద్ధ, పార్సీ విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అమెరికా, యూకే, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, దక్షిణ కొరియా, జపాన్, ఫ్రాన్స్, న్యూజిలాండ్ వంటి గుర్తింపు పొందిన విదేశీ విశ్వవిద్యాలయాలలో ఈ ఏడాది జనవరి 1 నుండి జూన్ 30 లోపు ప్రవేశం పొంది, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత సాధించిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ (www.telanganaepass.cgg.gov.in) ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తులకు జూన్ 30వ తేదీ సాయంత్రం 5.00 గంటల వరకు గడువు ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం దరఖాస్తు హార్డ్ కాపీతో పాటు అవసరమైన అన్ని ధృవీకరణ పత్రాలను జూలై 31వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు నారాయణపేట కలెక్టరేట్ కాంప్లెక్స్‌లోని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.

# 'ఆటా' తెలుగు మహాసభలకు రావాలని కేటీఆర్‌కు ఆహ్వానం

**జూలై 31 నుండి అమెరికాలోని మేరీల్యాండ్‌లో 19వ మహాసభలు; సానుకూలంగా స్పందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్**

**హైదరాబాద్ (మనసులో మాట):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) ప్రతినిధి బృందం శనివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ ఏడాది జూలై 31, ఆగస్టు 1, 2 తేదీల్లో అమెరికాలోని మేరీల్యాండ్ రాష్ట్రంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్న 19వ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ ప్రతినిధులు ఆయనకు అధికారిక ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా 'ఆటా' అధ్యక్షుడు జయంత్ చల్ల, ఆటా కాన్ఫరెన్స్ నేషనల్ కోఆర్డినేటర్ శరత్ వేముల కలిసి.. మేరీల్యాండ్ మహాసభల సందర్భంగా నిర్వహించబోయే వివిధ సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలను కేటీఆర్‌కు వివరంగా వివరించారు. అలాగే ప్రస్తుతం అమెరికాలో నివసిస్తున్న ప్రవాస భారతీయుల (ఎన్నారైల) పరిస్థితులు, తాజా అంతర్జాతీయ రాజకీయ పరిణామాలు, తెలుగు సమాజం సాధిస్తున్న ప్రగతిపై ఈ సమావేశంలో ఆసక్తికరమైన చర్చ జరిగింది. ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ మహాసభలకు హాజరయ్యేందుకు కేటీఆర్ సానుకూలంగా స్పందించారని, ఇందుకు సంబంధించిన ప్రయాణ ప్రణాళికను త్వరలోనే ఖరారు చేయనున్నట్లు ఆటా ప్రతినిధులు వెల్లడించారు. ఈ సమావేశంలో ఆటా కాన్ఫరెన్స్ కోఆర్డినేటర్ తిరుమల రెడ్డి, ఈశ్వర్ రెడ్డి మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సీబీఎస్ఈ మార్కుల గందరగోళంపై కేంద్రం సమాధానం చెప్పాలి

- 12వ తరగతి ఫలితాల అవకతవకలపై పోరాడుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూర్తి మద్దతు
- నాడు తెలంగాణ ఇంటర్‌లో ముంచిన 'గ్లోబరెనా' సంస్థకే.. నేడు సీబీఎస్ఈ కీలక బాధ్యతలు అప్పగించడంపై ఆశ్చర్యం



**హైదరాబాద్,(మనసులో మాట):** సీబీఎస్ఈ 12వ తరగతి ఫలితాల వివాదంపై న్యాయం కోసం పోరాడుతున్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) తన పూర్తి మద్దతు ప్రకటించారు. మార్కుల కేటాయింపులో జరిగిన తీవ్ర అవకతవకలపై విద్యార్థులు, తల్లిదండ్రులు పారదర్శకత కోరే పూర్తి హక్కును కలిగి ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం సీబీఎస్ఈ మార్కుల వివాదంలో ప్రధాన కేంద్రంగా నిలిచిన 'గ్లోబరెనా' సంస్థే, గత 2019లో తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల గందరగోళానికి కూడా కారణమైన సంస్థ అని గుర్తుచేశారు. అప్పట్లో తెలంగాణలో ఫలితాల తారుమారుతో విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురైనప్పుడు.. బీఆర్ఎస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి ముగ్గురు సభ్యులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిందని తెలిపారు. ఆ కమిటీ నివేదిక ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, సదరు గ్లోబరెనా సంస్థపై న్యాయపరమైన కఠిన చర్యలు కూడా చేపట్టామని వివరించారు.

### లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో..

అలాంటి నల్లని చరిత్ర (బ్లాక్‌లిస్ట్) ఉన్న సంస్థకు, కేంద్ర ప్రభుత్వం మళ్లీ సీబీఎస్ఈ లాంటి దేశంలోనే అత్యంత కీలకమైన విద్యా బోర్డు పరీక్షల బాధ్యతలను ఎలా అప్పగిస్తుందని కేటీఆర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. నిబంధనలను సైతం తుంగలో తొక్కి, రూల్స్ సవరించి మరీ ఆ సంస్థకు అనుకూలంగా కేంద్ర పెద్దలు వ్యవహరించినట్లు స్పష్టంగా కనిపిస్తోందని తీవ్రంగా ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిర్వాకం వల్ల నేడు దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ఘోరంగా ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం, కేంద్ర విద్యాశాఖ తక్షణమే దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. విద్యార్థుల నుండి వచ్చిన ఫిర్యాదులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించి, జరిగిన తప్పిదాలను వెంటనే సరిదిద్దాలని కోరారు. ఈ గందరగోళానికి కారణమైన బోర్డు అధికారులపై, సదరు ప్రైవేట్ సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దేశ భవిష్యత్తు అయిన విద్యార్థులకు పూర్తి న్యాయం, పరీక్షల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం కల్పించాల్సిన కనీస బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని కేటీఆర్ స్పష్టం చేశారు.

# విద్య, వైద్య రంగాల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులు వినియోగించాలి

- కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులను ప్రజా అవసరాలకు అనుగుణంగా పారదర్శకంగా ఖర్చు చేయాలి
- ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీలు, ఆసుపత్రులలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయం; కలెక్టరేట్ సమీక్షలో ఆదేశం





**సంగారెడ్డి,(మనసులో మాట):** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులను ప్రజా అవసరాలకు అనుగుణంగా అత్యంత పారదర్శకంగా వినియోగించి, సామాజిక అభివృద్ధికి తోడ్పడే విధంగా పక్కా చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. శనివారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, వివిధ పరిశ్రమలు మరియు కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో నిర్వహించిన సీఎస్ఆర్ నిధుల ప్రత్యేక సమీక్షా సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా ప్రసంగించారు. జిల్లాకు వివిధ పరిశ్రమల నుంచి వచ్చిన సీఎస్ఆర్ నిధులు, వాటి వినియోగం మరియు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నూతన ప్రతిపాదనలపై ఆయన క్షేత్రస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. జిల్లాలో విద్య, వైద్యం, తాగునీరు, పారిశుధ్యం, మహిళా సాధికారత, నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్‌మెంట్) రంగాలకు సీఎస్ఆర్ నిధులను మొదటి ప్రాధాన్యతతో కేటాయించాలని సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ వైద్య సంస్థలలో మౌలిక సదుపాయాల కల్పనకు ఈ నిధులను విస్తృతంగా వినియోగించాలన్నారు.

### పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన..

ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థినులకు ప్రత్యేక మరుగుదొడ్లు, పాఠశాలల చుట్టూ ప్రహరీ గోడలు, కిచెన్ షెడ్లు, డైనింగ్ హాల్లు, వసతి గృహాలు (హాస్టల్స్), అదనపు తరగతి గదుల నిర్మాణం, బెంచీలు-ఫర్నిచర్, తాగునీటి సౌకర్యాలు మరియు పారిశుధ్య వసతుల కల్పనకు సీఎస్ఆర్ నిధులను ప్రాధాన్యత క్రమంలో ఖర్చు చేయాలని మంత్రి పేర్కొన్నారు. సీఎస్ఆర్ నిధుల ప్రతిపాదనల అమలు, గ్రౌండింగ్ మరియు పనుల పురోగతిపై జిల్లా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టి, అన్ని పనులను నిర్ణీత గడువులోగా సకాలంలో పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. స్థానిక పరిశ్రమలు కేవలం లాభాపేక్షే కాకుండా సామాజిక అభివృద్ధిలో చురుకైన భాగస్వాములై, ఇక్కడి ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు తోడ్పడాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ (సంగీత), పాండు, ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు వివిధ పరిశ్రమలు, ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి

- మహిళా వారోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్‌లో కిశోర బాలికలతో 'మాక్ పార్లమెంట్' నిర్వహణ
- స్పీకర్, సీఎం, మంత్రులు, ప్రతిపక్ష పాత్రల్లో అద్భుతంగా రాణించి చట్టసభల తీరును ఆవిష్కరించిన బాలికలు





**నిజామాబాద్, (మనసులో మాట):** విద్యార్థి దశ నుంచే బాలికలు తమలో నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని నిజామాబాద్ జిల్లా పాలనాధికారి (కలెక్టర్) ఇలా త్రిపాఠి సూచించారు. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహిళా వారోత్సవాలను పురస్కరించుకుని కలెక్టరేట్‌లో శనివారం కిశోర బాలికలతో 'మాక్ పార్లమెంట్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేయగా, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు చెందిన బాలికలు స్పీకర్, డిప్యూటీ స్పీకర్, ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు, ప్రతిపక్ష సభ్యుల పాత్రలను పోషిస్తూ సభా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. చట్టసభలలో జరిగే సమావేశాల తీరును వారు కళ్ళకు కట్టినట్లు ఆవిష్కరించారు. మహిళా సాధికారత, బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత, ఉపాధి అవకాశాలు, సమాజ అభివృద్ధి తదితర అంశాలపై ఎమ్మెల్యేలుగా వ్యవహరించిన వారు ప్రశ్నలను లేవనెత్తగా.. మంత్రుల పాత్రను పోషించిన బాలికలు సమాధానాలు ఇస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. దాదాపు రెండు గంటలకు పైగా ఈ సెషన్ అద్యంతం ఆసక్తిగా కొనసాగింది. ప్రజాప్రతినిధుల పాత్రలో బాలికలు చక్కగా రాణించడం పట్ల కలెక్టర్ వారిని అభినందిస్తూ.. ప్రత్యేక బహుమతులు అందించి ప్రోత్సహించారు.

### స్మార్ట్ ఫోన్లలో సమయం వృధా చేయొద్దు..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కల్పించడం, సముచిత నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. బాలికలు అన్ని రంగాల్లో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ నైతిక విలువలు, క్రమశిక్షణ పెంపొందించుకోవాలని హితవు పలికారు. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సరైన రీతిలో వినియోగించుకోవాలని, స్మార్ట్ ఫోన్లలో అనవసర విషయాలకు సమయం వృధా చేయకూడదని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ, పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. భద్రతా పరమైన సమస్యలు ఎదురైనప్పుడు 'భరోసా' కేంద్రాన్ని సంప్రదించవచ్చని సూచించారు.

### బాలికల పట్ల వివక్ష చూపొద్దు..

తల్లిదండ్రులు పిల్లలను సమదృష్టితో పెంచాలని, బాలికల పట్ల వివక్ష చూపకుండా వారు ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ప్రోత్సహించాలని కలెక్టర్ కోరారు. బాలికల విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం వల్లే కేరళలో అక్షరాస్యత 90 శాతానికి పైగా ఉందని, అదే స్ఫూర్తితో తెలంగాణలోనూ అక్షరాస్యతను వృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో తాము గమనించిన పలు సమస్యల గురించి బాలికలు ప్రస్తావించగా, వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం తరపున తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయన్న, డీఈఓ అశోక్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, జిల్లా సంక్షేమ అధికారిణి పద్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలి

- 'మహిళా వారోత్సవాల' సందర్భంగా వికారాబాద్ కలెక్టరేట్‌లో బాలల మాక్ పార్లమెంట్ హక్కుల సదస్సు
- స్పీకర్, మంత్రుల పాత్రల్లో అదరగొట్టిన స్నేహ సంఘాల బాలికలు; నూతన అక్షరాస్యులకు ప్రశంసా పత్రాల అందజేత



**వికారాబాద్,(మనసులో మాట):** జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సూచించారు. 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా.. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా వారోత్సవాల సందర్భంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (ఐకేపీ) ఆధ్వర్యంలో 'బాలల మాక్ పార్లమెంట్ – స్నేహ కౌమార బాలికలతో బాలల హక్కుల సదస్సు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్య ద్వారానే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, దానికి విద్యార్థులు నిరంతరం తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం నూతనంగా అందుబాటులోకి వచ్చిన ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విధానంపై అవగాహన కల్పించుకుని, సాంకేతికతను సరైన రీతిలో వినియోగించుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమని మహాత్మా గాంధీ సూచించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

### స్నేహ సంఘాలను బలోపేతం చేయాలి..

ప్రతి బాలిక గ్రామ పంచాయతీ స్థాయిలో 'స్నేహ సంఘాల'లో సభ్యులుగా చేరాలని, జిల్లాలో ఇప్పటివరకు 4500 మంది స్నేహ సంఘ సభ్యులుగా నమోదు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ సంఘాలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని, దీనికి జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ మాక్ పార్లమెంట్‌లో విద్య, ఆరోగ్యం, హోం శాఖలపై బాలికలు సుదీర్ఘంగా చర్చించారు. ఇందులో స్పీకర్, డిప్యూటీ స్పీకర్, మంత్రులుగా స్నేహ సంఘాల సభ్యులు అద్భుతంగా పాత్రలు పోషించి రాణించారని కలెక్టర్ ప్రశంసించారు. అనంతరం జిల్లాలో నూతన అక్షరాస్యులుగా మారి చదువు నేర్చుకున్న అభ్యాసకులకు, వారికి చదువు నేర్పిన వాలంటీర్లకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్, అదనపు డీఆర్డీఏ నర్సింలు, పంచాయతీ రాజ్ ఈఈ ఉమేష్ కుమార్, వయోజన విద్య జిల్లా ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ బాబు, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు జానకి, కార్యదర్శి శ్వేత, కోశాధికారి భాగ్యలక్ష్మి మరియు స్నేహ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**

**అధికారులు సమన్వయంతో పనిచేసి ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలి; సన్నాహక సమావేశంలో ఆదేశం**



**వికారాబాద్,(మనసులో మాట):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో అత్యంత ఘనంగా, వైభవంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకటాచారితో కలిసి, జూన్ 2న జరగబోయే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన ముందస్తు సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ.. జూన్ 2వ తేదీన కలెక్టరేట్ కార్యాలయ మైదానంలో నిర్వహించే ప్రధాన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ పరస్పర సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని సూచించారు. సభాప్రాంగణం మరియు పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా ఉండాలని, ప్రముఖులకు, పురప్రముఖులకు, అతిథులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఆహ్వాన పత్రాలను సకాలంలో అందజేయాలని స్పష్టం చేశారు. ప్రోటోకాల్ నియమాలను కచ్చితంగా అనుసరిస్తూ ప్రముఖులు, మీడియా ప్రతినిధులు, సందర్శకులకు ప్రత్యేక సీటింగ్ గ్యాలరీలను జాగ్రత్తగా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా సమగ్ర ప్రగతిపై రూపొందించే ప్రభుత్వ సందేశం కాపీలను సీపీఓ సిద్ధం చేయాలని పేర్కొన్నారు.

### స్టాళ్ల ఏర్పాటు.. నిరంతర విద్యుత్ సరఫరా..

వేడుకల సందర్భంగా విద్యార్థులతో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల బాధ్యతలను విద్యాశాఖ అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మైదానంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమం ముగిసేవరకు విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరం సరఫరా జరిగేలా విద్యుత్ శాఖ అధికారులు ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల అభివృద్ధిని ప్రతిబింబించేలా ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. తాగునీరు, అల్పాహారం వంటి మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు.. పోలీస్ బందోబస్తు, అమరవీరుల స్థూపం, ప్రధాన వేదిక అలంకరణలను పటిష్టంగా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఈ సన్నాహక సమావేశంలో ఆర్ అండ్ బి ఈఈ శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి వాసు చంద్ర, కలెక్టరేట్ ఏవో ఫర్హీన బేగం, డీఎస్పీ వీరేశ్, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉల్లాస్ వాలంటీర్లు అభ్యాసకులకు ఘన సన్మానం



నిజామాబాద్, (మనసులో మాట): రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా ఉల్లాస్ కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించిన వాలంటీర్లు, అభ్యాసకులను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి డీఆర్‌డీఓ సాయన్న, డీడీ అడల్ట్ ఎడ్యుకేషన్ ఏ. పురుషోత్తం, అదనపు డీఆర్‌డీఓ మధుసూదన్, ఏపీఓ అరుంధతి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, నిరక్షరాస్యత నిర్మూలన, గ్రామీణ ప్రాంతాల్లో విద్యా చైతన్యం పెంపొందించడంలో ఉల్లాస్ వాలంటీర్ల సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన వాలంటీర్లు, అభ్యాసకులకు స్మారక చిహ్నాలు అందజేసి సన్మానించారు. విద్య వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ పురోగతికి దోహదపడుతుందని అధికారులు తెలిపారు.

# న్యాయవాది కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్

హైదరాబాద్,(మనసులో మాట): మాసాబ్ ట్యాంక్‌లో ఇటీవల దారుణ హత్యకు గురైన ప్రముఖ న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ నివాసాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం సందర్శించారు. మొయినుద్దీన్ అకాల మరణంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఆయన, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. శాంతిభద్రతలను కాపాడే న్యాయవాదిని ఇలా దారుణంగా హత్య చేయడం అత్యంత విచారకరమన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం తక్షణమే స్పందించి పూర్తిస్థాయి విచారణ జరపాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పించాలని, వారికి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ పరామర్శలో ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, తలసాని సాయికిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారాలపై చర్యలు తీసుకోవాలి

**బాధితురాలు లక్ష్మి**

నిజామాబాద్,(మనసులో మాట): తనపై అసత్య ప్రచారాలు చేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నగరంలోని ఎల్లమ్మగుట్టకు చెందిన రేంగి లక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇల్లు మంజూరైన నేపథ్యంలో ఇంటి నిర్మాణ పనుల ప్రారంభానికి సంబంధించిన పూజలు మాత్రమే నిర్వహించామని, గుప్తనిధుల కోసం ఎలాంటి పూజలు చేయలేదని స్పష్టం చేశారు. తమ భూమిని విక్రయించాలని కొందరు ఒత్తిడి చేశారని, అందుకు నిరాకరించడంతో తనపై తప్పుడు ఆరోపణలు, ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. అసత్య ప్రచారాల ద్వారా తన పరువుకు భంగం కలిగిస్తున్న వారిపై అధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు

- గౌరవం కల్పించేందుకు పటిష్ట కార్యాచరణ
- జూన్ 4న అన్ని పార్టీల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం; కమిటీ తొలి భేటీలో కీలక నిర్ణయం
- విమర్శలకు తావు లేకుండా, ఉద్యమకారులందరికీ న్యాయం జరిగేలా పారదర్శకంగా సమాచార సేకరణ



సమావేశం..

హైదరాబాద్, (మనసులో మాట): తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నియమించిన ఉన్నత స్థాయి కమిటీ శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ప్రత్యేకంగా సమావేశమైంది. కమిటీ చైర్మన్ డాక్టర్ కె. కేశవరావు అధ్యక్షతన జరిగిన ఈ తొలి సమావేశంలో.. కమిటీ విధివిధానాలు (టీఓఆర్), క్షేత్రస్థాయి నుంచి ఉద్యమకారుల సమాచార సేకరణ మరియు అర్హులైన వారి జాబితా తయారీ తదితర కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ డాక్టర్ కె. కేశవరావు మాట్లాడుతూ.. జూన్ 4వ తేదీన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఒక అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించి, వారి నుంచి విలువైన సూచనలు, సలహాలను స్వీకరించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా పాల్గొని పోరాడిన వారందరినీ గుర్తించి, సముచితంగా గౌరవించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

**జీఓ నెం. 679 ఉత్తర్వుల మేరకు తొలి**

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 15న జి.ఓ.ఆర్.టి. నెం.679 జారీ చేసిన విషయం తెలిసిందేనని.. ఆ ఉత్తర్వుల తక్షణ అమలులో భాగంగానే ఈ కమిటీ తొలి సమావేశాన్ని నిర్వహించుకున్నామని తెలిపారు. అమరవీరుల కుటుంబాలు, తెలంగాణ ఉద్యమం తొలి మరియు మలి దశల్లో క్షేత్రస్థాయిలో చురుగ్గా పాల్గొన్న వారి పూర్తి వివరాలను శాస్త్రీయంగా సేకరించి, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా అర్హుల జాబితాను తయారు చేయాలని కమిటీ అధికారులను ఆదేశించింది. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఉద్యమంలో పాల్గొని జైలు శిక్షలు అనుభవించిన వారు, పోలీసు కేసులు ఎదుర్కొన్న వారితో పాటు మేధావులు, కళాకారులు, రచయితలు, ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, విద్యార్థులు, ఆర్టీసీ మరియు సింగరేణి కార్మికులు తదితర అన్ని వర్గాల వారిని గుర్తించి గౌరవించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి.. తెలంగాణ ఉద్యమకారుల సేవలు, త్యాగాలకు తగిన గుర్తింపు మరియు న్యాయం కల్పించాలనే సంకల్పంతోనే ఈ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశారని మంత్రి పేర్కొన్నారు. సమాచార సేకరణ ప్రక్రియలో ఎటువంటి విమర్శలకు తావు లేకుండా, పారదర్శకంగా పని చేయాలని అధికారులకు సూచించారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో కమిటీ సభ్యులు మరియు ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డి, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్, హోం శాఖ ముఖ్య కార్యదర్శి శిఖా గోయల్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, ప్రోటోకాల్ డైరెక్టర్ హరీష్, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ (నర్సింహా రెడ్డి), న్యాయ శాఖ కార్యదర్శి పాపి రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత దూషణలు కోవర్టు రాజకీయాలు చేయొద్దు

- బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్‌కు టీడీపీ నేత మధుసూదన్ రాయల్ హితవు
- రాజనాల బండపై ప్రమాణానికి సవాల్; చట్టాలపై ఇప్పుడు మాట్లాడటం హాస్యాస్పదం



చౌడేపల్లి,(మనసులో మాట): రాజకీయాల్లో ఉంటూ వ్యక్తిగత విమర్శలు చేయడం, కోవర్టు రాజకీయాలకు పాల్పడటం మానుకోవాలని పుంగనూరు పట్టణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మధుసూదన్ రాయల్.. బీసీవై (భారత చైతన్య యువజన) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్‌కు సూచించారు. అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గ పరిధిలోని చౌడేపల్లి మండలం రాజనాల బండ వద్ద శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత వారం బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌పై అసభ్య పదజాలంతో మాట్లాడారని, దానికి తాను రాజకీయంగా కౌంటర్ ఇచ్చానని గుర్తుచేశారు. అయితే, దీనిపై పూల ప్రేమ్ కుమార్ అనే వ్యక్తి తన పుట్టుకను ఉద్దేశిస్తూ దుర్భాషలాడటం వాస్తవమన్నారు. రామచంద్ర యాదవ్ నిజాయితీపరుడైతే, తానే స్వయంగా వచ్చి 'తాను వైసీపీ కోవర్టును కాదు' అని ఈ రాజనాల బండపై సత్య ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. పూల ప్రేమ్ కుమార్ గతంలో బీజేపీలో ఉండి, ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసం బీసీవైలో చేరారని మధుసూదన్ రాయల్ విమర్శించారు. నిజాయితీగా రాజకీయం చేసేవారైతే పుంగనూరులోని షటిల్ కోర్టును ప్రేమ్ కుమార్, అతని కుటుంబ సభ్యులు ఆక్రమించుకోలేదా అని ప్రశ్నించారు. శనివారం తాను ప్రమాణ స్వీకారానికి వచ్చే సమయానికి అక్కడ బీసీవై పార్టీకి చెందిన వారెవరూ లేరని ఎద్దేవా చేశారు. ఆలయాల వద్ద ఇలాంటి దిగజారుడు రాజకీయం చేయడం తగదన్నారు.

**వైసీపీతో కోవర్టు రాజకీయాలు నిజం..**

బీసీవై పార్టీ అధ్యక్షుడు రాష్ట్రమంతా తిరుగుతూ 'రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్' (ఉచిత విద్యా హక్కు చట్టం) గురించి మాట్లాడుతున్నారని, 2009 నుంచి ఈ చట్టం ఉన్నప్పటికీ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆయన ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. వైసీపీతో కలిసి కోవర్టు రాజకీయం చేస్తున్నారనడానికి ఈ ఒక్క నిదర్శనం చాలన్నారు. పులివెందులలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిపై కేసు నమోదు చేయించామని బీసీవై నేతలు ప్రగల్భాలు పలుకుతున్నారని, తీరా చూస్తే అక్కడ స్టేషన్ సీఐ నవ్వుతూ ఆయనను లోపలికి తీసుకెళ్లడం ప్రజలంతా చూశారన్నారు. ప్రజా సమస్యలపై స్పందించకుండా రాష్ట్రానికి ప్రత్యామ్నాయం బీసీవై పార్టీ అంటే ఎవరు నమ్ముతారని, సొంత నియోజకవర్గమైన పుంగనూరులో మీ ఉనికి ఎక్కడ ఉందని ప్రశ్నించారు. రాజకీయాల్లో కొనసాగాలంటే నోరు అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు. అనంతరం కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అశ్వారావుపేటలో జిల్లా కలెక్టర్ అంకిత్ విస్తృత పర్యటన

- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి
- జూన్ 2 నాటికి పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలి కలెక్టరేట్ మున్సిపల్ సమీక్ష



**అశ్వారావుపేట,(మనసులోమాట) :**అశ్వారావుపేట నియోజకవర్గ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ అంకిత్ విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా మండల పరిధిలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులు, తహసీల్దార్ కార్యాలయం మరియు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆయన స్వయంగా పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. మొదటగా అశ్వారావుపేటలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి పనుల నాణ్యత, పురోగతి మరియు భవనాల నమూనా మ్యాపులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు భవిష్యత్తులో అత్యుత్తమ విద్యా వాతావరణం కల్పించేలా అన్ని రకాల అంతర్జాతీయ ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పాఠశాల ప్రాంగణానికి అనుసంధాన రహదారులు, అంతర్గత రోడ్లు, నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీరు తదితర మౌలిక సదుపాయాల కల్పనలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పిల్లల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో 'యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను' నిర్మిస్తోందన్నారు. ప్రపంచ స్థాయి విద్యను అందించి విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేసే అద్భుత లక్ష్యంతో ఈ విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఐదు యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, నిర్ణీత గడువులోగా నాణ్యతతో పనులు పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం నాటికి విద్యార్థులకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

### తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ..

అనంతరం అశ్వారావుపేట తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూ భారతి, సాదా బైనామా, భూ సర్వేలకు సంబంధించిన దరఖాస్తులు మరియు వాటి పరిష్కార పురోగతిని తహసీల్దార్ కిషోర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుండి వచ్చిన రెవెన్యూ దరఖాస్తులను నిర్దేశిత సమయంలో పరిష్కరించి సకాలంలో సేవలు అందించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలన్నారు. అలాగే మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. రైతులు తమ ధాన్యాన్ని విక్రయించే ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారి సమస్యలను తెలుసుకుని, త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జూన్ 2న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు.. ఆ తర్వాత అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణాల పురోగతిని తెలుసుకున్నారు. అశ్వారావుపేట మండలంలో మొత్తం 957 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, వాటిలో 926 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని.. వీటిలో 123 ఇండ్లు బేస్ లెవల్‌లో, 189 ఇండ్లు రూఫ్ లెవల్‌లో, 403 ఇండ్లల్లో స్లాబ్ పనులు పూర్తికాగా, 200 ఇండ్ల నిర్మాణాలు పూర్తిగా పూర్తయ్యాయని అధికారులు వివరించారు. మున్సిపాలిటీ పరిధిలో 136 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 129 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమై, 52 ఇండ్లు పూర్తయ్యాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పూర్తయిన మరియు చివరి దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జూన్ 2వ తేదీనాటికి గృహప్రవేశాలకు పక్కాగా సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇంకా నిర్మాణాలు ప్రారంభం కాని ఇండ్లను వెంటనే గ్రౌండింగ్ చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతం చేయడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ కిషోర్, మున్సిపల్ కమిషనర్ దిలీప్ రెడ్డి, హౌసింగ్ ఏఈ మదన్ కుమార్ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

- లేబర్, హమాలీల సంఖ్యను పెంచాలని అడిషనల్ కలెక్టర్ నాగేష్ ఆదేశం



**మెదక్,(మనసులో మాట):** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, కొనుగోలు కేంద్రాలు మరియు గోదాములలో లేబర్, హమాలీల సంఖ్యను తక్షణమే పెంచాలని మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ నాగేష్ అధికారులను ఆదేశించారు. శనివారం చిలిపిచేడ్ మండలంలోని గౌతపూర్ గ్రామ శివారులో ఉన్న 'దక్కన్ ఆగ్రో రిసార్ట్ ప్రైవేట్ లిమిటెడ్' గోదాములను ఆయన ఆకస్మికంగా సందర్శించి, క్షేత్రస్థాయిలో ధాన్యం నిల్వలు మరియు అన్‌లోడింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ నాగేష్ మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల తడిసి, మొలకెత్తిన ధాన్యం విషయంలో రైతులకు ఇబ్బంది కలగకుండా నర్సాపూర్‌లోని రెండు ప్రత్యేక గోదాములకు తరలించి పంపిస్తామని వెల్లడించారు. మిగతా సాధారణ ధాన్యం బస్తాలన్నింటినీ ఈ దక్కన్ ఆగ్రో గోదాముల్లోనే పూర్తిగా ఖాళీ చేయించి భద్రపరుస్తామని స్పష్టం చేశారు. గోదాముల వద్ద ధాన్యం లోడుతో వేచి ఉన్న లారీలు, ట్రాక్టర్ల నుండి ధాన్యాన్ని త్వరితగతిన దించుకునేందుకు వీలుగా అదనపు లేబర్‌ను ఏర్పాటు చేయాలని ఇన్చార్జ్ తహసీల్దార్‌ను ఆదేశించారు. ఎక్కడా ధాన్యం రవాణాకు, అన్‌లోడింగ్‌కు ఆలస్యం జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ తహసీల్దార్ జహీర్, స్థానిక రెవెన్యూ సిబ్బంది, కొనుగోలు కేంద్రాల ప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు.

# విద్యా రంగ అభివృద్ధికి ప్రాధాన్యత

**మంత్రి దామోదర రాజనర్సింహ**

**ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల బలోపేతానికి సమగ్ర చర్యలు చేపట్టాలి**



**సంగారెడ్డి,(మనసులో మాట):** రాష్ట్రంలో విద్యా రంగ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. శనివారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి విద్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మైనర్, మేజర్ మరమ్మత్తులు త్వరితగతిన చేపట్టడంతో పాటు అదనపు తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడల నిర్మాణ పనులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అలాగే సంక్షేమ వసతి గృహాల (హాస్టల్స్) పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, ముఖ్యంగా బాలికల వసతి గృహాలకు పటిష్ఠ భద్రత, పరిశుభ్రత కల్పించాలని ఆదేశించారు. బుధేరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉర్దూ మీడియం ప్రారంభానికి తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని విద్యాధికారిని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ బీఆర్ఎస్‌లపై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్,(మనసులో మాట):** బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అబద్ధాల పునాదులపై తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవాలని చూస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలను ఉద్దేశించి మాట్లాడిన సీఎం, రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) ప్రకటిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఒక్క గింజ ధాన్యాన్ని కూడా నేరుగా కొనుగోలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. వరి, జొన్న, మొక్కజొన్న సహా పలు పంటలను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని, రాష్ట్రం సేకరించిన మొత్తం ధాన్య నిల్వలను కేంద్రం వెంటనే స్వీకరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోవడం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని సీఎం పేర్కొన్నారు. అవసరమైతే అన్నదాతల కోసం రైతులతో కలిసి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. జల వివాదాల విషయంలో రాష్ట్రాలు పరస్పర సమన్వయంతో సమస్యలు పరిష్కరించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచిస్తున్నారని గుర్తుచేసిన సీఎం, తుమ్మిడిహట్టి ప్రాజెక్టు అంశంపై చర్చించేందుకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ కోరినా వారి నుండి స్పందన రాలేదని తెలిపారు. కేంద్రం అడ్డంకులు సృష్టించినా రాష్ట్ర ప్రయోజనాల కోసం అన్ని వేదికలపై తమ పోరాటం కొనసాగుతుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**జూన్ 2 వేడుకల ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ హేమావతి సమీక్ష**

**సిద్దిపేట,(మనసులో మాట):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లాలో అత్యంత ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హేమావతి అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ సమావేశ మందిరంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జూన్ 2న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ప్రధాన కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వేడుకల మొత్తం కార్యక్రమ ఏర్పాట్లను సిద్దిపేట ఆర్డీవో పర్యవేక్షిస్తారని చెప్పారు. సభాప్రాంగణ వేదిక అలంకరణ, మైదానాన్ని ముస్తాబు చేయడం వంటి పనులు తెలంగాణ ఆవిర్భావ వేడుకల స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఉండాలని ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణం, వ్యవసాయం, ఉద్యానవనం, పౌరసరఫరాలు, సోలార్ పవర్, జనగణన-2027, ప్రత్యేక ఓటరు నమోదు తదితర ప్రభుత్వ శాఖలు మైదానంలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ముఖ్య అతిథి ప్రసంగ ప్రతులను (స్పీచ్ కాపీలను) ముందుగానే సిద్ధం చేయాలని, పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టమ్, నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీరు మరియు వీఐపీ, ప్రజల సీటింగ్ వంటి ఏర్పాట్లు పక్కాగా సమకూర్చాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మైదానంలో అవసరమైన ఓఆర్ఎస్, మందులతో కూడిన వైద్య సిబ్బందిని, అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచాలని తెలిపారు. మైదానాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. కార్యక్రమానికి గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు అతిథులకు ముందస్తుగా ఆహ్వాన పత్రికలు పంపించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ సుభాష్ చంద్రబోస్, డీఆర్వో నాగరాజమ్మ, సిద్దిపేట ఆర్డీవో సదానందం, కలెక్టరేట్ ఏవో రాజ్‌కుమార్ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కంటి వైద్య శిబిరంలో పరీక్ష చేయించుకున్న కలెక్టర్

**వికారాబాద్,(మనసులో మాట):** జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సందర్శించారు. శిబిరంలో రోగులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించిన అనంతరం, కలెక్టర్ స్వయంగా కంటి పరీక్ష చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా వృద్ధులు, విద్యార్థులు, మధుమేహం ఉన్నవారు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఇలాంటి ఉచిత శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. శిబిరంలో బాధితులకు కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పవిత్ర, కలెక్టరేట్ ఏవో పర్వీన్ బేగం, వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

- ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలుపై ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి అనుచిత భాషలో మాట్లాడుతున్నారు
- ముషీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి నిప్పులు



**హైదరాబాద్,మనసులో మాట :** ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను వంచించడం కాంగ్రెస్ పార్టీ నైజమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్రంగా విమర్శించారు. శనివారం కాశిష్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ముషీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో మహిళలకు నెలకు రూ. 2,500 జీవన భృతి, ఏడాదిలోనే లక్ష ఉద్యోగాలు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం ఇస్తామని నమ్మబలికి ఓట్లు దండుకుందని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్నా ఇంతవరకు ఆరు గ్యారెంటీలు, ఇచ్చిన 420 హామీలు క్షేత్రస్థాయిలో అమలుకాలేదని తలసాని ఆరోపించారు. ఈ ప్రజా సమస్యలపై, హామీల అమలుపై తాము గట్టిగా ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి ఏమాత్రం సంస్కారం లేకుండా అనుచిత భాషలో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలే తగిన విధంగా ప్రశ్నించే రోజులు అత్యంత దగ్గరలోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు.

**కేసీఆర్ పదేళ్ల పాలన తెలంగాణకు స్వర్ణయుగం..**

కేసీఆర్ పదేళ్ల పాలన తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఒక స్వర్ణయుగమని తలసాని శ్రీనివాస్ యాదవ్ అభివర్ణించారు. గతంలో కేవలం రూ. 200 ఉన్న వృద్ధాప్య పింఛన్‌ను రూ. 2,000కు పెంచి అవ్వాతాతలను ఆదుకున్న ఘనత ముమ్మాటికీ కేసీఆర్‌దేనని చెప్పారు. కేసీఆర్ మార్గదర్శకత్వంలో, మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ విశ్వనగరం అన్ని రంగాలలో విస్తృతంగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు కేసీఆర్ ప్రభుత్వం ఉచితంగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇచ్చిందని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో ఒక్క ఇల్లు అయినా నిర్మించిందా అని సవాల్ విసిరారు. నగర ప్రజలకు కనీసం తాగునీరు కూడా సక్రమంగా అందించలేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని విమర్శించారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్‌లో ఎన్నడూ తాగునీరు, విద్యుత్ సమస్యలు రాలేదని గుర్తుచేశారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ఈ ప్రభుత్వానికి అస్సలు చిత్తశుద్ధి లేదని, పేరుకు ప్రజాపాలన అని చెప్పుకుంటూ, వాస్తవానికి దోపిడీ పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అరాచక పాలనపై ప్రజలు ఇప్పటికే తీవ్రంగా విసిగిపోయారని, రాష్ట్రంలో మళ్లీ రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, నియోజకవర్గ ముఖ్య ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలమూరు పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేస్తాం

- రూ.32.05 కోట్లతో దేవరకద్ర నియోజకవర్గంలో అజిలాపూర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన
- వచ్చే రెండున్నరేళ్లలో ప్రధాన ప్రాజెక్టులన్నీ పూర్తి; ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మంత్రులు





**మహబూబ్‌నగర్,(మనసులో మాట):** ఉమ్మడి పాలమూరు జిల్లాలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు అన్ని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేసి పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని అజిలాపూర్ వద్ద రూ. 32.05 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అజిలాపూర్ ఎత్తిపోతల పథకానికి మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డితో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ పథకం ద్వారా అజిలాపూర్, గద్దెగూడెం, వెంకటాయపల్లి గ్రామాల్లోని 1,400 ఎకరాల ఆయకట్టుకు కోయిల్‌సాగర్ ద్వారా సాగునీరు అందుతుందని తెలిపారు. గత ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా తదితర ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. జూన్ 4, 5 తేదీల్లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో కలిసి జూరాల, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, నార్లాపూర్, ఉద్దండాపూర్ రిజర్వాయర్లను పరిశీలించి, పనులకు అవసరమైన నిధులు విడుదల చేస్తామని, వచ్చే రెండున్నరేళ్లలో ఈ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి కోరిన చౌదరిపల్లి ఎత్తిపోతల పథకం, కోయిల్‌సాగర్ కాలువల మరమ్మతుల ప్రతిపాదనలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, ఎస్పీ డి. జానకి తదితరులు పాల్గొన్నారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన..**

అజిలాపూర్ శివారులో ఏర్పాటు చేసిన పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి సందర్శించారు. కొనుగోళ్ల పరిస్థితి, కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) చెల్లింపులపై రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు సజావుగా జరుగుతోందని, మద్దతు ధర డబ్బులు నేరుగా తమ ఖాతాల్లో జమ అవుతున్నాయని రైతులు మంత్రులకు వివరించారు.

# మనసులో మాట

KANCHARLA

నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక








ప్రచురణ : హైదరాబాద్ - పబ్లిషర్ : కంచర్ల ఉపేంద్ర - సంపుటి : 1 - సంచిక : 270 - ఆదివారం - 31 మే 2026 - ఎడిటర్ : కంచర్ల అచ్యుతరావు - పేజీలు : 8+16 - వెల రూ. 7/-

ఉమ్మడి రంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ


## ఆందోళనకరంగా నకిలీ నోట్ల చలామణి



దేశంలో నకిలీ నోట్ల అంతకంతకూ పెరిగిపోతున్నాయి. దర్యాప్తు అధికారుల సోదాల్లో పెద్ద మొత్తంలో నకిలీ కరెన్సీ పట్టుబడుతుండటమే ఇందుకు నిదర్శనం.

4

## ఉగ్ర కుట్ర భగ్నం

- ఢిల్లీ, ముంబై, పంజాబ్‌లలో భారీ దాడులకు కుట్ర
- ఐఎస్ఐ, దావూద్ లింకులతో 9 మంది అరెస్ట్
- ఉన్నత విద్యావంతులే సూత్రధారులు!



4

## ఆపరేషన్ సిందూర్ 2.0కు సర్వంసిద్ధం



పాక్‌కు ఆర్మీ చీఫ్ హెచ్చరిక

4



# మోటార్లకు మీటర్లు పెడితే పోటీ చేయం



### ఉచిత విద్యుత్ ఆపితే రాజకీయాల నుంచే తప్పుకుంటా

### లేకుంటే బీఆర్ఎస్ రాజకీయాల నుంచి తప్పుకుంటుందా

- రైతుల ముసుగులో లబ్ధికి కేసీఆర్ రాజకీయ ఎత్తుగడలు
- హరీశ్‌రావు భవిష్యత్తు ఆయన చేతుల్లోనే లేదు
- మహేశ్ గౌడ్‌ది నాది విన్నింగ్ కాంబినేషన్
- ధాన్యం కొనకపోతే బీజేపీ నేతల ఇళ్ల ముందు పోస్తాం
- మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్

తెలంగాణలో వ్యవసాయానికి అందిస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్‌ను నిలిపివేసినా, లేదా పొరపాటున వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టినా తాము భవిష్యత్ ఎన్నికల్లో అస్సలు పోటీ చేయబోమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సంచలన సవాల్ విసిరారు. ఒకవేళ తాము ఉచిత విద్యుత్‌ను నిరంతరాయంగా కొనసాగిస్తే.. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికలకు దూరంగా ఉంటుందా అని ఆయన ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్ (ఇష్టాగోష్టి)లో సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్ష బీఆర్ఎస్, కేంద్రంలోని బీజేపీలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేసీఆర్ కేవలం తన రాజకీయ ఉనికి కోసమే రైతుల ముసుగులో సరికొత్త ఎత్తుగడలు వేస్తున్నారని ఆరోపించారు.

- హైదరాబాద్, మే 30 (మనసులో మాట)

# అధికారంలోకి వస్తాం

### రాగానే 111జీవో ఎత్తివేస్తాం!

- తెలంగాణ రక్షణ సేనతోనే రాష్ట్ర హక్కుల రక్షణ
- ఎలాంటి గ్యారంటీ లేకుండా యువతకు రూ.2 లక్షల నుంచి 20 కోట్ల వరకు రుణాలు
- గుంపు మేస్త్రీపై పోరాటానికి ప్రజలు సిద్ధం కావాలి
- టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత పిలుపు
- మొయినాబాద్ లో టీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

మొయినాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 111 జీవోను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ కోసం పోరాడి రాష్ట్రాన్ని సాధించుకున్నప్పటికీ ప్రజల ఆశయాలు పూర్తిగా నెరవేరలేదని కవిత అన్నారు. తెలంగాణ హక్కులను పరిరక్షించడమే లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన ఏర్పాటైందని తెలిపారు. రాష్ట్రంలో కొత్త రాజకీయ శక్తిగా తమ పార్టీ ముందుకు వస్తోందని పేర్కొన్నారు.

2



## గంటన్నరలోనే రాష్ట్ర వేడుకలు!

- ఎండల తీవ్రతతో వేళల్లో మార్పు
- ఉదయానికే ముగింపు.. వేళల్లో మార్పులు
- 8.30కే ఆరంభం.. 10 గంటలకల్లా పూర్తి
- పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా ఆవిర్భావ ఉత్సవాలు
- ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు
- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో కొత్త షెడ్యూల్

2

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న తీవ్ర ఎండలు, అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఈసారి అధికారిక వేడుకలను ఉదయం వేళల్లోనే పూర్తి చేయాలని నిర్ణయించింది.



## సింగరేణిపై బాల్క సుమన్ వ్యాఖ్యలు

- కేసు పెట్టి అరెస్ట్ చేసిన పోలీసులు
- ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూనే ఉంటానన్న బాల్క

2

# తెలుగు రాష్ట్రాల్లో భానుడి భగభగ




- 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు.. ప్రజలు ఉక్కిరిబిక్కిరి
- ఎల్‌నినో ప్రభావంతో ఆలస్యంగా రుతుపవనాలు..
- ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో లోటు వర్షపాతం ఉండే అవకాశం: వాతావరణ శాఖ అంచనా
- నీటిని పొదుపుగా వాడుకుంటూ, పంటల ప్రణాళికలు మార్చుకోవాలని నిపుణుల సూచన

2

తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత రోజురోజుకూ మిన్నంటుతోంది. పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న 'సూపర్ ఎల్‌నినో' ప్రభావం వల్ల ఈ ఏడాది నైరుతి రుతుపవనాల రాక ఆలస్యం కానుందని, జూన్ నుంచి అక్టోబర్ వరకు సాగే ఈ వానాకాలం సీజన్‌లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవచ్చని వాతావరణ కేంద్రం వెల్లడించింది.



## తెలంగాణ ఉద్యమకారులకు తగిన గుర్తింపు

### జూన్ 4న అఖిలపక్ష భేటీ జరపాలని నిర్ణయం

### కేశవరావు కమిటీ తొలి భేటీ

రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు తగిన గుర్తింపు, గౌరవం కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ కార్యాచరణ ప్రారంభించింది. సచివాలయంలో కమిటీ చైర్మన్ డాక్టర్ కె. కేశవరావు అధ్యక్షతన శనివారం తొలి సమావేశం జరిగింది.

2



# తెలంగాణ ఉద్యమకారులకు తగిన గుర్తింపు

**జూన్ 4న అఖిలపక్ష భేటీ జరపాలని నిర్ణయం**

**కేశవరావు కమిటీ తొలి భేటీ**

**హైదరాబాద్, మే 30:** తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం నియమించిన కమిటీ శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఛైర్మన్ డా. కె. కేశవరావు అధ్యక్షతన సమావేశం అయ్యింది. కమిటీ సభ్యులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డి లు సంబంధిత ఉన్నతాధికారులతో జరిపిన ఈ సమావేశంలో విధి విధానాలు, ఉద్యమకారుల సమాచార సేకరణ తదితర అంశాలపై చర్చించారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం ఈ నెల 15వ తేదీన జివో .679 జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కమిటీ సచివాలయంలో మొదటి సారి నేడు సమావేశమైంది. జూన్ 4వ తేదీన అన్ని పార్టీల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు, సలహాలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనాడు ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న వారందరిని గుర్తించి ప్రభుత్వం సముచితంగా గౌరవించాలని ప్రభుత్వ లక్ష్యమని కమిటీ చైర్మన్ డా. కె. కేశవరావు తెలిపారు. అమరవీరుల కుటుంబాలు, తెలంగాణ ఉద్యమం తొలి, మలి దశ లలో క్షేత్రస్థాయిలో ఉద్యమంలో పాల్గొన్న వారి వివరాలు సేకరించి పారదర్శకంగా అర్హుల జాబితా తయారీకి తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులను కమిటీ ఆదేశించింది. ఉద్యమకారుల గుర్తింపు ప్రమాణాలు, జైలు శిక్షలు అనుభవించిన వారు, పలు పోలీస్ కేసుల నమోదు, ఉద్యమంలో పాల్గొన్న మేధావులు, కళాకారులు, రచయితలు, ఉద్యోగులు, జర్నలిస్టులు, అడ్వకేట్ లు, విద్యార్థులు, ఆర్.టి.సి కార్మికులు, సింగరేణి కార్మికులు, వారందరిని గుర్తించి, సముచితంగా గౌరవించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడం, అలాగే వారి సేవలు, త్యాగాలకు తగిన గౌరవం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో విశేష కృషి చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం తరపున తగిన గౌరవం, గుర్తింపు అందేలా సిఫార్సులు చేయాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని, సమాచార సేకరణలో ఎటువంటి విమర్శలకు తావు లేకుండా ఉద్యమంలో పాల్గొన్న వారందరిని గుర్తించి సముచితంగా గౌరవించాలని ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్, హోం శాఖ ముఖ్యకార్యదర్శి శిఖా గోయల్, జి.ఎ.డి కార్యదర్శి రఘునందన్ రావు, జి.ఎ.డి ప్రోటోకాల్ డైరెక్టర్ హరీష్, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహా రెడ్డి, న్యాయ శాఖ కార్యదర్శి పాపి రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# హైడ్రా మరో భారీ అపరేషన్

**పుప్పాలగూడ పరిధిలో ముష్కిన్ చెరువుకు విముక్తి**

**హైదరాబాద్, మే 30:** హైడ్రా మరో భారీ అపరేషన్ చేపట్టింది. కబ్జాకు గురైన చెరువును పరిరక్షించింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ-నార్సింగి గ్రామాల పరిధిలో హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది. ముష్కిన్ చెరువు అభివృద్ధి పేరుతో చేస్తున్న కబ్జాలకు చెక్ పెట్టింది. చెరువులో.. రూ.5,500 కోట్ల విలువైన కబ్జాలను తొలగించి భూమి చుట్టూ ఫెన్సింగ్ వేస్తోంది. హెచ్ఎండీఏ లెక్కల ప్రకారం చెరువు 52.20 ఎకరాల పరిధిలో ఉండగా.. చెరువు మధ్యలోంచి కట్ట నిర్మించి 34.21 ఎకరాలు కబ్జా చేసే ప్రయత్నం జరిగిందని హైడ్రా పేర్కొంది. సీఎస్ఆర్ నిధులతో చెరువు అభివృద్ధి పనులు చేపట్టిన నిర్మాణ సంస్థ.. అభివృద్ధి మాటున కబ్జాకు ప్రయత్నించింది. గ్రామ రికార్డుల ప్రకారం చెరువు పరిధి 59.11 ఎకరాలు కాగా.. ఇందులో ప్రభుత్వ శిఖం 20.23 ఎకరాలు, మిగతా అంతా పట్టాభూమి. అక్కడ ఎలాంటి నిర్మాణపనులు చేపట్టరాదనే నిబంధల్ని ఉల్లంఘించిన రియల్టర్లు.. పేదల పేరుతో గుడిసెలు వేసి కొట్టేయాలని ప్రయత్నించారు. ఖాళీ చేయాలని రెండు నెలల సమయం ఇచ్చిన హైడ్రా.. హద్దులు నిర్ధారించి ఫెన్సింగ్ వేస్తోంది. చెరువు మధ్యలో వేసిన కట్టను తొలగించింది.

# ఫిర్యాదుదారులకు అందుబాటులో పోలీసులు

**పనితీరు మెరుగు పర్చుకుని సాగాలి**

**టెక్నికల్ సేవల కోసం డిజిపి టెక్ టీమ్ ఏర్పాటు**

**పోలీస్ అధికారులతో డిజిపి ఆనంద్ సమీక్ష**

**హైదరాబాద్,మే30:** ఫిర్యాదుదారుల కోసం పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని డీజీపీ ఆనంద్ సూచించారు. సీసీటీఎన్ఎస్ వ్యవస్థ పనితీరు సరిగా లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్‌స్పెక్టర్ల నుంచి ఎస్పీలు, పోలీస్ కమిషనర్ల వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన డీజీపీ, పాత పద్ధతులను విడిచిపెట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ముందుండాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ అధికారి క్రమశిక్షణతో వ్యవహరించాలని స్పష్టం చేశారు.ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా గ్రేహౌండ్స్, ఎస్ఐబీ విభాగాలను పునర్ వ్యవస్థీకరించాల్సిన అవసరం ఉందని డీజీపీ తెలిపారు. అలాగే సైబర్ క్రైమ్, డ్రగ్స్ నియంత్రణపై ప్రతి అధికారి కట్టుబడి పనిచేయాలని సూచించారు. త్వరలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో, ఫుడ్ అడల్టేషన్ వింగ్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు డీజీపీ వెల్లడించారు. జూనియర్లు సీనియర్లకు గౌరవం ఇవ్వాలని, పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. టెక్నికల్ సేవల కోసం ప్రత్యేకంగా డీజీపీ టెక్ టీమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి జిల్లా ఎస్పీ, పోలీస్ కమిషనర్లు క్రైమ్ రివ్యూ తప్పకుండా నిర్వహించాలని, యూనిట్ హెడ్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేయాలని డీజీపీ ఆనంద్ ఆదేశించారు.

# మోటార్లకు మీటర్లు పెడితే పోటీ చేయం

- ఉచిత విద్యుత్ ఆపితే రాజకీయాల నుంచే తప్పుకుంటా
- లేకుంటే బీఆర్ఎస్ రాజకీయాల నుంచి తప్పకుంటుందా
- రైతుల ముసుగులో లబ్ధికి కేసీఆర్ రాజకీయ ఎత్తుగడలు
- హరీశ్‌రావు భవిష్యత్తు ఆయన చేతుల్లోనే లేదు
- మహేశ్ గౌడ్‌ది నాది విన్నింగ్ కాంబినేషన్
- ధాన్యం కొనకపోతే బీజేపీ నేతల ఇళ్ల ముందు పోస్తాం
- మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్



**హైదరాబాద్, మే 30:** తెలంగాణలో వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేసినా, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ నిలిపివేసినా తాము ఎన్నికల్లో పోటీ చేయబోమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. అదే విధంగా తాము ఉచిత విద్యుత్ కొనసాగిస్తే బీఆర్ఎస్ రాజకీయాల నుంచి తప్పుకుంటుందా అని మాజీ సీఎం కేసీఆర్‌కు బహిరంగ సవాల్ విసిరారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన పలు రాజకీయ, పరిపాలనా అంశాలపై స్పందించారు. రైతుల ముసుగులో కేసీఆర్ రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నారని సీఎం ఆరోపించారు. దేశంలోనే తొలిసారిగా రైతుల కోసం ప్రత్యేకంగా 'రైతు డిస్కం' ఏర్పాటు చేస్తున్నామని, దీని ద్వారా విద్యుత్ పంపిణీలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతుందని చెప్పారు. వ్యవసాయ విద్యుత్ వినియోగాన్ని సమర్థంగా నిర్వహించేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ ఎప్పుడూ చెప్పలేదని సీఎం పేర్కొన్నారు. అయినప్పటికీ బీఆర్ఎస్ రాజకీయ ప్రయోజనాల కోసం ఈ అంశాన్ని పదేపదే లేవనెత్తుతోందని విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాట్లాడుతూ, ప్రభుత్వం ఏడాదికి రూ.70 వేల కోట్లు అప్పు చేస్తుంటే, గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న రూ.95 వేల కోట్ల అప్పులను తీర్చాల్సి వస్తోందన్నారు. తాము ఎఫ్ఆర్‌బీఎం పరిమితుల్లోనే అప్పులు తీసుకుంటున్నామని వివరించారు.

**ధాన్యం కొనుగోలుపై కేంద్రంపై మండిపాటు**

ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. మద్దతు ధర ప్రకటించడం తప్ప ఒక్క గింజ కూడా కొనుగోలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించిందని, తడిచిన ధాన్యానికీ మద్దతు ధర చెల్లిస్తున్నామని తెలిపారు. సన్న వడ్లకు బోనస్ కూడా ఇస్తామని హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోలు విషయంలో బీజేపీ ఎంపీలు, నేతలు కేంద్రంపై ఒత్తిడి తేవాలని, లేకపోతే వారి ఇళ్ల ముందే ట్రాక్టర్లతో వడ్లు పోస్తామని హెచ్చరించారు. ప్రస్తుతం కేంద్రం రాష్ట్ర ధాన్యంలో కేవలం 32 శాతం మాత్రమే కొనుగోలు చేస్తోందని ఆరోపించారు.

**హరీశ్‌రావుపై ఆసక్తికర వ్యాఖ్యలు**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు రాజకీయ భవిష్యత్తుపై కూడా సీఎం వ్యాఖ్యానించారు. హరీశ్‌రావు భవిష్యత్తు ఆయన చేతుల్లోనే లేదని అన్నారు. గతంలో ఆయన వైఎస్ రాజశేఖరరెడ్డి వద్దకు వెళ్లారని, ప్రస్తుతం కూడా ఎవరెవరితో మాట్లాడుతున్నారో తనకు తెలుసని వ్యాఖ్యానించారు. ఇటీవల పార్టీ సమావేశాన్ని వదిలి ఢిల్లీకి ఎందుకు వెళ్లారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ భవిష్యత్తులో కలిసి పోటీ చేసే అవకాశాలు ఉన్నాయనే అనుమానం వ్యక్తం చేశారు. ఇదులకుంట చెరువు అక్రమాలపై హరీశ్‌రావు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.

**తెలంగాణపై వివాదాస్పద వ్యాఖ్యలకు చెక్**

ఎన్టీఆర్ విగ్రహం, తెలంగాణ అంశాలపై ఇటీవల చెలరేగిన వివాదాలపై స్పందించిన సీఎం, ప్రాంతీయ లేదా కులపరమైన వివాదాలు సృష్టించడం బుద్ధిలేనితనమని అన్నారు. తెలుగుదేశం పార్టీ తెలంగాణ గడ్డపైనే పుట్టిందని, ప్రాంతీయ భావోద్వేగాలను రెచ్చగొట్టే రాజకీయాలకు తాను దూరమని స్పష్టం చేశారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో తనది విజయవంతమైన రాజకీయ కాంబినేషన్ అని సీఎం పేర్కొన్నారు. తమ నాయకత్వంలో పార్టీ వరుస విజయాలు సాధించిందని, భవిష్యత్తులోనూ అదే కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహేశ్ గౌడ్‌కు కీలక పదవి దక్కే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. జీహెచ్ఎంసీ ఎన్నికలపై ఇప్పుడే ఆత్రుత అవసరం లేదని, తన దృష్టి మొత్తం రాష్ట్ర అభివృద్ధిపైనే ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# గంటన్నరలోనే రాష్ట్ర వేడుకలు!

- ఎండల తీవ్రతతో వేళల్లో మార్పు
- ఉదయానికే ముగింపు.. వేళల్లో మార్పులు
- 8.30కే ఆరంభం.. 10 గంటలకల్లా కార్యక్రమాల పూర్తి
- పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలు
- ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు
- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో కొత్త షెడ్యూల్



**హైదరాబాద్, మే 30:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న తీవ్ర ఎండలు, అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఈసారి అధికారిక వేడుకలను ఉదయం వేళల్లోనే పూర్తి చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జూన్ 2న జరిగే రాష్ట్ర అవతరణ ఉత్సవాలను గంటన్నర వ్యవధిలో ముగించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే ప్రధాన కార్యక్రమం ఉదయం 8.30 గంటలకు ప్రారంభం కానుంది. జాతీయ పతాకావిష్కరణ, గౌరవ వందనం, ప్రభుత్వ సందేశం, సాంస్కృతిక కార్యక్రమాలు సహా అన్ని అధికారిక కార్యక్రమాలను ఉదయం 10 గంటల కల్లా పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు పైగా నమోదవుతున్న నేపథ్యంలో వేడుకలకు హాజరయ్యే ప్రజలు, విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఎండల బారిన పడకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా ఉదయం తర్వాత ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉండటంతో కార్యక్రమాలను ముందుగానే నిర్వహించనున్నారు. వేడుకలకు వచ్చే ప్రజల కోసం తాగునీరు, మజ్జిగ, వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, నీడ సదుపాయాలు, అత్యవసర చికిత్స ఏర్పాట్లు కల్పించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. భద్రతా ఏర్పాట్లతో పాటు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు కూడా చేపట్టనున్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడమే కాకుండా ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఎండల తీవ్రత మధ్య నిర్వహించే ఈ వేడుకల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

# సింగరేణిపై బాల్క సుమన్ వ్యాఖ్యలు

**కేసు పెట్టి అరెస్ట్ చేసిన పోలీసులు**

**ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూనే ఉంటా: బాల్క**



**హైదరాబాద్, మే 30:** బీఆర్ఎస్ పార్టీ కీలక నేత బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. సింగరేణిపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. బాల్క సుమన్‌ను నాంపల్లి కోర్టుకు తరలించారు. పోలీసులు అరెస్ట్ చేయడానికి ముందు బాల్క సుమన్ మీడియాతో మాట్లాడుతూ.. 'నేను ఎక్కడికీ పారిపోలేదు. తెలంగాణ భవన్‌లోనే ఉన్నా. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే జైలుకు పంపుతున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నాపై 250కి పైగా కేసులు పెట్టారు. క్యాతనపల్లి ఎన్నిక సమయంలోనూ నన్ను జైల్లో పెట్టారు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నన్ను టార్గెట్ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రశ్నిస్తూనే ఉంటాం. సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు ఇస్తామన్నారు. దానినే ప్రశ్నించా. మరోసారి నన్ను జైలుకు పంపాలని రేవంత్, వివేక్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నన్ను జైలుకు పంపి పైశాచిక ఆనందం పొందాలని చూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రశ్నిస్తూనే ఉంటాం' అని అన్నారు. బాల్క సుమన్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది. ఆనంద్ అనే వ్యక్తి బాల్క సుమన్‌పై నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బొగ్గు గని కార్మికుల సమావేశంలో బాల్క సుమన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదులో పేర్కొన్నాడు. 'సింగరేణిని తగలపెట్టండి. మిలిటెంట్ యాక్టివిటీ చేయాలి. ఆఫీస్‌లను తగలబెడదాం. నెల రోజులు జైలుకు పోయి వస్తాము' అని బాల్క సుమన్ కామెంట్లు చేసినట్లు ఆనంద్ తెలిపాడు.

# తెలుగు రాష్ట్రాల్లో భానుడి భగభగ

- 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు.. ప్రజలు ఉక్కిరిబిక్కిరి
- ఎల్‌నినో ప్రభావంతో ఆలస్యంగా రుతుపవనాలు..



**అమరావతి/హైదరాబాద్, మే 30:** తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత ఏమాత్రం తగ్గడం లేదు. వడగాలులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నప్పటికీ ఉష్ణోగ్రతలు మాత్రం తగ్గడం లేదు. మరోవైపు పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న సూపర్ ఎల్‌నినో ప్రభావంతో నైరుతి రుతుపవనాల రాక ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలంగాణలో పలుచోట్ల 45 డిగ్రీలకుపైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలోని 17 జిల్లాల్లో తీవ్ర ఎండలు నమోదవగా, మంచిర్యాల జిల్లా తాండూరులో అత్యధికంగా 46.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. పెద్దపల్లి, వరంగల్ జిల్లాల్లో 46.3 డిగ్రీలు, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, కుమురం భీం ఆసిఫాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో 46.2 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం జూన్ 1 నుంచి అక్టోబర్ వరకు కొనసాగే నైరుతి రుతుపవనాల కాలంలో దేశవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. దీనికి ప్రధాన కారణం ఎల్‌నినో ప్రభావమేనని నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా దేశంలోని పలు ప్రాంతాల్లో వర్షాల కొరత ఉండే అవకాశం ఉన్నట్లు హెచ్చరిస్తున్నారు. అయితే తెలంగాణలో మాత్రం సాధారణం నుంచి సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా హైదరాబాద్‌తో పాటు మధ్య తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్లు వెల్లడించింది. ఈ వర్షాలు భూగర్భ జలాల పునరుద్ధరణకు ఉపయోగపడతాయని పేర్కొంది. వాతావరణ నిపుణుల అభిప్రాయం ప్రకారం ఈ ఏడాది వానాకాలం 2018 పరిస్థితులను తలపించే అవకాశం ఉంది. జూన్, జూలై నెలల్లో సాధారణ వర్షాలు కురిసినా, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వర్షాల తీవ్రత తగ్గే అవకాశముందని అంచనా వేస్తున్నారు. గత ఐదు నుంచి ఆరు సంవత్సరాలతో పోలిస్తే ఈసారి రుతుపవన వర్షాలు తక్కువగా ఉండొచ్చని చెబుతున్నారు. దక్షిణ, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్షాల లోటు కనిపించే అవకాశం ఉండగా, మధ్య తెలంగాణలో మాత్రం ఆశాజనక వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు జూన్ రెండో వారంలో ప్రవేశించే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని, రైతులు పంటల ప్రణాళికలను వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రూపొందించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎండలు, ఆలస్యమవుతున్న రుతుపవనాలు రైతుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి.

# అధికారంలోకి వస్తాం.. 111జీవో ఎత్తివేస్తాం!

- తెలంగాణ రక్షణ సేనతోనే రాష్ట్ర హక్కుల పరిరక్షణ
- ఎలాంటి గ్యారంటీ లేకుండా యువతకు రూ.20 కోట్ల వరకు రుణాలు
- గుంపు మేస్త్రీపై పోరాటానికి ప్రజలంతా సిద్ధం కావాలి
- టీఆర్ఎస్ చీఫ్ కవిత పిలుపు
- మొయినాబాద్ లో టీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ



**మొయినాబాద్:** తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వచ్చిన వెంటనే 111 జీవోను పూర్తిగా ఎత్తివేస్తామని ఆ పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. మొయినాబాద్ మండల కేంద్రంలో పర్యటించిన ఆమె, అక్కడ ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానికంగా టీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కవిత మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వంపై, ముఖ్యంగా సీఎంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "నాకు రియల్ ఎస్టేట్ వ్యాపారం ఒక్కటే బాగా వచ్చు అని చెప్పుకున్న ఆ గుంపు మేస్త్రీ, చివరకు ఇక్కడున్న ఆ ఒక్క వ్యాపారాన్ని కూడా పూర్తిగా ఊడగొట్టాడు" అని ఘాటుగా విమర్శించారు. ఈ గుంపు మేస్త్రీ అరాచకాలపై తిరగబడటానికి, రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటానికి ప్రజలంతా సిద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు.

### జీవో 111 ఎత్తివేతతోనే రైతులకు మేలు:

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే అన్ని సమస్యలు సమసిపోతాయని ప్రజలు ఆశించారని, కానీ నేటికీ ఆ ఆకాంక్షలు నెరవేరలేదని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సాధించుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి, ఇక్కడి ప్రజల హక్కులను కాపాడటానికే 'తెలంగాణ రక్షణ సేన' ఒక కొత్త రాజకీయ శక్తిగా పుట్టుకొచ్చిందని ఆమె పేర్కొన్నారు. చేవెళ్ల, మొయినాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రస్తుతం ఎకరం భూమి ధర వంద కోట్ల రూపాయలు పలుకుతోందని గుర్తుచేశారు. ఈ ప్రాంతంలోని 120 గ్రామాలకు గుదిబండగా మారిన 111 జీవోను ఎత్తివేస్తేనే స్థానిక రైతులకు నిజమైన మేలు జరుగుతుందన్నారు. "ఇంట్లో పిల్లల పెళ్లిళ్ల కోసమో, అవసరాల కోసమో ఒక పావు ఎకరం భూమి అమ్ముకున్నా రైతులకు మంచి ధర వచ్చే పరిస్థితి ఉంటుంది. ఎన్నికల ముందు అన్ని పార్టీలు ఈ జీవో ఎత్తివేస్తామని చెబుతాయి కానీ, అధికారంలోకి వచ్చాక పట్టించుకోవడం లేదు. మా పార్టీ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది.. 111 జీవోను రద్దు చేస్తుందని నేను మీకు హామీ ఇస్తున్నా" అని ప్రకటించారు.

### ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలి

చేవెళ్ల, మొయినాబాద్ నియోజకవర్గాల పరిధిలో ఎక్కువ మంది రైతులు, రియల్ ఎస్టేట్ రంగంపై ఆధారపడిన వ్యాపారులే ఉన్నారని, ఈ ప్రభుత్వం వల్ల వారంతా నష్టపోతున్నారని కవిత ఆరోపించారు. అందుకే ఈ పాలకులపై తిరుగుబాటు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. తమ పార్టీ సిద్ధాంతాలను నమ్మి పెద్ద ఎత్తున మైనార్టీ సోదరులు పార్టీలో చేరుతున్నారని, వారి చేరికతో పార్టీ మరింత బలోపేతమైందని హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడున్న గంగా-జమునా తెహజీబ్ సంస్కృతిని, మత సామరస్యాన్ని చెడగొట్టాలని చూసే శక్తులకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

### యువతకు, మహిళలకు పెద్దపీట:

తెలంగాణ వస్తే రాష్ట్రంలోని ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు వస్తాయని భావిస్తే నిరాశే మిగిలిందని కవిత వ్యాఖ్యానించారు. మహిళలకు కచ్చితంగా లబ్ధి చేకూర్చాలనే బలమైన సంకల్పంతోనే తాను సొంతంగా పార్టీ పెట్టానని వివరించారు. "ఒక ఆడబిడ్డగా, మీ సోదరిగా ఇక్కడి మహిళలు పడుతున్న కష్టాలు, సమస్యలన్నీ నాకు పూర్తిగా తెలుసు. అలాగే మన నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు రావాల్సి ఉంది" అని చెప్పారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు అవసరమైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు ఎలాంటి శరతులు, గ్యారంటీలు లేకుండా రూ.2 లక్షల నుంచి రూ.20 కోట్ల వరకు భారీ ఆర్థిక రుణాలను అందిస్తామని కల్వకుంట్ల కవిత భరోసా ఇచ్చారు.

# విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

### మంత్రి దామోదర రాజనర్సింహ

**సంగారెడ్డి, మే 30:** రాష్ట్రంలో విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. శనివారం సంగారెడ్డి కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి విద్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులకు అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మైనర్, మేజర్ మరమ్మత్తులు చేపట్టడంతో పాటు అదనపు తరగతి గదుల నిర్మాణం, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, ప్రహరీ గోడల నిర్మాణం, పాఠశాల భవనాలకు ఆకర్షణీయమైన రంగులు వేయడం వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పాఠశాలలను విద్యార్థులు చూసిన వెంటనే చదువుపై ఆసక్తి పెరిగేలా, పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని మంత్రి పేర్కొన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలురు, బాలికల వసతి గృహాల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి విద్యార్థులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన వాతావరణం కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా బాలికల వసతి గృహాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ భద్రత, పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య సదుపాయాలు మరియు ఇతర అవసరమైన వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బుధేరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉ



ర్దూ మీడియం ప్రారంభానికి సంబంధించి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని మంత్రి ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో విద్యాసంస్థలు, వసతి గృహాలు కీలక పాత్ర పోషిస్తున్నందున సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు.

# హైదరాబాద్‌పై నజర్

- జీహెచ్ఎంసీ ఎన్నికలే ప్రధాన లక్ష్యమా?
- తెలంగాణ అస్తిత్వం వర్సెస్ సెట్లర్ ఓట్ల చర్చ
- మారుతున్న నగర రాజకీయ సమీకరణాలు
- గుర్తింపు రాజకీయాల వైపు మళ్లుతున్న ప్రచారం
- ప్రధాన పార్టీల ఫోకస్ అంతా గ్రేటర్‌పైనే



**హైదరాబాద్, మే 30:** గ్రేటర్ హైదరాబాద్ రాజకీయాలు కొత్త దశలోకి అడుగుపెడుతున్నాయనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. నగర అభివృద్ధి, ట్రాఫిక్ సమస్యలు, మూసీ ప్రక్షాళన, చెరువుల పరిరక్షణ వంటి పట్టణ అంశాలతో పాటు ప్రాంతీయ భావోద్వేగాలు, సామాజిక గుర్తింపు రాజకీయాలు కూడా ఎన్నికల చర్చలో భాగమవుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. జీహెచ్ఎంసీ ఎన్నికలు ఇంకా అధికారికంగా ప్రకటించకపోయినా, ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటికే హైదరాబాద్ ఓటర్ల మనోభావాలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇటీవల నగరంలో చోటుచేసుకున్న కొన్ని రాజకీయ, సామాజిక పరిణామాలు తెలంగాణ అస్తిత్వం, సెట్లర్ ఓటు, ప్రాంతీయ భావోద్వేగాల చుట్టూ కొత్త చర్చకు దారితీశాయి. సోషల్ మీడియాలో తెలంగాణ-ఆంధ్ర వాదనలు మళ్లీ వినిపించడం, రాజకీయ నాయకుల వ్యాఖ్యలు వైరల్ కావడం, కొన్ని ప్రతీకాత్మక అంశాలపై వివాదాలు చెలరేగడం నగర రాజకీయాలపై ప్రభావం చూపుతున్నట్లు కనిపిస్తోంది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల తర్వాత అత్యంత ప్రతిష్ఠాత్మక ఎన్నికలుగా జీహెచ్ఎంసీ ఎన్నికలను రాజకీయ పార్టీలు పరిగణిస్తున్నాయి. రాష్ట్ర రాజకీయ, ఆర్థిక, మీడియా కేంద్రంగా ఉన్న హైదరాబాద్‌లో ఆధిపత్యం సాధించడం ఏ పార్టీకి అయినా కీలకంగా మారింది. అందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మూడు పార్టీలు కూడా నగర ఓటర్లపై ప్రత్యేక వ్యూహాలతో ముందుకెళ్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. హైదరాబాద్‌లో సెట్లర్ ఓటు ప్రభావం చాలా కాలంగా చర్చలో ఉన్న అంశమే. కోస్తా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల నుంచి వచ్చి నగరంలో స్థిరపడిన ఓటర్లు అనేక డివిజన్లలో ఫలితాలను ప్రభావితం చేసే స్థాయిలో ఉన్నారని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అదే సమయంలో తెలంగాణ ఉద్యమం ద్వారా రాజకీయ చైతన్యం పొందిన వర్గాలు కూడా తమ గుర్తింపును కీలక అంశంగా చూస్తున్నాయి. దీంతో సెట్లర్ ఓటు, తెలంగాణ అస్తిత్వ ఓటు రెండూ ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి. అధికార కాంగ్రెస్ అభివృద్ధి, పరిపాలనను ప్రధాన అజెండాగా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుండగా, బీజేపీ జాతీయ రాజకీయ అంశాలతో పాటు నగరంలో తన బలాన్ని విస్తరించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. మరోవైపు బీఆర్ఎస్ తెలంగాణ ఉద్యమ వారసత్వాన్ని మళ్లీ ప్రజల ముందుకు తీసుకురావాలనే ప్రయత్నంలో ఉన్నట్లు కనిపిస్తోంది. అయితే జీహెచ్ఎంసీ ఎన్నికల అసలు నరేటివ్ ఏదన్నది ఇంకా స్పష్టతకు రాలేదు. నగర సమస్యలే ప్రధాన చర్చగా మారుతాయా? లేక తెలంగాణ అస్తిత్వం, ప్రాంతీయ భావోద్వేగాలు, గుర్తింపు రాజకీయాలే ఎన్నికల కేంద్రబిందువుగా నిలుస్తాయా? అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు చూస్తే హైదరాబాద్ రాజకీయాలు కేవలం అభివృద్ధి చర్చలకే పరిమితం కాకుండా కొత్త సామాజిక, రాజకీయ సమీకరణాల వైపు కదులుతున్నట్లు కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో పార్టీల ప్రచార వ్యూహాలు, ప్రజా స్పందనే ఈ ఎన్నికల దిశను నిర్ణయించే అవకాశముంది.



# కాంగ్రెస్‌ను బొంద పెట్టేందుకు ప్రజలు సిద్ధం

### జీవో-17 రద్దయ్యే వరకు పోరాటం ఆగదు: కేటీఆర్
### కాంట్రాక్టుల్లో రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ మోసం
### 2028లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది
### 50 వేల మందిని కాంట్రాక్టర్లుగా తయారు చేస్తాం

**హైదరాబాద్, మే 30:** కాంగ్రెస్‌ను బొంద పెట్టేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కాంట్రాక్టుల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలను మోసం చేసిందని విమర్శించారు. చిన్న కాంట్రాక్టర్లను రోడ్డుపైకి తెచ్చిన జీవో నెం.17ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ (జేఏసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో పాల్గొన్న కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికలకు ముందు 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీలు, వందలాది హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు అన్ని వర్గాలను నట్టేట ముంచిందని ఆరోపించారు. చేవెళ్ల, కామారెడ్డి డిక్లరేషన్లలో ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం, బీసీలకు 42 శాతం చొప్పున మొత్తం 72 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను పూర్తిగా విస్మరించి, బడుగు వర్గాలకు అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. గురుకుల పాఠశాలల్లో స్థానిక చిన్న కాంట్రాక్టర్లు సరఫరా చేసే కూరగాయలు, పాలు, చికెన్, బ్రెడ్ వంటి వస్తువుల టెండర్లను కూడా పెద్ద కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు జీవో నెం.17ను తీసుకొచ్చారని ఆరోపించారు. దీనివల్ల వేలాది మంది చిన్న కాంట్రాక్టర్లు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. జీవో నెం.17 రద్దయ్యే వరకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు కాంట్రాక్టుల్లో న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం "రెన్యువల్ ముఖ్యమంత్రి" మాత్రమేనని విమర్శించిన ఆయన, 2028లో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బడుగు, బలహీన వర్గాలకు చెందిన 50 వేల మంది యువతను కాంట్రాక్టర్లుగా తీర్చిదిద్దుతామని కేటీఆర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థిని భవితకు అండగా మంత్రి కోమటిరెడ్డి

### స్కూల్ ఫీజు రూ.60 వేలు చెల్లింపు..
### అదనంగా రూ.20 వేలు ఆర్థిక సాయం

**హైదరాబాద్, మే 30:** రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మరోసారి తన మానవతా హృదయాన్ని చాటుకున్నారు. పదో తరగతిలో 600 మార్కులకు 582 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచిన విద్యార్థిని భవిత, ఆర్థిక ఇబ్బందుల కారణంగా స్కూల్ ఫీజు చెల్లించలేక సర్టిఫికెట్లు పొందలేకపోతున్న విషయం సోషల్ మీడియా ద్వారా మంత్రి దృష్టికి చేరింది. వెంటనే స్పందించిన మంత్రి కోమటిరెడ్డి, విద్యార్థిని వివరాలు తెలుసుకుని స్కూల్ ప్రిన్సిపల్‌తో స్వయంగా మాట్లాడారు. అనంతరం భవితను మినిస్టర్స్ క్వార్టర్స్‌కు పిలిపించి ఆమె విద్యాభ్యాసం, కుటుంబ పరిస్థితుల గురించి ఆరా తీశారు. పాలిసెట్‌లో రాష్ట్ర స్థాయిలో 634వ ర్యాంకు సాధించిన భవిత ఉన్నత విద్యపై ఆసక్తి వ్యక్తం చేయగా, మంత్రి వెంటనే స్కూల్‌కు బకాయిగా ఉన్న రూ.60 వేల ఫీజును చెల్లించి సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే తక్షణ అవసరాల కోసం రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. భవిష్యత్తులో ఉన్నత చదువులకు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చిన మంత్రి, అవసరమైతే ల్యాప్‌టాప్ సహా ఇతర సాయాల కోసం తనను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మానవత్వంతో చేసే సేవే నిజమైన దైవత్వమని పేర్కొన్నారు. మంత్రి ప్రత్యేక చొరవతో తమ సమస్య పరిష్కారమైందని, ఆయన చేసిన సహాయాన్ని జీవితాంతం మర్చిపోలేమని విద్యార్థిని భవిత, ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.





# జనాభా పెరుగుదల కాదు వసతుల కల్పనే దేశ ప్రగతికి మూలాధారం!

దేశాభివృద్ధి అనగానే చాలామంది జీడీపీ వృద్ధి, పారిశ్రామిక ప్రగతి, సాంకేతిక పురోగతి వంటి అంశాలను ప్రస్తావిస్తారు. కానీ ఒక దేశం నిజంగా అభివృద్ధి చెందిందా లేదా అన్నది అక్కడి ప్రజల జీవన ప్రమాణాలను బట్టి నిర్ణయించాలి. ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, అందుబాటులో వైద్యం, సురక్షిత నివాసం, ఉపాధి అవకాశాలు, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు, సామాజిక భద్రత అందుతున్నాయా లేదా అన్నదే అసలు కొలమానం. ఈ అంశాల్లో ఇంకా అనేక లోపాలు ఉన్న దేశంలో జనాభా పెంపును ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసమన్న ప్రశ్న తలెత్తుతోంది. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జనాభా పెంపుపై చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి. మూడో సంతానానికి రూ.30 వేలు, నాలుగో సంతానానికి రూ.40 వేలు ప్రోత్సాహకంగా ఇస్తామని ప్రకటించడం ద్వారా ఎక్కువ మంది పిల్లలను కనాలని పరోక్షంగా ప్రోత్సహించారు. దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల తగ్గిపోవడం వల్ల భవిష్యత్తులో పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల పునర్విభజనలో నష్టం జరిగే అవకాశాల నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేసినట్లు భావిస్తున్నారు. అయితే రాజకీయ లాభనష్టాల కంటే ప్రజల జీవన ప్రమాణాలే ముఖ్యమన్న వాస్తవాన్ని పాలకులు మరవకూడదు. ప్రస్తుతం దేశంలో ఉన్న జనాభాకే సరిపడా మౌలిక వసతులు అందుబాటులో లేవన్నది వాస్తవం. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల లేమి, ఉపాధ్యాయుల కొరత సమస్యలు కొనసాగుతున్నాయి. లక్షలాది మంది యువత ఉన్నత విద్య పూర్తిచేసినా ఉపాధి కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. పట్టణాల్లో నివాస సమస్యలు, ట్రాఫిక్ రద్దీ, కాలుష్యం, తగిన మౌలిక వసతుల లేమి రోజురోజుకు పెరుగుతున్నాయి.

దేశంలో ప్రతి సంవత్సరం లక్షలాది మంది యువకులు ఉద్యోగ మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నప్పటికీ, వారికి తగిన ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. నిరుద్యోగం ఇప్పటికే తీవ్రమైన సమస్యగా మారింది. మరోవైపు వ్యవసాయ రంగం కూడా అనిశ్చితితో కొట్టుమిట్టాడుతోంది. రైతులు పంటలకు గిట్టుబాటు ధరలు, సాగునీరు, రుణ సౌకర్యాల కోసం పోరాడాల్సి వస్తోంది. ఈ పరిస్థితుల్లో జనాభా పెంపు గురించి మాట్లాడటం కంటే ప్రస్తుతం ఉన్న జనాభాను ఉత్పాదక శక్తిగా మార్చే దిశగా చర్యలు తీసుకోవడం అత్యవసరం. జనాభా పెరుగుదల వల్ల ఏర్పడే సామాజిక, ఆర్థిక ప్రభావాలను కూడా విస్మరించరాదు. అధిక జనాభా కారణంగా వనరులపై ఒత్తిడి పెరుగుతుంది. భూమి, నీరు, ఆహార వనరుల వినియోగం పెరుగుతుంది. పర్యావరణంపై అదనపు భారం పడుతుంది. ఇప్పటికే వాతావరణ మార్పులు, నీటి కొరత, పర్యావరణ సంక్షోభం ప్రపంచ దేశాలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ నేపథ్యంలో జనాభా నియంత్రణను వదిలేసి పెంపును ప్రోత్సహించడం భవిష్యత్ తరాలపై మరింత భారం మోపే ప్రమాదం ఉంది. మహిళల కోణంలో ఈ అంశాన్ని పరిశీలిస్తే మరిన్ని ఆందోళనకర అంశాలు కనిపిస్తాయి. ఇప్పటికీ దేశంలోని అనేక ప్రాంతాల్లో మహిళలు వివాహం, సంతానం, కుటుంబ బాధ్యతల విషయంలో సామాజిక ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నారు. విద్య, ఉద్యోగం, ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలు ముందుకు సాగుతున్న తరుణంలో ఎక్కువ మంది పిల్లలను కనాలని ప్రోత్సహించడం వారిపై అదనపు ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో మహిళల ఆరోగ్య పరిస్థితులు ఇంకా ఆందోళనకరంగానే ఉన్నాయి. ప్రసూతి సమయంలో సరైన వైద్యం అందక తల్లీబిడ్డల మరణాలు సంభవిస్తున్న సంఘటనలు ఇంకా కనిపిస్తూనే ఉన్నాయి. పిల్లలను కనమని చెప్పడం సులభమే. కానీ వారికి నాణ్యమైన విద్య, ఆరోగ్యం, భద్రత, ఉపాధి అవకాశాలు కల్పించగలమా అనే ప్రశ్నకు ముందుగా సమాధానం చెప్పాలి. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రజా పంపిణీ వ్యవస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. పిల్లల పోషణ, విద్య, ఆరోగ్యం కోసం మరిన్ని వనరులు కేటాయించాలి. మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఇవన్నీ చేయకుండా కేవలం నగదు ప్రోత్సాహకాలు ప్రకటించడం సమస్యకు పరిష్కారం కాదు. మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే, జనాభా ఎక్కువగా ఉండటం వల్లే దేశం బలంగా మారుతుందనుకోవడం పొరపాటు. ప్రపంచంలో జనాభా తక్కువగా ఉన్న అనేక దేశాలు అభివృద్ధిలో అగ్రస్థానాల్లో ఉన్నాయి. వారి బలం జనాభా సంఖ్యలో కాదు, మానవ వనరుల నాణ్యతలో ఉంది. విద్యావంతులు, నైపుణ్యం కలిగిన యువత, సమర్థవంతమైన పరిపాలన, నాణ్యమైన మౌలిక వసతులే ఆ దేశాల విజయానికి కారణం. ప్రభుత్వాలు ప్రజల సంఖ్య పెంచడం కంటే ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంపై దృష్టి సారించాలి. ప్రతి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రతి పిల్లవాడికి నాణ్యమైన విద్య, ప్రతి యువకుడికి ఉపాధి అవకాశం, ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన జీవనం అందేలా చర్యలు తీసుకోవాలి. మహిళల విద్య, ఉపాధి, భద్రత, ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలి. మౌలిక వసతుల అభివృద్ధి, మానవ వనరుల నాణ్యత పెంపు ద్వారానే దేశం నిజమైన అభివృద్ధిని సాధించగలదు. అందుకే నేడు అవసరమైన చర్చ "ఎంత మంది పిల్లలను కనాలి?" అనేది కాదు. "ఇప్పుడున్న ప్రజలకు ఎంత మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించగలుగుతున్నాం?" అనేదే. జనాభా పెంపు కంటే మౌలిక వసతుల కల్పనే దేశ భవిష్యత్తును నిర్ణయించే అసలైన అంశం. ప్రజల అవసరాలను తీర్చగలిగినప్పుడే అభివృద్ధి సార్థకమవుతుంది. లేకపోతే జనాభా పెరుగుదల మరో భారంగా మారే ప్రమాదం ఉంది.



డాక్టర్ కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక

# ఉగ్ర కుట్ర భగ్నం



- ఢిల్లీ, ముంబై, పంజాబ్‌లలో భారీ దాడులకు కుట్ర
- ఐఎస్ఐ, దావూద్ లింకులతో 9 మంది అరెస్ట్
- ఉన్నత విద్యావంతులే సూత్రధారులు!



**ఢిల్లీ:** దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో భారీ ఎత్తున ఉగ్రదాడులు జరపడానికి వ్యూహం రచించిన తొమ్మిది మంది నిందితులను ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు అత్యంత చాకచక్యంగా అరెస్టు చేశారు. పట్టుబడిన ఈ ముఠాకు పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ, అలాగే అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంతో నేరుగా సంబంధాలు ఉన్నట్లు పోలీసులు ధృవీకరించారు. నిందితులు ఢిల్లీ, ముంబై, పంజాబ్ ప్రాంతాలకు చెందిన వారని, వీరిలో కొందరు విదేశీయులు కూడా ఉన్నారని ఉన్నతాధికారులు వెల్లడించారు. అరెస్ట్ చేసిన సమయాల్లో వారి స్థావరాల నుంచి పలు అధునాతన ఆయుధాలను, పేలుడు పదార్థాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఉగ్రవాదులు దేశంలోని కీలక మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకున్నట్లు విచారణలో తేలింది. ముఖ్యంగా అణుకేంద్రాలు, అంతర్జాతీయ విమానాశ్రయాలు, రద్దీగా ఉండే రైల్వేస్టేషన్లు, పవర్‌ప్లాంట్లు వంటి వ్యూహాత్మక ప్రాంతాలపై దాడులు చేయడానికి వీరు స్కెచ్ వేశారు. ప్రజల రక్షణలో ఉండే భద్రతా దళాలను కూడా టార్గెట్ చేసే యోచనలో వీరు ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ ఉగ్రమూక కదలికలపై గత కొంతకాలంగా నిరంతరం నిఘా ఉంచిన పోలీస్ యంత్రాంగం, సరైన సమయంలో దాడి చేసి వీరిని అదుపులోకి తీసుకుంది. ఈ కుట్ర వెనుక పాకిస్థాన్ పాత్ర ఏ మేరకు ఉంది, వీరికి విదేశాల నుంచి అందుతున్న ఆర్థిక వనరులు ఎక్కడి నుంచి వస్తున్నాయి, మరియు వీరిని నడిపిస్తున్న విదేశీ హ్యాండ్లర్లు ఎవరు అనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. రాజధాని ఢిల్లీలో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న ముందస్తు సమాచారంతో అక్కడి పోలీసులు పూర్తిగా అప్రమత్తమయ్యారు. నిఘా వర్గాలు, కేంద్ర పారామిలిటరీ దళాల సమన్వయంతో అన్ని జిల్లాల పోలీస్ యూనిట్లు హైఅలర్ట్‌లో ఉన్నాయి. గతేడాది ఎర్రకోట వద్ద జరిగిన పేలుడులో 15 మంది మరణించిన ఉదంతాన్ని దృష్టిలో ఉంచుకుని భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ప్రస్తుత కేసులో పట్టుబడిన నిందితులందరూ ఉన్నత విద్యావంతులు కావడంతో, సాంకేతికతను వాడుకుంటూ సాగుతున్న 'వైట్ కాలర్ ఉగ్రవాదం'పై కూడా పోలీసులు గట్టి నిఘా పెట్టారు.



# సాంకేతిక సమస్యతో సీయూఈటీ పరీక్ష ఆలస్యం

## కేంద్రంపై ప్రతిపక్షాల విమర్శలు

**న్యూఢిల్లీ, మే 30:** డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ) శనివారం పలు పరీక్షా కేంద్రాల్లో సాంకేతిక సమస్యల కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. దీంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోగా, కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నేత అతిషి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. "మొదట నీట్, తరువాత సీబీఎస్ఈ, ఇప్పుడు సీయూఈటీ.. జాతీయ స్థాయి పరీక్షల నిర్వహణలో కేంద్రం వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది" అని ఆమె సోషల్ మీడియా వేదికగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కూడా కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. "నాలుగు పరీక్షలు, కోటి మంది విద్యార్థులు.. కానీ ఒక్క పరీక్షను కూడా సక్రమంగా నిర్వహించలేకపోయారు" అని విమర్శించారు. విద్యా వ్యవస్థను దెబ్బతీసే విధంగా కేంద్రం వ్యవహరిస్తోందని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న ప్రభుత్వానికి యువతే తగిన సమాధానం చెబుతారని అన్నారు. ఈ అంశంపై స్పందించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ), కొన్ని కేంద్రాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తిన కారణంగా పరీక్ష ప్రారంభంలో జాప్యం జరిగిందని తెలిపింది. అయితే సమస్యను వెంటనే పరిష్కరించి పరీక్షలను సజావుగా నిర్వహించామని వెల్లడించింది. ఆలస్యాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు అదనపు సమయం కేటాయించినట్లు పేర్కొంది. అదేవిధంగా మధ్యాహ్నం నిర్వహించాల్సిన కొన్ని షిఫ్టుల సమయాల్లో కూడా మార్పులు చేసినట్లు ఎన్‌టీఏ తెలిపింది. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం కావాల్సిన పరీక్షను సాయంత్రం 4 గంటలకు వాయిదా వేసినట్లు వెల్లడించింది. కేంద్ర, రాష్ట్ర విశ్వవిద్యాలయాలతో పాటు పలు ప్రైవేటు యూనివర్సిటీల్లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సీయూఈటీ పరీక్షను నిర్వహిస్తోంది. ఈ ఏడాది పరీక్షలు మే 11 నుంచి మే 31 వరకు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి.

# ఆందోళనకరంగా నకిలీ నోట్ల చలామణి

## ఆర్‌బీఐ నివేదికలో పలు అంశాలు వెల్లడి

**ముంబయి, మే 30:** దేశంలో నకిలీ నోట్ల అంతకంతకూ పెరిగిపోతున్నాయి. దర్యాప్తు అధికారుల సోదాల్లో పెద్ద మొత్తంలో నకిలీ కరెన్సీ పట్టుబడుతుండటమే ఇందుకు నిదర్శనం. బ్యాంకింగ్ వ్యవస్థలో నకిలీ కరెన్సీ నోట్ల గుర్తింపు 2025-26లో 5.7 శాతం పెరిగిందని భారత రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. దీనికి ఆన్‌లైన లేదా కరెన్సీ రహిత ప్రవాహం పెరగాలని సూచిస్తున్నారు. నోట్ల రద్దు చేసినా నకిలీ నోట్ల ముద్రణ ఆగడం లేదని తెలుస్తోంది. ప్రధానంగా ముఖ విలువ రూ.200, రూ.500 ఉన్న నోట్లే ఇందులో ఎక్కువగా వుంటున్నాయని తెలిపింది. 2025-26లో మొత్తంగా నకిలీ నోట్ల సంఖ్య 2,29,746కి పెరిగిందని, అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య 2,17,396గా వుందని ఆర్‌బీఐ తన వార్షిక నివేదికలో పేర్కొంది. 2024-25లో నకిలీ రూ.500 నోట్లు 20.5 శాతం పెరిగాయి. అంతకుముందు 1,17,722 గుర్తించగా, తర్వాత ఆ సంఖ్య 1,41,907కి చేరింది. అలాగే రూ.20 ముఖ విలువ ఉండే నోట్లు నకిలీ చలామణి కూడా బాగా పెరిగిందని ఆ నివేదిక తెలిపింది. ఏడాది క్రితం 253 నోట్లు బయటపడగా అవి 47.4శాతం పెరిగి 373కి చేరాయి. 200 నకిలీ నోట్ల సంఖ్య తగ్గింది. 2024-25లో 32,600 వుండగా, 2025-26లో 30,591కి పడిపోయింది. అలాగే వంద నోట్ల నకిలీ కూడా తగ్గింది. 51,069 నుండి 45,621కి పడిపోయింది. రూ.50నోట్లు నకిలీ కూడా 12,015 నుండి 10,274కి తగ్గింది. 2 వేల నోట్లు చలామణి నుండి ఉపసంహరించడంతో వాటి నకిలీ దాదాపు పడిపోయిందని చెప్పవచ్చు. అంతకుముందు ఏడాదిలో 3508 బయటపడగా, 2025-26లో ఈ సంఖ్య 824కి తగ్గిపోయింది. ఆర్ బి ఐలో 2.4శాతం అంటే 5,412 నకిలీ నోట్లు కనుగొనగా ఇతర బ్యాంకుల్లో మొత్తంగా 97.6శాతం అంటే 2,24,334 నోట్లు కనుగొన్నారని నివేదిక పేర్కొంది. ఇంకా పోలీసులు, ఇతర ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నవి ఇందులో కలపలేదని తెలిపింది. పాడైపోయిన నోట్లను తీసివేయడం బాగా తగ్గిందని నివేదిక పేర్కొంది. 2025-26లో ఈ సంఖ్య 1.72లక్షల నోట్లుగా వుండగా అంతకుముందు ఏడాది ఈ సంఖ్య 2.38 లక్షలుగా వుంది.



# ఆపరేషన్ సిందూర్ 2.0కు సిద్ధం..

## పాక్‌కు ఆర్మీ చీఫ్ హెచ్చరిక

**న్యూఢిల్లీ, మే 30:** అవసరమైతే 'ఆపరేషన్ సిందూర్ 2.0' చేపట్టేందుకు భారత సాయుధ దళాలు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నాయని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది స్పష్టం చేశారు. దేశ భద్రతకు ఎలాంటి ముప్పు వచ్చినా సమర్థవంతంగా ఎదుర్కొనే సామర్థ్యం భారత త్రివిధ దళాలకు ఉందని పేర్కొన్నారు. పుణెలో నిర్వహించిన నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్‌డీఏ) 150వ పాసింగ్ ఔట్ పరేడ్ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, శాంతి అనేది తాత్కాలిక పరిస్థితి మాత్రమేనని, అవసరమైతే ఆపరేషన్ సిందూర్ రెండో దశకు కూడా సైన్యం సిద్ధంగా ఉంటుందని తెలిపారు. భవిష్యత్ యుద్ధాలు కేవలం భూమి, సముద్రం, ఆకాశానికే పరిమితం కావని, అంతరిక్షం, సైబర్, కాగ్నిటివ్ డొమెయిన్లలో కూడా పోరాటాలు సాగే అవకాశాలు ఉన్నాయని ద్వివేది పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సైనిక వ్యూహాలు, భద్రతా చర్యలు, సాంకేతిక సామర్థ్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు.



ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం తన సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిందని, లక్ష్యాలను కచ్చితత్వంతో ఛేదించే శక్తి తమకు ఉందని నిరూపించిందన్నారు. భవిష్యత్ యుద్ధాల్లో ప్రజల విశ్వాసం, జాతీయ ఐక్యత కూడా కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. గత పదేళ్లలో భారత సాయుధ దళాల సామర్థ్యంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని, ఇందులో యువత పాత్ర ఎంతో ముఖ్యమని ఆర్మీ చీఫ్ తెలిపారు. ఆధునిక యుద్ధ అవసరాలకు అనుగుణంగా డ్రోన్ బెటాలియన్లు, దివ్యాస్త్ర బ్యాటరీలు, శక్తిమాన్ రెజిమెంట్లు, భైరవ్ బెటాలియన్లు వంటి సాంకేతిక ఆధారిత ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. నెట్‌వర్కింగ్, డేటా ఆధారిత యుద్ధ వ్యూహాలు భవిష్యత్‌లో కీలక వనరులుగా మారనున్నాయని పేర్కొన్న ఆయన, డ్రోన్ల వినియోగంపై అన్ని సైనిక శిక్షణ అకాడమీల్లో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. భారత భద్రతకు ఎలాంటి ముప్పు వచ్చినా తగిన ప్రతిస్పందన ఇవ్వడానికి త్రివిధ దళాలు అప్రమత్తంగా, సర్వసన్నద్ధంగా ఉన్నాయని జనరల్ ఉపేంద్ర ద్వివేది స్పష్టం చేశారు.



## తెలుగు మహిళా చైతన్యానికి
# తొలి చిరునామా

### నేడు దేశ బాంధవి దువ్వూరి సుబ్బమ్మ వర్ధంతి

భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో మహిళల పాత్ర ఎంతో విశిష్టమైనది. దేశ స్వేచ్ఛ కోసం పురుషులతో సమానంగా పోరాడి త్యాగాలు చేసిన మహిళల్లో దువ్వూరి సుబ్బమ్మ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లిన తొలి తెలుగు మహిళగా ఆమె చరిత్ర సృష్టించారు. దేశభక్తి, ధైర్యసాహసాలు, సామాజిక సేవతో తెలుగు మహిళలకు ఆదర్శంగా నిలిచిన దువ్వూరి సుబ్బమ్మ వర్ధంతి నేడు. తూర్పుగోదావరి జిల్లా ద్రాక్షారామంలో 1880 నవంబర్‌లో మల్లాది సుబ్బావధాని దంపతులకు జన్మించిన సుబ్బమ్మ చిన్న వయసులోనే దువ్వూరి వెంకయ్యతో వివాహం జరిగింది. అయితే బాల్య వయసులోనే భర్తను కోల్పోయి వితంతువుగా మారారు. ఆ కాలంలో మహిళలపై ఉన్న సామాజిక ఆంక్షలను లెక్కచేయకుండా దేశసేవనే లక్ష్యంగా ఎంచుకున్నారు. మహాత్మా గాంధీ పిలుపుతో స్వాతంత్ర్యోద్యమంలో అడుగుపెట్టిన సుబ్బమ్మ సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ అనేక సభల్లో ప్రసంగించారు. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నందుకు పలుమార్లు జైలు శిక్షను అనుభవించారు. ఒక సందర్భంలో బ్రిటిష్ అధికారులు క్షమాపణ చెబితే విడుదల చేస్తామని చెప్పగా, “నా కాలి గోరు కూడా అలా చేయదు” అని ధైర్యంగా సమాధానమిచ్చి తన దేశభక్తిని చాటుకున్నారు. ఆమె నిబద్ధతను చూసి మహాత్మా గాంధీ సైతం ప్రశంసించారు. స్వాతంత్ర్యోద్యమంతో పాటు మహిళల విద్యాభివృద్ధి కోసం కూడా దువ్వూరి సుబ్బమ్మ విశేషంగా కృషి చేశారు. రాజమండ్రిలో బాలికల కోసం ‘సనాతన స్త్రీవిద్యాలయం’ స్థాపించి విద్యాబోధనకు తోడ్పడ్డారు. మహిళల్లో చైతన్యం పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఖద్దరు ప్రచారం, విరాళాల సేకరణ, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండేవారు. 1923లో కాకినాడలో జరిగిన కాంగ్రెస్ మహాసభల్లో ఆమె అందించిన సేవలకు గుర్తింపుగా ‘దేశ బాంధవి’ అనే గౌరవ బిరుదును ప్రదానం చేశారు. దాదాపు 16 సంవత్సరాల పాటు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) సభ్యురాలిగా సేవలందించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంగా ప్రజలకు స్వీట్లు పంచి ఆనందాన్ని పంచుకున్న సుబ్బమ్మ, జీవితాంతం ప్రజాసేవకు అంకితమయ్యారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మరణించిన రోజునే, 1964 మే 31న ఆమె కన్నుమూశారు. స్వాతంత్ర్యోద్యమంలో ధైర్యసాహసాలతో ముందుండి పోరాడిన దువ్వూరి సుబ్బమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం. దేశభక్తి, త్యాగం, సామాజిక చైతన్యానికి ప్రతీకగా ఆమె చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

# ధూమపానం... ఆరోగ్యానికి హానికరం

### నేడు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం




సొలనేసి కుటుంబానికి చెందిన ఒక చిన్న మొక్క ఆకుల ద్వారా తయారై, కాల్చినప్పుడు పొగను విడుదల చేయడం వలనే దీనికి ‘పొగాకు’ అనే పేరు వచ్చింది. దీని ఆకుల నుండి సిగరెట్లు, చుట్టలు తయారు చేస్తారు. దీనిని కొన్ని రకాల తాంబూలాలలో కూడా ఉపయోగిస్తుంటారు. చారిత్రక ఆధారాల ప్రకారం క్రీస్తు పూర్వం 1400 ఏళ్ల నాడే పొగాకు వాడకం మొదలైంది. ఉత్తర, దక్షిణ అమెరికా ప్రాంతాల్లోని స్థానిక తెగల వారు పొగాకును దేవుని కానుకగా పరిగణించే వారు. వివిధ వేడుకల్లో పొగ తాగడం ఒక ఆచారంగా ఉండేది. పొగాకు చుట్టల నుంచి వెలువడే ధూమ మేఘాల ద్వారా తమ ప్రార్థనలు భగవంతుని చేరుకుంటాయని వారు బలంగా నమ్మేవారు. యూరోపియన్లు అమెరికాలో అడుగు పెట్టడం ప్రారంభమయ్యాక, క్రీస్తుశకం 16వ శతాబ్దం నాటికి పొగాకు క్రమంగా యూరోపియన్ దేశాలకు, ఆ తర్వాత శరవేగంగా ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించింది. బ్రిటిష్ వారి ద్వారా పొగాకు భారతదేశానికి చేరుకుంది. పొగాకు పరిచయం కావడానికి ముందు భారతదేశంలో ఎక్కువగా గంజాయితోనే పొగ తాగేవారు. ఆధునిక వైద్య పద్ధతులు అందుబాటులోకి వచ్చిన తొలినాళ్లలో పొగాకును ఒక ఔషధంగా పరిగణించడం విశేషం. సిగరెట్ల కంపెనీలు వైద్యులతోనే వ్యాపార ప్రకటనలు ఇప్పించి ప్రచారం చేసుకునేవి. 20వ శతాబ్దిలో సగానికి సగం కాలం ఇలాగే గడిచింది. అయితే, పొగాకు వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక అనర్థాలు తలెత్తుతున్నట్లు శాస్త్రీయంగా గుర్తించిన తర్వాతే పరిస్థితిలో మార్పు వచ్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔను) సహా పలు అంతర్జాతీయ ఆరోగ్య సంస్థలు పొగాకు వ్యతిరేక ప్రచారాన్ని తీవ్రం చేశాయి. పలు ప్రభుత్వాలు కూడా పొగాకు వాడకంపై ఆంక్షలు అమలులోకి తెచ్చాయి. బొలీవియా, పెరూ దేశాలను పొగాకు జన్మస్థలంగా పరిగణిస్తారు. క్రిస్టోఫర్ కొలంబస్ యాత్రల ద్వారా ఐరోపాకు తీసుకురాబడిన పొగాకు సాగు.. క్రమంగా ఉత్తర అమెరికా, చైనా, భారతదేశం, పూర్వ యూఎస్ఎస్ఆర్ భూభాగం, ఉజ్బెకిస్తాన్, కజకిస్తాన్, ఉక్రెయిన్ వంటి దేశాలకు విస్తరించింది. పొగాకు




వినియోగం వల్ల ఎదురయ్యే అనర్థాలను వివరించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ 1988 నుంచి ప్రతి ఏటా మే 31వ తేదీని ‘ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం’గా నిర్వహిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం 110 కోట్ల మంది పొగ తాగుతున్నారని, ఏటా పొగాకు కారణంగా దాదాపు 70 లక్షల మంది మరణిస్తున్నారని డబ్ల్యూహెచ్ఓ గణాంకాలు చెబుతున్నాయి. 1987లో జరిగిన ప్రపంచ ఆరోగ్య సంస్థ సమావేశంలో మొదట 1988, ఏప్రిల్ 7ను ధూమపాన రహిత దినోత్సవంగా పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా పొగాకు వినియోగదారులను ఆ రోజున 24 గంటలపాటు పొగాకు ఉత్పత్తులను వాడకుండా ఉండమని కోరారు. ఆ తర్వాత 1988లోనే జరిగిన మరో సమావేశంలో, ప్రతి సంవత్సరం మే 31న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ప్రకటించారు. ప్రపంచంలోనే అత్యధికంగా కిరిబాటి దీవిలో మూడు వంతుల్లో రెండొంతుల మంది పురుషులు, మూడొంతుల మంది మహిళలు ధూమపానానికి అలవాటు పడ్డారు. యూరప్‌లోని మాంటెనెగ్రో దేశంలో 46 శాతం మందికి ఈ అలవాటుంది. గ్రీస్‌లో 50 శాతం మంది మగవాళ్లు, 35 శాతం మంది ఆడవాళ్లు ధూమపానం చేస్తారు. ప్రపంచంలోనే అత్యధికంగా ఈస్ట్ తైమూర్‌లో 80 శాతం మంది పురుషులు పొగ తాగుతుండగా, అక్కడ కేవలం 6 శాతం మంది మహిళలకు మాత్రమే ఆ అలవాటుంది. రష్యాలో 15 ఏళ్లు పైబడిన మగవాళ్లలో 60 శాతం మంది, మహిళల్లో 23 శాతం మంది పొగ తాగుతున్నారు. ఇక తక్కువగా పొగ తాగేవారు ఉండే దేశాల జాబితాలో ఘనా, ఇథియోపియా, నైజీరియా, ఎరిత్రియా, పనామా ముందువరుసలో ఉన్నాయి. ఆఫ్రికా ఖండంలో కేవలం 14 శాతం మంది మాత్రమే పొగ తాగుతారని నివేదికలు చెబుతున్నాయి. ఇటీవలి కాలంలో విస్తృతంగా జరుగుతున్న అవగాహన కార్యక్రమాల ఫలితంగా భారతదేశంలో పొగతాగే వారి సంఖ్య 33.8 శాతం నుంచి 23 శాతానికి తగ్గడం కొంత ఉపశమనం కలిగించే అంశం. సిగరెట్లు, బీడీలు, సిగార్లు, హుక్కా వంటి ధూమపానం, గుట్కా నమలడం కోసం పొగాకును మార్కెట్లో రకరకాలుగా విక్రయిస్తున్నారు. నికోటిన్ అనేది పొగాకులో ఉండే ప్రధాన విష పదార్థం, ఇది మానవులను ధూమపానం వ్యసనానికి బానిసలుగా మారుస్తుంది. పొగాకును ఏ రూపంలో తీసుకున్నా నష్టాలే అధికం. ఇది శరీర అవయవాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఊపిరితిత్తులకు తీవ్ర ముప్పు వాటిల్లి ఎంఫసియా, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సీవోపీడీ) లాంటి ప్రమాదకరమైన వ్యాధులు సోకుతాయి. మెదడులో రక్త ప్రసరణకు అంతరాయం ఏర్పడుతుంది. గొంతు క్యాన్సర్, గుండెపోటు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అంతేకాకుండా, పొగ తాగే వారి పక్కన ఉండి ఆ పొగను పీల్చే (పాసివ్ స్మోకింగ్) వారికి కూడా సమానమైన ముప్పు ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మరణాలకు కారణమవుతున్న క్యాన్సర్‌లు, గుండె జబ్బులు, నాన్-కమ్యూనికెబుల్ వ్యాధులు (ఎన్సీడీ) వంటి దీర్ఘకాల శ్వాసకోశ వ్యాధులు ధూమపానం వలనే సంభవిస్తున్నాయి. పొగాకు ఊపిరితిత్తులను పూర్తిగా దెబ్బతీయడం వల్ల తాగే వారిలో తీవ్ర శ్వాస సంబంధిత సమస్యలతో పాటు అధిక శ్లేష్మంతో కూడిన దగ్గు వస్తుంది. 80 శాతం కంటే ఎక్కువ ఊపిరితిత్తుల క్యాన్సర్ మరణాలకు ధూమపానమే కారణమని తేలింది. ఒక సిగరెట్‌లో 70కి పైగా హానికరమైన, క్యాన్సర్ కలిగించే రసాయనాలు ఉంటాయి. గతంలో కోవిడ్ మహమ్మారి విజృంభించిన సమయంలో పొగ తాగడం చాలా వరకు తగ్గింది. పొగ తాగడం నేరుగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపుతుందనే భయం ఒక కారణమైతే, లాక్‌డౌన్ కట్టుదిట్టమైన చర్యల వల్ల షాపులు మూసివేయడం, ఇళ్ల నుండి బయటికి వెళ్లలేకపోవడం వల్ల పొగాకు వాడకం తాత్కాలికంగా తగ్గింది. సమాజంలో ఈ మహమ్మారి అలవాటును దూరం చేయాలంటే కేవలం చట్టాలు, ఆంక్షలు మాత్రమే సరిపోవు; ప్రతి ఒక్కరిలోనూ స్వీయ నియంత్రణ, ఆరోగ్య స్పృహ పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

# ట్రెండ్ సెట్టర్ ఘట్టమనేని కృష్ణ

### ఆంధ్రా జేమ్స్ బాండ్ జయంతి



తెలుగు జాతి గర్వించదగ్గ గొప్ప నటుడు కృష్ణ. నిజానికి తెలుగు చిత్రసీమలో ఆయన ఒక ట్రెండ్ సెట్టర్. నట శేఖరునిగా, సూపర్ స్టార్ గా స్వయం కృషితో తెలుగు సినీ ప్రేక్షకుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని దక్కించుకున్న గొప్పతనం ఆయనది. ఎన్టీఆర్ లాగా పౌరాణికాల, ఏ ఎన్ ఆర్ లాగా సాంఘికాల, కాంతారావు లాగా జానపదాల, శోభన్ బాబు లాగా కుటుంబ కథా భరితమైన, ఉదాత్తమైన వ్యక్తిత్వం కలిగిన పాత్రలలో నటించకున్నా, చిరంజీవి లాగా నృత్యం చేయ లేక పోయినా, ఇవన్నీ పక్కన పెట్టి, మాస్ ఓరియంటెడ్, ఎంటర్టైనర్ కౌబాయ్ జేమ్స్ బాండ్ చిత్రాలలో నటించి, యువతను థియేటర్ బాట పట్టించి, ఎందరికో రోల్ మోడల్ గా నిలిచిన అసాధ్యుడు కృష్ణ. కృష్ణ సాధించింది మామూలు స్టార్ డమ్ కానే కాదు. ఒక సమయంలో ఊరూరా కృష్ణకు రికార్డు స్థాయిలో 2500 అభిమాన సంఘాలు ఉండేవి అంటే అది సామాన్య విషయం కాదు. సినీ పరిశ్రమలోని 24 క్రాఫ్ట్స్ పై పట్టు ఉన్న కృష్ణ తెలుగు చిత్ర పరిశ్రమలో చేయని ప్రయోగం లేదు. తెలుగు వెండి తెరకు సరికొత్త ఒరవడులు దిద్దుతూ.. ఆయన పరిచయం చేయని కొత్త ప్రయోగం అంటే అతిశయోక్తి కాదు. కృష్ణ (ఘట్టమనేని శివరామ కృష్ణ మూర్తి) తెలుగు సినిమా నటుడు, దర్శకుడు, నిర్మాత. 1942 మే 31 న గుంటూరు జిల్లా, తెనాలి మండలం తెనాలి పట్టణానికి 4 కిలోమీటర్ల దూరంలోని బుర్రిపాలెం గ్రామస్తులైన ఘట్టమనేని వీర రాఘవయ్య చౌదరి, నాగరత్న దంపతుల పెద్ద కొడుకుగా జన్మించాడు. 1964లో ప్రముఖ దర్శక నిర్మాత ఆదుర్తి సుబ్బారావు అందరూ కొత్తవాళ్ళతో తాను తీస్తున్న తేనె మనసులు కోసం కొత్త నటులు కావాలని ఇచ్చిన పత్రికా ప్రకటనకు తన ఫోటోలు పంపించి, పలు వడపోతల తర్వాత ఆదుర్తి సుబ్బారావు ద్వారా కృష్ణన ఇద్దరు కథా నాయకుల్లో ఒకడిగా ఎంపిక కాబడినాడు. అలా తెలుగు చిత్రసీమలో అడుగు పెట్టిన కృష్ణ నట జీవితం ఉదయం, మధ్యాహ్నం మాత్రమే కాక మూడవ షిఫ్ట్ రాత్రి పది గంటల నుంచి తెల్లవారు జామున 2 గంటల వరకు ఉండేది. చివరికి నిద్ర పోతున్న సమయంలో కాస్ట్యూమ్స్ వేసుకుని పడుకుంటే నిద్రిస్తున్న సన్నివేశాలు చిత్రీకరించుకున్న సందర్భాలు ఉన్నాయి. 1968లో కృష్ణ నటించిన 10 సినిమాలు, 1969లో రికార్డు స్థాయిలో 19 సినిమాలు, 1970లో 16 సినిమాలు, 1971లో 11 సినిమాలు, 1972లో 18 సినిమాలు, 1973లో 15 సినిమాలు, 1974లో 13 సినిమాలు, 1975లో 8 సినిమాలు విడుదల కావడం గమనార్హం. 1972లో ఒకే ఏడాది 17 సినిమాలను విడుదల చేసి రికార్డు సృష్టించాడు. ప్రపంచం లో మరే సినీ నటుడికీ ఇలాంటి రికార్డు లేదు.

తెలుగులో “తొలి జేమ్స్ బాండ్ సినిమా” (గూఢచారి 116), తొలి “కౌబాయ్ సినిమా” (మోసగాళ్ళకు మోస గాడు), తొలి “ఫుల్ స్కోప్ సినిమా” (అల్లూరి సీతారామ రాజు), “తొలి 70 ఎంఎం సినిమా” (సింహాసనం) వంటివి సూపర్ స్టార్ కృష్ణ సినిమాలే. తెలుగులో సాంతకేతికం గానూ పలు తొలి తెలుగు సినిమాలు కృష్ణవే. కొల్లేటి కాపురంతో తెలుగులో ఆర్.ఓ. సాంకేతికత పరిచయం చేశాడు. మొదటి ఓఆర్‌డబ్ల్యు కలర్ సాంకేతిక తతో తీసిన సినిమా గూడుపు ఠాణి. తొలి తెలుగు ఫ్యూజీ కలర్ చిత్రం భలే దొంగలు. తెలుగులో 70 ఎంఎం సాంకేతికత ఉపయోగించిన తొలి సినిమా సింహాసనం. సింహాసనం సినిమా స్టీరియోఫోనిక్ 6 ట్రాక్ సాంకేతికతతో సౌండ్ టెక్నాలజీ వాడిన తొలి తెలుగు సినిమా. అల్లూరి సీతారామరాజు తెలుగులో ఫుల్‌స్కోప్ సినిమాల్లో మొదటిది. బాక్సాఫీస్ రికార్డుల పరంగా చూస్తే, మద్రాస్ నగరంలో వంద రోజులు పూర్తిచేసుకున్న తొలి తెలుగు చిత్రంగా చీకటి వెలుగులు, హైదరాబాద్ నగరంలో ఏడాది పాటు ఆడిన తొలి తెలుగు సినిమాగా అల్లూరి సీతారామరాజు నిలిచిపోయాయి. 1982లో భవనం వెంకట్రామ్ ప్రభుత్వం హైదరాబాద్లో పద్మాలయా సంస్థకు స్టూడియో నిర్మించుకోవడానికి జూబ్లీ హిల్స్ లో 10 ఎకరాల స్థలాన్ని ఇవ్వగా, 1983 నవంబరు 21న నాటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు చేతుల మీదుగా పద్మాలయా స్టూడియోస్ ప్రారంభింప చేసుకుని కృష్ణ స్టూడియో యజమాని అయ్యాడు. స్వంత నిర్మాణ సంస్థ పద్మాలయా పిక్చర్స్ ద్వారా 1971లో తీసిన మోస గాళ్ళకు మోసగాడు మాత్రం భారీ విజయాన్ని, సాహసిగా కృష్ణకు పేరును తెచ్చి పెట్టింది. మోస గాళ్ళకు మోసగాడు సినమా ఆంగ్లం లోకి ట్రెజర్ హంట్ పేరిట అనువాదమై 123 దేశాల్లో విడుదలైంది, మంచి విజయాన్ని సాధించింది. కృష్ణకు 1997లో ఫిల్మ్‌ఫేర్ సౌత్ జీవిత సాఫల్య పురస్కారం, 2003లో ఎన్టీఆర్ జాతీయ పుర స్కారం, 2008లో ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్, 2009లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారం వంటి గౌరవాలు లభించాయి. ఆస్ట్రేలియా ప్రభుత్వం కృష్ణను గౌరవిస్తూ ఓ పోస్టల్ స్టాంప్ కూడా విడుదల చేసింది. 1976లో కేంద్ర కార్మిక శాఖ మంత్రి కె.వి.రఘునాథ రెడ్డి చేతుల మీదుగా కృష్ణ “నటశేఖర” బిరుదును అందుకున్నాడు. 1972లో జైఆంధ్ర ఉద్యమం జరిగినప్పుడు కృష్ణ ఆ ఉద్యమానికి బహిరంగంగా మద్దతు నిచ్చాడు. 1984 అక్టోబరులో ఇందిరా గాంధీ దారుణహత్యకు గురైనప్పుడు కృష్ణ ఆమె అంత్యక్రియలకు ఢిల్లీ వెళ్ళి, రాజీవ్ గాంధీని కలవడం జరిగింది. అలా 1984లో కృష్ణ కాంగ్రెస్ పార్టీలో చేరాడు. 1989లో కృష్ణ కాంగ్రెస్ తరఫున ఏలూరు లోక్‌సభ నియోజక వర్గం నుంచి పోటీచేసి విజయం సాధించాడు. 2009 ఎన్నికల్లో వై.ఎస్.రాజశేఖర రెడ్డి కోరక మేరకు కాంగ్రెస్ పార్టీకి కృష్ణ కుటుంబం నైతిక మద్దతు అందించింది. కరువు బాధితుల సహాయ నిధికి సినిమా తారల యాత్ర పేరుతో 1972 అక్టోబరు 28 నుంచి నవంబరు 2 వరకు విజయవాడ, తెనాలి, గుంటూరు, రాజమండ్రి, హైదరాబాద్ లలో తోటి నటీనటులు, సాంకేతిక నిపుణులను కూడగట్టి కార్యక్రమాలు నిర్వహించాడు. వచ్చిన డబ్బు సహాయ నిధికి అందిం చారు. ప్రముఖ నటుడు, నిర్మాత, దర్శకుడు, పద్మాలయా స్టూడియో అధినేత, మాజీ ఎంపీ, సూపర్‌స్టార్ కృష్ణ (80) 2022 సంవత్సరం నవంబర్ 15న కార్డియాక్ అరెస్టుకు గురై, ఆసుపత్రికి తరలించబడి చికిత్స పొందుతూ తనువు చాలించి, ఆయన తుదిశ్వాస విడిచి, అశేష అభిమానులను శోక సంద్రంలో ముంచి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

# జూన్ నుంచి మారనున్న కీలక ఆర్థిక నిబంధనలు

**న్యూఢిల్లీ :** మే నెల ముగిసి జూన్ నెల ప్రారంభం కానున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా పలు కీలక ఆర్థిక నిబంధనలు అమల్లోకి రానున్నాయి. వంటగ్యాస్ ధరల సవరణ నుంచి క్రెడిట్ కార్డుల ఛార్జీలు, మ్యూచువల్ ఫండ్ల నిబంధనలు, ఆధార్ అప్‌డేట్ గడువు వరకు అనేక మార్పులు సామాన్యులపై ప్రభావం చూపనున్నాయి. ప్రతి నెల మాదిరిగానే జూన్ 1న వంటగ్యాస్ సిలిండర్ ధరలను చమురు సంస్థలు సమీక్షించనున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, ముడి చమురు ధరలను బట్టి గృహ, వాణిజ్య సిలిండర్ల ధరల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. భారతీయ రిజర్వు బ్యాంకు విధానాలకు అనుగుణంగా పలు బ్యాంకులు స్థిర నిక్షేపాలు, రుణాలపై వడ్డీ రేట్లను సవరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. కొత్తగా రుణాలు తీసుకునే వారు, ఇప్పటికే నెలవారీ వాయిదాలు చెల్లిస్తున్న వారిపై ఈ మార్పుల ప్రభావం ఉండొచ్చు. జూన్ నుంచి పలు బ్యాంకులు తమ క్రెడిట్ కార్డు నిబంధనల్లో కూడా మార్పులు తీసుకురానున్నాయి. రివార్డు పాయింట్ల పరిమితి, వినియోగ సేవల బిల్లులపై అదనపు రుసుములు, విమానాశ్రయ విశ్రాంతి కేంద్రాల సదుపాయాల విషయంలో మార్పులు ఉండనున్నట్లు సమాచారం. అందువల్ల వినియోగదారులు తమ బ్యాంకుల తాజా నిబంధనలను పరిశీలించాలని సూచిస్తున్నారు. అత్యంత ముఖ్యంగా ఆధార్ వివరాల ఉచిత సవరణకు సంబంధించిన గడువు జూన్ 14తో ముగియనుంది. పేరు, చిరునామా, పుట్టిన తేదీ వంటి వివరాలను ఆన్‌లైన్ ద్వారా ఉచితంగా సవరించుకునే అవకాశం అప్పటి వరకు మాత్రమే ఉంటుంది. గడువు ముగిసిన తర్వాత రుసుము చెల్లించాల్సి రావచ్చు. మరోవైపు మ్యూచువల్ ఫండ్ లావాదేవీలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా మార్చేందుకు కొత్త నిబంధనలు దశలవారీగా అమల్లోకి రానున్నాయి. ఈ మార్పులు పెట్టుబడిదారులకు మరింత భద్రత, సౌలభ్యం కల్పిస్తాయని నిపుణులు చెబుతున్నారు. జూన్ నెలలో అమల్లోకి రానున్న ఈ మార్పులు సామాన్యుల ఆర్థిక ప్రణాళికలపై ప్రత్యక్ష ప్రభావం చూపనున్న నేపథ్యంలో ప్రజలు ముందుగానే అప్రమత్తంగా ఉండాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.






# భారీగా తగ్గిన బంగారం

**హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా బంగారం కొనుగోళ్లలో మందగమనం కనిపిస్తున్న నేపథ్యంలో పసిడి ధరలు తగ్గుముఖం పట్టాయి. బంగారానికి డిమాండ్ గణనీయంగా తగ్గడంతో పాటు విక్రయాలు కూడా భారీగా పడిపోయినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రభావంతో శనివారం బంగారం ధరల్లో గణనీయమైన తగ్గుదల నమోదైంది. శుక్రవారం హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,57,640గా ఉండగా, శనివారం అది రూ.600 తగ్గి రూ.1,57,040కు చేరింది. అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.550 తగ్గి రూ.1,43,950గా నమోదైంది. 18 క్యారెట్ల బంగారం ధర కూడా రూ.450 తగ్గి రూ.1,17,780 వద్ద కొనసాగుతోంది. ప్రధాన నగరాల్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, ముంబై, బెంగళూరులో రూ.1,57,040గా ఉంది. ఢిల్లీలో రూ.1,57,190గా ఉండగా, చెన్నై, మధురై, కోయంబత్తూరులో రూ.1,59,600గా నమోదైంది. బంగారం ధరలు తగ్గుతున్నప్పటికీ అంతర్జాతీయ పరిస్థితులు, పెట్టుబడి ధోరణులు, డిమాండ్ ఆధారంగా ధరల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. కొనుగోలు చేసే ముందు తాజా ధరలను ఒకసారి పరిశీలించాలని సూచిస్తున్నారు.

# ముంబైలో మళ్లీ గ్యాస్ ధరల షాక్




**ముంబై:** మహారాష్ట్ర రాజధాని ముంబయిలో సామాన్యులపై ఇంధన భారం మరింత పెరిగింది. ముంబయి, పరిసర ప్రాంతాల్లో కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ ధరను కిలోగ్రాముకు రూ.2 మేర పెంచినట్లు గ్యాస్ పంపిణీ సంస్థ ప్రకటించింది. కేవలం 16 రోజుల వ్యవధిలో ధరలు పెరగడం ఇది రెండోసారి కావడం గమనార్హం. వాహనాల కోసం వినియోగించే గ్యాస్‌తో పాటు గృహ అవసరాలకు పైప్‌ల ద్వారా సరఫరా చేసే సహజ వాయువు ధరలను కూడా పెంచినట్లు సంస్థ వెల్లడించింది. తాజా సవరణతో ముంబయిలో గ్యాస్ ధర కిలోగ్రాముకు రూ.86కు చేరింది. గృహ వినియోగ గ్యాస్ ధర కూడా స్వల్పంగా పెరిగింది. ఈ తాజా పెంపుతో మే నెల మధ్య నుంచి ఇప్పటివరకు గ్యాస్ ధరలు మొత్తం రూ.4 మేర పెరిగినట్లయింది. దీంతో వాహనదారులు, గృహ వినియోగదారులపై అదనపు భారం పడనుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి లభించే దేశీయ గ్యాస్ కేటాయింపులు తగ్గడం, బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు గ్యాస్ కొనుగోలు చేయాల్సి రావడం, అంతర్జాతీయంగా రూపాయి విలువ క్షీణించడం వంటి కారణాల వల్ల వ్యయం పెరిగిందని సంస్థ తెలిపింది. మరోవైపు దేశంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. పలు నగరాల్లో గ్యాస్ పంపిణీ సంస్థలు ఇప్పటికే ధరలను పెంచగా, మరికొన్ని సంస్థలు కూడా అదే దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. అంతర్జాతీయ మార్కెట్‌లో కొనసాగుతున్న అనిశ్చిత పరిస్థితుల ప్రభావంతో గ్యాస్ ధరల్లో మరిన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. దీంతో వాహనదారులు, గృహిణుల నెలవారీ ఖర్చులు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## గోల్డ్ బాండ్‌లకు భారీ లాభం

ముంబై : సావరిన్ గోల్డ్ బాండ్ పథకంలో పెట్టుబడి పెట్టిన వారికి భారతీయ రిజర్వు బ్యాంకు శుభవార్త అందించింది. 2021-22 రెండో విడత కింద జారీ చేసిన గోల్డ్ బాండ్లకు ముందస్తు విమోచన ధరను ప్రకటిస్తూ యూనిట్‌కు రూ.15,672గా నిర్ణయించింది. ఐదేళ్ల క్రితం ఈ బాండ్లు జారీ చేసిన సమయంలో ఒక్క గ్రాము ధర రూ.4,792గా ఉండగా, ప్రస్తుతం ప్రకటించిన ధరతో పోలిస్తే పెట్టుబడిదారులకు 227 శాతానికి పైగా రాబడి లభించినట్లైంది. దీంతో అప్పట్లో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టిన వారికి ఇప్పుడు సుమారు రూ.3.27 లక్షల విలువ లభించే అవకాశం ఏర్పడింది. రిజర్వు బ్యాంకు నిబంధనల ప్రకారం గోల్డ్ బాండ్ల పూర్తి కాలపరిమితి ఎనిమిది సంవత్సరాలు అయినప్పటికీ, ఐదేళ్లు పూర్తయిన తర్వాత వడ్డీ చెల్లింపు తేదీల్లో ముందస్తు విమోచన సదుపాయం కల్పిస్తారు. ఈ బాండ్లు 2021 జూన్ 1న జారీ కావడంతో ఈ ఏడాది జూన్ 1 నుంచి వాటిని నగదుగా మార్చుకునే అవకాశం కల్పించారు. ముందస్తు విమోచన ధరను నిర్ణయించేందుకు బంగారం మార్కెట్ ధరలను ఆధారంగా తీసుకుంటారు. విమోచన తేదీకి ముందు మూడు పని దినాల్లో నమోదైన స్వచ్ఛమైన బంగారం ముగింపు ధరల సగటు ఆధారంగా ఈ ధరను ఖరారు చేసినట్లు సమాచారం. ఈ నిర్ణయంతో గోల్డ్ బాండ్ పెట్టుబడిదారులకు గణనీయమైన లాభం చేకూరనుంది. బంగారం ధరలు భారీగా పెరగడంతో ఈ పథకం ద్వారా పెట్టుబడి పెట్టిన వారు మంచి రాబడిని పొందుతున్నారని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. సురక్షిత పెట్టుబడితో పాటు బంగారం ధరల పెరుగుదల ప్రయోజనాన్ని అందించే ఈ పథకం మరోసారి పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షిస్తోంది.

# స్పైస్‌జెట్‌కు రూ.124 కోట్ల పన్ను నోటీసు




**న్యూఢిల్లీ :** ప్రముఖ తక్కువ ఖర్చు విమానయాన సంస్థ స్పైస్‌జెట్ మరోసారి ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుంది. జీఎస్టీ రిటర్నులు వరుసగా దాఖలు చేయకపోవడంతో వస్తు సేవల పన్ను శాఖ సంస్థకు రూ.124.65 కోట్ల పన్ను డిమాండ్ నోటీసు జారీ చేసింది. అంతేకాకుండా సంస్థ జీఎస్టీ నమోదు ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసు కూడా జారీ చేసినట్లు సమాచారం. అధికారుల వివరాల ప్రకారం నిర్దేశిత గడువులో రిటర్నులు సమర్పించకపోవడంతో సంబంధిత నిబంధనల ప్రకారం తాత్కాలిక అంచనా ప్రక్రియ చేపట్టి బకాయిలను ఖరారు చేశారు. వివిధ నెలలకు సంబంధించిన పన్ను బకాయిలను కలిపి మొత్తం రూ.124.65 కోట్ల డిమాండ్‌ను నిర్ణయించినట్లు తెలుస్తోంది. జీఎస్టీ నమోదు రద్దుకు సంబంధించి ఇప్పటికే నోటీసు జారీ చేసినప్పటికీ సంస్థ నుంచి ఇంకా పూర్తి స్థాయి సమాధానం అందలేదని అధికారులు పేర్కొన్నట్లు సమాచారం. పెండింగ్‌లో ఉన్న రిటర్నులను వెంటనే దాఖలు చేసి నిబంధనలను పాటించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే స్పైస్‌జెట్ ఆర్థికంగా క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. గత త్రైమాసికంలో కూడా సంస్థ భారీ నష్టాలను నమోదు చేసినట్లు వెల్లడించింది. ఈ పరిణామాల ప్రభావం సంస్థ షేర్లపై కూడా కనిపించినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. పన్ను శాఖ తాజా చర్యలతో స్పైస్‌జెట్ భవిష్యత్ కార్యాచరణపై విమానయాన రంగంలో ఆసక్తికర చర్చ సాగుతోంది. ప్రస్తుతం సంస్థ ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తుందనేది కీలకంగా మారింది.

# జూన్‌లో బ్యాంకులకు వరుస సెలవులు

## ముందుగానే ప్లాన్ చేసుకోండి..!

**హైదరాబాద్ :** జూన్ నెలలో బ్యాంకు ఖాతాదారులు తమ ఆర్థిక లావాదేవీలను ముందుగానే ప్రణాళిక చేసుకోవాల్సిన అవసరం ఉంది. భారతీయ రిజర్వు బ్యాంకు విడుదల చేసిన సెలవుల జాబితా ప్రకారం వారాంతపు సెలవులతో పాటు పలు ప్రాంతీయ పండుగల సందర్భంగా బ్యాంకులు మూసివేయబడనున్నాయి. జూన్ 15న వైఎంఏ డే సందర్భంగా మిజోరాంలో, రాజా సంక్రాంతి పండుగ కారణంగా ఒడిశాలో బ్యాంకులు పనిచేయవు. జూన్ 25న మొహర్రం సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో బ్యాంకులకు సెలవు ఉంటుంది. జూన్ 26న మొహర్రం సందర్భంగా తెలంగాణ, ఢిల్లీ, మహారాష్ట్ర, కర్ణాటక సహా పలు రాష్ట్రాల్లో బ్యాంకు సేవలు నిలిచిపోతాయి. జూన్ 29న సంత్ గురు కబీర్ జయంతి కారణంగా హిమాచల్ ప్రదేశ్‌లో బ్యాంకులు మూసి ఉంటాయి. జూన్ 30న రెమ్నాని పండుగ సందర్భంగా మిజోరాంలో ప్రాంతీయ సెలవు అమలులో ఉంటుంది. ఇవే కాకుండా దేశవ్యాప్తంగా ప్రతి ఆదివారం అయిన జూన్ 7, 14, 21, 28 తేదీల్లో బ్యాంకులు పనిచేయవు. అలాగే రెండో శనివారం జూన్ 13, నాలుగో శనివారం జూన్ 27న కూడా బ్యాంకు శాఖలు మూసి ఉంటాయి. అయితే బ్యాంకు శాఖలకు సెలవులు ఉన్నప్పటికీ ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఏటీఎంలు, యూపీఐ సేవలు యథావిధిగా అందుబాటులో ఉంటాయి. గూగుల్ పే, ఫోన్‌పే, నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ సేవలను వినియోగదారులు ఎలాంటి అంతరాయం లేకుండా ఉపయోగించుకోవచ్చు. నగదు డిపాజిట్లు, చెక్కుల క్లియరెన్స్, డిమాండ్ డ్రాఫ్టులు లేదా ఇతర శాఖాపరమైన పనులు ఉన్నవారు సెలవుల జాబితాను ముందుగానే పరిశీలించి తమ పనులను పూర్తి చేసుకోవాలని బ్యాంకింగ్ నిపుణులు సూచిస్తున్నారు.




# విక్రయాల కోసం భారీ తగ్గింపు

## టెస్లా మోడల్ వై ధరలో రూ.9 లక్షల కోత..!

**హైదరాబాద్ :** ప్రపంచ ప్రఖ్యాత విద్యుత్ వాహన తయారీ సంస్థ టెస్లా భారత మార్కెట్లో తన మోడల్ వై కారుపై భారీ ధర తగ్గింపును ప్రకటించింది. దేశీయ మార్కెట్లో ఆశించిన స్థాయిలో విక్రయాలు జరగకపోవడంతో కంపెనీ ఏకంగా రూ.9 లక్షల మేర ధరను తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం భారత విద్యుత్ వాహన రంగంలో చర్చనీయాంశంగా మారింది. భారీ ధరల కారణంగా వినియోగదారులు ఇతర కంపెనీల విద్యుత్ వాహనాల వైపు మొగ్గు చూపుతున్న నేపథ్యంలో టెస్లా తన వ్యూహాన్ని మార్చుకుంది. కొత్త ధరలతో మోడల్ వై వాహనం మరింత మందికి అందుబాటులోకి రానుంది. అలాగే భారత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వాహనాల శ్రేణిలో కూడా మార్పులు చేస్తూ కొత్త వేరియంట్లను ప్రవేశపెట్టేందుకు సంస్థ సిద్ధమవుతోంది. ధరల తగ్గింపు వల్ల విద్యుత్ వాహనాల విభాగంలో పోటీ మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా దేశీయ సంస్థలు, ఇతర అంతర్జాతీయ బ్రాండ్లపై ఈ నిర్ణయం ప్రభావం చూపే అవకాశముంది. పెరుగుతున్న పోటీ కారణంగా వినియోగదారులకు మరిన్ని ప్రయోజనాలు లభించే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. భారతదేశంలో విద్యుత్ వాహనాల వినియోగం క్రమంగా పెరుగుతున్న తరుణంలో టెస్లా ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. తక్కువ ధరలకు అత్యాధునిక సాంకేతికత కలిగిన వాహనాలను అందించడం ద్వారా మార్కెట్ వాటాను పెంచుకోవడమే కంపెనీ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. కొత్త ధరలు తక్షణమే అమల్లోకి వచ్చినట్లు సమాచారం. ఈ భారీ ధర తగ్గింపు తర్వాత టెస్లా విక్రయాలు ఎంత మేర పెరుగుతాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.



# ఆసియా క్రీడల ప్రాథమిక జాబితా రెడీ

## వైభవ్‌కు చోటు.. సూర్యకు షాక్!

**న్యూఢిల్లీ :** జపాన్‌లోని ఐచీ-నగోయాలో జరగనున్న ఆసియా క్రీడలను లక్ష్యంగా పెట్టుకుని భారత క్రికెట్ నియంత్రణ మండలి 30 మంది ఆటగాళ్లతో కూడిన ప్రాథమిక జాబితాను సిద్ధం చేసింది. భారత ఒలింపిక్ సంఘానికి పంపిన ఈ జాబితాలో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి చోటు దక్కగా, ప్రముఖ ఆటగాళ్లు సూర్యకుమార్ యాదవ్, శుభ్‌మన్ గిల్ పేర్లు లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు ఆసియా క్రీడలు జరగనున్నాయి. అదే సమయంలో వెస్టిండీస్‌తో భారత్ వన్డే, టీ20 సిరీస్ ఆడాల్సి ఉండటంతో రెండు వేర్వేరు జట్లను ఎంపిక చేయాలని బీసీసీఐ భావిస్తోంది. వెస్టిండీస్ సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ కీలక బాధ్యతలు నిర్వహించే అవకాశం ఉండటంతో ఆయనను ఆసియా క్రీడల జాబితాలో చేర్చలేదని తెలుస్తోంది. భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు కూడా ఈ జాబితాలో స్థానం దక్కకపోవడం ఆశ్చర్యానికి గురిచేసింది. భవిష్యత్తు టోర్నీలను దృష్టిలో ఉంచుకుని యువ ఆటగాళ్లకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు సమాచారం. ఆసియా క్రీడల జట్టుకు శ్రేయస్ అయ్యర్, సంజూ శాంసన్ లేదా తిలక్ వర్మలలో ఒకరు నాయకత్వం వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు జాబితాలో చోటు దక్కినప్పటికీ, ఆయన వెస్టిండీస్ సిరీస్‌లో ఆడే అవకాశమే ఎక్కువగా ఉందని తెలుస్తోంది. అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణా వంటి బౌలర్లతో పాటు కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, హర్ష్ దూబే వంటి స్పిన్నర్లకు కూడా ప్రాధాన్యం లభించింది. ప్రాథమిక జాబితాలో యశస్వి జైస్వాల్, అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్, సంజూ శాంసన్, శ్రేయస్ అయ్యర్, రిషబ్ పంత్, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, తిలక్ వర్మ, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, నితీశ్ కుమార్ రెడ్డి, ప్రసిద్ధ్ కృష్ణ, వరుణ్ చక్రవర్తి, అనుకుల్ రాయ్, ఆయుష్ బదోని, హర్ష్ దూబే, ధ్రువ్ జురెల్, ఖలీల్ అహ్మద్, రుతురాజ్ గైక్వాడ్, రవి బిష్ణోయ్, షాబాజ్ అహ్మద్, శివం దూబే, విప్రజ్ నిగమ్, హర్షిత్ రాణా, యశ్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్ ఉన్నారు. ఆసియా క్రీడల్లో మరోసారి పసిడి పతకాన్ని గెలుచుకోవడమే లక్ష్యంగా బీసీసీఐ యువ ఆటగాళ్లపై దృష్టి సారించినట్లు ఈ జాబితా స్పష్టం చేస్తోంది.








# ఆసియా క్రీడల ట్రయల్స్‌లో అదరగొట్టిన వినేశ్..

## తొలి బౌట్‌లో ఘన విజయం..!

**న్యూఢిల్లీ:** ఆసియా క్రీడల కోసం నిర్వహిస్తున్న ఎంపికల ట్రయల్స్‌లో ప్రముఖ రెజ్లర్ వినేశ్ పోగట్ శుభారంభం చేసింది. ప్రారంభ బౌట్‌లో జ్యోతిపై 7-1 స్కోరు తేడాతో విజయం సాధించి తన సత్తా చాటింది. మ్యాచ్ ఆరంభంలో కొంత జాగ్రత్తగా ఆడిన వినేశ్, ఆ తర్వాత దూకుడు పెంచి ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. మొదటి పీరియడ్‌లో పుష్ పాయింట్‌తో ఖాతా తెరిచిన వినేశ్, అనంతరం డబుల్ లెగ్ అటాక్‌తో మరిన్ని పాయింట్లు సాధించింది. ప్రత్యర్థికి అవకాశమివ్వకుండా రక్షణాత్మకంగానూ, దూకుడుగానూ ఆడి ఆధిక్యంలో నిలిచింది. రెండో పీరియడ్‌లో వినేశ్ పూర్తిగా మ్యాచ్‌ను తన నియంత్రణలోకి తీసుకుంది. రైట్ లెగ్ అటాక్‌లతో వరుస పాయింట్లు సాధిస్తూ 3-0 ఆధిక్యం సంపాదించింది. జ్యోతి కూడా లెగ్ అటాక్‌కు ప్రయత్నించినప్పటికీ, ఆ పోరులో వినేశ్ పైచేయి సాధించింది. కౌంటర్ అటాక్‌లో వరుసగా రెండు వేగవంతమైన కదలికలతో స్కోరును 7-0కు చేర్చింది. చివర్లో జ్యోతి ఒక పుష్ ఔట్ పాయింట్ సాధించినప్పటికీ ఫలితాన్ని మార్చలేకపోయింది. ఈ విజయంతో వినేశ్ పోగట్ తదుపరి బౌట్‌లో నిషాతో తలపడనుంది. ట్రయల్స్‌లో పాల్గొనే అవకాశంపై గతంలో వివాదం నెలకొన్నప్పటికీ, న్యాయపరమైన పోరాటం అనంతరం అవకాశం దక్కించుకున్న వినేశ్ ఇప్పుడు తన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆసియా క్రీడల బెర్త్ కోసం ఆమె పోరాటం ఆసక్తికరంగా మారింది.

# ఆరెంజ్ క్యాప్ కోసం త్రిముఖ పోరు

## వైభవ్‌కు గిల్, సుదర్శన్ సవాల్!

**అహ్మదాబాద్ :** ఐపీఎల్ 2026 సీజన్ ముగింపు దశకు చేరుకోగా ఆరెంజ్ క్యాప్ విజేత ఎవరు అన్న ఉత్కంఠ అభిమానుల్లో నెలకొంది. రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ 776 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నప్పటికీ, గుజరాత్ టైటాన్స్ ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్ అతడికి గట్టి పోటీ ఇస్తున్నారు. ఈ సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ అద్భుత ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. లీగ్ దశలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై శతకం సాధించిన అతడు, ఎలిమినేటర్‌లో 97 పరుగులు, క్వాలిఫయర్-2లో 96 పరుగులతో మెరిశాడు. మొత్తం 776 పరుగులతో ప్రస్తుతం ఆరెంజ్ క్యాప్ రేసులో అగ్రస్థానంలో నిలిచాడు. మరోవైపు గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ క్వాలిఫయర్-2లో సెంచరీతో చెలరేగి తన మొత్తం పరుగులను 722కు చేర్చుకున్నాడు. ఓపెనర్ సాయి సుదర్శన్ కూడా అర్ధశతకంతో 710 పరుగులకు చేరుకుని రేసులో నిలిచాడు. ఐపీఎల్ చరిత్రలో ఒకే సీజన్‌లో ముగ్గురు బ్యాటర్లు 700కు పైగా పరుగులు చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. రాజస్థాన్ రాయల్స్ టోర్నీ నుంచి నిష్క్రమించడంతో వైభవ్ ఖాతాలో ఇక పరుగులు చేరే అవకాశం లేదు. అయితే ఫైనల్లో ఆర్సీబీతో జరిగే మ్యాచ్‌లో గిల్ లేదా సుదర్శన్‌లో ఎవరో ఒకరు భారీ ఇన్నింగ్స్ ఆడితే వైభవ్‌ను అధిగమించే అవకాశం ఉంది. దీంతో ఫైనల్ మ్యాచ్ ఆరెంజ్ క్యాప్ విజేతను కూడా నిర్ణయించనుంది. ఇప్పటికే శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్ చెరోసారి ఆరెంజ్ క్యాప్ గెలిచారు. 2023లో గిల్ అత్యధిక పరుగులతో విజేతగా నిలవగా, 2025లో సాయి సుదర్శన్ ఆ ఘనత సాధించాడు. ఇప్పుడు మరోసారి ఈ ఇద్దరూ టైటిల్ కోసం పోటీ పడుతున్నారు. అయితే ఫైనల్లో ఆర్సీబీ పేసర్లు భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్ ధాటికి గుజరాత్ ఓపెనర్లు తక్కువ స్కోరుకే పరిమితమైతే, వైభవ్ సూర్యవంశీ ఆరెంజ్ క్యాప్‌ను సొంతం చేసుకునే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం క్రికెట్ అభిమానుల చూపంతా ఫైనల్‌తో పాటు ఆరెంజ్ క్యాప్ పోరుపైనే ఉంది.



# పరాగ్ వ్యాఖ్యలతో ఏకీభవించని సంగక్కర

## రాజస్థాన్ రాయల్స్‌లో ఆసక్తికర చర్చకు తెర

**అహ్మదాబాద్:** ఐపీఎల్-2026లో రాజస్థాన్ రాయల్స్ ప్రయాణం ముగిసిన అనంతరం జట్టులో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. కెప్టెన్ రియాన్ పరాగ్ చేసిన వ్యాఖ్యలతో హెడ్ కోచ్ కుమార్ సంగక్కర బహిరంగంగానే విభేదించడం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. క్వాలిఫయర్-2 మ్యాచ్ అనంతరం ఇద్దరూ జట్టు లక్ష్యాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. మ్యాచ్ అనంతరం మాట్లాడిన రియాన్ పరాగ్ తమ జట్టులో ఎక్కువ మంది యువ ఆటగాళ్లు, అనుభవం తక్కువ ఉన్న క్రికెటర్లు ఉండటంతో ప్లేఆఫ్స్‌కు చేరుకోవడం కూడా పెద్ద విజయమేనని వ్యాఖ్యానించాడు. సీజన్ ఆరంభంలో రాజస్థాన్ టాప్-4లో నిలుస్తుందని చాలా మంది ఊహించలేదని పేర్కొన్నాడు. అయితే ఈ వ్యాఖ్యలపై స్పందించిన సంగక్కర మాత్రం భిన్నంగా స్పందించాడు. రాజస్థాన్ రాయల్స్ ఎప్పుడూ కేవలం ప్లేఆఫ్స్‌కు చేరడానికే ఆడదని, టైటిల్ గెలవడమే తమ అసలు లక్ష్యమని స్పష్టం చేశాడు. జట్టులోకి ఎంపిక చేసే ప్రతి ఆటగాడిని మ్యాచ్ విజేతగానే భావిస్తామని, అనుభవం కంటే సామర్థ్యానికే ప్రాధాన్యం ఇస్తామని తెలిపాడు. వ్యాఖ్యల విషయంలో విభేదించినప్పటికీ కెప్టె న్‌గా పరాగ్ పనితీరును సంగక్కర ప్రశంసించాడు. పూర్తి స్థాయి నాయకుడిగా తొలి సీజన్‌లోనే పరాగ్ మంచి నిర్ణ యాలు తీసుకున్నాడని, మైదానంలో నాయకత్వ లక్షణాలు కనబరిచాడని పేర్కొన్నాడు. భవిష్యత్తులో మరింత సమర్థ కెప్టెన్‌గా ఎదుగుతాడనే విశ్వాసం వ్యక్తం చేశాడు. టోర్నీ ప్రారంభానికి ముందు రాజస్థాన్ అవకాశాలపై అనేక సందేహాలు వ్యక్తమైనప్పటికీ జట్టు ప్లేఆఫ్స్ వరకు చేరి విమర్శకులకు సమాధానం ఇచ్చిందని సంగక్కర పేర్కొన్నాడు. ఈ సీజన్‌లో ఎదురైన అనుభవాలను పాఠాలుగా తీసుకుని వచ్చే ఏడాది మరింత బలంగా తిరిగి రావడమే తమ లక్ష్యమని వెల్లడించాడు.




# వైభవ్ బ్యాటింగ్ అసాధారణం.. సీనియర్లకూ అసాధ్యం

## సర్ఫరాజ్ ఖాన్

**ముంబై :** రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న యువ సంచలనం వైభవ్ సూర్యవంశీపై భారత బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ ప్రశంసల వర్షం కురిపించాడు. చిన్న వయసులోనే వైభవ్ ప్రదర్శిస్తున్న ఆత్మవిశ్వాసం, భారీ షాట్లు ఆడే సామర్థ్యం అసాధారణమని కొనియాడాడు. వైభవ్ హిట్టింగ్ పవర్ గురించి మాట్లాడుతూ, ఎంతో అనుభవం ఉన్న సీనియర్ క్రికెటర్లు కూడా బంతిని అతడు కొట్టినంత సమర్థంగా బాదలేరని సర్ఫరాజ్ పేర్కొన్నాడు. క్రీజులో నిలబడి బంతిని టైమ్ చేసే తీరు, సరైన షాట్ల ఎంపిక అతడి ప్రత్యేకత అని అన్నాడు. అంత చిన్న వయసులోనే ఇంతటి పరిణతి ప్రదర్శించడం సాధారణ విషయం కాదని సర్ఫరాజ్ అభిప్రాయపడ్డాడు. ప్రతి మ్యాచ్‌లోనూ భయం లేకుండా దూకుడుగా ఆడుతూ జట్టుకు కీలక పరుగులు అందిస్తున్నాడని తెలిపాడు. ఐపీఎల్ వేలంలో భారీ ధరకు ఎంపికైనప్పటి నుంచే వైభవ్ సూర్యవంశీ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ప్రస్తుతం అతని ప్రదర్శనలు రాజస్థాన్ రాయల్స్‌కు కీలక బలంగా మారాయి. సర్ఫరాజ్ ఖాన్ వంటి ప్రముఖ ఆటగాడి నుంచి వచ్చిన ప్రశంసలు యువ బ్యాటర్‌కు మరింత ఉత్సాహాన్ని అందిస్తాయని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. భారత క్రికెట్‌కు వైభవ్ సూర్యవంశీ భవిష్యత్తులో కీలక ఆటగాడిగా ఎదిగే అవకాశాలు ఉన్నాయని, రాబోయే రోజుల్లో మరిన్ని రికార్డులు సృష్టించే సామర్థ్యం అతనిలో కనిపిస్తోందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఐపీఎల్‌లో అరుదైన ఘనత

## వరుసగా రెండుసార్లు హిట్ వికెట్‌గా సాయిసుదర్శన్

**చండీఘడ్:** ఐపీఎల్-2026 సీజన్‌లో రెండుసార్లు సాయిసుదర్శన్ హిట్ వికెట్‌గా వెనుతిరిగాడు. వరుస రెండు మ్యాచుల్లో ఇది జరిగింది. బెంగుళూరు, గుజరాత్‌లతో జరిగిన మ్యచ్‌లలో సాయిసుదర్శన్ హిట్ వికెట్‌గా వెనుతిరిగాడు. ఇకపోతే క్వాలిఫయర్-2లో గుజరాత్ టైటాన్స్ మరోసారి సత్తాచాటింది. రాజస్థాన్ రాయల్స్ నిర్దేశించిన 215 పరుగుల భారీ లక్ష్యాన్ని 3 వికెట్లు కోల్పోయి ఛేదించి, బెంగళూరుతో తుదిపోరుకు అర్హత సాధించింది. అయితే.. ఈ మ్యాచ్‌లో జీటీ ఓపెనర్ సాయి సుదర్శన్ ఔటైన తీరే చర్చనీయాంశమవుతోంది. బ్రిజేష్ శర్మ బౌలింగ్‌లో థర్డ్‌మ్యాన్ వైపు బౌండరీ కొట్టిన అనంతరం అతడి చేతిలోని బ్యాట్ జారి నేరుగా వికెట్లను తాకడంతో హిట్ వికెట్‌గా వెనుదిరిగాడు. అంతకుముందు క్వాలిఫయర్-1లో జరిగిన మ్యాచ్‌లోనూ ఆర్సీబీపై ఇదే తరహాలో ఔటయ్యాడు. దీంతో ఐపీఎల్‌లో వరుసగా 2 ఇన్నింగ్స్‌ల్లో హిట్ వికెట్‌గా వెనుదిరిగిన తొలి బ్యాటర్‌గా కోరుకుని రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు సాయి సుదర్శన్. మ్యాచ్ అనంతరం తాను ఔటైన తీరుపై సాయి సుదర్శన్‌కు ఓ ప్రశ్నకు అతడు సరదాగా స్పందించాడు. 'ఇకపై బ్యాట్ చేతికి అతుక్కుని ఉండేలా గ్రిప్ టెక్నిక్‌లు ఏవైనా ఉన్నాయేమో ప్రయత్నించాలి' అని నవ్వుతూ సమాధానమిచ్చాడు. ఈ మ్యాచ్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో ఇన్నింగ్స్ ఆరంభించిన సాయి సుదర్శన్.. తొలి వికెట్‌కు 167 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. ఐపీఎల్ ప్లేఆఫ్స్ చరిత్రలో ఏ వికెట్‌కైనా ఇదే అత్యధికం. గతంలో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున మైక్ హస్సీ, మురళీ విజయ్ 159 పరుగులు జోడించగా.. ఆ రికార్డును వీరు అధిగమించారు. అంతేకాకుండా గిల్-సుదర్శన్ జోడీ మరో ఘనతనూ సొంతం చేసుకుంది. టీ20 క్రికెట్ చరిత్రలో అత్యధికంగా 100కు పైగా భాగస్వామ్యాలు నెలకొల్పిన జోడీగా అవతరించింది. వీరిరువురూ 11 సెంచరీ భాగస్వామ్యాలతో.. క్రిస్ గేల్-కోహ్లీ, బాబర్ ఆజమ్-మహ్మద్ రిజ్వాన్, డివిలియర్స్-కోహ్లీ జోడీలను వెనక్కి నెట్టారు. క మ్యాచ్ విషయానికొస్తే.. 215 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో గిల్(53 బంతుల్లో 104) అద్భుత శతకంతో మెరిశాడు. మరోవైపు సాయి సుదర్శన్ 32 బంతుల్లో 58 పరుగులతో చెలరేగాడు. వీరి దూకుడుకు రాజస్థాన్ బౌలర్లు పూర్తిగా చేతులెత్తేశారు. జీటీ చరిత్రలో ఇదే అత్యధిక లక్ష్య ఛేదన కావడం విశేషం. అంతకుముందు టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఆర్ఆర్ 20 ఓవర్లలో 214/6 పరుగులు చేసింది. 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ 47 బంతుల్లో 96 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆకట్టుకోగా.. రవీంద్ర జడేజా 45 పరుగులతో రాణించాడు.



# వారణాసి స్టిల్స్ లీక్.. జక్కన్న మౌనం

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'వారణాసి'పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా ప్రకటించిన నాటి నుంచే ఈ ప్రాజెక్ట్‌పై అభిమానులు, సినీ వర్గాల్లో ఆసక్తి పెరుగుతూనే ఉంది. ఇటీవల విడుదలైన టీజర్‌తో ఈ చిత్రం ప్రేక్షకులను ఓ కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లబోతోందనే సంకేతాలు మరింత బలపడ్డాయి. అయితే సినిమా షూటింగ్ ఎంత వేగంగా సాగుతోందో, అంతే వేగంగా లీకుల సమస్య కూడా చిత్రబృందాన్ని వెంటాడుతోంది. ముఖ్యంగా రాజమౌళి సినిమాల విషయంలో భద్రతా చర్యలు అత్యంత కట్టుదిట్టంగా ఉంటాయని పేరుంది. గతంలో ఆయన తెరకెక్కించిన చిత్రాల సమయంలో కూడా లీకులను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. కానీ 'వారణాసి' విషయంలో మాత్రం వరుసగా కొన్ని విజువల్స్ బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది. కొద్ది నెలల క్రితం మహేష్ బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్ పాల్గొన్న కీలక సన్నివేశానికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో చిత్రబృందంపై రాజమౌళి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని యూనిట్ సభ్యులను హెచ్చరించినట్లు ప్రచారం జరిగింది.ఆ తర్వాత కొంతకాలం పరిస్థితి సద్దుమణిగినప్పటికీ, తాజాగా మరోసారి లీకుల వ్యవహారం తెరపైకి వచ్చింది. ఇటీవల చిత్రీకరించిన ఉగ్రభట్టి గుహల నేపథ్యంలోని కీలక సన్నివేశాలకు సంబంధించిన కొన్ని విజువల్స్ సోషల్ మీడియాలో దర్శనమివ్వడంతో అభిమానులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ దృశ్యాలు సినిమా కథలో కీలక భాగంగా భావిస్తున్న నేపథ్యంలో వాటి లీక్ కావడం యూనిట్‌కు ఆందోళన కలిగిస్తున్నట్లు తెలుస్తోంది. కొంతమంది నెటిజన్లు ఈ లీకులు ఉద్దేశపూర్వకంగా బయటకు వచ్చినవై ఉండొచ్చని అభిప్రాయపడుతుండగా, మరికొందరు లీకైన సన్నివేశాలు తుది చిత్రంలో ఉండకపోవచ్చని కామెంట్లు చేస్తున్నారు. ఇంకొందరు మాత్రం రాజమౌళి తనదైన శైలిలో పరిస్థితిని హ్యాండిల్ చేస్తున్నారని, సరైన సమయంలో స్పందిస్తారని భావిస్తున్నారు.







# అజిత్ కుమార్‌కు మాతృవియోగం

తమిళ సినీ పరిశ్రమలో ప్రముఖ నటుడు అజిత్ కుమార్ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన తల్లి మోహిని మణి శనివారం ఉదయం కన్నుమూశారు. గత కొంతకాలంగా వయోసంబంధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె, చెన్నైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ వర్గాలు వెల్లడించాయి. 84 ఏళ్ల మోహిని మణి మరణవార్త తెలిసిన వెంటనే తమిళ సినీ వర్గాలు, అభిమానులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆమెకు ముగ్గురు కుమారులు ఉన్నారు. వారిలో అజిత్ కుమార్‌తో పాటు అనూప్ కుమార్, అనిల్ కుమార్ కూడా ఉన్నారు. కుటుంబ సభ్యులతో ఎంతో ఆప్యాయంగా ఉండే మోహిని మణి మరణం వారి కుటుంబానికి తీరని లోటుగా మారింది. 2023లో అజిత్ తండ్రి పి.ఎస్. మణి అనారోగ్య కారణాలతో కన్నుమూశారు. తల్లి మరణవార్త అందుకున్న వెంటనే విదేశాల్లో ఉన్న అజిత్ కుమార్ అత్యవసరంగా చెన్నైకి బయలుదేరినట్లు సమాచారం. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# దర్శకుడు సంపదీప్ రెడ్డి సమర్పణలో రోమాచంకం

'అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో సంచలన విజయాలను అందుకున్న స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సరికొత్త అవతారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. టాలీవుడ్ యువ నటులు సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్‌కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'రోమాంచకం'. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను సందీప్ సమర్పించబోతున్నాడు. ఈ సందర్భంగా సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సందీప్ రెడ్డి వంగా సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా సినిమాపై తనకున్న ప్రేమను వ్యక్తపరుస్తూ ఒక ఎమోషనల్ నోట్ కూడా రాసుకొచ్చారు. చలనచిత్ర పరిశ్రమలో పంపిణీదారుగా తనకు ఇది మొదటి ప్రాజెక్ట్ అని వెల్లడించారు. కథ వింటున్నంత సేపూ తాను ఎంతగానో నవ్వుకున్నానని, ఈ వినోదం వెనుక ఒక బలమైన ఎమోషన్ కూడా దాగి ఉందని ఆయన పేర్కొన్నారు. భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై ఎంతో వైవిధ్యమైన మ్యూజికల్ రొమాంటిక్ కామెడీ చిత్రంగా ఈ 'రోమాంచకం' సినిమా రాబోతోందని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# పులి-మేకతో రోజా రీఎంట్రీ

సీనియర్ నటి, ఫైర్ బ్రాండ్ రోజా సెల్వమణి ఒకప్పుడు తెలుగు, తమిళ్ ఇండస్ట్రీలలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న రోజా.. రాజకీయాల్లోకి వచ్చాకా సినిమాలు తగ్గించారు. ఇక తాజాగా రోజా తమిళ్ సినిమాలో రీఎంట్రీ ఇచ్చారు. దాదాపు 12 ఏళ్ళ తరువాత ఆమె నటిస్తోన్న చిత్రం లెనిన్ పాండియన్. ఈ సినిమా తెలుగులో పులి మేక అనే పేరుతో రిలీజ్ కానుంది. డి.డి. బాలచంద్రన్ దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రానికి మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజా సంగీతం అందించారు. ఈ చిత్రంలో గంగై అమరన్, దర్శన్ గణేశన్ కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే పులి మేక చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా తెలుగు ట్రైలర్ ని మేకర్స్ రిలీజ్ చేశారు. ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. ఈ చిత్రం గ్రామీణ నేపథ్యం, రాజకీయాలు, మరియు పోలీసు వ్యవస్థ చుట్టూ తిరిగే ఒక పవర్‌ఫుల్ సామాజిక డ్రామాగా రూపొందింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా ఒక సామాన్య రైతు స్వేచ్ఛగా జీవించలేకపోతున్నాడనే బలమైన సంభాషణతో ఈ ట్రైలర్ మొదలయ్యింది. ఇంకోపక్క కానిస్టేబుల్ గా హీరో ఎన్ని అవమానాలు పడుతున్నాడో చూపించారు. పోలీస్ స్టేషన్లలో కానిస్టేబుళ్లపై జరిగే అణిచివేత, ఉన్నతాధికారుల అహంకారం, మరియు మట్టి మాఫియా వల్ల గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అన్యాయాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. చట్టం, న్యాయం, మరియు అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా జరిగే పోరాటమే ఈ సినిమా కథగా తెలుస్తోంది. ఇక ఈ చిత్రంలో రోజా ఒక వయస్సు మళ్ళిన మహిళగా కనిపించారు. మరి ఈ చిత్రంతో రోజా రీఎంట్రీ ఎలా ఉండబోతుందో చూడాలి.




# 300 కోట్లు దాటిన కరుప్పు

తమిళ స్టార్ హీరో సూర్య మరోసారి తన స్టార్ పవర్‌ను బాక్సాఫీస్ వద్ద నిరూపించారు. కరుప్పు చిత్రం విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకులను ఆకట్టుకుంటూ విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. ఈ చిత్రం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన రూ.300 కోట్ల గ్రాస్ కలెక్షన్ల మైలురాయిని అధిగమించి కొత్త రికార్డు సృష్టించింది. సినిమా విడుదలైనప్పటి నుంచి అన్ని ప్రాంతాల్లోనూ అద్భుతమైన స్పందన లభిస్తోంది. ముఖ్యంగా సూర్య పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, ఎమోషనల్ పర్ఫార్మెన్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దీంతో కుటుంబ ప్రేక్షకులు, యువత, మాస్ ఆడియన్స్ నుంచి సమానమైన ఆదరణ లభిస్తోంది. సినిమా విజయంలో సాంకేతిక విభాగం పాత్ర కూడా కీలకమైంది. యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ అందించిన నేపథ్య సంగీతం, పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.రూ.300 కోట్ల మార్క్‌ను దాటిన 'కరుప్పు' ఇప్పుడు మరిన్ని వసూళ్ల రికార్డులపై కన్నేసింది. తమిళ సినీ పరిశ్రమలో కూడా 'కరుప్పు' ఒక ప్రత్యేక విజయగాథగా నిలిచేలా కనిపిస్తోంది.






# కరిష్మాకపూర్ తాజా వెబ్ సీరిస్ బ్రౌన్

బాలీవుడ్ సీనియర్ నటి కరిష్మా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్ సిరీస్ 'బ్రౌన్'. ఈ సిరీస్ ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తుంటే.. సిరీస్ కోల్‌కతా నేపథ్యంలో సాగే ఒక సైకలాజికల్ క్రైమ్ థ్రిల్లర్ అని తెలుస్తుంది. ఒకప్పుడు నగరంలోనే అత్యుత్తమ పోలీసు అధికారిణిగా పేరు తెచ్చుకుని ఆ తర్వాత జరిగిన కొన్ని సంఘటనల వల్ల మానసిక క్షోభను అనుభవిస్తూ, మద్యానికి బానిసైన రీటా బ్రౌన్ (కరిష్మా కపూర్) అనే ఆఫీసర్ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. నగరంలో ఒక ప్రముఖ వ్యాపారవేత్త కుమార్తె దారుణ హత్యకు గురికావడంతో, ఈ కేసును దర్యాప్తు చేయడానికి రీటా బ్రౌన్ మళ్లీ విధుల్లోకి రావలసి వస్తుంది. ఈ క్రమంలో ఆమె తన జూనియర్ ఆఫీసర్ ఇన్‌స్పెక్టర్ అర్జున్ (సూర్య శర్మ)తో కలిసి విచారణను ప్రారంభిస్తుంది. ఈ కేసును ఛేదించే ప్రక్రియలో వారు తమ వ్యక్తిగత జీవితంలోని బాధలను, గతాన్ని ఎలా ఎదుర్కొన్నారనేదే ఈ సిరీస్ కథాంశం. ఈ సిరీస్ గురించి కరిష్మా కపూర్ మాట్లాడుతూ, రీటా బ్రౌన్ పాత్ర నేను ఇప్పటివరకు పోషించిన పాత్రల కంటే పూర్తి భిన్నమైనది. ఈ కథలోని భావోద్వేగాలు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. అభినయ్ డియో దర్శకత్వంలో, జీ స్టూడియోస్ నిర్మించిన ఈ 'బ్రౌన్' వెబ్ సిరీస్ జూన్ 5 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ 'జీ5' లో స్ట్రీమింగ్ కాబోతుంది.

CHIEF EDITOR BY KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/A2169. PRINTED BY CHAITANYAVARADHI PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 08914540746